UNIVERSAL
LIBRARY
OU_206213
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No T 922.945 Accession No PhT 9802
T42S

Author [illegible]

Title [illegible]

This book should be returned on or before the date last marked below

శ్రీ ర స్తు

విషయసూచిక

	విషయము	పుట
1.	భక్త నారదుఁడు	9
2.	,, ప్రహ్లాదుఁడు	14
3.	,, విభీషణుఁడు	25
4.	,, ఆంజనేయుఁడు	35
5.	,, అంబరీషుఁడు	47
6.	,, భీష్ముఁడు	58
7.	,, జీమూతవాహనుఁడు	69
8.	,, ధ్రువప్రౌఢుఁడు	80
9.	,, అజామిళుఁడు	90
10.	,, రుక్మాంగదుఁడు	96
11.	,, కుచేలుఁడు	104
12.	,, తుకారాముఁడు	114
13.	,, జ్ఞానదేవుఁడు	126
14.	,, నామదేవుఁడు	138
15.	,, జయదేవుఁడు	154
16.	,, గోరాకుంభారు	166
17.	భక్తురాలు సక్కుబాయి	174
18.	భక్త జామాజీ	183

19. భక్త నానకుఁడు 190
20. ,, మేక్ఛరీదుఁడు 198
21. ,, ఏకనాథుఁడు 207
22. ,, సజ్జనకుఁడు 217
23. ,, నరసింహమేథుఁడు 227
24. ,, సుందరమూర్తి 236
25. ,, కబీరు 251
26. ,, తులసీదాసు 267
27. ,, పోతన 277
28. భక్తురాలు తరికుండ వేంకమాంబ 286
29. భక్త వేమన 293
30. ,, శంకరాచార్యుడు 304
31. ,, త్యాగయ్య 318
32. ,, సమర్థ రామదాసు 329
33. ,, రామదాసు 340
34. ,. రామరాజు 354
35. ,, రామతీర్థుఁడు 364
36. ,, గోరాంగుఁడు 373
37. ,, మాణిక్యప్రభువు 386
38. ,, రామకృష్ణుఁడు 398
39. ,, వివేకానందుఁడు 408
40. భక్తురాలు నివేదిత 424

పీఠిక

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండును, ఆది మధ్యాంత రహితుండును, దుష్టశిక్షణశిష్టపరిపాలనాదికార్య తత్పరుఁడును, నిర్వికార నిర్వికల్ప నిరామయుడును, భక్త కల్పద్రుమముడునగు శ్రీహరి ప్రపంచమునం దేభాగమున దుష్టులెక్కువై పాపములనంతముగ నుద్భవింపఁ జేయుదుఁగో ఆభాగమున శానవతరించియో లేక తనయంశమున కొందర నుద్భవింపఁ జేసియో పాపములఁ బోకార్చి ధర్మసంరక్షణ మొనరింతునని సెలవిచ్చియుండుట వేదశాస్త్ర పురాణాదుల యందు నమ్మకముగల ప్రతిభారతీయ స్త్రీపురుషు లెఱింగిన విషయమే.

ప్రపంచమందలి అన్ని దేశములలోభారత దేశమందలి సనాతన హిందూధర్మపరాయణులు చతుర్వేదములను, శాస్త్రములను, అష్టాదశపురాణములను ఆధారముఁ జేసి కొని పలువురు పలుతెరగుల భగవంతుని తపస్సుచేసియు, ధ్యానించియు, ప్రార్థించియు, పూజించియు, భజించియు తరించుచున్నారు.

జగజ్జననీ జనకులకు సృష్టియందలి ప్రాణకోటి యంతయు సమానమే. భగవంతుఁడు సృష్టిలో ద్వివిధ ప్రాణుల కల్పించెను. ఆ ద్వివిధప్రాణులలో భూచరములు,

జలచరములు, వాయుచరములు, భూజలచరములు ఒక తెగకును, మానవులు రెండవ తెగకును చేరియున్నారు. ఈ రెండు తెగలలో మొదటిదానికంటె రెండవది ఉత్తమ తెగ యనఁబడును.

ఉత్తమ తెగ యనిపించుకొన్న మానవ తెగలో కూడ ఉత్తమ మధ్యమ నీచతరగతుల వారున్నారు. ఇతరులవలన యేలాభము నపేక్షింపక తా మితరులకు సహాయపడువారు ఉత్తమశ్రేణికిఁ జేరినవారు. ఇతరులు తమకెట్లుఁ జేయఁగోరుదురో తామితరులకు అటులే చేయువారు మధ్యశ్రేణికి జేరినవారు, ఇతరులకు సహాయపడదలఁపక యితరులసహాయమును బొందఁగోరువారు నీచతరగతికిఁ జేరినవారగుదురు. మానవులలో నీమూఁడుతరగతులేకాక నాలవతరగతి వారుకూడ నున్నారు. వారితరులకు సహాయముచేయక యితరులసహాయము నపేక్షించుటయేకాక మీదుమిక్కిలి వారికి మహాపరాధముల నొనరించుచుందురు, అట్టివారు మానవులనిపించుకొనరు.

సర్వేశ్వరుఁడగు శ్రీమన్నారాయణమూర్తి సెలవిచ్చిన దేమనఁగా.

శ్లో. యదాయదాహి ధర్మస్య
గ్లా నిర్భవతి భారత!
అభ్యుత్థాన మధర్మస్య
తదాత్మానం సృజామ్యహం

పీఠిక

పరిత్రాణా యసాధూనాం
వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాప నార్థాయ
సంభవామి యుగేయుగే.

అనగా భూమండలమునం దేభాగమున పాపమెక్కు డగునో ఆభాగమునందు తానవతరించి, పాపాత్ములనిర్మూలించి సన్మార్గుల రక్షింతునని చెప్పెను ఆసందేశము ననుసరించియే శ్రీహరి మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, బలరామకృష్ణ, బుద్ధ, కలికి మున్నగు అవతారములందాల్చెను. శ్రీహరిపదియవతారములదాల్చి తగుపరిత్రానవతరించుట మానెననియనుకొనుట అవివేక మనిపించుకొనును.

కలియుగమున కలికావతారము ప్రధానమైనదని పెద్దలందురు. కలియుగమున పూర్వపుయుగములనగాకృత, త్రేతా, ద్వాపరయుగములలోవలె యేకొందరో దానవులు (దుర్మార్గులు)ద్భవించి సన్మార్గుల బాధింపక, సామాన్యముగ ప్రతిమానవుడును ఒక్కొక్క దానవుని బోలి సన్మార్గుల బాధించుచు అసంఖ్యాకములగు పాపములకు గారణభూతులగ చుండిరి. అసంఖ్యాకులగుపాపులనుదండింపదొడగినచో కొంచెమెచ్చుతకువగ జననాశన మొనరింపవలసి వచ్చును అటులొనరించినచో బాగుండదని దుష్టశిక్షణ శిష్టపాలన కార్యములకు బదులుశిష్టపాలనయుపతితలోక సంరక్షణయుఁ

జేయదలఁచెను. అందులకొక అవతారము చాలదని భగవంతుఁడు తనయంశమున భక్తులు, జ్ఞానులు, విరాగులు అనువారిని సృష్టించి వారిద్వారా కలియుగపతిత లోకమును తరింపజేయుచుండెను.

శ్రీమహావిష్ణువు ప్రపంచమందలి అన్ని దేశములలో పై మూఁడు తెగల మహాపురుషులను సృష్టించుచుండినను ఇతర దేశములకంటె భారతదేశమునందధికముగ భక్తులను, జ్ఞానులను, విరాగులను సృష్టించెను. ఇపుడు సృష్టించుచునాఁడు. ఇఁకముందు సృష్టింపఁగలడు. భగవంతునకు అన్ని దేశము లొకటియేకదా, భారతదేశమున మాత్ర మెక్కువగ మహాపురుషులసృష్టింపనేలనని ప్రశ్నింపవచ్చును.

సర్వమానవ ప్రపంచమునం దనేకమతముల వారిని సృష్టించిన బాగుండదాయని కొందఱు ప్రశ్నింపవచ్చును. భగవంతున కన్నిమతములవారును సమానులు. ఏమతము వారు తామేవిధమున యేరూపమున తన్నారాధించి ప్రార్థింతురో వారికి ఆవిధమున ఆరూపమున ప్రసన్నుఁడై తరింపఁజేయుచుండును. ఎవ రేమార్గము నవలంభింతురో వారి కామార్గమునసే మోక్షము నాపాదించుచుండును. ప్రపంచమందలి అన్ని దేశములవారును మోక్షసాధనకే ప్రయత్నించుచున్నారు. అందఱును భక్తి జ్ఞాన వైరాగ్యములనుమూఁడు బాటలను మోక్షమార్గములుగ భావించుచున్నారు.

ఇతర దేశములలో భిన్నమతములు లేవు. అదియుఁ గాక మతములన్నిఁటిలో భారతసనాతన హిందూధర్మము లే మోక్షమును సాధింపఁగలవని తర్కించి నిరూపింపఁగలిగిన వారిలో భారతీయు లగ్రస్థానమును వహించిరి. అందులకు హేతువు ఆత్మానాత్మవివేకము అన్యదేశీయులలోమృగ్యమై యుండుటయే. ఆకొఱతను దీర్చుటకే భగవంతుఁడు తన యంశమునందు కొందఱిమహాత్ములనుమాత్ర మా దేశమున సృష్టించి యెక్కువగ భారతదేశమున యుద్భవింపఁ జేసెను. భారతీదేశీయ యోగులే ధర్మమార్గోపదేశికులం దగ్రగణ్యు లని భగవంతుఁడే వారలద్వారా విదేశములలో సనాతన హిందూధర్మ సూత్రములఁ బ్రచారమొనరించి వారికి జ్ఞానో దయ మగునటు లొనరించుచుండెను.

ఈశ్వరునకు మానవులందరొకటేయనియు, అతఁడు అన్నిమతములవారిని అన్నిజాతులవారిని సమానభావముతో జూచుననియు, అతనికి జాతి, మతి, భేదములు లేవనియు తెలిసికొనవలసియున్నది. అట్టిభేదము లతనికి లేవని నిరూపించుటకే తనకళల నన్నిమతములలోను, అన్నిజాతులవారిలోను ప్రవేశపెట్టి భక్తులను, జ్ఞానులను, సన్న్యాసులను యవతరింపఁ జేయుచుండెను. శ్రీహరి నారాధించుటకును, ఐహికాముష్మిక సుఖములఁబొందుటకు, మోక్షసాధనకును స్త్రీపురుషులకు సమాన అధికారములుగలవు. జాతి కులభేదములు అడ్డములేవు.

అందులకే శ్రీరమారమణుఁడు తన తేజోకిరణములా స్త్రీ పురుష భేదములగాని, ఉచ్చనీచజాతి కులభేదములుగాని పాటింపక అందరిలోఁ బ్రవేశపెట్టి భక్తులను, జ్ఞానులను, విరాగులను సృష్టించుచుండెను. మోక్షసాధనకు భక్తి, జ్ఞాన, వైరాగ్యము లనునవి మూఁడుమార్గములు. ఆమూఁడుదారులలో దేని ననుసరించినను మోక్షమును సాధింపవచ్చును. కాని కడపటి రెండుమార్గములకంటెఁ బ్రథమమార్గమే సులభమార్గమని తెలియుచున్నది. అందులకే విశాలభారత దేశములో విరాగులకంటె జ్ఞానులును, జ్ఞానులకంటె భక్తులను మిక్కుటముగ జన్మించిరి.

కలియుగమున అందునను ప్రకృతమునవనాగరిక స్త్రీ పురుషులలో భగవంతుఁడే లేడనువారును, ఉండిన యెచ్చటనుండునో చెప్పఁగలవాఁడెవఁడనువారును మిక్కుటముగనున్నారేకాని, వైమూఁడు మార్గములయందుఏమార్గమునో ఒకమార్గము ననుసరించి మోక్షమును జూరగొన ప్రయత్నింప ఓపిక శ్రద్ధ భక్తిఁజూపువారు కనంబడరు. కొందఱు నవలలు, నాటకములు, బూతుకథలు మున్నగువానిని చదువుచు భక్తిమార్గమును బోధించు పుస్తకములను కంటనైన జూడనొల్లరు. అట్టివారి బుద్ధులను మార్చుటకే యీ మహాభక్తవిజయము రచింపఁబడెను.

ఈ గ్రంథమును పండితులకొఱకు వ్రాయలేదు. కేవలము పామరజనులకే వ్రాయబడినది. పామరజనులలో

భక్తిని రేకెత్తించుటకే వారు సులభముగ గ్రహించునట్లు సామాన్య సులభశైలిలో వ్రాయఁగోరిరి. ఇందలి భక్తుల కథలను యితరులు రచించిన పలుగ్రంథములఁ జదివి అందందు కొద్దిమార్పుల గావించికడుసులభశైలిలో వ్రాసితిని ఇఁక ఈ గ్రంథమును వ్రాయ ప్రోత్సహించి వ్యయప్రయాసలకోర్చిముద్రించిన సి. వి. కృష్ణా బుక్ డిపో వారిని గూర్చి రెండుమాటలు వ్రాయకతప్పదు.

అఱవదేశమున, అఱవకుటుంబమున జన్మించి అఱవ భాషను మాతృభాషగా నొనర్చుకొని అఱవ గ్రంథములను ప్రకటింపవలసిన (శ్రీ) సి. వి. కృష్ణా బుక్ డిపో స్థాపకుఁడు (శ్రీ) సి. జి. మురుగేశ మొదలారిగారు కేవలము ఆంధ్ర గ్రంథములనే ప్రకటించుట కాక, ధనపిపాసచే వాని ధరలను పెంచక సామాన్యజనులకు అందుబాటులో నుండు నట్టియు, తన కెక్కువ లాభమును గోరక నష్టము రాని తక్కువవెలలను నిర్ణయించి ఆంధ్రసోదరుల కర్పించుటఁజూడ చిత్రములలో చిత్రముగ నున్నదనుటలో అతిశయోక్తి యుండదు. (శ్రీ) మురుగేశ మొదలియారుగారు ఆంధ్రలకును, ఆంధ్రభాషకును చేయుసేవ వర్ణింపరానిది. వారింకను ఎక్కువగ ఆంధ్రగ్రంథములను ప్రచురించి ఆంధ్రగ్రంథముల ప్రకటించువారిలోనగ్రస్థానమునువహింతురుగాక. ఆంధ్రలోకము (శ్రీ) సి. వి. కృష్ణా బుక్ డిపో వారి గ్రంథముల నాదరించి, వారిని ప్రోత్సహించి, వారిచేనసంఖ్యాకములగు ఆంధ్రగ్రంథ

ములను బ్రకటింపఁజేయవలెనని ఆంధ్రలోకమును బ్రార్థించుచు, గ్రంథరచనమున గలిగిన నాదోషములను బాటింపక గుణలేశమును గ్రహింపఁగోరు.

విధేయుఁడు
కలవటూల జయరామారావు

శ్రీ

జై శ్రీ కుసుమహారనాథ్

శ్రీ మహాభక్తవిజయము

(ప్రథమభాగము)

1. భక్తనారదుఁడు

ఓ భక్తశిరోమణీ! ఆదియందు అనఁగా మహాప్రళయకాలంబున ఈ లోకమంతయు జలమయమై యుండెను. అపుడు జగజ్జనని యాదృశ్యమును జూచి జాలిపడి సకల భువనంబుల మరల బుట్టింపఁదలఁచెను.

ఆ తల్లి మొదట మూఁడు అండములను బుట్టించెను. ఆ గ్రుడ్లలో మొదటిదానియందు బ్రహ్మయు లక్ష్మియును, రెండవదానిలో విష్ణువును పార్వతియు, మూఁడవదానియందు శంకరుఁడు సరస్వతియు జన్మించున ట్లొనరించెను. ఆవల లోకమాత యాజ్ఞ ననుసరించి వారు బ్రహ్మ సరస్వతిని, విష్ణుమూర్తి లక్ష్మీదేవిని, శంకరుఁడు పార్వతిని భార్యలుగా స్వీకరించినవారైరి. జగన్మాత వారిని సకలవిద్యా సరిపూర్ణులగునట్లు ఆశీర్వదించి మాయమై పోయెను.

అపుడు త్రిమూర్తులు భార్యలతో ఆ సర్వసూన్య లోకంబున యేమి చేయుటకుఁ దోచక స్వర్ణగిరికేగి నిర్మ

లాత్ములై లోకమాతను గూర్చి తపం బొనరించిరి. అపుడు వారి తపంబునకు మెచ్చి జగజ్జనని ప్రత్యక్షంబై వారి కేవరములు గావలయునో కోరుకొనుమనెను. అందుకు వారు ఓతల్లీ! మమ్మీ సూన్యలోకంబున బుట్టించి పోతివి. ఇట మేమేమి చేయవలెనో తెలియకున్నది. కావున మాయందు దయయుంచి ఈ లోకమున మాకివసరమగు వానిని సృష్టించి మేము చేయవలసిన పనులకొరకు సెలవిమ్మని ప్రార్థించిరి

అపుడు జగన్మాత మరల మూడు అండములను బుట్టించి అందు మొదటిదానిని రెండు ఖండము లొనరించి భూమిని, ఆకాశములను చేసెను ఆవల రెండవదానినుండి ఎనిమిది భాగము లొనరించి అష్టదిక్కులఁ జేసెను. ఆవల మూడవ గ్రుడ్డునుండి సత్యలోకమును, వైకుంఠమును, కైలాసలోకములఁ జేసెను. ఆములోకములలో సత్యలోకమునకు బ్రహ్మను అధిపతిగా నొనరించి అతనికి సృష్టిలయ కార్యము లొనరించు చుండుమని యాజ్ఞాపించెను. వైకుంఠమునకు శ్రీమహావిష్ణువును అధిపతినిఁ జేసి అతనిని దుష్టశిక్షణ శిష్టపాలన కార్యముల జేయుచుండఁ గోరెను. కైలాసమునకు శంకరుని అధిపతిని జేసి అతనికఁ దపంబున మెప్పించినవారికి విఘ్నంబును యోజించి వరంబు లొసఁగుచుండుమని చెప్పి మాయమైపోయెను.

జగజ్జనని యదృశ్యమైనంతనే త్రిమూర్తులు వారొనరింపవలసిన కార్యములఁ జేయఁబూనిరి. మొదట బ్రహ్మ ముప్పదిమూఁడుకోట్లజీవరాసులను సృష్టించెను. ఆజీవకోటిలో అనేక విధములవారుండిరి. అందులో రాక్షసులనువారు మహాశక్తిపరులై యుండిరి. ఆ ప్రాణకోటిలో దైవభక్తి

కొఅవడియుండు వారలకు భక్తిమార్గమును బోధింపఁగల మహాభక్తు నొకని ముందు సృష్టింపవలసినదిగా యేర్పడెను.

అపుడు బ్రహ్మ (దేవసత్రము) అను యాగమును జేయ ప్రారంభించెను ఆ యజ్ఞమున భగవంతుని గీర్తించుచు గానము జేయుటకు గంధర్వుల రాఁగోరెను. గంధర్వులందఱునువచ్చి భగవంతుని గొనియాడుచు గాన మొనరించుచుండ ఉపబర్హణుఁడు అను గంధర్వుఁడు గాన మొనరింపక గంధర్వ స్త్రీలతో ప్రొద్దుపుచ్చుచుండెను. అదిచూచి బ్రహ్మ కోపముగలవాఁడై ఉపబర్హణుని శూద్రుఁడుగా జన్మించునట్లు శపించెను.

అంతట ఉపబర్హణుఁడు వేదవాదులగు యోగుల గృహములలో పనులఁజేయు శూద్రస్త్రీకి పుత్రుఁడై జన్మించెను. ఆ బాలుఁడు దినదినాభివృద్ధిఁజెంది యెనిమిది సంవత్సరములవాఁడు కాగానే తల్లి ఆ బాలుని యోగులకూడిగ మొనరింపఁ గోరెను. ఆ బాలుఁడును తల్లి చూనతి మీరక సదాయోగులను సేవించుచు వారు పాడుచుండఁడి వేదముల శ్రద్ధతో వినుచుండెను.

ఆ విధముగా యోగుల నాశ్రయించి వారి కూడిగము చేసి వారి ప్రీతికిఁ బాత్రుఁడగుటయే గాక వారు పాడఁడి వేదముల భక్తితో వినుటచే ఆ బాలునకు జ్ఞానోదయమై మహా విష్ణు భక్తుఁడుగ మారెను. ఆ బాలుని భక్తికి మెచ్చి యోగి పుంగవు లాతనికి ఈశ్వర రహస్యములను జ్ఞానోపదేశములఁ జేసి పొమ్మనిరి.

ఆ బాలుని తల్లి కుమారుని అతిగారాబముగఁ బెంచుచుండెను గాని, ఆ బాలుఁడు సదా విష్ణుభక్తిగలవాఁడై

సంసార మసారమనియు, దానివలన ము క్తిగలుగదనియు సదా విష్ణువును ధ్యానించుచుఁ బాటల బాడుచుఁ గాలమును బుచ్చుచుండెను. ఒకనాఁడు ఆబాలుని తల్లి చీఁకటిలో బోవు చుండఁగా నల్లత్రాఁచు కరచెను. పాప మామె విషము తల కెక్కి మరణించెను. ఆ బాలుఁడు తల్లి మరణించినందులకు దుఃఖింపక సంసారబంధము తప్పెనని సంతసించి, శ్రీహరిని ధ్యానించుచు అరణ్యములకేగి యొక బోదివృక్షము క్రిందఁ గూర్చుండి శ్రీమన్నారాయణుని గూర్చి ధ్యానించుచుండెను. అపు డొకదివ్యవాణి ఆ బాలుని చెవుల కిట్లు వినఁబడెను.

ఓ బాలకా! నీవు నన్నిపుడు జూడజాలవు. నీధ్యానము నకు మెచ్చితిని. ఇంకొక జన్మమున నా భక్తుడవై జన్మింతువు అపుడు నన్ను జూడఁగలవని వినంబడెను. ఆ పలుకుల విని ఆనందపరవశుఁడై కాలమును బుచ్చుచుండ మరణకాలము సమీపించి మరణించెను. ఆ రీతి వేయి యుగములు గడచిన తర్వాత బ్రహ్మదేవుఁడు నిద్రించుతరి ఆ బాలుని యాత్మ బ్రహ్మవిశ్వాసములో గలిసి లోపల జేరెను. అపుడు విధాత మేల్కొని మరీచి మున్నగువారిని పుట్టించువో ఆ బాలునిఁ గూడఁ బుట్టించెను. అతఁడు బ్రహ్మవలన జన్మించినందున బ్రహ్మమానసపుత్రుఁ డనఁబరఁగెను. అతనినే లోకము నారదుఁడని పిలువఁదొడంగెను.

నారదుఁడు సదా హరిధ్యానాతత్పరుఁడై భక్తశిరోమణి యనిపించుకొనెను. అతఁడు దుర్మార్గులకు తన భక్తి నుపదే శించి మోక్షమును గలిగించుచుండెను. దక్షుని పుత్రులు సృష్టికిఁ బ్రతిసృష్టి గలిగింపఁగల శక్తిని, ప్రజానిర్మాణశక్తిని గలిగింపుమని గోవిందునిఁగూర్చి ఘోరతప మాచరించుచుం

డిరి. వారు తండ్రిమాట విని తప్పుదారినపడి చెడుదురని నారదుఁడు తెలిసికొనెను. అతడు వెంటనే దక్షకుమారులకడకేగి నివృత్తిమార్గోపదేశమొనరించెను. అప్పుడు వారు తమ తపమును మాని వైకుంఠమునకేగి శ్రీమహావిష్ణును భక్తితో గొలుచుచుండిరి.

ఆసంగతి దక్షుఁడువినెను. ఔరా! నారదుఁడు ప్రథమమునసే నాకొమారులను విష్ణుభక్తుల నొనరించి నాకపకార మొనరించెను. "ఇతఁడు స్థిరనివాసము లేకుండుగాక" అని శసించెను. ఆశాపఫలము ననుసరించి నారదుఁడు స్థిరనివాసము లేక త్రిలోకములఁ దిరుగుచు సదా శ్రీమన్నారాయణునిఁ గీర్తించుచు ప్రథను భక్తశిఖామణియనిపించుకొనెను.

ఆవల ఎందరో భక్తులు బయలుదేరిరి. ఆ భక్తులుద్భవించుటకు మూలకారకుఁడు మన నారదుఁడు. నారదుఁడు ఆజన్మ బ్రహ్మచారియై తాను దుర్మార్గులను సన్మార్గులుగ నొనరించి భక్తుల నొనరించుచు, తనదేఁ గానపుడు రమావల్లభునిఁ బ్రేరేపించి దుష్టుల శిక్షించి శిష్టులఁ బాలింపఁ జేసి లోకకల్యాణమును గూర్చుచుండెను. ఇట్టి మహాభక్తుని కొందఱు "తగవులమారి" యనియు, కలహభోజుడుఅనియు బిలుతురు. అది తప్పు తలంపు. నారదుఁడు సదాలోకబాంధవుఁడు. అతడు మూఁడు లోకములఁ దిరుగుచు సదా దైవభక్తినిఁ బ్రచార మొనరించుచుండును. మనము కూడ అట్టి మహాభక్తుని మార్గము ననుసరించి భక్తులమై మోక్షప్రాప్తికి ప్రయత్నించుట మంచిది.

---

2. భక్తప్రహ్లాదుఁడు

ఓ భక్తవర్యా! జగన్నాథ యాజ్ఞమేరకు శ్రీమహా విష్ణువు దుష్టశిక్షణ శిష్టపాలన కార్యముల నిర్వహించుచుం డెను. శ్రీ నారాయణుఁడు వైకుంఠమున ఆదిశేషుని తన పాన్పుగ నొనరించుకొని శ్రీదేవి భూదేవి తనకు సేవలొన రించుచుండ లోకములనెల్లఁ బాలించుచుండెను. శ్రీ మహా విష్ణువు ఏలోకమున యెప్పుడు పాపము లెక్కు-వై ధర్మము నశించునో అపుడు తానేదోయొకరూపమునవచ్చి పాపముల వృద్ధికి మూలకారకులను సంహరించి మరల ధర్మమును నెల కొల్పుఁ గలనవి చెప్పియుండెను.

అటులనె పూర్వము సోమకాసురుడను రాక్షసుని చేఁపరూపమును దాల్చి చంపి వాఁడొనరించు పాపకార్య ముల రూపుమాపి ధర్మమును నెలకొల్పెను, ఆవల మరల రాక్షసులు బలముగలవారై పాపకార్యములను జేయ మొద లిడిరి. అపుడు విష్ణువు తాఁబేటిరూపమున జన్మించి దానవుల దునిమి ధర్మమును నెలకొల్పెను.

ఆవలఁ గొంతకాలమునకుఁ కశ్యప మహర్షికి దితీదేవి గర్భమున, జయవిజయులను వారు శాపవశమున హిరణ్య కశిపుఁడు హిరణ్యాక్షుఁడుగజన్మించిరి. ఆయిద్దరు సోదరులును మహాబలవంతులై యుండిరి. అందు హిరణ్యాక్షుఁడు మిక్కి-లి గర్వించినవాఁడై ప్రచేతసుని పురంబుమీఁదికి దాడిసల్పెను అతఁడు హిరణ్యాక్షునికి భయపడినాయనా! నేను వద్ధుఁడనై

యున్నాను. నన్ను జయించుటవలనఁ బ్రయోజనమేమి. మహాబలపరాక్రమవంతుఁడను హరిని జయించినచోనీగొప్ప తనము కీర్తింపబడునని పలికెను.

అంతట హిరణ్యాక్షుఁడు హరిని జయించి వత్తునని బయలుదేరెను. అపుడు నారదుఁడు హిరణ్యాక్షుఁడు హరితో బోరొనరింపఁ బోవుచున్నాఁడని తెలిసికొనెను. అతఁడు వెంటనే హిరణ్యాక్షుని కెమిరేనాయనా! ఎచ్చటికేగుచుంటివని యడిగెను. అందుకు హిరణ్యాక్షుఁడు హరిని జయింపఁ బోవుచున్నానని యనెను. అపుడు నారదుఁడు నాయనానేనిపుడే వైకుంఠమునుండి వచ్చుచున్నాను హరి వైకుంఠమున లేడు. బహుశా నీకు భయపడి పరుగెత్తి యెందోదాఁగినటులున్నదని చెప్పెను.

అందుకు హిరణ్యాక్షుఁడు ఓనారదా! హరి భూమియందెచ్చట దాగియున్నను బట్టి వధించెదను. ఈభూమి నేగొనిపోయి సముద్రమున ముంచెదను. అపుడా హరి గాలిని బీల్చుటకైనను బయటికి రాకతప్పదు. అపుడు నేబొంచియుండి వానిని జంపెదనని భూమినిగొనిపోయి సముద్రమున ముంచెను. అపుడు భూదేవి శ్రీహరి కడకేగి హిరణ్యాక్షుని బాధనుండి తన్ను రక్షింపఁ బ్రార్థించెను. అపుడు శ్రీమన్నారాయణుఁడు బ్రహ్మదేవుని నాశికారంధ్రమునుండి యజ్ఞవరాహరూపమున యవతరించి రసాతలంబునకేగి హిరణ్యాక్షుని సంహరించి భూదేవినిఁ గాపాడెను.

శ్రీహరి తన యన్నయగు హిరణ్యాక్షునిఁ జంపెనని తెలిసికొని హిరణ్యకశిపుఁడు హరినిజంపి అన్నను జంపిన పగఁ దీర్చుకొనఁ దలఁచినవాఁడై మందరగిరికేగి బ్రహ్మను

గూర్చి ఘోరతపం బొనరించుచుండెను. హిరణ్యకశిపుఁ డారీతి యొంటికాలి బొటనవ్రేలిమీఁద నిలిచి తపస్సుజేయు చుండ నతనిచుట్లు చీమలపుట్ట పెరిగి యతనిని గనపడకుండ జేసెను. అప్పటికిని హిరణ్యకశిపుఁడుచలింపక తన తపమును సాగించుచుండెను.

హిరణ్యకశిపుఁడు హరిచేఁ జావులేకుండు నరములఁ బడయఁగోరి విధాతనుగూర్చి తపస్సు చేయుచున్నాఁడని దేవేంద్రుఁడు వినెను. అతని తపస్సు నెఱవేరిన చో దేవతలకు బాధలు తప్పవని యాతని తపస్సుకు విఘ్నముల గలిగింపఁ దలఁచి రంభ మున్నగువారిని బంపి తపస్సును విఘ్నమగు నట్లుఁజేసి రాఁగోరెను. అప్పటికిని ప్రయోజనము లేక పోయెను. అంతలో తపమాచరించు హిరణ్యకశిపుఁడు మరణింప ఆతనిపై పుట్టపెరిగినదని దేవేంద్రునకుఁ దెలిపిరి.

అపుడు దేవేంద్రుఁడు హిరణ్యకశిపుని పట్టణమును ముట్టడించి రాక్షసుల జయించి నిండుగర్భముతో నుండిన హిరణ్యకశిపుని భార్యయగు లీలావతీదేవిని చెఱగొని పోవు చుండెను. అపుడు నారదుఁడువచ్చి దేవేంద్రా! ఎందులకు లీలావతిని చెఱపట్టితివి, అది తప్పకదా! యనెను. అందుకు దేవేంద్రుఁడు మునిపుంగవా! స్త్రీలను చెఱబట్టుట తప్పే. ఈమెను నేను సంహరింపఁదలంపలేదు. ఈమె మహాదుర్మా రుఁడగు హిరణ్యకశిపునిభార్య, ఈమె పరిపూర్ణగర్భవతియై యున్నది. ఈమె గర్భమందెట్టి దుర్మార్గుడు జన్మించునో తెలియదు. హిరణ్యకశిపుడు మరణించెను. అతనికి జన్మం చినవాఁడు దేవతల బాధింపకుండ పుట్టినతోడనే యీశిశు వును జంపి యీమెను వదలఁదలఁచితినఁనెను.

అందుకు నారదుడు దేవేంద్రా! హిరణ్యకశిపుడు మరణించెనని యెవరుచెప్పిరి. అతడు మరణింపలేదు. నేడో రేపో తపము పూర్తిగావించి విధాతలను దేవతలను రూపు మాపగల వరములబడసి రానున్నాడు. ఈమెను వదలి సురేంద్ర రాజ్యమును గాపాడుకొను యుపాయము నాలోచించుకొనుమన సురరాజు లీలావతిని నారదునికడ వదలి వెళ్ళెను.

అపుడు నారదుడులీలావతినిదన యాశ్రమమునకుగొని పోయి వారిపై పగసాధింపగోరిన హిరణ్యకశిపుని, యతని పుత్రుని మూలమునసే నశింపజేయుట మంచిదని విష్ణువిరోధి యగు హిరణ్యకశిపునికి జన్మింపబోవుశిశువును విష్ణుభక్తునిగ మార్పుదలచెను. అతడు లీలావతికి మంత్రోపదేశ మొన రింతునని చెప్పి మెల్లగ గర్భమందుండిన శిశువునకే నారా యణమంత్రము నుపదేశించెను.

అంత మందరాద్రియందు తపమొనరించు హిరణ్య కశిపుడు తపమున విధాతను మెప్పించెను. బ్రహ్మప్రత్యక్షమై హిరణ్యకశిపుడు కోరిన వరములనెల్ల ప్రసాదించి కశ్యపకుమారా! ఈ వరములన్నియు ఫలించుటకు నీవు సన్మార్గుడవై మెలంగి శుభములు బడయుమనెను.

ఆరీతి విధాతవలన వరములబడసి హిరణ్యకశిపుడు తన పట్టణమున కరిగి దేవేంద్రుడొనరించిన కార్యములం దెలిసికొని దేవేంద్రునిపైకి యుద్ధమునకుబోయి జయించి రాజ్యభ్రష్టు నొనరించెను.

అచ్చటినుండి హిరణ్యకశిపుడు, నారదమని యాశ్ర మమునకేగి యాతని సత్కారములబడసి నారదుని నుతించెను నారదుడు రాజేంద్రా! లీలావతీదేవి మగశిశువును బ్రస

పింపఁగలదు. ఆయర్భకుఁడే నీకుసద్గతులగలిగించు వాఁడగును ఇఁక నీభార్యను బిలుచుకొనిపొమ్మనెను. హిరణ్యకశిపుఁడు నారదునకు భక్తితో నమస్కరించి మునిపుంగవా మీ సహాయమును మరువఁజాలనని వేయివిధములఁ బొగడుచు భార్యా సమేతుఁడై తన పట్టణమును జేరెను.

ఆవలఁ గొన్నిదినములకు లీలావతీ గర్భమున మగ శిశువు జన్మించెను. ఆశిశువునకు ''ప్రహ్లాదుఁడు''అని నామకరణ మొనరించిరి. ఆశిశువును అల్లారుముద్దుగఁ బెంచుచుండిరి. ఒక నాఁడు లీలావతి కుమారుని బందరు యుయ్యాలలో బరుండబెట్టి యూచుచుండెను. ఆశిశువును జూచితని హిరణ్యకశిపుడువచ్చి చూచెను. ఆశిశువు నిదిరించుచు ''నారాయణ'' అని యనెను.

ఆపలుకు విన్నతోడనే హిరణ్యకశిపుఁడు చెవులుమూసికొని ''ఔరా! మాటలాడలేని యీయర్భకుఁడు నావిరోధినామమునుచ్చరించుటజూడ విపరీతముగనున్నది. ఈశిశువు నేదో గ్రహము బాధించునటులున్నది, అని తన రాజ్యమున గల సుప్రసిద్ధ మాంత్రీకుల రప్పించి రక్షలఁ గట్టించెను.

ప్రహ్లాదుఁడు దినదినాభివృద్ధిఁజెందుచునల్లారుముద్దుగ మాటాడనేర్చెను. అదేమి చిత్రమో ఆబాలుని నోటనుండి ''కేశవా! నారాయణా! మాధవా!'' అను హరినామముదప్ప తదితర పదములు వెడలకుండెను. అందుకు హిరణ్యకశిపుఁడు కుమారుని బుజ్జగించుచునాయనా! హరి పాపాత్ముఁడు. అతని నామము నుచ్చరించిన నరకముతప్పదు. ఇఁకముందెప్పుడు గాని యాపేరును పలుకవలదని బోధించెను. ఆ యర్భకుఁడు మాత్రము హరినామస్మరణ వదలకుండెను.

అపుడు హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదుని తొడపై గూర్చుండబెట్టుకొని నాయనా! నీకు మంచి రత్నాలహార మును జేయించి మెడలోవేసెదను, బంగరు జరీయంగీని దెప్పించి యిత్తును. ఆడుకొనుటకు మంచి బొమ్మలఁ దీసికొని వత్తును. తినులకు మధురపదార్థములఁ జేయించెదను. నీవు మాత్రము యీమహాపాపియగు హరిపేరును నీనోట రానీయ వలదని మంచినూటలతోఁజెప్పి చూచెను గానిప్రహ్లాదుఁడు ఓం నారాయణా! యనుట యూనలేగు. అపుడు హిరణ్యకశి పుఁడు మఱోయొక మార్గమును గనిపెట్టెను. ప్రహ్లాదా! మన వంశము చాలా పవిత్రమైనది ఆ హరి మనవంశీకులకు పర మవిరోధి. నీపెద్ద తండ్రిని జంపినది యాదుర్మార్గుఁడగు హరి యేసుమా! అట్టి పగతునిపేరును నీవు స్మరించినచో నీకు పాపము తప్ప''దని బోధించెను. ఆప్రయత్నము విఫల మాయెను. ప్రహ్లాదుఁడు గోవిందుని నామస్మరణమానలేదు.

అపుడు హిరణ్యకశిపునకుఁ ప్రహ్లాదునిపై యపరిమిత కోపమువచ్చెను. కుమారునిఁజూచి కన్ను లెఱ్ఱఁ జేసి పండ్లు పడపట గీటుచు ఓరీ! ఈసారి శ్రీహరి గిరిపేరును మఱునక నాయెదుటఁ బలికినచో నిన్ను జంపెదనని కట్టిసిఁ జూపిం చెను. అందుకుఁ బ్రత్యుత్తరము ప్రహ్లాదుని నోటినుండి దామోదరా! యని విననాయెను. ఈరీతి హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదునిఁ దనమార్గమునకుఁ ద్రిప్పుకొనుటకు చతుర్వి ధోపాయములఁ బ్రయోగించియుఁ ప్రయోజనము లేకఁ జూచి చుండెను.

ఆవల హిరణ్యకశిపుఁడు రాజసగురుప్రోహితులగు చం డుఁడు అమర్కుఁడు అనువారలఁ బిలిపించి మీరు నాకు గురు

వులు. మీతండ్రి శుక్రాచార్యుడు మాకులము నుద్ధరించెను. మీరును మాకుం దగినట్లు సహాయపడక తప్పదు. నాకుమారుఁడు ప్రహ్లాదుఁడు అయి దేండ్లవాఁడైనాఁడు. వానికెవరో ప్రయోగ మొనరించి నటులున్నది. వానినోట సదా మన విరోధినామముతప్ప వేరు పలుకు వెలువడకున్నది. మీరు సర్వ ప్రయత్నము లొనరించి వానిని మనవిరోధి మార్గము నుంచి తప్పించి మనమార్గమునకుం ద్రిప్పవలెను, మీరీకార్య మున మాకుఁ ద్రోడ్పడి ప్రహ్లాదుని సన్మార్గు లొనరించినచో మీకు మంచి బహుమతు లొసంగుదుననిపుత్రుని వారివెంట బంపెను.

చండామార్కులు ప్రహ్లాదుని తమ పాఠశాలకుఁ గొంపోయి, బుద్ధికుశలతగల యితర రాక్షస బాలురతో జదివించుచుండిరి. ప్రహ్లాదుఁడు చండామార్కులు నేర్పిన విద్యను యితర బాలురకంటె బాగుగ నేర్చుకొనుచుండెను. అతఁడు స్వయముగ హరికృపవలన నేర్చిన చదువును మాత్రము మరువకుండెను. ఒకనాఁడు దానవపతి చండామార్కులను ప్రహ్లాదుని బరీక్షింపఁదలఁచి పిలుచుకొనిరమ్మనెను. రాజాజ్ఞ ననుసరించి ప్రహ్లాదునితో విచ్చేసిరి. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని ముద్దిడుకొని ''నాయనా! గురువులు నీకేమి నేర్పిరో తెలుపుము'' అనెను. అందుకు ప్రహ్లాదుఁడు ''తండ్రీ! గురువులు నాకు సకల విద్యల నేర్పిరి, నాయందు దయగలిగి వారికి గురుదక్షిణ నొసంగి పంపుడు. నే నచట నేర్వఁదగిన విద్య నేర్చితిని'' అనెను.

అపుడు హిరణ్యకశిపుడు ''నాయనా! నీగురువు లేమని బోధించిరో చెప్పుము చూతము'' అనఁగా ప్రహ్లాదుఁడు

"తండ్రీ ఈబూటకపు ప్రపంచము గాఢాంధకారమయమై వెలయుచుండ, మనము సంసారమను కూపమునందబడి దరిగానలేకున్నాము. ఆ కూపమునుండి బయటికి రాగోరినచో రమాపతి నామమును భజింపక తప్పదు" అనెను. ఆ మాటలు విని వినకముందే తోడమీద గూర్చుండబెట్టుకొన్న ప్రహ్లాదునిగ్రిందబడునట్లుగ్రోసి హిరణ్యకశిపుడు చండామార్కులతో జరచురజూచి "మీరు గురువులు బ్రాహ్మణులని నమ్మి నాకుమారు నప్పగించితిని, వానికి నా విరోధి విద్యల నేర్పించి పిలుచుకొని వచ్చితిరి. మిమ్మేమి చేసిన పాపము రా" దనెను.

అందుకు చండామార్కులు "దానవేంద్రా! ప్రహ్లాదునకు మేము నేర్పిన విద్యవేరు, మేము నేర్పిన విద్యను బాగుగ నేర్చియున్నాడు. ఇక్కడికివచ్చి మేము నేర్పిన విద్యను మరచి స్వయముగ నేర్చిన విద్యను మీకడ వల్లించెను. ఏలకో ప్రహ్లాదుడు వేరుమార్గమును గ్రొక్కినాడు. అతడు మావిద్యను లెక్కచేయుటలేదు, అతని కెవరో మనవిరోధి విద్యను నేర్పిరి. ఆ చదువును మాన్పింప మావలనగాదనిరి."

అపుడు హిరణ్యకశిపుడు శుక్రాచార్యులవారినిరప్పించి ప్రహ్లాదుని గుణమును మార్పింపగోరెను. ఆచార్యులు ప్రహ్లాదుని బిలుచుకొని వెళ్లి దానవులకు వలయువిద్యలన్నిటిని నేర్పెను. ప్రహ్లాదుడావిద్యల నన్నింటిని నేర్చెను. తన చదువును మాత్రము వదలకుండెను. ఒకనాడు శుక్రాచార్యుడు భోజనమునకు వెళ్ళిన సమయమున ప్రహ్లాదుడు రాక్షస శాలురందరకు తన విద్యను బోధించి విద్యార్థులందరిని హరిభక్తులగావించి హరిభజనగ జేయుచుండెను.

ఆచార్యు లదిచూచి కోపించి దానవేంద్రుని కడకేగి ప్రహ్లా
దుఁడు మనదారికి రాకుండుటయేగాక తోడి దానవ బాలు
రను హరిభక్తుల నొనరించుచున్నాఁడు. ఇట్టి కుమారుఁడు
నీకేల జన్మించెనో తెలియదు. ఈ బాలుఁడు నీకుమారుఁడు
కాఁడు. నీకు మారకుఁడుగా జన్మించినటులున్నది. ప్రహ్లాదుఁడు
దానవకులమును నాశనమొనరింప జన్మించినాఁడు. వీఁడు
మనుటకంటె జచ్చుటయె శ్రేయస్కరమనెను.

అపుడు దానవేంద్రుఁడు తనవంశమునకుఁ గళంకము
నాపాదించెడి ప్రహ్లాదునిఁ జంపఁ దీర్మానించెను, ప్రహ్లాదుని
రాక్షసుల వశమొనరించి చంపుఁడని కట్టడి యొనరించెను.
రాక్షసులు ప్రహ్లాదుని శిరమును ఖండింపఁబోయిరి. వారి ఖడ్గ
ములు ప్రహ్లాదుని కంఠమును ఛేదింపజాలక పోయెను. పర్వత
శిఖరమునుండి తల్లక్రిందుగ బడఁద్రోసిరి. ప్రహ్లాదుఁడు హరి
నామస్మరణ గావించుచు చెక్కుచెదరకుండెను. సముద్రమున
బడవైచిన సురక్షితముగ గట్టునుజేరి శ్రీకాంతుఁడు నన్ను
గట్టుజేర్చె ననుచుండెను. క్రూరమృగముల ముందు బడ
వైచిరి. సింహ శార్దూలము లతనిఁజూచి భయపడి సరుగెత్తు
చుండెను. కడకు విషమును ద్రాపిరి. ప్రహ్లాదుఁడు మరణింప
లేదు. అపుడు దానవులు ప్రహ్లాదుని జంపుట కష్టమనియు,
ఎన్నివిధములఁ బ్రయత్నించినను చావలేదనియుఁ దెలిపిరి.

హిరణ్యకశిపునకు దిక్కుతోచలేదు. ఎన్నివిధములఁ
జంపఁ ప్రయత్నించినను మరణింపకుండుటకుఁ గారణమేమై
యుండును.' ఈ బాలునకుఁ జావులేని మంత్రముల నెవ్వరైన
నేర్పియుందురా? లేక దివ్యౌషధముల సేవించియుండునా?
దేవతల జయించిన నాకీ బాలునిఁ జంపుమార్గము కనబడ

కున్నాడే అని చింతించుచు మరలఁ బ్రహ్లాదునిఁ బిలుచుకొని రమ్మనెను.

రాక్షసులు ప్రహ్లాదుని బంధించి తోడ్కొనివచ్చి హిరణ్యకశిపుని యెదుట నిలిపిరి. అతఁడు ప్రహ్లాదునిఁ దిలకించి ''నాయనా! యిప్పుడైన నామాటల వినుము. ఇవి నాకడపటి హితవాక్కులుగా భావింపుము. తండ్రిమాటలధిక్కరించుట యవినీతి యనిపించుకొనును గదా యనెను. అందుకు ప్రహ్లాదుఁడు తండ్రీ! మీమాటలలో సత్యము లేకపోలేదు. తల్లి తండ్రి గురుదైవములలో నేరినిగాని ధిక్కరించుట ధర్మము కాదు. పైనలుగురిలో నెవరుగాని సన్మార్గమును బోధింపక చెడుమార్గమును బోధించినచో నట్టివారిని ధిక్కరించిన పాపము రాదు, నీవు నాతండ్రివి. నేను నిష్ప్రయోజకుఁడనే నీవు నాకు సరియగు మార్గమును జూపిన నాకది సరిపడుట లేదు. నీవు వేయివిధములఁ జెప్పినను శ్రీహరి భజనమును మానఁజాలను. ఇది నాదృఢసంకల్పము. ఇఁక నీయిష్టమనెను.

అందుకు దానపతియుగ్రుఁడయి మండిపడి ''ఓరీ! నేనే నిన్ను స్వయముగఁజంపఁబూనితిని. నిన్నెవరు రక్షింపగలరో చెప్పుము'' అనెను అందుకు ప్రహ్లాదుఁడు ''తండ్రీ నన్ను! రక్షించువాఁడు శ్రీహరి యని పలుమారు చెప్పితిని. ఎరల అడుగుట సరియగునా'' యనెను. అందుకు హిరణ్యకశిపుఁడు అటులైన ముందు నీహరినిఁ జూపుము. వానినిఁబట్టి చించి చెండాడి యావల నిన్నుఁ జంపెదననెను. అప్పుడు ప్రహ్లాదుడు శ్రీహరి లేని స్థలమే లేదు. శ్రీహరిని నీవు చంపఁజాలవు. అతని భక్తుఁడీప్రహ్లాదునిగూడ నీవు బరిమార్పలేవు. నారా

యణుఁడు నీవు కోరినచోటఁ గనిపింపఁగలడు సుమా! యనెను.

అందుకు హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదా! నీహరిని యీ కంబమునఁ జూపుమని యొక స్తంభమును తనచేతిదట్టెను అపుడు వెంటనే యా స్తంభమును జీల్చుకొని నరసింహరూప మున వచ్చి హిరణ్యకశిపుని బట్టి తొడపైనిడుకొని తన గోళ్ళతోఁ బొట్టఁ జించి వాని ప్రేగుల ధరించి క్రోధపూరి తుఁడయి యుండెను.

అపుడు శ్రీలక్ష్మీదేవి యొక ప్రక్కను, బ్రహ్లాదుఁడు రెండవప్రక్కను కరములజోడించి శ్రీహరిని శాంతింపుమని ప్రార్థించిరి. నారదుఁడు హరిని గీర్తించుచు వచ్చి నరసింహావ తారమును జాలింపఁగోరెను. శ్రీహరి తన భక్తుల ప్రార్థనల విని తన యవతారమునుజాలించి వైకుంఠమునకు లక్ష్మీస మేతముగ వెళ్ళెను.

3. భక్తవిభీషణుఁడు

శ్రీ వైకుంఠపురమున శ్రీమహావిష్ణువు ఆదిశేషుని తన పాన్పు నొనరించుకొని పరుండియుండెను. శ్రీ లక్ష్మీదేవియు గోవిందుని పాదములఁ బిసుకుచుండెను. జయవిజయులను ద్వారపాలకులు ద్వారమునఁ గాచియుండిరి.

అపుడు సనకసనందనాది మునివర్యులు శ్రీమన్నారాయణుని దర్శింపవలెనను గుతూహలమున వచ్చిరి. అపుడు ద్వారమును గనిపెట్టుకొనియుండిన జయవిజయులు భగవంతుని దర్శించుట కిపుడు సమయయుగాదని మునులకుఁ బ్రవేశమొసంగుటకు సమ్మతింపకపోయిరి. అపుడు మునిపుంగవులకు గోపమువచ్చెను. ఇపుడు గోవిందుని దర్శించియే తీరవలెనని పట్టుబట్టిరి. అందుకు జయవిజయులు వీలుపడదనిరి. అందుకు మునులు మమ్మడ్డగించు యధికారము మీకెవరిచ్చిరి. మాకొనరించిన న్యాయపక్షపాతికి మీరు రాక్షసులై జన్మింతురుగాక యని శపించి లోపలికేగి విష్ణువును దర్శించి వెళ్ళిరి.

అపుడు జయవిజయులు ఔరా! మునుల ప్రభావము తెలుంగకపోతిమి. వారికిఁ బ్రవేశమొసంగిన నారాయణుఁడు కోపించునేమోయని భయపడితిమి. ఇది మనము కావలయునని యొనరింపలేదు. ఈ సంగతివిచారింపక మునులు ముంకొపులై శపించివెళ్ళిరి. మనము రాక్షసులమై జన్మించకతప్పదు. ఔరా! సదా హరి సేవాతత్పరులమగు మనకికసద్గతి యెటుల కలుగును. ఋషులకోపము రిత్తపోవునదికాదు. సరి మనము

ముకుందుని కడకేగి జరిగిన వృత్తాంతమును నివేదించి శాప విమోచన మొనరింపఁ బ్రార్థింతమని విష్ణు సన్నిధికేగిరి.

గోవిందుఁడు జయవిజయులు ఖిన్నులై వచ్చుటజూచి వారి విచారమునకుఁ గారణమేమని ప్రశ్నించెను. అందుకు వారు జరిగిన వృత్తాంతమును విన్నవించి మునుల శాపము నుండి విముక్తుల గావింపవలెననియు, హరిసేవను వదలి దాన వులుగ బుట్టుట మాకు కష్టము లేదనియు విన్నవించిరి.

అందుకు శ్రీహరి జయవిజయులారా! యతుల శాపము రిత్తపోవునదికాదు. వా శాపమునుండి మిమ్ము విముక్తులఁ జేయుట కానిపని. మీరు రాక్షసవంశమున జన్మింపక తప్పదు. మీరు నాభక్తులు కాబట్టి నేనుగూడ మీకొఱకై వేరురూపమున జన్మించి మిమ్ముల వైకుంఠమునకు వచ్చునట్లు జేయుదునని చెప్పెను.

బ్రహ్మత్రయమున మూఁడవబ్రహ్మయగు విశ్వో బ్రహ్మకడకు సుమాలి తన యనుంగుపుత్రియగు కైకసిని వేళగాని వేళనఁబంపిపుత్రసంతానమునుఁగోరి, సంతానమును బడసి రాఁగోరెను. కైకసి కన్యయయ్యుఁ దండ్రియానతి మీరంజాలక సాయంసమయమున విశ్వోబ్రహ్మను సమీపించి పుత్రభిక్షఁబెట్టుమని ప్రార్థించెను.

అపుడు విశ్వోబ్రహ్మ యించిదని యోకైకసీ! నీవు సంధ్యాసమయముఁ గామపీడితవై జనుదెంచితివి. కనుక నీకు జనించు కుమారులు దుర్మార్గచక్రవర్తులగు రాక్షసులై యుందురనెను. అందుకుఁగైకసి మహాత్మా! దయామయుఁడ వగు నీవు యీలాగు సెలవిచ్చిన యెట్లు. నాయందు దయ యుంచి సుపుత్రులఁ బ్రసాదింపుమనెను.

అందుకు విశ్వోద్భవ్మా కైకసీ! కాలదోష ప్రభావమును దప్పింప వీలుపడదు. నీవింతగ బ్రార్థించుచుంటివి గాన నీయందుద్భవించు కుమారత్రయమున యిద్దరు దుర్మార్గులును, కడపటివాఁడు సద్వర్తనుఁడుగా నుదయించును పొమ్మనెను. ఆవలఁ గొన్నాళ్ళకుఁ గైకసి గర్భంబున ముగ్గురు పుత్రులును ఒక పుత్రికయు జన్మించిరి. ఆ ముగ్గురు కుమారులలో మొదటివానికి రావణుఁడనియు, రెండవవానికి కుంభకర్ణుఁడనియు, మూఁడవవానికి విభీషణుఁడనియు, పుత్రికకు శూర్పణఖ యనియు నామకరణ మొనరించిరి.

ఆ ముగ్గురు పుత్రులలో రావణ కుంభకర్ణులు బాల్యము నుండియే దుర్మార్గులను పేరుగాంచిరి. మూఁడవవాఁడగు విభీషణుఁడు సన్మార్గప్రవర్తనుఁడై మంచివాఁడను కీర్తిని సంపాదింపఁ గలిగెను. అడబిడ్డ శూర్పణఖ రావణ కుంభకర్ణుల చెల్లెలని యనిపించుకొనెనేగాని విభీషణుని సోదరియని యనిపించుకొనఁజాలకపోయెను.

అంతట రావణ కుంభకర్ణులు దేవతలజయించి స్వర్గమును శాసింపవలెనను తలంపుతో బ్రహ్మనుగూర్చి తపంబొనరించి తీవ్రమగు వరములఁగాంచి రావలెనని నిశ్చయించుకొని గోకర్ణాశ్రమమునకుఁ జనిరి. విభీషణుఁడు తానుగూడ బ్రహ్మనుగూర్చి తపమాచరించి మంచివరములఁ బడయఁగోరి సోదరుల వెంట గోకర్ణాశ్రమమునకుఁ జనినవాఁడయ్యె.

అన్నదమ్ములు ముగ్గురును వేరువేరుగ హోమగుండము లేర్పరచుకొని ఘోరతపము నాచరింప మొదలిడిరి. రావణ కుంభకర్ణులు మహాభయంకర తపమునకుఁ గడంగిరి. విభీషణుఁడు శాంతయుత తపము నాచరించుచుండెను. రావణ

కుంభకర్ణుల ఘోరతపోవహ్ని జ్వాలలు స్వర్గమునుగూడ మాడ్చివేయగల తీక్ష్ణ రూపమునుదాల్చెను. ఆ వేడికిఁ దాళలేక దేవతలు విధాతకడకేగి రావణ కుంభకర్ణుల తపోవహ్ని జ్వాలల సహించుట కష్టముగనున్నది కనుక వారికిఁ బ్రత్యక్షమై యుచితరీతి వరములఁ బ్రసాదింపుమని ప్రార్థించిరి.

అపుడు వాణీపతి రావణ కుంభకర్ణులకుఁ బ్రత్యక్షమై వలసిన వరములఁ గోరుకొండనెను. అపుడు రావణుఁడు బ్రహ్మను స్తుతించి దేవా! నాకు దేవతలనల్లను, గంధర్వ యక్ష విద్యాధర అప్సరస కిన్నర, కింపురుషాదులనలన జావు రాకుండ వరము బ్రసాదింపుమన బ్రహ్మ తథాస్తుయని దీవించెను. అవల కుంభకర్ణుని వరములఁ గోరుకొనుమనెను. అపుడు సరస్వతి వాని నాలుకయందుఁ జేరి ఆరునూసములు నిద్రయు, అవల ఒకనాఁడు భోజనముచేయునట్లును వరమునడుగునట్లుసేసెను. విధాత అటులనె యగుగాక యని విభీషణుని కొఱకేగి వరమును వేడుకొనుమనెను. అపుడు విభీషణుడు దేవా! నేను యేయాశ్రమమును స్వీకరింపగోరినయాయాశ్రమ ధర్మముల నెరవేర్పఁగలశక్తియు, బ్రహ్మాస్త్రము తనకు వశమగునట్లును వరమును బ్రసాదింపుమనెను. విధాత మంచిదని విభీషణుని యాశీర్వదించి యదృశ్యుడై పోయెను.

విధాతవలన బడసిన వరప్రభావంబులన గర్వించిన రావణుఁడు లంకాపట్టణమునేలెడి కుబేరునిమీఁదికి యుద్ధమున కేగి అతనిని జయించి లంకాపురమును స్వాధీనమొనరించుకొని యడ్డులేక తనయిష్టప్రకారము పాలింపఁదొడంగెను. అంతటికంటె పెద్దవాఁడగు రావణుఁడు మయునికూఁతురగు మండోదరిని వివాహమాడెను. బలికూఁతురగు వజ్ర

జ్వాలయనుకన్యకనుదెచ్చి కుంభకర్ణునకు భార్యనొనరించెను. విభీషణునకు శైలూషుండనబరుగు గంధర్వుని బిడ్డయగు (సరసును) వివాహమొనరించినవాఁడయ్యె. తన చెల్లెలగు శూర్పణఖను విద్యుజ్జిహ్వుఁడను వానికిచ్చి పెండ్లి యొనరించెను. అంతవఱకు ఆసోదరత్రయమున భేదాభిప్రాయములు పొడసూపలేదు కాని, విభీషణునియాత్మ వారియాత్మలతో సైకీభవింపకుండెను.

ఆవల శ్రీమహావిష్ణువు రావణకుంభకర్ణుల యాపమున జన్మించిన జయ విజయులను వైకుంఠమునకుఁ జేర్పవలసిన యవసరమువచ్చెను. రావణకుంభకర్ణుల నిర్జింపకున్న జయ విజయులకు శాపదోషముపోదు. అందువలనఁ దానునరుఁడై దశరథ రాముడుగ జన్మించి, దేవతలనెల్ల వానరులుగ జన్మించునట్లొనరించి రావణకుంభకర్ణుల సంహారమునకుఁగారణము గల్పించెను.

శ్రీరాముఁడు పితృవాక్యపరిపాలన జేయునెపమున శీతాదేవి లక్ష్మణులతో దండకాటవినిఁ జేరెను. దేవతలు వానరరూపంబుల గొని దండకాటవిలోఁ గ్రుమ్మరుచుండిరి. శ్రీరాముఁడు రావణాదులకు మాయఁగల్పించెను. రావణునిసోదరి శూర్పణఖ యవినీతిని బ్రకటింప లక్ష్మణునిచే ముక్కు-చెవులఁ గోయించిపంపి రావణునికోపము నినుమడింప జేసెను.

రావణుఁడు తనసోదరికిజరిగిన పరాభవమును కారణముగఁ జేకొని మాయామృగరంగమునుబంపి రామలక్ష్మణులు సీతాదేవిని విడిచి దూరముగఁ బోవునట్లుచేసి యెంటరిగనుండు ఒంటరిని యెత్తుకొనిపోయి లంకలోనిడెను. రావణ

కుంభకర్ణాది రాక్షసులందఱు శ్రీరాముని మానవమాత్రుఁడని భావించి, మానవుఁడు తమ్మొదిరింపఁజాలఁడను గర్వముతో నుండిరి.

అపుడు విభీషణుఁడు రావణునిఁజేరి ''అన్నా! శ్రీరాముఁడు మానవమాత్రుడు కాఁడు, శ్రీహరియే రాముఁడై జన్మించెను. లక్ష్మీసీతాదేవీరూపమున యవతరించినది. పరనారులఁబట్టి బాధించుటయే మహాపాతకమందురు. ఇఁక నీవన్నవో శ్రీమన్నారాయణుని భార్యను బట్టితెచ్చితివి. ఇందువలన నీకేలాభము కలుగదని నేనెఱుంగుదును. కనుక నాపలుకులవిని సీతను మఱలఁ గొనిపోయి శ్రీరామచంద్రునకర్పించి శ్రీరామునిఁగోరుమని హితవాక్యములాడెను. విభీషణుని హితవాక్కులు రావణునిచెవులకుములుకులైతోఁచెను.

అంతట శ్రీరాముని యానతిఁగొని సీతనువెదకుచు ఆంజనేయుఁడు లంకకువచ్చెను. శ్రీరాముముద్రికను జానకీదేవి దొసఁగి త్వరలో శ్రీరాముఁడువచ్చి రావణాదుల సంహరించి నిన్ను గొనిపోఁగలఁడు భయపడవలదనిచెప్పి వెళ్ళుచుండ రాక్షసులు హనుమంతునిబట్టి రావణునికడకుఁ గొనిచనిరి. రావణుఁడు ఆంజనేయుని దండింపఁగోరెను కాని విభీషణుఁడు ఆంజనేయుఁడు రామభక్తుడని, దూతగావచ్చిన వానిని దండించుట రాజనీతికాదని తప్పించెను. అపుడురావణుఁడు హనుమంతునితోఁకకు నిప్పంటించి కాల్చి పంపుఁడనెను. అపుడు రాక్షసులు హనుమంతుని తోఁకకు నిప్పంటించిరి. అదేసమయమని యాంజనేయుఁడు లంకను గాల్చి బూడిదగాఁజేసి రామునిఁజేరి సీతాదేవి క్షేమముగ నున్నదని చెప్పెను.

ఆవల విభీషణుఁడు మఱలఁ దనయన్న రావణునికడ కేగి ''అన్నా! నాహితవాక్కు-ల నాలకింపుము. శ్రీరాముఁడు మనవంశ నాశనమొనర్ప జన్మించిన శ్రీహరితప్ప వేరు కాడు, అట్టిసర్వేశ్వరునితోఁ బగకల్పించుకొంటివి. ఇప్పటికే రామచంద్రుఁడు మనరాక్షసులలో ముఖ్యులనఁగా తాటక ఖరదూషణ మారీచాదుల దునుమాడెను అతనిని మన మేమియు జేయజాలకపోతిమి. ఆసల రామునిదూత వచ్చి మనకించుకయు భయపడక తనకార్యమును సాధించుకొని వెళ్ళుచు లంకాపట్టణమును పూఁడిదగాఁ జేసిపోయెను. కనుక నీవిప్పటికైన నను నామాట లాలకించి రాఘవునితోవైరమును మాని సీతాదేవిని దీసికొనిపోయి యాతనికొసఁ జేమాపణ గోరుము. అపుడు శ్రీరాముడు మనల గనికరించిన గనికరింప వచ్చును. మనము పగసాధింపబూనుట కొఱవితోఁ దలగోకి కొనిన చందమగును. ఈవిషయమును నెద్దవాడవగు నీకుఁ దెలిసియే యున్న''దనెను.

ఆమాటల విని రావణుడుకోపోద్రేకుఁడై మండిపడుచు ''ఓరీ! నీవు నాతమ్ముడవు కావు. నాయెదుట నిర్భయముగ తుచ్ఛుడగు నరునిబొగడుచు, రాక్షససార్వభౌముఁడనియైన దలఁపక, సీతను గొనిపోయి వాని కర్పించి శరణు వేఁడుమని యెదవు, నాకు పితృకిమందు నూరిపోయఁ దలఁచితివి. నీవిఁక నాయెదుట నీరామునిగీమునిపొగడిని కో సహింపఁజాల''నని యనుచుండ కుంభకర్ణుఁడు ఆఱుమాసముల నిద్రనుండి లేచి యన్నను దర్శింపనెంచి ''అన్నా! నే నేపొంచి మండనారదుఁ డడ్డమువచ్చి నాయనా! సీతాదేవిని రామున కర్పించుటయే శ్రేయస్కరము. జాగ్రత. రాముఁడురాక్షసవంశ మూలసిద్ధాంత

మొనరించుటకు జన్మించిన శ్రీహరి యగుననెను. ఆ మాట లకు రావణుఁడు కోపమును సూచించుటఁ గనిపెట్టి సోదరా! అట్టి రాఘవుఁడు మన రాక్షసులలోఁ గొందఱఁ జంపి తన దూతను బంపి మన పట్టణమును గాల్పించెనని వింటిని. ఇఁక సహింపరాదు. రాముని బరిమార్పింపలసిఁ దే యని భోజన మునకు వెడలెను.

అందుకు విభీషణుఁడు లేచి వెంటనే అన్నా! మొదట కుంభకర్ణుఁడు విన్నవించినది సత్యము. మీరు అమాటలు విని నంతనే కోపము నభినయింపఁ జూచి వెంటనే సందర్భమును మార్చి మీ ముక్కునకు సూటిగ మాటాడి తప్పించుకొని భోజన నెపమున దర్బారునుండి వెడలెను. ఈ సభయందలి మీ మంత్రులకే గాక, పరివారమున కంతటికి రామునితో వైరము అగ్నితో చెలగాటమట యని తెలియును. అయిన వారు మీ కెదురాడలేక మిన్నకుండిరి. నేనట్టివాఁడనుగాను. నీ సోదరుఁడను. సర్వదా నీ శ్రేయస్సునేగాక మన దానవ వంశ క్షేమమునే గోరువాఁడను, రామునిపై బగసాధించుట మానుము. అన్యాయముగ మన పవిత్రవంశ నాశన మొన రింపకుము. ఇది నా వినయపూర్వకమగు ప్రార్థన. ఆవల నీ యిష్టమని కూర్చుండెను.

అపుడు ఇంద్రజిత్తు తన యాసనమునుండి లేచి పిన తండ్రియగు విభీషణుని ధిక్కరించుచు నీవు మాయెమట పగ తునిగూర్చి పొగడకుము. నీవు మారాక్షస కులమునఁ జీఱ పురుగువలె జన్మించితివి. నీవల్లనె మా వినాశమగునట్లున్నది. ఇట్టి మాటలవిని నేను సహింపఁజాలను. నిన్ను పినతండ్రియని వదలితిని అని విభీషణుని యవమానపరచెను.

అంత రావణుడు విభీషణునిగని కన్నులనుండి నిప్పుల గురిపించుచు ''ఓరీ! నీవు నాతమ్ముఁడవు కావు. నీవు సదా నాపగవాని దుర్గుణముల వర్ణించుటయేగాక, వానికి లొంగి సీత నర్పింపుమని యందువు, వానిని భగవంతుఁడని నుతించెదవు. నేను నిన్ను సహింపఁజాలను. నీవు నారాజ్యమునుండి మర్యాదగ నెళ్ళిపొమ్ము, అటులఁ బోకున్నచో నిహతుఁడవు గ త్తిరింపుమని రాజ్ఞ సేయుదును, నీవు నిభగవంతునిఁ జేరి నాపైకి యుద్ధమునకు బిలుచుకొనిరమ్ము. నిన్నును నీహఁనిబట్టి చించిచెండాడి వానిపైకుంరమునునావశమొనరించుకొని సర్వేశ్వరుడనై సర్వలోకముల బాలించెద చూడు''మనెను.

అపుడు విభీషణుఁడు ఇఁక ప్రయోజనము లేదని ''అన్నా! సోదరిని ధిక్కరించుట పాడిగాదని హితోపదేశమొనరించితిని. నాహితవాక్కులు నీకు యహితముగ వినఁబడెను, నీవు నానీతిని వినవలయు, నీవలన మన వంశనాశనము తప్పదనియు నాకుఁదెలియును, అయిననునాధర్మమును నేను నిర్వర్తించితిని. శ్రీమహావిష్ణువును దూలనాడు నీరాజ్యముండుండి పాపము నాపాదించుకొనుటకంటె శ్రీరాముని పాదపద్మములఁ జేరి సద్గతిని సంపాదించుకొనుట మేలు, ఈ ఇంద్రజిత్తు పినతండ్రిని దూలనాడుచుఁ బ్రగల్భముల బలుకుచుండ నీప్రాణకుంటివి. నీవును, నీమంత్రి వర్గమును, నీపుత్రుఁడును, తక్కుంగల పరివారమును శ్రీరాముని బాణముల వాతబడి నాశనము కాకతప్పదు. ఈ నాపలుకులు రిత్తబోవు ఇదే నేను శ్రీరాముని జేరబోవుచుంటినిఅని సభనుండి వెడలెను

విభీషణుఁడచ్చటనుండి బిరబిర తల్లి కైకసిని దర్శించి నమస్కరించి ''తల్లీ! సీతాదేవి శ్రీలక్ష్మీయనియు, ఆమెను

దెచ్చుట మహావిపత్తుకుఁ గారణమగుననియు, సీతవలన మన వంశనాశనమగుననియు, ఆమెనుమఱలగొనిపోయి భక్తితో రామున కర్పించి తప్పును క్షమింపఁ బ్రార్థింపుమని యంటిని. ఆటు లొనరింపనిచో రాక్షసకులమును నిర్మూలింప యవతరించిన శ్రీరామచంద్రుఁడు తప్పక మనల జంపకమానడని హితవాక్యాల బల్కిన వినలేదు. తన సభ్యుల మాటలవిని నన్నవమానించెను. నేను శ్రీరామచంద్రునిఁ జేరఁబోవుచున్నాను. ఆశీర్వదించి పంపు''మనెను.

అందుకు నైకసి ''నాయనా! ఈ విషయము ముందే నాకు దెలియును. రావణునివలన రాక్షసకులము నశింపనున్నది మన వంశమును నశింపకుండ జేయఁగలవాడవు నీవే మంచిది శ్రీరామచంద్రునిఁ జేరి శరణు వేఁడుము. అతఁడు నిన్ను రక్షించుగాక''అని యాశీర్వదించెను

తల్లి యాశీస్సులను బొంది విభీషణుఁడు సముద్రమును దాటి శ్రీరాముఁడు లక్ష్మణునితోడను, వానరసైన్యముతోడను లంకాపట్టణమును ముట్టడింప ప్రయాణమగుచుండ ''శ్రీరామచంద్రా! శరణు శరణు శరణు''నుచు రాముని పాదములఁ బ్రేమతోఁ బ్రాలెను. శ్రీరాయుఁడువిభీషణుఁడు హరిభక్తుఁడని యెరుంగును. అతనివలన రావణునిరహస్యములన్నిటినిగ్రహించెను. ఆతక్షణమే విభీషణుని లంకకు రాజుగాఁ బ్రకటించెను.

రామ లక్ష్మణులు విభీషణుని వెంటనిడుకొని వానరసైన్యముతో లంకాపురిని ముట్టడించి రావణుని బరిమార్చి విభీషణా! నీవిక లంక నిర్భయముగ నేలింపుము, నీవు హరిభక్తుఁడవు గనక నిన్ను నాసన్నిధికి బిలిపించుకొందునని సీతాదేవితో యయోధ్యకేగెను.

4. భక్త ఆంజనేయుడు



శ్రీహరి యొక్కొక పుడు తనభక్తుల దానె యైన్ను కొందునని తనభక్తులకు సెలనిచ్చుచుండును. శ్రీమన్నారాయణుడు రామావతారమునుదాల్చి సంకల్పించి దేవతలను వానరులై యవతరింపగోరెను. అవానరులలో దనకత్యంత భక్తునిగ యొకని నెన్నుకొన గోరెను.

పూర్వము సద్గుణోపేతుడగు కేసరియను వానర సంజాతుడుండెను. అతనికి గురుజరుడనుపేరుగల మేనమామ యుండెను. ఆకుంజరునకు మిక్కిలి యందగత్తెయగు పుత్రిక జన్మించెను. అబిడ్డను అంజనా దేవియను ముద్దుపేరున పిలుచు చుండెను. ఆకన్యకామణియల్లారుముద్దుగా పెరుగుచువివాహ మునకు దగినవయస్సు గలదాయెను. అపుడు కుంజరుడు బాగుగయోజించి సద్గుణసంపన్నుడగు మేనల్లుడు కేసరికి యంజననొసగి వివాహమొనరింపదలచెను, అందులకు గుంజ రుని యర్ధాంగియు సమ్మతించెను. ఆ దంపతు లాశుభ ముహూర్తమును నిర్ణయించి కేసరికి అంజనాదేవి నొసగి పెండ్లి యొనరించిరి.

అంజన యందమునకుతగినగుణవతియై కేసరి ప్రేమకు పాత్రురాలై కాపుర మొనరించుచుండెను. అ ల్లారుముద్దుల కనుసన్నలలో మెలంగుచు సదాదైవభక్తిగలదై యుండెను ఆరీతి భక్తితోసుఖముగ కాలమునగడ పుచుయంజనకు సంతోషవాంచతప్ప యితరి వాంచ లేకుండెను. ఎంతకాలమునకును

సంతానము కలుగనందున కేసరి యెంతయు వగచి తన యర్ధాంగిని జేరబిలిచి ప్రియా! సంతానప్రాప్తికై వాయు దేవునిగూర్చి తప మొనరింపుమని బోధించెను.

అపు డంజనాదేవి సుస్నాతమై మహాబలవంతుడగు వాయుదేవునిగూర్చి కొంతకాలము నిశ్చలభక్తితో తప మాచరింప మొదలిడెను. ఆమె తపమునకు మెచ్చి వాయు దేవుడు ప్రసన్నుడై వరమును వేడగోరెను. అంజనాదేవి ముకుళితహస్తమై దేవా! నాయందు దయయుంచి నీవంటి బలోపేతుడును, హరిసేవాతత్పరుడును నగు పుత్రుని ప్రసా దింపుమని వేడుకొనెను. అపుడు వాయువు అగ్నిహోత్రుని ప్రభావంబున దనకులాభించిన శివతేజమును యంజనాదేవి కొసంగి ''అమ్మా! నీకు త్వరలో బలప్రరాక్రముడును భక్త శేఖరుడును నగుకుమారుడు జన్మించు'' నని యాశీర్వదించి చనెను.

ఆవరప్రభావంబున యంజనాదేవి గర్భముదాల్చెను. అటుల గొన్నిమాసములనగా నవమాసములు దాటగనె చైత్రశుద్ధనక్షత్రమునం దామె మగశిశువును ప్రసవించెను. కేసరి తనకుమారునకు భార్యపై గల ప్రేమతో నాపెపేరుతో ''ఆంజనేయుడు''అని నామకరణ మొనరించెను.

అంజన లేక లేక జన్మించిన పుత్రుకుమారు నతిగారా బముతో బెంచుచుండెను. ఆ బాలుడు కోరినవన్నియు గొని వచ్చి యిచ్చుచుండెను ఒకనాడు అంజనకుమారుడు తల్లితో దనకు మంచిపడుంను బెట్టియిమ్మనెను. ఆమె తెచ్చియిచ్చె దను ఆడుకొనుచుండుచుని చోట కేగెను.

అంతలోఁ దూర్పుకొండనుండి సూర్యుఁ డెఱ్ఱనికాంతులతో బయలువెడలెను. ఆంజనేయుడు సూర్యబింబమును పండని భ్రమించి యుదయగిరి కుఱికి భానుబింబమును గజ ళింపఁబోయెను. అది గ్రహణ సమయమగుటఁ జేసి రాహువు కూడ సూర్యుని మ్రింగఁదలఁచి వచ్చెను. ఔరా! ఎఱ్ఱని పండును మ్రింగకపూర్వమే నల్లనిపండు వచ్చెను. ముందుగ నల్లని పండును మ్రింగుదమని రాహువుపై దలపడెను. రాహువు భయపడి యింద్రునికడకుఁ బరుగెత్తెను.

అపుడు యింద్రుఁడు రాహువు నెదిరింపఁగల ధీరుఁ డెవఁడోచూడవలెనని యైరావతమునెక్కి తనపరివారముతో బయలుదేరెను. ఆంజనేయుఁడు తెల్లని యేనుఁగును జూచి, ఔరా! తెల్లనిపండువచ్చుచున్నదని యైరావతమును మ్రింగ నుంకింప సురరాజు కోపముతో వ్రజాయుధమును విసరెను. ఆవజ్రాయుధమువచ్చి యాంజనేయుని చెంప పైభాగమునఁ దగులుటచే యంజనకుమారుఁడు మూర్ఛితుఁడై ధరణి కొఱిగెను

ఆంజనేయుఁడు మూర్ఛిల్లినదిసర్వవ్యాపియగు వాయు దేవుఁడు గనిపెట్టి వెంటనే కుమారునెత్తుకొని యొకగుహాం జొచ్చి ప్రపంచమునందంతటను నింపిన తనవాయువు నుప సంహరించుకొనెను. వాయువును బంధించుటచే సర్వప్రాణు లును యొక్కఁడివారక్కఁడ నిలిచిపోయిరి. దేవతలు గడగిడ వడంకసాగిరి. అపుడు మునిపుంగవులు సత్వరముగ విధాత కడకేగి యున్న తెఱఁగెరిగించిరి.

అపుడు విధాత సర్వవిషయంబులును దివ్యదృష్టివలనఁ దెలిసికొని యాలస్యం బొనరించిన ప్రపంచవినాశ మగునని

యోగిపుంగవులు తనవెంటరాగా వాయుదేవుడుండిన గుహా కడకు వెళ్ళిచూచెను. అప్పటికింకను అంజనేయుడు మూర్ఛ నుండి లేయనందున వాయుదేవుడు తోచిన సపోపచార ములఁ జేయుచుండెను అపుడు ప్రవృద్ధ వాయుదేవునిఁ దిలకించి ''నాయనా! నిశక్తి నుపసంహరించుకొనఁ దగునా? ఇపుడు ప్రపంచమంతయు వినాశము కానున్నది. మఱల గాలిని వ్యాపింపఁజేయుము నీకుమారున కేమియు భయములేదు. అతఁడు సజీవుఁడైయున్నాఁడు. ఇపుడునేనుయంజనపుత్రునకు నూతనశక్తి నొసంగుదును.'' అని యాంజనేయుని దేహ మును నిమిరెను

ఆంజనేయుఁడు వెంటనే లేచికూర్చుండెను. వాయు దేవుఁడు సంతోషముతో బ్రహ్మను సన్నుతించుచుఁ దన మూర్తిని లోకమునందంతటను వ్యాపింపఁజేసెను. పరమేష్ఠి మారుతిని యంకతలమునఁ గూర్చుండబెట్టుకొని లాలించి సురరాజొనరించిన యకృత్యమునకు ఆతనినిమందలించి దేవ తల నుద్దేశించి ''ఈ యాంజనేయుని సామాన్యునిగ భావింప కుఁడు ఇతఁడు మహావీరుని శక్తి ప్రభావమువలన జన్మించిన మహావిక్రాంతుఁడు, అదియుగాక భక్తశిఖామణియై జన్మిం చెను. భక్తుల కపకారముఁ జేయఁదలఁచినవారు తప్పక చెడిపోదురు. ఈతనివలన ముందు దేవతలకుఁ జాలయవసర ముండును. కనుక మీరంద రీతని యాశీర్వదింపుఁ'' డనెను.

అపుడు సురరాజు విధాతవలన యాంజనేయుని భక్తి శక్తులఁ దెలిసికొని సంతసించుచు తన వజ్రాయుధపు దెబ్బ ఆంజనేయుని హనువునకుఁ దగిలియుఁ విగతజీవుఁడు గానం చుల కచ్చెరువంది యిప్పటినుండియువాయుపుత్రుఁడు హను

మంతుడను పేరఁ బిలువఁబడు ననియు, ఇఁకమీఁద హనుమంతుఁడు వజ్రాయుధమువలన బాధింపఁబడ డనియు, వర మిచ్చెను అంతట విధాత బ్రహ్మాస్త్ర బ్రహ్మదండంబులఁ బ్రభూదము లేకుండునట్లు దీర్ఘాయువు నొసంగెను. సదా శివుఁడు అస్త్రశస్త్ర పాశుపతాదులచే మరణింప కుంటునట్లు దీవించెను. యముఁడు కాలపాశదండములబాధ లేకుండునట్లు వరమును ప్రసాదించెను. సూర్యభగవానుఁడు సర్వవిద్యల నొసంగుటయేగాక తనశక్తినుండి నూరవభాగము నాతని కొసంగెను. అవల జలంబుల బాధ లేకుండ వరుణదేవుఁడును, అగ్నివలన యపాయంబు రాకుండ అగ్నిదేవుఁడును, యే యాయుధమువలన జావు లేనివరమునువిశ్వకర్మయు నొసంగిరి.

ఆరీతి దేవతలవలన వరంబుల బడసిన యాంజనేయుని వాయుదేవుఁడు పిలుచుకొనిపోయి పుత్రునికై నగఁచెడి అంజన కడకేగి జరిగినవృత్తాంతం బంతయు విన్నవించి నీ పుత్రుడు మహావరప్రసాదియై వచ్చెను. భయపడవలవని యాంజనేయుని యామెకొసంగి చనెను. అంజనాదేవి యపరిమితానంద భరితయై పుత్రునిఁజూచి సంతసించుచుండెను

అంతట మహాబలవంతుండగు హనుమంతుఁడు ఆటలాడు నెపంబున చుట్టుప్రక్కలనుండు మునులు తపోవనంబులఁ గరిగి ఋషుల నారవస్త్రములఁ జించి వానిచే నాడుకొనుచు వారినిఁ దొందరపెట్టసాగెను. అపుడు మునిపుంగవులు హనుమంతుఁడు మహావరప్రసాదియై యుండుటచేఁ దమశాపంబులు ఫలింపనని గ్రహించినవారై ఆంజనేయునిఁ జూచి ''ఇతరులు తెలుపునంతవరకు నీబలంబు నీకుఁ దెలియకుండుగాక'' యని శాపంబొసంగిరి. అందుకు హనుమంతుఁడు చాలఁజింతించి

కొంతకాలము ఋషులను భక్తితోఁగొలిచి వారిని సంతోష పెట్టి విద్యలనేర్వఁదలచి వెళ్ళెను.

వాయునందనుఁడు సూర్యభగవానునికడకేగి "దేవా! నాకు సకలవిద్యల నేర్పెదవని తొల్లి వరమును ప్రసాదించితివి కదా, ఇపుడు విద్యల నభ్యసింపఁ గోరవచ్చితిని. దయతో నేర్పుమనెను. అందుకు తినాధిపతి "నాయనా! నాకుఁ దీరిక లేదని నీకుఁ దెలియునుకదా వాయువేగ మనోవేగంబుల మించిన వేగముతో సర్వకాలముఁ దిరుగుచుందును, నాతోఁ గూడఁ దిరుగుచు చదువుల నేర్వగల శక్తి నీకున్నదా?" అని ప్రశ్నించెను. హనుమంతుఁడు తన కట్టిశక్తి కలదని తన దేహమును సూర్యమండలమువరకుఁ బెంచి తూర్పు కొండమీఁద నొకకాలును పడమటికొండపై రెండవకాలును నుంచి విద్యల బోధింపుమనెను అతని యద్భుత శక్తినిఁ దిలకించి సంతసించి సకలదేవశాస్త్ర మర్మంబు లెరింగించి పంపెను.

ఆ సమయమున ఋష్యమూక పర్వత పరిసరముల బాలించుచు వాలి సుగ్రీవులను హనరరాజు లుండిరి. కొంత కాలమునకు వాలి సుగ్రీవులకు సరిపడకపోయెను. ఇద్దరును గలహించిరి. వాలి బలశాలియగుటచే దమ్ముడగు సుగ్రీవుని భార్యనేగాక సకలసంపదల నపహరించి తన రాజ్యమునుండి వెడలగొట్టెను. అపుడు సుగ్రీవుడు తనయందు భక్తిగల వానరులతో గలిసి ఋష్యమూకమున జేరి హనుమంతుని బల పరాక్రమముల దెలిసికొని యతని కడకేగి సకలమును విన్నవించి తన ప్రధానమంత్రిగ నుండఁగోరెను. అంజనేయుఁడు సకలము నెరింగియుండుటచే సుగ్రీవుని కోరిక ననుసరించి

యతనిమంత్రియై సుగ్రీవునకన్ని విధముల దోడుపడుచుండెను. సుగ్రీవుడు ఆంజనేయునితో వాలిని జయించి తన భార్యను రాజ్యమును సంపాదించు మార్గమును జూపగోరెను. అందుకు వాయునందనుడు రాజా! తొందరపడనలదు. మీకు దిగ్విజయ కాలము సమీపించుచున్నదని ధైర్యము చెప్పెను.

ఆ విధముగ కాలము గడుపుచుండగా మునివేషముల ధరించిన రామలక్ష్మణులు గోదండములు దాల్చి సీతను వెదకుచు వచ్చి ఋష్యమూక పరిసరముల దిరుగుచుండిరి. సుగ్రీవుడు వారల జూచి వాలినలనం పిన్నుడంపుటకు బంపబడిన వారై యుందురని భావించి హనుమంతునిక వారల జూపి వారి వృత్తాంతమును దెలిసికొని రమ్మనెను ఆంజనేయుడు మంచిదని రామలక్ష్మణుల గర్శించి "ఓ మహానుభావులారా! మిమ్ము జూడ మానవ్రాయముగ గనిపించుటలేదు. దివ్యతేజముతో వెలుంగుచున్నారు. ఏలకో మునివృత్తిం దిరుగుచున్నారు. మునులని భావింతమన్న గోదండముల ధరించియున్నారు. మునులకుం గోదండములకోరకు బనియుండదు కదా, నేను సుగ్రీవుండను వానర రాజు మంత్రిని. మారాజు తన యన్నయగు వాలివలన బరాభవింపబడిన భార్యను గోలుపోయి విచారపడుచు మిమ్ము గని మీ వృత్తాంతమును దెలిసికొని రమ్మని పంపెను. నేను దూతకార్యమును నిర్వర్తింపవచ్చిన దూతను. నాయందు దయయుంచి తామెవరో, యేల యీదండకాటవిని గ్రుమ్మరుచుంటిరో, మహాతేజోవంతులయ్యు యీ వేషముల దాల్పనేలనో? సకలమును దెలుపుడని యడిగెను.

ఆంజనేయుని పలుకుల విని రాముడు లక్ష్మణుని జూచి తమ వృత్తాంతమును వినిపింపగోరెను. అపుడు లక్ష్మణుడు

అన్న యానతిపై యాంజనేయునితో నిట్లనెను. ''ఓయీ! మేము అయోధ్యను పాలించు దశరథమహారాజు పుత్రులము. అతను రామచంద్రుడన బరగు నాయన్న. నేనతని తమ్ముడ నగు లక్ష్మణుడను. మేము తండ్రి యాజ్ఞ ననుసరించి పగు నాలుగేండ్లు మునినృత్తి దండకాటవిని నివసింపవచ్చితిమి. కాలవశమున మా యన్న భార్యను రావణుడను రాక్షసరాజు యెత్తుకొనిపోయెనని తెలిసికొంటిమి. సీత నెందు దాచెనో యని వెదకుచుండ సుగ్రీవు కన బడితివి. మీ రాజు మా కేమైన సహాయపడగలడా'' యనెను.

అందులకు ఆంజనేయుడు రామచంద్రా! చింతింపకుడు. మా రాజు రాజ్యమును భార్యను గోలుపోయినట్లి మీరును రాజ్యమును భార్యను పోగొట్టుకొని వచ్చితిరి. ఇపుడు నేను దూతనై మీ యిరువురకు సఖ్యము కుదిరించెదను. ఆవల మీ రతనికి, అతడు మీకును చేదోడు వాదోడుగ మెలంగుచు మీ యభీష్టముల నెరవేర్చుకొనుడు, రండు పోద''మని సుగ్రీవుని కడకు బిలుచుకొని వెళ్ళెను.

సుగ్రీవుడు రామలక్ష్మణులను గౌరవించి సత్కరించెను. ఆంజనేయుడు రాముని చరిత్రమును సుగ్రీవున కెరిగించి ''మీరిరువురును సమానులరు ఒకరు మానవపతులు మరి యొకరు వానరపతులు. ఇరువురును రాజ్యభ్రష్టులే గాక భార్యలు గోలుపోయితిరి. మీ రొకరికొకరు త్రికరణశుద్ధిగ సాయమొనరించుకొందుమని ప్రమాణమును స్వీకరించి శుభ ముల బొందగోరుచుంటిని. ఇదిగో నేనీ రెండు కట్టెలరాపిడి వలన యగ్నిని బుట్టించెదను. మీరిద్దరును అగ్నికి ప్రదక్షిణ మాచరించి ప్రమాణ మొనర్పు''డని యగ్నిని బుట్టించెను.

అపుడు శ్రీరాముడు అగ్ని చుట్టు మూడుసార్లు తిరిగి వానరేంద్రా! భయపడవలదు. నేను నీయన్నను పరిమార్చి సభార్యతోగూడి రాజ్యమును దెచ్చి నీకర్పింతునని ప్రతిజ్ఞ యొనరించెను. అవల సుగ్రీవుడుఅగ్నికి మూడు ప్రదక్షిణము లాచరించి వరేంద్రా! భీతిల్లకుడు. నీభార్య యెచ్చటనుండి నను వెదకి తెప్పించి యిత్తునని శపథ మొనరించెను.

ఓరా! ఆంజనేయుడు డెంతటి మహాకార్యములఁ జేసెనో చూడుడు. అతనిదైవభక్తితోపాటు రాజభక్తిని గూడ గొనియాడక తప్పదు. అంతట శ్రీరాముఁడు సుగ్రీవుని యన్నయగు వాలిని జంపి సుగ్రీవుని భార్య తారను దెచ్చి సుగ్రీవున కొసఁగి వానరరాజ్యమునకుఁ బట్టాభిషేక మొనరించెను

రాముఁడు చెప్పినరీతి సుగ్రీవుఁడు పోఁగొట్టుకొనిన భార్యను, రాజ్యమును సంపాదించి యిచ్చెను. సుగ్రీవుఁడు మాత్రము రాజ్యము వచ్చినదే స్త్రీలోలుఁడై తానొనరించిన ప్రతిజ్ఞను మఱచిపోయెను. అపుడు హనుమంతుఁడు తాను సుగ్రీవుని మందలింపఁదలచెను. కాని తన రాజును తానెట్లు మందలించుటా యని భయపడెను. ఇఁక రాముఁడన్ననో సామాన్యుఁడు కాఁడు. శ్రీహరియే యీరూపమున యవతరించి యుండెననియు, శ్రీరాముఁ డలిగిన ముల్లోకముల దహింపఁగలఁడనియు దెలిసికొన్నవాఁడు కనుగ సుగ్రీవుని స్త్రీలోలత్వమును మరపించి రామకార్యమును సాధింపఁ గోరెను.

ఆంజనేయుఁడు రాజును సందర్శించి ''వనచరాధిపా! మీరీతిరున రామచంద్రుని కార్యమును దలఁపక స్త్రీలోలు

ధైర్యముండుట మంచిదికాదు. ఈ సమస్తభోజనములను మీకు సంపాదించి యిచ్చినది రాముడుకాదా. సంపాదించియిచ్చిన వాడు మఱల దీసికొనఁజాలఁడా, శ్రీరాము డెవరో నీవు తెలిసికొనలేదు. శ్రీహరియే శ్రీరాముఁడై జన్మించినాఁడు. రాక్షసుల నిర్మూలించుటకే యవతరించినాఁడు. నిన్నును నీరాజ్యమును నిమిషమాత్రమున నిర్మూలింపగలడు. అతడు ధర్మబుద్ధితో నిన్నింకను బరీక్షించుచున్నాడు అతి దుర్గరూపమును దాల్పకముందె మేల్కొనుము. అన్యాయముగ చెడిపోకుము. నీవు వెంటనే రాముని దర్శించి క్షమింపఁగోరుము. లేకున్న నాకు నీమంత్రిపదవితో బనిలేదు శ్రీరాముని పాదపద్మముల భజింపబోదు'' నని నెను.

అపుడు సుగ్రీవుడు మేల్కొనెను. ఆమాత్యుని హితవచనము లాలకించి శ్రీరాముని పదముల దర్శించి తప్పును క్షమింపఁగోరెను. ఇదియంతయు ఆంబనేయుని పనియని రాము డెఱుంగునుగనుక సుగ్రీవునిభయపడవలదని యభయమిచ్చి రామకార్యమున కుపక్రమింపఁగోరెను.

సుగ్రీవుడు సీతాదేవిని వెదకుటకై వానరులనుబంపెను ఆంజనేయునికి శ్రీరామ ముద్రిక నొసంగి సీతను వెదకుటకు దక్షిణ దిశకు బంపెను. ఆంజనేయుఁడు రామ ముద్రికనందుకొని కన్నుల కద్దుకొని, రామనామమునుజపించుచు సముద్రమును దాటి లంకయందు అశోకవనమున నుండిన సీతాదేవికిచ్చి యామె దుఃఖమును మాన్పెను. రాక్షసులు ఆంజనేయునిఁ జూచి పైబడిరి. ఆంజనేయుఁడు వారిని నిమిషమున జంపి విజృంభించెను. అపుడు ఇంద్రజిత్తు సైన్యముతో వచ్చి బ్రహ్మాస్త్రమున యాంజనేయుని బంధించుకొని రావణుని

యెదుట నిలిపెను. ఆంజనేయునికి బ్రహ్మాస్త్రబాధ లేకుండి నను అతడు వలయునని లొంగినట్లు నటించెను. రావణుఁడు ఆంజనేయుని సంహరింపఁ గోరెను. అపుడు విభీషణుఁడు ఆంజనేయుఁడు కేవలము రాముని దూత, దూతను సంహరించుట రాజధర్మము కాదనెను. అపుడు రావణుఁడు ఆంజనేయుని వాలమును గాల్చి పంపుడనెను. రాక్షసులు నూనె గుడ్డలను ఆంజనేయుని తోకకుజుట్టి కాల్చిరి. ఆంజనేయుఁడురాముని ప్రభావమును, రావణునికి జూపుట కిదేసమయమని కాలెడ తోఁకతో లంకాపురమునుదహించి తన వాలమును సముద్ర మున ముంచి చల్లార్చుకొని రామునిఁ జేరుకొనెను. లంకా పట్టణము భస్మమై పోయెను.

ఆవల శ్రీరాముఁడు వానరసేనతో సముద్రమును దాటిపోయి లంకను ముట్టడించి రాక్షస మూకలఁ జెండు చుండెను. ఇంద్రజిత్తు యుద్ధమున లక్ష్మణుని బడఁగొట్టెను. అపుడు హనుమంతుఁడు సంజీవనియనుమూలికను గొనివచ్చి లక్ష్మణుని లేపెను. కడపట రాముఁడు రావణుని బరియార్చి లంకకు విభీషణుని రాజు నొనరించెను. రాముఁడు సీతతోఁ గూడ అయోధ్యకు వెడలెను. ఆంజనేయుఁడు సుగ్రీవుని కొలువు మాని శ్రీరామనామమును భజించుచు రాముని సేవించుచుండెను.

ఒకప్పుడు దేవలోకమునసంగీతమున నే నెక్కువయని నారదుఁడు, కాదు నేనెక్కువయని తుంబురుఁడును గల హించిరి. ఆతగవును దీర్చి యెవరెక్కువో తెలిపికొనుటకు రామునికడ కేగిరి. శ్రీరాముడు వారికి మంచి పాటము నేర్ప దలఁచి వారిని బరీక్షించు శక్తి తనకు లేదని ఆంజనేయుని

కడకు పొమ్మనెను. వారు ఆంజనేయుని కడకేగి తమ వివాదమును విన్నవించిరి.

అపుడు హనుమంతుడు వారిని చంద్రకాంత శిలావేదికపై గూర్చుండుడని గౌరవించి రామభజన మొనరించుచుండ చంద్రకాంతశిల ద్రవించినంతన నారద తుంబురులు ప్రవమున దిగిరి. అపుడు మారుతి రామభజనమును మానినంతటనె యాతొమ్మిదులగట్టిపడెను. పాపము నారద తుంబురులు రాతిలో జిక్కి రాజాలక పోయిరి. ఆజనేయుడు వారిని సంగీత మొనరింపుడనియు, యెవరి సంగీతమునకు ఆ తొయికరిగిన వారు సంగీత పండితుడనబరగుననెను. నారద తుంబురులు సంగీత మొనరించి చంద్రాకాంత శిలను గరిగింపరాజాలకపోయిరి. అపుడు హనుమంతుడు రామసంకీర్తన మొనరించి తొతిని గరిగింప నారద తుంబురులు బయటికివచ్చిరి. ఆంజనేయుడు సంగీత పండితు లెవరో మీరే నిర్ణయించుకొనుడనెను. అపుడు నారద తుంబురు లిద్దరును ఆంజనేయుని రామభక్తికి మెచ్చుకొని రామనామ సంకీర్తనం జేయుచు వెళ్ళిరి.

---

5. భక్తఅంబరీషుడు



భరతఖండమునందలి ప్రధాన చతుర్వర్ణములలో క్షత్రియులు మహాపరాక్రమవంతులై సదా తమరాజ్యము నభివృద్ధిఁ జేయవలెనను తలంపుతోఁ దమకంటె బలహీనులగు రాజులపైఁ దండెత్తి యుద్ధమొనరించి, అయుద్ధమునందు కని కరములేక అన్యులఁ జంపి రాజ్యము హరించుట పాపమును గూడ ఆర్జించుచుందురు. కొందఱురాజులు సప్తవ్యసనములకు లోనై ప్రజలను బాధించుచుందురు. అట్లన్నరాజవంశమున జన్మించిన ప్రతివాఁడును దుర్మార్గుఁడై యుండునని చెప్పుటకు వీలులేదు. భూపాలురలోఁ గొందఱు గొప్ప కీర్తివంతులుండిరి, కొందఱు ప్రజలను కన్నబిడ్డలవలెఁ బోషించిరి. రాజ్యపాలనమును చక్కఁగ కొనసాగించుటకు ప్రజలవలన భూమిపన్ను మొదలగు వానిని వసూలుచేసినను, ఆడబ్బును మరల తమ ప్రజలనిమిత్తమే వినియోగించుచుండిరి.

పూర్వము రఘువంశమున జన్మించినమహారాజులలో గొప్పకీర్తివంతులనేకులుజన్మించిరి. భగవంతునకు సాత్వికస్వభావులగు భూసురులును, శ్రోత్రపూరితులగుక్షత్రియులును వైశ్యశూద్రులును సమానులేయని చాటుటకుఁ దానన్ని వర్ణములయందును తనతేజస్సును ప్రవేశపెట్టి కొందఱుమహాపురుషుల జన్మింపఁజేయుచుండెను. ఆలాగు అవతరింపఁజేసిన రఘువంశ మహాపురుషులలోఁ గొందఱు శూరులను, కొందఱు సత్యశీలురును, కొందఱు దానశీలురును అయిలేకొందఱు భక్తశిఖామణులును వెలసిరి.

రఘువంశోద్భవుఁడగు అంబరీష మహారాజు తొల్లి అయోధ్యానగరమును రాజధానిగా నొనరించుకొని రాజ్యమును పాలించుచుండెను. అతఁడు తన ప్రజలను కన్నబిడ్డలవలెఁ బాలించుచుండెను. అతని రాజ్యమున నెమాబాధయనఁ నేమో తెలియక ప్రజలు సుఖముగ తమజీవయాత్ర సాగించుచు రొమ్ముపైఁ జేతుల నిడుకొని హాయిగ నిమురించుచుండిరి. అంబరీషుఁడే తమ తండ్రియని భావించి ప్రేమించుచు అన్నిఁటి రాజునకుఁ దగిన ప్రజలనిపించుకొనుచుండిరి.

అంబరీషుడు రాజ్యపాలనమునం దేలోటుపాట్లు లేకుండ పరిపాలించుచు తాను సదా శ్రీహరిని ధ్యానించువాఁడు. అంబరీషునకు యాగములన్న మిక్కిలి సంతోషము. అతఁడనేక యజ్ఞములఁ జేయుచుండువాఁడు. ఒకపుడు అంబరీషుఁడొక యాగముజేయ సంకల్పించెను. ఆ జన్నమునకు సర్వసన్నాహము లొనరించిరి. యజ్ఞశాలయు నిర్మింపఁబడెను. పురోహితుఁడును, వేలకొలఁది బ్రాహ్మణులును, గొందరు ఋషులును విచ్చేసిరి. ఆసంగతి దేవేంద్రుఁడు తెలిసికొనెను. అతఁడాయాగపశువును అపహరించుకొని పోఁదలఁచెను. యాగపశువును యూపస్తంభమునకు గట్టినపుడు దేవేంద్రుడు అదృశ్యుఁడయివచ్చి యెవరికిఁ దెలియకుండ యజ్ఞపశువును గొనిపోయెను.

అపుడు పురోహితుఁడాదిగాగల బ్రాహ్మణోత్తములందరును ఔరా! యాగపశువు మాయమయ్యెను. ఇంతటి ఘోరకార్యమును జేయ నెవరిచేతనగును. ఇది దేవేంద్రుని పనియే యైయుండునని తీర్మానించిరి. అపుడు అంబరీషుఁడు

దేవేంద్రు నెదురింపరాదనియు, యజ్ఞపశువు హరింపబడినను యాగము పూర్తియగుట కొక యుపాయము బోధింపుమని పురోహితునిఁ బ్రార్థించెను. అపుడు పురోహితుఁడు రాజా దీనికిఁ దగిన ప్రాయశ్చిత్తము జరుగవలెను. యజ్ఞపశువు హరింపఁబడినచోటికాని దానికి బదులుగా సరి యాగపశువును సంపాదించి పెట్టుటగాని చేసి యాగమును పరిసమాప్తి నొందించి దానిశ్లిత్తమును బొందగోరినచో సత్వరముగ నరయాగపశువును సంపాదించుకొని రమ్మనెను.

అపుడు అంబరీషుఁడు అపరిమిత ధనమును వేలకొలది గోగణమును గొని యాగపశువునకు బదులు నరపశువును గొనిరా బ్రయత్నాన్వితుఁడై వెడలెను అత డనేక దేశములకేగియు అరణ్యములయందు ఆశ్రమవాసుల నడిగియు చూచెనుగాని ఒక్కరును రాజుకొరకును నెఱవేర్పజాలకపోయిరి. అంతట అంబరీషుఁడు కడపటి ప్రయత్నముగా భృగుతుంగపర్వత మున తపమాచరించు బుచీకమహర్షి యాశ్రమమున కేగి యామహర్షి పాదములవ్రాలి తనకు సంభవించిన విపత్తును వెల్లడించి తన యజ్ఞమును నిర్విఘ్నముగ నెఱవేఱునట్లు జేయఁబ్రార్థించెను. అప్పు డామహర్షి కనికరముగలవాఁడై తనముగ్గురు పుత్రులలో నొక్కనిని అంబరీషునకు యాగపశువుగ నీయఁదలచెను. అపు డాబుషి రాజా! నాపుత్రులలో నొకని నీకొసఁగతలచితిని. అయిన నా జ్యేష్ఠపుత్రుని మాత్రము నేనొసంగజాలనెను. ఆమాటలవిన్న మునిపత్ని భర్తను జూచి మీరు పెద్దకుమారుని యీయఁజాలమంటిరి. నాకు నాచిన్నకుమారునిపై ప్రేమయెక్కువ కనుక వానిని నేనీయఁజాలనని పలికెను. ఆమాటలను విన్న ద్వితీయపుత్రుఁడు

''ఔరా! నేను ఇట్లు తండ్రిప్రేమకును, అట్లు తల్లిదయకును పాత్రుఁడను కాఁజాలక రెంటికిఁ జెడ్డ రేవడనై పోతినని అంబరీషునిఁజూచి రాజా! నేను యాగపశువుగా వచ్చుటకు సిద్ధపడితిని నన్నుఁ గొనిపొమ్మనెను. శునశ్శేపుని మాటలనువిని రాజు సంతసించి మహర్షి కి వేయిగోవుల నొసంగి శునశ్శేపుని రథమునం దిడుకొని అయోధ్యకు బయలు దేరెను.

అంబరీషుఁడు శునశ్శేపునితోఁ బ్రయాణము సాగించుచు మార్గమధ్యమున విశ్రాంతిగొనఁదలఁచి పుష్కర తీర్థమున రథమును ఆపెను. అచ్చటఁ విశ్వామిత్రుఁడు ఆశ్రమమును నిర్మించుకొనియుండెను. అంబరీషుని విశ్వామిత్రుఁడు అతిదిగా నుండఁగోరెను. అతనివెంట తనమేనల్లుఁడగు శునశ్శేపుడుంటను చూచెను. శునశ్శేపుడు మేనమామయగు విశ్వామిత్రుని పాదములపైఁబడి తనకు తటస్థించిన విపత్తును విన్నవించి తనకు దీర్ఘాయుస్సును, రాజు యాగము సఫలమగునట్లును వరమును ప్రసాదింపఁ గోరెను. ఆపుడు విశ్వామిత్రుఁడు తనకుమారులలో నొకని యాగపశువుగా నుండఁగోరెను. అందులకు ఒక్కరును సమ్మతింపక పోయిరి. అందులకు విశ్వామిత్రుడు కోపముగలవాఁడై తన పుత్రులను భూలోకమున జన్మించి వేయేండ్లు కుక్కమాంసమును దినుచు జీవించునట్లు శపించెను. శునశ్శేపున కొకరక్షనొసంగి ''నాయనా! భయపడవలదు ఈరుద్ర నిన్ను రక్షింపగలదు. నిన్ను యాగశాలలో యూపస్తంభములకుఁ గట్టినపుడు ఇంద్రోపేంద్ర కథలను పఠింపుము. అపుడు ఇంద్రుఁడు సంతోషపడి దీర్ఘాయుష్యము నొసంగుటయేగాక అంబరీషుని యాగమును సఫలమగునట్లుఁ జేయు''నని పలికెను.

అచ్చటినుండి అంబరీషుడు విశ్వామిత్రునితో సెలవు తీసుకొని శునశ్శేపునితోఁగూడ అయోధ్యను జేరి, యాగ శాలలోనుండిన పురోహితునిఁగని నరపశువును దెచ్చితిని యజ్ఞమును పూర్తియొనరింపుమనెను. అపుడు పురోహితుడు శునశ్శేపుని యూపస్తంభమునకు బంధించి మంత్రములఁ బాడదొడఁగెను. శునశ్శేపుడును వెంటనే ఇంద్రోపేంద్ర గాథల మేనమామ చెప్పిన మోక్షమునఁ పటింపఁ దొడఁగెను. అపుడు ఇంద్రుఁడు యాగశాలలో ప్రత్యక్షమై శునశ్శేపునకు దీర్ఘాయుష్యమును ప్రసాదించి యాగమును సఫలమొనరించి యదృశ్యుఁడయ్యెను. అంబరీషునిభక్తి, శ్రద్ధ, శక్తులకు సకల మునీశ్వరులును, భూసురులును, పురోహితుఁడును ఆనందించి కొనియాడిరి. స్వర్గమున దేవతలు అంబరీషుని యాగమునకు సంతసించిరి.

అంబరీషుఁ డారీతి యజ్ఞము లాచరించుటయే గాక అనేవ్రతములఁగూడఁ జేయుచు దేవతల మెప్పించెడి వాఁడు ఆతఁడు అనేక అశ్వమేధయాగముల నొనరించినతదుపరిత న రాజ్యమును మంత్రుల యాధీన మొనరించి తానేకాంతముగ శ్రీహరిని ధ్యానించుచుండెను. అతని విష్ణుభక్తి కొండలై పెరిగియుండెను. అతని భక్తికిమెచ్చి శ్రీహరి యతని కే యాపదరాకుండ రక్షించు నిమిత్తము చక్రము నొసంగెను. అంతటినుండి యంబరీషుఁడు సతీసమేతముగ ఒక సంవత్స రము పూర్తిగ ద్వాదశీవ్రతమును నియమముతప్పక యాచ రింప సిద్ధసంకల్పుఁడయ్యెను. ఒక సంవత్సరమున కార్తీక మాసములో ద్వాదశీవ్రతమును ప్రారంభించి సంవత్సరమం తయు వ్రతమును నియమముల ననుసరించి కొనసాగించెను.

మంత్రుల కార్తీకమాసము వచ్చెను, కడపటి ద్వాదశిని యెక్కువ శ్రద్ధతోఁ జేయదలఁచి కాళిందీనది సమీపమున నుండు మధువనంబునకు సపరివారముగఁజని అనేక పటకుటీరములను నిర్మించి, వేలకొలఁది బ్రాహ్మణులు వచ్చినను సరిపోవునట్లు భోజనశాలలను నిర్మించెను.

ఆవల శ్రీమన్నారాయణమూర్తి పూజామందిరమును నెలకొల్పి అందు గోవిందుని విగ్రహమును బంగారుపీఠము నందలి మందహాసమున నిలిపి చక్కఁగ నలంకరింపఁజేసెను. అంబరీషుఁడు దశమినాఁటిరాత్రి ఉపవాసదీక్షకు ప్రారంభించి యేకాంత కుటీరమునుజేరి భగవంతుని యేకైక దీక్షతో ధ్యానించుచుండెను. పురోహితులు కాళిందీనది జలంబులఁ గ్రుంకులిడి నానావిధ సుగంధ కుసుమప్రతములచే దేవతాగృహమును జేరి శ్రీహరిని మహాభిషేక విధానమున యర్చించిరి. ఆవల ద్వాదశీవ్రతమునకై వచ్చిన వేలకొలఁది విప్రవరులకు భూరిదక్షిణలొసఁగి గౌరవింపఁజేసెను. మంచి పాడియావులను లేగలతోఁగూడఁ దెప్పించి గోదానములొసంగునట్లు యేర్పాటొనరించెను. అంబరీషుఁడుమాత్రము దశమినాఁడు ప్రారంభించిన ధ్యానమును ద్వాదశినాటివఱకునిష్ఠతో సలిపి చాలించివచ్చెను. అంబరీషుని ద్వాదశీవ్రతమును దిలకింపవచ్చిన వేలకొలఁది బ్రాహ్మణులకు సంతర్పణ గావింప భోజనశాలలోవరుసలుదీర్చి బ్రాహ్మణులఁ గూర్చుండనియమించి అరటియాకులలో సకలపదార్థముల వడ్డించుటకు ప్రారంభించుటకు రాజాజ్ఞకై యెదురుచూచుచుండిరి.

ఆ సమయమ.నఁ అంబరీషుని ద్వాదశీవ్రతమును నిలిపింపఁగోరి దుర్వాసమహాముని విచ్చేసెను. అంబరీషుఁడు ముని

నికి నమస్కరించి, ద్వాదశిగడియలు దాటక పూర్వమె బ్రాహ్మణులు భోజనము నాచరింపవలెననియు. ముందు తాను పురోహితునివలన తీర్థము పుచ్చుకొని ద్వాదశి గడియలు ముగియుటకుఁ బూర్వమె ప్రసాదమును స్వీకరింప వచెను. గనుక తాముగూడ భోజనమునకు సిద్ధపడుఁడని ప్రార్థించెను అందుకు దుర్వాసుఁడు సమ్మతించితానునదిలో స్నానమొనరించి అనుష్ఠానమును దీర్చుకొని త్వరితముగ వత్తునని పోయెను అతఁడు కాలిందీనదిలో స్నానముచేయుట లోను, తన యనుష్ఠానములోను నిదుగ్నుఁడై అంబరీషుడ కొసఁగినమాటను మఱచిపోయెను. ఈశ్వరధ్యానమున నిమగ్నుఁడై ప్రపంచమునే మరచిపోయెను.

ద్వాదశిగడియలు సమీపించుచుండెను. ఆగడియలు దాటకముందె పారణసేయనిచో వ్రతమాచరించిన ఫలము నృశాయగును. ద్వాదశి దాటకమునిదె భుజింతమన్న మహా ఋషిని అతిథిగ నాహ్వానించి అతనిని విడిచి భుజించినచో మహాపాపము సంభవించును. అంబరీషుఁడు ద్వాదశిగడియల సమీపించుకొలఁది తహతహలాడఁ దొడఁగెను. మునిచచ్చు జాడయే కినబడలేదు. ఇఁక నైదు నిముసములలో ద్వాదశి గడియ దాటుననిబ్రాహ్మణులుచెప్పిరి. అపుడు బందరీషుఁడు బ్రాహ్మణోత్తములఁజూచి "మహాత్ములారా! నావ్రతఫలము వృథాకానట్టియు, అతిథిసత్కారము రిత్తపోనట్టి మార్గ మును సూచించి నిన్ను రక్షించుఁడు" అని ప్రార్థించెను. అందులకుబ్రాహ్మణులు బాగుగ యోచించి "రాజా! అతిథిగ ఆహ్వానించిన మహాఋషిని విడచి మనము భుజించుట పాడి గాదు. ద్వాదశిగడియలు దాటకముందె మీరు పారణసేయ

కున్న చో ద్వాదశివ్రతఫలము బూడిదహోమమగును. కనుక మీరు ద్వాదశి దాటకముచె శ్రీహరి తీర్థమును సేవించి నచో పారణయొనరించి నట్లగును. ద్వాదశీ వ్రతఫలము మీకుదక్కు-ను ఆవల దుర్వాసుఁడువచ్చువరకు అందఱమును వేచియుండి ఆవల వారితోఁగలిసి భుజింపవచ్చు'' ననిరి. అపుడు ఆవలుకులవినియంబరీషుఁడు పురోహితునితో శ్రీహరి తీర్థమునిమ్మని పుచ్చుకొని పారణముగించెను.

అంతలో నదికేగిన దుర్వాసమహాముని యనుష్ఠాన మును ముగించుకొని ''అయ్యో! అంబరీషుని యతిథి సత్కా-రమును మఱచితినే'' యనిత్వరితగతిని విచ్చేసెను. అప్పటికి అంబరీషుఁడు ద్వాదశిగడియలు దాటుచుండ తీర్థమును మాత్రమే సేవించి పారణముగించెనని తెలుపుచు, భోజన మునకు సర్వపదార్థములను వడ్డించి తమరాకకుఁ గనిపెట్టి యున్నామనియు, తమకై యేర్పాటొనరించిన పీఠమున గూర్చుండి భుజింపరండనియు బ్రాహ్మణులు మునిని పిలిచిరి. ఆమాటలకు దుర్వాసుఁడు మండిపడుచు అంబరీషునిఁజూచి రాజా! నీకింతటి యలక్ష్యమా అతిథిని ఆహ్వానించి అతఁడు రాకముందెతీర్థమునుసేవించితివా? నన్ను అవమానపఱచితివి దానిఫల మనుభవింపుమని తనజడలలో నొకదానిని దీసి భూమిపైఁగొట్టెను. ఆతక్షణమె మునిజడనుండి కృత్యఅను మహాశక్తి జన్మించి క్రోధముతో పండ్లుగీటుచు, కనులెఱఁ జేసి, రాజుపైకుఱికెను. అందఱును భీతిల్లి ''బాపురా! ఇఁకగతి యేమి!'' అని చూచుచుండిరి. అంబరీషుఁడు చేయునది లేక నిమీలితనేత్రుఁడై కరముల ముకుళించి హరిని ధ్యానించు చుండెను.

హరిని ధ్యానించు అంబరీషుని మీదికి కృత్య పరుగిడెను కాని అతనినిజూచి మరల భయపడి నిలిచెను. అంతలో నిరంతరము అంబరీషుని కాపదరాకుండ గనిపెట్టుకొని యుండెడి విష్ణుచక్రము కృత్యను భస్మమొనరించి అంతటితో శాంతింపక మాయలమారియగు దుర్వాసునిమీది కురికెను. ఆ చక్రదాటి కోర్వజాలక దుర్వాసుడు భయపడి పరుగెత్తుచు మేరుపర్వతమునందలి గుహలోగాగెను. ఆ చక్రమతినిని విడువక గుహలోజొచ్చెను. దుర్వాసుడచ్చటి నుండి మరలఁ బరుగిడసాగెను. అతడెచ్చటికేగినను, ఎచ్చటదాగినను చక్రము అతనిని విడువకుండెను.

అంతట దుర్వాసుడు దిక్కుతోచక బ్రహ్మకడకేగి శరణుజొచ్చెను. విధాతజరిగినసంగతి తెలిసికొని "దుర్వాసా! నీ కోపమె నిన్నుఁ జెరచుచుండెను శ్రీవిష్ణు భక్తులతో నీకేల శ్రీవిష్ణుచక్రము విష్ణుభక్తుడగు అంబరీషునకు అండయై నిలిచినది. ఇపు డా చక్రము నిన్ను విడువదు. దాని నడ్డగించు శక్తి నాకులేదు. కైలాసమునకేగి రుద్రుని ప్రార్థించి చూడుమని చెప్పెను.

అచ్చటినుండి దుర్వాసుడు కైలాసమునకుఁ బరుగిడసాగెను. ఇదిగో నీ వెంటనే నేనును బరుగిడెదను. నిన్ను వదలను. హరిభక్తుని బాధింపఁజూచిన నిన్ను సంహరింపక వదలననుచు చక్రము వెంబడించెను. దుర్వాసుడు "అకటా! నాకోపమెంతచేసెను. అంబరీషుని హరిభక్తిని దెలిసికొనలేక కడకు నా ప్రాణమునకు ముప్పు కొనితెచ్చుకొంటిని" అని దుఃఖించుచు కైలాసమును జొచ్చి శంకరుని పాదములపై

ప్రాణాలి చక్రమును వారించి తన్ను గాపాడగోరెను. అందుకు ఈశ్వరుడు మునీంద్రా శ్రీహరి చక్రమును వారించు శ క్తి నాకులేదు. నా మాట వినుము. నిన్ను దేవేంద్రుడుకూడ రక్షింపజాలడు. చక్రము నిన్నంత మొందింపక మానదు. జాగ్రత యని హెచ్చరించెను.

అపుడు దుర్వాసుడు తన దివ్యదృష్టితోడ బరికించెను. అతనిని రక్షించు శ క్తిగలవారు కనబడరైరి. శ్రీ విష్ణుచక్ర మును నివారింపగలవాడు చక్రితప్ప యితరులకు శ క్తి చాల దని తెలిసికొనెను. కడకు శ్రీహరినే శరణుజొ త్తమని వైకుం ఠమువంక మరలెను. అతడు పరుగెత్తుచుండ చక్రముకూడ వైకుంఠమువంక మరలి దుర్వాసుని వెంటాడుచుండెను.

దుర్వాసుడు వైకుంఠమునకేగి శ్రీహరినిం జూచి "మాంపాహి, మాంపాహి, మాంరక్ష, మాంరక్ష" అని పాదములపై వ్రాలెను. శ్రీ మహావిష్ణువు దుర్వాసుని జూచి "మునీంద్రా! ఆ చక్రమును నా భ క్తుడగు అంబరీషుని ఆత్మ సంరక్షణార్థ మతని స్వాధీన మొనరించితిని. నీవు అతని కెగ్గుదలంచితివి. అందువలన చక్రము అతనిని రక్షించు చుండెను. ఆ చక్రదాటిని నేను గ్రమ్మరింపజాలను. ఆ శ క్తి అంబరీషునకే కలదు. కనుక నీవు అంబరీషుని కడకేగి బాధ తప్పించుకొనుమ" మనెను.

అపుడు దుర్వాసుడు అవమానమును భరింపజాలక పోకపోయిన చక్రము తుదముట్టించుట నిజము. ఊరక ప్రాణ ములఁ బోగొట్టుకొననేల యని దుర్వాసుడు మరల అంబరీ షునికడకే పరుగిడి శరణుఁజొచ్చెను. అపుడు అంబరీషుడు

చక్రమును శాంతింపఁజేయుమని హరిని ధ్యానించెను. ఆ తక్షణమే చక్రము శాంతించెను.

అపుడు దుర్వాసుఁడు ''అంబరీషమహారాజా! నీ హరి భక్తి ప్రభావమును గుర్తెరుంగక నీకపకారముఁ జేయ దలచినందులకు సన్ను తిమింపుము. నీ హరిభక్తి అనం తము. హరిని నీ వశము గావించుకొంటివి. నీవు కడుధన్యుం డవు ఇఁక నే నెల్లపుడును నీ శ్రేయస్సునే గోరుచుందును. సెలవిమ్ము'' అని పోయెను.

6. భక్త భీష్ముడు

భారత భాగవత రామాయణాది పురాణములలో భారతమునం దనేక భాగవతులఁగూర్చి వ్రాసియున్నారు. ఆ భక్తశిఖామణులలో ఇద్దరు మాత్రమే ప్రఖ్యాతివహించిరి. అందొకరు పార్థుని పుత్రుఁడు అభిమన్యుఁడు. అతఁడు భక్తుఁడనిపించుకొనకపోయినను వీరాగ్రేసరుఁడనిపించుకొనెను ఇఁక రెండవవాఁడు భీష్ముఁడు ఇతఁడు మహావీరుఁడేకాక భక్తశిఖామణి యనిపించుకొనెను.

పూర్వము ప్రతీపమహారాజు రాజ్యపాలన మొనరించి ఆవల తప మొనరించి భగవంతుని ప్రేమకుఁ బాత్రుఁడు కాఁగోరెను. అతఁడు గంగాతటమునందలి యడవులలో నిశ్చల భక్తితో తపమాచరించుచుండెను. ఆ రీతి తపమాచరించుచుండ ఒకనాఁడొక నారీమణినిచ్చి ఆతని కుడితొడమీఁదఁ గూర్చుండెను. అపుడు ప్రతీపుఁడు కన్నుల దెరచిచూడ ఒక సుందరాంగి కూర్చుండియుండెను.

ప్రతీపుఁడు ఆమెను చూచి అమ్మా నీ వెవరు? ఎందులకు వచ్చితివి? నా తపము ఏ రీతి భంగమొనర్చుట తగదు పొమ్మనెను. అందు కామె తన ప్రేమను వెల్లడింప ప్రతీపుఁడు తల్లీ నేను ఏకపత్నీ వ్రతుఁడను. నన్నుఁ బ్రేమించి లాభము లేదు. అదియుఁగాక నీవు స్త్రీభాగంబగు యెడమతొడపైఁ గూర్చుండక కుడితొడ నలంకరించితివి. అది పురుషభాగము. కనుక నీవు నా పుత్రుని వివాహమాడు మన యామె సమ్మతించి "రాజా! నేను గంగను." అని యదృశ్యమాయెను.

ఆరీతి తపోభంగముకాగా ప్రతీపుడు అర్ధాంగిసునందా నేవితోడగూడ తీర్థయాత్రలఁ జేయుచు సంతానప్రాప్తికై ప్రతతులఁ జేయఁగా అతని కొకపుత్రుఁడు జన్మించెను. ఆ పుత్రునకు శంతనుఁడను పేరుపెట్టి ప్రేమతోఁ బెంచెను. శంతనుఁడు పెద్దవాఁడై వీరాధివీరుఁడనిపించుకొనెను. అపుడు ప్రతీపుడు రాజ్యము నాతనికప్పగించి తపమాచరింపబోవుచు "నాయనా! నీకడ కొక నారీలలామని వచ్చి ప్రేమను వెల్లడించును నీవు ఆమె నేమియుఁ బ్రశ్నింపక ఆమె కోర్కెఁ దీర్చి, యామె చెప్పినట్లు చేయు"మనెను.

శంతనుఁడు రాజ్యభారమును నహించి ఒకనాఁడు వేట నెపమున గంగాపరిసరముల దిరుగుచుండెను. అసమయమునఁ దొక త్రిజగన్మోహినియగు స్త్రీ పరిసరముల దిరుగుచుండెను. శంతనుఁ డామె సౌందర్యమునకు దాసుఁడై దగ్గరికేగి తన ప్రేమను వెల్లడించెను. అపు డామె శంతనుని జూచి "నీవు నే నేమొనరించినను బదులు చెప్పకుండుటయే కాక, నాకు విరుద్ధముగ నేమియుఁ జేయునని మాటయిచ్చినచో నీ భార్య నయ్యెద" ననెను కామోద్రేకుఁడగు శంతనరాజు ముందు వెనుక లాలోచింపక యామెకు మాటయిచ్చెను.

ఆరీతి గంగాతటమున వివాహమాడిన యామెకు శంత నునివలనఁ బుత్రుఁడు జన్మించెను. అపు డామె ఆశిశువును గంగ కర్పించెను. శంతనుఁ డామె నడ్డగింపఁజాలకుండెను. ఆరీతి ఆమె సప్తసంతానములఁగాంచి అందర గంగాభవాని కర్పించుటయే కాక అష్టమ శిశువునుగూడ నది కర్పింపఁ బోయెను. బాలభానుని మించు తేజస్సుతో జన్మించిన యా

శిశువును గంగ కర్పించుటఁజూచి సహింపలేక ఆమె నడ్డగించి ''నీ వీ శిశువును నది కర్పింపవలదు'' అని నివారించెను.

అపు డామె నవ్వుచు ''రాజా! నేను గంగను. పూర్వము వసిష్టుడు ఎనిమిదిమంది వసువులను మానవులై జన్మించునట్లు శపించెను. అప్పుడు వారు భూమిపై చిరకాల ముండకుండ జేయుమని నన్నుఁ బ్రార్థించిరి. అండుకు నేను సరియంటిని. ఇపు డా అష్టవసుపులు నాగర్భమున జన్మించుటం జేసి వారి కొసఁగిన మాటప్రకారము వారు జన్మింపఁగనే నది కర్పించితిని. అంచులకు వగవకుము. ఈ ఎనిమిదవ శిశువును నీ కర్పింతును గాని యీతఁడు పెరిగి పెద్దవాఁడై మహావీరుఁడే కాక భక్తుఁడై కీర్తి నార్జింపనలసియున్నందున కొంతకాలము నేనే పెంచి నీ కడకుఁ బంపెద''నని నిజరూపమును దాల్చెను. అపుడు శంతనుఁడు విస్మయముఁజెంది తా నత్యధికముగ ప్రేమించిన భార్య తన్ను విడిచిపోయినందులకు విచారమును, జగత్ప్రసిద్ధిఁ గాంచగల కుమారుఁడు జన్మించినందులకు సంతోషమును వెల్లడించుచు తన రాజధాని హస్తినాపురమున కేగెను.

శంతనుఁడు హస్తినాపురమున కేగి కొన్ని సంవత్సరములు రాజ్యమేలి మరలఁ గొండొకనాఁడు గంగాతీరమున కేగి విహరించుచుండెను. అతఁడేగిన చోట గంగానది ప్రవాహము సన్నగిలియుండుట గని యాశ్చర్యపడుచు నిలిచియుండ సమీపమునందు ఒక బాలవీరుఁడు కనంబడెను. అతఁడు బాణవిద్యాపారంగతుఁడని చాటుటకోయన తన బాణములచే గంగాప్రవాహము నరికట్ట చూచుచుండెను. శంతనుఁ డా

బాలుని శక్తిని గొనియాడుచు ఆ బాలుడె వడ్డై యుండునా యని యోజించుచు నిలబడియుండెను.

అపుడు గంగాదేవి నిజరూపమును దాల్చి వచ్చి ''రాజా! ఏమి యోచించుచుంటివి. ఈ బాలుడు నీకుమార రత్నము కాడా? ఏమి గుర్తుపట్టజాలకుంటివే. ఈబాలునిలో నీలక్షణములు తెలియుట లేదా. ఆనాడు నేనీ బాలుని పెంచి పెద్దవాని నొనరించి నీకర్పింతునని చెప్పలేదా. ఈబాలు కిళో రము వసిష్ఠమహాముని కడ వేదముల నభ్యసించియున్నాడు. సనత్కుమారులు ఆత్మవిజ్ఞానమునుబోధించిరి బరశురాముడు అస్త్రవిద్య నేర్పి తన్నుమించినవాడని సంతసించెను. అట్టి యీ నీకుమారుని నీవు స్వీకరింపుము''అని శంతనున కర్పించి నిజరూపము నొందెను. అందుకు శంతనమహారాజు అపరి మితానందమునుజెంది కుమారునితో బరమును జేరి యొక శుభదినమున యువరాజు నొనరించెను.

ఆరీతి గొన్ని సంవత్సరములుగడిచెను. అంత శంతను డొకనాడు యమునాతీరమందలి యడవులలో వేటాడ బోయెను. అతడచట యమునానదిలో ఓడ నడుపు కన్య కామణినిం జూచి మోహితుడై యామెను జూచి ''నీవు ఎవరి పుత్రివి. ఒటరిగా ఓడ నడుపుటకు గతించేమి''అని యడిగెను. అందుకామె ''నేను దాశరాజు తనయను నన్ను యోజనగంధి యని పిలుతురు, తండ్రి యీనదిని ధర్మార్థము జనుల నీనదినిదాటించుచున్నా''నను. అపుడు శంతనుడు దాశరాజు కడకేగి యోజనగంధిని వివాహమాడగోరితిని. మీ యిష్టమేమని యడిగెను. అందులకు దాశరాజు రాజా! నాబిడ్డను వివాహమాడగోరితివేని అమె గర్భ ... పుట్టిన

కుమారునికే నీరాజ్యమును సమర్పింపవలసియుండును. అందు లకు నీవు సమ్మతించినచో నీకోర్కెను కాదనజాలనని నెను. అందుకు శంతనుఁడు తన కింతకుముం దొక పుత్రుఁ డుండె ననియు, ఆతని యువరాజు నొనరించియుండుటచే దాశరాజు కోర్కె నెఱవేర్పజాలనని నెను. అందుకు దాశరాజుతన పుత్రికా మణిని యిచ్చి వివాహ మొనరింపఁజాలనెను. అందుకు శంత నుఁడు దాశరాజు బిడ్డపై గల వ్యామోహముచే ఆమె నాము మునే స్మరించుచు యింటికినచ్చి విచారసాగరమునబడి రాజ కార్యములఁ జూడకుండెను.

అపుడు దేవవ్రతుఁడు తండ్రికడ కేగి ఆతని చింతకుఁ గారణ మడిగెను. అందు కతఁడు కుమారా! ఏకపుత్రుని గాంచినవాఁడు సంతానము లేనివానితో సమానమని యం దురు. నాకు నీవు యేకపుత్రుఁడవు. అందునను అసమాన్య పరాక్రమోపేతుఁడవు. రణభూమి నీకు ఆటస్థలము. సమర మన్న సంతసింతువు శత్రుసంహార మే నీ యానందము. యుద్ధ ములలో సర్వదా జయము సిద్ధింపఁజాలదు. జయాపజయ ములు మన స్వాధీనములు కావు. అట్టిచో నీవు చిరంజీవిగ నుండుట సందేహ మనిపించి మరికొందఱు పుత్రులగాంచఁ దలఁచితిని. అందులకు మఱుల పరిణయమాడ గోరితిననెను.

అపుడు గంగాతనయుఁడు మంత్రులవలన తండ్రి దాశ రాజు పుత్రికను వివాహమాడ గోరియున్న విషయమునువిని, తాను తండ్రికోర్కెను దీర్చు తలంపుతో దాశరాజుకడ కేగి సత్యవతిని తన తండ్రి కొసఁగ గోరెను. అందుకు దాశరాజు సంతసించి "గాంగేయా! నీకు తెలియనిది లేదు. నీవు తండ్రి కార్యమునకు నచ్చితివి. సత్యవతినిశంతనుని కీయుచ్చివాహ

మొనరింపవలెనని యున్నానని వేరొకనరుడు వచ్చి అడిగినను కాదంటిని. నేను నాపుత్రికను వివాహమాడు రాజు, తనయందు నాపుత్రి గర్భమునజనించినవానికేరాజ్యాభిషేక మొనరింతునని మాట యీయవలెను. అందుకు నీవు అడ్డుగ నుంటివి నే నేమనగల నని.

అందుకు దేవవ్రతుడు దాశరాజా! భయపడవలదు. నాతండ్రికి సత్యవతి గర్భంబున జన్మించినవానికేపట్టాభిషేక మొనరింతును నాకు రాజ్యాభిలాష లేదనెను.

అందుకు దాశరాజు గాంగేయా! నిమాట కాదనరాదు. అయినను నీగర్భంబున జన్మించిన వారూరకుందురా? తండ్రిపైగల భక్తిచే నీవు రాజ్యము త్యజించినను నిపుత్రులు నాబిడ్డకు జనించినవారిని జయించి రాజ్యము నవహరింప కుందురను నమ్మిక మేమి. కనుక నీకోర్కిని మన్నింపరాదనెను. అపుడు దేవవ్రతుడు రాజా! ఎందులకు సందేహము. నేను వివాహమాడినకదా సంతానమును బడయ వీలగును. నాప్రియజనకుని యభీష్టము, మీకోర్కిని నెఱవేర్చుటకు నేను బ్రహ్మచర్యవ్రతమును పట్టితిని. ఈమాట తప్పనని శపథ మొనరించెను. ఔరా! దేవవ్రతుని పితృ భక్తి యెట్టిదో చూడుడు. అతడు పట్టి ఘోరప్రతిజ్ఞ యొనరించి ''భీష్ముడు'' అనుపేరు వడసెను.

అపుడు దాశరాజు యోజనగంధితో హస్తినాపుర మునకేగి శుభముహూర్తంబునశంతనమహారాజుకు యోజన గంధి నొసగి పరిణయ మొనరించి తనకూతురు రాజమాత యగునని యానందించుచుండెను. శంతనమహారాజు తండ్రి కొఱకు భీష్మప్రతిజ్ఞ యొనరించిన దేవవ్రతునిఁ జూచి ''నీకు

స్వచ్ఛందమరణము కలుగునుగాక'' అని వరమును ప్రసాదించెను.

పిదప గొన్నాళ్ళకు శంతనువలన సత్యవతికి యిరువురు కుమారులు జన్మించిరి. అందు పెద్దవాడు చిత్రాంగదుడు, రెండవవాడు విచిత్రవీర్యుడు నబరగెను. ఆయిరువురు బాల్యదశయం దుండగనే శంతనుడు పరలోకగతిని పొందెను. అపుడు భీష్ముడు తండ్రికి పరలోకక్రియలు యథావిధిగ నిర్వర్తించెను. తమ్ములిద్దరును బాలురైనందున రాజకార్యముల గాంగేయుడే నిర్వర్తింపవలసివచ్చెను. అపుడు గాంగేయుడు తనశపథము ననుసరించి చిత్రాంగదునకు బట్టము గట్టెను.

చిత్రాంగదుడు దుడుకుస్వభావముగలవాడు. కయ్యమునకు కాలుదువ్వువాడు. గిల్లి తగవులు దెచ్చుచుండెను. భీష్ముడు నెంతమందలించినను వినకుండెను. చిత్రాంగదుడొకపరి చిత్రాంగుడను గంధర్వునితో గలహించెను. ఇరువురును యుద్ధమునకు గడంగిరి. పోరు ఘోరమై చిత్రాంగుడు గంధర్వునిచే జంపబడెను. గంధర్వుడు మాయమై పోయెను. అప్పుడు భీష్ముడు చేయునది లేక విచిత్రవీర్యుని గద్దియపై గూర్చుండబెట్టెను. విచిత్రవీర్యుడు కొత్తయై నందున గాంగేయుడు అతనికి సహాయపడుచు రాజ్యమును పాలింపజేసెను.

విచిత్రవీర్యుడు పెద్దవాడయ్యెను. భీష్ముడతనికి వివాహము తలపెట్టెను. తగిన రాజకుమార్తెలకై విచారించుచుండెను. ఆసమయమునకుదగినట్లు కాశీరాజు తన ముగ్గురు పుత్రికల స్వయంవరమును నిర్ణయించెను. ఆవార్త భీష్ముడు

వినెను. అతఁడు వెంటనే రథమును సిద్ధపరచి ధనుర్బాణములఁ గొని యొక్కఁడు కాశీనగరమున కేగెను. స్వయంవరమునకోఁ నానాదేశ రాజకుమారులు వచ్చియుండిరి. కాశీరాజు ముగ్గురు పుత్రికలు ప్రసూనమాలలఁ బట్టియుండిరి. అపుడు భీష్ముఁడా ముగ్గురుకన్యలనుబట్టి రథముపై నిడుకొని ''ఓరాజకుమారులారా! నే నీకన్యలను నాతమ్మునికిచ్చి వివాహము చేయుఁదలఁచి కొనిపోవుచుంటిని. నన్నుజయించి యీకన్యలఁ బరిణయ మాడగోరువారు రావచ్చును,'' అని హస్తినాపుర మునకు రథమును మరలించెను.

అపుడు రాజకుమారులు భీష్మునిపైఁదలపడి పోరఁ దొడఁగిరి. భీష్ముఁడు భీకరాకారుఁడై అందర జయించెను. అంతలోముందే అంబ అనుకన్యనువరించియుండిన సాల్వుడు భీష్మునెదిరించి చేతగాక నిలిచిపోయెను. భీష్ముడు హస్తినాపురమున కేగి అంబ, అంబాలిక, అంబిక అను కాశీరాజు బిడ్డలను విచిత్రవీర్యునకిచ్చి పెండ్లియొనరింప సర్వప్రయత్నములఁ జేయుచుండెను. అపుడు అంబఅనునామె భీష్మునిఁగని సాల్వపతి తన్ను ముందే వరించెననియు, తండ్రికూడ సమ్మతించె ననియుఁ జెప్పెను. అందుకు భీష్ముఁడు ''అమ్మా! నీవు ముందు వరించిన సాల్వపతిని వరించుటే ధర్మము. అందుకు నేను అంతరాయము కలిగింపను భయపడవలదు'' అని బ్రాహ్మణుల రావించి వారివెంట అంబను సాల్వపతికడకుఁ బంపెను. ఔరా! భీష్ముని ధర్మబుద్ధిని చూడుఁడు.

అంతట భీష్ముఁడు అంబాలికా యంబికల నిరువుర విచిత్రవీర్యునకుఁ గూర్చెను. విచిత్రవీర్యుఁడు వివాహానంతరము విషయాసక్తుఁడై రాజకార్యములఁ జక్కగ విచారింప

కుండెను. గంధర్వాంగనలఁ దలదన్ను అంబాలిక అంబికల తోడిదే లోకమని భావించెను. అన్నపలుకుల వినక రాజ భోగముల లెక్కఁ గొనక భార్యలకు దాసుఁడై యుండెను. అతఁడు నిరంతర కామక్రీడలకులోనై శరీరము కృశించి కడకు మరణించెను. అపుడు భీష్ముఁడు యేమి చేయఁగలడు. పుత్ర శోకమువలన మంచమునపట్టిన సత్యవతి, ప్రాణనాథుడునిఁ గోల్పోయి పరితపించు మఱఁదండ్రకు దుఃఖోపశమనము గావించి రాజ్యభారమును వహించియుండెను.

సత్యవతి తనవంశము నిలిచిపోవునేయని పరితపించుచు భీష్మునిజూచి కురువంశకులతిలకా! మనవంశ మంతరించు సమయమువచ్చినది. ఇపు డీవంశమున నీవుతప్ప వేరు పురుషుఁడు లేడుకదా. నీవు బ్రహ్మచర్య దీక్షఁబూనినయెట్లు. నివు గృహస్థువై సంతానమును బడయక తప్పదనెను. అందుకు భీష్ముఁడు అమ్మా! ఈభీష్మప్రతిజ్ఞ రిత్తపోవునదికాదు. నేను మీకొరకే యీప్రతిజ్ఞ యొనరించితిని కదా. ఇపుడు మీరే ప్రతిజ్ఞభంగ మొనరింపుమనుట ధర్మవిరుద్ధము. సూర్యచంద్రాదులు తమగతుల దప్పి చరించిన జరింతురుగాక, ఈ భీష్ముఁడు తనవ్రతమును వీడఁడు శంతనునివంశము నిర్వంశము కాకుండు యుపాయము సెలవిత్తును. అది ధర్మవిరుద్ధము కాదు. పూర్వము పరశురాముఁడు రాచపురుగును లేకుండ జేసెను. అపుడు బ్రహ్మతేజో విరాజితులగు బ్రాహ్మణులు క్షత్రియస్త్రీలకు సంతానమును గలిగించి ఆరీతిగా క్షత్రియ జాతిని నిలిపిరి. కనుక మీరు బగత్వానుడగు బ్రాహ్మణునివలన విచిత్రవీర్యుని భార్యలయందు సంతానము గలుగునట్లు చేయుఁడు అని హితవాక్యము లాడెను.

అపుడు సత్యవతి వ్యాసభగవానునియం దట్టి శక్తులున్నవికదా యన భీష్ముడు అవుననెను. అపుడు సత్యవతి వ్యాసుని స్మరించెను. అపుడు వ్యాసుడు ప్రత్యక్షమై యామెచేఁ బూజింపఁబడెను. అపుడు సత్యవతి విచిత్రవీర్యుని భార్యలకు సంతానమునుగలిగింపఁ బ్రార్థించెను. అపుడతఁడు ఆమె యాజ్ఞ చొప్పున ప్రవర్తించెను. అపుడు ధృతరాష్ట్రుఁడు, పాండురాజు, విదురుఁడు అనువారు జన్మించిరి.,

ఆవల భీష్ముఁడు ధృతరాష్ట్రాదులు పెద్దవారగువరకుఁ దానే రాజ్యభారమును వహించి పిదప పెద్దవాఁడగు ధృతరాష్ట్రునకు రాజ్యము వప్పగించెను. ఆవల ధృతరాష్ట్ర పాండురాజులకు వివాహముల గావించెను. ఆవల కౌరవ పాండవులలోఁ గలహాములు చెలరేగెను. భీష్ముఁడు ధర్మోపదేశములఁ జేసెను. కౌరవులు వినినవారు కారు. కౌరవులు ద్రౌపదిని మానభంగ మొనరింపఁ బ్రయత్నింప వారిని మందలించి చూచెను. ఆవల భారతయుద్ధము సంభవించెను. అపుడు భీష్మునిశరీరముమాత్ర మే కౌరవపక్షమున నుండెను కాని, మనస్సుమాత్రము పాండవులపక్షము వహించియుండెను.

భీష్ముఁడు భారతయుద్ధమున కౌరవపక్షమున సర్వసేనాధిపత్యము వహించియుండెను. అతఁడు తనపక్షము అధర్మమార్గ మవలంభించి యుండుటచే జయింపఁజాలదని ప్రగహించెను. పాండవులు భీష్మునిజంపెనగాని తమకు జయము లభింపదని తెలిసికొనిరి. భీష్మునిజంపువారులేరని శ్రీకృష్ణుఁడు చెప్పెను. అపుడు ధర్మరాజాదులు భీష్మునికడకేగి "తాతా! నిన్ను జంపుమార్గమును బోధింపు" మనిరి.

అందుకు భీష్ముడు సంతసించి ''యుధిష్ఠిరా! నన్ను జంపుట సాధ్యముకాదు. నేను స్త్రీనికాని, ఆడుతేరుగల వానిని, పూర్వజన్మమున స్త్రీమైయుండినవానిని, మధ్యకాల మున మగతనమును పొందినవాని నెదిరించిపోరను. అట్టి మీ పక్షమున్నుండు శిఖండిని యెదుట నిడుకొని యర్జునుని నాపైకిఁబంపుడు. మీకోర్కె నెరవేరునట్లు నెను. అపుడాతని హితవు ననుసరించి అర్జునుఁడు శిఖండని ముందిడుకొని భీష్ముని బాణపరంపరలచేఁ గ్రిందఁ బడఁగొట్టెను.

అప్పటికిని భీష్ముఁడు చావలేదు అతఁడు నేనిపుడు ప్రాణములవదలను, ఉత్తరాయణము ప్రవేశించువరకు అంపశయ్యపై భగవంతుని ధ్యానించుచుందునట్లు నెను. ఉత్తరాయణ మున మాఘమాసమందు యేకాదశినాఁడు మరణింతునని చెప్పి ఆదినమున సర్వేశ్వరు సన్నిధికేగెను.

---

7. భక్త జీమూతవాహనుఁడు

శ్రీవాణీనాథుఁడు సృష్టించిన జనులలో ననేకగుణముల వారుందురు. అందు కొందఱు దానశీలురును, కొందఱు పర విత్తాపహరణ మొనరించువారును, మఱికొందఱు భక్తులును విలసిల్లుచుందురు, కొందఱు కఠినచిత్తులై నరహంతకులుగా నుండ, కొందఱు ఇతరులఁ గాపాడుటకు తమ ప్రాణముల నిచ్చుచుందురు.

పూర్వము విద్యాధరను రాజధానిగా నొనరించుకొని జీమూతకేతువు అను చక్రవర్తి రాజ్యమును పాలించుచుండెను. అతఁడు గుణవతియగుభార్య రాణియైయుండ జనులను దయతో పాలించుటయేకాక వైవథ్తికలవాఁడై విరాజిల్లుచుండెను. అనేక తరములనుండియు వారి యింటి పెరటిలోఁ గల్పశాఖి యభివృద్ధిఁ బొందుచుండెను. కల్పతరువు వారు కోరెడి కోర్కెలను తీర్చుచునే యుండెను. జీమూతకేతువు అపుత్రకుఁడయియుండి కల్పవృక్షమును గని తనకు సుగుణోపేతుఁడగు కుమారుని ప్రసాదింపుమని ప్రార్థించెను. అందుకు దేవతాపృక్షముసంతసించి ''ఓరాజా! నీకు లోకోత్తరుడును దానశీలుడును, భూతదయాపశ్చాత్తాపపరుడును, పరోపకార పారీణుడును, మహాత్యాగియునగుకుమారరత్నముజన్మించు'' ననెను.

ఆవలఁ గొన్నిదినములలో రాణి గర్భవతియై యొక శుభనక్షత్రంబునఁ జక్కని మగశిశువును ప్రసవించెను. ఆ

శిశువునకు రాజదంపతులు 'జీమూతవాహనుఁడు' అను పేరు నామకరణ మొనరించిరి. ఆ బాలుఁడు శుక్లపక్ష చంద్రోపాకరుని వలె దినదినాభివృద్ధి జెందుచుండెను ఆ బాలుఁడు మొదటి సంవత్సరముదాటునప్పటికి కథగవతుని నామమును చ్చరింప నాగెను. అదిచూచి తలిదండ్రులు తనకుమారుఁడు మహా భక్తశిఖామణియగునని తలచిరి. జీమూతవాహనునకై దేండ్లు పడగనే తగిన ఉపాధ్యాయునితో అక్షరాభ్యాస మొనరించిరి అతఁడు గురువు నేర్పెడి విద్యలనన్నిటిని శ్రద్ధతో నేర్చుకొని మహావిద్వాంసుఁడనిపించుకొనెను. అతఁడు విద్యలనార్జించు నప్పటికి యుక్తవయస్సునచ్చినవాఁడయ్యె. అప్పుడు జీమూత కేతువు జీమూతవాహనునికి యువరాజ్యపట్టాభిషేకము గట్టి రాజకార్యములలో పరిచయము గలిగించుచుండెను

ఒకనాఁడు జీమూతవాహనుఁడు జనకుని దర్శించి ''ప్రియజనకా! ఈ రాజభోగములన్నియు అశాశ్వతములు కదా మనకు కావలసినది శ్రీహరి కృప. అతఁడే మనకుఁ మోక్షము నొసంగుహఁడు. కనుక అట్టి హరునిఁ బ్రసన్ను నొనరించుకొనుట మంచిది. భగవంతుఁడు భూతదయాపశ్చా త్తాపముల గలవారిని తన భక్తులుగా నెన్నుకొనును. పరోప కారమే దేవుని లక్ష్యము కనుక జీవన్ముక్తికై పరోపకార దీక్షవహించితిని. మనయింట కల్పతరువు కలదు. ఆదిమనము కోరిన-కోర్కుల దీర్చుచున్నది. ఇపుడు దానిని మనము కోర దగిన దేదియు లేకున్నది. కనుక పరోపకారార్థమై దాని నుప యోగించెద''నని తండ్రి యనుమతినిబొంది దేవతా నృష్టి మును సమీపించి''సర్వేశ్వరా! కల్పవృక్షరూపమున మమ్ము రక్షించు నిన్ను నేనొక ప్రార్థన జేయుచున్నాను. నాప్రార్థన

మెవేర్పుము, మా రాజ్యమునుండి దరిద్రదేవతను తఱుమ
గొట్టుము''అని ప్రార్థింపఁ గల్పతరువు ఆ రాజ్యమంతటను
కనకవర్షము గురిపించెను, అపుడు రాజ్యములోని ప్రజానీకము
దారిద్ర్యమనునది లేక సుఖముగ కాలమును గడుపుచుండిరి.

అంత జీమూతకేతువు వృద్ధుఁడైనందున కుమారునకు
బట్టము కట్టి తాను మలయపర్వతమున భగవంతుని ప్రార్థింప
దలఁచి వెళ్ళుచుండ జీమూతవాహనుఁడు రాజ్య భారమును
అమాత్యుల కప్పగించి పితృసేవ నొనరింప తండ్రి వెంట
మలయపర్వతమున కేగెను. ఆరీతి జీమూతవాహనుఁడు సకల
రాజభోగములఁ దృణప్రాయముగ నెంచి యడవిలోఁ దండ్రి
సేవలో నిమగ్నుఁడై యరణ్యవాసి మొనరించుచుండెను. ఆ
సమయమును గనిపెట్టి విద్యాధరవంశమునకుఁ జేరిన మలయ
కేతుఁడు సైన్యముతో వచ్చి జీమూతవాహనుని రాజ్యము
నాక్రమించెను. ఆసంగతి వినియు అతఁడు రాజ్యము శాశ్వ
తము కాదని రాజ్యకాంక్షవదలి తండ్రిని సేవించుచుండెను
కొన్నిదినములకు జీమూతకేతువు ఆశ్రమము తపమునకు
అయోగ్యమై వెలసెను. అందు కండమూల ఫలపుష్పములు
కఱవగుటచే పాన యాశ్రమమును మలయపర్వతమున మఱి
యొక భాగమునకు మార్చుటకు నిశ్చయించి కుమారునితో
దగిన స్థలమును నిర్ణయించుకొని రమ్మని పంపెను. కుమా
రుఁడు తండ్రి యాజ్ఞను జేయ సంసిద్ధుఁడయ్యెను

మఱుదినము జీమూతవాహనుఁడు తండ్రియాజ్ఞను
సారము ఆశ్రమమునకుఁ దగిన స్థలనిర్ణయ మొనరించుకొని
వచ్చుటకు ఆత్రేయుఁడను మిత్రుని వెంటనిడుకొని బయలు

వెడలెను. ఇరువురును మలయపర్వతము నారోహించుచుండ దివ్యమగు తపోవనము కనఁబడెను. అందొక ఆలయమును గనిరి, ఆ యాలయమునుండి గంధర్వ స్త్రీల గానమువంటి మధురగానస్వరము వినఁబడుటచే వా రా గుడినిసమీపించి చూచిరి. అందొక త్రిలోకసుందరి వీణానాద మొనరించుచు గూర్చుండుటగని, లోపలికేగరాదని యందొక పొదచాటున నిలిచిరి.

ఆ సుందరాంగినిగాంచి పొదచాటున నిలఁబడి మధుర గానస్వరమును విని జీమూతవాహనుఁడు ''మిత్రమా! ముల్లో కముల జయింపగల యీ త్రిలోకసుందరి యెవ్వరో యెంత బాగుగ గాన మొనరించుచున్నదో చూడు'' మనెను. ఇంత కాలము మొలకెత్తుకుండెను, ఇపు డితని హృదయమునమార్పు కలిగినది ఇఁక భయములేదని అత్రేయుఁడు సంతసించెను. అంతలో నాలయమున వీణాగాన మొనరించు సుందరి వీణము ప్రక్కన బెట్టి తన చెలికత్తె చతురికనుగని ''చెలీ! నిన్నటి రాత్రి దేవి స్వప్నమునదర్శనమిచ్చివిద్యాధరచక్రవర్తినిన్ను పరిణయమాడఁగలడని యానతిచ్చి''నదని యనగా ఆమాట లను అత్రేయుఁడు వివి జీమూతవాహనుని కరము గీలించి ఆ సుందరికడకు వచ్చెను. మలయవతియుజీమూతవాహనుడును ఒకరినొకరు చూచుకొని యన్యోన్య ప్రేమానురాగములకు గురియైరి.

ఆరీతిమలయవతీజీమూతవాహనులు అన్యోన్యప్రేమకు లోనై యున్నారని తెలిసికొని సిద్ధరాజవిశ్వావసువు మలయ కేతుని యాశ్రమమున కరిగి యతఁడు సమ్మతించినమీఁద

మలయపర్వతము మీఁద సిద్ధులు వివాహప్రయత్నము లొనరించిరి. అంత శుభముహూర్తమున మలయవతీ జీమూతవాహనుల వివాహమును ముగించిరి. వివాహానంతరము జీమూతవాహనుఁడు మలయవతితో సుఖముగ కాలము గడుపుచుండెను. అపుడు మిత్రావసువు జీమూతవాహనుని కడకువచ్చి మతంగుఁడు మీ రాజ్యమును స్వాధీన మొనరించుకొని పాలించుచున్నాఁడు. సిద్ధులను బంపి వానిని జయించి రాజ్యమును మరల స్వాధీన మొనరించుకొని వత్తునని చెప్పెను కాని జీమూతవాహనుఁ డాతనిని వారించెను.

ఆవలఁ గొన్ని దినములకు జీమూతవాహనుఁడు మిత్రావసువుతోఁగూడ సముద్రతీరమునకు బోయి తిరుగుచుఅచ్చట కుప్పలుగ పడియుండిన నాగుల యెముకలను జూచి "ఇవి మలయసానువులు కదా" యని ప్రశ్నించెను. అందుకు మిత్రావసువు అవి మలయసానువులు కావనియు నాగుల యస్థిసంఘాతములనియు జెప్పెను. అందులకు జీమూతవాహనుడవి యీరీతి బడుటకు కారణ మడిగెను. అంచు కతఁడు గరుత్మంతుఁడు నాగలోకమున కేఁ నాగులను జంపి తినుచుండుటచే నాగుల నాయకుఁడగు వాసుకి గరుత్మంతుని జూచి "ఖగరాజా! నీవు ప్రతిదినము కష్టపడి మాలోకమునకు రానేల నేను నీకు ప్రతిదిన మొక నాగును తెచ్చి సముద్రతీరమున నీకు యాహారముగ సమర్పింతు"నని చెప్పి ప్రతిదినము ఒక్కొక సర్పమును బంపుచుండెను. ఆ గరుత్మంతుఁడు దానికి సమ్మతించి వాసుకి పంపిన నాగును చంపి తినుచుండును, ఆలాగు ఖగరాజు చంపి తినిన నాగులశల్యములే యీలాగున పడినవని మిత్రావసువు వినరించెను.

అపుడు జీమూతవాహనుఁడు ''ఓరీ! వేయి తలలు గల వాసుకి నాగులను రక్షింపలేకపోయెనా. గరుత్మంతుఁడు నిర్దయుఁడై నాగులను తన పొట్ట నిండుకొనునేలా?'' అని తిర్కించుండ ''హా! శంఖచూడ! గరుత్మంతుఁడు నిన్నుఁ జంపి తినుటకు వచ్చునుగదా. నేను నీమరణము నెట్లు గాంచగల'' నను రోదనధ్వని జీమూతవాహనునకు వినఁబడెను. అతఁడు వెంటనే యా ధ్వని వచ్చిన దిక్కునకేగి చూడగా అందు శంఖచూడుఁడును నాగు వాసుకిచే బంధబడి గరుత్మంతున కాహారమగుటకు సిద్ధపడియుండెను. అతని తల్లి పుత్రుఁడు మరణింప సమయము వచ్చినందులకు గోడుమని దుఃఖించుచుండెను. అపుడు జీమూతవాహనుఁ డావృద్ధురాలిని చూచి ''అవ్వా! దుఃఖింపవలదు. ఈ విద్యాధరుఁడు తన ప్రాణము నిచ్చి నీకుమారుని ప్రాణమును కాపాడఁగలఁడు,'' అని ధైర్యము చెప్పెను.

అందుకు శంఖచూడుఁడు ''రాజా! నా కొరకు నిప్రాణము నర్పింపనక్కరలేదు. నీ యుద్యమమును మానుము మేము సమీపమందలి దక్షిణగోకర్ణక్షేత్రమునకేగి గరుత్మంతుఁడు వచ్చులోపల స్నానముచేసివత్తునని వెడలిరి. వారు పోయిన కొంతసేపటికి ఆకసమున ఖగపతి వచ్చు జాడ కనబడెను. ఆతక్షణం జీమూతవాహనుఁడు వధ్యశిలనారోహించి గరుత్మంతున కాహారమగుటకు సిద్ధపడెను. అంతలో దక్షిణ గోకర్ణక్షేత్రమునకు స్నానమాడుటకు వెళ్ళిన శంఖచూడుఁడు వచ్చుటను జూచిన జీమూతవాహనుఁడు అతనికిఁ గనబడకుండ వస్త్రముచేఁ గప్పికొనెను. అన్యప్రాణమును రక్షింపఁ దనప్రాణమునిచ్చి సంపాదించు పుణ్యఫలముచే

రాబోవుజన్మమున పరోపకార మొనర్చుటకుఁ దగిన శరీర మును దయచేయుమని శ్రీహరిని ప్రార్థించుచు వధ్యశిలమీఁద నుండిన జీమూతవాహనుని గరుత్మంతుఁడువచ్చి తన్నుకొని పోయి మలయపర్వత శిఖరాగ్రమున గూర్చుండెను.

అంత జీమూతవాహనుఁ డెంతసేపటికిని రాకుండుటచే విశ్వావసువు విచారపడుచు జీమూతకేతు ఆశ్రమమందుండి నేమో చూచిరమ్మని యొకనిని పంపెను. శంఖచూడుఁడు వధ్యశిలకడకువచ్చి గరుత్మంతుఁడు జీమూతవాహనుని బట్టి కొనిపోయిన సంగతి తెలిసికొని దుఃఖించుచు జీమూతకేతు నాశ్రమమును జేరి జరిగిన యమంగళవార్తను జీమూతకేతున కెరిఁగించెను. ఆ వార్త విన్నంతనే జీమూతకేతువు అతని భార్య దుఃఖసముద్రమున మునిఁగిరి మలయవతి తాను అగ్నిప్రవేశ మొనరించి జీమూతవాహనునిలోఁ గలియుటకు సిద్ధపడెను. అపుడు శంఖచూడుఁడు వారినిఁగని మీరేల తొందరపడెదరు. ఖగరాజుకోరినది నాగునేకాని అన్యుని కాదు. జీమూతవాహనుఁడు నాగుకాడు. అందువలన గరుత్మంతుడతనిని జంపకవదలినను వదలియుండవచ్చును. కనుక మనము గరుడుఁడు కూర్చుండిన మలయపర్వతశిఖరమున కేగి చూచుట సుంచిదనఁగా అందుకు సమ్మతించిరి.

మలయపర్వతశిఖరమున ఖగపతి జీమూతవాహనుని జీల్చి, రక్తమును గ్రోలుచున్నను అతఁడించుకయు విచారింపక నవ్వుచుండుటగని గరుడుడు నివ్వెరపడి చూచుచుండ, జీమూతవాహనుఁడు ఖగరాజా! నాదేహమం దింకను రక్తమాంసములున్నవి. అంతలో నన్ను జీల్చక వదలితివేల

ఆఁకలి తీరువరకు నాకండలజీల్చి భక్షింపుమనెను. అందుకు గరుడుఁడు ''అయ్యా! నేను నిన్నుజీల్చి భక్షించుచున్నను నవ్వుఁటజూడ నీవు సామాన్యుఁడవు కానట్లు తోచుచున్నది. నీవు నాగులవంశీకుడవుగావు, నీవెవరోదయయుంచిచెప్పుము'' అని యడుగగా ఆవల చెప్పెదను. ముందు ఆకలి తీర్చుకొను మని జీమూతవాహనుఁడనెను.

అంతలో శంఖచూడుఁడు పరుగెత్తుచు మలయశిఖర మునుజేరి ''ఖగరాజా! పొరబాటొనరించితిరి. నాగునగు నన్నుదినుటకు బదులు ఈ విద్యాధరరాజును జీమూతవాహ నుని జంపుచుంటిరి, అతనివదలి నన్ను జీల్చి తిను''డని నిలి చెను. అపుడు గరుడుఁడు బొరా! నేనెంతటి ఘోరపాప మును జేసితిని, ఈ పాపమునకు ప్రాయశ్చిత్తము అగ్నింబడి మరణించుటయే. అకటా! ఇచ్చట అగ్నియు లేదాయెను'' అని చూడగా ముందు జీమూతకేతువు అతనిభార్య దుఃఖిం చుచు వచ్చుచుండ మలయవతి వారివెనుక నడచుచుండెను జీమూతకేతువు మలయవతి అగ్నిలోబడి తనపతిని జేరుదు ననినందున యగ్నిని గొనివచ్చుచుండెను. ఆయగ్నిని రగు ల్కొలిపి తానే యగ్నిహోత్రున కాహుతిగావలెనని గరు త్మంతుఁడు కాచుకొనియుండెను.

ఆరీతి జీమూతకేతువు గరుడుని సమీపించుచు ''హా! కుమారా! జీమూతవాహనా!'' అని యరచుచు వచ్చుచుండ గరుడుడు ఆయ్యో జీమూతవాహనుని తండ్రి వచ్చుచున్నాడు అతనిముఖ మెటులఁజూడదగును అతని యగ్నికై యెదురు చూడనేల నా పక్షివాతముచేత వృద్ధినొందు బడబాగ్ని

యుండ నేను ఆలస్యమేల చేయవలెనని బాడబాగ్నిలోఁబడ నుద్యుక్తుఁడయ్యెను. అపుడు జీమూతవాహనుఁడు ''మహాత్మా! తొందరపడవలదు. నాతలిదండ్రులు వచ్చువఱకు ఆగుఁడు అని నివారించెను.

అంతలో జీమూతవాహనుని తలిదండ్రులును, భార్య మలయవతియు వచ్చిరి. అందఱును జీమూతవాహనుఁడు ప్రాణములతో నుండుటఁగని సంతోషించిరి. అపుడు గరుత్మంతుఁడు ''మహానుభావులారా! నన్ను తఱిమింపుఁడు. నేను మహాపాపకార్య మొనరించితిని ఇందుకుఁ దగిన ప్రాయశ్చిత్తమును నాకు జీమూతవాహనుఁడే నిర్ణయింపవలెను. '' అని ప్రార్థించెను. అపుడు జీమూతవాహనుఁడు ''ఖగేంద్రా! నీవు మహాపాతకమైనదగు ప్రాణహింసనుమానుము. చేసిన పాపమును మఱలచేయనని పశ్చాత్తాపపడుము, ప్రయత్నించి పుణ్యమును వృద్ధిఁగావించుకొనుము. జంతువుల భయమును మాన్పుము ఇంతకంటె నీకు వేరుప్రాయశ్చిత్తముతోఁ బని లే''దనెను.

జీమూతవాహనుని యాజ్ఞను శిరసావహింతునని గరుత్మంతుఁడు మాటయిచ్చెను. ఆవల జీమూతవాహనుడు శంఖచూడుని తనకెలవున కేగుమనెను. ఖగరాజుచే జంపఁబడక తిరిగి ప్రాణములతోవచ్చిన శంఖచూడునిఁగని యాతనితల్లి సంతసించెను. ప్రాణములతో నుండిన జీమూతవాహనుని జూచి తలిదండ్రులును, మలయవతియు సంతోషించిరి కాని ఆవల మేనినండలును, రక్తమునుగనించుటచే నతనిప్రాణము సన్నగిలఁదొడంగెను. అతఁడుస్మృతితప్పిపడిపోవుచు ''తండ్రీ

ప్రాణముల వదలుచుంటిని'' అనుచుండ అందఱును గొల్లుమని యేడ్వసాగిరి.

జీమూతకేతువు నాయనానన్నిట్లు వృద్ధాప్యమున వదలి పోతివా యనియు, మలయవతి నాథా! నన్ను నాథ నొనరించి చనుట న్యాయమాయనియు, అంతలో శంఖచూడుఁడు మఱలవచ్చి అకటా నాప్రాణములకు బదులు తనప్రాణము లొసఁగిన మహాత్యాగశీలుఁడు మరణింప నే బ్రదుకనేలనని యాత్మహత్యకుఁబూనుకొనెను, అంతలో జీమూతవాహనుని తల్లి ''సర్వేశ్వరుఁడు అమృతము నాకుమారునిపై జల్లి బ్రతికింపఁడా'' యనెను.

ఆ యమృతశబ్దమును విన్నంతనే స్వర్లోకమున కేగి ఇంద్రునాశ్రయించి అమృతమును గొనివచ్చి జీమూతవాహనునితోపాటు నేనింతకాలము భక్షించిన నాగులయెముకలపై అమృతమును జిల్కరించి వారినిగూడ బ్రదికించి నాపాపమును బోఁగొట్టుకొందునుగాక యని విష్ణువుని స్వర్లోకమున కెగిరిపోయెను.

జీమూతవాహనునితోపాటు తలిదండ్రులును, మలయవతియు దేహత్యాగమొనర్ప సిద్ధపడిరి. అపుడు శంఖచూడుఁడు చితుల సిద్ధమొనరించి తానుగూడ చితినెక్కనుద్యమించెను. అపుడు మలయవతి నిలుచుండి కరముల జోడించి ''తల్లీ! గౌరీ! ఆనాఁడు విద్యాధర చక్రవర్తినీభర్తయగునంటివి. అతని నాభర్తనొనరించితివి. అంతలో నాభర్తను నాకు లేకుండఁ జేసితివి ఇది నీకు న్యాయమా. ఇంతటి అపకారమొనర్చుటకు నేఁజేసినపాపమేమో సెలవిమ్ము లేక నాకు పతిభిక్ష పెట్టుము'' అని ప్రార్థించెను.

అంత అందఱును చిఱులనెక్కిరి. అపుడు గౌరి ప్రత్యక్షమై వత్సా! జీమూతవాహనా లెమ్ము అని యాశీర్వదింప నిద్రనుండి లేచిన ట్లతడు స్వర్ణ దేహుడయి లేచి నమస్కరించెను. అంతలో ఆకసమునుండి వర్షము గురియుచుండ జీమూత కేతువు తల్లి మేఘములు లేక వర్షమునచ్చుటకు కారణమేమని యడిగెను. అందుకు గౌరి ''అరివర్షముకాదు, స్వర్లోకమునుండి జీమూతవాహనుని, నాగులను బ్రదికించుటకు గరుత్మంతుడు అమృతమును జిల్కరించుచున్నాడు. మీకు శుభమగుగాక'' అని యదృశ్యమయ్యెను. జీమూతవాహనుడు దలిదండ్రులతోను భార్యాసమేతుడై తనరాజ్యమును పాలించుచు కడకు శ్రీహరిసాయుజ్యమును బడసెను.

8. భక్తధ్రువుడు

శ్రీహరి భక్తకల్పద్రుమము. అతడు తనభక్తులను పురుషులు స్త్రీలు అను భేదము లేకయిరువురలోను సృష్టించు నటులనె బాలురలోను యావిర్భవించి బాలభక్తుల ద్వారా పతితలోకము నుద్ధరింప జేయుచుండును. అట్టి బాలభక్తులలో కూడ జాతిమతభేదమును పాటింపక అన్ని తెగలవారిలోను బాలభక్తులను జన్మింపఁ జేయుచుండెను.

పూర్వము ఉత్తానపాదుఁడను మహారాజు రాజ్య పాలన మొనరించుచుండెను. అతఁడు ప్రజారంజకుడై న్యాయ మార్గమును తప్పక రాజ్యము నేలుచుండుటచే ప్రజలుసకల దుఃఖము లనుభవించుచుండిరి. ఉత్తానపాదుఁడు ఇద్దరి లను పెండ్లాడెను. అందు జ్యేష్ఠభార్య సునీతి, సురుచి రెండవ భార్యయై రాజుప్రేమను జూరగొనెను. అతఁడు సునీతిపై యసూయఁ బ్రకటింపకున్నను, చిన్నభార్యయగు సురుచి యింటనే బాలముగడుపుచు రాజ్యపాలవమున జూపని పక్ష పాతబుద్ధిని జ్యేష్ఠభార్యయందు కనబఱచుచుండెను.

ఉత్తానపాద మహారాజు సునీతియందు పక్షపాతము వహించినను శ్రీహరి మాత్రము ఆమె నొకకంటఁ గనిపెట్టి యేయుండెను. అతఁడు సునీతి, సురుచీలకు సంతాన ప్రాప్తి కలిపింపఁదలచి చెఱియొక పుత్రుఁడు జన్మించునట్లు సంకల్పించెను. కొన్నిదినములకు సునీతి గర్భమున పుత్రుఁడు జన్మించెను. అబాలునకు ధ్రువుఁడని నామకరణ మొనరించిరి. ఆపల

మఱికొన్నిదినములలో సురుచి గర్భమున సుతుఁడు జన్మించి ఆశిశువునకు ఉత్తముఁడుఅనుపేరిడిరి. ఉత్తానపాదుఁడు పెద్ద భార్య సునీతిని ద్వేషించినట్లులె ఆమెగర్భమున జన్మించిన ధ్రువుని సహితము ద్వేషింపఁదొడఁగెను. అంకులకు సునీతి లోలోపల చాల చింతించుచుండెను. ఆమె తన కుమారుని క్షేమమును తెలుపకుండెను. బాల్యావస్థలు నుండిన ధ్రువుఁడు తండ్రి, తల్లిని తననుకూడ నిరాదరణతో జూచుచుండెనని గ్రహింపలేదు. అతఁడు ఉత్తమునివలెనె తండ్రిని సమీపించి ఆనందింపఁ జేయుచుండెను.

ఒకనాఁడు ఉత్తానపాదుఁడు రాజమందిరమున ఉత్తముని తొడమీఁద గూర్చుండఁ బెట్టుకొని ముద్దాడి నవ్వుచు నానందించుచుండెను. ఆసమయమున సురుచియు రాజుతో మాటాడగోరివచ్చెను ఆసమయమున నెఆటాడుకొనుచుండిన ధ్రువుఁడు తమ్మునికొఱకు వచ్చెను. అపుడు ఉత్తముఁడు తండ్రి తొడమీఁదఁ గూర్చుండియుండెను. అపుడు ధ్రువుఁడు కూడ తండ్రితొడపై గూర్చుండవలెనను కుతూహలమును గనబరచెను. కాని తండ్రిచూచియుఁ జూడనట్లు నటించెను. అపుడు బాలుఁడగు ధ్రువుఁడు పైకెగబ్రాకి తండ్రి రెండవ తొడమీఁదఁ గూర్చుండెను.

ధ్రువుఁడు రెండవతొడమీఁదఁ గూర్చుండుటఁ జూచి సురుచియోర్వ లేకఆబాలునిఁజూచి ''నాయనా! ధ్రువా! నీకు నాకుమారునితో సమానముగ తండ్రి యూరుపుపై గూర్చుండుఅర్హత లేదు నాకడుపున జన్మించినవానికే అట్టి భాగ్యము కలుగునుకాని యన్యులకు కలుగనేరదు. నీవు నాగర్భజనితు

డవు కాదుకదా, అందువలనఁ తండ్రితొడపై గూర్చుండ నర్హుఁడవుకావు అయర్హత సంపాదింపఁ దలచిన వో శ్రీహరిని గూర్చి నాగర్భమున మరియొక జన్మమునన్నై నఁబుట్టింపమని తపమొనర్పుము. అప్పటికికాని నీకోరిక సఫలముకా''దని తొడమీఁదఁ గూర్చుండిన ధ్రువకుమారునిచేయిబట్టి క్రిందికి లాగెను.

రాచబిడ్డయగు ధ్రువకుమారునకుఁ ఒకప్రక్క రోషము దుఃఖము మఱియొకప్రక్క కోపమువచ్చెను. అయి నన్నై దేంక డ్లకుఱివాఁడేమి చేయగలడు. తండ్రిని ధిక్కరింపఁజాలఁడు. సవతితల్లి నేమియనియు లాభములేదు, ఏమనినను తండ్రి దండించునను భయము. తోడితమ్ముని మొదట జరిగిన పరాభవమునకుఁ గన్నుల నీరుకాల్వలుగట్ట నేడ్చుచు కన్నతల్లి సునీతికడకుఁ జనెను. ఏడ్చుచు వచ్చెడి బాలుని దిలకించి ''నాకన్నతండ్రీ! ఏల యేడ్చుచుంటివి? ఎవరేమనిరి? ఏపాపి నీకంట నీరు తెప్పించెను. రమ్ము, ఏడ్వకుము, ''అనిరొమ్మువఁ జేర్చుకొని పైటకొంగుచే కుమారుని కన్నీటిని తుడుచుచుం డెను. అపుడు ధ్రువుఁడు తల్లికి, తండ్రి. పినతల్లి వలనజరిగిన పరాభవమును వెల్లడించి ''అమ్మానేనీపరాభవమునుభరింప జాల''ననెను.

అందుకు సునీతి విచారసాగరమున మునిఁగినదై ధ్రువు నికి దుఃఖోపశమనముగావించి, ''తండ్రీ! ఏడ్వకుము. సురుచి పల్కులు యదార్థమే, నేను నీతండ్రికి పట్టపురాణినయ్యు అతనిచే నిరాకరింపఁబడుచుంటిని. అతని యాదరణకు పాత్రు రాలు కాని నిర్భాగ్యపుతల్లికడుపున జన్మించితివి. పూర్వపు పాపఫలమునన్నవమానములపాలు గావించినందులకు నేవగ

చుట లేదు. రాజు నన్ను ఆదరింపబని లేదు. అతనివలననాగర్భ
మున జన్మించిన నిన్ను అవమానింపనేలా? అందుకుకారణము
నీపూర్వపు పాపఫల మనకతప్పదు. తొలిజన్మపు పాపఫల
మితీరున బాధించుచున్నది. యువరాజుపదవికి అర్హుఁడవగు
నీకు రాజుతొడపై గూర్చుండు అధికారముకూడ లేకపోయెనే
యని చింతింపవలసియున్నది. సురుచి నీకు మంచి హితబోధ
యేచేసి పుణ్యము కట్టుకొనెను. తండ్రి తొడమీఁదఁ
గూర్చుండు అర్హత సంపాదించుటకు ఆమెగర్భమున నిన్నుఁ
బుట్టింపుమనిశ్రీహరినిగూర్చితప మొనరింపగోరెను. నాయనా
ఒక మానవుఁడగు రాజుతొడఁపైఁ గూర్చుండు అధికారము
నకై నీవు నారాయణునిగూర్చి తప మొనరించుటకు నేను
సమ్మతింపను. నివు నాపుత్రుఁడవై జన్మించినందులకు సకల
లోకాధీశ్వరుఁడగు శ్రీమహావిష్ణువు తొడమీఁద గూర్చుండ
గోరి తపమాచరింపుము. ఈతుచ్ఛపు రాజభోగములకై తప
మొనరింపక స్వర్గసుఖమునకై తపింపుము.''అని పలికెను.

అందుకు ధ్రువకుమారుఁడు సంతోషమున నవ్వుచు
''తల్లి! పినతల్లి బోధస్వలాభమును గోరినదై యున్నది. సవతి
తల్లికి అంతకంటెమంచిమార్గము తోచలేదు. నీబోధ ముక్తి
మార్గమును బోధించుచుండెను. కన్నతల్లితనయుని శ్రేయ
స్సును గోరి యింతకంటె యెక్కువ బోధించునదేదియు లేదు
తల్లియాజ్ఞను శిరసావహించి నేనరణ్యమునకేగి శ్రీరమా
వల్లభునిగూర్చి ఘోర తప మొనరించెదను. శ్రీహరి సాక్షా
త్కరించువఱకు నీకుమారుఁడు మరల నీకడకురాడు, శ్రీహరిని
నా తపస్సుచే మెప్పించి తండ్రితొడమీఁదకాక శ్రీకాంతుని
యూరువులపైఁ గూర్చుండివత్తును. అప్పుడుకదా నన్ను

కన్నందులకు ఫలము.'' అని తల్లి యాశీర్వాదముల స్వీకరించి ఘోరాటవుల కేగెను.

ధ్రువుఁడు తల్లిహితోపదేశమును బొంది తగినస్థలము సొక్కె అరణ్యమున వెదకుచుండెను. అతఁడు బాలుఁడైనను తపమాచరించుటకు యేకాంతస్థలమే తగినదని వెదకుచుండ నారదమహర్షి యెదురుగవచ్చి ధ్రువునిగాంచి తనకరమున శిరమునుతాకి, తనదివ్యదృష్టిచే సకలము నెఱింగిన వాఁడై ''బాలకా! అయిదేండ్లు రాచబిడ్డవు. రాజాంతఃపురమున రాజభోగము లనుభవింపక అరణ్యమునఁదిరుగతగునా? ఒక వేళ పినతల్లి నిష్ఠురోక్తు లాడినంతనె యింతటి సాహసమునకు మానవలెనా? అయిదేండ్లు బాలునికి మానావమానము లతోఁ బనియుండరాదు. కనుక నీతండ్రికడకేగి యాతని ప్రేమకుఁ బాత్రుఁడవుక'' మ్మనెను. అందుకు ధ్రువుఁడు ''బ్రహ్మర్షులారా! సర్వము నెఱింగిన మీరు యిట్లు పలుకుట తగునా? నాతండ్రి ప్రాపంచికవిషయలంపటుఁడై, అంధునివలె జరించుచున్నాఁడు. అట్టివానిహృదయమున ప్రేమకుఁజోటుండదు. అదియుఁగాక నేను మానవులప్రేమ సంపాదించుటకు ప్రయత్నించుటలేదు. నాకు కావలసినది శ్రీమన్నారాయణమూర్తి ప్రేమ, ఆతని ప్రేమకు పాత్రుఁడనై యాతనితొడల మీఁదఁ గూర్చుండదలచితిని తుచ్ఛమానవుని తొడపైఁ గూర్చుండజాలను. భగవంతు నారాధించి తపమాచరించి శ్రీహరిని దర్శించి నరముల బడయువఱకు నేను తిరిగిరాను. నన్ను ఆశీర్వదింపు''డనెను.

అపుడు నారదమహర్షి ధ్రువునిదీక్ష (శ్రీగోవిందునిచేఁ బ్రేరింపఁబడినదికాన యచంచలమని గ్రహించి ''కుమారా!

చామోదరుడు నీకు సుప్రసన్నుడు కావున యాతని భజించి సర్వశుభములఁ బడయుము. యమునాతీరమునందలి మధువనము శ్రీహరి సంచారమువలన పవిత్రమంతమైయున్నది. ఆననమున జేరి యమునానది పవిత్రజలంబులఁ గ్రుంకి సమాధినిష్ఠుడవై లక్ష్మివల్లభునిగూర్చి తపంబొనరింపుము. నీకు ఉపనయనము కాకందున వేదాధ్యయనమున కర్హుడవు. అయినను భక్తిచే కరివరదుని ప్రేమకుఁ బాత్రుడవు కావచ్చును''అని ధ్రువుని చేరదీసి అతనికిఁ దగిన రహస్యముల నెఱింగించి ఆశీర్వదించి పంపెను. అచ్చటినుండి ధ్రువుఁడు హరిని ధ్యానించుచు మధువనమును జేరెను.

ధ్రువకుమారుఁడు మధువనంబున కేగినవార్త ఉత్తానపాద మహారాజునకుఁ దెలిసెను. అపుడతఁడు తనతప్పునుఁ దానుదెలిసికొనెను బోరా! తండ్రిప్రేమను జూరగొనదలచి వచ్చిన పుత్రుని స్త్రీలోలుఁడనై న్యాయాన్యాయముల దలఁపక పరాభవించితిని అతఁడడవులలో నేగతిపట్టునో, వీక్రూరమృగముల కెరయగునోయని విచారపడుచుండ నారదమునీంద్రుఁడు వచ్చి రాజువిచారమునకుఁ గారణమెఱిఁగియువలయునని ''రాజా! ఏల నీముఖము విచారగ్రస్తమైయున్నది''అని యడిగెను. అందుకు మహారాజు ''మునిచంద్రా! ఏమని చెప్పుదును. దురాత్ముఁడనై, అభము శుభము లెఱుఁగని వైదేంద్రకుమారుని ధ్రువుని పరాభవించి యడవుల పాలొనరించితిని. స్త్రీకి దాసుఁడనై కన్నుగానక సుగుణరాశియగు కుమారరత్నమును గోలుపోతిని నాకుమారుఁడు మరల దక్కునా'' యని దుఃఖింపసాగెను.

అందుకు నారదమునిచంద్రుడు రాజుకు బుద్ధినచ్చినది తెలిసికొని ''రాజేంద్రా! భగవకు నీవు తిరస్కరించి పరాభవించిన యేమగును. ఆతనిని సంరక్షించువారు లేరని తలచితివా? అతడు మహాభక్తుడు. ఒకమానవుడు తనభక్తుని పరాభవించిన భక్తరక్షక బిరుదాంకితుడగు శ్రీహరి ఆతనిని వదలునా నీ వాబాలకునితోడమూఁదఁ గూర్చుండనీయక పోయినచో నతనికేలోపమును కలుగదు. ధ్రువుఁడుశ్రీమహావిష్ణువు తొడమీఁదఁ గూర్చుండగలఁడు. అతని నీవు తిరస్కరించితివి కాని అతఁడు నిన్నుద్ధరింపఁగలడు, అతఁడు తపమున శ్రీలక్ష్మీనాథుని మెచ్చించి వరములఁబడసి త్వరలో రాఁగలఁడు నీ వాతనికై దుఃఖింపఁబవిలే''దనెను.

అందులకు ఉత్తానపాదుఁడు సంతసించి పుత్రుఁడెపుడు వచ్చునాయని కనిపెట్టుకొనియుండెను. అతఁడు కుమారునిపై చింతచేరాజ్యపాలన కార్యములఁగూడ విచారించుటమానెను అందుకు ఆమాత్యుఁడును తక్కుంగల రాజబంధువులును రాజును యిపుడు దుఃఖించుటవలన లాభములేదనియు, రాజకీయములను గమనింపనిచో రాజ్య మరాచకమగును కనుక విచారమును మానుమని చెప్పిరి. రాజు మంత్రితో తానేయడవులకేగి వెతకి కుమారుని దోడ్కొని వత్తునని యనుచుండ నారదుఁడు ''రాజా! ఆప్రయత్నమును మానుము. దానవలన లాభముండ''దని నివారించెను.

ధ్రువుఁడు నారదుని హితోపదేశము ననుసరించి మధువనమున దగినచెలువును నిర్ణయించుకొని, యమునానదిలో స్నానమాచరించి శ్రీమహావిష్ణునుగూర్చి తపంబాచరింప మొదలిడెను. అతఁడు మొదట మూఁడుదినముల కొక

పారి వెలగ లేక రేచుపండ్లనుదిని శమాశాంతుని ధ్యానిం చెను. ఆరీతి ఒకమాసము ముగిసెను. ఆవల రెండవ నెలలో ఆరుదినముల కొకసారి పత్రభక్షణము చేయుచు గడపెను. అంతట తొమ్మిది దినముల కొకసారి జలపానమొనరించుచు తప మొనరించుచు మూడవమాసమును పూర్తిచేసెను. నాల్గవ నెలలో బండ్రెండు దినముల కొకసారి వాయుభక్షణ మొనరించుచు తప మొనరించెను. అయిదవ మాసమునుండి వాయువును బంధించి ఒక పాదమును మాత్రము భూమిపై మోపి జడత్వమును వహించి యోగసమాధిలో నుండెను. అతడు కడకొక వ్రేలిపై నిలిచి తపమాచరింప మొదలిడగా భూభాగమంతయు కంపింప మొదలిడెను.

ఆరీతి యనన్యసామాన్యంబగు ధ్రువుని తపంబు సమస్త దేవతలకు ప్రాణభీతి గలిగించెను. వారు వెంటనే వైకుంఠమున కేగి శేషశాయినిగని "లక్ష్మీనాయకా! భూతలమున ఉత్తాన పాద మహారాజు పుత్రుండగు ధ్రువుడు ఘోరతప మాచ రించుచుండెను. అందువలన భూమి కంపించెడిని. నీ వాతనికి ప్రత్యక్షంబై యాతనికి వరములఁ బ్రసాదింపనిచో మాకు కష్టమగును" అని విన్నవించిరి. అందుకు శ్రీమ న్నారాయణమూర్తి "దేవతలారా! భయపడకుండు. ఆసంగతి నాకు తెలియకపోలేదు. నేనన్నిటినిఁ జూచుకొందును. మీరు పొం"డని పంపి పక్షివాహనుడై తక్షణము మధువనంబున తపమాచరించు ధ్రువునియెదుట సాక్షాత్కరించెను. అంత వరకుఁ దన హృదయమునందుండి తిరోహితుండగుటచే ధ్రువుఁడు కన్నులఁదెరచి చూడగా భగవంతుఁడు తన యెదుట దివ్యమంగళ విగ్రహుఁడై నిలవఁబడియుండెను.

అపుడు ధ్రువుడు ''గోకేశా! అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడవగు నీకుఁ దెలియని దేదియులేదు. సకలమును నీవెయై ప్రకాశించుచుందువు. నిన్నునుతించుటకు నాకు శక్తి లేకున్నది. ఏమిచేయుదును. నేనర్భకుడను.'' అని యేమోనన బోవ శ్రీహరి మందహాస మొనరించుచు ''ధ్రువకుమారా! నీకోరిక నే నెరింగితిని. నీ సప్తఋషులు నక్షత్రయుతులై ప్రదక్షిణమొనరించుచుండ క్షయములేని ధ్రువస్థితి స్థానము నభిలషించుచుంటివి. ఆ కోరిక తీరగలదు కాని యంతకు ముందు ఇనువదియారువేల సంవత్సరములు నీవు రాజ్యపాలన మొనరింపవలసియున్నది. ఆవల నీకోర్కె సఫలమై తుదకు నాయం దైక్యమయ్యెద'' వని యదృశ్యుండయ్యెను.

అపుడు ధ్రువుడు ''ఔరా! శ్రీహరి ప్రత్యక్షమై నంతనే నాతని మోక్ష మొసంగమని ప్రార్థింపఁ దలచి యుండ, రమాపతి నయాచితమగు సంసారిక ధర్మమును నిర్వర్తింపుమని వర మొసఁగి అంతర్ధానుండయ్యెను. నాకు మోక్షప్రాప్తికి కలుగరాదని దేవత లిట్లు చేయించి యుందురని చింతించుచు తల్లికడకు బ్రయాణమాయెను.

ధ్రువుఁ డింటికి వచ్చుచుండెనని ఉత్తానపాదునకుఁ దెలిపిరి. అతఁడు సంతోషభరితుఁడై అమాత్యాది సపరివారము తనవెంట వచ్చుచుండ సునీతి, సురుచి, ఉత్తములతో నెదురేగి వచ్చెడి ధ్రువునిచూచెను. తలిదండ్రుల దర్శనమైన దే వారందరి కొక సాష్టాంగ నమస్కార మొనరించి, తనకు భగవంతుని సాక్షాత్కారమును బొందిరమ్మని ప్రోత్సహించిన పినతల్లి సురుచికిఁ బ్రత్యేక నమస్కార మొనరించి తమ్ముని కౌగలించుకొనెను. కన్నతల్లి సునీతి పుత్రుని ఆలిం

గన మొనరించుకొని యానంద బాష్పములతో కుమారు నాశీర్వదించెను. సురుచి ధ్రువుని చిరంజీవి వగుమని కోరెను.

అంత వృద్ధజనకుఁడగు ఉత్తానపాదుఁడు ధ్రువునికి రాజ్యాభిషేక మొనరించి తాను తప మొనరింప యరణ్యముల కేగెను. అనల ధ్రువుఁడు భ్రమి, ఇలయను యిద్దరి భార్యలఁ బెండ్లాడి బహు సంతానమును బడసెను. అతని తమ్ముఁడు ఉత్తముఁడు వేటాడఁ అడవికేఁజని యక్షునితో యుద్ధము ప్రాప్తించి ఆ యుద్ధమున మరణించెను. పుత్రుని మరణవార్తవిని సురుచి దవాగ్ని కాహుతి యయ్యెను. ఆ సంగతివిని ధ్రువుడు చతురంగబలంబులతో దండయాత్ర బయలు దేరి తమ్మునిజంపిన యక్షులపైఁ బగసాధింప అలకాపురమును ముట్టడించెను.

యక్షులు ధ్రువుని జయింప నెంచిరి కాని యతని నారాయణాస్త్రమునకు వెరచి పరుగిడిరి. అంత అతని తాత స్వాయంభువమనువు వచ్చి ధ్రువుని కోపమును శాంతింప జేసెను. ఆవల కుబేరుఁడువచ్చి ధ్రువునకు హరిభక్తి యల వడునట్లు వరమును ప్రసాదించిపోయెను. ఆరీతి ధ్రువుఁడు శ్రీహరిభక్తుడై ధ్రువస్థానమును బొందగలిగెను.

9. భక్త అజామిళుఁడు



భక్తవత్సలుఁడగు గోవిందుఁడు ఒక్కొక్కపరి పాపుల హృదయములో ప్రవేశించి భక్తులుగ మార్చి మోక్ష ప్రాప్తిని గలిగించుచుండును. పూర్వపాపఫలమును గొన్నాళ్ళనుభవించునట్లు చేసి యావల సాధుసాంగత్యంబొంది తనలోఁ జేర్చుకొనుచుండును.

పూర్వము కన్యాకుబ్జనగరమునం దొక బ్రాహ్మణ కుటుంబముండెను. ఆ బ్రాహ్మణ దంపతులు దైవభక్తికల వారయ్యు సంతానము లేక పరితపించుచుండిరి. ఆవలఁ జాల సంవత్సరములకు భగవంతుని కృపచే నొక కుమారుఁడు కలిగెను. ఆ బాలునకు అజామిళుఁడు అను పేరిడి పెంచుచుండిరి. అజామిళుఁడు అయిదేండ్లవాఁడు కాగానే యొక గురువుచే అక్షరాభ్యాస మొనరించిరి. ఆవల అతఁడు నెమ్మదిగ గురు భక్తిగలవాఁడయి వేదవేదాంగముల నభ్యసించినదే కాక మంత్రశాస్త్రమును గ్రహించెను. అతఁడు సదాచారసంపన్నుడును, సత్యవాక్య పరిపాలకుఁడును, సకల వ్రతముల నాచరించువాఁడునునై యుండెను. అతఁడంతలో వివాహమునకు దగిన వయస్సు వచ్చినవాఁడగుటచేఁ దలితండ్రులు చక్కని కన్యకను చూచి పరిణయమును ముగించిరి.

అజామిళుఁ డొకనాఁడు దర్భను గొనివచ్చుటకు అడవి కేగెను. అడవిలోఁ దిరుగాడుచుండ నందొక పొదలో నెవరో యుండినట్లు చప్పుడయ్యెను. అచటికి పోయి చూడగా ఒకా

నొక యువకుఁడు శూద్రస్త్రీతో క్రీడించుచుండెను. ఆవిప్రుని జూచినదే యా యువకుఁడు మెల్లఁగఁ దప్పించుకొనిపోయెను అందచందములలో నితరులకుఁ దీసిపోక నిండు జవ్వనములలో నుండు ఆ శూద్రాంగన మన యజామిళునిగని చిఱునవ్వుతో దన మోహపాశముల బంధింపఁగలిగెను. నవయౌవనుడగు ఆజామిళుని మనస్సు చలించెను. మన్మదబాణముల కెఱయై తన యుత్కృష్టవంశమును, జ్ఞానమును, మాన మర్యాదలను, పాపభీతి మున్నగు వానిని మఱచెను. అతఁడు నూతనముగ కాపురమునకు వచ్చిన యిల్లాలినిగూడ లెక్కసేయక నా వృషలివలలో జిక్కి తప్పించుకొనలేక నూతన సంసారమును ప్రారంభించెను.

ఆరీతి శూద్రకుల సంజాతతోఁ గాపురము చేయుఁ పానము, జూదము, వేఁట మున్నగు నష్టవ్యసనములకు గుఱియై అన్నివిధముల బ్రాహ్మణత్వమును గోలుపోయి పతితుఁ డనిపించుకొని తిరుగుచుండెను. అతఁ డొనరింపని పాపకార్యములే లేవనిచెప్పనచ్చును. ఆశూద్రాంగన యజామిళునివలనఁ బుత్రులకుఁ దల్లి యనిపించుకొనెను.

ఎవరికిఁగాని నాలుగుదశలు శాశ్వతము కానని యనుకొనక యిష్టమువచ్చినట్లు తిరిగినయజామిళునకు యౌవనము దాటి కౌమారదశ వచ్చినది. ఆతనికి గురాశ తగ్గలేదు. వృద్ధుఁడయ్యెను. వెండ్రుకలు తెల్లనయ్యెను. శరీరము ముడుతలు వడెను. అవయవములలోఁ బటుత్వము క్షీణించెను. దంతము లూడి కనుదృష్టి మందమైపోయెను. కడకు మూఁడుకాళ్ళ ముదుసలియై నడువలేని స్థితియేర్పడి మంచమునఁబడియుండ వలసివచ్చెను. అప్పటికిని దురాశమాత్రముపీడించుచు వదల-

కుండెను. మలమూత్రముల మంచమునుండి విసర్జించుచు, వానిలోఁబడి పొరలుచుండియు, ధనాపేక్షచే బరితపించుచుండెను. అతఁడు ముదుసలియై పరితపించుచుండ అతని అంకుటాలు సహితము ముగుసలియై మగని ననుకరించెను. పదుగురు కొడుకులలో దొమ్మ్మండ్రుగురు వారిని బల్కరింపకుండిరి. చిన్నకుమారుడు నారాయణుడనువాడు తలిదండ్రుల సేవించుచుండెను. అజామిళుఁడు పుత్రవ్యామోహమునఁ దగులుకొని సదా కుమారుని ''నారాయణా! రమ్ము. నారాయణా రమ్ము'' అని పిలుచుచుండుట తప్ప యితర శబ్దము నుచ్చరింపకుండెను. అతని కవసానకాలము దాపురించెను. అతఁడు నారాయణా! నారాయణా! యని కుమారుని ధ్యానించుచుండ స్మృతి తప్పినను తనలో నారాయణ కుమారుని నామస్మరణ మాత్రము వదలకుండెను. అంతలో యమభటుల దర్శనమాయెను.

భీకరాకారులగు యమభటుల దర్శనమైనంతనే అజామిళుఁ డదరిపడి లేక లేక పుత్రునిసంకల్పించి ''నారాయణా! నారాయణా! రమ్మురమ్ము, యమభూతలు నన్ను గొనిపోవ వచ్చిరి. నారాయణా! నారాయణా!'' అని కలువరించుచుఁ బ్రాణముల వదలిన దే యమభటులతని జీవములను తమనశ మొనరించుకొని నరకమునకు దారి తీయుచుండిరి.

అంతలో దేవతాస్వరూపులును మెఱయు కిరీటముల ధరించినవారును, శంఖ చక్ర గదా ఖడ్గ హస్తులను విష్ణుదూతలు వచ్చి యమదూతలగాంచి ''అజామిళుని వదలుఁడు'' అని యడ్డము నిలిచిరి. అపుడు యమకింకరులు ''అయ్యా! మీరెవరు. మమ్మడ్డగించు సాహసము మీకుకలదా. మే

మెవ్వరని భావించితిరి. నరకలోకాధీశ్వరుడగు యమధర్మ రాజు భూతలము, మేము సదా పాపులను నరకమునకుఁ గొంపోయి మారాజు యెదుట నిడుచుందుము. అతఁడు వారి పాపముల లెక్కించి తగినదండన విధించుచుండును. ఈ అజా మిళుఁడు బ్రాహ్మణుఁడై జన్మించి పతితుఁడై ఘోరపాప మొనరించి యున్నాఁడు. ఇంత పాపి భూలోకమున జన్మించి నది మేము చూడలేదు. మీదారిన మీరు పొం''డనిరి.

అపుడు విష్ణుదూతలు నవ్వుచు ''మేము విష్ణుదూత లము. మీరు ధర్మాధర్మములనెఱుంగక మాటాడుచున్నారు ప్రపంచమందలి మానవకోటికి శ్రీహరి తండ్రివంటివాఁడు. ఒక తండ్రికి జన్మించిన పుత్రులలో దుర్మార్గులును సన్మార్గు లును గలిసియుండునట్లే, ప్రపంచ కుటుంబపు తండ్రియగు నారాయణుని సంతానమును మంచువారును చెడ్డవారును నుండుటరుదా. తన పుత్రు లెట్టివారైనను కన్నతండ్రి ప్రేమింపక మానఁడు. అట్లేప్రపంచ కుటుంబమున జన్మించిన సన్మార్గ దుర్మార్గ సంతతిని లోకజనకుఁడగు శ్రీహరి ప్రేమిం పఁడా. ఆజామిళుఁ డెన్ని పాపములను జేసెనో వానితో మాకుఁ బనిలేదు. అతఁడవసానకాలమున ఆర్తజనరక్షకుఁ డగు నారాయణుని యెలుగెత్తి పలుసారులుపిలిచెను. అతని పిలుపుచు విని తక్షణము అగామిళుని దో డ్డెమ్మని శ్రీహరి మా కాజ్ఞాపించినందున యతని గొనిపోవుటకు వచ్చితిమి. హరిభక్తులకు యమలోకమునజోటుండదు. మీరు పాపులనే కాని భక్తుల స్పృశింపరాదు. పొండు. మీ ధర్మరాజున కీవార్త దెలుపుఁడు అజామిళు వదలు''డనఁగా యమకింక రులు ధర్మరాజుకడకు వెళ్ళిరి.

యమభటులు యమునకు నమస్కరించి ''ప్రభూ మహాపాపియగు అజామిళుని బట్టి తెచ్చుచుండ విష్ణుభటులు మమ్మడ్డగించి అజామిళుడు పాపికాడనియు, ఒక వేళ పాపియైనను అవసానకాలమున ఆర్తజనరక్షకుడగు శ్రీనారాయణ నామస్మరణ మొనరించి శరణుఁ జొచ్చుటచే శ్రీహరి యీతనిని తన లోకమునకుఁ గొనిరమ్మనిపంపినందున వచ్చితిమి. ఈ సంగతి మీ ధర్మరాజునకుఁ దెలుపు బొండ''నిన వచ్చితిమని చెప్పిరి.

అపుడు యమధర్మరాజు కింకరులారా! విష్ణుభటులేగిన ప్రాణికడకు మీరు పోరాదు. శ్రీహరి సర్వలోకముల కధిపతి అతని యాజ్ఞను ధిక్కరించుటకు బ్రహ్మ మహేశ్వరులకే వీలుకాదన్న మన మెంతటివారము. అజామిళుఁడు తన జీవితకాలమునఁ జేయనిపాపము కార్యము లేదని మనకు దెలియును. అయినను మరణసమయమున యేదో యొక విధమున శ్రీహరి నామస్మరణ చేయుటచే నతని శ్రీరమావల్లభుఁడు రక్షించి యమపాశబంధ విముక్తుని గావించెను. కనుక మీరింతటినుండి హాస్యమునకైన శ్రీహరి నామము నుచ్చరింపని వానిని, స్వప్నమునైన పద్మాక్షుని పదముల జూడనొల్లని వానిని, నవ్వులాటకైన నారాయణుని కథల వినినివానిని, పొరబాటునైన గోవిందుని గుడిని దర్శింపనివారిని దప్ప యితరుల దగ్గఱికిఁ జనవలదని హెచ్చరించెను.

అచ్చట యమదూతలు మాయమైనంతటనే అజామిళుఁడు లేచి నిలుచుండెను. అంతలో విష్ణుభటులును తమ పని ముగిసెనని తిరోహితులైపోయిరి. అపుడు అజామిళునకు గతమంతయు జ్ఞాపకమునకు వచ్చెను. అతఁడు ''అకటా!

నేనెంత పాపకార్యమునకుఁ బూనితిని. నా జ్ఞాన మెటు లేగెనో కదా. వృద్ధ జననీ జనకుల విడనాడితిని. సౌందర్య వతియే కాక సుగుణాలవాలయగు భార్యను నిరాకరించి శూద్ర వనిత పాశములతోఁ జిక్కి వదలలేక ఘోర పాపము లొనరించితిని. సప్తవ్యసనములకు గురియైన నా పాపము కొండలై పెరిగియుండును. అట్టి మహాపాపినోట ఒక్కసారి ''నారాయణా!'' అను పలుకును స్మరించినందున నా పాపము లన్నియు నశించెను.

ఇప్పటినుండియైన సంసారబంధములనుండి తప్పించు కొని గంగాద్వారమున యాశ్రమము నిర్మించుకొని శ్రీహరిని ధ్యానించుచుండెదనని వెడలెను. ఆరీతి గంగాద్వారమున శ్రీ గోవిందుని ధ్యానించుచు కడపట వైకుంఠమున కేగి శ్రీ నారాయణ పరబ్రహ్మమున నైక్యమై పోయెను.

10. భక్తరుక్మాంగదుఁడు

ఆదిమధ్యాంతములు లేనట్టియు, ఆనాదరహితుఁడును, అపద్బాంధవుఁడును, నిర్వికార నిరామయుఁడును, భక్తరక్షకుఁడేకాక భక్తశోధకుఁడును నగు సర్వేశ్వరుఁడు సకల జనులను సృష్టించెను కదా. ఆ జనసముదాయమున నన్ని జాతులవారును గలరు. అందు మహారాజులను కేవలము ప్రజాపరిపాలన మొనరించుచు దేశమును తమ యదుపు యాజ్ఞలలో నిగ్రహించుని ధర్మమార్గము ననుసరించి యుండఁ గోరెను. అట్టి రాజులందరును నీతిఁదప్పక పరిపాలించిరా యన్న లేదు. అనేకులు దుష్టపరిపాలకులై ప్రజలను పీడించి కడుబాధలకు గురియొనరించుచుండిరి. కొందరు మాత్రము భూతదయా పశ్చాత్తాపములగలిగి ప్రజల చిడ్డలవలె గాపాడుచు, తాము ధర్మమార్గము ననుసరించుచు ప్రజలను సహితము నీతిపరుల గావించుచుండిరి.

అట్టివారిలో విదిశాపురమును రాజధానీ నగరముగ నొనరించుకొని రాజ్యమును పరిపాలించు రుక్మాంగద మహారాజు ఉత్తముఁడై యుండెను. ఒకనాఁ డామహారాజు రాజసభలోఁ గొలువుతీరి యామాత్యునితో పరిపాలనా విధులను గురించి ముచ్చటించుచుండెను. ఆసమయమునం దొక యతిపుంగవుఁ డేతెంచెను. ఆ ముసీశ్వరునిగని రాజు సింహాసనము నుండిలేచి యెదురేగి ఆదరముతోఁ దోడ్కొనివచ్చి ఉన్న తాసనమున గూర్చుండ నియమించి కుశలప్రశ్నము గావిం

చెను. అంతలో భోజనమునకు వేళయైనందున గంటకొట్టిరి అపుడు రాజు సభను చాలించియతిరాజుతోగూడ రాజభవనమునకేగెను. అంతలో పురోహితుడు దేవతార్చన పూర్తిచేసి మంగళహారతి నొసంగుచుండ అందఱును హారతినిగొని తీర్థప్రసాదము లందికొనిరి. అపుడందఱును భోజనమునకుఁ గూర్చుండి భుజంచిచుండిరి.

అప్పుడు యతిరాజు మహారాజు నుద్దేశించి ''రాజా! నీవు అందఱి రాజులవలెఁగాక మహాద్వైభక్తిఁ గలవాఁడవు నీవు సదా శ్రీహరిని భక్తితో సేవించుచుందువు. అట్టి నీవు ఆచరింపఁగల వ్రతము నొకదానిని చెప్పెదను. నీవా వ్రతమును నియమానుసారము ఆచరించినచో మోక్షప్రాప్తికలుగునని చెను. అందుకు రుక్మాంగదుడు మహానుభావా! నాయందు దయయుంచి ఆవ్రతమేదో చెలవిండు. ఆవ్రతనియమములఁ దెలిపినచోఁ దప్పక ఆచరింతును,'' అని ప్రార్థించెను. అపు డాయతీశ్వరుడు రాజా! ఆవ్రతమును యేకాదశీ వ్రతమందురు. దానినాచరింపవలసినవిధులను నేను బోధింతునని చెప్పిపోయెను.

ఆయతీశ్వరుని యాజ్ఞానుసారము రుక్మాంగదుఁడా వ్రతమును నియమానుసారము చేయుటయేగాక తన రాజ్యమందలి ప్రజలందఱు ఆవ్రతమును ఆచరింపవలెనని ఉత్తరువు చేసి ఆజ్ఞను ప్రకటించెను. రాజాజ్ఞ ననుసరించి ప్రజలందఱును వ్రతమును భక్తితో సలుపుచుండిరి దశమినాఁటి రాత్రిమొదలుకొని యేకాదశి ద్వాదశి దినములలో రుక్మాంగదుని రాజ్యమునందలి ప్రజలు మహావైభవముతో వ్రతమాచరించుచు, హరికథలను, భజనలను, ఉత్సవములను

వేడుకతో జేయుచుండిరి. ఆ రెండుదినములలో దేశమునం దేమూలఁజూచినను జనము హరిని కీర్తించుటలో మునిఁగి తేలుచుండిరి.

అప్పటివఱకు రుక్మాంగదునకు సంతానము లేకుండెను ఆవ్రతమును ఆచరించిన తర్వాత రాణి సంధావళీదేవి గర్భ వతియై యొక కుమారుని ప్రసవించెను. ఆబాలుఁడు బాల భానునివలె ప్రకాశించుచుండెను. ఆ చక్కఁదనమునుగాంచి రాజు ఆనందించుచు అతనికిఁ ధర్మాంగదుఁడు అని నామ కరణ మొనరించి బ్రాహ్మణులకును, పండితులకును, బహు మానములొసఁగి బీదవారలకు అన్నదానము విరివిగఁ జేసెను. ఆ కుమారుఁడు సంవత్సరము నిండకపూర్వమే "రామా కృష్ణా!" యని పలుక ప్రారంభించెను. అదిచూచి రుక్మాం గదుఁడు తనకు హరిభక్తుఁడు జన్మించినందులకు ఆనందించు చుండెను. ఆరీతి విదిశాపురరాజ్యమందు జనులు నిరంతరము హరిసేవా తత్పరులై యేకాదశివ్రత మాచరించుటచే వారికి మోక్షప్రాప్తియేకాని నరకప్రాప్తికలుగకుండెను. అందు వలన నరకమున పాపులసంఖ్య తగ్గిపోయెను. అంతకుముందు వచ్చియుండిన పాపులుగూడ తమ పుత్రపౌత్రులు యేకాదశీ వ్రత మాచరించి పుణ్యము సంపాదించుచుండుటచే ఆపుణ్య ప్రభావము నరకమందుండిన తమవారికిఁ బ్రాప్తించి మోక్ష మున కేగుటచే నరకలోకమునపాపులే లేజపోయిరి. అపుడు చిత్రగుప్తునకు కాని, యమదూతలకు గాని పనిలేకపోయెను అందఱును సోమరులై యుండిరి.

అది యమధర్మరాజు తెలిసికొని నరకమునకు పాపులే రాకుండుటకుఁ గారణమేమై యుండునని యోజించెను కాని

అతనికేమియు బోధపడలేదు. అంతలో యమునిదర్శనార్థమై నారదమహర్షి వచ్చెను. యముడు మహర్షిని గౌరవించి ఆసీనుంగావించి ''మునికులతిలకా! నాలోకము నిర్మానుష్యమై యున్నది. ఒక్కపాపియు వచ్చుటలేదు. అది సరికదా ఉన్న పాపులుకూడ నైకుంఠమున కేగుచుండిరి. ఇందులకుగారణము తెలియక చింతించుచున్నా'' ననెను. అపుడు నారదుడు ''యమధర్మరాజా! భూలోకమున రుక్మాంగదుడు తాను యేకాదశీవ్రతము నాచరించుటయేకాక తన ప్రజలను గూడ వ్రతము నాచరింపచేయుటచే నీయుపద్రవము వాటిల్లెను. ఇక నరకమునకు పాపులురారు'' అని చెప్పిపోయెను.

అపుడు యముడు బ్రహ్మకడకుపోయి దేవా! నాకు యమలోకమున పనిలేదు. నాయధికారము నాదరించువారు లేరు. నాకా అధికారమువలదు. ఇదిగో మీకాలదండము, కాలపాశము నాకక్కరలేదని క్రింద బడవైచెను. అపుడు సర్వము నెరింగినస్రష్ట ''శమనా! అంతలోపలనె యింత భయపడనేల. రుక్మాంగదుని యేకాదశీ వ్రతప్రభావము వలన నరకమునకు పాపులు వచ్చుటలేదు. విష్ణుభక్తుల కార్యములను మనము ఆపలేము. వారిని నివారించిన శ్రీహరికిఁ గోపమువచ్చును. అందువలన మహావిపత్తు సంభవించును. నీలోకమునకు నీవుపొమ్ము నేను నీయధికారమునకు లోటులేకుండఁ జేయుదు''నని చెప్పిపంపెను.

అంతట బ్రహ్మ దీర్ఘాలోచనచేసి మూఁడులోకముల జయింపఁగలిగిన మోహినియను సుందరాంగిని సృష్టించెను. అతఁడామెనుచూచి త్రిలోకసుందరీ! నిన్ను రుక్మాంగదుని వ్రతభంగ మొనరించినచ్చుటకు సృష్టించితిని. నీకు మరి

కొందర సుందరాంగులను తోడొనంగెదను. మీరేగి రుక్మాంగదుని వ్రతభష్టునొనరించి రావలెను. అతఁడు మహాభక్తుడు. అతనితో జాగ్రత్తగ మెలంగవలెను. నీవు నిర్లక్ష్యముగా సంచరించిన యమునికార్యములు చెడిపోవునని నెను. అందు కామె సమ్మతించి తనచెలిక త్తెలతో మందరగిరికేగి సమయమునకుఁ గనిపెట్టుకొని యుండెను.

అంతట బ్రహ్మ రుక్మాంగదుని రాజ్యమునం దనేక క్రూరజంతువుల సృష్టించి ప్రజలను బాధించునట్లుఁ జేసెను. ప్రజలాబాధలసహింపలేక రుక్మాంగద మహారాజును దర్శించి క్రూరమృగముల బారినుండి రక్షింపఁగోరిరి. అపుడు రుక్మాంగదుఁడు ప్రజలబాధల తొలఁగించుట తనధర్మము కావున రాజ్యమును కుమారునివశ మొనరించి భటులను వెంటనిడు కొని క్రూరమృగములఁ జెండాడవెళ్ళెను. అతఁడు వేలకొలఁది మృగముల వేటాడి సంహరించెను. కడపట అతనికొక పెద్ద పంది యడ్డమువచ్చి పరుగెత్తుచుండెను. రుక్మాంగదుఁ డా పందిని సంహరింపవలెనని దానిని వెంబడించెను. ఆ పంది కడు వేగముగ బరుగెత్తుచు మందరగిరియందలి యిష్టకామేశ్వరాలయ సమీపమునకేగి మాయమైపోయెను.

అపుడు రుక్మాంగదుఁడు మందరపర్వత ప్రకృతి సౌందర్యమునుజూచి యానందించుచు మెల్లగ ఇష్టకామేశ్వర స్వామి యాలయమునుచూచి స్వామినిదర్శించి సేవింతమని యాలయమును ప్రవేశించెను. అచ్చట భువనసుందరులగు స్త్రీలుండిరి. అందొక త్రిలోకసుందరి యుండుటఁగని రాజు మోహపరవశుఁడై లోకమునే మరచెను. ఆభువనమోహిని రాజునుచూచియు జూడనట్లునటించి శృంగారచేష్టలఁ జేయుచు

రాజును ముగ్గునొనరించెను. అదిచూచి ఆమె చెలిక త్తెలు మెల్లగ తప్పించుకొనిపోయిరి. అపుడు రుక్మాంగదుడు ఆమెను సమీపించి తన మోహమును వెల్లడించి తనయభీష్టమును దీర్పుగోరెను. అందులకు మోహిని "రాజా! భూరమణులు బహు భార్యాలోలుర్రై యుందురు. అట్టివారు నన్నుఁ జేపట్టినలాభమేమి. నాకు తగిన గౌరవము లభింపదు. కనుక మీకోర్కి నెఱవేరదు" పొమ్మనెను. అందుకు భూపాలుఁడు త్రిభువనేశ్వరీ! నీమాట కాదనను. నాకనేకభార్య లుండుట సత్యమే అందఱలో సంధ్యావళీదేవి నాపట్టపురాణి. నిన్ను పట్టపురాణి నొనరింపఁజాలను. అందుకు దేవుఁడుకూడ సమ్మతింపడు. ఆకోర్కి-తప్ప తక్కిన నీయభిమతము లన్నింటిని దీర్పగలనని దేవునియెదుట శపథము చేయుచున్నాను. నాకోర్కిను నిరాకరింపకుమని బతిమాలెను. ఆమాటతప్పకూడదని చెతిలోఁ జేయివేయించుకొని మోహిని రుక్మాంగదుని గాంధర్వ వివాహమాడెను.

ఆనల రుక్మాంగదుడు మోహినీసమేతుఁడయి రాజధానికేగి సతీసుతులకును, అమాత్యునకును తన గాంధర్వ వివాహమునుగూర్చి వివరించి మోహినీసహితుఁడయికాలమును గడుపుచుండెను. అమాత్యుఁడును సంధ్యావళీ ధర్మాంగదులును మోహినిని ప్రేమించి గౌరవించుచుండిరి. వేయేల మోహినియాజ్ఞయే రుక్మాంగదునియాజ్ఞగా జరుగుచుండెను. అంతలో ఏకాదశి సమీపించెను. దశమినాటిరాత్రి ధర్మాంగదుఁడు తెపు యేకాదశి, ప్రజలందఱునువ్రతమును నిష్టతో జరుపవలెనని చాటింపించెను. ఆచాటింపును మోహినీసమేతుఁడయి మేమమీఁద విహరించు రుక్మాంగదుఁడు వినెను.

అతఁడు వెంటనే తన్ను తానెఱింగి మోహానినిచూచి ''మనోహరిని! నేను యేకాదశీ వ్రతమును తప్పక నిర్మహింప దీక్షఁ బూని నిర్వహించుచుంటిని. కనుక నేనేగి వ్రతధర్మమును నిర్వర్తించివచ్చెదను రెండుదినములుమాత్రముమన మీకాంత వాసమును ఘటించిపోవలె''నని. అందుకు మోహిని వ్రత భంగ మొసర్పవచ్చినది కనుక రాజునుచూచి ''నన్ను వదలిపోవుటకు వీలుపడదు.'' అని సందిటగదియించి విడువక పోయెను.

అప్పుడు రుక్మాంగదుఁడు ''మోహిని! భూమ్యాకాశములు తలక్రిందులైనను, నే నీ వ్రతభంగ మొనరింపఁజాలను నీవ్రుకూడ ఈ వ్రతము నాచరించి మోక్షమును బడయఁదలఁపక నన్ను వ్రతభంగ మొనరింపగోరుట తగదు'' అని హితవాక్యములు బోధించెను. మోహిని రుక్మాంగదునివ్రతభంగ మొనరించుటకేసృష్టింపఁబడియుండినందున యామెకు రుక్మాంగదుని హితవాక్యములు వినఁబడలేదు. ఆమెయేకాదశి ద్వాదశి రెండుదినములును తన మేడను వడలిపోఁగూడదని నిర్బంధించెను. అందుకు రుక్మాంగదుఁడు ''మోహినీ! వ్రతభంగ మొనర్చుట తప్ప నీవు దేనినికోరిన దాని నొసంగ సంసిద్ధుఁడను. నన్ను వదలు''మనెను. అందుకామె నిర్దయురాలై ''మహారాజా! ఈ రెండుదినములు నామేడదిగిపోరాదు. అటులఁ బోఁదలఁచినచో నాయెదుట నీకుమారుని శిరస్సును ఖండింపవలె''నని కఠినముగ పలికెను.

అప్పుడు రాజు మొదలునఱికిన మహావృక్షమువలెఁ గ్రిందపడి మూర్ఛిల్లి మఱలలేచెను. సంధ్యావళీదేవి ఆశ్చర్యచకితయై భ్రాన్తుఁడి నిలుచుండెను. ఆసంగతివిని ధర్మాంగ

దుఁడువచ్చి ''తండ్రీ! చింతింపకుము వ్రతభంగముకాకుండ నాకంరమును ఖండింపుము. నాకు ఏకాదశినాఁడు మరణము ప్రాప్తించినందులకు సంతసించుచున్నా'' ననఁగా, సంధ్యావళి చూచి ''నాథా! మనతనువులు శాశ్వతముకావు. వ్రతభంగ మొనరింపవలదు. సరి నాపుత్రునిశిరమును ద్రెంపు''మనెను. అంతలో ధర్మాంగదుఁడు స్నానముచేసివచ్చి తండ్రిముందు తలవంచి 'నాయనా కానిమ్ము' అనుచుండ రుక్మాంగదుఁడు ఖడ్గమునుగొని పైకెత్తెను. అపుడు మోహిని ''మహారాజా! తొందరపడి సుతుని గోల్పోవకుము. అతఁడు లేకున్న నీకు నరకము తప్పదు. వ్రతమునకై యేకైకపుత్రుని జంపకు'' మని నివారింపఁ బోయెను.

అందుకురుక్మాంగదుఁడు 'మోహినీ! నన్నడ్డగింపకుము నా కుమారునిపై గాంక్షచే శ్రీహరి వ్రతమును భంగ మొనర్పఁజాలను. నీ పలుకులు నాచెవులకు ములుకులై నాటు చున్న'వని కరవాలమునెత్తి విసరెను. అపుడు ధర్మాంగదుని కంఠమును దునుమలేక కత్తి పుష్పమాలయై బాలునికంఠము నలంకరించెను. అపుడు శ్రీహరి ప్రత్యక్షమై రుక్మాంగదుని చూచి ''వత్సా! నీ భక్తికి మెచ్చితిని ఈ మోహిని బ్రహ్మ మానసపుత్రిక విధాత నిన్ను బరీక్షింపఁదలఁచి మోహినిని సృష్టించి పంపెను. నీవు అతని పరీక్షలో నెగ్గితివి. ఇక నీవు రాజ్యమును పాలింపనక్కరలేదు. ధర్మాంగదునకు పట్టము గట్టుము. పట్టాభిషేకమునకు సర్వము సిద్ధము చేయింపు'' మని తామే ధర్మాంగదుని సింహాసనముపై గూర్చుండఁబెట్టి ఆశీర్వదించి రుక్మాంగదుని భార్యా సమేతముగ వైకుంఠమునకుఁ దీసికొని పోయెను.

11. భక్తకుచేలుఁడు

ఆదిమధ్యాంత రహితుఁడును, అనాదరక్షకుఁడును, సర్వవ్యాపియు, భక్తపోషకుఁడు నగు శ్రీమన్నారాయణ మూర్తి లోకమును సురక్షిత మొనరించుటకై అనేక దివ్యావతారములఁ ధరించుచుండును. ఒక్కొకసారి దుష్టులఁ జెండాడుటకును, ఒకపరి భక్తులఁ బరీక్షించుటకును, మరియొకసారి మతద్వేషుల మట్టుఁబెట్టుటకును, కొండొకపరి మతోద్ధరణ మొనరించుటకు పుడమిపై జన్మించుటయుఁ గలదు. కొన్ని సమయములందు తానే భక్తులకడకేగి వారి యభీష్టములఁ దీర్చును. ఒకపరి తన భక్తులకడకేగి వారి యభీష్టములఁ దీర్చును. ఒకపరి తన భక్తులతానే యెన్నుకొని తనకుదాసులుగా నొనరించుకొనుచుండును. భగవంతుఁడు తన భక్తులతోఁ బగ కల్పించుకొనియే వారికి మోక్షమును ప్రసాదించును. ఒక్కరితో స్నేహితుడయి వారివెంటఁ దిరుగుచు వారికి సకల భోగభాగ్యంబుల సమకూర్చుచుండును.

పూర్వము దేవకీవసుదేవులను క్షత్రియదంపతులకు శ్రీహరి కుమారుడయి జన్మించెను. ఆ కుమారునకు వారు కృష్ణుడను పేరుపెట్టి పెంచుచుండిరి. భగవంతుఁడే కృష్ణుఁడై జన్మించి మానవులవలెనే నటించుచుండెను. దేవకీ వసుదేవులూ బాలుని అల్లారుముద్దుగా బెంచుచుండిరి. కృష్ణుఁడు అయిదేండ్ల బాలుఁడు కాగానే తలిదండ్రు లాతనికి విద్యాభ్యాస మొనరింపఁదలఁచిరి. కృష్ణునకుఁ దగిన గురువెవరా యని యన్వేషించుచుండిరి.

అపుడు సాందీపమహాముని తన యాశ్రమమునందనేక విద్యార్థులకు విద్యనేర్పుచుండెనని తెలియవచ్చెను. ఆసంగతి విన్న కృష్ణుని తలిదండ్రులు తన కుమారునిఁ దోడ్కొని సాందీపుని యాశ్రమమునకేగి "మునీంద్రా! మా యందు దయయుంచి కృష్ణుని శిష్యు నొనరించుకొని సకలవిద్యల నేర్పింపుఁ"డని ప్రార్థించిరి. ఆ ముని పుంగవుఁడు సంతసించి కృష్ణునిఁ దనయాశ్రమమునందు విడచిపొమ్మనియు, తక్కుఁగల శిష్యులతోఁగూడ అతనికి విద్యల గరిపెదననియు జెప్పెను. ఆ పలుకు లాలకించి దేవకీ వసుదేవులు కృష్ణుని సాందీపుని వశమొనరించి గృహమునకేగిరి.

కృష్ణుఁడు చిన్నతనమునుండియు అల్లరి బాలుఁడను పేరు వహించియుండెను. విద్య నేర్పుసమయుడు సాందీపునికడ సకల వినయములఁ జూపుచుండువాఁడు. గురువు ప్రక్కకు బోయినచో దోడిబాలురఁ జేర్చుకొని యాశ్రమ పరిసరముల యందలి అడవులలో నాడుకొనఁబోవును. కృష్ణుఁడు కడపట జేరిన విద్యార్థియయ్యు అందరకు నాయకుఁడై తనమాట జవదాటరాండఁ జేసికొనియుండెను. అందరి మిత్రులను సమముగఁ బ్రేమించుచుండెను. కాని సుధాముఁడను మిత్రుని ప్రాణస్నేహితు నొనరించుకొని యుండెను. సుధాముఁడు గురువునకుఁ బ్రియశిష్యుఁడయి, మునిపత్నిదయకుఁ బ్రాతుఁడై యుండెను.

సాందీపమహాముని పెందలకడలేచి స్నాన సంధ్యాదను ష్టానముల నెరవేర్చి, అవల శిష్యులకు విద్యాబోధ గావించును అవల గృహమునకుఁ గావలసిన వస్తువుల సేకరించుకొని వచ్చుటకుఁ దన శిష్యులలో ఒక్కొకరి కొక్కొక పనినిఁ

గల్పించి పంపుచుండును. కొందరు హోమమునకుఁ గావల సిన సమిధల సేకరింపఁబోయినచోఁ గొందరు దేవతార్చనకు వలయు నానావిధ పత్ర పుష్పములఁ గొనివచ్చుచుందురు. కొందరు దర్భను గొనిరాగా కొందరు వంటచెరకుల సేక రించుటకుఁ బోవుచుండిరి.

ఆ విధముగా విద్యార్థులు మునిదంపతుల ఆజ్ఞలను ధిక్కరింపక వారి కనుసన్నల మెలఁగుచు విద్యల నార్జించు చుండిరి. ఒకనాఁడు మునిపత్ని సుధాముని జూచి ''నాయనా! రాత్రికి వంటచేయుటకు కట్టెలు లేవు సాయంకాలముకావచ్చి నది, సమీపముననుండు అడవిలో రాత్రికి వలయు కట్టెలను మాత్రము సేకరించుకొని త్వరగారమ్ము'' అనెను. అపుడు సుధాముఁడు అడవికిఁ ప్రయాణమాయెను. అపుడు తన ప్రియ మిత్రుఁడు ఒంటరిగఁ బోవుచున్నాఁడే యని కృష్ణుఁడు ముని పత్ని కడకేగి ''తల్లి! సుధాముఁడు ఒంటరిగఁ బోనేల, నేనత నికి సహాయముగ బోదును సెలవిం''డనెను. ఆమెయు సమ్మ తించెను. ఇద్దరు మిత్రులును బయలుదేరుటఁ గని మునిపత్ని సుధాముని మరల లోపలికిఁ బిలచి తినుటకు కొంచెము సెనగలనిచ్చెను. అతఁడు వానిని గుడ్డకొంగున గట్టికొని కృష్ణునితో నూటాడుచు నడవికేగెను.

శ్రీకృష్ణుడు సుధాముఁడును అడవిలోఁ గట్టెల సేక రించుచుండ వర్షము ప్రారంభమాయెను. వంటచెరుకులు వర్షమునకుఁ దడియకుండ ఒక పొదలోనిడి అందొక చెట్టు క్రిందఁ గూర్చుండిరి. చీఁకటిపడినను వర్షము నిలువలేదు. వర్షమునకు గాలి తోడై బాలురను బాధింపఁ దొడగెను.

కృష్ణ సుధాములు చేయునదిలేక వానకుఁదడిసి ముద్దగట్టి చలిచే నడంకుచుండిరి. రాత్రి గాఢాంధకారముగ నుండుటయేకాక ఉరుములు మెఱుపులు భయపెట్టుచుండెను. అందుకు తోడు ఆఁకలిబాధ యెక్కువగుచుండెను. ఆచీఁకటిలో ఒకరిముఖము మఱియొకరికి దెలిరాకుండెను అపుడు సుధాముఁడు చీఁకటిలోఁ గృష్ణునకుఁ దెలికుండ మునిపత్ని యొసఁగిన సెనగలమూటను విప్పిచూచెను. అవి వానకుఁదడిసి మెత్తగానుండుటచేఁ జప్పుడుకాకుండ తినుచుండెను. ప్రాణస్నేహితుఁడగు కృష్ణున కొకగింజయైన యియ్యలేదు. తాను సెనగలఁదినుట కృష్ణుఁడెఱుంగకుండెనని యనుకొనుచుండెను అతఁడు సెనగలఁదినుటఁ బూర్తియగుచుండ కృష్ణుఁడు ''మిత్రమా! ఏమితినుచుంటి'' వనెను అందుకు సుధాముఁడు యింటినుండి పిడికెడు సెనగల దెచ్చియుంటిని. వానిని నీవు తిందువో లెదోయని నేనేతింటిని. రాజకుమారులు సెనగలఁదినరని నీకొసఁగలేదనెను. అందుకు కృష్ణుఁడు తనలో నవ్వుకొనెను. ఆరీతి రాత్రియంతయు వర్షములో గడిపి తెల్లవాఱగనె వర్షము నిలువగా కష్టములమోపునుగైకొని గురువు ఆశ్రమమునకుఁ బోయిరి.

అవిధముగా గురుకులవాస మొనరించి సకలవిద్యల నేర్చుకొని యెవరి గృహములకు వారేగిరి. శ్రీకృష్ణుడు ఆగర్భశ్రీమంతుఁడగు రాచబిడ్డ అతఁడు అష్టభార్యలను వివాహమాడి సకలభోగముల ననుభవించుచుండెను. సుధాముఁడు బీదబ్రాహ్మణ పుత్రుఁడు. అతఁడు బీదవాఁడైనను తండ్రి పెండ్లి యొనరించెను ఆదారిద్ర్యమునకుఁ దోడుగ సుధామునకు పెక్కు కుమారులును కుమార్తెలును జన్మించిరి. అతఁడు

భార్యాబిడ్డలఁ గాపాడలేక కష్టపడుచుండెను. అన్నవస్త్రము లకే గతిలేని సుధాముఁడు కృశించి ఎముకలు బయటబడి గడుబాధలకు గురియయ్యెను. అతఁడు జీర్ణవస్త్రమును ధరించి జీర్ణ దేహుఁడై చనుచుండఁజూచి జనులాతనిని కుచేలుఁడని పిలుచసాగిరి.

కుచేలుఁడు దారుణదారిద్ర్యబాధల ననుభవించుచుండియుఁ దన బాల్యమిత్రుడగు శ్రీకృష్ణుని మఱువలేదు. అదియుగాక శ్రీకృష్ణుడు మానవ మాత్రుడు కాడనియు శ్రీహరియే ఆరూపమున యవతరించెననియు దెలిసికొని సర్వ కాల సర్వావస్థలయందు శ్రీకృష్ణునే ధ్యానించుచుండుటయే కాక తన భార్యకు శ్రీకృష్ణుని లీలలఁ గూర్చి చెప్పుచు, అట్టి భగవంతుఁడు తనకు బాల్యమిత్రుఁడని సంతోషించుచుండెను.

ఆమాటలవిన్నకుచేలుని ధర్మపత్ని నాథా! శ్రీకృష్ణుఁడు అవతారపురుషుఁడుకదా, అతఁడు సంకల్పించిన యెట్టికార్య మైనను చేయఁగలడు. ఇపుడు మన మీయసార సంతానము ప్రాప్తించి అష్టకష్టములఁ బడుచుంటిమి. ఒకపూట అర్ధ కడుపుకుకూడ గంజినీళ్లులేక బిడ్డలు యేడ్చియేడ్చి మైమరచి పడియున్నారుకదా. స్త్రీలకు మానమేకదా ప్రాణము అట్టి మానసంరక్షణము జీర్ణాంబరములేకుండుట మీరెరుంగరా. ఇన్నికష్టములకు గురియయ్యు మీరూరకఁ గృష్ణునిఁగీర్తించు టయే కాని అతని సహాయము నపేక్షింపకున్నారు. "చెడి స్నేహితునిఁ జేరుము" అను నార్యోక్తిని మీరేలఁ దలపరు ఎందఱు భక్తులనోరక్షించెడి కృష్ణుఁడు బాల్యప్రాణమిత్రుడ వగుమిమ్ముఆదరింపడా నామాటకాదనక మారు శ్రీకృష్ణుని

కడకేగి మన దారిద్ర్యమునుగూర్చి విన్నవింపుడు. అతఁడు కరుణాసముద్రుఁడు కనుక మనలఁ గరుణింపకపోడు. మీరు వెంటనే ప్రయాణమై పొండనెను.

కుచేలుఁడు భార్యసలహాకు సమ్మతించెను. అంతలో శ్రీకృష్ణునివదిలి చాలకాలమయ్యెను. చిన్ననాటి చెలిమిని మరచియుండిన నెట్లు. అతఁడు శ్రీమంతుఁడు. శ్రీమంతులకు బీదవారు కనఁబడరు. కనబడినను మాటాడరు. మాటాడినను సహాయపడరు. నేనతనికడకేగినచో అతఁడు పలుకరింపకున్న నెట్లు అయిన ఁగానిమ్ము. అడుగనిది అమ్మయుఁబెట్టదు. కృష్ణునికడకేగి చూచెదను అతడాదరించి నాదారిద్ర్యమును బాపెనాసంతోషము లేకున్న బాల్యమిత్రునిచూచినభాగ్యము కలిగినట్లు భావించి తిరిగివచ్చెదను అని భార్యనుచూచి ''నన్ను గోపాలునికడకుఁ బొమ్మంటివి. భగవంతునికడకు రిక్తహస్తములతోఁ బోరాదని చెప్పుదురు. మనము తినుట కన్నము లేక మాడిపోవుచుంటిమి. ఆపరంధామునకు పాయనము దీసికొనిపోవలెను. అతనికి దగినవస్తువు మనకడ లేదు. వట్టిచేతులతోఁ బోవుటకంటె యింట బడియుండుట లెస్స'' యనెను అందు కతనిభార్య నాథా! లోకమును పోషించువాడు కృష్ణుఁడు సర్వప్రపంచము అతని కధీనం దిమిడియున్నది. అట్టిలోకోత్తరపురుషుఁడు మన యుపాయనము నాశించునా. కృష్ణునికిఁ దగిన యుపాయనము మన యింట లేదు. అయిన బొత్తిగ లేదనుటకు వీలుపడదు. అతనికి కావలసినది భక్తి. భక్తితో దేనిని గొనిపోయినను స్వీకరింపగలఁడు. ఇంటఁ బిడికెడటుకులుగలవు. వానిగొనిపొండని జీర్ణాంబరపు కొంగునఁ గట్టిపెట్టెను.

కుచేలుఁడుభార్య చినిగినగుడ్డ కొంగునగట్టిన పిడికెడు అటుకులతోద్వారకానగరమునకుశ్రీకృష్ణునిదర్శింపబోవుచు తనలోనేకవిధములయోచింపఁదొడంగెను. ఔరా! బాల్యమునసాందీపమహాముని యాశ్రమమునఁ జదువునపుడు మేము బాల్యదశలోనుంటిమి. ఇపుడు వయసు ముదిరియున్నది. అదియుఁగాక దారిద్ర్యదేవతనన్నుబీల్చి పిప్పిచేసినది. నాదేహము నవసియున్నది. నాదేహమున యెముకలుతప్ప కండ రములులేక రక్తము క్షీణించియున్నది. తిరుగఁటకేశక్తిలేని నేను ద్వారకానగరమునకు నడువఁగలనా. ఆఁకలి దహించు చున్నది. ద్వారకకేగుచు దారిలోఁబడి మరణించిన యెట్లు. ఒకవేళ యెట్లో కష్టపడి ద్వారకఁజేరిననుఅంతఃపురమున అష్టభార్యలతో ఆనందమయుఁడగు హరిని దర్శించుటెట్లు. ద్వారమును సమీపించిన యీబడుగు బ్రాహ్మణుని ద్వార పాలకులు లోపలికిఁబోనిత్తురో, పోనీయరో. ఒకవేళ ప్రవేశ మొసఁగిననుజీర్ణదేహుఁడనై జీర్ణాంబరధారినై యున్న యీ దరిద్రుని కృష్ణుఁడు గుర్తించునోలేదో. ఒకవేళ అదృష్ట వశాత్తు గుర్తించిననుపల్కరించునో పల్కరింపఁడో పలుక రింపకున్న నాశ్రమ వృథాయగును. కాదుకాదు. కృష్ణుని దర్శనమైన చాలును. అతఁడు నాకు సంపదనీయబనిలేదు అని యనుకొనుచు దారి సాగించుచుండ అతనియెదుట ద్వారక కనంబడెను. అతను ఔరా! ఏమి నాయదృష్టము. ఇంత త్వరలో ద్వారకకు నడిచివచ్చితిని. ఇది చిత్రముగానున్నదని ప్రధానద్వారమును సమీపించెను. అచ్చటనుండిన ద్వార రక్షకులు అడ్డగింపక ప్రవేశ మొసంగిరి.

కుచేలుఁడుమెల్లగ నడుగులిడుచు, ఇటునటుఁజూచుచు శ్రీకృష్ణుని భవనమును జేరెను. అచ్చటి ద్వారపాలకులును కుచేలు నవమానింపక లోపలికిఁ జననిచ్చిరి కృష్ణుఁడు అభ్యంతర మందిరముననుండెను. కుచేలుఁడు అచటికేగుట సరికాదని మఱియొకసారి రావచ్చునని వెనుకకుఁ దిరిగెను. ఆతని చర్యలన్నియు గమనించుచుండిన శ్రీకృష్ణుఁడికఁ బడవుచేయరాదని పర్యంకమునుండి దిగి పరుగిడుచు వచ్చి కుచేలుని కరమునుబట్టి ''ప్రాణమిత్రమా! సుధామా! ఎపుడు వచ్చితివి. అందఱు కుశలమేకదా!'' అని కొగలించుకొనెను. కృష్ణుని చర్యలఁదిలకించి అతనిభార్యలును, తక్కుఁంగల పరివారమును యబ్బురపడసాగిరి. కృష్ణుఁడుకుచేలునిఅంతఃపురమునకుఁ గొనిపోయెను.

శ్రీకృష్ణుఁడు కుచేలుని బంగరుపీఠమునఁ గూర్చుండనియమించి అష్టభార్యలలో రుక్మిణిబంగరుచెంబుతో నీళ్ళను గొనివచ్చి కుచేలునిపాదములపై బోయుచుండ తాను స్వయముగ పాదములఁగడిగి ఆజలమును తలఁపైఁ జల్లుకొనెను. అంతలో తక్కినభార్యలువచ్చి ఒకరు పొడిగుడ్డతోఁ బాదములఁ దుడుచుచుండ తక్కినహరు కుచేలుని దేహమునకు పరిమళద్రవ్యముల నలఁదివీవనలతోవీచఁదొడఁగిరి. అంతట కృష్ణుఁడు కుచేలునితోచిన్నప్పటితమ చర్యలగూర్చిముచ్చటించెను. ఆవల కుచేలునిభార్య సుశీల యోగక్షేమములను, బిడ్డలనుగురించియు వివరములఁ జెలసికొనెను. ఆవలఁ కృష్ణుఁడు నవ్వుచు ''మిత్రమా! మనము చిన్ననాటి మిత్రులము. అందునను నేనన్న నీకుఁ ప్రాణసమానుఁడను కదా. చిరకాలమునకు సిదర్శనము లభించెను. నాకు తిండిపై ఆస

మిక్కుటమని నీ వెరుంగుదువు కదా. నాకు తినుట కేమైన తెచ్చితివా'' యని యడిగెను.

అందుకుఁ గుచేలుఁడు ''బావా! ఇపుడు నేనేమి చేయుదును. కృష్ణుఁడు ఒక్కఁడేయుండిన అతని కుపాయనముగఁ గొనివచ్చిన యడుకుల నిచ్చియుందును. ఇచ్చట కృష్ణుని పట్టపురాణులును, తక్కిన పరిచారకులును గలరు. ఇందరి యెదుట పిడికెడటుకుల నాతని కొసఁగుటెట్లు'' అని విచారించుచుఁ దలవంచుకొనెను. అపుడు గోపాలుఁడు తనలో నవ్వుకొనుచు ''సఖా! ఇదేమి. ఏమో నా కొరకు మూటఁ గట్టికొని వచ్చితివి'' అని కుచేలుని జీర్ణాంబరపు కొంగుముడిని విప్పి అందలి యడుకులలో సగముతీసికొని తినుచు ''బావా! ఈ అడుకులు ఎంతరుచిగా నున్నవి. అడుకులన్న నాకు చాలయిష్టము'' అని మిగిలినవానిని దీసికొని నోటవేసికొనఁ బ్రయత్నింప రుక్మిణి కృష్ణుని కరమునుబట్టి ''నాథా! చాలును, చాలును, మీ మిత్రునకు సంపదలొసంగుటకు యిపుడు భుజించినవి చాలును, ఇంకను భుజించినచో మన మాతనికి ఋణపడి. ఆ ఋణవిముక్తికై యతని బానిసలము కావలసివచ్చు'' ననఁగా కృష్ణుఁడు మారు పలుకకుండెను.

ఆరీతి పగలంతయు మిత్రులిద్దరును సరస సల్లాపములతో గడిపిరి. ఆరాత్రికుచేలునకు విందుచేయించి తృప్తిపరచెను. అతనికి ప్రత్యేకమందిరమున హంసతూలికా తల్పమును వేయించి విశ్రమింపఁగొనెను. ఆరాత్రి యంతయుఁ గుచేలుఁడు హాయిగ నిమురించి వేకువన నిదుర మేల్కొని కృష్ణునిఁజూచి ప్రయాణమునకు సెలవిమ్మనెను. కృష్ణుఁడు మంచిదని చేయిఁబట్టుకొని మాట్లాడుచుఁ గొంతదూరము

సాగనంపి ''మిత్రమా! నన్ను మరువవలదుసుమా!'' అనుచు ద్వారకకు వెడలెను.

అపుడు కుచేలుడు ''ఔరా! నేను కృష్ణునికడకు వచ్చినది నా దారిద్ర్యమును పోగొట్టుకొనుటకుకదా. ఒక దినమంతయు అతనికి ఎనుండి నా స్థితిగతుల విన్నవింపక పోతిని. నేను దురదృష్టవంతుడను. ఇది నా తప్పుకాని కృష్ణుని తప్పుకాదు. కానిమ్ము దారిద్ర్యము వనుభవింపక తప్ప''దని స్వస్థలమునకు బోయెను.

అతడు తన గ్రామమునకేగి చూడ కుటీరమునకు బదులు మహాసుందర భవనముండెను. అతనికొరకు సేవకులు కనిపెట్టుకొనియుండిరి. అతడు గృహద్వారముకడ జేరునప్పటిక సకలాభరణ భూషితయగు భార్య సుశీలవచ్చి స్వాగత మొసగి లోపలికిఁ గొనిచనెను. బిడ్డలందరును దివ్యాంబరములు ధరించి కేకలిడుచు తండ్రినిఁ జుట్టుకొనిరి. ఇదంతయు చూచి కుచేలుఁడు ''ఔరా! శ్రీకృష్ణుని మహిమ కొని యాడ నెవరివశము. తనభక్తుని హృదయము నెరింగి సకల సంపదల నొసంగియున్నాడు'' అని భార్యాబిడ్డలతో సదా కృష్ణుని భజించుచుండెను.

---

12. భక్తకామాముడు

పూర్వము పండరీపురవాసులగు గుణాబాయి దామాజీలను భక్తులను పండరీనాథుని ప్రసాదమువలన యొక శిశువు లభించెను. ఆ శిశువునకు వారు నామదేవుడు అను పేరిడి పెంచుచుండిరి. ఆ నామదేవుడు పాండురంగని భక్తుడై నూరు కోట్ల వృత్తములతో నాతని గీర్తింతునని సంకల్పించుకొనెను. ఈ పని యొక మానవుడు తన జీవితమునఁ జేయ వీలగునా లేదా యని ముందు వెనుకలు ఆలోచింపక నే ప్రారంభించెను. అపుడు పాండురంగఁడు తన యంతరంగ భక్తుని సంకల్ప మీడేరుట కష్టమని స్వప్నమున దర్శనమిచ్చి నాయనా! నీ సంకల్ప మీడేరుటకు నీ జీవితము చాలదు. ఎందుల కీయ సాధ్య ప్రయత్నము చేయుదువ నెను.

అందుకు నామదేవుఁడు దేవా! నీ భక్తుని కోరిక నెర వేర్చువాడవు నీవుకదా. నాకెందుల కాశ్చయము. నీయిష్టము నా సంకల్పమును నెరవేరునట్లు చేయవలెనని ప్రార్థించెను. అపుడు పండరినాథుఁడు తానే నామదేవుని పని పూర్తి యొన రింపవలెనని నామదేవుఁడు చెప్పుచుండ తానే వ్రాయఁ బూనెను. ఆరీతి తొంబదినాలుగుకోట్లు నలువది శ్లోకముల ముగించునప్పటికి నామదేవునకు మానవదేహము మీఁద రోతపుట్టెను. పండరివల్లభునితో మహానుభావా! నాకీమానవ దేహము నలుచు. నా దేహమును చాలించుచున్నాను. అందుకు శంకించఁబోకుము. నన్ను నీకోటి పృత్తములతోఁ గీర్తింతు

నని యవి పూర్తికాకముందే దేహమును చాలించిన యెట్లు. ఇపుడు చాలించిన యీ సంఖ్యను పూర్తి చేయుటకు మఱల మానవజన్మము నెత్తవలసియుండు ననెను.

అందుకు నామదేవుడు జగద్రక్షకా! నేనీ మానవ లోకమున నిమిషముకూడ యిపుడు జీవింప నిచ్ఛగింపను. ఈ నిర్వేదమును భరింపజాలకున్నాను, ఇంకొక జన్మమున మానవుడనై పుట్టి యీ సంఖ్యను పూర్తి యొనరింతును గాని యిపుడీ దేహమును వదలక తప్పదు. ఈజన్మము నాకు రుచింపలేదు అని ప్రార్థించెను. అందుకు దేవుడు వత్సా! నీయిష్టము. నీకు మానవజన్మము తప్పదు. ఆ జన్మమున నీవు వర్తక కుంటుంబమున జన్మింతువు. అయినను భయపడవలదు నీసంకల్ప మీడేరగనే నీకు సాయుజ్యము లభింపగలదనెను.

ఆవల గొంతకాలమునకు దేవనగరమునం చొక వర్తక కుటుంబము వెలసియుండెను. ఆ వర్తక దంపతులకు లేక లేక ఒక కుమారుడుజన్మించెను. అతనికి తుకారాముడు అను ముద్దుపేరు పెట్టిరి. ఆ బాలుడు మూండేండ్లు వాడగు నప్పటికే భక్తుడగు సూచనలు కనబడుచుండెను. అయి దేండ్లు నిండగనే పాఠశాలకుఁ బంపి చదివించుచుండిరి. తుకారాముని తండ్రి వారికులవృత్తిని వదలరాదని వ్యాపార మునఁ బ్రవేశపెట్టెను. అతఁడు వ్యాపారమునే నాగించు చుండెను.

అంతలో తుకారామునికి భక్తితోకూడిన యసుమతి రైను. జననీజనకు లాతనికివివాహముచేసిరి. అమె నిచ్చమున యిరువురు కుమారులు జన్మించిరి. అంతలో నామె మరణిం చెను. ప్రథమ భార్య గతింపగనే తలిదండ్రులు వలదన్నను

జీజీబాయి అను వేరొక కన్యను తెచ్చి వివాహ మొనరించిరి ఆమెతో సంసారము చేయుచుండెనే కాని యాతని మనస్సు సంసారముమసారమనిభావించుటచేవిర క్తి జనించినవాడయ్యె కులవ త్తియగు వ్యాపారమును శ్రద్ధతోఁ జేయకుండుటచే మొదటి భార్యవలనఁ గలిగిన యిద్దరు పుత్రులు తండ్రితోఁ గలహించి వేరుగా పోయిరి.

అతఁడు జీజీబాయితో కాపురము చేయుచు వ ర్తకము నందు శ్రద్ధలేక సదా పండరినాథుని ధ్యానించుచుండెను అటులుండ సంతానముకూడ రెండవ భార్యకు ప్రా ప్తించెను అందు కతఁడు సంసారభార మెక్కుడగుటకుఁ జింతించుచు ఆబాధలనుండి విము క్తిగలిగించుమని భగవంతుని ధ్యానించుచుండెను. పాండురంగని భ క్తితో సేవించుచు వ ర్తకమును జాగ్రత్తగఁ జూడనందున అపారనష్టము వచ్చెను. అదియుఁ గాక ఉన్నధనమును బీదసాదలకు బంచిపెట్టుటచే బీదతనము సంప్రా ప్తమాయెను అప్పటికిని తుకారాముఁడు హరినామ స్మరణయందే నిమగ్నుఁడై యుండెను. భార్యా బిడ్డలగతి విచారింపకుండెను.

అట్లుండ ఒకనాఁటి రాత్రి పండరినాథుడు స్వప్నమున సాక్షాత్కరించి తుకారామా! నీవు పూర్వజన్మమున నామదేవుఁడవై నన్ను నూఱుకోట్ల శ్లోకములతోఁ గీ ర్తించుతనని చెప్పి ఆలాగు చేయక మఱియొక జన్మమున జేయుదునంటివి. ఆకార్యమును సంపూ ర్తి చేయుటకే నీవు జన్మించితివి. ఇంక నెన్ని దినము లిట్లు వృథా గడుపఁదలచితివి. త్వరపడుము. నీసంకల్పమును నెఱవేర్పుమని యాజ్ఞాపించాయెను. అపుడు తుకారాము మేల్కొని హరిని గీ ర్తించుచు అయిదు కోట్లు

తొంబదితొమ్మిది లక్షలు. తొంభైతొమ్మిదినేలు తొమ్మిది వందల అరువది శ్లోకముల రచింపగలిగెను. పాండురంగడు తుకారామని భక్తికిమెచ్చి సంతసించెను.

అప్పటినుండి పాండురంగడే తుకారాము సేవకుడుగ మాతిపోయెను. తుకారాము తలచిన నాత్మోత్కర్షంచుచుం గంటిని రెప్పలోలె కాచుచుండెను. అందఱును తుకారామని భక్తితత్పరతకు మెచ్చి అతని శిష్యులగుచుండిరి. భక్తులతో గూడి సంకీర్తన మొనరించుచు ఆలుబిడ్డలను మఱచిపోయెను జీజీబాయి కన్నబిడ్డలతో అష్టకష్టముల బడుచుండినను తుకారాము సరకుగొనకుండెను. తుకారాము పండరినాథుని తన యధీనము గావించుకొని తాను చెప్పినట్లు ఆడించుచున్నాడను కీర్తి నలుదిశల వ్యాపించెను.

అపుడు జీజీబాయి నాథుని కడకేగి "ప్రియా! మిమ్ము పాండురంగని భజన మానుమనికోరుట లేదు. ఆ భగవంతుని సదా సేవించుచుండవలెనని యే నెంతో కోరుచున్నాను. అయిన ను పాండురంగని భుజించుచు మమ్ము మఱచుట మీబోటి భక్తశిఖామణులకు సరికాదందును, అన్నమో రామచంద్రా యని మేము విలపించుచుండమీరు భక్తులతో ఆనందించుట న్యాయమందురా. మాకు ధనమునలదు ఇంటినిండుగ ధాన్యమును గోరుట లేదు. దినమున కొటపూటగంజికి చాలునంత డబ్బును యిచ్చినచాలును. మేము మీతోకూడ పాండురంగని భజించుచుందుము. ఈ డబ్బుకై మీరు అన్యులను యాచింపవలదు. మన కులవృత్తి వ్యాపారము కనుక చిన్న వ్యాపారమును సాగింపుడు. వ్యాపారమునకు వలయు ధనము లేదందురా, నాతలిదండ్రులొసగిన నగలున్నవి. అవి నీపాత్ర

కాన నాదికాదని నిరాకరింపవలదు. నేను సంతోషముతో ఆనగల నిత్తును. ఆ సొత్తులను విక్రయించి వచ్చినధనముతో అంగడిని పెట్టుడు. అంగడిలో గూర్చుండి పాండురంగని భజించుచు వ్యాపారము సాగింపవచ్చును అని ప్రార్థించెను.

అప్పుడు తుకారాము భార్య మాటలం దృణీకరింపక ఆమె యాభరణముల విక్రయించి దుకాణము పెట్టెను అంగడిలో గూర్చుండినిమీలిత నేత్రుడై పాండురంగని భజించుట చూచి వస్తువులం గొనుటకు వచ్చినవారు చాలసేపు చూచి విసిగి మరియొకచోటికి వెళ్ళుచుండిరి కొందఱు దొంగపిల్ల వాండ్రును, సోమరులును గలిసి అతనిని మోసపుచ్చిదుకాణములోని వస్తువులకాంజేసిరి. ఆ రీతిగా అర్ధాంగి ఆభరణములును అంగడిలోని వస్తుపులు మాయమై నష్టము వచ్చెను. తుకాకాము మాత్రముచింతింపలేదు. కానిభార్య మాత్రము దుఃఖపడక తప్పలేదు. ఆమెలోకేమియు తోచక భక్తాగ్రేసరుండగు భర్తను చూచిన సంతోషమును, ఆకలి తనలియని యేడ్చు సంతానమును గని విచారమును పొందుచుండెను.

ఒకనాఁడు తుకారాము తనయింటం గూర్చుండి హరి సేవాతత్పరుడై యుండెను. అంతకుపూర్వము తుకారామును గూర్చి విన్న భక్తశిరోమణి తుకారాము దర్శనార్థము విచ్చేసెను. ఒక బంగరు పళ్ళెమునిండుగ రత్నములాదిగా వెలగల మణుల నిడుకొనివచ్చి తుకారాము నెదుటనుంచి సాష్టాంగ నమస్కార మొనరించి నిలిచెను. అప్పుడు తుకారాము నాయనా! నీభక్తికి మెచ్చితిని. ఈ రత్నరాసులు నాకేల ఈ పళ్ళెమును మఱల నీకే యిత్తును. దీనిని గైకొనుము. ఇష్టము లేనిచో బీదలకు దానము చేయుము అనుచుండ ఒక

సేవకుఁడు వచ్చి శివరాజు ఒంటరిగవచ్చిన సంగతిని విని ఢిల్లీ చక్రవర్తి సైనికులు అతనిని జంపుటకు వచ్చిరి అని చెప్పి పోయెను. తుకారాము పలుకలేదు శివాజి తుకారాము గానముచేయు పాటలనువినుచు సేవకుడు చెప్పిన మాటలను వినలేదు. ఆవలఁ గొంతసేపటికి సేవకుఁడు వచ్చి స్వామీ! శివాజీ తురుష్కులతో యుద్ధముచేసి వారిని జయించి పోయె ననుచుండె, శివాజీ ''ఏమీ! నేనిచ్చటనే యుంటిని కదా, ఎవరు యుద్ధము చేసిరి. ఎట్లు జయించిరి. ఎచ్చట కేగిరి ఇది అంతయు మాయగా నున్నది. ఇది తుకారాముని భక్తి ప్రభావము. పండరినాథుడేనాయూపమునుగొనివచ్చి యుద్ధము చేసియుండును'' అనుచుండ తుకారాము నాయనా! ఇఁక ఆలస్యము చేయక నీరాజ్యమును చేరుము. తురుష్కులు నిన్ను బరిమార్ప జూచుచున్నారు నీకు శుభమగుగాక అని దీవించిపంపెను.

భక్తి శివరాజొసఁగిన రత్నముల స్వీకరించి యుండినచో, అన్నములేని కొరత తీరియుండుననియు, అతఁడాతీరున జేయసంచులకు జీజీబాయితుకారామునునిందించెను. అందుకు తుకారాము భార్యనుగూచి తనలో నవ్వసాగెను. ఒకనాడు శివాజీ నగరుకుని వేసమున బండినిండుగ ధాన్యపు సంచుల నిడుకొని తుకారామునికడకునచ్చి స్వీకరింపఁ బ్రార్థించెను. తుకారాము భక్తిపరవశుఁడై పలుకకుండెను. అది చూచి శివాజీ సమ్మతించినట్లు భావించి బస్తాలను యింట దింపిపోయెను. అపుడు తుకారాము ధ్యానసమాధినుండి మేల్కొని ఆలాగు వర్తకునివలె వచ్చినది శివరాజని తెలిసికొని, ఆ ధాన్యములో ఒకపూటకుఁ గావలసినంతతీసికొని

తక్కిన దానిని బీదలకుఁ బంచిపెట్టుమని భార్యతో ననెను. ఆమె ఆ ధాన్యమువలన ఒక సంవత్సరము సంసారమును పోషింపవచ్చునని యూరకుండెను. అపుడు తుకారాము తాను చేయవలసినపనిని యితరులకుఁ జెప్పుట తనకేతప్పని తానే ఆధాన్యమును బీదలకు పంచిపెట్టెను.

ఒక వర్తకుఁడు తుకారాము శిష్యుఁడై సదా ఆతని యింట భజనచేయుచుండెను. అతనిభార్య యెంత నివారించి ననుఁ భజనచేయుటకాని, తుకారాము యింటికి పోవుటకాని మానకుండెను. అతని పుత్రుఁడు బబ్బుపడినను విచారింపకుండెను. అంతలో ఆ బిడ్డ చనిపోయెను. అపుడు వర్తకుని భార్య చనిపోయిన కుమారుని దెచ్చి తుకారాముని కిడఁబడవైచి "నాభర్త నీశిష్యుఁడై బాలునికిఁ జికిత్సచేయింపక పోవుటచే మరణించె" నని యేడ్చుచుండెను. అపుడు తుకారాముఁడు హరిని భజించుచు మృతకళేబరముచుట్టు నృత్యము చేయుచుండ బాలుఁడు లేచి తానుకూడ భజనఁ జేయుచు గంతులిడెను. అందఱును ఆశ్చర్యపడిరి.

ఆవల తుకారాము తాను పండరినాథుని భజించుచుండ తన భార్య సహకరించుట లేదని యసంతృప్తితో భార్యాబిడ్డలను వదలి అడవుల కేగెను. అపుడు జిజీబాయి సంసారిభారమును వహింపలేక తాను అడివిలో నున్న భర్త కడకేగి భార్యాబిడ్డలను పోషింపఁ పాండురంగని భజించిన లాభ మేమి. అతఁడు మాత్రము నీభక్తికి మెచ్చుకొనునా పెట్టివాఁడవు వివాహమాడి సంసారమును నిర్వర్తించుచేల జ్ఞానప్రపూర్ణులగుమీకునేజెప్పంగలదానన్నా? మాకొకపూట గంజి చాలునని యంటినికదా! అని పలువిధముల విచార

మును దెలిపెను. అందుకు తుకారాము భార్యతో నీకు పండరినాథునిపై నమ్మకము లేనందున యిటుల పరితపించెదవు అందువల్లనే నేను నిన్ను వదలి అడవులకు జేరితిని. పిపీలికాది బ్రహ్మపర్యంతము ముప్పదిమూడుకోట్ల జీవరాసులనుపోషించువాడే మనలకు బోషింపగలడను నమ్మకము నీకు లేదు కదా. సంసార నిర్వహణమును గురించి నీవు నాకు బోధింప నక్కఱలేదు. నేనెరుంగుదును, నీవు పాండురంగని నిశ్చల భక్తితో నమ్మి భజంతునని మాటయిచ్చినదో నేనింటికి వత్తునెను అందుల కామె సమ్మతింప ఆమె వెంట యింటికి వచ్చెను.

ఒక యేకాదశినాడు తుకారాము భార్యకు మంత్రోపదేశ మొనరించెను అప్పటినుండి భార్య తుకారామునివలె విరాగియై పోయెను. అప్పుడు తుకారాముని ఆనందమునకు మేరలేక పోయెను. ఆమె యింటిలోని వస్తువుల నన్నిటిని బీదలకు దానము చేసెను. ఆమె పెరటిలో నుండిన యొక పాతచీరను చూడక దానిని వదలెను. అప్పుడుతుకారాము దానినికూడి దానము చేయుటకుపోగా పరడరినుండి బీదరాలి వేసమున వచ్చిన రుక్మిణి దాని నడిగి తీసికొనిపోయెను.

జిజీబాయి ఒకనారి బిడ్డలు అన్నమోయని యేడ్చుచుండ చూడజాలక బిడ్డల నీరీతి కష్టపెట్టు పండరినాథుని తలుగగొట్టి వత్తునని బయలుదేరి పోయెను. భార్యసాహసమును నివారింప తుకారాము వెంట బరుగెత్తెను. ఆమె కోపముతో వచ్చుటచూచి పాండురంగడు గడగడలాడుచుండెను. అపుడు రుక్మిణి భయపడవలదని చెప్పి అమెలోపలికి వచ్చినదే తలుపు బిగించి బంగరు చీరనుగట్టి, ఆభరణ

ములచే నలంకరించి ఆమె యొడినిండ ధనమునునించి తలుపు తీసి యింటికిఁ బొమ్మనెను.

ఆవింత చూచిన తుకారాము భార్య భక్తికి మెచ్చుకొనెనేకాని, ఆమె మఱల ప్రపంచిక వ్యామోహమునకు లోనయ్యెనని నిచారింపుచు, ''తరుణి! నాకొసఁగిన మాట తప్పుట న్యాయమగా''ఁదనెను. ఆమాట చెవిసోకగనే ఆమెకు వైరాగ్యము కలిగెను రుక్మిణీదేవి యిచ్చినచీరను, అభరణములను, ధనమును వీధిలకు దానము చేసెను. అప్పుడు తన భార్య త్యాగశీలమున కెంతయు సంతసించి పండరినాథుని భజింపసాగెను.

దేవనగరమున ఒక బ్రాహ్మణుఁడుండెను. అతనిని మతగురువుగా భావించి గారవించుచుండిరి. అతడుగణపతిని ఉపాశించువాడు. జనులందఱును తుకారామునిభక్తికిమెచ్చి అతని యభంగములనే పాడుచు అతని శిష్యులై మతగురువును మఱచిపోయిరి. ఆ మతగురువు తుకా రాముఁడు శూద్రుఁడు. అతని అభంగములను చదువవలదని చెప్పెను. అతఁడు తుకారాముని అవమానపరుపఁదలఁచి తన యింటికి భోజనమునకు రమ్మనెను. ఆ సంగతి గ్రహించి తుకారాము భోజనమునకుఁ గూర్చుండి ''అయ్యా! నా ఆకుప్రక్కనమఱి యొక ఆకును వేయుఁడు. పాండురంగఁడు నాప్రక్కనఁ గూర్చుండి భుజించుట వాడుకయైయున్నది. మీరుగణపతిని పూజించు భక్తులు కదా. మీప్రక్కన ఆకువేసి గణపతిని భుజింపఁ బ్రార్థింపుఁడనెను. అందు కామతగురువు అంతటి శక్తి తనకులేదనియు, పండిరినాథునితోగూడ గణపతినికూడ మీరే రప్పింపుడనెను. అపుడు తుకారాము గణపతిని

ప్రార్థించి గురువు ప్రక్కనఁ గూర్చుండునట్లొనరించి, పండరినాథుని తవప్రక్కనఁ గూర్చుండఁబెట్టుకొని అందఱును యేక పంక్తిలో గూర్చుండి భుజించిరి. అపుడు మతగురువు కూడ తుకారాముని శిష్యుఁడాయెను. ఈ విధముగా తుకారాము కులభేదముల మాన్పెను.

ఒక సంవత్సరము తుకారాము ఆషాఢశుద్ధ యేకాదశికి పండరిపురమున కేగి తీరవలెనని తీర్మానించి యుండెను. అపు డతనికి తీవ్రమిగుజ్వరమునచ్చుటచే బోజాలక పండరినాథునకు తీవ్ర జ్వరి బాధచే నీదర్శనమునకురాఁజాలకపోతిని పుణ్యదినమున నాకు నీదర్శనము లేకుండఁజేసితివి. రానందులకు నన్ను క్షమింపుము అని జాబువ్రాసి పండరిపురమునకు బోవుచుండు భక్తునికిచ్చి దేవుని కీయగోరెను ఆ భక్తుఁడు ఆజాబును గొనిపోయి పండరినాథునకు సమర్పించుకొనెను. ఆజాబును చూచి పండరినాథుఁడు తుకారాముని తనపై నెక్కించుకొని రమ్మని గరుత్మంతుని పంపెను. అపుడు గరుత్మంతుడు తుకారామునికడకేగి తనపైఁ గూర్చుండి పండరికి రమ్మనెనని దేవుని యాజ్ఞను విన్నవించెను. అపుడు తుకారాముఁడు శ్రీహరి వాహనమగు నీపైఁ గూర్చుండుటకు నే నర్హుఁడనుగాను. నేను రాజాలననెను. గరుడుడు వెంటనే పోయి పాండురంగనికి ఆసంగతి నివేదించెను. అపుడు పండరినాథుఁడు తానే యేకాదశినాఁడు తుకారాముని యింటికి వెళ్లి దర్శనమిచ్చి పోయెను.

ఆవల మఱియొకనాఁడు తుకారాముఁడు హరిధ్యాన తత్పరుఁడై తన్మయావస్థలో నుండగాపండరినాథుఁడు సాక్షాత్కరించి "నాయనా! నీవు కోరిన వరమునుప్రసాదింపఁగోరి

వచ్చితిని. నీకోరికను దెలుపు'' మనెను. అందుకు తుకా రాముడు సర్వేశ్వరా! నీకు తెలియని దేమున్నది నీదర్శనమగు చుండిన చాలును, అంతకంటె నాకు కావలసిన దేమున్నది. అయినను నీవు వరమును ప్రసాదింతుమన్న నిరాకరింప రాదు. నాపై దయయుంచి ''సర్వకాల సర్వావస్థలయందు నా ఆత్మ నీయందు లగ్నమైయుండునట్లును, నీ నామస్మరణ తప్ప అన్యము నాస్మరణకు రాకుండునట్లును, నీయెడవాఅచం చల భక్తి క్షీణింపకుండునట్లును సంకల్పమాత్రముననినాకా కారము లభించునట్లును అనుగ్రహింపు''మనికోరెను.

అది విని వాండురంగండు వత్సా! నీవైరాగ్యమునకు మెచ్చితిని నాకు అపరిమితమగు ఆకలి యగుచున్నది ఏమైన తినుటకు తెచ్చియిమ్మనెను. తుకారాముగృహమున తిరు గాలించి చూచెను, ఏమియు తగిన యాహారము లేకుండెను ఒకమూలలో యెన్నడో తన బిడ్డలు తినగా మిగిలిన యెండు రొట్టె పడియుండెను. అతడు దానినితీసికొనివచ్చి కడకేగి దేవా ఎన్నడు చేసినదో నేను చెప్పలేను, ఈ యెండినరొట్టె ముక్క తప్ప నాయింట యితరవస్తువులేదు. దీనిని మీకెట్లు సమర్పింపగలను క్షమింపుడని ప్రార్థించెను అపుడు వాండు రంగడా రొట్టె ముక్కను లాగికొని తినుచు ''నాయనా' ఇంతకంటె నాకేమి కావలెను. ఇది అమృతమును మించిన రుచి కలిగియున్నది. నీకే కొఅంతయు గలుగదు నీవు కోరిన వన్నియు ఒసగితిని. నేనువెళ్ళెద''నని తరోహితుండయ్యెను

ఆరీతిగా తుకారాముడు శ్రీహరికృపకటాక్షము నకుఁ బాత్రుండై అనేక మహిమలఁ జూపుచుండెను. అది చూచి కొందఱు బ్రాహ్మణులు ద్వేషము వహించి అతని

కడకువచ్చి ''తుకారామా! నీదురోధవలన జనులు చెడిపోవుచున్నారు. నీవు లోకులకు భక్తిమార్గమునే బోధించి కర్మమార్గమును ధ్వంసము చేయుచున్నావు. నీభక్తిమార్గమును సూచించు వ్రాసిన గ్రంథములను నదిలోఁ బారవేసెదము. అవి నీటఁబడి తడువకుండిన చో నీ భక్తి మార్గమే సరియని నమ్మి నీ భక్తులమయ్యెదము'' అని [illegible] ము లన్ని టిని నదీ ప్రవాహమునఁ బారవేయఁగా ఆ గ్రంథములు ప్రవాహమున గొట్టుకొనిపోక, ప్రవాహమున కెదురీదుచు తడువక గట్టుకువచ్చి అచట నిలిచియుండిన తుకారాముకడఁ జేరెను. అపుడు బ్రాహ్మణులు వచ్చి తుకారాము కాళ్ళ మీఁదఁ బడినవారై క్షమింపఁగోరుటయే కాక, అతని భక్తు లై పోయిరి. ఆరీతి తుకారాం అద్భుతకార్యముల జేయుచు జనులకు భక్తిమార్గమును బోధించుచు తన దేహమును చాలించి పండరినాథునిలోఁ గలిసిపోయెను.

13. భక్తజ్ఞానదేవుఁడు

పండరిపురము కలియుగ వైకుంఠమనియు, పండరినాథుఁడు భక్తసులభుఁడనియు జగద్విదితము, సాఁడురంగని వలె భక్తుల పాలించి అవతారము లరుదు. అతఁడు తన భక్తులఁ గనుఁగొని వారి కోరికల నీడేర్చువాఁడు.

గంగాతటమున అప్పు గ్రామమను ఒక ఊరుకలదు. అందు బీదబ్రాహ్మణుఁ డుండెను. అతనిని గోవిందపండితుఁడని పిలుచుచుండిరి. అతని భార్య ఉత్తమురాలను పేరు సంపాదించుకొనెను. వారికి విఠోబాయను కుమారుడుండెను. ఆ బాలుని వైదవ యేట బడిలోఁ జేర్చిరి. విఠోబాకూడా బుద్ధిమంతుఁడయి ఉపాధ్యాయుఁడు నేర్పిన విషయముల శ్రద్ధతో విని నేర్చుకొనుచుండెను. ఆ బాలునికి దేవుని యను గ్రహము కలిగెను కాఁబోలు చిన్నతనమునసే భక్తి కుదిరెను. తలిదండ్రులుకూడ విఠోబా భక్తిమార్గ మవలంభించి నందులకు విచారపడకుండుటయే కాక అతని కంతరాయములు కలిగింపకుండిరి.

ఒకనాఁడు విఠోబా తలిదండ్రులకు భక్తితో నమస్కరించి తన తీర్థయాత్రలఁ జేయఁబోవలెనను తలంపు కలదు, కనుక దయయుంచి యనుజ్ఞ దయసేయవలెనని వేడుకొనెను. అందులకు జనకజనకులు సమ్మతించిరి. అతఁడు బాలుఁడయ్యు ధైర్యముతో దేవుని ధ్యానించుచు అనేక తీర్థయాత్రలఁ జేసి, అలకాపురమను స్థలమునకు వచ్చెను.

అలకాపురమున సిద్ధుడు అను బ్రాహ్మణుడుండెను. అతనికి రుక్మాబాయి అను పుత్రిక యుండెను. ఆమె అందము నకుఁ దగిన గుణవంతురాలై తలిదండ్రుల అడుగుజాడలలో మెలఁగుచుండెను. సిద్ధపండితుఁడు ఒకనాఁడు నిద్రించుచుండ పాండురంగఁడు స్వప్నమున దర్శనమిచ్చి "కుమారా! ఈ గ్రామమునకు విరోబా యను యువకుఁడు వచ్చియున్నాఁడు. అతఁడు నా భక్తుఁడు. మంచి గుణములు కలవాఁడు. నీ బిడ్డ రుక్మాబాయికి తగిన వరుఁడని చెప్పుచున్నాను. నీవు అతనిని కనుగొని తెచ్చి రుక్మాబాయిని అతని కొసఁగి వివాహము చేయుము. నీకు మంగళమగు గాక" అని చెప్పి మాయమై పోయెను.

ఆ మరునాఁడు సిద్ధపండితుఁడు పాండురంగని యాజ్ఞ ననుసరించి విరోబా యను నూతన యువకుఁడు తమ గ్రామమునకు వచ్చెనేమో చూతమని వీధులన్నియుఁ గలియఁ దిరిగి చక్రతీర్థము కడకు వచ్చెను. అచ్చట తీర్థమునఁ గ్రుంకి గట్టున గూర్చుండి నిర్మలధ్యానములో నుండిన యువకుని జూచెను. ఇతఁడే విరోబాయై యుండునేమో విచారింతమని ప్రక్కన చెట్టుక్రింద వేచియుండెను. ఆవల గొంతసేపటి కా బ్రాహ్మణ యువకుఁడు తపమును చాలించి లేచెను. అపుడు సిద్ధుఁడు అతనికడకేగి నాయనా నీ పేరేమని ప్రశ్నించెను. అందుకు ఆ యువకుఁడు తనపేరు విరోబాయని తెలిపెను. అపుడు సిద్ధపండితుఁడు విరోబాను తన యింటికి అతిథిగ బిలుచుకొని పోయెను.

సిద్ధపండితుఁడు విరోబాను గృహమున చిరుచాపపైఁ గూర్చుండ సియుముంచి లోపలికేగి పాండురంగఁడు స్వప్న

మున సెలవిచ్చిన విఠోబా యితడేనని చెప్పెను. అతని భార్య సంతసించి వంటముగించి పీటలవేసి వడ్డించి భుజింపరండనెను. సిద్ధపండితుఁడు విఠోబాను ప్రక్కనఁ గూర్చుండ నియమించి భుజించునప్పుడు ''నాయనా! రాత్రి స్వప్నమున దర్శన మొసగిన పాండురంగఁడు నీవు మా గ్రామమునకు వచ్చితివనియు, నీకు నాకూతురగు రుక్మాబాయిని చ్చి కన్యాదానము చేయుమనియు చెప్పినందున తెల్లవారగనే నిన్ను వెదకుచు వచ్చి చక్రతీర్థముకడ గలిసికొంటిని. ఇది భగవంతుని యాజ్ఞ కనుక సమ్మతించి నా బిడ్డను పెండ్లియాడుమనెను. అందులకు విఠోబా పండరినాథుఁడు నా కీదినమున సాక్షాత్కరించి చెప్పిన చో సమ్మతింతునని కు. భోజనానంతరము భగవంతుని కథలఁ జదువుచు కాలమును గడపిరి.

అంత రాత్రి మరల భుజించి అందరును విశ్రమించిరి. విఠోబా ప్రత్యేక గదిలో నిద్రించుచుండ పాండురంగఁడు కలలోఁ గనిపించి ''వత్సా! ఇది నాయాజ్ఞ నీవు సిద్ధపండితుని బిడ్డను పెండ్లియాడుమని'' కనబడకపోయెను. ఉదయము నిదుర లేవగనే సిద్ధుఁడు విఠోబాను గని విశేషమైన గలదాయ నెను. అందుకు విఠోబా దేవుఁడు ఆజ్ఞాపించెననియు, ఆతని తోక్కను నిరాకరింపననియు వివాహమునకు సమ్మతించితి ననియుఁ దెలిపెను. అపుడు సిద్ధపండిత దంపతులు పెద్దల నాలోచించి సుముహూర్తము నిశ్చయించి రుక్మాబాయిని విఠోబా కొసఁగి వివాహమహోత్సవమును జరిపిరి.

వివాహానంతరము వారము దినములు గడిపి సిద్ధపండితుఁడు భార్యతోఁగూడ నూతన వధూవరులతో పాండురంగని సేవింపఁ గుతూహలుఁడై బయలుదేరెను. అచ్చట అందరును

తనవిదీర పండరినాథుని సేవించి మరల అలకాపురమునకుఁ బ్రయాణము సాగింపఁదలచి మరోబా మామగారినిచూచి తాను మఱికొన్ని తీర్థయాత్రల నొనరింపఁ గుతూహలపడు చున్నానని యు, దాను పండరినుండియే తీర్థయాత్రలసేవింప ననుజ్ఞ యిమ్మనియు అడిగెను, అందులకు అత్త మామగారు సమ్మతించిరి. [illegible] సిద్ధపండితుఁడు భార్యాబిడ్డలతో స్వగ్రామము చేరుకొనెను.

ఆనల విటోబాపండరి మొదలగు కన్యాకుమారివఱకు వెళ్ళి సకల తీర్థములను సేవించి రామేశ్వరమున కేగి సముద్ర స్నానమొనరించి రామలింగేశ్వరుని సేవించి శ్రీరంగము కంచి, తిరుపతి మున్నగు క్షేత్రముల కేగి మఱల అలకాపుర మున అత్తగారియిల్లు జేరెను. అచ్చట పదిదినములుండి తలి దండ్రులను వదలి చాల సంవత్సరములై నది కనుక స్వగ్రా మమునకుఁ బోవదలచితిని ననుజ్ఞనిండ నెను. అపుడు సిద్ధ పండితుఁడు నాయినా! నిను వివాహమైనది నీతలిదండ్రులకు తెలియదు. కనుక మేము నీ భార్యను వెంట నిడుకొనివచ్చి ఆమెను నీ జననీజనకులకు అప్పగింతి పెట్టినత్తమనెను అపుడు అందఱును అప్పగ్రామమును జేరఁజనిరి.

విటోబా భార్యాసమేతుఁడై తలిదండ్రులకు నమస్క రించెను అపుడు సిద్ధపండితుఁడు జరిగిన సంగతులన్నియు గోవింద పండితున కెఱిఁగించెను. అపుడు విటోబా తలి దండ్రులు మిక్కిలి ఆనందించిరి. వియ్యంకులను గౌరవించి దినమొకరీతి విందు జేయుచుండిరి. అంత సిద్ధపండితుఁడు తన బిడ్డకు చెప్పవలసిన సిద్ధులనేర్పి స్వగ్రామమునకు బయలుదేరి పోయిరి విటోబా రుక్మాబాయితో సంసారము సంతోష

ముగ చేయుచుండెను. రుక్మాబాయి అత్తమామల భక్తితో సేవించుచుండెను. రుక్మాబాయి తగినకోడలని సంతోషించుచుండిరి. ఆవలఁ గొన్నాళ్ళకువిటోబా తలిదండ్రులుపరలోకమునకుఁ బోయిరి.

తలిదండ్రులు పరమపదించి నప్పటినుండియు సంసారభారము విటోబామీఁదపడెను. భక్తి యోగమార్గములలో బడిన విటోబాకు సంసారముపై గోతజనించెను. అతడు సర్వకాల సర్వావస్థలయందును దేవుని ధ్యానములో నిమగ్నుఁడై సంసారమునువిచారింపకుండెను. ఆసంగతి అలకాపుర ములో నుండిన సిద్ధపండితునకు తెలిసి అతఁడు అప్పాగామమునకు వచ్చి మంచిమాటలజెప్పి వెడలెను.

అలకాపురముఁజేరినది మొదలువిటోబాకువైరాగ్యము ముదిరెను. అతనికి సన్యాసములు స్వీకరింపఁ గోరికజనించెను ఒకనాటిరాత్రి రుక్మాబాయిని గని మనకింతకాలమైనమ సంతానము లేకపోయెను. సంతానముకలిగినచోనేను సన్యాసమును పుచ్చుకొన వీలుపడదు. కనుక నాకు సన్యాసము పుచ్చుకొనవలెను కోరిక జనించినది. నాకు అనుజ్ఞయిమ్మని అనెను. అందుకు రుక్మాబాయి బదులు పలుకుటకు వెఱచి మౌనము వహించెను. ఆసంగతి తలిదండ్రుల కెఱిఁగించెను. అందుకు వారుభయపడి ''అమ్మా! నీభర్త ఆలాగు అడిగినపుడంతయు మౌనపహింపుము. ''అని కోరిరి. ఆమెయు అటులనె చేయుచుండెను అట్లుండ ఒకనాఁడు రుక్మాబాయి గాఢనిద్రలో నుండఁగపుడు విటోబాపోయి ''నేను కాశికేగెదను. సన్యాసాశ్రమమును స్వీకరింతును. అజ్ఞ''యిమ్మనెను. ఆమె

నిద్రలోనుండి ఊఁ అనెను. అతఁడు "అబ్బో! గట్టెక్కితిని." అనుచు బ్రతుకుజీవుఁడాయని వారణాశికి పోయెను.

కాశీ చేరినప్పటినుండియు గంగాతీరమున గూర్చుండి సన్యాసులఁ జూచుచు సన్యాసాశ్రమదీక్ష నొసంగువారెవరా యని విచారించుకొనెను. రామానందస్వామిఆశ్రమమున కేగి దీక్షను ప్రసాదింపుమని కోరెను. అందులకు రామానంది స్వామి "నీవు పితృఋణవిముక్తుఁడవైతివా? నీజననీజనకుల సమ్మతికొంటివా? నీభార్యాబిడ్డల కేకొంత లేకుండఁ జేసితివా? నీవై రాగ్యము స్థిరమేనా?" అను ప్రశ్నలనడిగెను. అందుకు విటోబా తలిదండ్రులు పరమపదించిరి. ఇతరలోపములునాకు లేవనిచెప్పెను. అపుడురామానందస్వామి సన్యాసదీక్షనొసఁగెను విటోబా ఆనందమయుఁడయ్యెను.

అలకాపురిలో నుండిన సిద్ధపండితునకు తనయల్లుఁడు సన్యసించినవార్త తెలిసెను అపుడందఱును చింతించుచు చేయునదిలేక ఊరకుండిరి. రుక్మాబాయి సదా విచారసాగరమునఁబడి కడకు ఆగ్రామపు చెఱువుగట్టుననుండు అశ్వత్థవృక్షమును సేవించుచుండెను. కాశీలో రామానందస్వామి సేతుస్నానము చేయవలెనని ఆశ్రమమునువిటోబామున్నగు శిష్యులకప్పగించిపోవుచువిధివశమున అలకాపురము చెఱువుగట్టునుచేరెను. అంతలో బోధివృక్షమును బూజించు నెపమున రుక్మాబాయినచ్చి రామానందస్వామికి నమస్కరించెను. ఆయతి ఆమెను "దీర్ఘసుమంగళీభవ సుపుత్రప్రాప్తిరస్తు"అని యాశీర్వదింప రుక్మాబాయి నవ్వెను.

ఆమె నవ్వినకారణమునకు రామానందుఁడు సందేహించి కారణమేమని యడిగెను అందులకు రుక్మాబాయి స్వామీ!

స్థలింపఁగా తరమొసఁగినందులకునవ్వితిని అనెను. నాయాశీర్వ
చన ప్రభావము తెలియక నవ్వరాదనగా ఆమె స్వామీ
నాభర్త కాశీలో సన్యాసమును బొందియుండి నాకు సంతాన
మెట్లు ప్రాప్తించునని అందుకు రామానందుఁడు ఆమె
భర్తయే విటుఁడాయని తెలిసికొని "అమ్మా! అతఁడు సన్యా
సాశ్రమమును గైకొనుటకు కొఱతలన్నియు దీర్చుకొనివచ్చినని
అబద్ధములచెప్పి నాతోసన్యాసాశ్రమముఁ బొందెను అసత్య
ముచెప్పి ఆశ్రమసిద్ధిపొందినందులకు నిభర్తృయు, సత్యమును
దెలిసికొనక సన్యాసముఁ బొసఁగిన నేనును ప్రాయశ్చిత్తమును
పొందవలెను. మించి నేను తిరిగి కాశీకిపోదలచితిని నీతలి
దండ్రులతోఁగూడి నావెంటరమ్ము అన్నియు నెఱవేఱునన్నగా
ఆమె తలిదండ్రులతోఁ రామానందుని వెంబడించెను.

రామానందుఁడు కాశీనగరమును జేరెను. అతనివెంట
రుక్మాబాయి, అతని అత్తమామలు పచ్చిటచూచి తన
తప్పు బయటవడెనని గురువు కాళ్ళిమ్మాదపడితప్పునుఁ మింప
ప్రార్థించెను. అందుకు రామానందస్వామి నీవు గురువుతో
అసత్యము వచించినందులకుఁ ప్రాయశ్చిత్తముగా మరల
సంసారమును స్వీకరింపక తప్పదు. నిరాకరించినచో గురుని
తిక్కరించిన పాపమునకు గురియగుదువు, నీకు శుద్ధమగును.
నామాట మీరవలదనగా విటోబా యిష్టములేక మరల
సంసారభారము వహించెను.

సిద్ధపండితుఁడు అందఱితో మఱల అలకాపురమునకు
వచ్చిచేరెను. సన్యాసియై మరల సంసారము సరియనివచ్చిన
విటోబాను, సన్యాసిని చేపట్టిన రుక్మాబాయిని సంఘము
మూసింపసాగెను. ఆయవమానమును భరింపలేక రుక్మా

భాయి నిజాభా అరణ్యమునకేగి కుటీరవాస మొనరించు చుండిరి. ఆనల పండ్రెండుసంవత్సరములకురుక్మాబాయి గర్భవతియై చక్కని కుమారుని ప్రసవించెను ఆమె అటులనే వరుసగ ముగ్గురు కుమారులను ఒకపుత్రికను గనెను. ప్రథమపుత్రుని నివృత్తిదేవుడనియు, ద్వితీయపుత్రుని జ్ఞానదేవుడనియు, మూడవకుమారుని సోపానదేవుడనియు, కూతురు ముక్తాబాయి అనియుఁ బిలుచుచుండిరి

అంతట రుక్మాబాయి భర్తనుజూచి మనము సంఘబాహుళ్యమైతిమి మనము బ్రహ్మత్వమునకు సోచుకొనినందులకుఁ జింతిల్లుచున్నాను. మీరు మన బ్రాహ్మణ పండితులఁ బ్రార్థించి తగిన ప్రాయశ్చిత్త సంస్కారమునుపొంది మిఱల సంఘమున జేర్చుకొనునట్లుఁ జేయుడనెను విఠోబా అలకాపురము బ్రాహ్మణ సంఘాధికారి నెంతయో ప్రార్థించెను. అతఁడు సన్యాసియై మరల సంసారమును స్వీకరించిన వీరి బాహ్యులకు ప్రాయశ్చిత్తము లేదు మీ యిష్ట మనఁగా విఠోబా భార్యాబిడ్డలవదలి యెటకోపోయెను

ఆనల రుక్మాబాయి రెండవకొడుకు జ్ఞానదేవుఁడు బ్రాహ్మణులకడకేగి ''ఆర్యులారా! మాతండ్రి మమ్ము దిగనాడి యెందో పాఱిపోయెను. అపుడు మాకు ప్రాయశ్చిత్త మొనరించి సంఘమున జేర్చుకొనుడని వేఁడుకొనెను. అందులకు సంఘాధికారి నాయనా! మా కా యధికారము లేదు, అందులకుఁ దగినవారు పైఠనపురపు భూసురులే కనుక వారికడకుఁ బొండు. మేము జాబుకూడ వ్రాసియిత్తుమని జాబు నొసఁగిరి ఆలేఖనుగొని జ్ఞానదేవుఁడు సోదరీసోదరులతో పైఠణపురమున కేగెను.

జ్ఞానదేవుఁడు భగవంతునికృపచేఁ జన్మించినవాఁడు. అతఁడు పుట్టుకతోడనె జ్ఞానసంపన్నుఁడు. అతఁడు బ్రాహ్మణశ్రేష్ఠత్వమును వహించియు బ్రాహ్మణులను కావలెననియు, సంఘనియమముల ధిక్కరింపరాదనియు తలఁచి పైఠణ పురపు భూసురులను ప్రాయశ్చిత్తమొసఁగి సంఘమున జేర్చుకొనఁ గోరెను, కాని వారు నిరాకరించిరి. అంతయెకాక కొందఱు ధూర్త బ్రాహ్మణ యువకులు నేతిబీఱకాయ, ముత్యాలవాగు అనునట్లు అజ్ఞానివై జ్ఞానదేవుఁడను పేరేలఁ బెట్టుకొంటివి. అదిగో ఆదున్నపోతునకును నీకును భేదమేమున్నది అని గేలిచేసిరి అందుకు జ్ఞానదేవుఁడు జ్ఞానులై మీరు మాటాడినదానిలో సత్యమేకలదు. ఆమహిషము నాతోఁ సమానమే నాతోఁ నేకాదుమహాపండితులతోఁ సమానమగును. నాయందు నిఖిల మానవులందును వెలయు పరమాత్మ దానిలో వెలయుచుండెనని తెలియఁజాలక పోతిరే అని నెను.

అందులకా విప్రులు ''ఏమీ! ఆమహిషమును పండితులతోఁ బోల్చెదవు. అయిన మేము దానివీఁపున గొట్టిన నీవీఁపునకుఁ దగులునా'' యనిరి. అందుకు జ్ఞానదేవుఁడు పరీక్షించి చూడుఁడు, అనఁగానే బ్రాహ్మణ యువకుఁడు దున్నపోతువీఁపున గుదియతోఁ బాదెను. దానికేమియు దెబ్బ లేదు, కాని జ్ఞానదేవుని వీఁపుమాత్రము పొంగెను. అందుకు బ్రాహ్మణులు విస్మయులై చూచుచుండ జ్ఞానదేవుఁడు ''ఏల మింతపడి చూచెదరు. ఈదున్నపోతు మీబ్రాహ్మణ పండితులకంటె యెన్నో రెట్లు యెక్కువ.'' అని దున్నపోతుకడకేఁ ''భద్రా! నీవు యెక్కువో బ్రాహ్మణు లెక్కువో

చూపుము'' అనఁగా ఆపోతు వెంటనే స్వరయుక్తముగ వేద మంత్రములఁ జాడ మొదలుపెట్టెను. అదిచూచి బ్రాహ్మణ పండితులు జ్ఞాన దేవుని పాదములపైఁబడి క్షమింపఁగోరిరి.

ఆ గ్రామమునఁనె సునీలుఁడను బ్రాహ్మణుఁడుండెను. అతఁడు చాలధనవంతుఁడు, దయగల బ్రాహ్మణుండై జ్ఞాన దేవుని సోదరీ సోదరులతోఁ దనయింటికిఁ బిలుచుకొనిపోయి అగ్ర ఆసనమిచ్చి సుఖముగ జీవించుచుండఁగోరెను. అందులకు జ్ఞాన దేవుఁడు సమ్మతించి సునీలునియింట నుండెను. అదిచూచి తక్కుంగల బ్రాహ్మణులు సహింపలేకపోయిరి. జ్ఞాన దేవుఁడు పండితుఁడును, మహాజ్ఞానియు కావచ్చును, కాని బ్రాహ్మణుఁడు కాఁజాలఁడు. అతనిని తనయింట నిడుకొని సత్కరించుచు వానితోఁగూడ పంక్తి భోజనము చేయుచున్నాఁడు, కనుక జ్ఞాన దేవునితోఁగూడ సునీలుఁడును బ్రాహ్మణత్వమును గోలుపోయెనని అందరను బహిష్కరించిరి.

అంతలో సునీలునితండ్రి ఆబ్దికము వచ్చెను. అతని యింటికి నిమంత్రణ కే బ్రాహ్మణుఁడును రాకపోయెను. సునీలుఁడు దుఃఖితుఁడై యుండుటచూచి జ్ఞాన దేవుఁడు ''అయ్యా! ఆబ్దికమునకు ఈ తుచ్ఛబ్రాహ్మణులు రాకున్న నేమి, అన్నియు సిద్ధముచేయించుము, నీపితృదేవతలేవచ్చి స్వయముగ భుజించిపోదురు'' అనెను. అపుడు సునీలుని యర్థాంగి వంట సిద్ధమైనదని హెచ్చరించెను. అపుడు జ్ఞాన దేవుఁడు భగవంతుని ప్రార్థింపగనే స్వర్గమునుండి పితృదేవతలు నిజరూపమువ దిగివచ్చిరి. సునీలుఁడు వడ్డింప తృప్తితోభుజించి యదృశ్యులైరి. అపుడు

ఇతర బ్రాహ్మణులందరు సిగ్గుపడి తమ యవినీతిచర్యల క్షమింపుమని వేడిరి.

అంతట జ్ఞానదేవుడు తనవారితోవచ్చి అలకాపుర మును జేరెను. ఆ గ్రామపు బ్రాహ్మణ సంఘాధ్యక్షుడు వారిని గౌరవించి ఆహ్వానించెను. ఒకనాడు జ్ఞానదేవుని చెల్లెలు ముక్తాబాయి కుమ్మరియింటికి కుండలఁ దేవలెనని పోవుచుండ ఒక దుర్మార్గుడు ఆమెను తిట్టి కుమ్మరివానిని కుండల నీయకుండఁ జేసెను. ఆమె యింటికివచ్చి అన్నతో కుండలు దొరక లేదని చెప్పెను. అందుకు జ్ఞానదేవుడు కుండలు లేకున్న నంటకార్యము నిలుచునా, నా వీఁపుమీఁద చేయు మనెను. అతఁడు క్రింద బోర్లపరుండి జఠరాగ్నిని ప్రజ్వలింప జేసి వీఁపున అగ్నిబుట్టించెను. ఆ యగ్నిపై ముక్తాబాయి పిండినంటల సిద్ధముచేసెను జ్ఞానదేవుడు ఆ పదార్థముల శ్రీహరికి నివేదించిన తర్వాత అందరును భుజించిరి.

ఇంకొక గ్రామమున చాంగదేవుఁడను పేరుబోయిన భక్తుండుండెను. అతఁడొందరికో జ్ఞానోపదేశ మొనరించి శిష్యుల గావించుకొనెను. అతఁడు తానుకూడ ఒక ఆచార్యుని వలన ఉపదేశమును పొందినగాని తరింపఁజాలనని యెంచెను. అందులకు జ్ఞానదేవుఁడే తగినవాఁడని భావించెను. అతనికి జాబుద్రాసి యనుమతినడుగ నెంచెను. జాబును మొదలుపెట్టి వయసున చిన్నవాఁడగు జ్ఞానదేవుని చిరంజీవి అని మొదలు పెట్టి అయ్యా! వయస్సున చిన్నయైనను జ్ఞానమున అద్వితీయుఁడు, బ్రహ్మశ్రీయని వ్రాయుట సరికాదు" అని యూరికి జాబుద్రాసి పంపెను. అందుకు జ్ఞానదేవుడు ప్రత్యుత్తరము వ్రాసి చాంగదేవునికి మంచిపాఠము నేర్పెను.

అపుడు చాంగదేవుడు తాను జ్ఞానదేవునికంటె మిక్కిలి శక్తిపరుడనని చాటుటకుఒక పులిమీదగూర్చుండి వచ్చుచుండెను. అదిచూచి జ్ఞానదేవుడు తనసోదరీసోదరుల నొకగోడమీద గూర్చుండి చాంగదేవు నాహ్వానింప బొమ్మనెను. వారు కూర్చుండగనే ప్రాణములేనిగోడ తనంత తానె నడువదొడంగెను. చాంగదేవుడిదిచూచి "ఓరా! నేను ప్రాణముగల ప్రాణిజంతువును మోచరచుకొంటినని గర్వించితిని, జ్ఞానదేవుడు ప్రాణరహితమగు గోడనే నడిపింప గలిగెను అని జ్ఞానదేవుని వాదములమీద వ్రాలి క్షమింపు మనెను.

జ్ఞానదేవునివలెనే ముక్తాబాయికూడమహాభక్తురాలై యుండెను. ఆమె ఒకనాడు చాంగదేవుని యజ్ఞానమును బోగొట్టనెంచెను. ఆమె గదిలోనుండ చాంగదేవుడు యెవరు లేరని తలంచి తలుపును గెంటుకొని లోపలికేగెను. అతనికి ముక్తాబాయి దిక్కంబరయై యున్నట్లు దర్శనమిచ్చెను. అది చూచి చాంగదేవుడు "హరి హరీ!" అని కన్నులమూసి వెనుకకు మరలెను అపుడు ముక్తాబాయి "చాంగదేవా! నీకింకను ప్రాపంచికభావములునశింపలేదు. నేనునీకుదిగంబరినై నట్లు కన్పించితినేకాని నేను చీరరుధరించియే యుంటినని అన్నకు జరిగినసంగతిచెప్పి చాంగదేవునకు జ్ఞానోపదేశము చేయుచునెను. జ్ఞానదేవుడు తనసిద్ధిశక్తి జగత్తించుచు జ్ఞానోపదేశ మొసరించి తనయంతటివానిని జేయుటయేకాక అనేకులకు మోక్షమార్గమును చూపుచు తనశరీరమును చాలించి శ్రీహరిని జేరెను.

14. భక్తనామదేవుడు

శ్రీరమాకాంతుడు పండరిపురమున పాండురంగని యవతారమున కలియుగమున పాపములనశింపఁజేయుటకై యుద్భవించెను. అతఁడు తన భక్తులకుసులభముగ ప్రసన్నుండగుచుండుటచే నానాదేశములనుండి భక్తులువచ్చి పండరిపురమున నెలపై గుడిసెలుచుకొని పండరినాథుని భజించుటవాడుకయై యుండెను. అదియేకాక పండరిపురము పూర్వము మండియు మహాభక్తులకు జన్మస్థానమై యుండెను.

అట్టి పండరిపురమున భక్తాగ్రేసరుఁడనబరిగి దామాజీయను నతఁడు గుణాబాయి యను భార్యతో కాపురము చేయుచుండెను. గుణాబాయిసహితము హరిభక్తిలోదామాజీకి తీసిపోక భర్తకుఁదగిన భార్య యనిపించుకొనెను. ఆదంపతులు ప్రతిదినము పండరినాథుని యాలయమున కేగి హరిని సేవించి మహానైవేద్యమును నివేదించి తర్వాత తాము భుజించి, గృహకృత్యముల ముగించి హరిభజన ప్రారంభించుచుండిరి.

ఆరీతి కాలమును గడుపుచుండ అనేకసంవత్సరములైనను వారికి సంతానమే కలుగకుండెను. అపుడు గుణాబాయి తమవంశ మంతటితో నిలిచిపోవునని యు, తమ యనంతరము పండరినాథుని భజించువారుండరు కనుక తన కొక పుత్రుని యనుగ్రహింపవలెనని హరిని ధ్యానించుచుండెను. భగవంతుఁడు పుత్రసంతానము నీయకుండుటే యని చింతించుచు తన

కోరికను పలుమారు భర్తకు తెలుపుచుండెను. అందుకు దామాజీ ''ప్రియా! మనము ముసలివారమై యుంటిమి. ఇట్టి వయసున సంతానమును గోరియు లాభములేదు'' అనెను! అందుకు గుణాబాయి మనము సంతానమును కోరునది మన కొరకు కాదుకదా. మనవంశమున సదా కృష్ణుని భజించు వారుండవలెనను మహాయనంతరము మనయింట తన్ను భజించుచుండుటకే యొక పుత్రుని ప్రసాదింపఁ గోరుచుంటిమి. రేపు మనమిద్దరము పండరినాథుని దేవాలయమున కేగి సంతానప్రాప్తికై యతని ధ్యానింతము. మనకు పుత్రభిక్ష పెట్టకపోడు, అతఁడు భక్తుల కోరికను దిర్వకపోడనెను.

మరునాఁడు దామాజీ గుణాబాయి కోరిక ననుసరించి విఠోబా యాలయమున సంతానప్రాప్తికై భక్తులు పరుండు మంటపమునఁ గూర్చుండి హరిని ధ్యానించుచు తన్ను దాను మరచియుండ శ్రీహరి స్వప్నమున దర్శనమొసగి ''దామాజీ! మీ భక్తికి మెచ్చితిని, మీ యభీష్టమును నెరవేర్తును రేపు నీవు భీమానదికేగి స్నానము చేయుచుండుము. అపు డొక ముత్యపు చిప్ప వచ్చిపడును. అందొక బాలుఁడుండునూ, ఆ బాలుఁడు నాయంశమున జన్మించినాఁడు, ఆ శిశువును గొని పోయి పెంచుకొనుము. అతఁడు లోకము నుద్ధరించుటకే జన్మింపఁబడె''నని మాయమై పోయెను.

దామాజీ మేల్కొనియింటికేగి భగవంతునియాజ్ఞను గుణాబాయికి తెలియజేసెను. అప్పుడు గుణాబాయి ఆనందమును పట్టజాలక హరిని భజించుచు నృత్యము చేయుచుండెను. ఆ మరునాడు దామాజీ భీమానదికేగి స్నానముచేయుచుండఁగా ఒక ముత్యపుచిప్ప ప్రవాహమున కొట్టుకొనివచ్చి

దామాజీ యెదుటపడెను. అతఁడు వెంటనే దానిని దీసి చూడఁగా చిన్న శిశువు కనఁబడెను. అతఁడు ఆ శిశువును చూచుచుండఁగనే పెరుగుచుండెను. అతఁడు వెంటనే గృహమునకుఁ బరుగిడి కుమారుని గుణాబాయి కొసంగి జరిగిన సంగతిని వినిపించెను. అంతలో ఆ శిశువు యేఁడ్చుటకు ప్రారంభించెను. అప్పుడు దామాజి యింట నోఁట్లోఁ బోయమువులుకూడ లేవే యని చింతింప గుణాబాయి ''నాథా! ఇదేమి యాశ్చర్యము నాపాలిండ్లు క్షీరముతో నిండియున్నవి. ఇఁక భయమేల,'' అని స్తన్యపానము చేయింప శిశువు నవ్వుచుండెను. అది యంతయు ఈశ్వరుని మహిమయని వారిద్దరును బాలుని ముద్దిడుకొని యానందించుచు ఒక శుభదినమున దాశిశువు నకు 'నామదేవుఁడు' అను పేరిడుకొనిరి.

ఆ బాలుఁడు దినదిన ప్రవర్థమానుఁడై పలుకు నేర్చి నప్పటినుండియే ''హరీ! రామా! కృష్ణా'' యని హరినామ స్మరణ చేయనాఁగెను. అందుకు గుణాబాయి దామాజీలు ఆశ్చర్యచకితులై ఆ బాలునిగురించి పండరినాథుఁడు చెప్పిన సంగతులనెల్ల మరచి వానిని తమ నిజపుత్రుఁడను భావము తోడనే పెంచుచుండిరి. నామదేవుఁడు మైదేండ్లి బాలుఁడై సదా హరిభజన జేయుచుండెను. అతఁడు తండ్రివెంట ప్రతి దినము దేవుని గుడికేఁ తండ్రి నైవేద్యమిడివచ్చుట చూచుచుండెను. ఒకనాడు దామాజీ పొరుగూరికి వెళ్ళుచు భార్యను చూచి ''నేఁడు నామదేవుని గుడికివెళ్ళి హరికి మహానైవేద్యమును నివేదించి రమ్మను''మని చెప్పిపోయెను. భర్తయాజ్ఞ ననుసరించి మహానైవేద్యమును సిద్ధముచేసి నామదేవునికిచ్చి పండరినాథునికి సమర్పించి రమ్మని పంపెను.

నామదేవుడు నైవేద్యమును గొని యాలయమును జేరి పాత్రమును దేవుని ముండిది ''హరీ! శ్రీకృష్ణా! పాండురంగా! మహానైవేద్యమును స్వీకరింపు'' మని ప్రార్థించెను. కాని దేవుడు నైవేద్యమును ముట్టలేదు. అతడు మరల ''దేవా! నాతప్పేమి, నైవేద్యమును మీరు గ్రహింపనిచో నాతల్లి నన్ను దండించును. నాకు దెబ్బలుపడకుండ కాపాడుము'' అని బహువిధముల వేడుకొనెను. అప్పటికిని భగవంతుడు అన్నమును తాకకుండెను. అప్పటికి నామదేవునకు పట్టరాని దుఃఖము వచ్చెను. కన్నుల నీరు కార్చుచు ''పాండురంగా! నేనేమి తప్పు చేసితిని. ఈయన్నము నేల భుజింపవు. నాకు ఆకలి యగుచున్నది. నీవు భుజింపనిచో నేనును భుజింపను'' అని కూర్చుండి దుఃఖించుచుండెను. అప్పటికి పాండురంగని మనసు కరిగెను. ఇక యాలస్యము చేసిన నామదేవుడు శాపపడునని, దివ్యమంగళ విగ్రహుడై నామదేవుని బుజ్జగించి, యేష్వవలదని అతడు తెచ్చిన మహానైవేద్యమును భుజించి యింటికి పొమ్మనెను

నామదేవుడు యిలుచేరగనే తల్లి నైవేద్యమేమైనదని ప్రశ్నించెను. అందు కతడు దేవునికి నివేదించితిని కదా, దానిని దేవుని ముందడిగి తినుమంటిని చాలసేపు బతిమాలగా అన్నమునంతయు దేవుడే తినెనని ఇపుడు అన్నమెక్కడయని యనిన నేనెక్కడ చెప్పుదునని అందు కామె నిజమును చెప్పమనెను. ఆ బాలుడు సత్యమునే చెప్పుచుంటినని నెను. అంతలో పొరుగూరికేగిన దామాజి వచ్చెను. ఆ సంగతులన్నియు విని సంతసించి ''నాయనా! నీపు నీతోగూడ నేను వచ్చెదను, అన్నమును దేవునికి నివేదింపుము'' మనెను.

నామదేవుఁ డందులకు సమ్మతించెను. మరునాఁడు యెప్పటివలెనే గుణాభాయి మహానై వేద్యమును సిద్ధము చేసెను. దానిని నామదేవుడు తీసుకొని ముందు పోవుచుండెను దామాజీకూడ అతని వెనుకనే పోయెను. ఇరువురును యాల యమును ప్రవేశించిరి. దామాజీ ప్రక్కన యెవరికి కనబడ కుండ నిలిచి చూచుచుండెను. నామదేవుఁడు నైవేద్యమును స్వామి యెదుట పెట్టి భుజింపుమని వేడుకొనెను. పండరి నాథుఁడు పలుక లేదు. తండ్రి దినదినము నన్నిట్లు పరీక్షించుట న్యాయమా రమ్ము, భోజనముచేసి నన్నింటికిఁ బంపుము, ఆఁకలి యగుచున్నది. నీవు భుజించువరకు నేనీ నైవేద్యమును విడచి వెనుకకుఁ బోఁజాలను. నీవు భుజింపకున్నచో నేనును భోజనమును మానెదను అని ప్రార్థించుచుండెను. అపుడు ''నాయనా! నీయందు నాకు కోపము లేదు. నీ దండ్రికి నేను దర్శన మీయఁదలపఁ లేదు. అతనిని పొమ్మనుము, నీకు దర్శన మిచ్చి భుజింతు'' నని. అందుకు నామదేవుఁడు లోక జనకా! మేము నీ బిడ్డలము కదా. నీ బిడ్డలలో ఒకరికి దర్శన మిచ్చి మరియొకరికి దర్శన మీయననుట భాగున్నదా, ఇంతటి పక్షపాత బుద్ధి నీకెటుల జనించెను. నాతో పలుమారు చెప్పించుకొనక మాయందు కనికరించి అన్నమును తినిపొమ్ము అని మరల వేడుకొనఁగా పండరినాథుఁడు విధిలేక దామాజీ నామదేవులకు దర్శనమిచ్చి భుజించి తిరోహితుఁడయ్యెను. దామాజీ కుమారుని యనుగ్రహమున శ్రీహరి దర్శనము లభించెనని సంతోషముతోఁ బుత్రుని గ్రుచ్చి కౌగలించుకొని ముద్దాడి ''నాయనా! నీవు ధన్యుఁడవు. నీ వలన మా వంశము పావనమయ్యెను అని యెత్తుకొని నిజగృహమునకుఁ జని ఆల

యమున జరిగినసంగతులను గుణాబాయికి వినిపించెను. ఆమె ఆశ్చర్యపడి నామదేవుడు మనలం మించిన భక్తశిఖామణి యయ్యెను. ఇంక మనకుం గావలసినదేమియు లేదు. మన వంశము పరమపావనమయ్యెను. ఇతనితోంగలిసిప్రతిదినము హరి సంకీర్తన మొనరించుచు మనజన్మము సార్థకమనిపించు కొందము అని పలువిధముల నామదేవుని కొనియాడి భక్తి పరవశయై నృత్యము చేయందొడంగెను.

ఆనలం గొన్నిసంవత్సరములకు నామదేవునకుం బెండ్లి యీడువచ్చెను. అపుడు దామాజీ రాధాబాయి యను చక్కని కన్యకను విచారించి తెచ్చి పెండ్లిచేసెను. అంత గొన్నాళ్ళకు రాధాబాయి చక్కని పుత్రునిగనెను. ఆశిశువు నామకరణమునకు రమ్మని దామాజీ పాండురంగని ఆహ్వానించి వచ్చెను. పాండురంగడు ముహూర్తసమయమునకు తగిన బహూమతులతోవచ్చి శిశువు నాశీర్వదించి పోయెను. ఆశిశువునకుం బాండురంగనిచే నారాయణుడని నామకరణ మొనరింపబడెను. అంతలో దామాజీ గుణాబాయి వృద్ధులైరి. సంసారభారమంతయు నామదేవుడే నిర్వహింపవలసి యుండెను. అతడు నిరంతర దైవధ్యానములో నిమగ్నుడై నందున తిండిగింజలు కఱువై వారు పస్తుపడవలసి వచ్చెను. ఒకప్రక్క వృద్ధులగు తలిదండ్రులును, ఒకప్రక్క భార్యయు మఱియొకప్రక్క కుమారుడును అన్నమో రామచంద్రా యని విలపించుచుండ నామదేవుడు విసలేక పాండురంగని కడకేగి "తండ్రీ! నాకీ సంసారసాగరము నేలకల్పించితివి. ఈసంసార మసారము. ఇందునలన నాధ్యానము చెడిపోవు

చున్నది. నన్నీ బాధలనుండి కాపాడుము. లేకున్న నన్ను నీలోజేర్చుకొనుము'' అని దుంఖించుచుఁ బ్రార్థించెను.

అపుడు పండరినాథుడు ''వత్సా! భయపడకుము. నేను వచ్చువఱకు ఇందేయుండుమని తానొకవర్తకుని వేషమున ఒకయెద్దు మోయువంతధనమును తీసికొని దామాజీయింటి కేగి రాధాబాయిచూచి ''అమ్మా! నాను నేఁ వ్యాపారి నామిత్రుడు అతనికి సహాయపడవచ్చితిని ఈమూటను అతనికిచ్చి నీమిత్రుడు యిచ్చిపోయె''నని చెప్పుమని తాను దెచ్చిన గోతముధనమును ఆమె కొసగిపోయెను.

అంతలో ఇంటిలో బియ్యములేనందున గుణాబాయి భిక్షమెత్తి కొంతిధాన్యమును తీసుకొనివచ్చుచుండెను అంతలో నామదేవుడును వచ్చెను. ఇరువురును యింటిలోనికేగునప్పటికి రాధాబాయి పంచభక్ష్య పరమాన్నములఁజేసి కనిపెట్టుకొనియుండెను. అదిచూచి నామదేవుఁడు విషయములఁ దెలికొని అది పాండురంగని పనియని, ఆధనము నంతయు బీదలకు పంచిపెట్టి తాను పూర్వపుస్థితికి వచ్చెను.

అంత కొన్నిదినములకు మహాభక్తశిఖామణియగు జ్ఞానదేవుఁడు పర్యటన మొనరించుచు పండరి పురమునకు వచ్చి నామదేవుని దర్శింపఁ గుతూహలముతో నతనియింటికి వెళ్ళెను. అతనిని నాదుదేవుఁడు భక్తితో సత్కరించి ''తమరాకవలన నాగృహము పావనమాయెను. నేను ధన్యుఁడను'' అని పాదములమీఁద వ్రాలెను. అతని భక్తివినయములకు ఆనందించి జ్ఞానదేవుఁడు ''నాయనా! నీముందు నావంటి భక్తులు లెక్కలోకిరారు. నీవు శ్రీహరిని స్వాధీనమొనరించుకొని యుండుటచే రమారమణుఁడు మమ్ము ముందటివలె నాద

రించుట లేదు మాబోటిభాగవతులు నిన్నుజూచి నేర్చుకొన వలసిన విషయము లనేకములున్న''వని పలువిధముల నుతిం చెను. అదియుగాక నామదేవుని తనవెంట దీర్థ యాత్రల జేయ రాగోరెను. అందుకు నామదేవుడు ''స్వామీ! నేను జన్మించినదాదిగా పాండురంగని వదలి యొకదినమైనను వేరు గ్రామములకైనాని యాత్రలకుగాని పోయినది లేదు. అట్టిచో నామదేవుని వదలి మీవెంట వచ్చుకొట్లా యని దిగులు జనించినది ఏమిచేయుదు'' నవెను.

అపుడు జ్ఞానదేవుని నామదేవుని కరమునుబట్టి పండరి నాథు యాలయమునకు బిలిచికొనిపోయి అతని యెదుట నిలిచి ''తండ్రీ! నామదేవునితో జేరితీర్థయాత్రలజేయ తలంపు జనించినది. అతనికి నిన్నువిడచి రావలెనన్న కష్టముగ నున్నది కనుక నాయందు దయయుంచి నామదేవుని నావెంట బంపుము'' అని ప్రార్థించెను. అందుకు పండిరి నాథుడు సాభిప్రాయముగా నవ్వి ''జ్ఞానదేవా నామదేవుని విడచి నేనుండజాలను. నీకోరిక్కయు కాదనజాలకున్నాను అతనిని విడిచిన ఒకదినము నాకొక యుగముగానుండును. నీవు భక్తిలో అతనిని మించినవాడవయ్యు అతనితో మైత్రి సంపా దించుటకే నన్ను యిటులకోరుచుంటివి. ఇది నీయాజ్ఞ కాని ప్రార్థనముకాదు నీయాజ్ఞప్రకారమునామదేవుని పంపెదను. త్వరగా తీర్థయాత్రలను ముగించుకొని రావలెను'' అనినామ దేవునిచూచి''నామదేవా! నీవుజ్ఞానదేవునివెంట ప్రయాణమై పొమ్ము'' అనెను. అందుకు నామదేవుడు సమ్మతించి పండరి నాథుని వదలలేక వదలి జ్ఞానదేవునివెంట బయలు దేరెను.

పాండురంగడుకూడ నామదేవుని వదలలేకవదలెను. ఇరువురును పండరిపురమును వదలిపోయిరి.

ఆరీతి పాండురంగనితో సెలవుతీసికొని జ్ఞానదేవనామదేవులు దారిసాగించుచుండిరి. నామదేవుడు పలుమారుతిరిగి చూచుచు ప్రయాణము సాగించుచుండ జ్ఞానదేవుడు గమనించి ''నామదేవా! ఏల ఆరీతి తిరిగిచూచెదవు, నీవు పాండురంగడు దూరమగుచుండెనని పరితపించుచున్నావు. పాండురంగడుకూడ నీవుదూరమగుచుంటివని భాధపడుచున్నాడు. నాయనా! నీశక్తియపారము, పాండురంగని నియధీన మెట్లు చేసికొనగలిగితివో చెప్పుము అని ప్రార్థించెను. అందుకు నామదేవుడు జ్ఞానదేవుని పాదములకు నమస్కరించి ''దేవా! మీభక్తిముందు నాభక్తి సూర్యునిముందు కాగడావంటిది. అన్నియుదెలిసిన మీరు నన్నిట్లు బాధించుట భాగలేదు. సర్వజ్ఞులగు మీయెదుట నేను మాటలాడజాలను. నాయందు మూఢభక్తితప్ప వేరులేదు. నాదేహము పాండురంగనిది అతని దేహమును అతనికే సమర్పించితిని అంతకంటె వేరులేదనెను. ఆరీతి మాటాడుచుగొన్నిదినములకు ఢిల్లీనిచేరిరి.

ఢిల్లీలోనిజనులు నామదేవుని మహిమలను పొగడుచుండ పాదుషా అతనిని పరీక్షింపగోరి ఒకచచ్చిన ఆవును తెప్పించి బ్రదికింపుమనియు, అట్లుబ్రతికింపనిచో దొంగభక్తునిగా భావించి నన్ను దండింతుననియనెను. అందుకు నామదేవుడు సరి నాలుగుదినములలో బ్రదికించెదను పొమ్మనెను. పాదుషా కొందతోటులను కావలియుంచి పోయెను. నామదేవుడు పండరినాథుని ప్రార్థించెను కాని అతడు రాలేదు, మూడుదినములు ప్రార్థించెను కాని ప్రయోజనము లేక

పోయెను. అపుడతడు ''పాండురంగా! నేనుదూరమై పోతినని నిర్దయ వహించినటులున్నది. అందులకే నేను నిన్ను వదలి పోనంటిని నీవేపొమ్మని చెప్పి యిపుడు ప్రార్థించిన రాకుండుటకు కారణమేమని నాలుగవదినము ప్రార్థించగా వెంటనే పండరివిభుడు సాక్షాత్కరించి ''నాయనా! నీవు ఆవును బ్రతికించుటకు నాలుగుదినములు వ్యవధికోరితివి. అందువలన నాలుగుదినములు రాజాలకపోతిని. నిన్ను ఆదినమే బ్రతికింతు నని పాదుషాతో జెప్పియుండిన ఆదినమే నచ్చియుందును.'' అని ఆవును బ్రతికించి తిరోహితుడయ్యెను. అదిచూచి రాజభటులు పాదుషా కెఱింగించిరి. అపుడు పాదుషావచ్చి నామదేవుని పాదములపైబ్రాలి క్షమాపణగోరి అతని శిష్యుడై పోయెను.

ఆవల నామదేవజ్ఞానదేవులు ప్రయాగ, అయోధ్య, ద్వారక, బృందావనముల దర్శించి మధుర కేగుచుండదారిలో దప్పిగొనిరి. ఇరువురును నీటికై చాలవెదకిరి. నదికాని చెఱువుకాని కాన్పింపకుండెను. అటులనే కష్టముతో ప్రయాణము చేయుచుండ కొంతదూరమునం దొక చేదుడు బావికన బడెను. అందు త్రాడుకాని పాత్రకాని లేకుండెను. అపుడు జ్ఞానదేవు డే ఆధారములేకయే బావిలోదిగి నీరుత్రాగి వచ్చెను. అపుడు నామదేవుడు బావిగట్టనగూర్చుండి పాండురంగని ప్రార్థింపగా బావియడుగున యుండిన నీరు పొంగిప్రవహించెను. ఆ నీటిని నామదేవుడు తనివితీరగ్రోలెను. అది చూచి జ్ఞానదేవుడు అబ్బురపడి నామదేవుని భక్తికి సంతసించెను.

ఆచ్చటినుండి దినమొక దివ్యస్థలమువంతున హరి ద్వారము, హిమాచలము, గయ, జగన్నాథము, వేంకటా చలము మున్నగు దివ్యస్థలంబులదర్శించి నాగనాథపురమును జేరిరి అచ్చట నాగనాథుని గర్భాలయమునుజొచ్చి దేవుని ప్రార్థించి సంకీర్తనము జేయుచుండ జను లాసంకీర్తనము వినుచు ఆనందముతో గుంపులుచేరిరి. జనులు క్రిక్కి-రిసియుం డుటచే అర్చకులు లోపలికేగుటకు సాధ్యముకాకపోయెను. అపుడు అర్చకులుకోపముతో జ్ఞానదేవనామదేవులను గద్దించి గుడివెనుక కేగి యీయిష్టమువచ్చినట్లుఁ చేసికొనుడని పంపిరి అపుడు వారిద్దరును ఆలయపు వెనుకభాగమున నిలిచి సంకీ ర్తన ప్రారంభించిరి ఆసంకీర్తన వినుటకు నాగనాథుడు ఆల యముతోఁగూడ వారి కభిముఖముగ తిరిగి సంకీర్తన నాల కించుచుండ ఆకసమునుండి జండాలతో లక్షలకొలది 'దివ్య పురుషులుకూడ సంకీర్తన నాలకించి పుష్పవర్ష మును గురి పించిరి. ఆవిచిత్రమునుగాంచి సకలజనులు నామదేవుని మహి మచే నట్లయ్యెనని నుతింపసాగిరి. జ్ఞానదేవుఁడు నామదేవుని కౌగలించుకొని మిగులఁ గొనియాడెను. జ్ఞానదేవుఁడు నామ దేవుఁడు మఱికొన్నిదినములు అచ్చటనిలిచి నాగనాథుని సేవించి ఆతని సెలవుపొంది మఱల ప్రయాణముజేసి పండరి పురమునకుఁ బ్రయాణమైరి. నామదేవుఁడు పండరిపురము సమీపించుచుండ లోలోపల మిక్కి-లి సంపసించుచుండెను. జ్ఞానదేవుఁడు నామదేవుని పల్క-రింపక అతనివెంటనె పోవు చుండెను. పండరిపుర పుఆలయగోపురముక నంబడగనె నామ దేవుఁడు నృత్యముచేయ మొదలిడెను.

నామదేవ జ్ఞానదేవులు పండరినిజేరి చంద్రభాగానది యందు స్నానముచేసిరి. నామదేవుడు భక్తి పరవశుడై పరుగెత్తివిరోబా ఆలయమునుజేరి పాండురంగనిఁ జేరుచుండ పాండురంగడు దివ్యమంగళ విగ్రహరూపమునవచ్చి నామదేవునిగ్రుచ్చి కౌగిటఁజేర్చి ''నాయనా! ఎన్నిదినములకువచ్చితివి. నీవు ఇచ్చటలేనందుననాకుదినమొక యుగముగనుండె'' నని జ్ఞానదేవునిచూచి ''వత్సా! తీర్థయాత్రలజేసి వచ్చితివి కదా. మీరిద్దరును ధన్యులైతిరి. నామదేవా తీర్థయాత్రాఫలములభించుటకు ఉద్యాపనము సేయవలయును, కనుకపండరీపురమునందలి భక్తులను, బ్రాహ్మణులను, బీదలను సమారాధనకు పిలిచి రమ్మని తానుగూడ బ్రాహ్మణ రూపమున వారివెంటఁజనెను.

నియమితదినమున లక్షలకొలఁది భక్తులు సంతర్పణకు వచ్చి కూర్చుండిరి. అపుడు పండరీనాయకుఁడు కల్పతరువును కామధేనువును స్మరించెను. ఆతక్షణమె సర్వపదార్థములును సిద్ధమయ్యెను. రుక్మిణి సత్యలు నడ్డించిరి. అపుడు అందఱును భోజనముచేసి సంతృప్తిఁబొందిరి. అపుడు కొందఱు బ్రాహ్మణులు ఔరా! ఈనామదేవుఁడు పండరినాథునిజేరి బ్రాహ్మణులను బ్రాహ్మణేతరులను కలిపి భుజంచునట్లుచేసెను. మేమతెలియక భుజించితిమి. ఇపుడు అందఱును ప్రాయశ్చిత్తము చేయించుకొనకతప్పదనిరి. అపుడు బ్రాహ్మణవేషముననున్న పాండురంగఁడు మూర్ఖులతో వాదము కూడదని అందఱితో గలిసి తానుకూడ బ్రాహ్మణులతోఁ బ్రాహశ్చిత్తము చేయించుకొనెను.

ఒకానొకదినము గోరాకుంభారు నామదేవ, జ్ఞాన దేవాది మహాభక్తుల తనయింటికి భోజనమునకు రమ్మనగా అందఱును వెళ్ళి కూర్చుండియుండిరి. అపుడు జ్ఞానదేవుడు గోరాకుంభారును రమ్మని నీవు కుంభకారుడవు. కుండలలో మంచిచెడ్డల కెల్చునట్లు భక్తులలోఁగూడ ఉత్తమాధమ భేదముల నెఱుంగుమనెను. అందుకు గోరాకుంభారు సమ్మతింపలేదు. జ్ఞానదేవుడు తప్ప మంచిచెడ్డల నిర్ణయించి తీర వలెనని పట్టుపట్టుటచే గోరాకుంభారు కుండలఁగొట్టిచూచునట్లు భక్తుల తలపై వ్రేళ్ళలో మొట్టుచూఁబోయి కడకు నామదేవుడు మాత్రమే ఓటికుండ యనఁగా విని సిగ్గుచే నామదేవుడు పండరినాథుని ఆలయమునకుఁ బరుగిడెను.

నామదేవుడు కన్నుల నీరుగార్చుచు పాండురంగనిఁ జేరుచుండ రంగఁడు ''వత్సా! దుఃఖింపవలదు జ్ఞానదేవాదులు నిన్ను ప్రపూర్ణభక్తునిఁ జేయనెంచి యిటులఁ గావించిరి కాని నిన్ను అవమానించుటకుకాదు. నీవు ఇంతవఱకు మంచి ఆచార్యునివలన యుపదేశమును పొందుటకు లోపముగా నున్నది. నీవు వెంటనే సద్గురు నాశ్రయించి అతని యుపదేశమును పొందు''మనిచెప్పెను. అందుకు నామదేవుడు నాకు తగిన యాచార్యుని నీవే నిరూపింపు మన పండరినాథుడు 'విశోభాకేశుడు' నీకు తగినగురువు అచటికేగుమనెను.

నామదేవుడు విశోభాకేశుడు నాగనాథుని యాలయము నందుండెనని విని పోయిచూడగా అతఁడునాగనాథలింగముపై తన పాదములనిడి నిద్రించుచుండెను. అది చూచి నామదేవుడుఁ యిట్టివాఁడా నాకు ఉపదేశము చేయు

నది అని కోపపడి, మరల శాంతమువహించి నిలిచియుండెను అంతలో విఠోబాలేచి నామదేవుని చూచెను అపుడు నామదేవుడు ''అయ్యా! నాగనాథుని శిరమున పాదములనిడి నిద్రించితివే ఇట్టికార్య మేపాపియు సోసర్పఁడుకదా'' యనెను. అందుకు విఠోబాకేశుఁడు ''నాయనా! నాపాదము లిమ్మట కింతకంటె మంచిచోటు లభించలేదు తగినస్థలమును చూపు''మనెను. అందుకు నామదేవుఁడు యింత విశాలమగు భూమి నీకన్నులకుఁ గనఁబడలేదా యనెను అందుకు కతఁడు ''నాయనా! బ్రహ్మ విష్ణు మహేశ్వరులు లేనిస్థలము లేదు, సూది మొనమోపుటకు వీలుకాకుండ భూమండలమును వారాక్రమించి యున్నారు. అపుడు మనకాళ్ళను ఎచ్చట పెట్టినను వారుందురు, కనుక నేను లింగముపై కాళ్ళనిడి నిద్రించితిని.'' అనుచుండ నామదేవుఁడు అతనికి నమస్కారముచేసి ''ఏప్రభావము నెఱుంగక మాటాడితిని నన్ను పండరినాథుఁడు జ్ఞానోపసిద్ధి బడయు నిమిత్తము పంపెను.'' అని చెప్పఁగా అన్నియుఁ దెలిసిన విఠోబాకేశుఁడు నవ్వుచు ''నాయనా! రమ్ము నీకోర్కె నెఱవేర్తు'' నని జ్ఞానోపదేశ మొనరించెను.

అప్పటినుండి నామదేవుఁడు తన్నావరించి యుండిన చీఁకటితెర తొలఁగుటచే సచరాచర జీవాంచిత బ్రహ్మాండ మంతయు పాండురంగని క్రీడాస్థలమనిభావించి, పండరికేగక హరిని ధ్యానించుచుండెను. అపుడు పండరినాథుఁడతనికడకు వచ్చి పండరిపురమును నన్నును మఱచితివనెను. అపుడు నామదేవుఁడు తండ్రీ! నేను మరువలేదు నేనెక్కడ చూచిన అక్కడ నీరూపముకనబడుచుండ నేనచ్చటి కేల రావలయు

నను. పాండురంగడుసంతసించి అతనినిపరీక్షింపదలచెను నామదేవుడు కొందఱి భక్తులతోఁజేరి భుజించుచుండ ఒక కుక్కవచ్చి అపదార్థమున మూతిపెట్టెను. ఆభక్తులందఱు కుక్కముట్టినదానిని తినరాదనికుక్కనుకొట్టిరి. అదిపరుగెత్తి మఱలవచ్చి నామదేవుని చేతియందలి రొట్టెను కొఱికి తినుచుండెను. అపుడు నామదేవుడు కుక్కను దువ్వుచు ఆరొట్టెను ముక్కలొనరించి నేతిలోను చక్కెరలోను అద్ది దానికి తినిపించుచుండెను. ఆకుక్క రొట్టెనుతిని అందరు చూచుచుండగనె శ్రీకృష్ణునిరూపమున తిరోహితుఁడయ్యెను.

ఒక యేకాదశిదినమున పాండురంగడే నామదేవుని తనసన్నిధిని భుజింపుమనెను. అందుకతఁడు యేకాదశినాఁడు భుజించుటతప్పు వలదనెను. అపుడు రంగడు బదులుచెప్పక తినుమనఁగా తినిపోయెను. అంతట మఱియొక ఏకాదశి వచ్చెను. ఆదినమున విఠోబా వృద్ధబ్రహ్మణునివలె నచ్చి నామదేవుని అన్న మడిగెను అందుకాతఁడు ''ఈదినము యేకాదశి, అన్నము లేదు. ఫలములనిత్తును'' తినుమనెను. అందుకు బ్రాహ్మణుఁడు తనకు అన్నమే కావలెనని పట్టు పట్టెను, నామదేవుడు పలుకనందున వృద్ధుడు ''ఆకలి ఆకలి'' అనిపడి మరణించెను. అపుడు జను లాతఁ శవమును దహింప గొనిపోయి చితిని సిద్ధపరచి అపుడు నామదేవుఁడు అతని మరణమునకు తానే కారణమని ఆచితిప్రక్కన మఱియొక చితిని నిర్మించుకొని దానిఁపైఁబరుండి నిప్పుపెట్టుమనెను.

అంతలో ఆ సంగతి యింటియందుండిన అతనిభార్య యగు రాధాబాయికి తెలిసెను. ఆమె వెంటనే పరుగిడివచ్చి భర్తప్రక్కన చితిపైబరుండెను. అంతట అగ్నిసంస్కారము జరిగి చితులు భగభగ మండుచుండ వృద్ధబ్రాహ్మణుడు పాండురంగడయి నామదేవుని అతనిభార్యను అగ్నినుండి బయటికితెచ్చి "నాయనా! మీవంటి భక్తులు లేరు మీకు శుభమగుగాక" అని తిరోహితుడాయెను. ఆరీతి భార్యా భర్తలు సదా హరిని ధ్యానించుచు లోకమునుద్ధరించి అవసాన కాలమున శ్రీహరి సాయుజ్యమును బడసిరి.

15. భక్తజయదేవుఁడు

సర్వేశ్వరునకు తాను సృష్టించిన ప్రాణులందరును సమానులేయను సంగతి మరువరాదు. భగవంతునకు ఉచ్చనీచయను భేదము లేదు. సర్వవర్ణములవారిని తన బిడ్డలవలెఁ గాపాడుచుండును. అతఁడు తన భక్తులను అన్నిజాతులలో జన్మింపఁ జేయుచుండును. భగవంతునకు మతకులభేదము లుండవు.

భరతఖండమున యనేక పవిత్ర తీర్థంబులును, నదీనదంబులును, యాత్రాస్థలంబులును గలవు. అందు జగన్నాథమునకు పరిసర గ్రామములలోఁ దిందుబిల్వము అను గ్రామంబు వెలయుచుండెను.

దిందుబిల్వ గ్రామమంత పెద్దది కాకపోయినను చతుర్వర్ణములవారి కాటపట్టై యుండెను. ఆ నాలుగు జాతుల వారును తమ ధర్మముల ననుసరించి కాలమును గడుపుచుండిరి. అందలి బ్రాహ్మణ కుటుంబములలో నొక బీద దంపతుల గృహంబు వెలసెడిది.

ఆ బ్రాహ్మణ దంపతులు బీదవారైనను తమ శక్తి కొలఁది యతిథుల సత్కరించెడివారు. దేవతార్చన సలుపక భుజించెడివారు కారు. అట్టివారి కేలకో సంతానప్రాప్తి లేదుండెను. పాపము సంతానప్రాప్తికై యాదంపతులుఁ దీర్థయాత్రల నొనరించిరి. పుణ్యతీర్థంబులఁ గ్రుంకిరి. అనేక సాధు

పుంగవుల సేవించిరి. కడకు వృద్ధాప్యము వచ్చినను సంతానము కలుగక పోయెను.

అంతట వారు తమకిక సంతానప్రాప్తి లేదని నిరుత్సాహపడి చింతించుచుండ నా యిల్లాలికి గర్భచిహ్నములు పొడచూపెను. అపుడు వారు పట్టరాని సంతోషముతో గుణవంతుఁడగు పుత్రునిఁ బ్రసాదింపుమని సదా భగవంతుని ధ్యానించుచుండిరి. ఆరీతి నవమాసములు గడిచెను. పదవమాసంబున వారి కొక మగశిశువు జన్మించెను జన్మతారను బట్టి జ్యోతిష్కులు ఆ బాలుఁడు మంచి కీర్తివంతుఁడగునని చెప్పిరి లేక లేక పుట్టిన యా శిశువునకుఁ దలితండ్రులు 'జయదేవుఁడు' అని నామకరణ మొనరించిరి.

ఆ దంపతులు లేక లేక జన్మించిన జయదేవు నతి గారాబముతోఁ బెంచుచుండిరి. ఆ బాలుఁడు అల్లారుముద్దుగా బెరుగుచు బంగవర్షముల వాఁడాయెను. అయిదవ సంవత్సరమున బాలుని కక్షరాభ్యాస మొనరింపవలెననియు యా విప్రుని బంధుమిత్రాదులు చెప్పిరి. అందు కా బ్రాహ్మణుఁడు ముద్దుల గుడిపించు తనపట్టిని బడికిఁ బంపిన చో యలసిపోవునని పాఠశాలకుఁ బంపుట మానెను అందుకు ఇరుగు పొరుగు వారు బడికిఁ బంపకపోయినను యింటనైన జదివింపుమనిరి. అన్యాయముగ జయదేవుని విద్యావిహీనుని జేయవలదని చెప్పిరి. అందుకు జయదేవుని తండ్రి యప్పటినుండి చదువు ప్రారంభించిన యర్భకుఁ డలసిపోవునని వాదించెను. ఆరీతి జయదేవుఁడు విద్యాభ్యాసమునున దొరుంగక పెరిగి యెనిమిదేండ్ల ప్రాయము వాఁడయ్యెను.

పూర్వము బ్రాహ్మణులు తమ కుమారులకు ఎనిమిదవ యేట ఉపనయన మొనరించి బ్రహ్మోపదేశ మొనరించెడి వారు. ఆ యాచారము ననుసరించి జయదేవునకు విద్యాభ్యాస మొనరింపక యే ఉపనయనము గావించిరి. జయదేవుఁడు సదా తోడి బాలురతో దనకాలమును యాటపాటలలో గడుపుచు దినదిన ప్రవర్ధమానుఁడయి బ్రాహ్మణ తేజస్సుతో నొప్పి యుండెను. అతఁడు పెద్దవాఁడగు కొలఁది తోడిబాలురు చదువుకొనుచుండ తాను మాత్రము చదువక గాలమును వృథా గడుపుచుండుట సరికాదని గ్రహించెను

జయదేవుఁడు తన స్నేహితులందరు బడికేగి చదువు చుండ తనను మాత్రము జననీజనకులు పాఠశాలకుఁ బంప కుండుటకుఁ గారణమేమియని యోజింపసాగెను. బ్రాహ్మణ వంశమున జన్మించిన నేను చదువుకొనని చో బ్రయోజన మేమి. అందరు నన్ను పశువుతో సమానముగఁ జూతురు కదా. తల్లిదండ్రులు నన్ను బడికిఁ బంపకపోయిరఁ బంపక పోదురుగాక. నేను తోడిబాలుర ప్రక్కనఁ దిరుగుచు గురువు చెప్పెడి చదువులను వినుచు విద్య నార్జింపటకుఁ బ్రయత్న మొనరించెదను. నాకుఁ బ్రాప్తముండినచో విద్య తనంతకుఁ దానె రాకపోదు అని తలఁచెను.

అంతట జయదేవుడు తండ్రి విద్యాభ్యాసమునకు దోడు పడక పోయిననుఁ దానే తోడి విద్యార్థుల ననుసరించి తీరిక సమయములం దేగి యే స్వల్పకాలమో విద్యల నార్జింప దొడ గెను. భగవదనుగ్రహ ప్రభావమువలనఁ గాబోలు యా బాలుఁడు ఆలస్యముగఁ జదువఁ బ్రారంభించినను, ఉపాధ్యా యులు సహాయ మొనరింపకున్నను, బడియందు కాక ఆట

లలో సహాచరులైన మిత్రులుఁ బదుపుచుండ విని చదువుల వారితో సమానదశకు వచ్చుటయే కాక తదుపరి స్వయం కృషివలన వారిని మించి సకలవిద్యల నేర్చి గొప్ప పండితుఁ డనిపించుకొనెను.

ఆ యూరిలోని విప్రులందరును యే యుపదేశికుని సహాయము లేక సమస్తవిద్యల నభ్యసించి మేటిపండితులైన యా జయదేవుని గాంచి ఆతఁడు సామాన్య బాలుఁడు కాడ నియు, భగవంతుని యనుగ్రహమున జన్మించిన వాఁడనియు గొనియాడ మొదలిడిరి. జయదేవుఁడు సకలవిద్యాపారం గతుఁడై వేదవేదాంగముల రహస్యములఁ దెలిసికొని హరి సేవయే తరుణోపాయమని గ్రహించి సదా భగవద్భక్తుఁడై హరినామస్మరణఁ జేయుచు గీతాగోవిందమును రచించెను.

ఆ గీతాగోవిందమునందలి శ్రీకృష్ణ తత్వమును బోధించు కీర్తనలు సకలజనులకు వినుట కింపుగను, భక్తి మార్గమును సులభముగఁ జూపునవియు నగుటచేఁ ద్వరలో వాని ప్రభావంబు నలుదిశలఁ బ్రాకి భక్తులందరును జయదేవునిఁ బ్రేమించి అతని కీర్తనలఁ బాడుచుఁ గీర్తింపఁ దొడంగిరి. అతఁడు పరమభాగవతోత్తముఁ డనఁబరిగెను.

ఆ కాలమున జగన్నాథమును స్వాతికుఁడను భూపాలుఁడు పాలించుచుండెను. అతఁడును వైష్ణవభక్తుఁడను పేరుఁ గాంచి యుండెను. అతనిఁగూడఁ గొందరు భక్తులాశ్రయించి రాజు మన్ననలకుఁ బ్రాతులై యుండిరి. కాని జయదేవుని భగవద్భక్తి యెదుట సాత్వికరాజు భక్తి రాణింపకపోయెను. అపుడు రాజునుఁ గీర్తించు భక్తులెల్లరును జయదేవునిఁ జేరి అతని గీతా గోవిందమునందలి కీర్తనలఁ బాడుచుఁ దన్మ

యులై సదా జయదేవుని వీడక హరినామసంకీర్తన మొన రించుచుండిరి.

అపుడు సాత్వికరాజునకు జయదేవునిపై యసూయ జనించెను. అతనికంటె తాను గొప్పవాఁ డనిపించుకొన గోరెను. జయదేవుని గీతా గోవిందమునకు బోటీగా తానొక గీతా గోవిందమును రచించి ప్రజలను తనగ్రంథమునే బరింప వలెనని శాసించెను. భక్తులు మాత్రము రాజాజ్ఞను బాటిం పక జయదేవుని గీతా గోవిందమునే చదువుచుండిరి. అపుడు సాత్వికుఁడు తన గ్రంథమునే చదువవలెనని నిర్బంధింప భక్తులు రాజు నవలోకించి ''ప్రభూ! జయదేవుని గీతా గోవిం దమునకుఁ బోటీగా మీరు మరియొక గీతా గోవిందమును వ్రాయనేల. రచించితిరిపో మీ గ్రంథమునే యాదరింపవలె నని పట్టుపట్టుట ధర్మమా భక్తులెవరి గ్రంథము బాగుండిన దాని నాదరింతురే కాని విరుద్ధముగ నడువరు జయదేవుఁడు సామాన్య భక్తుఁడు కాడు, భగవంతుని ప్రేమకు బాత్రుఁడై భగవంతుని కృపచేఁ బ్రాప్తించిన పాండిత్యమువలన గీతా గోవిందమును రచించెను. రాజా! మీరు తలక్రిందుగ వేయించిన తపమాచరించినను జయదేవునివంటి భక్తులు కాఁజాలరు. మీ గీతా గోవిందము అతని గ్రంథమును బోలదు. కనుక మేము మిమ్మును మీ గీతా గోవిందమును ఆదరింపఁ జాల మని రాజునకుఁ దిరుగఁబడిరి.

అపుడు రాజు ఔరా! భక్తనరుడు జయదేవు నాదరించి నట్లును, అతని గ్రంథమును బటించునట్లు నన్నాదరింపకయు నా గ్రంథమును జదువకయు నుండిరి. రాజు దుర్మార్గులను దండించి తనకు లోఁబడునట్లుఁ జేసికొననగును గాని భక్తుల

దండింపఁబూనిన రాజ్యమున విప్లవము బయదేర వచ్చునని భీతిల్లెను. అందుల కతడు భక్తుల సమావేశపరచి జయదేవుని గ్రంథమును తన గ్రంథమును భగవంతునియెదుట నిడువ మనియు, భగవంతుఁడు యేగ్రంథమును స్వీరించిన భక్తులు దాని నాదరింపవలెననియుఁ జెప్పెను. భక్తవరులు భగవంతుఁడు తప్పక జయదేవుని గ్రంథమునెస్వీకరించునని యందులకు సమ్మతించిరి. సాత్వికుఁడు తాను జగన్నాథుని భక్తితో సేవించువాఁడై జగన్నాథుఁడు తన గ్రంథమును తప్పక స్వీకరించునని నమ్మి భక్తులుఁ జూచుచుండ నాగ్రంథములను జగన్నాథునియెదుట నిడి ముద్రవేసి, గర్భగుడితలుపులుబిగించి తాళమువేసి వెళ్ళిపోయిరి.

ఆరాత్రిగడిపి మఱునాఁడు తెల్లవాఱఁగనే రాజు భక్తులతోఁగూడ వచ్చి గర్భాలయపు తలుపులఁ దెరచి చూచిరి. ఆశ్చర్య మేమనవచ్చును. జయదేవుని గ్రంథము జగన్నాథుని పాదములపైఁ బడియుండెను. రాజు గ్రంథము పెట్టినచోటనె యుండెను. అపుడు సాత్వికుఁ డాయవమానమును భరింపఁజాలక భగవంతునియెదుట నిలఁబడి కరముల ముకుళించి ''జగన్నాథా! నీవు నిక్కపు జగన్నాథుఁడవని నమ్మి సేవించినందులకు నాకీ యవమానమును గూర్చితివి. ఇఁక నే బ్రతికియు లాభములేదు. ఇదె నాకరవాలమున నాకంఠమునుద్రెంచి నీసన్నిధినిఁ జేరెద''నని కత్తిదూసెను. అపుడు జగన్నాథుఁడు ప్రసన్నుఁడై రాజు నాశీర్వదించి ''నాయనా! సాహసింపవలదు. నీభక్తికిమెచ్చితిని జయదేవుఁడు నాభక్తుఁడె. మీరిద్దరును నాకుసమానులె అందువలన మీరు సోదరులవంటివారు కదా. నీవు జయదేవుని

సోదరునివలెఁ బ్రేమింపక ద్వేషమును వహించితివి. అందు వలన జయదేవుఁడు నీకంటెమిన్న యనిపించుకొనఁ గలిగెను. కనుక నీగ్రంథములోని యిరువదినాలుగు శ్లోకములను జయదేవుని గీతాగోవిందమునఁ జేర్చితిని. అందువలన యిద్దరి గ్రంథములను నేస్వీకరించినట్లుభావింపుము. పరుల ద్వేషింప వలదు సుమా'' యని యదృశ్యుఁడాయెను. అంతకు జయదేవ సాత్వికులు సంతసించిరి. భక్తవత్సల్యులు స్వామి యాజ్ఞ ననుసరించి యిరుపురి గ్రంథమును యాదరించుచుండిరి.

జగన్నాథమునం దొక మహాధనవంతుడగు భూసురుఁ డుండెను. అతఁడు భక్తశిఖామణియై సంతానము గలుగ నందున సంతానప్రాప్తికై జగన్నాథస్వామిని నమ్మికొలుచు చుండెను. అతనిభార్యయు భర్త ననుసరించి భగవంతుని కృపకుఁ బ్రాతురాలై యుండెను. అవలఁ గొన్నాళ్ళకు జగన్నాథుని యనుగ్రహమున వారికొక ఆడశిశువు జన్మించెను ఆబిడ్డకు వారు పద్మావతియని నామంబిడిరి. ఆబిడ్డ కడుగారాబముగఁ బెరుగుచుఁ బండ్రెండేండ్లబాలికయయ్యెను. అపుడు పద్మావతికిఁబెండ్లి జేయవలెనని తగినవరునకై వెదకుచుండిరి.

భాగ్యవంతులును సౌందర్యవంతులును నగు యువకు లెందరో పద్మావతిని వివాహమాడఁ గోరిరి. ఎవరుపచ్చినను పద్మావతి నిరాకరించి భగవంతుని యానతి యగువఱకు వివాహమాడనని పట్టుఁబట్టెను. అమెను తలిదండ్రులు బలవంతయుచేయకుండిరి. ఒకనాఁటిరాత్రి పద్మావతిస్వప్నమున జగన్నాథుఁడు కనంబడి తనయంశమున జన్మించిన జయదేవుని పరిణయమాడుమని చెప్పెను. పద్మావతి స్వప్న వృత్తాంతమును తలిదండ్రులకెఱిఁగించెను. అపుడు పద్మావతి

తలిదండ్రులు జయదేవుని తలిదండ్రులకడకేగి వారి సమ్మతి గొని జయదేవునకుఁ బద్మావతినొసంగి పెండ్లి యొనరించిరి.

అంతఁ గొన్నాళ్ళకు నానాదేశములయందు వర్తకము జేసి తనయునికి కేగెడి వర్తకుఁడు జగన్నాథమునకు వచ్చి జయదేవుని ప్రభావమునువిని యతనిని దర్శించి అతనికి శిష్యుఁడయినచొచుండ తనయూరి కేగుచు జయదేవుని తన నివాసమున కేతెంతము కొన్నిదినములుండి తన పూజల గొనవలెనని ప్రార్థించెను. ఆ వర్తకునియందలి ప్రేమచే జయదేవుఁడు మంచిదని ప్రయాణమై వర్తక శిష్యునివెంటఁ బోయెను.

ఆ వర్తకునియింట నెలదినములుండి మరల జగన్నాథమునకుఁ బోఁదలచెను. అపుడు వర్తకుఁడు జయదేవుని విడువజాలక మఱికొన్ని దినములుండఁగోరెను. కాని జయదేవుఁడుండుటకు వీలుపడదని చెప్పెను. అపు డావర్తకుఁడు గురుదక్షిణ సమర్పింపదలఁచి జయదేవుఁడు మహాభక్త శిఖామణియైనందున స్వీకరించునో లేదో యని భయపడి ఒక బండిని యేర్పాటుచేసి బండివెంట నిరువుర రక్షకుల నేర్పాటుఁ జేసి గురువర్యునకుఁ దెలియకుండ బంగరునగలను, రత్నములను పేటిక నిండుగనుంచి రహస్యముగ దానిని బండిలో నిడి గురువర్యుని భార్యకు సమర్పించి రండనెను.

ఆ రక్షకభటులు బండివెంట ప్రయాణమొనరించుచు అరణ్యమార్గమునం దేనో సాకున నడిమార్గమున జయదేవుని శకటమును వదలిపోయిరి. అపుడు జయదేవుఁ డొంటరిగ రథమును నడుపుకొనుచు వెళ్ళుచుండెను. ఆ భటులు బండియందుండిన యాభరణముల పెట్టియను దొంగలింపఁదలఁచి తిరిగి

వచ్చి జయదేవుని బండి నడ్డగించి ఆభరణముల పెట్టెను తమ స్వాధీన మొనరించుకొని కత్తులతో జయదేవుని కరచరణ ముల ఖండించి మొండెమును సమీపమందుండు కూపమునఁ బడవై చిపోయిరి. భగవంతుని కరుణకుఁ బాత్రుఁడగు జయ దేవుఁడు బావిలోఁ బడవైచినను జానక భగవన్నామమును గీర్తించుచుండెను.

ఆదినమే విఁద్యరాజ్య పాలకుఁడు వేఁటనెపమున యా యడవికివచ్చి, సైనికులతోఁగూడ గుడారములలో దిగియుం డెను. ఆ రాజు రాత్రి భోజనానంతరము గుడారమునుండి బయటికి రాగాసమీపమందు దివ్య తేజస్సుతో నొక వెలుగు కాన్పించెను. అంతలో వీనుల కింపుగూర్చు సంగీతము వినం బడ రాజు సేవకునితో నచటి కేగెను. అపుడు అందలి పాడు బావినుండి యెవరో దేవుని భజించు శబ్దము వినఁబడఁగా రాజు తన భృత్యులను బావిలోదిగిచూడఁ గోరెను. ఆ సేవ కులు వెంటనే బావిలోదిగి ''ప్రభూ! ఎవరో కరచరణములు ఖండింపఁబడిన వ్యక్తి కలఁడనగా, రాజతనిని జాగ్రతగ గట్టుఁజేర్పఁ గోరెను. సేవకులావ్యక్తిని గట్టుఁజేర్పగనే రాజు తన శిబిరమునకుఁ దీసికొనివెళ్ళి తగిన యవసరచికిత్స యొన రించి తెల్లవాఱగనే జయదేవునితో తన నగరమున కేగెను.

భూపాలుఁడు జయఁదేవునికి రాజవైద్యునితోఁ జికిత్స యొనరించుచు సపరిచర్యలఁ జేయుచు నతనివలన జ్ఞానోప దేశమును బొందుచుండెను. జయదేవునియనుజ్ఞ చే భక్తులను పలువిధముల సత్కరించికావలసిన ద్రవ్యమును సంగిపంపు చుండెడు. ఈ సంగతి విని జయదేవుని కరచరణంబులఖండిం చిన వైశ్యుని సేనకులు మరింత ధనము లభించునని పిండ్య

నృపాలునికడకు దొంగభక్తుల వేసమున వచ్చిరి. పాపము వారు రాజమందిరమున జయదేవునిఁ గని భీతిల్లి గడగడ వడంకుచుండిరి. అపుడు జయదేవుఁడుచూచి వారిని భయపడ వలదని హెచ్చరించి రాజుతో వారినిఁ గొన్నిదినము లుండ నిచ్చి ఆనల సత్కరించి పంపుమనెను. అందుకు రాజు సమ్మతించి వారిని శ్రద్ధతో సత్కరించుచున్నను వారు కృశించుచుండిరి. ఆసంగతి రాజు జయదేవునకు విన్నవింపరాజు వాఁడు మంచి భక్తులు సదా దేశసంచారులులై యొకచోటనుండుట కలవాటు పడనివారగుటచే నట్లు క్షీణించిరి. వారికి కావలసిన ధనము నొసఁగి రక్షకభటుల నొసఁగి పంపుమనెను. ఆరాజు వారిని దొంగభక్తులని తెలియక ధనమునిచ్చి యిద్దరి భటులను సహాయముగఁ బంపెను.

ఆ బూటక భక్తుల వెంటఁ బోవుభటులలో నొకఁడు భక్తుల జూచి "అయ్యా! మారాజ సన్నిధి కెందఱో భక్తులు వచ్చుట మేమెఱుంగుదుము. ఎవరినిగాని మా గురుదేవుఁడు మిమ్ము సత్కరింపఁ గోరినటులఁ గోరలేదు. మీయం దిట్టి భావము గలుగుటకుఁ గారణమే"మనిరి. అందుకు భక్తులు జయదేవుఁడు అవంతిరాజు మంత్రియైయుండునపుడు తాము రాజసేవకులుగ నుంటిమి. ఒకసారిమంత్రి రాజద్రోహమొనరింప నతని యరిణ్యమునకుఁ గొంపోయి వధింపుమని మా కాజ్ఞయిచ్చెను మేము మంత్రిని జంపకఁ గాళ్ళుచేతులు నఱికి బావిలో వేసిపోతిమి. ఆ సంగతి రాజెఱింగినమమ్ము శిక్షించునని భక్తుల వేసమున తిరుగుచు యిటకు వచ్చిన మమ్ము జూచి తనకు బూర్వ మొనరించిన మేలుకు మమ్మిట్లు సత్కరింపఁ జేసెనని యసత్యములు పలుకుచుండ నున్నటులుండి

భూమి పగిలి అందు భక్తులును, వారు కూర్చుండి యుండిన బండియు దిగబడిపోయిరి.

అపుడు రాజభటులుభయపడి పరుగిడుచునచ్చిజరిగిన సంగతి గురుదేవుని కడనుండు రాజున కెఱింగించిరి. అపుడు జయదేవుడు ''కృష్ణా! నీ కెగ్గొనరించిన వారి నెందఱినో రక్షించి మోక్షమును ప్రసాదించితివి. ఈ భక్తుల నిట్లుల చేసితి''వని దేవునిఁ బ్రార్థించెను. అంతట రాజుజయదేవునితో గూడ భక్తులకడ కేగెను. జయదేవుని దర్శనమైన తోడనే వైకుంఠమునుండి విమాన మేతెంచి ఆ భాగవతులనూర్చుండ బెట్టుకొని పోవుచుండెను. అపు డాభక్తులు మహానుభావా! నీయట్టి పరమ భాగవతోత్తమునకు మీ మొనరించిన యుపకారము చెప్పనలవికాదు. అయినను నీవు మమ్ము క్షమించితివి. అంతయేకాక మాకు మోక్షప్రాప్తి గలుగునట్లు జేసితివి ప్రభూ! మమ్ము మఱువదల''దనుచు వైకుంఠమునకేగిరి.

అంతి రాజు గురుదేవుని భక్తితోసేవించుచు జగన్నాథమున దల్లిగారి యింటిలో నుండిన జయదేవుని భార్య పద్మావతినిఁ బిలుచుకొని రమ్మని భటులఁ బంపగా వారేగి యామెను బిలుచుకొనివచ్చిరి. ఒకనాఁడు రాణి పద్మావతి చెప్పెడి సీతికథల వినుచుండ పరిచారకుడు వచ్చి ''అమ్మా! మీయన్న మరణించెనఁట. ఆవల మీవదినెయు సహగమన మాచరించెనని వార్త వచ్చిన''దనెను. అందుకు రాణి దుఃఖించుచుండ పద్మావతి యూరకఁ జూచుచుండెను. అందుకు రాణి ''అమ్మా! ఈ దుఃఖవార్తలవినినేను శోకించుచుండ నీవు విచారమును గనుబరపకుంటివేల'' యనెను. అపుడు పద్మావతి విచారమును వెలిబుచ్చవలసినపని యే

మున్నది. పతివ్రత తన భర్త మరణవార్త వినినవెంటనే తానును మరణించును. అట్లుగాక మిగిలినచో సహగమన మొనరించెను. ఇందేమి అబ్బురముకల''దనెను.

అంతట రాణి పద్మావతి పాతివ్రత్యమును బరీక్షింపఁ దలఁచి మంత్రితో యోజించెను. అందుకు మంత్రి మంచి దనెను. ఒకనాఁడు పద్మావతితో రాణి మాటాడుచుండగా మంత్రివచ్చి అమ్మా రాజు గురుదేవునిదోడ్కొని యడవికేగి యుండ గురుదేవుని బెబ్బులి మ్రింగినదని చెప్పెను. ఆమాట విని పద్మావతిదేవి క్రిందఁబడి మరణించెను. అపుడు రాణియు మంత్రియు భయపడి మూర్ఛచుండ రాజువచ్చి చూచి ''అయ్యో! నాభార్యవలన గురుదేవుని భార్యా వియోగము ప్రాప్తమాయెమ. రాణిని జంపుటకంటె నేనే చచ్చుటమేలని ఖడ్గమును గొని పొడుచుకొనఁ బ్రయత్నించెను.

ఆసంగతి విన్న జయదేవుఁడు పరుగిడినచ్చి ''రాజా! ఆగుము, అని తన యర్ధాంగిశవముకడకు రాజును గొనిచని యిరువదినాలుగు అష్టపదులను పాడుచు నృత్యముఁ జేయుచుండ పద్మావతిని బ్రదికించివైకుంఠమున కేగెడి నారాయణుఁడు జయదేవా! నీభక్తికి మెచ్చితిని. త్వరలో నిన్నును నీభార్యను నాసన్నిధికి రప్పించుకొందును'' అని యదృశ్యుఁడై పోయెను.

16. భక్త గోరాకుంభారు

భగవంతుఁడు భూలోకమున ముప్పదిమూఁడు కోట్ల జీవరాసులను సృష్టించెనని చెప్పుదురు. ఆ ముప్పదిమూఁడు కోట్ల ప్రాణులలో జలచరములు, భూచరములునని రెండు విధములు. మృగములు మానవులు భూచరములలోఁ జేరుదురు. భూచరములలో మానవజన్మ ముత్తమమైనది. అట్టి మానవవర్గమున సహితము అనేకవిధముల వారున్నారు. మానవులలోఁ గొందఱు సన్మార్గులును, కొందఱు దుర్మార్గులును, కొందఱు భక్తులును వెలయుచుందురు. భగవంతుని యనుగ్రహము లేక భక్తిమార్గ మలవడదు. అందుల కేభగవంతుఁడు తనకళను కొందఱిహృదయమునఁ బ్రవేశ పెట్టి భక్తులనొనరించుచుండును.

పూర్వము పండరిక్షేత్రమునకుఁ గొంతదూరమున చిన్నగ్రామ ముండెను ఆ గ్రామమున కుమ్మరి దంపతులు వెలయుచుండిరి. భార్యాభర్తలిద్దరును కష్టపడి మట్టిని గొనివచ్చి దానిని శుభ్రపరచి మంచికుండలఁ జేసి పరిసర గ్రామములలో విక్రయించి జీవించుచుండిరి. వారు భక్తిపరులై పురాణములవినుటకును, హరికథాకాలక్షేపములకును వెళ్ళుచుండువారు, వారి మంచినడవడికనుజూచి గ్రామవాసులందఱును దయతోఁ జూచుచుండిరి. ఆదంపతులకుఁ బాలకాలము సంతానము లేక ముసలితనమునం దొకకుమారుఁడు జన్మించెను. ఆశిశువును వారు గోరాకుంభారు అని పిలుచుచుండిరి

లేక లేక జన్మించిన యీబాలుని వారు ప్రేమతోఁబెంచి మథిఁంచిరి.

గోరాకుంభారు గ్రామజనులచే మంచివాఁడనిపించు కొనెను. అతఁడు కులవృత్తినిమించిన వృత్తిలేదని, తండ్రి వలెనె కుండలఁజేసి జీవించుచుండెను. అంతఁ గొన్నాళ్ళకు గోరాకుంభారు బంధువులలో నొకరు తమబిడ్డనిచ్చి పెండ్లి చేసిరి. కొన్నాళ్ళకుభార్య కాపురమునకు వచ్చెను. భార్యయు గుణవంతురాలై భర్తకనుకూలముగ మెలంగుచుండెను. అందువలన గోరాకుంభారుకు సంసారము దుఃఖసాగరము కాక ఆనందసాగరముగ తోఁచెను. ఆవిధముగ భార్యా భర్తలు తమజీవయాత్రను సాగించుచుండిరి.

చిన్నతనము నుండియు గోరాకుంభారు దైవభక్తిఁ గలిగియుండెను. అతఁడు సాధుపుంగవులను, భైరాగులను సన్న్యాసులను జూచిన వారిని సేవించుచుఁ దిరుగుచుండెను. అతఁడు దేవాలయములలో ఒంటరిగఁగూర్చుండి భగవంతుని ధ్యానించువాఁడు. పలుమారు పండరిక్షేత్రమునకేగి పండరినాథుని సేవించివచ్చుచుండెను. అతఁడు పాండురంగనిదయకుఁ బాత్రుఁడాయెను కాఁబోలు పాండురంగని సదా ధ్యానింపఁదొడంగెను. అతని ననుసరించి అతనిభార్యయుపాండురంగని భక్తితో సేవించుచుండెను. గోరాకుంభారు మాటాడునపుడును, మట్టిని తెచ్చునపుడును, దానిని శుద్ధము చేయునపుడును, మట్టితడిపి ముద్దలఁజేయునపుడును, సారెను త్రిప్పి కుండలఁ జేయునపుడును పాండురంగని స్మరించుచునే యుండును.

ఆరీతి కాలమునుగడుపుచుండ గోరాకుంభారు భార్య గర్భమునుధరించి తొమ్మిదినెలలుమోసి యావల పురుష శిశువును ప్రసవించెను. ఆశిశువు దినదిన ప్రవర్ధమానుఁడై పెరుగుచు మూఁడేండ్లు బాలుఁడయ్యెను. ఒకనాఁడు గోరాకుంభారు మట్టినిగొనివచ్చి శుభ్రపరచి నీళ్ళుపోసి మట్టి మృదువుగనుండుటకుఁ గాళ్ళతోఁ ద్రొక్కుచుండెను. అపుడతనిభార్య నదికేగి స్నానమాడి నీటినిగొనిరా నేగుచు. బాలుని భర్తదగ్గఱ విడిచిపోయెను. అతఁడు మట్టినిఁ ద్రొక్కుచు బాలుని పల్కరించి ఆనందించుచుండెను. అతఁడేడ్వకుండ పాండురంగనికీర్తనలఁ బాడుచు పాడుచు మట్టిని ద్రొక్కుచుండియే నాట్యముచేయ మొయలుపెట్టెను ఆ నాట్యముచేయుచుఁ దన్నుఁ దానుమఱచి పాండురంగని లోలయుమై చిందులుఁ ద్రొక్కుచుండ బాలుఁడు కినికిల నవ్యుచు తండ్రితోఁకెఁడి మట్టిమీఁదికినచ్చెను. ఆ బాలుఁడు వచ్చిన సంగతి యతనికిఁ దెలియకుండెను, ఆవల రానురాను పాటల పాడుటయు నాట్యమాడుటయు మొక్కవాయెను. అంతలోఁ బాలుఁడు కాళ్ళమధ్యకు వచ్చెను. అతని గీతానృత్యములో బాలుఁడుండినది గమనింపకయె బాలునిఁగూడ మట్టితోఁ గలిపి ద్రొక్కుచుండెను. బాలుఁడు మొదట యేడ్చెనుకాని ఆయేడ్పు కుంభారుకు వినబడలేదు. ఆవల బాలుఁడు మరణించి మట్టిలోఁ గలిసిపోయెను. బాలుని లేతమెఱుకలు పిండిమైపోవునట్లు తొక్కుచుపండరినాథునిగీర్తించుచుండెను.

అంతలో నృత్యగానములతోఁ గీర్తించు గోరాకుంభారుకు పలుచని తెరచాటున పండరినాథుఁడుదర్శనమొసఁగెను. ఇంకేమున్నది. అతని నృత్యగానము మిన్నుముట్టెను. తన్ను

దానెరుగక హరిని భజించుచుండెను. అంతలో నదికేగిన గోరాకుంభారుభార్య వచ్చెను. కుమారుడు కనబడనందున యిల్లంతయు గాలించి చూచెను. అంతట భర్తకడకు వచ్చి చూడగా అతనిపాదములును, మట్టియు రక్తమయమై యుండెను. ఆమె నవమానసములు మోసి కడుపార కన్నబిడ్డ మట్టిలోగలిసిపోయెనని తెలిసికొనెను "అయ్యో! నాథా! నాకుమారుని మట్టిలోద్రొక్కించితివే" అని యరచి మూర్ఛిల్లెను.

ఆశబ్దమునువిన్న గోరాకుంభారు తన్నుదాను తెలిసి కొనెను. అంతలో తెరలోగన్పట్టిన పండరినాథుడు మాయ మైపోయెను. అదిచూచి హారా! నా దేవుడు నాకుం గనిపింప కుండ పోయెనే యనియు ఇన్నిటికి తనభార్యయె కారణమని యామెను గొట్టంగోయెను. అప్పుడామె "నన్ను ముట్టిన పాండురంగని యానకిలదు" అని వెనుకకుతిగ్గెను. ఆ పలుకుల విన్న గోరాకుంభారు భీతమనస్కుడై యొక మూలనం గూర్చుండి భగవంతుని ధ్యానింపసాగెను.

ఆసందడినివిని యిరుగుపొరుగు అమ్మలక్కలు వచ్చిరి. అంతలో వీధినపోవువారు గుంపులై యిలుజొచ్చిరి. ఆ వింత వార్త తక్కినవీధుల కెగబాకెను. ఊరిజనులందరును గోరా కుంభారుభార్యనోదార్చుచుండిరి. కొందరు గోరాకుంభారుకు పిచ్చి తలకెక్కినదనిరి. కొందరు మానవమాత్రుడు డిట్టిపని యొనరించునాయనిరి. మరికొందరు భగవద్భక్తికి అంతము లేదా. ఇదేటిభక్తి, ఇదేమిభజన, ఇట్టినృత్యమెందైనగలదా. మూడేండ్లు బాలుడేకన్నులకుం గనబడలేదా. అని పలువిధ ముల మాటలాడుచుండిరి. కాని గోరాకుంభారుకాని అతని

భార్యకాని వారిని పలుకరింపకుండిరి. అపుడు వారు విసిగి వారికే లేనిచింత మనకేల ఎటులైన మనకేమి మనయింట్లకు మనము వెళ్ళుదము రండని యొకరొకరె మెల్లగపోయిరి. అందరును వారికి పిచ్చిపట్టినదని చెప్పుకొనుచుండిరి.

అందరును వెళ్ళినతర్వాత గోరాకుంభారు భార్యలేచి యెంత వగచినను నా భిక్షను బ్రతికింపజాలము. అయినది కానేయైనది. ఊరక గుంభించుచుండి గూర్చుండిన లాభము లేదు ఊరక సంసారము నిలిపోవుటతప్ప నేమియు లభింపదనిలేచి ఒక చెంబుతో నీటిని గైకొనినచ్చి భర్తకాళ్ళను గడుగుటకు ద్యమించెను. ఆమె అతనికి భారముగదో చెను. సంసారమ సారమనియెంచెను. భార్యనుచూచి "నిన్ను తాకినచో బాండు రంగని యానకల దంటివికదా, కనుక నన్ను నీవుముట్టిన బాండురంగని యానకలదు." అని గద్దించి పలికెను. ఆపలు కులువిని యామె యింక బ్రయోజనములేదని పుట్టినింటికేగెను గోరాకుంభారు సంసారభారము తగ్గెనని యు, భగవధ్యాన మున కడ్డుతగులువారు లేరనియు సంతసించుచుండెను.

ఆమెను జూచినతోడనె తలిదండ్రులు ఆశ్చర్యపడి "అమ్మా! ఏసంగతి చెప్పపంపక వచ్చుటకుగారణమే"మని యడిగిరి. ఆమె జరిగిన సంగతుల వివరించి "ఇక నా భర్త నన్ను స్పృశింపడు. పాండురంగని యాన పెట్టియున్నాడు. ఇక నా వంశము నిర్మూలము కావలసివచ్చును. కనుక నా యందు దయయుంచి నా సోదరిని మీ రాయల్లునకు రెండవ భార్య నొనరించి నావంశమును నిలుపుడు" అని వేడు కొనెను. అందుకు వారు సమ్మతించిరి. సకల మర్యాదలతో గోరాకుంభారును బిలిచికొనివచ్చి, సమ్మతిపరచి తమ చిన్న

బిడ్డనిచ్చి వివాహమొనరించిరి. పెండ్లి పెద్దల సమక్షమున ''నాయనా! మా బిడ్డల నిరువురను సమదృష్టితోఁ జూడుము. అటుఁగానించో పాండురంగని యానకలదు'' అనిరి. అందు కతఁడు సమ్మతించి భార్యలదోడ్కొని గ్రామమునకు పోయెను.

గోరాకుంభారు గ్రామముచేరి భార్యలకు సమ స్థమును యేర్పాటొనరించెను గాని వారితో మాటాడకుండెను. సదా మైనధ్యానములో మునిఁగియుండెను. ఆరీతి కొన్నిదినములు చూచి విసిగి పెద్దభార్య భర్తకడకువచ్చి మోకరించి ముకుళిత హస్తములతో వినయపూర్వకముగ ''నాథా! నా పొర పాటునలన మిమ్ము నన్ను ముట్టకుండఁ జేసికొంటిని. మన వంశ మింతటితో నిలిచిపోకుండ నాతలిదండ్రులచే నా చెల్లెలి నొసఁగి వివాహ మొనరించునట్లు చేసితిని. ఇపుడు మీరు నా చెల్లెలిని ముట్టకుండుటకుఁ గారణమేమి. ఇదిచేసిన లోప మేమి మేమిరువురమును మిమ్ము సమానభక్తితో సేవించు చుంటిమి. ఆమెనైన ప్రేమతోఁ జూడకున్న నెట్లు అదియమా యకురాలు. దానిగతి యేమికావలెను. ఆమెను ప్రేమించి మనవంశమును నిలుపుడు'' అని వేడుకొనెను.

అందుకు గోరాకుంభారు ప్రేయసీ! ఇందు నా దోషము లేదు ఆదినము నీ చెల్లెలిని నాకిచ్చి పెండ్లిపెద్దల యెదుట మిమ్మిద్దరి సమభావముతోఁ జూడవలెననియు, అటుగానిచో పాండురంగని యానయనియుఁ బలుకుట నీవు వినలేదా. నిన్ను ముట్టుటకు పాండురంగని యానకలదు. నిన్ను ముట్టక నీచెల్లెలిని మాత్రము ప్రేమించినచో నిరువుర సమదృష్టితోఁ జూచినట్లగునా. కాదుకదా. అందులకే నేనిరువురను సమ

భావముతోఁజూచుటకే మిమ్మిద్దరమట్టుట మానితిని. నామాటనిలుపుకొనుట న్యాయమా కాదా'' యనెను.

అందుకామె బదులు చెప్పఁజాలకపోయెను. ఆరాత్రి భర్త గాఢనిద్రాపరవశుఁడై యుండుటఁగని అక్క చెల్లెండ్రిద్దరును చెరియొకప్రక్కబకుండి భర్తచేతులను యిరువురిమోఁదనుంచుకొని నిద్రించిరి. ఆవల గోరాకుంభారు లేచిచూడ భార్యలిద్దరు చెరియొకప్రక్కన నిదురించిచుండిరి. అతఁడు ''ఔరా! ఎంత ప్రమాదము జరిగెను. పాండురంగని యానధిక్కరించి స్పృశింపరాని పెద్దభార్యను ముట్టితిని'' అని కత్తిని దీసికొని రెండుచేతులను ఖండించుకొనఁగా అతని భుజములనుండి రక్తము పైకెగసి యిరువురి భార్యలపైఁబడినంత వారు మేల్కొని పతియొనరించిన నాఘాసమునకు దుఃఖింప మొదలుపెట్టిరి. అందు కాతఁడు భార్యలజూచి ''మీరు దుఃఖింపవలదు. మనపాలిట పాండురంగఁడుండ భయపడనేల'' అని పండరినాథుని భజింపుచుండెను.

అంతలో ఆషాఢశుద్ధ ఏకాదశి సమీపించెను. గోరాకుంభారు యిద్దరి భార్యలతో పండరిపురమునకుఁజని యేకాదశినాఁడు చంద్రభాగానదిలో ముగ్గురును స్నానముచేసి ఆలయమునుజేరిరి. అచ్చట నామదేవుఁడు పండరినాథుని భజించుచు నాట్యముచేయుచుండెను. అందరును చూచుచు నిలిచియుండ నామదేవుఁడు ''ఊరక నిలుచుండనేల, హరి భజనచేయుఁడు'' అనఁగా అందరును చేతులఁదట్టుచు భజనలో పాల్గొనిరి. అపుడు గోరాకుంభారు భార్యలు ''అకటా! మనభర్త భజనచేయుటకుఁ జేతులు లేవుకదా'' అని తాము కన్నులమూసిగొనిభజనయొనరించుచు, కొంతసేపైన పిమ్మట

గన్నుల విప్పిచూడఁగా గోరాకుంభారు చేతులు మొలువఁగా ఎగురుచు భజన జేయుచుండెను. అదిచూచి భార్యలిద్దరును తమభర్తను భగవంతుఁడు కరుణించెనని సంతసించిరి.

అంతలో శ్రీకృష్ణభగవానుఁడు రుక్మిణీ సమేతుఁడయి సాక్షాత్కరించెను. రుక్మిణీదేవి తన చంకసిడుకొని వచ్చిన గోరాకుంభారు కుమారుని అతని పెద్దభార్యకొసగెను. అక్క చెల్లెండ్రిద్దరును బాలుని ముద్దిడుకొని యానందించిరి. అపుడు శ్రీకృష్ణుఁడు గోరాకుంభారును చూచి "నాయనా! నీభక్తి ఆపారము. నీ నియమనిష్ఠలకు సంగసించితిని. నీవును నీపెద్ద భార్యయు నాపైఁబెట్టిన యానలు నేటితోముగిసెను. ఇప్పటి నుండి నీవు యిద్దరిభార్యలతో సంసారమును నిర్వహించుచు ధర్మవిరుద్ధముగ సంచరించువారికి జ్ఞానోపదేశ మొనరించుచు లోకము నుద్ధరింపు"మని రుక్మిణీదేవితోఁగూడ తిరోహితుఁడయ్యెను. ఆవల గోరాకుంభారు ఇద్దరిభార్యలతో కాపురము సాగించుచు పండరినాథుని భజించుచు భార్యలతోఁగూడ భౌతికదేహమును విడిచి పండరినాథునిలో నైక్యమైపోయిరి.

17. భక్తురాలు సక్కుబాయి

శ్రీహరి లీలామానుషవిగ్రహుఁడు అతని లీలలసంతములును, అసంఖ్యాకములును నై యున్నవి. అతఁడు సర్వవ్యాపకుఁడై సదా తనయంతరంగ భక్తుల ననుసరించి తిరుగుచుండును. భగవంతుఁడు ఒకపరి పురుషులలోను, మఱియొకసారి స్త్రీలలోను తన తేజస్సును ప్రవేశింపఁజేయును. నారాయణునకు స్త్రీపురుష భేదము లేదు.

పూర్వము భరతఖండమున కృష్ణానదియొడ్డున కరవీరపురమను గ్రామముండెను. అందొక బ్రాహ్మణ కుటుంబీకుఁడుండెను. అతఁడు చిన్నతనమున తలిదండ్రులకు భయపడి చక్కఁగ పాఠశాలకేగి చదువుచుండెను. వయసు వాఁడగునప్పటికి మంచిపాండిత్యముగలవాఁడై గొప్ప విద్వాంసుడనిపించుకొనెను. వయసు ముదురునప్పటికి అతఁడు దుర్మార్గులతోఁ దిరుగుచు బ్రాహ్మణ ఆచారములకు విరుద్ధముగ నడుచుకొనుచుండెను. అతఁడు శూద్రయువకులతోఁ గలిసి వ్యభిచారవృత్తికి గడంగుటఁచూచి యతనితండ్రి యొక బ్రాహ్మణకన్యకనుదెచ్చి కల్యాణము ముగించెను. ఆకోడలు యింట అడుగిడిన ప్రభావమేమో కాని కొద్ది దినములలోనే అత్తమామలు మరణించిరి.

తలిదండ్రులు మరణింపఁగనే యతని బట్టువారు లేకుండిరి. అతఁడు భాగ్యశాలిపురమునకువచ్చిననుతన దుష్ప్రవర్తనను మానకుండెను. అతని యర్ధాంగియు అతనికిఁ దగినదిగా

తయారాయెను. ఆమెకు భర్తయందు గౌరవము లేకుండెను. అతనితో నెప్పుడును గలహించుటయే కాక యిరుగు పొరుగు వారిచేఁ గలహించుచు గయ్యాళియను పేరుఁగాంచెను. ఆ దంపతులకుఁ బాలకాలమువరకు సంతానము లేకుండెను. ఆవలఁ గొన్ని సంవత్సరముల కొకపుత్రుఁడు జన్మించెను. ఆయి బ్బకుఁడు జన్మించినప్పటినుండి భార్యాభర్తలకు మైకమత్యము చేకూరెను. ఇద్దరును కుమారుని యల్లారుముద్దుగాఁ బెంచు చుండిరి. ఆ బాలుఁడు పంచవర్షప్రాయుఁడై నంతనే తండ్రి అక్షరాభ్యాసమొనరించి బడికిఁబంపెను. ఆ బాలుఁడును ఉపాధ్యాయుఁడు చెప్పినదానిని బాగుగవిని నేర్చుకొని వల్లించుచుండెను. అతఁడు ప్రారంభవిద్యను ముగించినంతనే యుపనయనముచేసి సంస్కృత పండితునికిఁ బదిలెను.

అతఁడు సంస్కృత గురువును జేరి శ్రద్ధతోఁ జదువుచుఁ గొన్ని సంవత్సరములలో సకలవిద్యలను నేర్చుకొని పండితుఁడనిపించుకొనెను. అపుడు తండ్రి భార్యనుజూచి కుమారుఁడు విద్యావంతుఁడై యుండెను. అతనికిఁకవివాహముచేయవలసిన సమయమువచ్చినదికదా యనెను. అందుకామెయు సమ్మతించి తగిన కన్యకను విచారింపుమనెను. ఆ బ్రాహ్మణుఁడు అనేకస్థలములలో విచారించెను. కాని యతని దుర్మార్గశీలమును, అనాచారమును, అతని భార్య గయ్యాళితనమును వీక్షించి తమబిడ్డల నాగృహమున కీయ సమ్మతింపరైరి.

అపుడా విప్రుఁడు దూరప్రదేశములకేగి ప్రయత్నింపఁదలఁచెను. అతఁడు మంచిదినమును చూచి కన్యాన్వేషణమునకు బయలుదేరెను. అతఁడు దినమున కొకగ్రామమువంతునఁ దిరుగుచు ఒకనాఁడు పండరిపుర సమీపగ్రామ

మునుజేరెను. ఆగ్రామమును జేరునప్పటికి చీఁకటిపడుటచే నందొక బ్రాహ్మణ గృహమునకుఁ బోయెను. ఆగృహ యజమాని యతనిని గౌరవించి రాత్రికి భోజనమునకు నిలువఁగోరెను.

ఆబ్రాహ్మణునకు సౌందర్యవతియగు కూతురుండెను. ఆబిడ్డ రూపమునకుఁ దగిన గుణవతియై బ్రాహ్మణ సంఘమునకే మిక్కిలి కొనియాడబడుచుండెను. ఆమె పాఠశాలకేగి చదువువు విద్వాంసురాలై యుండెను. ఆమె గృహకృత్యములలో దల్లికిఁ జాల సహాయపడుచుండెను. ఇంటిపను లన్నిటిని తానే నిర్వహింప శక్తిగలదైయుండెను. ఆనాఁటి రాత్రి ఆమెయే వంట సిద్ధముచేసి తండ్రిని నూతన బ్రాహ్మణుని భోజనమునకు రమ్మని పిలిచెను. వారు వచ్చునప్పటికే పీఁటల వేసి మంచినీళ్ళను పెట్టి విస్తళ్ళను సిద్ధముచేసి యుంచెను. వారు పీఁటలపై గూర్చుండగనే వడ్డించెను.

అంత నిరువురును భుజించుచుండిరి. ఆనూతన బ్రాహ్మణుఁడు ఆబిడ్డ చాకచక్యమును గని సంతసించి ఆమె గృహస్థున కేమగునని యడిగెను. అతఁడు "అయ్యా! ఈమె నాకూతురు. ఈమె పేరు సక్కుబాయి, విద్యావంతురాలే కాక సుగుణరాశియై గృహకృత్యముల తానే నిర్వహించును" అనెను. అందుకు ఆబ్రాహ్మణుఁడు "అయ్యా! నాది కరివీరపురము. నాకు ఒకే కుమారుఁడు కలఁడు. అతడు సకలవిద్యలనేర్చి పండితుఁడనిపించుకొనెను. అతఁడిపుడు వివాహమునకు దగిన యీడుగలవాఁడై యుండెను. మీసక్కుబాయికిఁ దగినవాఁడు, అతనికి మీకూఁతురు నొసంగిన బాగుండును. మీయిష్టమును దెలుపు" మనెను. భోజనానంతరముగృహస్థు

తనభార్యతో యోజించి సక్కుయనుమతిఁగొని, ఆబ్రాహ్మణునిఁ జూచి "అయ్యా! మీ కుమారునకు మాసక్కునొసంగుటకు సమ్మతించితిమి శుభముహూర్తమును నిర్ణయించి మీరు బంధుమిత్రులతోఁ గుమారుని దోడ్కొనిరండు. కల్యాణమును ముగించి పంపెద" ననెను.

అందుకు ఆబ్రాహ్మణుఁడు సంతసించి తెల్లవాఱఁగనె బయలుదేఱి తనస్వగ్రామమునకు వెడలెను. అతఁడు గృహమును జేరి భార్యతోఁ దమపుత్రునకుఁ దగినకన్యకను గుదిరించుకొని వచ్చితినని చెప్పెను. అంతట పెద్దలఁబిలిచి ఒకసుముహూర్తమును నిర్ణయింపఁగోరెను, ముహూర్తమును నిర్ణయించి ముహూర్తమునకుఁ బెండ్లికుమారునితోడను బంధుమిత్రులతోడను ప్రయాణమై వత్తుమని చెప్పిపంపెను అచ్చట పెండ్లికార్యము లన్నిఁటిని పూర్తిచేసి యుండిరి. కరవీరపురమునుండి బంధుమిత్రాదులతోనేగి వివాహమును వైభవముగ జరిపించుకొనిరి. వివాహానంతరము కోడలితోఁ గూడి తిరిగి కరవీరపురమునకు మరలి వచ్చిరి.

సక్కుబాయి అత్తగారి కనుకూలవతియై అన్ని పనుల నిర్వహించుచు, మామగారిని గౌరవభావముతోఁ జూచుచుండెను. భర్తను దైవమువలెఁ జూచుచుఁ దీరిక సమయమున భగవంతుని ధ్యానించుచుండెను. ఒకనాఁడు వారియింటికి వృద్ధబ్రాహ్మణుఁడు అతిథిగవచ్చెను. అతడు సక్కుబాయి దైవభక్తురాలని గ్రహించి, అత్త మామ భర్తల యనుమతిపై శ్రీకృష్ణతారక మంత్రోపదేశ మొనరించెను. ఆమె యా మంత్రమును నిశ్చలమనస్సుతో జపించి కృష్ణుని ప్రేమకుఁ బాత్రురాలయ్యెను. అప్పటినుండి సక్కుబాయికి

భక్తి ముదిరి సదా కృష్ణుని భజింపఁదొడంగెను. అదిచూచి అత్త సహింపలేకపోయెను. ఎప్పుడును హరినామస్మరణఁ జేయుచు గూర్చుండిన యింటిపను లెట్లుసాగుననియు, ఇంతటి భక్తి సంసారులకుఁ దగదనియు, హరిభజన మానుమనియు బోధించిరి. ఆమె వారితో అటులనే మా నెదనని చెప్పుచుండెనే కాని దినములు గడుచుకొలది భక్తి యెక్కువై హరిని ధ్యానించుచుఁ దన్ను తాను మరచుచుండెను.

సక్కుబాయి హరిధ్యానమును మానకుండెనేనియు, తమ మాటలను ధిక్కరించెననియు అత్తమామలు బాధింప సాగిరి. ఇంటిపనులన్నిటిని సక్కుబాయి యొక్కతెయెనిర్వర్తించి ఆవల భర్త తృప్తిపఱచి ఆవల హరిని ధ్యానించుచుండినను వారు సహింపకుండిరి. అనేకవిధముల బాధించుచు ఒక్కొకసారి అన్నముకూడ పెట్టుట మానుటయేగాక తమ కుమారునికి లేనిపోని మాటలఁ జెప్పి అతనిచే సక్కుబాయిని దండింపఁజేయ మొదలుపెట్టిరి. ఆమె అన్నిటిని సహించుచుండెనే కానిభగవధ్యానమునుమానకుండెను. ఆమె సద్గుణముల గాంచి యిరుగుపొరుగువారువచ్చి "ఆమె మీయింటికి గృహలక్ష్మియై వచ్చినది, ఆమె ధన్యురాలు. ఎందులకు బాధించెదరు" అని నివారింపఁజూచిరి. కాని అందుకు వారు "మాయింటి గొడవ మీకెందులకు, మీకార్యముల మీరు చూచుకొనుఁడు. మీ నీతివాక్యములు మాకు సరిపడవు" పొమ్మనిరి.

ఒకనాఁడు సక్కుబాయి ప్రక్కయింటి శాంతయను స్నేహితురాలితోఁ గూడ చెఱువునీటిని దెచ్చుటకై కేగెను. వారెగునప్పటికి పండరిపురమునకు బోయెడి భక్తులు కొందఱు

పండరినాథుని భజనకీర్తనలఁ బాడుచుఁ గూర్చుండియుండిరి సక్కుబాయి భజనకీర్తనలనువినుచుఁ గూర్చుండెను. శాంత ప్రొద్దుపోవుచున్నది, ఆలస్యమైన మాయింట తలిదండ్రులు తిట్టుదురు, నిన్నుఁగూడ ని అత్తమామలు దూషింపక విడువరు పోదము రమ్మని తోందరపెట్టసను ఆమాటలు సక్కుబాయికి వినఁబడియుండను. ఆబల భక్తులు లేచి భజన సాగించుచుఁ ఒకరికిఁ బోవుటఁగని సక్కుబాయి వారివెంటఁజను చుండ శాంత పరుగిడి ఆమె యింటిపని కావార్త చెప్పెను. అప్పుడు అత్త పూమ కొడుకును వెంటనిడుకొనిపోయి భక్తుల వెంట భజన యొనరించుచుఁ బోయెడి సక్కును నివారించి యింటికిఁ గొనివచ్చి బాగుట కొట్టి ''దీనికి పిచ్చి తలకెక్కినది'' పెడరెక్కలు విరిచి స్తంభమునకుఁ బ్రాతిచే బంధించి అన్నము నీళ్ళు పెట్టక హింసింపసాగిరి.

అపుడు సక్కుబాయి చేయునది లేక తాను కట్టువడియుఁ పండరినాథుని ధ్యానించుచు తన్మయురాలై యుండెను. ఆమె ''పాండురంగా! నే నెన్ని బాధలనైన సహింపగలను కానినిన్ను దర్శించి నీయుత్సవములజూచు భాగ్యము లేకుండుట సహింప జాలకున్నాను. నాయందు నీకుఁ గనికరము లేకుండుటకుఁ గారణమేమి. నే నేపాప మొనరించితిని. నన్నుఁ గాపాడఁ జాలవా?'' అని పలువిధములఁ బ్రార్థింపసాగెను. అంతలో రాత్రియయ్యెను. అందరును భుజించి నిదురించిరి. సక్కుబాయికి అన్నము పెట్టలేదు, ఆమె పండరినాథుని స్మరణయు మానలేదు. అట్టిసమయమున పాండురంగడు సక్కుబాయి కడకువచ్చి ''బిడ్డా! చింతింపవలదు, నేను నీరూపమును ధరించి కట్టువడియుండినను. నీవు పండరిపురమునకుఁ జని ఉత్స

వమును దిలకించిరమ్మ్మా'' అని సక్కుబాయిని వదలి ఆమెచే తాను బంధితుఁడై సక్కుబాయివలెనుండెను. సక్కుబాయి పండరికిఁ బరుగిడిపోయెను.

పుండరిపురమున కేగిన సక్కుబాయి పాండురంగని యుత్సవములఁ జూచి తన్మయురాలై గర్భగుడికేగి పాండురంగ పాదములపైఁబడి ''పాండురంగా! భక్తపోషకా! నాకీ ప్రపంచమున జీవించుట కిష్టములేదు. నన్ను నీలోఁ గలుపుకొనుము'' అని ప్రార్థించుచు తన భౌతిక దేహమును చాలించి పండరినాథునిలో నైక్యమై పోయెను. అపుడచ్చటి భక్తులు యామె కళేబరమును గొనిచని చంద్రాభాగానది యొడ్డున దహించిరి.

కరవీరపురమునఁ బాండురంగఁడు స్తంభమునకు గట్టబడియుండెను. పదునైదుదినములు అన్నపానాదులు లేక హరిని ధ్యానించుచు సక్కుబాయి రూపమున పాండురంగఁడుండెను. అపుడు సక్కుబాయి భర్త చూచి ''బౌరా! పదునైదుదినములనుండి అన్నపానాదులు లేకుండినను యీమె బడలియుండలేదు. నా భార్య మహాభక్తురాలై యుండుట సత్యము. ఇఁక బాధింపరా''దని బంధవిముక్తురాలినొనరించి ప్రేయసీ! మాతప్పులను క్షమించి చెఱువుకేగి స్నానముచేసి వచ్చి వంట చేయుమనెను. అపుడు సక్కుబాయి రూపముననుండిన పాండురంగఁడు చెఱువులో స్నానముచేసి వచ్చి వంటచేసి అత్తమామలకును, భర్తకును పెట్టెను. ఆపదార్థములు చాల రుచిగా నుండుటచే వారు సంతోషించి సక్కుబాయినిఁ బొగడుచు అప్పటినుండి యామెను బాధింపక

గౌరవించుచుండిరి ఆవిధముగ పాండురంగడు సక్కుబాయి వంటలవాడై కరవీరపురమునఁ జేయుండెను.

అపుడు సర్వమునెఱింగిన రుక్మిణీదేవి ''ఔరా! సక్కుబాయి మరణించెను. నాభర్తఆమెయింటఁ జక్కియున్నాడు ఇచ్చట భక్తులను పోషింపవలసిన నాకాగుఁ డచ్చటనున్న'' యెట్లని భక్తులఁ బిలచి సక్కుబాయి దహనస్థలమున కేగి యామె అస్థులఁ దీసికొనిరమ్మని చెప్పెను. ఆ భక్తులు సత్వరముగ శవదహన స్థలమున కేగునప్పటికి అస్థులు పండిరి నాథునిఁ కీర్తించుచుండుట విని యా అస్థులను గొనివచ్చి రుక్మిణి పాదములకడ నిడిరి. అంత రుక్మిణి యా యెముకలను చేతి ముట్టినతోడనే సక్కుబాయి ప్రాణములతో లేచి నిలుచుండి తల్లికి నమస్కరించెను. అపుడు రుక్మిణి సక్కుబాయిని జూచి ''బిడ్డా! నివు నాభర్తను నీయిం టఁ బంధించివచ్చితివి కదా ఎన్నిదినములు నేనొంటరినై యుండఁగలను. నీవు వెంటనే పోయి నాభర్తను పంపు'' మనెను.

అప్పుడు సక్కుబాయి తల్లి యాజ్ఞానుసారము బయలు దేఱి కరవీరపురము చెఱువుకడకు వచ్చెను. ఆసమయమున కే సక్కు రూపమునన్న పాండురంగఁడు బిందెతోఁగూడ చెఱువుకడకు వచ్చి తిను బిందెను సక్కుబాయి కొసఁగి ''బిడ్డా! నియభీష్టమును నెఱవేర్చితిని. ఇఁక గృహమున కేగి సుఖముగ నుండుమని తిరోగతుఁడయ్యెను. అపుడు సక్కుబాయి పాండురంగని యపార ప్రేమకు ఆనందమును వెల్లడించుచు, బిందెతో నీళ్ళను దీసికొని హరిని భుజించుచు యింటఁజేరి యేమియుఁ దెలియనిదానివలె యింటిపనుల నిర్వర్తించుచుండెను.

ఆవలఁ గొన్నిదినములకుఁ బండరి భక్తుఁడొకఁడు వచ్చెను. సక్కుబాయి ఆతనికి స్వాగతమొసఁగెను. అతఁడు సక్కుబాయి అత్తమామలకు భర్తకు పండరిపురమునజరిగిన వింతను గుఱించి చెప్పెను. అప్పుడు వారు సక్కును చూచి ''ఏమమ్మా! ఈ భక్తుని పలుకులు సత్యమా'' అని యడిగిరి. అందుకు కామె సత్యమే ననెను. అపుడు వారు ''సక్కూ! నీ భక్తి ప్రభావము నెఱుంగక నిన్ను నెట్టరాని బాధల పెట్టితిమి. నీవలన మావంశము తరించెనని పలువిధములఁ గొనియాడిరి. అపు డామె వారిని పండరికిఁ గొనిపోయి ఆచార్యుని వలన కృష్ణమంత్రమును ఉపదేశింపఁ జేసెను. అప్పటినుండి వారందఱును శ్రీహరి భక్తులై కరవీరపురమును జేరి పండరినాథుని ధ్యానించుచు అవసానకాలమున హరిలో లీనమై పోయిరి.

18. భక్త దామాజీ

పూర్వము బిదరి అనబడు గ్రామమునం దొక బీద బ్రాహ్మణ కుటుంబముండెను. ఆదిప్రదంపతులు సంతానము లేదని చాల బాధ పడుచుండిరి. కడకు భగవంతుని కృపచే వారి కొక కుమారుడు జన్మించెను. లేక లేక జన్మించిన యాకుమారునకు దామాజీయని పేరిడి పెంచుచుండిరి.

ఆబాలుడు అయిదేండ్ల వాడు కాగా అక్షరాభ్యాస మొనరించి ఒక గురువుకడ విడిచిరి. దామాజీ గురువును సేవించుచు, మహాకుశాగ్రబుద్ధి కలవాడు కావున సకల విద్యలను నేర్చి మహాపండితుడనిపించుకొని గురువునకు కీర్తినాపాదించెను. అతడు వేదవేదాంగముల దెలిసికొని తత్త్వజ్ఞానమును యలవరచుకొనెను. ఆతత్త్వజ్ఞానము వలన జగత్తు మిథ్య అనువిషయమును అనుభవమునకుఁ దెచ్చు కొనెను. అందువలన సంసారము అసారమని సదా భగవం తుని ధ్యానించుచు కాలము గడుపుచుండెను.

దామాజీ సద్వర్తనమునుగాంచి యాదేశపురాజు పిలి పించుకొని మంగళవటము అను పట్టణమునకు అధికారి నొన రించిరాజకార్యముల నిర్వర్తింపబొమ్మని పంపెను. దామాజీ రాజాజ్ఞను మీరజాలక ఉద్యోగమును స్వీకరించి మంగళ వటమునఁ జేరి రాచకార్యముల నిర్వర్తించుచుండెను. అతడు పూర్వపు అధికారులవలెఁ గాక వారి లోపములను సవరించి ప్రజలను దయతోఁ జూచుచు రాజకార్యములఁ జక్కఁగ

నిర్వర్తించుటచే ప్రజ లాతని భయభక్తులతో గౌరవించు చుండిరి. అతఁడు రాచకార్యముల జాగ్రతగ చేయుచు తది తరకాలమును వృథాచేయక దేవునిధ్యానించుచుండువాఁడు. రాజుపంపు నెలజీతములో తనకు స్వల్పముగ వినియోగించు కొని మిగిలినదానిని దేవతాకార్యములకు వినియోగించు చుండెను.

అట్లుండగా ఆదేశమున వర్షము సకాలమున రానందున కరవు సంభవించెను. జనులు తమకేకాక పశువులకు కూడ ఆహారము లభింపనందున యితరదేశములకు వలస పోవుచుండిరి. ఎందఁగో అన్నమో రామచంద్రాయని వా పోవుచుండిరి. ఆ సమయమున పండరిపురమునుండి ఒక బీదబ్రాహ్మణుఁడు మంగళవేడనునకు వచ్చెను. ఆ గ్రామపు బ్రాహ్మణ గృహము లన్నిటికిఁబోయి పట్టెడన్నము పెట్టుఁడని యాచించెను, కఱవుకాలమైనందున ఒక్కరును పెట్టక పోయిరి. దామాజీ అతనిని చూచి భక్తితో తనయింటికిఁ బిలుచుకొనివెళ్ళి అతికృచ్ఛ్రములగు పదార్థములఁ జేయించి, పీరమున యాశీనునిగావించి వడ్డించి భుజింపఁగోరెను. ఆ బ్రాహ్మణుఁడు విస్తరిలోని పదార్థములఁ దిలకించి కన్నుల నీరు గార్చుచుండ దామాజీచూచి "అయ్యా! నేఁజేసిన పాప మేమి? ఎందులకు దుఃఖించెదరు. నాలోప మేమైన గలదా. అదేమో చెప్పుఁడు. దానిని తప్పక సవరించుకొందును" అనెను.

అందుకు బ్రాహ్మణుఁడు అయ్యా! పాపము శమించు కాక మీలోప మావంతయులేదు. ఇట్టి మహాధర్మపరుని నే నింతవరకుఁ జూడలేదు. చేయించిన పదార్థములన్న వర్ణింప

వీలుగానిదై యున్నవి. నా కుటుంబము దరిద్రకుటుంబము, అందులో కరవుకాలము. నా కుటుంబమంతయు అన్నము లేక బాధపడుచుండ నేనేమైన సంపాదించుకొని వత్తునని నాలుగు దినముల క్రిందట వాగని విడచినచ్చితిని. నాకు నాలుగు దినములనుండి అన్నము లేకుండ నేను మీరుచేయించిన మధుర పదార్థములం దనుభాగ్యము లభించెను. భుజింపబోగా యింటికడ అన్న మోయని విలపించు భార్యాబిడ్డల సదలి రాజభోజనము చేయనలసివచ్చినందు కు ఖించితినెను.

ఆ బ్రాహ్మణుని పలుకుల విన్నంతనే దామాజీ హృదయము నీరైపోయెను. ఎంతయు బ్రాహ్మణోత్తమా! భయపడక భుజింపుము. నీ కుటుంబమునకు ఒక సంవత్సరము సరిపోవు ధాన్యమును, వస్త్రములను నీకిచ్చి పంపెదనని పలికెను. అపు డా బ్రాహ్మణుడు సంతసించి తృప్తిగా భుజించెను. దామాజీ భోజనావసరమున విప్రుని కర్పూరతాంబూలదక్షిణలిచ్చి "స్వామీ! నీవారు ఆకలిచే యుచేయక ప్రయాణముకండు నాలుగు బండ్లలో మీకు గానలసిన వస్తువులను సేవకులు సిద్ధపరచి మీ కొరకుం గనిపెట్టుకొని యున్నారు. ఇంట పాపము వారు అన్నము లేక మాడిపోవుచున్నారు" రనెను. అంతలో పనివారువచ్చి బండ్లనిండుగ సదార్థములనింపి ఎద్దుల గట్టితిమి. ఆ బ్రాహ్మణునివచ్చి బండిలోం గూర్చుండమని చెప్పినారి. దామాజీ బ్రాహ్మణుని బండిలోం గూర్చుండ నియమించి తాను సెలవుగైకొనెను. బండ్లుం కదలిపోయెను.

ఆ నాలుగుబండ్లు అరణ్యమార్గమున పోవుచుండెను. అది కరవుకాల మగుటచే అన్నము లేని బీదవారు పోరత్వమునకు గడంగియుండిరి. అట్టి దొంగలగుంపువచ్చి ఆనాలుగు

బండ్లను కొల్లగొట్టుకొని పోయిరి. బ్రాహ్మణుఁడు తనకా పదార్థముల ననుభవించు భాగ్యములేదని దురపిల్లి, మరల దామాజీని యాచించిన దయామయుఁడగు అతఁడు మరల యిచ్చినను వానిని పండరికి సాగించుట కష్టముగనుక, తానే పండరిపురమునకేగి సకుటుంబముగ దామాజీ నాశ్రయించుట మేలని పండరిపురమున కేగెను. దామాజీ సేవకులు బండ్లను త్రిప్పుకొని మరలివచ్చుటమును జేరి జరిగిన సంగతిఁ దెలిపిరి. పండరిపురమునకేగిన బ్రాహ్మణుఁడు తాను తన కుటుంబముతో వెళ్ళిక దామాజీ భ్రాతృత్వమును గురించి పొగడుచుండ విని మరికొందరు అతనివెంట బయలుదేరి దామాజీ యిల్లు చేరిరి.

ఆబ్రాహ్మణుల దీనావస్థనుచూచి దామాజీ "బొరా! ఇందరు అన్నమోయని కటకటఁబడుచుండ నేను కడుపు నిండుగ భుజించి పరుగుట తగదు." అని లోపలికేగి భార్యతో "నెందరో కరవుచే బాధపడుచుండ మనము చూచుచుండుట మహాదోషము. అన్నార్థులకు అన్న మిడుట తప్పుకాదు. అందువలన భగవంతుఁడుకూడ సంతసించును. కావలసినంత రాజుగారి ధాన్యముకలదు. దానిని వచ్చినవారికిఁ బంచిపెట్టెదను, అందువలన రాజుగారి కీర్తి దేశమున వ్యాపించుటచే రాజకూడ సంతసింపక పోడ" నఁగా భార్యయు సమ్మతించెను.

అపుడు దామాజీ బ్రాహ్మణుల బిలిచి గాదెలఁజూపి యెవరికి కావలసినంత ధాన్యమును మాత్రమే వారు తీసికొని పొండు. ఒకవేళ యెక్కువ తీసుకొన్నను బాధలేదుకాని తక్కువ తీసికొనవలదనెను. అపుడు ఎవరికి కావలసిన ధాన్య

మును వాను తీసికొనిపోయిరి. ఆరీతి మూఁడునెలలు పంచి పెట్టెను. గాదెలు ఖాలీయైపోయెను. అందరును కరవు బాధ నుండి విముక్తులైరి దామాజీ కీర్తి నలుదిశల వ్యాపించెను.

ఆపట్టణమున దామాజీచేసిన సత్కార్యములఁ జూచి సహింపలేని దుర్మార్గులు కొందరు దామాజీ రాజు ధాన్య మును దుర్వినియోగము చేసెనని రాజునకు వ్రాసిరి. అపుడు రాజు కోపముతో రాజభటులను రప్పించి దామాజీని బంధించి తీసికొనిరండని యాజ్ఞాపత్రమును వ్రాసిపంపెను. రాజభటులు దామాజీకడకేగి అతనిని బంధించుట కిష్టపడక రాజాజ్ఞనుచూపి అతనిని తమవెంట రమ్మనికోరిరి. దామాజీ భార్యకు ధైర్యముచెప్పి వారివెంట బయలుదేరి పోవు చుండెను.

రాజభటులవెంట రాజధానికేగవలెనన్న పండరిపుర ముదాటియే పోవలెను. దామాజీ పంటిరిపురమును జేరఁగనె రాజభటుల యనుమతిగొని పండరినాథుని సేవింప ఆలయ మును జేరి ''ఆపద్బాంధవా! నీవెరుగని దేమియులేదు. అందరి లోను నీవే నిండియుంటివికదా. రాజు హృదయమునఁ జేరి అతనిచే నాకు అధికారము నిప్పించితివి. నా హృదయము నందుండి రాజు ధాన్యమును బీదలకిప్పించితివి, ఈ రెండు కార్యములను నీవే. నా శరీరమునుజేరి దామాజీ యనిపించు కొను నిన్ను రాజు దండింపఁ బిలపించుచుండ వెళ్ళుచుంటిని. రాజు నన్ను దండించినచో నీ పాదమునీయందే చేర్చు కొను''మని ప్రార్థించి భటులకడకు వెళ్ళెను.

దామాజీ ప్రార్థించగనే పాండురంగఁడు మేల్కొని వెంటనే దామాజీ సేవకునివేసము ధరించి చేతనొకకర్రయు

వరాలమూటనుగొని రాజుకు కనంబడి ''రాజా! నేను దామాజీ సేవకుడను, అతడు మీ ధాన్యమంతయు విక్ర యించి ధనమునుపంపగా వచ్చితిని. ఇదిగో ధనమును లెక్కించి రసీదువ్రాయించి యిప్పింపు'' డనెను. అందుకు రాజు ఆశ్చర్యపడి దామాజీ నాలుగులక్షల ధనము పంప వలసి యుండగా ఈ చిన్నమూటఁ జూపి ధనమును లెక్కి-పెట్టుమనుఁట జూడ నాకేమియు బోధపడుటలేదు. నీ దే గ్రామము? నీ పేరేమి? నీ తలదండ్రుల పేరేమి? దామాజీ నీకు నెలకెంత జీతమిచ్చునో చెప్పుమనెను.

అపుడు పాండురంగఁడు రాజుకు సాష్టాంగదండం-చించి ''రాజా! నాకు దామాజీ ప్రభువు. నా ప్రభువునకు ప్రభువు నీవు నా కొక యూరులేదు. అన్నియూళ్ళు నావే నా కొక పేరు లేదు అన్ని పేర్లు నావే. నాకు తలిదండ్రులులేరు. నేనే అండరక తల్లిని దామాజీ తన సర్వస్వమును నా జీతముగా నొసంగెను. నా సర్వము నతనికిచ్చితిని ఇఁకచాలును. నీ కొక్క-మాను యెంచుకొనుమని వరాల మూటను విప్పి రాజు ముంగు పోయగా వరాలు కొండవలె పెరిగెను. లక్షలధనమును ధనా గారమునకుఁ బంపి, దామాజీసేవకునకు రసీదువ్రాసి దానితో గూడ మంచి వస్త్రములను బహూకరించి పంపెను. మరి క్రొందరి భటులను రప్పించి దామాజీకి తగిన రత్నాభరణ ములను, వస్తువాహనములను యిచ్చి మంగళవమునకు బోయి యిచ్చిరండనఁగా వారు ప్రయాణమైపోయిరి.

దామాజీ సేవకుడు రాజభటులు పోయి నతర్వాత రాజభటులు బంధితు నొనరించుకొనివచ్చి దామాజీని రాజ సభలో నిలిపిరి. అపుడు రాజు సింహాసనమునుండి దిగివచ్చి

దామాజీ బంధముఁ దొలగించి సాష్టాంగ నమస్కారము లాచరించి ''మహాత్మా! ఎవరో దుర్మార్గులు వ్రాయగా సందేహించి మిమ్ము బంధించుకొనివచ్చునట్లు ఆజ్ఞ చేసితిని నా తప్పును క్షమింపుము, ఇంతకుముందే పాండురంగఁడను నీ సేవకుఁడువచ్చి ధనమును చెల్లించి రసీదు వ్రాయించుకొని పోయెను. ఇప్పటినుండి మంగళవటమునకు మీరే సర్వాధికారమును వహించి దాని యాదాయమును నీయిష్ట ప్రకారము వినియోగించుకొనుచుండు'' మనెను

అందుకు దామాజీ ''రాజా! నేను మహాపాపిని. నీవు ధన్యుఁడవు. సేవకునివలెవచ్చి పండరినాథుఁడు నీకు దర్శనమొసగెను. ఆ భాగ్యము నాకు లేకపోయెను. నీయధికారము నాకువలదు. నేను పాండురంగనితప్ప ఇతరులను సేవింపను సెల'' వియ్మని బయలుదేరి పండరిపురమును జేరి శ్రీహరిని ధ్యానించుచు తన దేహమును చాలించెను

19. భక్తనానకుఁడు

భగవంతునకు సకల జనులును సమానము. అతఁడు జగజ్జనకుఁడై అందరను తన పుత్రులవలెఁ జూచుచుఁ గాపాడుచుండును అతనికి జాతిమతభేదము బొత్తిగ లేదు. అందులకె సర్వేశ్వరుఁడు అన్నిమతములలోను, అన్నిజాతులలోను తనయంశమున భక్తులను జన్మింపఁజేసి వారిద్వారా పతిత లోకమును సన్మార్గులుగ మార్పించుచుండును.

పాంచాలదేశమునందు పూర్వమొక మహమ్మదీయ కులమునం దొక శిశువు జన్మించెను. ఆ శిశువునకు జనకజనకులు ''నానకుఁడు'' అనుపేరిడి ప్రేమతోఁ బెంచుచుండిరి. ఆబాలుఁడు మహమ్మదీయదంపతులకు జన్మించియు మాటాడమొదలుపెట్టుటకుఁ బ్రారంభింపఁగనె ''రామా! కృష్ణా! శివా!'' యన మొదలుపెట్టెను. అందుకుఁ దలితండ్రులు ''ఈబాలుఁడు మహమ్మదీయ మతస్థులకు జన్మించి, హిందూదేవతల నామమును స్మరింప మొదలుపెట్టెనెయని విచారపడజొచ్చిరి. నానకుఁడు పంచవర్షప్రాయుఁడయినప్పటినుండియె తోడిబాలురఁజేరి అందరికి దేవుఁ డొక్కఁడెకాని పదుగురు లేరనియు, ఆ దేవుని యేమతమువా రేపేరునఁ బిలిచినను పలుకుచుండుననియు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుఁడు, అల్లా, జీససు అందరొకరేకాని వేరుకాదనియు బోధింపసాగెను. చిన్నతనమునసే మహాభక్తుఁ డనిపించుకొనెను.

అతఁడుమహాభక్తుఁడేకాక మహాధనవంతుఁడయియుండెను. అతనితండ్రి విశేషముగ ధనమును సంపాదించిపెట్టునే

కాని దానిని సద్వినియోగ మొనరించినవాడుకాడు. నానక్ తలిదండ్రుల యనంతరము ఆధనమునకు అధికారియై ఆధన ములోఁ గొంత వెచ్చించి తనకొఱకును, తక్కిన భక్తవరుల నిమిత్తమును ఒక వైష్ణవదేవాలయమును గట్టించెను. నానకుఁడు తురుష్కుఁడైనప్పటికిని హిందూ దేవునిని భజించుచుండినను ఆయూరి మహమ్మదీయులు సహించియుండిరికాని, అతఁడు తనధనముచేఁ హిందూదేవాలయమును నిర్మించి దేవుని ప్రతిష్ట గావించి నిత్యపూజ లొనరించుచు నుండుటచే యోర్వఁజాలక అందఱును జేరి ఆలయమును పడఁగొట్టిరి.

అందుకు నానక్ కోపించినవాఁడు కాఁడు. అతఁడు తనలో నవ్వుకొని యాస్థలమునందు మఱల గొప్పమసీదును నిర్మించి ప్రతిదినమునుప్రార్థించుచుండెను. అదిచూచిహిందువులేకమై మసీదును పునాదులతోఁగూడ పెరికివేసిరి. అందుకును నానక్ వారిని దూషింపకుండెను. హిందూ మహమ్మదీయులలో మతద్వేషము ప్రబలియున్నదనియు, ఆద్వేషభావమును తొలఁగించి సర్వమత సామరస్యమును నెలకొల్పవలెనని యతఁడుతీర్మానించుకొనెను. సర్వలోకాధిపతియగు భగవంతునికి మానవమాత్రుఁడు ఆలయమును నిర్మించువాఁడా. ఆలయమే కానలయునన్న దేవుఁడు నిమిషమున నిర్మించుకొనఁజాలఁడా. భగవంతుఁడు సర్వవ్యాపయైయుండ యెన్ని దేవాలయములని కట్టింపఁగలము. దేవునికి గుడితోఁ బనిలేదని యాస్థలమును పొలముగాఁ జేసి, సేద్యముచేయించి విత్తనములఁ జల్లించెను.

అతని మహిమయేమోకాని ఆపొలములో అపరిమిత ముగ ధాన్యము పండుచుండెను. నానకుఁడు ఆధాన్యమును

తాను స్వయముగ బీదలకుఁ బంచిపెట్టుచుండెను. అందుకు హిందూమహమ్మదీయులు సంతసించి తమద్వేషమును వదలి స్నేహభావముతో మెలగుచుండిరి. అపుడు కొందఱు అతని కడకేగి ''అయ్యా! మీరుముందుగ హిందూదేవాలయమును నిర్మించితిరి, ఆవల మసీదునుకట్టించితిరి, ఆవల రెండింటిని కాపడు పొలమునఁ బరించి ధాన్యమును పండించు చున్నాడే లేడను భావముతో నా స్థికత్వమును వహించితిరి అయిన మీతత్వమేదియో తెలిసికొనఁ జాలకున్నాము. దయయుంచి సెలవిండు'' అని కోరిరి.

అందుకు నానక్ నాయనలారా! నేను నాస్థికుఁడను కాను దేవుఁడు లేడనుట తెలివిలేనితనము. మీయందును, నాయందును, ఈతాతియందును దేవుఁడు కలఁడన్నచోఁ గలఁడు లేదనువారికి లేడు. మానవజాతికంతటికి ఒకే దేవుఁడు హిందువులకు, మహమ్మదీయులకు, క్రైస్తవులకు వేరు వేరు దేవుళ్ళు లేరు. వేరు దేవుళ్ళ కలరనువారు పిచ్చివారనఁబడు దురు. నాకట్టిభేదములులేవు. నేను హిందువుఁడనై దేవాలయ మునకేగి హరినిపూజించెదను, శివునియర్చింతును, మసీదున కేగి అల్లాను ప్రార్థింతును, క్రైస్తవ ప్రార్థనామందిరమునఁ జేరి ఏసును ధ్యానింతును అందువలన నాభక్తికి లోపము కలుగ దని నేనెఱుంగుదును. కనుక హిందువులుమహమ్మదీయులను మహమ్మదీయులు హిందువులు, క్రైస్తవులను ద్వేషించుట వలన లాభములేదు, శైవులు వైష్ణవులను, వైష్ణవులు శైవులను దూషించుటసరికాదు. పరమత ద్వేషము, విమర్శ, వ్యతిరేక ప్రచారము సరికాదు ఇంతకంటెయీవిషయమై తర్కించుట సరికా''దనెను.

ఆసంగతి మహమ్మదీయప్రభువునకు దెలిసెను. అతడు తనరాజ్యమున మహమ్మదీయుఁడు హిందూదేవుని గొలువ కూడదు. ఆపద్ధతిని మానవలెనని భటునితోఁ జెప్పిపంపెను. అందుకు నానక్ ''ప్రభూ! ప్రపంచమంతటికిని ఒకేసూర్యుఁడై నను, ఒక్కొక్కరి కొక్కొక సూర్యుఁడై కనిపించునట్లు భగవంతుఁడుకూడ నానాకారుఁడేయయ్యు, ఒక్కొకొక్కరూపమునఁ గనఁబడుచున్నాఁడు, మీరు భగవంతుని స్వస్వరూపమునుగాంచలేక, భిన్నరూపములగాంచి యుపాసించుచుంటిరి నే నటులఁగాక సర్వేశ్వరుని మూలతత్వమునే యుపాసించుచున్నా''నని ప్రవాసిపంపెను.

అందుకు తురుష్కరాజు అతని సమాధానమునకు మెచ్చుకొని, అతనిశక్తిని పరీక్షింపఁదలఁచి అయిదు వందల సిపాయీలనుబంపి నానకును బంధించుకొని రమ్మనిపంపెను. ఆసైన్యము వెంటనే నానకుభవనమును ముట్టడించిరి. అపుడతఁడు శిష్యులకేమోబోధించుచుండి, రాజు యవివేకమును దెలిసికొని పండరినాథుని స్మరించెను. అపు డున్నటులుండి పదివేల వీరభటులువచ్చి తురుష్కసైన్యమును చావమోది పరుగెత్తించిపోయిరి. ఆభటులు జరిగిన పరాభవమును రాజు కెఱిఁగించి నానకుఁడు మహాభక్తుఁడై దైవబలమును గలిగి యున్నాఁడనిరి. అపుడు నవాబు ఆశ్చర్యచకితుఁడై కొలువు చాలించి పరుగిడుచువచ్చి నానకు పాదములమీద ప్రాలి తనుమాపనగోరి, తన్ను శిష్యునిగాఁ జేర్చికొని జ్ఞానోపదేశము నొసంగవలెనని ప్రార్థించెను. అందుకు సమ్మతించి నానకు నవాబుకు తారక మంత్రోపదేశ మొనరించి ''నాయనా! నీవు రాజువు. నీయాజ్ఞను ప్రతిఘటించువారుండరు. నీవు హరి

భక్తుడవై మోక్షమును సాధించు ఫలమునకంటె, నీ ప్రజలను హరిభక్తుల నొనరించినచో గలుగుఫలము అపరిమితము. కనుక అట్లుచేయు''మని పంపెను.

ఆయద్భుత శక్తినివిని యెందరోశిష్యులకనికడకు వచ్చిచేరిరి. అందు సూత్రుఁడు, మర్దనుఁడు అనువారు ముఖ్యులై యుండిరి. నానక్ సూత్రుని దనమరమున నుండుమని మర్దనునితో బయలుదేరి లోకము నుద్ధరింపఁ బ్రయాణమై పోవుచుండ మక్కాలో తురుష్కులు కృష్ణవిగ్రహమును త్రవ్వి పాఱవేసిరని విని యావిగ్రహమును మరల నెలకొల్పి రావలెనని పోవుచుండ ఒకనది యడ్డమువచ్చెను. దానిని దాఁటుటకుఁదగినసాధనములు లేకుండెను. దాటించువారుకూడ లేనందున నానక్ ఆనదినిచూచి ఆనదిని శిలాత్వము వహింపఁగోరెను. అపుడు నిండు ప్రవాహముతోఁ బ్రవహించునది ఘనీభవింపఁగా నానక్ నదిపై నడచి పోవుచుండెను. అది మర్దనుఁడు చూచి తాను నీళ్ళపై నడచుటకు భయపడి నిలిచి గురువును చూచి తాను నీళ్ళపై నడచిన మునిఁగిపోదునని భయపడుచున్నానని యరచెను. అపుడు నానక్ భయపడక గురుధ్యాన మొనరించుచు రమ్మనెను. అపుడు మర్దనుఁడు నదియందు దిగెను కాని నమ్మకము లేనందున మొలవరకు నీళ్ళలో మునిఁగి నడచిపోవుచు తాను గూడ నదినిచూచి శిలాత్వము వహింపుమని యాజ్ఞాపింప జలము ఘనీభవించుటకు బదులు మర్దనుని గొంతువఱకు ముంచెను. అపుడు మర్దనుఁడు భయపడి గురుదేవునిఁ బిలిచి రక్షింపుమని యెలుగెత్తి పిలిచెను. అపుడు నానక్ గురు

స్మరణ మానితివి కాబోలు. మఱల గురుపాద పద్మముల స్మరింపు మనఁగా అటు లొనరించి గట్టును జేరెను.

ఆ నదినిదాటి గురుశిష్యులుమక్కా-పట్టణమునుసమీపించిరి. అచ్చటివారు హిందువులు పురప్రవేశ మొనరించిన చో సంహరింతురని చెప్పిరి. అపుడు నానక్ అదృశ్యమగునట్లు సంకల్పించెను. అపుడు వారు శ్రీకృష్ణుని మందిరమును జేరి చూడఁగా నందొక తురుష్క-సేవకుఁడు విశ్రమించియుండి వారలఁగని మీలో నొకఁడు హిందువుఁడుగ నున్నాఁడు, హిందువు పురప్రవేశ మొనరించినందుల కాతనిని వెంట నిడుకొని వచ్చినందులకు నిన్నును సంహరింపనలసియున్నదనెను. అందుకు నానక్ ''ఓయీ! ఏల ప్రగల్భములు పలికెదవు. మమ్మడ్డగించువారే లేకుండ సంహరింప శక్తిగల వారెవరుందురు. మావలన గానిపనిలేదు. నీవలన యగునది అసలే లేదు పొమ్మ''నెను. అందుకు సేవకుఁడుమీరాయందంతటి మహాత్మ్యమున్నచో మేము త్రవ్వి మట్టిలో పూడ్చినకృష్ణ విగ్రహమును మీరు త్రవ్వకుండ దానిని పూర్వస్థానమున నిల్పగలరేని మీమాటల నమ్మగలననెను. అందుకు నానక్ ఓయీ! మమ్ము బరీక్షసేయగల శక్తి నీకులేదు. మమ్ము బరీక్షింప శక్తిగలవారుండిన రప్పింపుము నాప్రభావమును రుచి చూపెద''ననెను.

అంతలో పురప్రముఖులు వచ్చిరి. అపుడు నానక్ నిమీలిత నేత్రుఁడు కరములముకుళించి కృష్ణుని ప్రార్థింపగా గోపాలుఁడులీలామానుషవిగ్రహుఁడై యదాస్థానమున సాక్షాత్కరించెను. దానినిచూచిమహమ్మదీయులు భీతమనస్కులై నానకు వాదములపై బడ మిన్నింపుమనిరి. నానక్ మఱల

కృష్ణుని ధ్యానింప తురకలు చూచుచుండఁగనే యంతర్ధానుఁ డయ్యెను. అపుడు ధర్మబద్ధులగు మహమ్మదీయు లందఱును నానక్ శిష్యులైరి.

అచ్చటినుండి మఱుల స్వదేశమునకు వచ్చుచుండ మరి యొక మహానది నిండు ప్రవాహముతోఁ గాన్పించుండెను. ఒక రాజు సపరివారముగ అచ్చటికివచ్చి నదిని దాఁటుటకు వీలుపడక చింతించుచుండెను. అపుడు నానక్ సూర్దనులు అచ్చటికి వచ్చిరి. ఆ రాజు నానక్‌ను మహాపురుషుఁడుగ భావించి నదిని దాఁటుమార్గమును జూపఁగోరెను. అపుడు నానక్ రాజుతో ఒక చిన్న కాగితము నిమ్మని పడవను చేసి యిచ్చి దీని సహాయమున సపరివారముతో నదిని దాఁటుమని చెప్పి, తాను నదిని శిలాత్వము వహింపుమనిముందటివలెనె గురుశిష్యులు నదిపైఁ నడచిపోయిరి. ఆదిచూచి రాజు ఆశ్చర్యపడి కాగితపు పడవను నీళ్ళపైఁ నిడి ముందు తానెక్కెను. అంతలో పడవలో మఱియొకరికి చోటుండెను. ఇంకొకరు పడవనెక్కిరి. అప్పటికి మూఁడవవానికి స్థలముండెను. ఆరీతి ఒకరివెంట మఱియొకరివంతున పరివారమంతయు పడవనెక్కిరి. అందఱు ఎక్కఁగనే పరివారముతోఁగూడ పడవ నిమిషములో ఆవలిగట్టు చేరెను. రాజు గట్టు నిలిచి యుండిన నానకు గురుని దిలకించి, అతని పాదములమీఁద వ్రాలి మహాత్మా! నన్ను శిష్యునిగా స్వీకరించి తరుణోపాయమును బోధింపుమనెను. అందుకు నానక్ ఆనందించి రాజుకు అష్టాక్షరీమంత్రము నుపదేశించి, అచంచల భక్తితో దానినుపాసింపుమనియు, అందువలన శ్రీమన్నారాయణుఁడు సాక్షాత్కరించి మోక్షము నొసఁగుననియు జెప్పెను.

ఆవల గొన్నాళ్ళకు నానక్ పునఃనగరమున కేగెను. అచ్చటికి ముందే వచ్చియుండిన కొందఱు గోరక్షకులు నానక్ జీని దర్శించి ''మహానుభావా! రేపు హరిద్వారమున నాలుగు లక్షల హరిదాసులు సమావేశమగుదురు. అందఱు కొకేదిన మున భోజనవసతులఁ గలిగింప మానవమాత్రులకు వీలు పడదు. వారిని సత్కరింపకున్న తీరని అపకీర్తి కలుగును. ఆ కార్యమును మీరైన నిర్వహింపఁగలరని నమ్మి మిమ్ము మీరిచ్చటికి వత్తురని విని మిమ్ము శోయింపవచ్చి యుంటి'' మనిరి. అందుకు నానక్ ''సరి ఱేపటికి నేనక్కడకున్నచ్చి నాలుగులక్షల హరిదాసులకు తీర్థోదక మొసంగి సేవింతును. ఆసంగతి ద్వారకలో ప్రకటింపు''డని పంపెను.

గోరక్షకులు మఱునాఁడు హరిదాసుల కడకేగి ''భక్తులారా! మొందరపడకుఁడు. నానక్ గురుఁడు త్వరలో వచ్చి మీకందఱకు అన్నప్రదానము సేయఁగలఁడని హెచ్చరించిరి. అందుకు హరిదాసులు నవ్వుచు ''నానక్ ముందేవచ్చి మాకు మృష్టాన్న మొసఁగి దక్షిణ తాంబూలముల సమర్పించి పోయెను. ఆసంగతి తెలియదా?'' అనిరి. అంత వారు ఆశ్చర్యచకితులై యుండ నానక్ గురువువిచ్చేసెను. అప్పుడు గోరక్షకులును, నాలుగులక్షల భక్తులును నానక్ గురునిసన్నుతించిరి. అచ్చటినుండి గురు నానక్ తన మరమున కేగి శిష్యులకు తగు మోపాయమును బోధించుచు కడకు శ్రీకృష్ణ సాయుజ్యమును బడయఁగలిగెను.

---

20. భక్త పేక్ష రీదుఁడు

పూర్వము సీళోబాయి శ్రీనాథులను దంపతు లుండిరి. వారిద్దరును పరమభక్తులై అన్యోన్యప్రేమతో యాత్రసాగించుచుండిరి. సీళోబాయి భర్తను దైవమువలె భావించియుండెను. ఆమె అత్తమామలను గౌరవించి సేవించుచుండెను. ఆగ్రామపుజనులు వారిని భర్తకుఁదగిన భార్య, భార్యకుదగిన భర్తయని కొనియాడుచుండిరి. ఆదంపతులకు లేక లేక కుమారుఁడు జన్మించెను. ఆబాలునిసౌందర్యమునుగని తలిదండ్రులే కాక తదితరులను ఆనందించుచుండిరి. ఆబాలునకు సాధుపుంగవులు పేక్షరీదు అను పేరుపెట్టిరి.

పేక్షరీదు తెల్లిపాలను త్రాగునపుడే హరిని ధ్యానించువాఁడు. అతఁడు మూఁడుసంవత్సరముల బాలుఁడయి ముద్దుల గురిపించుచుండ, శ్రీనాథుఁడు దేవతార్చనకై పుష్పముల సేకరించుటకు పూఁదోఁటకరిగెను. అతఁడు పువ్వులఁ గోయుచుండ పొదలో దాగియుండిన త్రాచుపాముకరచెను. అది తెలిసికొని శ్రీనాథుఁడు హరిని ధ్యానించుచు గృహమున కేగి స్నానమొనరించి దేవతార్చనచేసి తీర్థమును సేవించి, భార్యకు తీర్థమునిచ్చుచు ''తోటలో త్రాఁచు నన్ను కరచెను. నాకు శ్రీహరి సన్నిధికిఁబోవు సమయము వచ్చెను. నీకు నేను చెప్పవలసినవిలేవు. శ్రీహరియే నీకురక్ష కుమారుని శ్రద్ధగా పెంచికొనుచుండుము''అని పరమపదించెను.

భర్త పరలోకమున కేగినతర్వాత సీళోబాయిపుత్రుని జాగ్రత్తగా పెంచుచుండెను. ఆబాలుఁడై దేండ్లవాఁడైనప్పు

టినుండి తల్లితోడను, యితర గ్రామజనులతోడను గలిసి హరిభజనచేయుచుండెను. ఛరీదు పది పండ్రెండేండ్ల వయస్సు వచ్చునప్పటికెచ్ఛానోదయమైభగవంతునిదర్శనపఁ గుతూహల పడుచుండెను. అతఁడు తల్లినిచూచి ''అమ్మా! నాకు దేవుని చూడవలెనను కోరిక బాధించుచున్నది. అందుకు తగిన మార్గమును బోధింపుము'' అని వేడుకొనఁగా, ఆమె 'నాయనా! దేవుని దర్శించుటకు అనేక మార్గములున్నవి. కొందఱు వ్రతములను, కొందఱు యోగాభ్యాసము వల్లను. కొందఱు యజ్ఞము లొనరించుటచేతను, కొందఱు భక్తి చేతను, మఱికొందఱు జపతపాదుల చేతను, భగవంతుని దర్శించుచుందురు. ఈమార్గములలో నీకేమార్గము తగినదో యోజించి ఆమార్గము ననుసరింపు'' మనెను.

అపుడు మేక్ఛరీదు తల్లితో తానిఁక ఇంటిలో నుండ గోరుటలేదనియు, తపమొనరింప అరణ్యమున కేగఁదలఁచితి ననియు, అందుకు తనకు కొల్తైను మాత్రము చేసియిచ్చినచాలు ననెను. అందుకు తల్లి తపస్సుచేయఁబోవువారు అన్నపానాదులనే విసర్జింపవలసియుండ రొట్టెమాత్రము యెందులకని పలికెను. అందుకాబాలుఁడు''తల్లీ! నేను అన్నపానాదులను వదలుటకే నిశ్చయించుకొంటిని. అయినను నెనఁద్దానినియల వరచుకొనువఱకు ఆధారముగాఒకరొట్టె నడిగితిని. అంతయే కాని వేరుకా'దనెను. అందుకు తల్లి సంతోషించి ఒక రొట్టెను కాల్చియిచ్చి ఆశీర్వదించెను. అతఁడు తల్లికి నమస్కరించి సెలవుతీసికొని యరణ్యమార్గము ననుసరించెను.

అతఁడొక పర్వతము చెంతకేగి యందు ప్రవహించు సెలయేటి యొడ్డుననుండు మహావృక్షముక్రింద దపమును

ప్రారంభించి తదేకనిష్ఠతో రొట్టెసంగతి మరచి ఆకలుముదిని నదీ జలమునుగ్రోలి ఆకలిదప్పులఁ దీర్చుకొనుచుండెను. ఆరీతి తపమాచరించు షేక్ఫరీదుకడ కొకదినమునఁ గొన్ని యెద్దులమీఁద చక్కెరమూటలనువేసికొని పోవు వర్తకుఁడు వచ్చెను. అది షేక్ఫరీదుచూచి ''అయ్యా! మూటలలో నేమున్న''దని యడుగ వర్తకుఁడు''ఆమూటలనిండుగ ఇసుక యున్న''దనెను. అందు షేక్ఫరీదు మంచిదని నదిలో స్నానముచేసి తన యాశ్రమమునకు వెడలెను. ఆవర్తకుడు తనదారినపోయి ప్రక్కగ్రామమున చక్కెరను విక్రయించుటకై మూటల విప్పిచూడ అందు ఇసుక నిండియుండెను. అతఁడు ఒకప్రక్క ఆశ్చర్యమును మఱియొకవంకదుఃఖమును నభినయించుచు అది నదిగట్టుననుండు బాలతపస్వి మహిమ యని యతనికడ కామూటల నన్నిటిని గొనిపోయెను. ఆ మూటలనుజూచి నవ్వుచు షేక్ఫరీదు మఱల ''అయ్యా! మూటలలో నేమున్న''దనఁగా అతఁడు మహానుభావా! ఆ మూటలలో చక్కెర యున్నదని విప్పిచూడఁగా ఇసుక యంతయుచక్కెరయైయుండెను. అపుడు వర్తకుఁడు ఒక పెద్ద పళ్ళెమునిండుగ చక్కెరనునింపి అతని కడనుంచి ''స్వామీ! నాతప్పు క్షమించి ఈచక్కెరను స్వీకరింపుడని ప్రార్థనముం దిడెను. అదిచూచి షేక్ఫరీదు ''శ్రీహరీ! ఈచక్కరనుచూపి నామనస్సును త్రిప్పదలఁచితివా!'' యని అచ్చటినుండి పాఱిపోయెను.

ఆవల వర్తకుఁడు చక్కెరమూటలతోఁ దనదారిని సాగించెను. అతఁడు పోయినతోడనే మరల షేక్ఫరీదు అచ్చటికివచ్చి పండ్రెండు సంవత్సరములు తపమాచరించినను

శ్రీహరి సాక్షాత్కరింపనందున చింతించుచు తల్లినిజేరి ''అమ్మా! నేనింతకాలము నిష్ఠతో హరిని ధ్యానించితిని కాని అతడు నాకు కనబడకుండుటకు గారణమేమో చెప్పుము'' అని యడిగెను. అందుకామె అతని జడలనుబట్టి లాగి ''యెటలున్న''దనగా నొప్పిగా నున్నదనెను. అందుకామె ''తండ్రీ! నీజడలను లాగినపుడు నొప్పిగ నున్నదంటివి కదా, నీవు చెట్లనుండి ఆకులను కాయలను పండ్లను దెచికిన వానికి నొప్పి కలుగదా. అలాగు జీవహింసచేయు నీకు హరి సాక్షాత్కార మెట్లు కలుగు''ననెను.

తల్లిమాటల యందలి అర్థమును గ్రహించిన మేక్ఖరీదు మరల అరణ్యమునకేగి చెట్లక్రింద రాలిపడిన యాకులను భక్షించుచుండి ఉపవాసముచేయుచుండినను భగవంతుని దర్శనము కాకుండెను. అపుడతడు తీగలతో క్రూరమైన కొమ్మలకుండ ముళ్ళు పాదములను బిగించుకొని తలక్రిందుగ వ్రేలాడుచు నిరాహారుడై హరిని ధ్యానించుచుండెను. అతని దేహము జీర్ణించెను. అపుడు పక్షులు శవము వ్రేలాడుచున్నదని అతని శరీరమును పొడిచి తినసాగెను. అందుకతడు శకుంతములారా! నా దేహము మీ కాహారమైనందులకు నేనెంతయెో ఆనందించుచున్నాను కాని భగవంతుని దర్శించువరకు నా కన్నులను మాత్ర మూడనిండని యనెను. అందుకా పక్షులు వినిపించుకొనక మేక్ఖరీదు నయనములను గూడ పొడిచి తినెను.

అప్పటికి మేక్ఖరీదు చలింపక ''భగవంతా! నా యందు నీ కేల కనికరము కలుగకున్నది, నా తపము కలుష మయిష్టమైనచో మంచిమార్గమును చూపుము. నీకు తెలి

యని దేమున్నది. నాకేమియువలదు. ఒకసారి నాకన్నులార నీదివ్యమంగళ విగ్రహమును జూడనిమ్ము. అంతటిలో నాజన్మ పావనమగు'' నని ప్రార్థించెను. అపుడు నారాయణమూర్తి సాక్షాత్కరించి ''నత్సా! నీ అచంచలతపమునకు మెచ్చితిని. నీ తపమునం దేలోపమునులేదు. కాని నీకు గురూపదేశము కావలెను ఇక తపస్సు చాలించి నీ యూరికిఁజని తగిన యాచార్య నాశ్రయించి ఉపదేశమును పొంది నన్ను ధ్యానించుచుండుము,'' అని తిరోహితుఁడయ్యెను

అపుడు మేక్ఖరీదు దేవుని యాజ్ఞచొప్పున తన గ్రామమునకువెళ్ళి జరిగినదంతయు తల్లికి నివేదించెను. అతఁడొకనాఁడు తన యూరియందలి యుద్యానవనములో ఒక భాగవతోత్తముఁడు శిష్యులతోఁగూడ వచ్చియున్నాఁడని విని వారిని దర్శింపఁబోయెను. అపుడాభక్తుఁడు హరిని అర్చించుచుండ శ్రీహరిని అతనియెదుట నిలచి చూచుచుండెను. ఆ దృశ్యమును జూచిన ఫరీదు తల్లికడకేగి ''అమ్మా! నేనిరువదినాలుగేండ్లు తప మాచరించినందులకు దేవుఁడు ఒకసారి మాత్రమే దర్శనమొసఁగి తర్వాత కనంబడుట లేదు. ఇందులకుఁ గారణ'' మేమనెను.

అంతట సిద్ధోబాయి నాయనా తగిన యాచార్యుని వలన ధర్మోపదేశమును పొందక నీవెంత తపమొసరించిననుప్రయోజనములేదు. నీకు భగవంతుఁడు సదాచార్యుని యుపదేశమును పొంది తన్ను ధ్యానింపుమని హెచ్చరించెనుకదా. కనుక నీవు తగిన యాచార్యుని సేవించవలెను. ఆచార్యుఁడే మోక్షమార్గ ప్రదర్శకుఁడు. కామక్రోధలోభమోహ

మదమాత్సర్యములకు లోనుగాని యాచార్యులజేరి, అతని భక్తితో సేవించుచు, అతనిప్రేమకుఁ బాత్రుఁడవై జ్ఞానోపదేశమును బొందుము. అట్టి ఆచార్యుఁడు గయలోనున్నాఁడు. అతనిని జ్ఞానానందాచార్యుఁడందురు. నీవు ఆతనికడకేగి భక్తితో సేవింపుచుండుము. ఆ మహానియుఁడు నీకు తగిన సమయమును చూచి నీకు జ్ఞానోపదేశ మొసంగు ననెను.

అందులకు పేక్కరీదు తల్లీ! పెద్దలు తల్లిని మించిన దైవములేదని చెప్పుదురు ఆలోకోక్తి నీయందు సాత్మకమై యున్నది. ఇట్టి నీమహిమను దెలియఁజాలక నే నెన్నిమార్గములలో ననుసరించియు మనోరథము నడేర్చుకొనఁజాలకున్నాను. భగవంతుఁడును నీవు చెప్పినదానినె బోధించెను. కనుక శ్రీహరి యాజ్ఞయే నీయాజ్ఞగా భావించి సదాచార్యుని యాశ్రయింపఁ జనెదను. నన్ను ఆశీర్వదింపుమని తల్లికి సాష్టాంగ నమస్కారము లొనరింప ఆమె పుత్రుని ''అభీష్టసిద్ధి అగుంగాక'' అని దీవించెను. అప్పుడు పేక్కరీదు గురునన్వేషించుచు గయకు ప్రయాణమై పోయెను.

అతఁడు ప్రయాణము సాగించుచు మార్గమునం దనేక తీర్థయాత్రలకేగి హరిభక్తుల దర్శించుచు కొన్నిదినములలో గయాక్షేత్రము జేరెను. అతఁడు జ్ఞానానందుల యాశ్రమమును విచారించుకొని అతఁడు శిష్యులకు బోధచేయు సమయమును గనిపెట్టి చని యాతని పాదములకు నమస్కరించి కరముల జోడించి భక్తివినియములఁ గనబరచుచు నిలఁబడెను. అపుడు జ్ఞానానందుఁడు సంతసించి తగిన శిష్యుఁడు వచ్చెనని యంతరంగమున ఆనందించి ''నాయనా!

ఎన్నిదినములకు వచ్చితివి నీవు ధన్యుఁడవు. నిన్ను మించెడి భక్తుఁ డుండుటరుదు. నీ జన్మము సఫలతఁగాంచెను. ఇదిగో నా యంతరంగమున నివసించు నా కృష్ణపరమాత్మను నీ హృదయమునఁ బ్రవేశపెట్టెదను'' అని శ్రీకృష్ణ మంత్రోప దేశ మొనరించి సదా నామజప మొనరించుచు భాగవతో త్తముల సేవించుచుండుమని బోధించెను.

ఆ విధముగా జ్ఞానానందుని యుపదేశమును పొందిన మేక్ఫరీదు కృష్ణమంత్రమును జపించుచు తీర్థయాత్రల జేయుచు ద్వారకను చేరెను. అచ్చట ద్వారకావాసుని దర్శించి ''గోపికావల్లభా! భక్తసంరక్షకా! జ్ఞానానందుల వారు నన్ను నీకర్పించిరి. నీకంటె నాకు దిక్కులేదు నేను మూర్ఖుఁడను, నేను నిన్నుఁ బెలిసికొనుటకై అనేక తపము లాచరించి విఫలమనోరథుఁడనై కడకు జ్ఞానానందాచార్యుల వలన సన్యాస్యుపదేశమును బొంది వచ్చితిని. పాలుగాచిన నీటమునుంచిననుసరే, నిన్నువదలిపోఁజాలను, నన్ను రక్షింప వలె''నని ప్రార్థించెను.

అతని ప్రార్థనవిని శ్రీకృష్ణభగవానుఁడు మేక్ఫరీదుకు దర్శనమొసఁగి ''వత్సా! నీభక్తికి ఆనందించితిని. నీమనస్సు అచంచలమైనది. నీహృదయము నిర్మలమైనది. నీవు నన్ను జయించితివి. కనుక నిన్ను జ్ఞానదేవ నామదేవ, కబీరులవలె నా యంతరంగ భక్తునొనరించుకొంటిని. నే నింతటినుండి నీ యధీనుఁడనై నీ హృదయమున నివసించుచుందును. నీకు శుభమగుగాక'' అని యాశీర్వదించి యదృశ్యుఁడయ్యెను. అతఁడచ్చటినుండి జగన్నాథ క్షేత్రమునకేగి జగన్నాథుని

దర్శించి, పూజించి, తీర్థప్రసాదముల స్వీకరించి స్వగ్రామమును జేరి తల్లికి ప్రదక్షిణ సాష్టాంగ వందనము లాచరించి ''జననీ! నీయుపదేశానుసారముగ యీ క్షేత్రమున జ్ఞానానందుల వారిచే శ్రీకృష్ణ మంత్రోపదేశమును పొంది ద్వారకా నిలయుని దర్శించి యీతని కృపకుఁ బాత్రుడనై వచ్చితిని'' అని తనవృత్తాంతమంతయు వినిపించెను.

ఆ దేశమును పాలించురాజు సంతానహీనుఁడయి కుష్ఠురోగముచే బాధపడుచుండెను. అతఁడు మేక్ఖరీదుమహిమను దెలిసికొనిపోయి భక్తశిఖామణి నన్ను కరుణించి నా బాధల మాన్పుమని ప్రార్థించెను. అందుకతడు ''రాజా! నీకొరఁత లన్నియుఁ దీరుగాక'' అని యాశీర్వదించెను. అపుడు రాజు ఆశ్చర్యపడునట్లు అతని కుష్ఠురోగము మాయమై బంగారు వంటి దేహమును గాంచెను. రాజు వెంటనే అపరిమిత ధనమును తెప్పించి మేక్ఖరీదు పాదములకడ నిడి స్వీకరింపుమని ప్రార్థించెను. అందుకతఁడు ''రాజా! నీధనము నా కేల దీనిని బీదజనులకు పంచిపెట్టుము. అందువలన పుణ్యము లభించును.'' అని చెప్పెను. అప్పటినుండి ఆ రాజు అతనికి శిష్యుఁడై హరిభక్తుఁడై కాలమును గడుపుచుండెను. అతఁడు మేక్ఖరీదును వదలిపోకుండెను.

అంతట ఒకనాఁడు రుక్మిణీపతి మేక్ఖరీదుకు స్వప్నమున సాక్షాత్కరించి ''నాయనా! రాజును అనుగ్రహింపుము. అతని హృదయము నిర్మలమైనది'' అనిచెప్పి మాయమై పోయెను అంత తెల్లవారగనే మేక్ఖరీదు స్నానమొనరించి భగవంతునర్పించి తీర్థప్రసాదములను రాజున కొసంగుటయే

కాక రాజపత్నిని రావించి ఆమెకు కూడ తీర్థమును తులసి దళమును యిచ్చెను. ఆమె కొన్నాళ్ళకు గర్భవతియై నవ మాసములు దాటగనె చక్కని కుమారుని గనెను. రాజ దంపతు లాశిశువునకు జ్ఞానసంకాశుఁడు అను పేరిడిరి. ఆ బాలుఁడు శుక్లపక్ష చంద్రునివలె దినదినాభివృద్ధి జెందుచు సకల శాస్త్రములు నధ్యసించి పదునెనిమిది సంవత్సరముల వాఁడాయెను. అప్పుడు భూపాలుఁడు కుమారునకు చక్కని కన్యకను వివాహ మొనరించి రాజ్యాభిషేక మొనరించి రాజదంపతులు షేక్ఫరీదు ఆశ్రమమును జేరి శ్రీహరిధ్యానా తత్పరులై యుండిరి. ఆరీతి లోకమును నుద్ధరించి కడపట షేక్ఫరీదు మోక్షమున కేగెను.

21. భక్త ఏక నాథుడు

శ్రీహరి సదా భక్తులవంశమునసే తన భక్తులనుద్ధరింపఁ జేయుచుండును. ఎందుల కనఁగా భక్తునికి జన్మించిన భక్తుఁడు మహాభక్తుఁడై పతితలోకమును సులభముగ నుద్ధరింపఁగలఁడు.

పూర్వము పైఠనపురమున బ్రాహ్మణ వంశమున జన్మించిన భానుదాసుఁడను సత్కుఁడొకఁడు. భానుదాసుఁడు మహాభక్తుఁడే కాక త్యాగశీలుఁడై యుండెను. ఇతఁడు విజయనగరమును పాలించిన భక్త రామరాజు పండరినాథుని తన రాజధానికిఁ దీసికొనిరాఁగా భానుదాసుఁడు తాను మఱ్ఱిచెట్టు పాండురంగని పండరిపురమునకే తీసికొని వచ్చినవాఁడు.

అట్టి భానుదాసునకు సూర్యనారాయణుఁడను కుమారుఁడుండెను. ఆతఁడు బాల్యమునఁ నే సదాచార్యునిసేవించి సకల విద్యలను నేర్చి పండితుఁ డనిపించుకొనుటయే కాక శ్రీహరి భక్తుఁడై అతిథుల సత్కరించుచుండువాఁడు. ఆ సూర్యనారాయణునకు లేక లేక ఒకపుత్రుఁడు జన్మించెను. అతనికి "ఏకనాథుఁడు" అను పేరిడి ప్రేమతోఁ బెంచుచుండిరి.

ఏకనాథుని కడు గారాబముగ బెంచుచు ఉపవీతు నొనరించి ఆవల మంచిపండితునివశ మొనరించి విద్యానంతు నొనరింపుమని కోరిరి. ఆ గురువు శిష్యుని బుద్ధికుశలతకు మెచ్చుకొని శ్రద్ధతోఁ విద్య నేర్పుచుండెను. ఏకనాథుఁడుఅసమానధీశాలి యగుటచే గురువు ఒకదానిని చెప్పగా రెండు

నేర్చుకొనుచు స్వల్పకాలమునసె సకలవిద్యాపారంగతుఁడై తలిదండ్రులఁ జేరుకొనెను. తలిదండ్రులు ఏకనాథునికి పెండ్లి చేసి తన బాధ్యతను ముగించుకొనఁదలచి చక్కని కన్యను వెదకితెచ్చి పరిణయము ముగించెను.

ఏకనాథుఁడు చిన్నప్పటినుండియు పెద్దలతోడనేకాక సమవయస్కులతోఁగూడయెక్కువగ భాషించుటలేదు. పని యుండిన పల్కరించును. పల్కరించిన పలుకును. ఇతరకాలమును అతఁడు సదా శ్రీహరినామ ధ్యానమున గడుపుచుండెను. అతఁడు సంసారబంధమునఁ దగులొక్కనక విరాగివలెదిరుగుచుండ తలిదండ్రులు యేకనాథుని యెటులైనదమమార్గమునకుఁ ద్రిప్పఁ బ్రయత్నించుచుండిరి.

అంతఁ గొన్నాళ్ళకుఁబైఠనపురమునకుజనార్దనయోగియను మహాత్ముఁడేతెంచి మరము నేర్పాటుగావించుకొనియుండెను. ఏకనాథుఁడు అతని ప్రభావమునువిని యెవ్వరులేని సమయమున జనార్దనయోగిని సందర్శించి సాష్టాంగనమస్కారమొనరించి ముకుళితహస్తుఁడై నిలుచుండెను. ఆయోగిపుంగవుఁ డాతనిఁజూచి ''నాయనా! నీవెవరు? నీతలిదండ్రులెవరు? ఇచ్చటి కేలవచ్చితివి'' అని ప్రశ్నించెను. అందుకు ఏకనాథుఁడు ''మహానుభావా! సర్వము నెఱింగిన మీరీ ప్రశ్నలడిగిన యేమని ప్రత్యుత్తర మీయఁగలను. ఇప్పటి కెందరో తలిదండ్రులును సోదరీ సోదరులును, బంధుమిత్రాదులునై వారందఱు లోకమును బాసిపోయినారు. ఇపుడున్న జననీజనకులును, అన్నదమ్ములును, అక్కచెల్లెండ్రును బంధుమిత్రులునుగూడ వారిలో గలయువాలే నేనును. నన్నువిడచి పోవువాఁడనే, కనుక నన్ను నేనే తెలుపుకొనఁ

గలుగుదును. ఆ పరంధాముని యనంతకోటి యంశలలో నేనొక్కఁడను, జ్ఞానభిక్షకై మిమ్మాశ్రయింప వచ్చితిని నాయందు కనికరించి జ్ఞానభిక్షనొసంగి రక్షింపు''డనెను.

ఆమాటలకు జనార్దనయోగి పరమానందభరితుఁడై ''నాతండ్రీ! నీవు అందఱివలెఁగాక బ్రహ్మచే మఱియొకచేత సృష్టింపఁబడినట్లున్నది. నీవు సద్గురునికై యేటుల వెదకుచుంటివో, ఆవిధమున నె తిగినశిష్యునికై నేను లోకమునే గాలించుచుంటిని నేటికి శ్రీహరి గురువుకుదగిన శిష్యుని శిష్యుడపే క్షించెడి గురువును సమావేశపరిచెను. ఇఁక నీవు నాకు శిష్యుఁడవైతివి. కనుక నీవు నామరమును వదలిపోవుటకు వీలుపడదు. నీకు కొంతధన మొసంగెదను. దానిని నీతలిదండ్రులకుఁబంపి నిశ్చింతతో నాదగ్గఱనుండుమనెను. అందుకు యేకనాథుఁడు తనకుధనముతోను, తలిదండ్రులతోను బనిలేదనియనెను. అందుకు జనార్దనయోగి నాధనము నిచ్చునది నీకొరకుకాదు, నీతలిదండ్రుల నిమిత్తము. నేనిచ్చుధనమును వారలకుబంపి నిశ్చింతతో నుండుము ఆవల నీవు కోరునట్టియు నే నీయగలిగినట్టియుగను జ్ఞానమునకై నీ విప్పటినుండి ఆదాయవ్యయముల వ్రాయులేఖకుని కార్యముల నిర్వర్తించుచుండుము. కొన్నిదినములైన పిమ్మట ఏకనాథుఁడు వ్రాసిన లెక్కపుస్తకమును పరీక్షింపఁదలఁచి జనార్దనయోగి దానిని తీసికొని రమ్మనెను.

ఏకనాథుఁడు లెక్కల పుస్తకమునుచూడఁగా నేదో పొగపాటుకనఁబడెను. అతఁడు దానిని కనిపెట్టఁదలఁచి జాగ్రత్తగ చూచుచుండ కొంత ఆలస్యమాయెను. అపుడు జనార్దనయోగి కారణము తెలిసికొనఁదలఁచిపోయిచూడఁగా

అతఁడు రాత్రి ప్రొద్దుపోయినను అన్నము నిద్రవదలి లెక్క-చూచుచుండెను. అతనిశ్రద్ధపట్టుదలచూచి యోగి యబ్బుర పడిపోయెను. అంతలో నతఁడు లెక్క-పొరబాటునుకనుగొని సవరించి గురువుగారి దగ్గఱకేగి చూచి సరిపోయిన దనెను. అతని యేకాగ్రత, నిష్ఠ, దీక్ష, మనోనిగ్రములాది గుణ ములఁజూచి సంతసించి తారకమత్రము నుపదేశించెను.

ఆవల జనార్దనయోగి యేకనాథునకు తనగురుదేవుఁ డగు దత్తాత్రేయస్వామినిఁ జూపఁగోరి ''దత్తా! నికునాగురు దేవుని దర్శనము చేయింపఁదలచితిని. అతఁడు పలువేషముల తోడను, విపరీత చేష్టలతోడనుప్రత్యక్షమగుచుండును, నీవు అతని వికారవేసములగని సందేహపడి యూరకుండక వెంటనే అతనిపాదములపై ప్రాలి శరణువేడవలె''నని చెప్పెను. అందు కతఁడు మహాత్ములగు మీరే నాగురువులు. ఇఁక నాకు దత్తాత్రేయునితోఁ బనియేలనెను, వాని యోగిపుంగవుఁ డట్లనవలదని దత్తాత్రేయుని స్మరించెను. అపుడు దత్తాత్రే యుఁడు గుఱ్ఱమునెక్కి తురుష్క-వేషముతో ప్రత్యక్ష మయ్యెను. జనార్దనుఁడు గ్రహించి వెంటనె యతని పాదము లకునమస్క-రించి యోగబలమున పంచభక్ష్య పరమాన్న ములఁ బుట్టించి తురుష్క-నితోఁ గలిసి భుజింపుచుండెను.

అపుడు దత్తాత్రేయుఁడు జనార్దనునితో ఏకనాథుఁడు చిత్తశుద్ధి కలవాఁడైనచో భుజించుటకు రమ్మని పిలువుమనెను జనార్దనుఁడాతని రమ్మనిపిలిచెనుకాని తురుష్క-నితోఁగలిసి తినరాదని యేకనాథుఁడు ప్రక్క-కువెళ్ళెను. దత్తాత్రేయుఁడు వెంటనే తిరోహితుఁడయ్యెను. అపుడు జనార్దనుఁడు శిష్యుని చూచి ''నివు దత్తాత్రేయుని యనుగ్రహమును సంపాదించు

కొనఁ జాలకపోతివి, ఆతురుష్కుఁడే దత్తాత్రేయుఁడని తెలిసి కొనలేక పోతివి. అయినను ముగిసిన దేదియు లేదు. ఈసారి యైనను పొరబడక అతనిదర్శనమైనదే సాష్టాంగ నమస్కార మొనరించి శరణు వేడు''మని హెచ్చరించెను.

ఆనల ఒకనాఁడు జనార్దనయోగి శిష్యుని వెంట నిడుకొని యరణ్యమునకేగి దత్తాత్రేయుని ప్రార్థించెను. దత్తాత్రేయుఁడు వెంటనే కామధేనువునుకుక్కగామార్చి దానితో షకీరువేసమునవచ్చెను. జనార్దనుఁడు అతని పాదముల మీద పడి నమస్కరించెను. ఏకానాథుఁడురాలేదు. ఆషకీరుకుక్కపాలలో రొట్టెముక్కను ముంచి జనార్దనుని తినుమనఁగా అతఁడు మహాప్రసాదమని తినుచుండెను. అపుడు దత్తాత్రేయుఁడు యేకనాథుఁడు నీయంతరంగ శిష్యుఁడైనచో వచ్చి రొట్టెముక్కలఁ తినుమని చెప్పుమనెను. జనార్దనుఁడుయేకనాథుని బిలిచి దత్తాత్రేయుని పాదములమీఁద బడువైచి రొట్టెముక్కల దినుమని యాజ్ఞాపించి ''దేవా! ఈదాసుని రక్షింపు''డని ప్రార్థించెను. అందుకు దత్తాత్రేయుఁడు సంతసించి ''ఏకనాథుఁడు మహాభక్తుడై మహారాష్ట్రభాషలో భాగవతమును రచించి కీర్తిగాంచు''నని యాశీర్వదించెను. ఏకనాథుఁడు రొట్టెముక్కలఁ దినకఁ బాఱవేసినదిచూచి జనార్దనుఁడేల దత్తాత్రేయుని ప్రసాదమును తినకపోతిననగా ''స్వామీ! దత్తాత్రేయుఁడని తెలియక తినకపోతిని. మహాపరాధమునుచేసితిని. రక్షింపు''డనెను. అపుడు జనార్దనుఁడు దత్తాత్రేయుని నోటనై చెను. అపుడుఏకనాథునిహృదయము నిర్మలమై సర్వము తెలిసికోనఁగల శక్తినిగాంచెను. అతనికి గురుభక్తి పెరిగిపోయెను.

ఆవల దత్తాత్రేయుని యనుగ్రహమును సంపాదించిన ఏకనాథునితోఁ బనులఁజేయించుకొనుట కోసమని యతనిని బిలిచి ''వత్సా! ఇఁక నీవు నీస్వగ్రామమున కేగి తలిదండ్రుల సేవింపుము.'' అనఁగా అతఁడు ''దేవా! మిమ్మునిడచి నేనెట్లు పోగలను. నాపై యెందులకుకోప''మనెను. అంగు కాతఁడు తన కేలాటి కోపము లేదనియు, దత్తాత్రేయుని యనుగ్రహము కలిగినవారితో సేవచేయించుకొనుట తప్పు కనుక నీవు తలిదండ్రుల సేవింపఁ బొమ్మనెను. అప్పుడు యేకనాథుఁడు గురుపాదములకు నమస్కరించి ఆశీస్సులఁబొంది స్వగ్రామమున కేగెను అతనిఁ గాంచి తలిదండ్రులు సంతసించిరి. ఏకనాథుఁడు తలిదండ్రుల సేవించుచు కాలము గడుపుచుండెను.

ఏకనాథుఁడు స్వగ్రామమునకుఁబోయి హరిసంకీర్తన జేయుచు కాలముగడుపుచుండగాపాండురంగఁడుస్వప్నమున సాక్షాత్కరించి అతనిని వాల్మీకి ప్రోక్తమగు రామాయణమును మహారాష్ట్రభాషలో వ్రాయఁగోరెను. అప్పు డతఁడు ''భావార్థ రామాయణము'' అనుపేరుతో పండరినాథుని యాదేశమును నిర్వర్తించెను. ఆ భావార్థ రామాణము లోక ప్రసిద్ధిగాంచి భక్తిమార్గమును జూపించునదై యున్నది.

ఆవల ఒకనాఁడు కృష్ణుఁడనుపేరుతో పండరినాథుఁడు ఏకనాథుని గృహమునకువచ్చి ''స్వామీ! నేను దిక్కులేని వాఁడను. అన్నవస్త్రములకే బాధపడుచున్నాను, నేనన్ని పనులఁజేయ శక్తిగలవాఁడను. ఏపని చెప్పినను చక్కఁగ నిర్వర్తింపఁగలను. నాకు ధనముతోఁబనిలేదు, అన్నవస్త్రములనిచ్చినచో మీసేవజేయుచుఁ నాజన్మము తరింపఁజేసి

కొందు''నని ప్రార్థింపగా నేకనాథుడు తన కీ ప్రపంచమున యేదియు నాదియని చెప్పుకొనదగిన దేదియు లేదనియు, తన గృహమునందలి సర్వవస్తువులను యెనరుగాని యనుభవించుటకు అధికారము గలిగియుండవచ్చును. నాకేపనియుఁ జేయనక్కఱలేదు. అట్టిధనాత్కారమునం దొకింత సాయపడుచుండిన చాలును అని యనఁగా నాయువకుఁ డాతనియింట నిలిచెను

ఒకనాఁటి ఏకనాథుని తండ్రి యాబ్దికమువచ్చెను. ఆదినము శ్రీకృష్ణుఁడు తా నెవంటజేసెదనని సర్వపదార్థముల వండుచుండెను. ఆపదార్థముల వాసనకు ఆశ్చర్యపడుచు, ఏకనాథుని తోఁటపనివా రాపదార్థములఁ దినఁగోరి నుఱుల మూలవారి కాపదార్థములు సిద్ధింపవని నిరాశఁజెందిరి. ఆమాటలను యేకనాథుఁడువిని సృష్టియందలి జనులలో భేదములను జూపుట మహాపాతకమని ఆయాూరిపంచములందఱినిఁబిలుచుకొనిరమ్మని తనతోఁట పనివారి కాజ్ఞాపించెను. వారేగి మాలపల్లెలోని వారందఱిని పిలుచుకొనివచ్చిరి. అపుడు ఏకనాథుడు భార్యాసమేతుఁడై కృష్ణుఁడు నండిన భోజనపదార్థములను మాలవారికి, వడ్డించి భుజింపఁజేసి హరిని భుజించుచు తమయిండ్లకుఁ బొమ్మనిపంపెను. అపుడు మాలలు శ్రీహరి భజనచేయుచు సంతసమున మాలపల్లెకేగిరి.

అపుడు ఏకనాథుఁడు ఆబ్దికమునకని సిద్ధముచేసిన పదార్థముల మాలవారికి బంచిపెట్టెనని కోపపడి అతని యింటికి నిమంత్రణకెవ్వరును రాకపోయిరి. అపుడు యేకనాథుఁడున్న సంగతి నివేదించి బతిమాలిచూచెను. కాని ఫలము లేకపోయెను. అపుడు కృష్ణుఁడు ''మీరేల భయ

పడెదరు. మీరు హరినిఁ బ్రార్థించి పితృదేవతల నాహ్వానించి చూడుడు. తప్పక పితృదేవత లేవచ్చి భుజించిపోదురు. నేను మరల వంటఁజేయుదు''నని వండుట మొదలుపెట్టెను. అంతట ఏకనాథుఁడు స్నానము చేసివచ్చి శ్రీహరినిఁ బ్రార్థించి పితృదేవతలువచ్చి భుజించిపోవునటు లొనరింపు మనెను. అంతలో కృష్ణుఁడు రుచికరమగు పదార్థములవండి సిద్ధము చేయఁగా పితృదేవతలు వచ్చిరి. ఏకనాథుఁడే వారికి వడ్డించఁగా తృప్తిగ భుజించి ఆశీర్వదించిపోయిరి. అసంగతివిని భూసురులందఱు సిగ్గుపడి ఏకనాథునికడకేగి తమాపణకోరిరి అతఁడు వారిని గౌరవించి భోజనమిడి తృప్తపరచి పంపెను.

ద్వారకలో ఒకబ్రాహ్మణుఁడు శ్రీకృష్ణుని దర్శింపఁగోరి తపమాచరించుచుండెను. అతఁడు పదునారేండ్లు తప మొనరించియుఁ బ్రయోజనము లేకపోయెను. ఆవల కృష్ణునికి బదులు అతనిభార్యలు ప్రత్యక్షమై ''బ్రాహ్మణుఁ'' వానివెన్ని దినములు తప మొనరించినను లాభములేదు. శ్రీకృష్ణుఁడు పైఠణపురమున యేకనాథుని గృహమున వంటలవాఁడై పనిచేయుచున్నాఁడు. మమ్మువదలి పండ్రెండు సంవత్సరము లైనది. నీవు ఏకనాథుని గృహమునకేగి కృష్ణుఁడను పేర వంటలవాఁడై యున్నయతనినిదర్శింపుమువని చెప్పిరి. అపుడా భూసురునుఁ తపస్సు చాలించి ఏకనాథుఁనియింటికిఁ బోయెను అపుడు యింటిలో ఏకనాథుఁడుమాత్రముండెను. ఆబ్రాహ్మణుడుఁ మీవంటలవాఁడు కృష్ణుడెక్కడ యని ప్రశ్నించెను. మాకృష్ణుఁడు కావడితో నీరు తెచ్చుటకు నదికేగెను, వచ్చువేళ యైనదనెను. అంతలో నదినుండి కావడిని భుజముపయి నిడుకొని కృష్ణుఁడు వచ్చెను. అతనినిగని ద్వారకనుండి

వచ్చిన బ్రాహ్మణుడు ''శ్రీకృష్ణా! రుక్మిణీపతీ! రక్షింపుము రక్షింపు''మని పాదములపై బ్రాలెను. అంతలో కృష్ణుడు కావడి నటవడలి తిరోహితుడయ్యెను

అపుడు ఏకనాథుడు ద్వారకనుండి వచ్చిన బ్రాహ్మణుని వలన శ్రీకృష్ణుడే మారువేసమునవచ్చి తనయింట వంటలవాడయి యుండెననియు, ఆసంగతి కృష్ణుని భార్యలు చెప్పగా విని అతనిని దర్శింపవచ్చితి ననియు, ఆతడు కన బడినట్లే కనబడి మాయమై పోయెనేయని దుఃఖింప సాగెను. అపుడు ఏకనాథుడు అయ్యా! నీవు ధన్యుడవు శ్రీకృష్ణుని దర్శించితివి. నేను కృష్ణుని వంటలవాడని భావించి పనిచేయించుచు పాపకార్య మొనరించితిని. పండ్రెండు సంవత్సరములు నాయింటనుండిన కృష్ణుడు ఒకనాడు కూడ తన దివ్యమంగళ విగ్రహమును జూపకపోయెనేయనివాపోవు చుండెను. అపుడు కొత్తబ్రాహ్మణుడు ''అయ్యా! మీరు ధన్యులు, శ్రీకృష్ణప్రేమకు బాత్రులై అతనిని మీ పరిచారకునిగ జేసికొంటిరి. అది చాలదా దుఃఖింపవలదు, మీరు కోరినపుడెల్ల అతడు దర్శనమిచ్చునట్లు జేసికొనియున్నారు మీవలన నాకుగూడ శ్రీహరిదర్శనము లభించినది'' అని సెలవుగైకొని వెళ్ళెను.

ఒకనాడు జ్ఞానదేవుడు స్వప్నమున దర్శనమిచ్చి ఏకనాథుని అలకాపురమునకు దన సమాధిప్రక్కన వెలయు రావిమ్రానును బెరికి దూరముగనాటి రమ్మనియు, అది తన సమాధిని భంగపరుచుచున్నదనియు, ఆచెట్టు చానకుండ వేరుచోట నాటగలశక్తి యితరులకు లేదనియుఁ జెప్పెను. అపుడు ఏకనాథుడుఅలకాపురమునకేగి జ్ఞానదేవుని స్మరించి

శ్రీకృష్ణా! యని పెద్దరావిచెట్టును అవలీలగ బెరికి ప్రక్క-న నాటి నీరుపోయఁగా నది ముందటికంటె మిక్కి-లి యందముగ బ్రబికియుండెను.

అపుడు ఏకనాథుఁడు జ్ఞానదేవుని సమాధిని మర మ్మతుఁ జేయించి రావిచెట్టుచుట్టును అరుగు కట్టింపఁగోరెను అపు డతఁడు అనేక శిల్పుల రావించి పని ప్రారంభించెను. అచ్చట గృహములు కాని, అంగడికానిలేనందున శిల్పులకు కావలసిన యాహారపదార్థముల విక్రయించువారు లేకుండిరి అపుడు యేకనాథుడు చింతించుచుండెను. అంతలో పండరి నాథుఁడు కోమటిరూపమునవచ్చి ఒక దుకాణమును పెట్టి శిల్పులకు కావలసిన వస్తువులనెల్ల అప్పుగాయిచ్చుచుండెను సమాధిపనులును, రావిచెట్టు పనులును పూర్తియయ్యెను ఎచ్చటిశిల్పు లచ్చటి కేగదలఁచి ఏకనాథునిసెలవుగై కొని పోయిరి.

అపుడు వర్తకుఁడు ఏకనాథుని కడకు "స్వామీ! నాకు మీరు ప్రకృతము ధనమునీయఁబనిలేదు. దయయుంచి నన్ను మీవెంట మీగ్రామమునకు వచ్చుటకు మాత్రము సెలవిమ్మ" నెను. ఏకనాథుఁడు సమ్మతించి పోదము రమ్మని యిరువురును పోవుచుండ కొంతదూరము పోయినతర్వాత యేకనాథుడు తిరిగిచూచెను. కాని వర్తకుఁడు మాయమై యిండెను అపు డతఁడు పాండురంగడే కోమటియై వచ్చెనని సంతోషపడెను. అచ్చటనుండి హరిని కీర్తించుచు నృత్య మొనరించుచు స్వగ్రామమునఁ జేరియవసానకాలమున కృష్ణ సాయుజ్యమును బొందెను.

22. భక్త సజ్జనకుఁడు

సర్వలోకాధిపతియగు శ్రీమన్నారాయణమూర్తికి జాతిమత భేదములు లేవనియు, అటులనే యత్కృష్ట, నీచాతి నీచులను పక్షపాతము లేదనియు పూర్వకులే కాక యిపుడు కూడ చెప్పుచుందురు.

పూర్వము ఉత్తరహిందూస్థానమునందు కసాయి నృత్తిచే జీవించు వంశీయులకుఁ జెందిన కుటుంబ మొకటి యుండెను. వారు నీచనృత్తిచే జీవించుచుండిరి. వారు గొఱ్ఱెలను, మేకలు మున్నగువానిని జంపి ఆ మాంసమును విక్రయించి బ్రదుకుచుండిరి. ఉదయమున నిద్రలేచినప్పటాదిగా గోవధ నొనరించుచుండినను వారు భగవంతునిన్ను భక్తిగలిగియే యుండిరి. అదేమి చిత్రమో కాని వారు మాంసఖండములను తూకము వేయు దూకపుగుండ్లలో ఒక నాలుగామమాండెను. అది సాలగామమని వారెరుంగఁజాలకుండిరి అనేక తరముల నుండి వారానృత్తిచేతనే జీవించుచుండిరి.

ఆవలఁ గొన్నాళ్ళ కా వంశమునందు ఒక బాలుఁడు జన్మించెను. ఆ బాలుఁడు మిక్కిలి సౌందర్యవంతుఁడై జన్మించి నందున ఆ యూరి వారందరును అతఁడా యింట జన్మింపఁ దగినవాఁడు కాడనియు, గొప్పయింటఁ బుట్టదగిన బాలుఁడనియు అనుచుండిరి. కొందరు దైవజ్ఞులు మహాభక్తుఁడగు ననిరి. అందువలన యతని తలిదండ్రులు వాతనికి సజ్జనకుఁడు అని నామకరణ మొనరించిరి.

సజ్జనకుఁడు చిన్నతనమునుండి మంచివాఁ డనిపించు కొనెను. అతఁడు పంచవర్ష ప్రాయుఁడై యుండి పెద్దవారు కటికి అంగడిలో జంతువుల కుత్తుకలఁ గత్తిరించుచుండ చూడజాల కుండెను. కత్తిచూచి మేఁకలు గొఱ్ఱెలు అరచుచుండ సజ్జన కుఁడు కన్నుల నీరుగార్చుచుండెను. ఆ వ్యాపారమువలన వారు దినమునకుఁ గానఁబడిన డబ్బుకంటె యెక్కువ సంపాదింప లేకుండిరి. అయినను వారావృత్తిని వంశపరంపరగా మానక నాగించుచునే యుండిరి. అంతఁ గొన్ని దినములకు సజ్జనకుని తండ్రి మరణించెను. వృద్ధురాలగు తల్లి సజ్జనకుఁడు నిలిచిరి. తల్లిని తన్ను పోషించుకొనుటకు సజ్జనకుఁడు కుటుంబవృత్తికే పూనుకొనక తప్పదాయెను.

అతఁడు పది పండ్రెండేండ్లవాఁడగు నప్పటినుండియే కటికవృత్తికి గడఁగెను. అతఁడు తాను స్వయముగ కటిక వృత్తిని ప్రారంభించినప్పటినుండి తన చేతులార జంతువులఁ జంపుట మానెను. సంసారమును భరించుటకు వేరు దారి లేనందున కసాయి దుకాణమునే సాగింపక తప్పదని, తాను స్వయముగ జీవహింసను చేయుటమాని యితర కసాయివారు చంపిన జంతువుల మాంసమును తెచ్చి విక్రయించి సంసార యాత్ర సాగించుచుండెను అతఁడు తన పూర్వీకులు వాడు చుండిన తూకపురుండ్లనే యుపయోగించుచుండెను. అందొక నల్లని రాతిపై గోపాలకృష్ణుని చిహ్నములుండెను. అది చూచి సజ్జనకుఁడు ఆశ్చర్యపడుచుండెనే కాని అది సాలగ్రామ మనియుఁ బూజింపఁబడగినదనియుఁ దెలిసికొనఁజాలకుండెను. సాలగ్రామమని తెలిసికొనఁగలవారు కసాయి దుకాణమునకు రాకుండుటచేఁ బూర్వీకులుకూడ దానిని గమనింపకుండిరి.

సజ్జనకుఁడు స్వయముగ జంతువులను సరసముగ కొని చంప వ్యాపారము సాగింపనందున లాభమెక్కువగ రాకుం డెను. అపు డతఁడు ఖర్చులను తగ్గించుకొనెను. అప్పటికిని తిండిగింజలకే కరవై ఒక్కొక నాఁడు తల్లి కుమారుఁడు పస్తు పడుచుండిరి. అయినను అతఁడు చింతించుట లేదు. అదేమి చిత్రమో కాని ఒకనాఁడు బ్రాహ్మణుఁడు కసాయి దుకాణము మీఁదుగా పోవుచు ప్రమాదమున నల్లగ మెరయు తూకపుగుండును చూచెను. అతనికి దానిని చూడవలెనను బుద్ధి పుట్టుటచే సజ్జనకుని బ్రాసునందలి నల్లని రాతిని గమనించి అది కృష్ణ సాలగ్రామమని తెలిసికొని "ఔరా! ఎట్టి దాని కెట్టిగతి పట్టినది పవిత్రమగు దేవతార్చన మందసము నలంకరించి నిత్యపూజల జేయించుకొనవలసినది రక్త మాంసములలోఁ బడియున్నది." అని విచారపడుచుఁ గన్నుల నీరు గార్చెను.

ఆ బ్రాహ్మణుని సజ్జనకుఁడు చూచి "స్వామీ! మీరు బ్రాహ్మణులు. ఇది కసాయి దుకాణము. తామిచ్చటికి రా గూడదు. ఏదో ప్రమాదవశమున వచ్చితిరి. వచ్చినదే కాక దుఃఖమును నెల్లడించుచుంటిరి. నా వలన మీ కేమైన కీడు సంభవించియుండిన చెప్పుడు. నాయపరాధమునుఁ మింపుడు" అని వినయముగ పలికెను. అంతఁ కా భూసురోత్తముఁడు అతఁడు కటికవాఁడయినను కఠినుఁడు కాదని గ్రహించి "నాయనా! నన్ను నీ అంగడికి భగవంతుఁడే రప్పించినటు లున్నది. నీ భక్తికి మెచ్చియే కాఁబోలు శ్రీహరి నీ యంగడిలో రక్తమాంసములలోఁ బొరలాడుచుండెను. హరియే నీ దుకాణమునందుండ నేను రాకూడదా" యని

అందుకు కసాయి ఆమాటల నర్థము చేసికొనఁజాలక ''స్వామీ! మీ పలుకులు నా కర్థమగుటలేదు. శ్రీహరి యెక్కడ కటిక అంగడి యెచ్చట. భగవంతుఁడు రక్త మాంసములలో నెట్లు దొరలగలడు. దయయుంచి వివరింపు'' డనెను. అందు కావిప్రుఁడు ''నాయనా! నీతక్కెడలోని నల్లని రాయి రాయికాదు. అది ఆరూపమున నున్న సిలవర్ణుఁడగు శ్రీహరి సాలగ్రామము. అది భక్తుల యింటిలోను, బ్రాహ్మ ణుల గృహములలోన పూజామందిము నలంకరించి మహా పూజల నందదగినది. అట్టిదానిని నీవు నీ పాపఫలమున గురు తింపఁజాలక తూకపురాయిగా నుపయోగించుచుంటివి. భగ వంతునితో చెరలాడుట అగ్నితోఁ జెరలాటము వంటిది. ఇప్పటికైన వివేకపరుఁడవై దాని నచ్చటినుండి తొలగించి, ప్రతిదినము నిష్టతోఁ బూజింపుము. ఊరక చెడిపోకుము. లేదా నా కొసంగిన భక్తితోఁ గొనిపోయి, నా ముండహాస మున నిడుకొని నిత్యపూజలు మహోన్యాసములు, మహా నైవేద్యములతో సేవింతు'' ననెను.

ఆమాటల విన్నతోడనే సజ్జనకునకు భయము దుఃఖము కలిగెను. దేవా! నే నీవ్యాపారము చేయ మొదలిడినప్పటి నుండియు జీవహింసను మానియే యుంటిని. ఇపుడు యితరుల కడ మాంసమును గొని అమ్మి జీవించుచుంటిని. ఇది మహా పాపకార్యము. తరతరములనుండి ఈ రాయి తూకపురాయి యేయై యుండినందున నేనుకూడ దాని నిట్లుపయోగించు చుంటిని. ఇది అన్నిటికంటె మహాపాపకార్యముగా నున్నది. ఇది నాయింట నుండఁదగినదికాదు. ఇద్ని దినములు తెలియక శ్రీహరిని సుగంధద్రవ్యములలోను తులసి, పుష్ప, పత్రముల

లోను నిలుపక మాంసపు ముద్దలలో నిలపితిని. నా యందు దయయుంచి దీనిని గొనిపోయి పూజింపుఁడు. భగవంతుఁ డందరిలో నిండియుండుటచే నా చిత్తమును గుర్తించియే యుండును'' అని దానిని విప్రునకిచ్చెను.

ఆ బ్రాహ్మణుఁడు సాలగ్రామమును భక్తితోఁ గొని పోయి, శుభపరచి మందసమునందిడి మహానైవేద్యములతో నారా దించి సంతోషించుచుండెను కాని సజ్జనకుఁడు తెలియక సాల గ్రామమును దురుపయోగ మొనరించితినే యనియు, అట్టి దానిని తానే శిక్షింపలఁది పూజింపక బ్రాహ్మణున కిచ్చితిని గదా యనియుఁ బరితపింపసాగెను. ఆ సాలగ్రామమును తీసి కొనిపోయి మందసమునందిడి పూజించిన రాత్రియే బ్రాహ్మ ణునకు గోపాలకృష్ణుఁడు కలలో దర్శనమిచ్చి ''నీవు ద్రోహ మొనరింపఁగోరి నా సాలగ్రామమును లేకున్నను, దాని యుపయోగమును దెలిసి అతనిచేతనే బూజింపఁ జేయక నీయింటికి తెచ్చితివి. నాకు నీవును సజ్జనకుఁడును సమానులు నీవు తులసీదళములతో వేదోక్తముగఁ బూజించుచుంటివి. అతఁడు రక్తమాంసములతోఁ బూజించుచుండెను. అతఁడు చిత్తశుద్ధి కలవాఁడు. కనుక నన్ను అతనికే యిచ్చివేయుము. అటుకానిచో నీకు వినాశము తప్ప''దనెను.

బ్రాహ్మణుఁడు తక్షణము సాలగ్రామమును గొనిచని సజ్జనకునకిచ్చి జరిగిన విషయమును చెప్పి ''నాయనా! నీవు ధన్యుఁడవు. శ్రీహరి నీయింట నుండఁగోరుచున్నాఁడు, అతనిని నిర్మలహృదయముతోఁ బూజించి భజించి తరుణో పాయమును జూడు''మని చెప్పిపోయెను. ఆతక్షణమున సజ్జన

కుని మనస్సు మారిపోయెను. శ్రీ గోపాలకృష్ణుని పూజయు, భజనయు మానక సాగించుచుండెను. అతని భార్యయు తల్లియు శ్రీహరి భజనలో నిమగ్నులగుటఁ జూచి ప్రజలు ఆశ్చర్యచకితులైరి. అప్పటినుండి అతఁడు కసాయి దుకాణమును కట్టిపెట్టెను. శ్రీ గోపాలకృష్ణుఁడే తన సంసారమును నిర్వహింపఁ గలఁడని నమ్మి నిరంతర భజనలలో పరవశుఁడగుచుండెను.

సజ్జనకుఁడు యాత్రలఁ జేయవలెనని తలంచెను. తొలుత జగన్నాథ క్షేత్రమునకేగి జగన్నాథుని దర్శింపఁ బ్రయాణమైపోయెను. కొంతదూరమున భక్తసంఘ మొకటి వెళ్ళుచుండ వారిలోఁ గలిసికొని జగన్నాథ సమీపగ్రామమునకుఁజని హరిభజన సాగించుచు దివ్యముగ గానమొనరించుచుండెను. సజ్జనకుఁడు పుట్టుకతోడనె సౌందర్యవంతుఁడై యుండెను. ఇపుడుయౌవనవంతుఁడై సకలాంగసౌష్ఠవములతో సకలజనుల నాకర్షింపఁ గలిగియుండుటచే భజనను చూడ వచ్చిన సుందరాంగియొకతె అతనిని తనయింటి కాహ్వానించి దైవారాధన యనంతరము తీర్థప్రసాదములనొసగి విందారగించి పొమ్మనెను. అమాయకుఁడును, భక్తశిఖామణియగు సజ్జనకుఁడు ఆమె పిలుపును కాదనజాలక ఆమెవెంట జనెను.

ఆ యువతి సజ్జనకుని మజ్జనభోజనాదులచే సత్కరించి అంతకుముందె సిద్ధమొనరించిన శయనగృహమునందలి సజ్జపై విశ్రమింపఁగోరెను. ఆమె యతిథిసత్కారగుణమున కబ్బురపడుచు శయనించి త్వరలో నిద్రించెను. అంతలో నామెయుభుజించి చక్కగ సలంకరించుకొని సుగంధతాంబూలాదులతో శయనగృహమునకువచ్చి మోహపరవశయై

అతనిప్రక్కఁ బరుండి మేల్కొలిపి శృంగారచేష్టలకు గడం గెను. అపుడు సజ్జనకుఁడు ''కృష్ణా! పాపము శమించుగాక, తల్లి నీవు నన్ను యాహ్వానించినది తల్లిప్రేమతోనని భ్రాంతి బడి వచ్చితినిగాని యిట్టిదానవని యెఱిఁగిన వచ్చియుండను. ఈ పాపకార్యమును దలంపకుము. ఈయౌవనము స్థిరము గాదు, ఎన్ని పాపములఁ జేసియో యీ పాపి జన్మమెత్తితిమి. నీవు నీశరీర సౌందర్యమునను మెచ్చుకొనునట్లు మానసిక సౌందర్యమునుగూడ మెచ్చుపలదా, ధర్మ మింటనున్నాడు అతని ప్రేమింపఁబొమ్ము'' అనుచుండ తమాలునవెళ్ళి భర్త శిరమును ఖండించుకొనివచ్చి ''నాకు భర్తనై నుండు ప్రేమ యిట్టిది నీవేనాభర్తవు. నిన్ను వదలఁజాల''నని నిర్భందింప నతఁడు ''హరిహరీ! అని చెవులుమూసికొని పరుగిడి బయటికి వెళ్ళెను.

అపు డామోహాంధురాలు తానెంత వేడుకొన్నను తనవాంఛ నెవేర్పకపోయెనేయని క్రోధముతో నతని నూరకఁబోసీయరాదని ''అయ్యో! నామగనిఁజంపి పోవు చున్నాఁడు''అని గోలచేసెను. ఇరుగుపొరుగువారు గుమికూడి సజ్జనకునిఁ బట్టికట్టిరి. ఆమెభర్తను చంపుటకుఁ గారణ మేమని ప్రశ్నించిరి కాని యతఁడు మాటాడక మౌనమువహించెను. అపు డందఱును జేరి యతనిని రాజసభకుఁ గొనిచనిరి. రాజు యేప్రశ్న వేసినను సజ్జనకుఁడు మౌనము వహించియుండు టచే దండనార్హుఁడని అతని కరములను ఖండింపుఁడని యాన తిచ్చెను. అపుడు రాజభటులు ఖడ్గములను ఆస్త్రీకొసఁగి యావల తామేగైకొని రాజు చూచుచుండగనె సజ్జనకుని రెండుచేతులను కినికరములేక ఖండించిరి.

అంతట కరములను గోలుపోయిన సజ్జనకుఁడు రాజునకు శిరమువంచి జగన్నాథమువంక మరలెను. అతఁడు మెల్లఁగ దారి సాగించి జగన్నాథక్షేత్రమును జేరి యూరి వెలుపలనుండి తోఁటలోఁ గూర్చుండి జగన్నాథుని ధ్యానించుచుండెను. ఆరాత్రి జగన్నాథుఁడు అర్చకుని స్వప్నములో సాక్షాత్కరించి ''ఊరివెలుపల తోఁటలో హస్తములను ఖండింపఁబడిన పురుషుఁడున్నాఁడు. అతఁడు నాయంతరంగ భక్తుఁడు అతనిని పల్లకిలోఁ గూర్చుండఁబెట్టుకొని సగౌరవముగ నాసన్నిధికిం బిలుచుకొనిరండు''అని చెలవిచ్చెను. తెల్లవాఱఁగనే యర్చకుఁడు స్వామియాజ్ఞను భక్తుల కెఱిఁగించెను అందఱును చేరి పల్లకితో తోఁటకరిగి చూచిరి. జగన్నాథుఁడు చెప్పినట్లు చేతులు లేని పురుషుఁడుండుటఁగని అతనినిసగౌరవముగ పల్లకిలోఁ గూర్చుండబెట్టుకొని స్వామి యెదుట నిలుబెట్టిరి. అపుడు సజ్జనకుఁడు ''భగవంతా! గోపాలకృష్ణా! జగన్నాథా! నేజేసిన నేరమేమో తెలుపక నాకీ దురవస్థకల్పింపనేల'' అని ప్రార్థించెను. అపుడు జగన్నాథుఁడు సాక్షాత్కరించి ' వత్సా! నీకు శుభమగుగాక'' అనితాకినంతనే యతని చేతులు యెప్పటివలె మొలిచెను

అతఁడు వెంటనే చేతులు జోడించి సర్వేశ్వరా! నాకభయము గలిగించి తీరని కళంకము నాపాదించుటకు గతంబేమని వేడుకొనెను. అందుకు జగన్నాథుఁడు అశరీరవాణితో ''వత్సా! ఇది నీపూర్వపాపఫలము నీవు పూర్వము గంగానదిలో స్నానము చేయుచుండ ఒక గోవు ఆమార్గమున బోఁపుట చూచితివి. ఆవల దానిని జంపదలఁచిన కటికవచ్చి ఆవు యేమార్గమున చనెనని యడుగ బదులు చెప్పక చేతు

లతో మార్గమును చూపితివి. అపుడు వాడు గోవును బట్టి కొనిపోయి చంపి మాంసమును విక్రయించెను. ఆగోవు యీ జన్మమున స్త్రీయై జన్మించెను. ఆగోవును చంపిన కసాయి వాడు ఆమె భర్తయై జన్మించి ఆమెచేఁజంపఁబడెను. నీవు నన్ను గంగానదిలో ధ్యానించుచు నడుమ కసాయిని చూచి నందున కటికవాఁడవై జన్మించితివి. నీ చేతులతో గావు పోయిన మార్గమును చూపుటచే నీచేతులు ఖండింపఁబడెను నీవు తరతరిములను డి నన్ను ధ్యానించులచే నిపుడు సాక్షాత్కరించితిని'' అని జనులు వినునట్లు పలికెను. ఆ మాటల విని సజ్జనకుడు అపరిమితానందుడై జగన్నాథుని గీర్తించుచు నాలుగుమాసము లచట గడిపి బృందావనమునకు బయలు దేరెను.

సజ్జనకుఁడు బృందావలనము జేరి శ్రీకృష్ణ భగవానుని ధ్యానించుచుండ స్వామి సాక్షాత్కరించి ''వత్సా! ఈ గ్రామమున 'కృష్ణానందుడు' అనుపరమభాగవతోత్తముఁడు కలఁడు. నీవు అతని నాశ్రయించినచో తరుణోపాయము నెటింగించును'' అని యదృశ్యుఁడయిపోయెను. అపుడతఁడు కృష్ణానందుని యాశ్రమమున కేగి గోపాలకృష్ణుఁడు తన్ను చటికఁ బంపెనని చెప్పఁగా అన్నియుఁదెలిసిన కృష్ణానందుఁడు సంతసించి సజ్జనకుని ఆశీర్వదించి శ్రీకృష్ణ మంత్రోపదేశ మొనరించి స్వగ్రామమున కేగి జీవితమును శ్రీహరిని ధ్యానించుచు గడుపుమని పంపెను.

గురువు ఆజ్ఞప్రకారము స్వగ్రామమునకుఁ బ్రయాణమై పోవుచు రాత్రియైనందున యొకగ్రామమున నిలిచెను. అదియొక భజనమందిరమైయుండ నందొకి మూలఁగూర్చుండి

యుండెను. అపుడు భక్తులు భజనముగించి సజ్జనకుని కథను చెప్పుకొనుచు అతని జూచుభాగ్యము తమకు లేకపోయెనని యనుకొనుచుండ శ్రీహరి యశరీరముతో ''భక్తులారా! అదిగో అమూలఁ గూర్చుండిన మహానుభావుఁడే సజ్జనకుఁడు అతని సేవించి యుపదేశమును పొందుఁడు'' అని పలికెను. అపుడు భక్తులెల్లరు ఆనందముతో నతని సేవించి శిష్యులై యుండిరి.

అచ్చటినుండి స్వగ్రామమునకుఁజని యాశ్రమమును నిర్మించుకొని హరిని ధ్యానించుచుండెను. అతనికీర్తి చతుర్దిక్కుల వ్యాపించుటచే నసేకులువచ్చి శిష్యులగు చుండిరి. అపుడు సజ్జనకునిచేతులు ఖండింపుమని యాజ్ఞచేసిన రాజు వచ్చి క్షమింపుమని అతలి పాదములపై బ్రాలెను. అతఁడు రాజును క్షమించినదే కాక శ్రీకృష్ణమంత్రము నుపదేశించి మోక్షమార్గమును దెలిపెను. ఆరీతి సజ్జనకుఁడు పతితలోకమునుద్ధరించుచు అవసానదశలో శ్రీహరిలో లీనమైపోయెను.

23. భక్తనరసింహమేదుఁడు

పూర్వము ద్వారకాపురమును విపాజిన్నృపాలుఁడు పాలించుచుండెను. అతఁడు ప్రజలను కన్నబిడ్డలనలెఁ బాలించుచుండ ప్రజలు రామరాజ్యమని సంతోషించుచుండిరి. అతని రాణియు భర్తను దేవునినలెఁ బూజించి భక్తితో సేవించుచుండెను. విపాజిరాజు దైవభక్తిగలవాఁడయి యుండెను. అతఁడు సదా భగవంతుని ధ్యానించుచు రాజ్యమును మంత్రి స్వాధీన మొనరించి భార్యాసమేతుఁడై వారణాసీనగరమునకు రామానందస్వామిని దర్శింపఁ బ్రయాణమై పోవుచుండెను. కొంతదూరము పోయినతర్వాత ఒక పెద్దపులి గాండ్రించుచు దారికడ్డముగ నిలిచెను. అపుడు రాణియు శార్దూలమునుజూచి భయపడి భర్తదగ్గఱఁ జేరెను. రాజు భయపడవలదని తత్త్వోపదేశ మొనరించెను. అపు డామె భయమునుమాని పులిని పిలిచెను. ఆవ్యాఘ్రమును సాధుత్వమును వహించి యామెను చేరి సంతోషముతో తోఁక నాడింపసాగెను. అపుడు రాజు పులిచెవిలో తారకమంత్రము నుపదేశించెను. అపు డాపులి రాజా నీవలన నాశాపవిమోచన మయ్యెనని మరణించెను. ఆరాజదంపతు లంతట కాశీక్షేత్రమునకేగిరి.

ఆరీతి శాపవిమోచనముగాంచి మరణించిన బెబ్బులి కొన్నిదినములలో పురాతనవటము అనబడు గ్రామమందుండు బ్రాహ్మణున కుమారుఁడై జన్మించెను. ఎంతోకాలముగ సంతానములేని యాబ్రాహ్మణుఁడు పుత్రోదయము

నకు సంతసించి 'నరసింహమేధుఁడు' అను పేరిడి ప్రేమతో పెంచుచుండెను. ఆబాలుని యదృష్టమేమోకాని అతనికే డెండ్లు పడునప్పటికి జననీజనకులు పరమపదించిరి. అప్పటినుండి ఆబాలుని పినతండ్రియు, అన్నయు కడు గారాబముగ పెంచుచుండిరి. అతనిని పారశాలలోఁ జేర్చిరి కాని నరసింహమేధ బడిలోఁజదువుకఁ అల్లరిపిల్లలతోఁ జేరిసోమరియై చెడిపోవుచుండెను. పినతండ్రియు అన్నయు అతనిని దండింపకుండిరి అతఁడట్లు సోమరియై తిరుగుచుండ ప్రతివారును గేలిచేయుచు దగ్గరఁ జేరనీయకుండుటచే ''ఛీ! ఈ యూరినుండరా''దని యెవరికిఁ జెప్పకుండ పాఱిపోయెను.

నరసింహమేధ ప్రయాణముచేయుచు ''నేటితో నాశని వదలినది. నేనిఁకభగవంతుని ధ్యానించుచు మోక్షమునకు ప్రయత్నించెద''నని యనుకొనుచు మహారణ్యమును జేరెను. అచ్చట నొక ఈశ్వరాలయముండుటఁజూచి ధైర్యముతో నాయాలయమునుజేరి మహాలింగము మ్రోలఁ జేతుల ముకుళించి ధ్యానించుచు నాంబమూర్తిలో లీనమైపోయెను. ఆరీతి యేడుదినములు ధ్యానింప పార్వతీపతి దర్శనమిచ్చి ''నాయనా! నీభక్తికి మెచ్చితిని నీవు కోరినవరము నిత్తును. కోరుకొను''మనెను. అందు కతఁడు తండ్రీ! నేను దేవినికోరవలెనో తెలియకున్నాను. మహాముని పుంగవులకు సహితము నీసాక్షాత్కారము లభించుట కష్టము. అట్టియెడ నాయందు కనికరముంచి దర్శనమొసంగితివి. నేను నీపుత్రుడను. నీపుత్రునకుఁ గావలసినదానిని నీవే యోజించి ప్రసాదింపుమనెను.

అపుడు పరమశివుఁడు వత్సా! ఆభారమునాపైనిడితివా అటులైన రమ్మని యతనిఁ బిలిచికొని యమునాతీరమునకుఁ

బోయెను. అపుఁడు గోపాలుఁడు పశుపతికడకు వచ్చెను. ఇద్దరును గొంతసేపు ముచ్చటించుకొరిరి. ఆవల కృష్ణుఁ డీత డెవఁడని యడిగెను. అపుడు శివుఁడునరసింహ మేధను చూచి కృష్ణునకు నమస్కరింపఁగోరెను. అతడు నమస్కరించుచుండ పరమేశ్వరుఁ డాతని విషయములన్నియుఁ దెలిపెను. అపుడు కృష్ణుఁడు "వత్సా! పరమశివుని ప్రీతికిఁ బాత్రుడవైన నీవు ధన్యుఁడవు నీకేకొఱతయుఁగలుగదు. ఇప్పటినుండి నిన్ను నాయంతరంగ భక్తులలో నొకనిగ జేర్చుకొంటిని. సదా నిన్ను గనిపెట్టియుందును. నీవింతటినుండి అజ్ఞానమునఁ బడిన లోకము నుద్ధరింపు" మనెను. అపుడు పరమేశ్వరుఁడు గోపాలుని సెలవుతీసికొని నరసింహ మేధతోఁగూఁడి తన యాలయమునకుఁ వచ్చి "నాయనా! నీకు గావలసిన దాని నిప్పించితిని. శుభమగుగాక" అని యదృశ్యుఁడయ్యెను.

అపుడు నరసింహమేధ నిద్రాహారములువదలి ఆగుడియందె కృష్ణభగవానునిధ్యానించుచుబడియుండెను. అంతలో నరసింహమేధను వెదకుటకై బయలుదేరిన యతని సోదరుఁడచ్చటికివచ్చి తమ్ముని గనుంగొని అనేకవిధముల బోధించి పురాతనవటమునకుఁ బిలిచికొనిపోయెను. అపుడందఱును నరసింహమేధ భక్తిశక్తులకు మెచ్చుకొనిరి. ఆతని బంధువర్గములోఁ జేరిన యొక బ్రాహ్మణుఁడు నరసింహమేధకు తన కూఁతురునిచ్చి పెండ్లిచేసెను. ఆవల నరసింహమేధకు అపార సంతానము ప్రాప్తమయ్యెను. అతఁడు బీదవాఁడై సంసార భారమును వహింపఁజాలక బాధపడుచుండినను పండరినాథుని భజించుట మానకుండెను.

స్యామలాపురమున త్రిపురాంబకుఁడను బ్రాహ్మణుఁడుండెను. అతఁడుమహాధనవంతుఁడై తనకూతురి వివాహము తలపెట్టి కృష్ణభట్టు అనుయింటిపురోహితునితోఁ దగినవరుని నిశ్చయింపగోరెను. అతఁడు యోజించి త్రిపురాంతకుఁడు ధనముగలవాఁడు. పురాతనవటమున నరసింహమేధ భక్తియను ధనవంతుఁడై యుండెను. ఈ యిరువురకు సంబంధము సరిపోవునని భావించి త్రిపురాంతకుని చూచి ''నరసింహమేధ జ్యేష్టపుత్రునకు నీకుమార్తెనిచ్చిన భాగ్యముండునని యు, అంతకంటె తగిన సంబంధము చిక్కుట కష్టమనియుఁ జెప్పెను. అందుకు త్రిపురాంతకుని భార్య ఆదరిద్రకుటుంబమునకు మన బిడ్డ నీయవలదనెను. అందుకు కృష్ణభట్టు ''అమ్మా! మీరు ధనవంతులు. నరసింహమేధ భక్తియను ధనముగలవాఁడు అతనితో మీరు సరిరారు. నామాట వినుఁడు'' అని పురాతనవటమున కేగి నరసింహమేధ నొప్పించుకొని ముహూర్తము నిశ్చయించి బంధుమిత్రాదులతో రమ్మని చెప్పిపోయెను.

ముహూర్తము సమీపించెను. నరసింహమేధ ధనము లేక వివాహమున కేగుటయెట్లనిభయపడి ''అన్నిటికి పాండురంగఁడే గతి'' యని బంధుమిత్ర సపరివారముగ శ్యామలాపురమునకుఁ బ్రయాణమై వెడలెను. శ్రీ కృష్ణుఁడు యదృశ్యుడయి పెండ్లివారివెంట జనుచుండెను. అందఱును త్రిపురాంతకుని యింటిని సమీపించి విడిదియిల్లును జూపుమనిరి. త్రిపురాంతకుఁడు యే యేర్పాటును జేయక నిర్లక్ష్యముగ నుండెను. అపుడు బ్రాహ్మణరూపమున కృష్ణుఁడు ముందుకు వచ్చి త్రిపురాంతకుని జూచి ''నీవు ధనవంతుఁడవుకదా, బీదవారమగు మాకే తగిన యేర్పాటు చేయఁజాలకున్నావు.

మాకుఁ దగిన యేర్పాటులు మేమే చేసికొనఁగలము, ఇఁక నీ కార్యములఁ బూర్తి యొనరించి వివాహవేదికకడకు బంధు మిత్ర సపరివారముగ రమ్మనెను. ఆ మాటలకుఁ త్రిపురాంత కుఁడు లజ్జపడి వెడలెను.

అపుడు శ్రీకృష్ణుఁడు విశ్వకర్మను స్మరించగాఅతఁడు వచ్చి అద్భుతముగ వివాహవేదికను, తక్కిన-నివిశ్రాంతి గృహ ములను, భోజనశాలలను నిర్మించెను. కామధేనువు, కల్ప తరువు తక్కిన సర్వపదార్థములను సిద్ధముచేసి యుంచెను. అంతలో త్రిపురాంతకుఁడు భార్యా సమేతుఁడై పెండ్లికొమా రైతను పిలుచుకొనివచ్చి నరసింహమేధ యొనరించిన యేర్పా ట్లకు అబ్బురపడి, తాము ధనవంతులయ్యు యే యేర్పాటు చేయఁజాలనందులకు లోపలసిగ్గుపడిరి. అపుడు సకలవైభ వములతో వివాహము ముగిసెను. నరసింహమేధావి త్రిపురాం తకునితో సెలవుగైకొని కుమారుని కోడలిని పిలుచుకొని బంధుమిత్రాదులతో స్వగ్రామమును జేరెను. అపుడు శ్రీ కృష్ణుఁడు నరసింహమేధను గాంచి "నాయనా! నీ కేవిపత్తు సంభవించినను భయపడక నన్ను స్మరింపుము నిపనుల నిర్వ హించి పోదు" నని తిరోహితుఁడయ్యెను.

భగవంతుని కరుణాకటాక్షములకు పాత్రుఁడై నర సింహమేధ పురాతనవటమున దారిద్ర్యము ననుభవించుచు కృష్ణుని ధ్యానించుచునే కాలమును గాటించుచుండెను. ఒక సారి ద్వారకకు వెళ్ళు సాధుపుంగవు లాగ్రామమునకు వచ్చి తమకడనున్న ఆరువందల వరాలకు హుండీ వ్రాసి యిచ్చు వారికై వెదకుచుండిరి కాని అంతటి ధనవంతుఁ డొకఁడును ఆయూర లేకుండెను. అపుడు నరసింహమేధనుజూచి యోర్వ

లేని దుర్మార్గులు ఆ సాధువులతో నరసింహమేధ కడకుఁ బోయిన నరిపోవునని పంపిరి. ఆమాటలను నమ్మి వారు అతని కడకేగి ధనమును తీసికొని హుండీని వ్రాసి యిమ్మనిరి. అందుకు నరసింహమేధ సిగ్గుపడి, ఎవరో దుర్మార్గులీ తీరున చేసిరని సరి వ్రాసి యిత్తునని పండరినాథుని స్మరించి ''ఈ హుండీని చూచినంతనే ఆఱువందల వరాల ఇయ్యవలెను. ఈసొమ్ము నాకు చెల్లించినారు'' అని వ్రాసి యొక వర్తకుని పేరు వ్రాసి ద్వారకకు పొమ్మని చెప్పెను.

ఆ సాధువులు హుండీని దీసికొని ద్వారకకు పోయిరి. వారు పోయినతోడనే నరసింహమేధ ఆఱువందల వరాలను బీదలకుఁ బంచిపెట్టి హరిని ధ్యానించుచుండెను. ద్వారక చేరిన సాధువులు హుండీలో వ్రాసిన పేరుగల వర్తకుల విచారించిరి కాని యా పేరుగల వర్తకుడు లేడని చెప్పిరి. అందుకు వారు భయపడి మోసము జరిగెనని దుఃఖపడుచు చెట్టుక్రింద గూర్చుండి యుండిరి. అపు డచటికి ఒక నర్తకుడు వచ్చి ''అయ్యా! పురాతనవటమునుండి హుండీని తెచ్చినవారు మీరేనా'' అని ప్రశ్నించెను. అందుకు వారు మేమే మనిరి. ఆతఁడు హుండీని చూచి తీసికొని ఆఱువందల వరహాల నొసంగి పోయెను.

ఆ సాధువులు వరహాలను లెక్కింపఁ దొడంగిరి. ఎంత లెక్కించినను అవి యెక్కువగుచుండె. అందుకు వారు మనము చెల్లించినది ఆరువందలేకదా, ఆఱువందలకు బదులు పదిరెట్లు యెక్కువగ యిచ్చిపోయెను. ఇది మానవుఁడు చేసినపని కాదు. ఇది భగవంతుఁడు చేసినపని యని

సంతసించుచు, యాత్ర ముగించి మరలఁ బురాతననటమున కేగి నరసింహ మేధను దర్శించి ''మహాభాగవతోత్తమా! మీ వలన మేము హరిని దర్శింపఁగలిగితిమి'' అని జరిగిన సంగతి చెప్పిపోయిరి. అదివిని నరసింహ మేధ ఆనంద పరవశుడై పండరినాథుని భజించుచు నాట్య మొనరించుచుండ అందరును ఆశ్చర్యపడసాగిరి.

అంతఁ గొన్నాళ్ళకు నరసింహ మేధకు మూర్తెను అత్త గారి యింటికిఁ బంపనలసిన తరుణమే తెంచెను. అతఁడు బీద వాఁడు కనుక బిడ్డను చూచి ''అమ్మా! సారెనిచ్చి పంపుటకు మనయింట నేమియు లేవుకదా. మనకు భక్తియే సారె. ఇదిగో ఈ తంబురను తాళములను భద్రపరచుకొమ్ము'' అని యిచ్చి సలుచుకొనిపోయెను. అత్తింటివారు ఆసారెను చూచి సిగ్గుపడిరి. చుట్టుప్రక్కల యిండ్లనుండి అమ్మలక్కలు వచ్చి బహుపసంచి సారె తెచ్చినదని నేలిచేసిరి. అందుకు బిడ్డ చింతించుచుండ నరసింహ మేధ చూచి వియ్యంకులతో ''అయ్యా! మీరు కోరిన సారె యియ్యఁగోరి మేము తేలేదు. మీరు కోరిన వస్తువులను ఒక పట్టికలో వ్రాసి యిం''డనెను. అపుడు వారొక యువకుని కాగితమును తెచ్చి పట్టికను తయారు చేయుమని, కోరరాని వస్తువులను కోరుచు పాడుగాటి పట్టికను వ్రాయించిరి, అపుడు చీటివ్రాసిన వానిని చూచి నీకేమి కానలెనో వ్రాయుమనెను. అందు కతఁడు పరిహాసమునకు ''నాకొక గుండురాయి కావలె''నని వ్రాసి యిచ్చెను. ఆ పట్టికను గైకొని సేవకునివలె వచ్చిన కృష్ణుని కొసంగి ''నీవు బజారున కేగి అన్నివస్తువులను కొనిరమ్ము'' అనఁగా నతఁడు కాగితమును తీసికొని బజారుకేగి, కొంత

సేపటికి సేవకులచే వస్తువులను మోయించుకొనివచ్చి వారి కొసంగుచు, పట్టికను తయారుచేసినవాని కోరిక ననుసరించి పెద్ద గుండురాతినికూడ అతని ముందుపెట్టెను.

ఆరీతి నరసింహమేధ చెప్పిన వస్తువులను తెచ్చినది సేవకుడు కాదనియు, పండరినాథుడే ఆ రూపమున వచ్చి యుండెననియు దెలిసికొనిరి. అపుడు పండరినాథుడు నాకాశమునకెగిరించి నరసింహమేధ కరమున తులసీకావళమును వేసి యదృశ్యుడయ్యెను. ఆ తులసీమాల నరసింహమేధ హరినామస్మరణ యొనరించునపుడు వజ్రమాలవలె తళతళ లాడుచు యూరకుండినచో గనంబడకుండెను. ఆ చిత్రమును జూచి అందరు ఆశ్చర్యపడిరి.

ఆ సంగతి ఆ దేశమును పాలించు రాజుకు తెలిసెను. అతడు ఆ తులసీ కావళమును, నరసింహమేధను పరీక్షింపఁ గోరెను. అతడు నరసింహమేధను చూచి "అయ్యా! నికంఠ మాలను నా చేతికిచ్చి, అది నాకడనుండగనె నీకంఠమున మరియొక తులసీ కావళము దీనివంటిదె యుండునట్లు చేయుము అట్లు చేసిన నీవు నిజమగు భక్తుడవని నమ్మెదను, లేకున్న నికంఠము నుత్తరించెద" ననెను. అపుడు నరసింహ మేధ తన కంఠహారమును రాజుగారికిచ్చి పాండురంగని స్మరించెను. అంతలో రాజు చూచుచుండగనే నరసింహ మేధావి కంఠమున మరియొక మాల మెరయుచుండెను. అదిచూచి అక్కడివారందరును విస్మయానందభరితులై "అతడు మహాభక్తుడు. అతని బరీక్ష సేయగోరుట తప్పు" అని రాజును విమర్శింపఁదొడంగిరి.

అప్పుడు భూపాలుఁడు నరసింహమేధ పాదములపై వ్రాలి అయ్యా! నన్ను క్షమింపుము. ఈ కాలమునం దనేకులు భక్తులమని పేరిఁకొని లోకులను మోసగించుచుండుటచే నేనిట్లు సత్యాసత్యములను నిరూపింప దలఁచి యిట్లు చేసితిని. దయయుంచి నా రాజధానికివచ్చి నా యాతిథ్యము సంగీకరించి నన్నును నా ప్రజలను తరింపఁజేయుమని ప్రార్థించెను. అంచుకు సమ్మతించి నరసింహమేధ రాజువెంట చనెను. అచ్చట జనులనేకు లాతని శిష్యులైరి. నరసింహమేధ అనేకులను శిష్యుల గావించుకొని మోక్షమార్గము నుపదేశించి తాను హరినాయుజ్యమును బొందెను.

24. భక్తసుందరమూర్తి

మహేశ్వరుఁడు భక్తసులభసాధ్యుఁడు. ఆతఁడయా మయుఁడు భక్తుల నెక్కువగ పరీక్షింపకయె వరముల ప్రసా దించుచుండును. పరమశివుని మెప్పించుట కడుసులభమని భక్తులు సదా కైలాసవతిని ధ్యానించుచుందురు. పార్వతీపతి తనభక్తులను తెలిసికొని తనకుఁదానె వారికడకేగి దర్శన మొసఁగి ధన్యులఁ జేయుచుండును

దక్షిణ హిందూదేశము దివ్యక్షేత్రములకుఁ బ్రసిద్ధి కెక్కినది. అట్టి దివ్యక్షేత్రములలో తిరునావలూరు మిక్కిలి పేరుగాంచియున్నది. ఆ క్షేత్రమున జ్ఞానాంబా శివయాగ్యు డను బ్రాహ్మణదంపతులు నివసించుచుండిరి. ఆ దంపతులు అన్యోన్యప్రేమ గలవారై సన్మార్గప్రవర్తనులై, ఈశ్వర సేవాపురంధరులై వేదసాదల నాదరించుచుఁ గాలము గడుపు చుండిరి. చాలదినములవరకు వారికి సంతానము లేక పరి తపించుచు సంతానప్రాప్తికై సదాశివునిఁ బ్రార్థింప జ్ఞానమ్మ గర్భమునుధరించి పదవమాసమున చక్కని మగశిశువును బ్రసవించెను. ఆ శిశువు సుందరవదనమునుగాంచి "సుందర మూర్తి" యని నామకరణ మొనరించిరి.

సుందరమూర్తి శుక్లపక్ష చంద్రునివలె యభివృద్ధిఁ జెందుచు మూఁడుసంవత్సరముల బాలుఁడయ్యెను. ఆ వీధి యమ్మలక్క లా బాలునియందమునకు ముగ్ధులై జ్ఞానమ్మ మహాయదృష్టవంతురాలగు కతన యట్టిబాలుఁడు కలిగెనని

చెప్పుకొనుచుండిరి. తలిదండ్రు లాయర్భకుని కడు గారాబముగఁ బెంచుచుండిరి. ఒకనాఁడు సుందరమూర్తి తోడి బాలురతో వీధిలో నాడుకొనుచుండెను. ఆ సమయమునం దాపురపాలకుఁడగు నరసింగభూపాలుఁడు ఆ దారినఁబోవుచు ఆడుకొనుచుండిన సుందరమూర్తినిగని యబ్బురపడి ప్రేమతో జంకనిడుకొని ముద్దిడుచు "ఈ బాలుఁ డెవరికుమారుఁడు" అని యచ్చటి వారిని విచారించెను. అచ్చటనుండినవారు 'ఆ బాలుఁడు శడయ్యపుత్రుఁడు సుందరమూర్తి' యని చెప్పిరి. అపుడు నరసింగరాజు సుందరమూర్తి నెత్తుకొనియే ఆతని తలిదండ్రులకడకేగి "అయ్యా! కొంతకాలము ఈ బాలుని నా యంతఃపురమునం దుంచుకొని పెంచవలెనను కోరిక జనించినది. నా యభీష్టమును నెరవేర్పుఁ"డని యడిగెను.

భూపాలునికోరిక నెరవేర్పవలెనన్న కన్నకుమారుని నదలిపెట్టవలెను. అదియుఁగాక రాజుకోర్కెను మన్నింప నున్న యతనికోపమునకు గురికాకతప్పదు. రాజుతో పగ త్రాచు పగతో సమానమందురు. రాజు కుమారుని తనకే యిమ్మనలేదు. కొన్నిదినములు మురిపెముతోఁ బెంచి ముచ్చట తీర్చుకొనుట కనుచున్నాఁడు. రాజు కుమారుని తీసికొనిపోవలెనని పట్టుపట్టిన ఆతనిని నివారించుటకు నాచేత కాదుకదా, కానిమ్ము. బాలుని యాసాందమూర్తియే రక్షింపఁగలఁడు అని పరిపరివిధంబుల యోజించి, జ్ఞానమ్మ విచారమును బాపి సుందరమూర్తిని నరసింహభూపతి కొసఁగెను, రాజు సుందరమూర్తిని యంతఃపురమునఁ జేర్చి రాకుమారునిఁ బెంచునట్లు పెంచుచుండెను ఆ బాలున కేకొరఁత యులేకుండ జూచుటకు సేవకుల నియమించియుండెను.

సుందరమూర్తి యైదేండ్లవాఁడయినతోడనే రాజే అక్షరాభ్యాస మొనరించి రాజపురోహితునితో సకలవిద్యల నేర్పించెను. సుందరమూర్తి వేదవేదాంగముల నభ్యసించి పండిత ప్రకాండుఁడని పిలుచుకొనెను. ఆరీతి పఁడితు నొనరించి ఆ బాలుని మరల జనసీజనకుల కర్పించెను.

అప్పటికి సుందరమూర్తి పదునెనిమిదేండ్లవాఁడై యుండెను. అపుడు నడయూర్యఁడు కుమారునకు వివాహము తలపెట్టి కన్యనన్వేషించుచుండెను. తిరునావలూరు పరిసర గ్రామములలో పుత్తూరను గ్రామముండెను. అందొక భూసురునియింట చక్కని కన్యక యుండెనని విని శేడయ్య కుమారునితోఁ గూడ కన్యకను జూడఁబోయెను. సుందరమూర్తిని కన్యకయు, కన్యకను సుందరమూర్తియుఁ జూచుకొనిరి. వివాహము నిశ్చయమాయెను. శుభముహూర్తమునుగూడ నిర్ణయించిరి. కన్యాదాతయగు నడంగవిశ్యాచారి పెండ్లి కన్నిటిని సిద్ధముచేసెను. ముహూర్తసమయమున పీఁటలపై వధూవరుల కూర్చుండిరి. సుందరమూర్తికి కంకణబలము లేక కాఁబోలు ఎచ్చటినుండియో ఒక ముసలిబ్రాహ్మణుఁడు వచ్చి ''ఓయీ మనయిద్దరిమధ్య ఒక వివాహమాడరాదు. నీ తాత వంశపరంపరగా నాసేవ యొనరించుటకు సమ్మతించి పత్రమునువ్రాసి యిచ్చియున్నాఁడు. కనుక ముందు నాసేవ చేయవలె'' నని.

సుందరమూర్తి ఆ బ్రాహ్మణుఁ డెవరో తెలియక ''అయ్యా! బ్రాహ్మణునకు బ్రాహ్మణుఁడు సేవకుఁడగుటఁ యేయుగమునందైనఁ జూచితివా'' అని ప్రశ్నించెను. అందుకు వృద్ధబ్రాహ్మణుఁడు అది నాకవసరము నీ తాత

వ్రాసియిచ్చిన పత్రము ననుసరించి ముందు నాసేవకుఁడవు కమ్ము, కావలయునన్న పత్రమును చూడుమని చూపెను. సుందరమూర్తి చానిని లాగికొనఁ జూచెనుకాని యాముదు సలి అన్యాయము అన్యాయము. ఇతఁడుపెద్దలమాట తిరస్కరించిన పాపమెనరించెను అని పత్రమునుగొని పరుగిడ సాగెను. సుందరమూర్తి యావృద్ధుని వెంబడించి పట్టుకొని పత్రమును బలవంతమునలాగికొని చింపివేసెను. ఆవృద్ధుఁడు నాపత్రమును చింపెనని యల్లరి ప్రారంభించెను. అప్పుడందఱును గుంపుకూడి ''బ్రాహ్మణోస్తామా సి దేయూ''రని యనఁగా ''నాది తిరువణ్ణెనల్లూరు''అని చెప్పెను. అప్పుడు సుందరమూర్తి భూసురవర్యా! అటులైన మంతిగవును మీ యూరి పెద్దమనుష్యులకడఁ బరిష్కరించుకొందము రమ్మనెను. ఆయిరువురుచేరి ఆగ్రామమునకు వెళ్ళిరి. సుందరమూర్తికి పెండ్లిమాట స్ఫురణకు రాకుండెను.

తిరువణ్ణెనల్లూరు బ్రాహ్మణపండితులు సమావేశమై ఆవృద్ధ బ్రాహ్మణునితో బ్రాహ్మణుఁడు బ్రాహ్మణునకు సేవ చేయుట ధర్మవిరుద్ధము, అయినను నీపత్రమును తెమ్ము చూతమని యిప్పించుకొని చూచిరి. అందు తిరునావలూరు ఆదిశైవుఁడు ఆరూరాఖ్యుఁడు అను నేను తిరువణ్ణెనల్లూరు నందుండు పిచ్చివానికి వంశపారంపర్యముగ సేవకులుగా నుండునట్లు త్రికరణశుద్ధిగా అంగీకరించితిని''అని వ్రాయఁబడి యుండెను. అప్పుడందఱును యిది లోకవిరుద్ధముగా నున్నది. అయినను పత్రము పుట్టినది కనుక సుందరమూర్తి పిచ్చి వృద్ధబ్రాహ్మణునకు సేవ నెనరింపక తప్పదనిరి. అందుకు సుందరమూర్తి తాతవ్రాతలకుకట్టువడి పిచ్చి బ్రాహ్మణునకు

సేవచేయుటకు సమ్మతించెను. అపుడా పెద్దమనుష్యులు పిచ్చి వానినిగని ''అయ్యా! నీది ఈయూరనుచుంటివి. మేము నిన్నొకసారియైననుచూడలేదు నీవు అసత్యము లాడుచుంటివి ఇట్టి బ్రాహ్మణునికి సేవచేయుటవలన పాపమేకాని పుణ్యము రాదనిరి. అందు వెట్టిబాపడు ''నాదీయూరే నాయిల్లును చూపెదను'' రండని ఒకశివాలయమున కేగి అందఱు చూచు చుండ తిరోహితుఁడయ్యెను.

అపుడందఱును ఆశ్చర్య చకితులై దిగ్భ్రమచెంది చూఁడదొడఁగిరి. అపుడు సుందరమూర్తి గర్భగుడిలోఁ జొచ్చి మహేశ్వరునిపరమానందభరితుఁడై స్తుతించుచుండ మహేశ్వరుఁడు నందివాహనారూఢుఁడై పార్వతీసమేతముగ దర్శనమిచ్చి ''వత్సా! సుందరమూర్తీ! పూర్వజన్మమున నీవు నాయంతరంగ భక్తుఁడవు. ఈ జన్మమునఁగూడ నిన్ను నాయంతరంగ భక్తుఁడుగా నెన్నుకొనదలఁచి నీవు వివాహ మాడిన సంసారసాగరమునఁ బడి తరుణోపాయము గానక పరితపింపకుండఁ జేయదఁలఁచి నీవివాహమును తప్పించుట కిట లొనరించితిని. నీవిప్పటినుండి కవివై నన్ను స్తుతించుచు పద్యములను రచించి పాడుచుండుము. నిన్ను పరిణయ మాడఁదలఁచిన కన్యక నిన్నే ప్రేమించి నీవు వివాహమాడ నందున నిరాశచే శుష్కించి పరమపదించెను. ఆమె నాసాన్నిధ్యమును చేరెను. '' అనిచెప్పి మాయమైపోయెను.

అప్పటినుండిసుందరమూర్తితత్వముమాఱెను. అతడు సర్వకాలసర్వావస్థలయందునుపార్వతీరమణునే ధ్యానించుచు పద్యములను పాటలను రచింప మొదలుపెట్టెను. సదాశివుడు సదా సుందరమూర్తిని వదలక వెంటాడుచుండెను. ఈసంగతి

సుందరమూర్తి యెరుగడు. ఒకసారి సుందరమూర్తి సిద్ధవట మునకేగి శివాలయమునఁబరుండి శివుని కీర్తించుచు నిదు రించెను. అపుడు నాగభూషణుఁడు బ్రాహ్మణునివలె వచ్చి అతని శిరమునకుఁ దగులునట్లు తనపాదములనిడి నిద్రించు నట్లు నటించుచుండెను సుందరమూర్తి మేల్కొని "బ్రాహ్మ ణుఁడా! నీకుఁ గన్నులుకనబడలేదా. నా శిరముపై నీపాదము లిడుట ధర్మమా" యని వేరుగోటికివెళ్ళి పరుండెను. అతఁడు నిద్రింపగనే వృద్ధబ్రాహ్మణుఁడు మరల నతనిశిరమునకుఁ దన పాదములఁ దాకునట్లుఁజాపి పరుండెను. అదిచూచి సుందర మూర్తి "వృద్ధబ్రాహ్మణుఁడని యూరకున్న మరల నీపాద ముల నాశిరస్సునకుఁ దాఁకించితివి నీవెవరు," అని గద్దిం చెను. అపుడు వృద్ధభూసురుఁడు "నాయనా! ముదుసలినై కన్నులుఁ గానరానందున యటులైతి. నీవెవరని యడుగు చున్నావు. నన్నెరుఁగవా అని యదృశ్యుఁడయ్యెను. అపుడు సుందరమూర్తి "ఓరీ! నేనెంత యవివేకిని, పరమశివుఁడు దగ్గరికివచ్చినపుడు అతని పాదములఁబట్టి ధన్యతఁ గాంచక పోతిని" అని పరిపరివిధముల విలపించెను.

ఆవల సుందరమూర్తి అనేకతీర్థముల కేగి పరమశివుని పద్యములచే నుతించుచుండ "సుందరమూర్తీ! నీవు కమలా లయమునకువచ్చి నన్ను సేవింపు"మని యశరీరవాణి పలు కగా అతఁడు ప్రయాణమై పోయి కమలాలయమును సమీ పించెను. అపుడు కమలాలయమందుండిన వల్మీకనాథుఁడు ఆ యూరి జనులతో తన పరమభక్తుఁడగు సుందరమూర్తి వచ్చుచున్నాఁడు కనుక అందరును యెదురేగి అతనిని దోడ్కొనిరండని యానతిచ్చెను. అప్పుడు గ్రామ ప్రజలంద

తును యెదురేగి సుందరమూర్తిని దోడ్తెచ్చిరి. సుందరమూర్తి వల్మీకనాథుని పద్యములతో గీర్తించెను. అప్పటినుండి సుందరమూర్తి వల్మీకనాథుని యనుదినము భక్తితో సేవించుచుండెను.

కమలాలయమున ఒక వృద్ధవేశ్య యుండెను. ఆమెకు కమల యను బిడ్డ యుండెను, ఆబిడ్డ త్రిలోకసుందరియై, అందమునకు దగిన సుగుణముల గలిగియుండెను. ఆమె ప్రతిదినము వల్మీకనాథుని సేవింప వచ్చుచుండెను. ఒకనాఁడు సాయంకాలమున స్వామిని సేవించుటకు వచ్చిన కమలయు సుందరమూర్తియు ఒకరి నొకరు సంబంధించిరి. ఆ క్షణమునఁనే ఒకరి నొకరు ప్రేమించి మోహపరవశులై యెవరిదారిన వారు పలుకకుండ వెళ్ళిరి. సుందరమూర్తి మాత్రము కమలపై మోహముచే వేయికాళ్ళ మండపమునఁ గూర్చుండి కమలను తనకుఁ గూర్చుమని వల్మీకనాథుని ప్రార్థించుచుండెను. కమల యింటికేగి సుందరమూర్తిని తనకు గూర్చుమని వల్మీకనాథునే ప్రార్థించెను. ఆ రాత్రి వల్మీకనాథుఁడు సుందరమూర్తికిని కమలకును స్వప్నమున దర్శనమొసఁగి "రేపు మీ యిరువురకు పెండ్లి జరుగునని" చెలవిచ్చెను. ఆవలి వల్మీకనాథుఁడు గ్రామ జనులకు మరుదినము కమలా సుందరమూర్తులకు వివాహమొనరింపుడని యాజ్ఞాపించెను. పరమేశ్వరుని యాజ్ఞ ననుసరించి ప్రజలు మరునాఁడు వారికి వివాహము మహావైభవముగ నొనరించిరి. ఆనాఁటినుండి కమలా సుందరమూర్తులు ఆనందసాగరమున నోలలాడుచుండిరి.

ఒకానొక దినంబున వేయికాళ్ళ మంటపమునం దనేక భక్తులు కూర్చుండియుండుటగని వీరి నెట్లు సేవింపవలెనో

యని చింతించుచుండఁగా వల్మీకనాథుఁడు వారిని పద్యము లతో సేనింపుమన సుందరమూర్తి యటులొనరించె. ధన వంతుఁడగు వెలమనాయుఁడు సుందరమూర్తియందు భక్తి గలవాఁడై అతనికిఁ గావలసిన భోజనపదార్థములను సదా పంపుచుండును. ఒక సంవత్సరము పంటలు పండనందున నాయుఁడు చింతించుచుండ నాంబమూర్తి స్వప్నమునఁ గాన్పించి చింతింపవలదనియు, సుందరమూర్తికి పంపవలసిన పదార్థమునకు లోటు రాదనియుఁ జెప్పెను. ఉదయము యింట జూడఁగా కావలసిన పదార్థములకంటె యధికముగ బడియుండెను. అపుడు నాయుఁడా వస్తువుల నన్నిటిని కమలినియింటికి బంపెను. సుందరమూర్తి కమల వానిని చూచి యిన్ని వస్తువులు మనకేలనని యూరిలోని వారికిఁ బంచిరి.

ఒకసారి కమల ఫాల్గునోత్తర యుత్సవమునకు బోవలె ననుకొని ధనము లేదని యూరకుండ సుందరమూర్తి కమలినికిఁ గావలసిన ధనమును సంపాదించు నిమిత్తము బయలు దేరెను. అతని కొకచోట కొందరు భక్తులు కనఁబడిరి. అందరును జేరి యొక చెట్టుక్రింద విశ్రమించిరి. సుందరమూర్తి అచటఁ బడియుండిన రెండు ఇటికరాలను తలక్రింద నిడుకొని నిద్రించెను. కొంతసేపు నిద్రించి లేచిచూడి శివభక్తులు లేరు తలక్రింద రెండు ఇటికలును బంగారు యిటికలై మెరయుచుండెను. తన కమలిని ఉత్సవమునకుఁ బంపుటకై పరమశివుఁడు బంగరు యిటికరాల నొసంగెనని పద్యములతో నుతించెను.

ఆవల సుందరమూర్తి తిరుముదుకూరు శివాలయమును జేరి పద్యములతో కైలాసపతిని నుతించుచుండ స్వామి అత

నికి పండ్రెండువేల బంగరు నాణెములు నిచ్చెను. అందుకు సుందరమూర్తి ''దేవా! ఈనాణెము లన్నియుఁ గమలాలయము చేరుఁబట్ల''ని యడిగెను. అందుకు చంద్రమౌళిసుందరమూర్తిని యానాణెములను ఆయూరి నదిలో బడవైచి కమలాలయమున కేగి చెఱువులో వెదకుమనెను. అతఁడారీతి చేసి కమలాలయమున కేగి చెఱువులోఁ బడిన బంగరు నాణెములఁగొని కమల గృహమున కేగెను.

మఱియొకసారి సుందరమూర్తి శివక్షేత్రముల దర్శింపఁ బోవుచు మార్గమధ్యమున యలసి ఆఁకలికిఁ దాళలేక శివుని పద్యములచేఁ గీర్తించుచు నగునలేక మెల్లగ చనుచుండ ఈశ్వరుఁడు కొంత దూరమున మార్గమున ప్రక్కన పందిలి నిర్మించి అన్నపానములఁను సిద్ధపరచి కొందఱి భక్తులతోఁ గూడ కూర్చుండి యుండెను. సుందరమూర్తి ఆకలి కోర్వలేక పడుచు లేచుచు పందిరిని సమీపించెను. భక్తులు చూచి సుందరమూర్తికి సకలోపచారముల నొనరించి భోజనము నిడి విశ్రమింపుమనిరి. సుందరమూర్తి భోజనానంతరము కొంత సేపు నిద్రించి లేచిచూడ పందిలితోఁగూడ భక్తులును మాయమై యుండిరి. అపుడు సుందరమూర్తి ఈశ్వరుఁడు సదా తన్ననుసరించి కాపాడుచున్నాఁడని పద్యములతో సాంబునిఁ గీర్తించెను.

సుందరమూర్తి యాత్రలఁ జేయుచు పశ్చిమతీర్థమునకు వచ్చి ఒక సత్రమునఁ గూలఁబడి ఆఁకలి కోర్వలేక పద్యములచే శివస్తోత్రమును ప్రారంభించి పాడుచుండ, ఒక ముసలి బ్రాహ్మణుఁడు వచ్చి ''స్వామీ! మీపద్యములు చాల మధురముగ నున్నవి. నా చెవులకు పండుగ నొనరించుచున్నవి.

అయ్యో! మీరు ఆకలిచే బాధపడుచున్నట్లున్నది. మీ రొక గంటసేపిచ్చట నే గూర్చుండియుండుడు నేను బ్రాహ్మణుల యిండ్లకేగి అన్నమును యాచించి తెత్తు''నని పోయెను. సుందరమూర్తి పరమేశ్వరుని పద్యములతో గీర్తించుచు గూర్చుండి యుండెను. అంతలో వృద్ధబ్రాహ్మణుడు అన్నమును తెచ్చిపెట్టి ప్రక్కన గూర్చుండెను. సుందరమూర్తి అన్నము తినుచుండగా వృద్ధబ్రాహ్మణుడు మాయమై యుండెను. అపుడు పరమశివుడే ఆకూపమునవచ్చి అన్నము సంపాదించి పెట్టిపోయెనని సుందరమూర్తి మహేశ్వరుని నుతించెను.

అచ్చటినుండి సుందరమూర్తి తిరునావ్తూరు క్షేత్రమునకు వెళ్ళి దేవాలయమునఁ గూర్చుండి పరమశివుని కీర్తించుచుండెను. ఆగ్రామమున ఆదిత్యుఁడు అను పేరుగల వెలమనాయుఁ డుండెను. అతనికి సంకిలీదేవి యనుకూఁతురుండెను. ఆమె పూర్వము పార్వతీదేవికి దాసియైయుండి సుందరమూర్తిని మోహించి యుండును కాని అతఁడు లభింపకుండెను ఆమె పార్వతికి ఆసంగతి తెలుపఁగా పార్వతి ఆదాసిని తిరువత్తూరులో సంకిలిదేవిగా జన్మించినట్లు చేయువలెనని శివుని ప్రార్థించెను. శివుఁడు అటులనే సంకిలిదేవినిఆదిత్యుని యింట బుట్టునట్లు చేసెను. ఆమెకు యుక్తవయస్సు వచ్చినందున ఆదిత్యుఁడు పెండ్లి చేయఁదలఁచి తగిన వరునికై వెదకుచుండెను. ఆసంగతిని తెలిసికొని సంకిలిదేవి తండ్రిని జూచి ''నాయనా! నాకు పరమశివభక్తుని వివాహమూఁడ కోరిక కలదు. నాకు తగిన వరుని నేనే యెన్నుకొనఁగలను. మీరు ప్రయత్నింపవలదనెను. అందుకు ఆదిత్యుఁడు సమ్మతించి

యూరకుండెను. ప్రతిదినము సంకిలిదేవి ఆలయమున కేగి దేవునికి పుష్పమాలను సమర్పించుచుండెను.

ఒకనాఁడు సంకలి పుష్పహారమునుగొని దేవాలయమునకు వచ్చెను. అపుడు సుందరమూర్తి యామెను చూచి మోహపరవశుఁడై వివాహమాడ నెంచెను. సంకలి దేవునికి పుష్పమాలను సమర్పించి సుందరమూర్తిని ప్రేమతో జూచి తనకుదగినభర్త లభించెనని యనుకొనుచు వెళ్ళెను. సుందరమూర్తి దేవునియెదుట నిలిచి సంకిలిని భార్యగా నొనరింపుమని పద్యములతో నుతింప భగవంతుఁడు సాక్షాత్కరించి అతనికోర్కె నెరవేర్చునని ధైర్యము చెప్పెను. ఆనాఁటిరాత్రి శివుఁడు సంకిలికలలో నాధనాత్కరించి సుందరమూర్తిని వివాహమాడుమనియు అతఁడు తన యంతరంగ భక్తుఁడనియు ఆనతిచ్చెను. ఆమె మరుదినము దేవాలయమునకు వచ్చి ప్రదక్షిణ మొనరించుచుండ సుందరమూర్తి యెదురుపడెను. అపుడు వారిద్దరును పరస్పరప్రేమ గలవారై దేవునియెదుట నిలిచి ఒకరినివిడిచి యొకరుండక దాంపత్యజీవితమును నాగింతుమని ప్రతిజ్ఞజేసి భగవంతుని యెదుట పెండ్లిచేసికొనిరి.

ఆవిధముగా పెండ్లియాడిన సంకిలిదేవితో సుఖించుచు సుందరమూర్తి శివుని పద్యములతోఁ గీర్తించుచునే యుండెను. అటులఁ గొన్నాళ్ళుజరిపి వల్మీకనాథుని దర్శింపవలెనను కోరికజనింప సుందరమూర్తి సంకిలినివదలి కమలాలయమునకుఁ బ్రయాణమాయెను. అపుడు సంకిలిదేవి తన్ను వదలిపోవుట ధర్మవిరుద్ధమని నిరోధించెను కాని అతఁడు వినకపోయెను. అతఁడు తిరువత్తూరును విడచి కొంతదూర

మేగెనో లేదో గ్రుడ్డివాడై పోయెను. అతడు పరమేశ్వరుని తనకు దృష్టిని ప్రసాదింపుమని పద్యములతోఁ బ్రార్థించుచు యితరుల సహాయముతోఁ బ్రయాణము సాగించుచు కంచి ఏకామ్రేశ్వరాలయమును జేరి దేవుని ప్రార్థింపగా ఎడమ కంటికిమాత్రము దృష్టి నొసఁగెను. అచ్చటనుండి కమలాలయమునకేగి వల్మీకనాథుని స్తుతింపఁగా కుడికంటికి దృష్టి కలిగెను. అపుడు సుందరమూర్తి సంతోషముతో మహేశ్వరుని కొనియాడుచు పద్యముల రచించెను.

సుందరమూర్తి ఆరీతి పద్యములఁ బాడుచు వేయికాళ్ళ మండపమున గూర్చుండి కమల కావార్తఁ దెలిపి రమ్మని యొకనిని బంపెను. అందుకు కమల వారు నాయింటికి రానక్కరలేదు. తిరువత్తూరికేగి సంకిలి పాదసేన యొనరింపుమని తిరస్కారముగ పలికెను. ఆ పలుకులవిని సుందరమూర్తి మరల కమలకు దనపై యనుగ్రహము కలుగునట్లు చేయవలెనని శివునిపై పద్యముల రచించెను. అపుడు వల్మీకనాథుఁడు కమలకు దర్శనమిచ్చి సుందరమూర్తిని యాదరింపు మనెను. అపుడు కమలయు సమ్మతించి వేయికాళ్ళ మండపమునకేగి సుందరమూర్తిని పిలుచుకొనిపోయెను. ఇరువురును దాంపత్య సుఖముల ననుభవించుచు కాలమును గడుపుచుండిరి.

కలికామనాయనారు అను మహాశివభక్తుఁడు సుందరమూర్తి పరమశివుని తనదూతగా నొనరించుకొనెను. అతడు మహాపాపియని నిందించుచుండెను. అదిచూచి వల్మీకనాథుఁడతనికి తీవ్రమగు కడుపునొప్పిని పుట్టించి సుందరమూర్తిని ప్రార్థించిన యతడు మాన్పును పొమ్మనెను. అతఁడు సుందర

మూర్తి మహాపాపి. అతని నడుగనని పలికెను. అపుడు శివుఁడు సుందరమూర్తికి కలికామనాయనారు చాలయోగ మును బోగొట్టి రమ్మనగా సుందరమూర్తి వెంటనే యతని కడకుఁ బ్రయాణమాయెను. ఆసంగతివిని కలికామనాయనారు అతని మొగము చూడరాదని పొడుచుకొని చచ్చెను. అంతలో సుందరమూర్తి అచ్చటికివెళ్ళి చూచి ''ఇట్టి మహా భక్తుఁడు మరణింపగ నేనెందుల కుండవలెనని ప్రకిందఁబడి యున్న ఖడ్గమునుగొని కంఠమును కత్తిరించుకొనఁబోగా పరమేశ్వరుఁడు కలికామనాయనారును బ్రదికించెను. అపుడు భక్తులిద్దరును ఒకరినొకరు కౌగలించుకొనిరి.

అంతట చేరరాజగు చేరమానుఁడు సుందరమూర్తిని దర్శింపవచ్చెను. అపుడు సుందరమూర్తి రాజును దోడ్కొని వల్మీకనాథుని ప్రశంసలనిలఁబడి పద్యముల రచింపఁదొడఁగెను. అపుడు వల్మీకనాథుఁడు వారితో నేనుండునది యిక్కడ కాదు 'కానప్పేరు' గ్రామమని పలికెను. అపుడిరువురును బయలుదేరి కానప్పేరునకుఁ బోవుచుండ చేరమానుఁడు తనకు పంచనదమునకేగి స్వామిని సేవింపఁ గోరికకలదనెను. సుందర మూర్తి మంచిది అచ్చటికిపోయి అవల కానప్పేరు కేగుదము రమ్మని పంచనదమునకు దారితీసెను. ఆ మార్గమునఁ బోవు చుండ కావేరీనది నిండుప్రవాహముతో పారుచుండెను. అచ్చట నదినిదాటించువారు కాని పడనలుకాని లేకుండెను. అపుడు సుందరమూర్తి మహేశ్వరుని పద్దెములతో నుతింపగా కావేరి దారియిచ్చెను. ఆ మార్గమున నదినిదాటి పంచనద మునకేగి స్వామిని సేవించి అవల కానప్పేరు గ్రామమునకేగి కైలాసపతిని సేవించిరి. అపుడు చేరమానుఁడు సుందర

మూర్తిని తన పట్టణమునకు రమ్మని ప్రార్థింప అతడు సమ్మతించి అతనివెంట బోయెను.

ఆవల సుందరమూర్తి మరలఁ గమలాలయమునకుఁ బోవుచుండ ఒక గ్రామమున ఒక యింటిలో రోదనధ్వనులును, మఱియొక యింట మంగళధ్వనులును వినబడెను. సుందరమూర్తి అందులకుఁ గారణమేమని యడుగ నచ్చటివారు ఆయింటిపిల్లవాఁడును, ఈయింటి బాలుఁడును ఒకనాఁడు నదికేగినియు, ఈఁతఁడొక పిల్లవాని మొసలి లాగుకొని పోయెనునియు, రెండవవాని తల్లిదండ్రులకు ఉపనయనము జరుగుచుండ మొదటివాని తలిదండ్రులు తమ కుమారుఁడు బ్రతికియుండిన తామునూఁడ ఉపనయనము చేసియుందుమేయని దుఃఖించుచుండిరనియుఁ జెప్పిరి. అప్పుడు సుందరమూర్తి వచ్చిన సంగతినిని మురణించిన బాలుని తలిదండ్రులు నచ్చి, ''మహాత్మా! నిదర్శనమునకై రాఁదలఁచి యుంటిమి. అంతలో మూకీభూపతి తటస్థించెను. ఇప్పుడు మీరే వచ్చితిరి మాజన్మ తరించె''నని పాదములమీఁద బ్రవాలిరి. అప్పుడు సుందరమూర్తి బాలుఁడు మరణించిన నదిని జూపఁగోరెను. వారు నదికడ బిలుచుకొనిపోయి బాలుఁడు మరణించిన ప్రదేశమును చూపిరి. అప్పుడు సుందరమూర్తి పరమేశ్వరుని గూర్చి పద్యములఁజెప్పి ప్రార్థింపఁగా మొసలి బాలునిఁ దెచ్చి గట్టుసేవదలి నీళ్ళలో మాయమాయెను. ఆబాలుఁడును బ్రతికి లేచికూర్చుండెను. అప్పు డందఱును బాలునిదోడ్కొని పోయిరి. ఉపనయనము జరుగుచుండిన యింటికేగి సుందరమూర్తి యిద్దరి పిల్లవాండ్రకు తానే యుపనయనము చేసి పోయెను.

అచ్చటినుండి సుందరమూర్తి చేరరాజును గలిసికొని యిరువురును మహోదయ గ్రామమునకేగి మహేశ్వరుని వృత్తములతోడ ప్రార్థింపగా కైలాసమందుండిన పరమ శివుడు గ్రాహ్మవిష్ణువును జూచి మీరేగి సుందరమూర్తిని ఐరావతముమీదగూర్చుండబెట్టుకొని రమ్మని పలికెను. గ్రాహ్మ విష్ణువు మహోదయ గ్రామమునకు వెడలి సుందరమూర్తిని యెనుగుపై గూర్చుండబెట్టుకొని పోవుచుండిరి. సుందరమూర్తి చేరమానుడు తనతోడగూడ రాకపోయెనని యనుకొనుచుండెను.

సుందరమూర్తి పోవుచుండెనే యని చేరమానుడు తన భద్రాశ్వమునెక్కి దాని చెవిలోడ బంచాక్షరి మంత్రమునుచ్చరించెను. అపుడా యశ్వము వాయువేగమునం బరుగిడుచు సుందరమూర్తి తెల్ల ఏనుగును గలిసికొనెను. అంద మును గలిసి కైలాసమును జేరిరి. సుందరమూర్తి వెంటనే పరమేశ్వరుని కడకేగెను. చేరమానుడుపోజాలకపోయెను. అపుడు సుందరమూర్తి కోరికపై కైలాసవాసుడు, చేరమానునిగూడ వెరలోడ జేర్చుకొనెను

25. భక్తకబీరు

సర్వలోకాధీశ్వరుఁడగు భగవంతునకుఁ బ్రపంచమందలి సర్వమతములవారును, నానాజాతులవారును సమానులనుట మనము మఱువరాదు. ఏమతమువారుకాని, ఏజాతివారుకాని ఆయా మతధర్మముల ననుసరించి భక్తితో తన్ను భజించువారికి తప్పక మోక్షమును ప్రసాదింతుననిచెలవిచ్చియున్నాఁడు. ఎవఁ డేమూర్గిము ననుసరించి ప్రయాణము సాగించిన ను కడకండఱును తన్నుఁ జేరవలసినదేయని చాటియున్నాఁడు అందులకే భగవంతుఁడు మతజాతిభేదములను బాటింపక సర్వమతములలోను, అన్ని కులములలోను తానవతరించుచుండును ఒక్కొకపుడు నెనయంశమునఁ గొందఱు భక్తులఁ బుట్టించుచుండును.

ఉత్తర హిందూస్థానమున గంగానదియొడ్డున ఒకచిన్న గ్రామముకలదు. ఆయూరిలో నొక మహమ్మదీయుడు భార్యతోఁ గాపురముచేయుచుండెను. అతఁడు మగ్గముమీఁద గుడ్డలనునేసి వానిని విక్రయించి వచ్చిన స్వల్పలాభముతో తనకుటుంబమును పోషించుచుండెను. అతఁడు ప్రతిదినము కొంతసేపు చేతిపని సాగించి యావల భగవంతుని ధ్యానించుచు కాలమును గడుపుచుండెను. భార్యా భర్త లిద్దరును నిరాడంబర జీవులై తదురాశలకు లోనుగాక కలియోగంజియో లభించినదానిని గ్రాగి తృప్తి నొందుచుండిరి. ఆదంపతులు కష్టపడి సంపాదించి జీవించుటకే ఆహారమును దినుచుండిరి కాని, తినుటకే జీవించినవారు కాకుండిరి.

అట్టి నిరాడంబర జీవులకు సంతానము లేదను కొరిక తప్ప యితర కోరిక లేకుండెను. వారు నిరంతరమును సంతాన మునికై సర్వేశ్వరుని ప్రార్థించుచుండిరి కాని ప్రయోజనము లేకుండెను. తీర్థయాత్రలఁ జేయుటకును పుణ్యతీర్థంబులఁ గ్రుంకుటకును వెళ్ళఁదఁలచి అందుకుఁ గావలసిన ధనము లేక తమ గుడిసెయేగతియని, యందే భగవంతుని స్మరించుచుం డిరి. ఆరీతి కాలమును ద్రోయుచు ఒకానొక దినమున యూ తురుష్కుఁడు యథారీతిని నూలునుయుదికి శుభ్రపఱచి తెచ్చు టకు గంగానదికిఁబోయెను. ''తల్లీ! గంగాభవానీ! నీవైన గరుణించి పుత్రభిక్ష పెట్టరాదా'' యని ప్రార్థించి నూలును తడుపుచుండెను.

అంతలో గంగాప్రవాహము తీవ్రరూపము దాల్చెను. పెద్దపెద్ద అలలు ప్రారంభమై ఆయలలనుండి యొక పెద్ద మత్స్యపుఁజిప్ప కొట్టుకొనివచ్చి యతని ముందుపడెను. అతఁ డబ్బురపడి ''ఔరా! చిత్రము. చిత్రము. ఇంతటి పెద్ది మత్స్యపు చిప్పను నేనింతవఱకుఁజూడలేదు. ఇందేముండునో చూతమని తెఱచిచూచెను. అతఁడాశ్చర్యపడ నందొకచిన్న శిశువు కనఁబడెను. అతఁడు చూచుచుండఁగనే యాబాలుఁడు చుక్లపక్షద్వితీయా చంద్రునివలె నెన్నఁగాసాగెను. అతఁడాబాలకునిగని ''సర్వేశ్వ రుడు తనకొఱకే బాలుని నీవిధమునఁబంపె''ననిసంతసించుచు జాగ్రత్తగ యెత్తుకొని తన గుడిసెకువెళ్ళెను. అతని యర్ధాంగి చూచి యాబాలకుఁడెవరు. నీకెవరిచ్చిరి. ఇట్టి చిట్టితండ్రిని కన్నతల్లియెవరు ఆమె యెచ్చటనున్నది అని ప్రశ్నించెను.

అందుకతఁడు ప్రేయసీ! భగవంతుడు కరుణించిమనకు సంతానము లేదను కొఱతను దీర్చుటకు ఈ బాలుని గంగా

భవానిద్వారా పంపెను. ఈబిడ్డను భగవంతుడు సృష్టించెను. ఇక మనము జననీజనకులమై పెంచి పెద్దవాని నొనరించి మనముచ్చటఁ దీర్చుకొనవలసియున్నది. ఇదిగో నీ కుమారరత్నమును అందుకొనుమనియిచ్చెను. ఆమె ఆశిశువు నందుకొని హృదయమునం దిడుకొనునంతలో నామె స్తనములనుండి క్షీరములు ధారగా ఆమె శిశువునకు స్తన్యపానమొనరించెను. అపు డామె భర్తనుగని ''నాథా! దేవుఁడు ఈశిశువును మనకొఱకే సృజించినది సత్యము లేకున్న నా స్తనములయందు క్షీరము లుదయించుటకుఁ గారణము లేదు, ఇతనికి ''కబీరు'' అను పేరుతగియున్నది'' అనెను.

కబీరు తలిదండ్రులు లాతని కడుప్రేమతోఁబెంచుచుండిరి. అంతటఁ గొన్నిదినములకె బాలుఁడు మాటాడనేర్చి ''రామ రామ'' యని పలుకుటఁజూచి దంపతులిద్దరు ఆశ్చర్యపడసాగిరి. అపు డతని భార్య భర్తనుజూచి మనము మహోన్మతీయులము, మనబాలుఁడు పుట్టినప్పటినుండి హిందూదేవుని నామమును స్మరించుచుండెను. ఈ యసంభవకార్యములఁ జూడ వింతగనున్నవి. సర్వేశ్వరుఁడొకడేకాని పలువురు లేరనియు, భిన్న భిన్నమతములు జాతులు వెలసినను అన్నిటికిఁ గారణభూతుఁడొకఁడేననియు, హిందూదేవుఁడు తురకల దేవుఁడు క్రైస్తవదేవుఁడు అని పెక్కురు దేవుండ్లులేరని నిరూపించుటకే భగవంతుఁడీతనిచేత రామనామస్మరణఁ జేయుచున్నటులున్నది. ఇతఁడేదేవుని స్మరించునో అతఁడే మనదేవుఁడు సుమాయనెను.

కబీరు దినదినాభి వృద్ధిఁజెందుచుఁ బదియేండ్లప్రాయముగలవాఁడయ్యెను. అపు డాతని తండ్రి నేతపనినినేర్పెను.

ఆబాలుఁడు నేతపనిని తండ్రికంటె బాగుగఁ జేయఁగలిగెను కాని ఆపనియం దయిష్టమును జూపుచు సదా రామనామ స్మరణఁజేయుచుండెను. అదిచూచి కుమారుఁడు రాముని స్మరించుచు స్వవృత్తిని గమనించుట లేదనియు, యిట్టులైన సంసారము సాగుట కష్టమనియు భావించి కబీరుకు వివాహ మొనరించినచో అతనిబుద్ధి మాఱునని వివాహప్రయత్నము జేయ మొదలుపెట్టెను. ఒక చక్కని కన్యకను తెచ్చి కబీరునకుఁ బెండ్లియొనరించెను. అప్పటికిని కబీరునకు సంసారముపై యిష్టము లేకుండెను. అంతలో నున్నటులుండి తండ్రి పరలోకమున కేగెను.

కబీరు తండ్రి మరణించెను. ఆతఁడు నిర్వహించు సంసారభారము కబీరు వహింపక తప్పదాయెను. అతఁడు మెల్లఁగ వస్త్రముల నేయుటకు మొదలుపెట్టెను. అతఁడు వస్త్రములు నేయుచు నేయుచు రామధ్యానములో నిమగ్నుఁడై తన్ను తానుమఱచి పడిపోవుట చే నేతసాగకుండెను. ఒకొ-కపుడు కబీరు నేయుచు రామధ్యానమున నిమగ్నుఁడై యూరకున్నచో శ్రీరాముఁడేవచ్చి నేతపనిని పూర్తియొనరించి పోవుచుండెను. ఆరీతిగా కబీరు కొంతనేపు, రాముఁడు కొంతసేపు నేతపని సాగించుటచే రెండుదినములలో తయారగు వస్త్రము ఒకదినమునఁ నె పూర్తియగుచుండెను. అవిధముగా సిద్ధముచేయఁబడిన వస్త్రముకూడ చాల అందముగ కనఁబడుచుండెను. అందుకు తల్లి సంతసించి "నాయనా! నీవు నేతపనిని నీతండ్రికంటెఁదొందరగఁ జేయఁగలిగినదే కాకమంచి నాణ్యమైన గుడ్డను నేయఁగలిగితివి. ఈదినము తయారుచేయబడిన వస్త్రము చాలబాగున్నది. దీనిని బజారునకుఁ గొని

పోయిన యెక్కువ వెలవచ్చును. త్వరగా విక్రయించిరమ్ము'' అని పంపెను.

కబీరు బజారుసకేగి యొకచోట గూర్చుండి ''అయ్యా! నావస్త్రమును విక్రయించెదను. కావలసినవారు కొనుఁడు'' అని ఇద్దరుముగ్గురునిఅడిగి రాముని ధ్యానించుచుఁ గూర్చుండి యుండెను. అందరును ఆగుడ్డనుజూచి ''అది చాల సున్నిత ముగనున్నది. అట్టిగుడ్డ జమీందారులకు తగినదేకాని మనము కొని భరింపఁగలమా'' అని దానినిఁ దాఁకకనె పోవుచుండిరి. అంతలోఁ జీఁకటిపడినందున యెక్కడివారక్కడికి వెళ్ళిరి. బజారు నిర్మానుష్యమైయుండెను. అపుడు కబీరు తన వస్త్రమును యెవరును కొననందునను, వస్త్రమును విక్రయించకపోయిన తల్లి దండించుననియు భయపడి యందుండిన దేవాలయమున దూరి రామునిధ్యానింప మొదలుపెట్టెను. అపుడు రాముఁడు కబీరును బరీక్షింపఁదలఁచి ఒక ముసలి బ్రాహ్మణునివలె వచ్చి ''అయ్యా! బీదవాఁడను, చలిచే బాధపడుచున్నాను, ఏదైన చినిగిన గుడ్డయుండిననుయిమ్ము'' అని యడిగెను. ఆమాటలవిని కబీరు బ్రాహ్మణుని గనికరించి తాను నేసితెచ్చిన గుడ్డలో సగము చింపియిచ్చెను. ఆ బ్రాహ్మణుఁడు సంతోషమున వెడలిపోయెను.

ఆవల ఒక ఫకీరువేషముతో శ్రీరాముఁడేనచ్చి ''అయ్యా! నిరాకారుఁడగు భగవంతుని మానసికముగ ప్రార్థింపక విగ్రహముకడ గూర్చుంచి ధ్యానించుచున్నావే, ఆరాతిబొమ్మలో నేమున్నదని పలికెను. అందుకు కబీరు దేవుఁడు నిరాకారుఁడును, సాకారుఁడునునై యున్నాడని నిరూపించెను. అందుకా ఫకీరు మెచ్చి పోవుచు తాను చలిచే

మిక్కిలి బాధపడుచుంటిననియు, యేదైన గుడ్డయుండిన యిచ్చినచో జాలసంతసింతునుసనియు అడుగగా కబీరు తనకడ నుండిన నూతనవస్త్రములో నిగిలిన దాని నొసగి పంపెను. ఆ ఫకీరు కబీరు తల్లికడకు బ్రాహ్మణవేషమునుదాల్చి వెళ్ళి ''అమ్మా! నీకుమారుడు తానువిక్రయించుటకు గొనిపోయిన వస్త్రమును రెండుగాచింపి దానముచేసి నీవు దండితువని భయపడి గుడిలో దాగియున్నాడు. నా వెంటరమ్ము. చూపెద''ననగా కబీరుతల్లి బీరా! ఇంట తిండికి బియ్యము లేనందున గుడ్డను విక్రయించి డబ్బును గొనిరమ్మంటిని, ఆ గుడ్డను దానముచేసెనా యని కోపముతో బ్రాహ్మణుని వెంట దేవాలయమునకు వెళ్ళెను.

ఆ బ్రాహ్మణుడు గుడివెలుపలనిలిచి ఆమెను లోపలికి వెళ్ళి చూడఁగోరెను. ఆమె చూచునప్పటికి కబీరు రామ ధ్యానములో తన్మయుడై యుండెను. ఆమె పిలిచినను పలుక డాయెను. అపు డామెకు కోపమువచ్చి పిలిచినను పలుకవా యని ఒక కట్టెనుగొని కొట్టెను. అప్పటికి కబీరునకు స్మృతి రాకుండెను. ఆ కట్టెదెబ్బ గుడివెలుపల బ్రాహ్మణరూపమున యుండిన రామమూర్తికిఁదగిలెను. అపుడు రాముఁ డిక తామసమొనరింపరాదని వారిద్దరికి కోదండరామునివలెదర్శన మొసఁగి కబీరు తల్లినిగని ''అమ్మా! నీకుమారుఁడు నా యంతరంగ భక్తుఁడు నీవు అతనిని సామాన్యమానవునిగా భావింపవలదు. అతఁడు నాయంశమున మీకు లభించినాఁడు. మీకే కొరతయుఁ గలగదు.'' అని యదృశ్యుఁడయ్యెను.

అప్పటినుండి కబీరువలెనే అతనితల్లియు భార్యయు రామనామస్మరణఁ జేయుచుండిరి. ఆరీతి కాలము గడుపు

చుండఁగా కబీరుభార్య గర్భమును ధరించి తొమ్మిదినెలలు దాటగనె యొక మగబిడ్డనుగనెను. ఆశిశువునకు మహమ్మదీయ పద్ధతిననుసరించి''కమాల్''అను పేరుపెట్టిరి. కమాలు అల్లారుముద్దుగా పెరుగుచు తండ్రివలెనె రామభక్తుడుగ మాతి చిన్నప్పటినుండియె రామభజన చేయుచుండెను. కబీరు పదునెనిమిది సంవత్సరములవాఁడై తండ్రినిచూచి తనకు తీర్థయాత్రల కేగవలెననియున్నది కనుక అనుజ్ఞ యిమ్మనెను. అందులకు కబీరు సమ్మతించెను.

ఆలాగు తండ్రి యాజ్ఞ బడసి కమాల్ తీర్థ యాత్రలఁ జేయబోవుచు భీమరథీనదికడకువచ్చి నదిలో స్నానముచేసి గట్టునఁ గూర్చుండి రామతారక మంత్రమును జపించు చుండెను. అపు డచ్చటి కొకభక్తుఁడువచ్చి అతని తేజస్సును గని యబ్బురపడి ప్రక్కనగూడ్చుండి చూచుండెను. కొంత సేపటికి కమాల్ జపమునుచాలించి లేచెను. అపుడు ప్రక్కన యుండిన భక్తుఁడు కమాలును తనయింటికి అతిథిగ రమ్మని పిలుచుకొని పోయెను. కమాలు ఆభక్తునియింట నాలుగు దినములుండి వారికి భక్తి మార్గోపదేశమును బోధించి మోక్షమార్గమును దెలిపెను. అందుకా భక్తుఁడు సంతసించి తనయింటనుండిన నవరత్నములలో నొక పెద్దరత్నమును కమాలునకు గురుదక్షిణగ నొసంగబోయెను. అందుకు కమాల్ 'తండ్రీ! నాకీరత్నమెందులకు. నేను ధనార్జనమున కును, పొట్టకూటికివచ్చి వ్యాపారవాఁడనుకాను. నాకీరత్నమువలదు అని నిరాకరించె. అపుడాభక్తుఁడు పలుకకుండి కనులకుఁ దెలియకుండ అతని వస్త్రముకొంగున దానిని గట్టియుం

చెను. ఆసంగతి కమాలు తెలియక వస్త్రమునుగొని బయలు దేటిపోయెను.

అతఁడు కొంతదూరము ప్రయాణముచేసిన తర్వాత తనవస్త్రము కొంగున యేమో కట్టియుంచినట్లు తెలిసికొని చూడఁగా నందు తళతళ మెఱయు రత్నముండెను. అపుడు కమాల్ తానునిరాకరించిన రత్నమును భక్తుఁడు తనకే యియ్యఁగోరి యీపనిచేసి యుండునని తలఁచి గృహమునకు మరలి, అవ్వ, తల్లి దండ్రులకు ఆసంగతివిన్నవించెను. అతని త్యాగసీలమునకును, భక్తికిమెచ్చిరి కాని ఆరత్నమును చూచి విచారమునువెల్లడించిరి. అసంగతిగ్రహించి కమాల్ వెంటనే బయలుదేరి ఆభక్తుని యింటికేగి ఆతని రత్నమును అతనికేయిచ్చి తిరిగిపోయెను. అపుడు కమాల్ తలిదండ్రులు సంతోషమును వెల్లడించిరి.

ఒకనాఁడు కబీరు మందిరమునకు కొందఱు భక్తులు వచ్చిరి. ఆభక్తులను గౌరవించి వారిని సత్కరించి పంపఁదల చిరి. కబీరు భార్యనుచూచి ''మనయింటికి యున్నటు లుండి యిందరు భక్తులువచ్చిరి. ఇది మన యదృష్టము. ఈభక్తులకు భోజనముపెట్టి పంపుట మనధర్మము,'' అనఁగా అతనిభార్య తానుగూడ అదే యోజించుచుంటిననియు, భాగవతుల సత్కరించి పంపకపోవుట పాపమనియు అంతకఁటె మనమె ప్రాణత్యాగ మొనరించుట యుత్తమమనియు, వారిని సత్కరింతమన్న గృహమునపిడికెడుబియ్యముకూడ లేకున్నవనెను. అపుడు కబీరు కుమారునితోయోచించెను. కమాల్ తండ్రిని జూచి భాగవతోత్తముల సత్కరింపక తప్పదు. అందుకుఁ గావలసిన పదార్థములు మన్నచో నే ధనవంతుని యింటికైన

కన్నముచేసి కావలసిన పదార్థలఁ గొనివచ్చి వీరిని సత్కరించి పంపుదము. ఆవల మనకు రాముడే దిక్కనెను.

అందుకు కబీరు సమ్మతించి కన్నముచేయుటకుఁదగిన పరికరములఁగొని యొకవర్తకుని యింటికి బొఱకవేసి అతిథులకుఁ గావలసినంత పదార్థమును సూత్రము దొంగలించిరి. అపుడు కమాల్ తండ్రినిచూచి ''నాయనా! వర్తకుఁడుగాఢనిద్రలోనున్నాఁడు. మనముకన్నముసిట్టులె వదలిపోయిన చోమఱి యే చోరుఁడైన వచ్చి అలని సర్వస్వమును హరించిపోవచ్చు నేనేగి అతనిని మేల్కొలిపెదను.'' అని మఱల కన్నములోపలికి వర్తకునిహెచ్చరించి బయటికి వచ్చుటకు కన్నములోదూఱెను. ఆవర్తకుఁడు అతఁడే చొరుఁడయని కాళ్ళనుపట్టుకొనెను. కమాల్ తలసూత్రముబయటనుండెను అపుడతఁడు తండ్రినిచూచి ''తండ్రీ నేను పట్టుపడితిని. ఏప్రమాదము సంభవించునో తెలియదు కనుక యెవరికిఁ దెలియకుండుటకై నాశిరమును నఱికి తీసికొనిపొమ్ము'' అనెను. అపుడు కబీరు పుత్రుని శిరమును ఖండించి యింటికేగి, పదార్థమును భార్యకిచ్చి జరిగినసంగతి చెప్పెను. ఆమెయు భాగవతుల సత్కరించుటకై తనప్రాణమర్పించిన తన పుత్రుఁడు ధన్యుఁడని సంతసించి వంటచేసి భక్తుల దృప్తిగావించి విశ్రమింపఁగోరెను.

ఆవర్తకుఁడు కమాల్ మొండెమునుగొని రాజుకడకేగి ''ప్రభూ! ఈచోరుఁడు తనయింటికి కన్నముచేసెను. ఇతఁడు బొఱకలో దూఱినదిచ్ఛాచి నేనతనికాళ్ళను పట్టుకొంటిని. అంతలో వెలుపలనుండినవా రతని శిరస్సును ఖండించుకొనిపోయిరి. ఈవిషయమై విచారింపు'' డనెను. అందుకు రాజా

మొండెమును భటులకప్పగించి దానిని నాలుగు వీధులు కలియుచోట పొడుగాటిశూలమునకుఁ గ్రుచ్చి కనిపెట్టియుండుఁడు. ఆశిరమును ఖండించినవాఁడుబయటబడునని చెప్పెను భటు లామొండెమును గొనిపోయి రాజాజ్ఞ చొప్పునచేసి కనిపెట్టియుండిరి.

తెల్లవాఱుకమునుపె భక్తులు నిదుర మేల్కొని ప్రయాణమునకు సిద్ధపడి కబీరును సెలవిమ్మనిరి. అప్పుడు కబీరు వారిని సాగనంపుటకు బయలుదేరెను. అందరును బోవుచుండ నాలుగువీధులు సంధించినచోట శూలమునకు గ్రుచ్చబడిన మొండెము భక్తులఁజూచినదే చేతులుజోడించి నమస్కరించెను. అప్పుడు భక్తులు కబీరునుచూచి ''నాయనా! ఇదేమి చిత్రమని యడిగిరి. అందుకు కబీరు అందేమి చిత్రమున్నది. అతఁడొక హరిభక్తుఁడైయుండును. అతఁడు పరమభాగవతోత్తములగు మిమ్ము దర్శించి ప్రాణములు వదల నూహించియుండును. మీరు కనఁబడినంతనె నమస్కరించెననెను అందుకు భాగవతులు జరిగినసంగతినిఁ దెలుపఁగోరిరి. అప్పుడు కబీరు రాత్రి తాను తనపుత్రుఁడు చేసినపనిని తెలిపి, ఆమొండెము తనకుమారుఁడగు కమాలుదనెను. అందుకు భక్తులు సంతసించి వెంటనె కమాలు శిరస్సును గొనివచ్చునట్లు గోరిరి. కమాల్ తల్లిశిరస్సును తీసికొనివచ్చెను. ఆమెను ఆశిరస్సును మొండెమునకుఁ దగిలింపుమనఁగా శూలమునుండి మొండెమునుదింపిరి. అప్పుడు కబీరుభార్య తన యొడిలోనుండిన శిరమును మొండెమునకు తగిలించెను. ఆ భాగవతు లాశిరమును స్పృశించిరి. అప్పుడు కమాల్ నిద్రనుండి లేచినట్లు లేచి ఆభాగవతులకుఁ ప్రదక్షిణమొనరించి నమస్కరించెను.

ఆ యద్భుతమునువిని రాజు ఆశ్చర్యపడి కబీరు కుటుంబమును గౌరవముతో జూడసాగెను. ప్రజలు కబీరును భక్తితోఁ జూచుచుండిరి.

అంతట కబీరు జ్ఞానోపదేశమును బొందినిభక్తి యెంత యుండినను ఫలములేదు. కనుక ఒక గురువు న్వాశ్రయించి ఉపదేశమును పొందవలెనని తీర్మానించుకొనెను. అందుకుఁ దగిన యాచార్యుఁడు కాశీక్షేత్రమునందు రామానంద స్వామియని తెలిసికొని ప్రయాణమైపోయి రామానందస్వామి యాశ్రమ ద్వారముకడనిలిచి న్వామిదర్శనమైన తోడనే సాష్టాంగ నమస్కారమొనరించి తన్ను శిష్యునిగా స్వీకరించి జ్ఞానోపదేశ మొసంగఁ బ్రార్థించెను. అందుకు రామానందుడు తాను తురుష్కులను శిష్యులుగాస్వీకరింపనని యు, మ్లేచ్ఛులు నీతిబాహ్యులు కనుక జ్ఞానోపదేశమును బొంద నర్హులు లయు అతనికోరిక నెరవేర్పఁబడదనియుఁ జెప్పెను.

ఆ పలుకులువిన్న కబీరు నిరుత్సాహపడినవాడుకాడు. ఎటులైనను కడకు శ్రీరామానందుని పాదధూళి శిరమున దాల్చినచాలు ననుకొనెను. అందులకు తెల్లవారక పూర్వమె రామానందుఁడు గంగాస్నానమునకు వెడలుననియు, అపుడా మార్గమున గోతిలో తలమాత్రము కనఁబడునట్లుఁ గూర్చుండినచో న్నానార్థము వెడలు రామానందుని పాదము తన తలను సోకుననియు అందువలన తన జన్మసార్థకమగుననియు భావించెను. అందుకు కబీరు రాత్రియే రామానందుఁ డేగు మార్గమున గుంటత్రవ్వుకొని యందుకూర్చుండి తలనరకు మట్టితోఁ గప్పుకొనెను. రామానందుఁడు చీఁకటిలో గంగా నదికిఁ బ్రయాణమైపోవుచుఁ దెలియక కబీరు శిరముపై దవ

పదమునిడెను. అపుడు కబీరులేచి మహాత్మా! మీ పాద స్పర్శవలన నేను పునీతుఁడనైతిని. ఇఁక నాకు తారక మంత్రోపదేశ మొసగిన తప్పులేదు. మంత్రోపదేశ మొసంగి మోక్షమునకు దారిచూపుడని ప్రార్థించెను. అందుకు రామానందుఁడు లోపల అపరితానందభరితుఁడై కబీరు నింకను బరీక్షింపఁదలఁచి పలుకక గంగానదికేగి స్నానమాచరించి యాశ్రమమును జేరెను.

అంతట కబీరు కాశీపురమునఁబోవుచు బజారులో రామనామస్మరణ జేయువానినిజూచి తన్మయుఁడై తనకు శ్రీ రామానందస్వామి యాచార్యుఁడై యుండెనని గంతులిడ సాగెను. ఆ పలుకులవిన్న బ్రాహ్మణులు కొందరు రామానందునికడకేగి మీరు మ్లేచ్ఛుని శిష్యు నొనరించుకొని మంత్రోపదేశ మొనరించితిరట. ఇది సరియాయని ఆక్షేపించిరి. అందుకు రామానందుఁడు తనలో కబీరును బ్రేమింపుచున్నను ఆభావమును వెలుపలికిఁ గనుపరచక ''అతఁడెచ్చట నున్నాఁడు. రండుపోదము'' అని వారిని వెంటనిడుకొని కబీరుకడకువెళ్ళి ''ఓరీ! నేను నీకు తారకమంత్రోపదేశ మొనరించితినని యసత్యముల బల్కితివి. ఆఫలము ననుభవింపు''మని తన పాదుకతో కబీరు శిరమునగొట్టెను. ఆదెబ్బకు కబీరు శిరమునుండి రక్తము ప్రవహించెను. ఆ దెబ్బతిన్న కబీరు శాంతముతో మహానుభావా! మీ పాదస్పర్శచే పరమపావనమైన పాదుక నాశిరము నలంకరించెను. ఇదిచాలును మీరు నాకు తారక మంత్రోపదేశ మొనరించినట్లె. ఓ జనులారా! ఇక్కడ సాక్షాత్కరించిన రామానందస్వామియె నా నిజగురువని చాటెను. అపుడు రామానందుఁడు కబీరు శాంతమునకును,

రామభక్తికిమెచ్చి, బ్రాహ్మణులేమనుకొన్నను సరియేనని కబీరు శిరమునపై తన కరమునిడి ''నాయనా! నీవు శ్రీరాముని యంతరంగ భక్తుడవని నే నెరుంగుదును, శ్రీరాముడే సదా నిన్ను గనిపెట్టుకొనియుండ నావంటివాఁడు తారకమంత్రోప దేశ మొనరింపవలెనా? నీవు ధన్యుఁడవు. శ్రీరామచంద్ర మూర్తియే నీకురక్ష. నీకు శుభమగుగాక'' అని యాశీర్వ దించి ఆశ్రమమున కేగెను. బ్రాహ్మణులందరు కబీరు భక్తికి ఆశ్చర్యపడిపోయిరి.

మ్లేచ్ఛుఁడగు కబీరుఁడు రామానందస్వామి ప్రీతికిఁ బాత్రుఁడగుటగని కాశీ బ్రాహ్మణు లతనిని ద్వేషింప మొద లిడిరి. కొందరు కపట బ్రాహ్మణులు కబీరు నవమానింపఁ దలఁచి కాశీలోని సకల బ్రాహ్మణ సంఘమును విందున కాహ్వానించినట్లు కబీరు పేరి విజ్ఞాపనమును ప్రకటించిరి. ఆ విజ్ఞాపనము ననుసరించి బ్రాహ్మణ సంఘమంతయు కబీరు కడకు విచ్చేసెను. కబీరు వారినిఁ జూచి ఆనందముతో శ్రీరాముఁడే అన్ని రూపముల ధరించి వచ్చెనని నృత్యము సేయఁగొడఁగెను. లక్షలకొలఁది బ్రాహ్మణుల నొక కబీరు యెటుల నారాధింపఁగలఁడు. అతఁడు రామా! భూసురులు వచ్చేసిరి. నీవే దిక్కని రామసంకీర్తన గావించుచుండ శ్రీరా ముడు ఒకొక్కక బ్రాహ్మణునికి ఒకొక్కక కబీరువలెఁ గాన్పించి అందర నాదరించి పంపివేసెను. ఆ విజ్ఞాపనమును సృష్టించిన కపట బ్రాహ్మణులు సిగ్గుపడి కబీరు పాదములపై బడి తమింపఁ గోరిరి.

ఒకానొక దినమున మహాభక్తవరేణ్యులగు జ్ఞానదేవ నామదేవులు తమ శిష్యబృందముతో కబీరును చూడవచ్చిరి.

కబీరు వారల సత్కరించి భోజనసౌకర్యములఁ జేయవలెనని భార్యతో చెప్పెను. అపు డామె యింటిలో బియ్యము లేవని విచారపడుచు బజారునకేగి తెచ్చెదనని చెప్పిపోయెను. రాత్రి చాలప్రొద్దు పోయినందున దుకాణము లన్నియు మూయఁబడియుండెను. ఒకఁడు మాత్రము మూయుటకుఁ బ్రయత్నించుచుండ కబీరు భార్యపోయి కావలసిన పదార్థము నిమ్మని యడిగెను. ఆ వర్తకుఁడు ఆమె యందమును చూచి మోహితుఁడై పదార్థమునకు మూల్యమువలదనియు, అందుకు బదులు తనవాంఛను నెరవేర్పవలెననియు పలికెను. అపు డామె ''ఈ దుర్మార్గుఁడు అతని కోరిక్ నెరవేర్పకున్న పదార్థముల నియ్యఁడు. ఈ దుకాణము తప్ప వేరు దుకాణము లేదు, పదార్థమును గొనిపోకున్న భాగవతుల సత్కరింప వీలుపడదు. అందువలన మహాపాపము సంభవించును. అన్నిటికి ఆరామఁడేకలఁడు'' అని వర్తకుని చూచి ముందు పదార్థముల నిచ్చివంపుము. ఆనల వచ్చి నీ కోరిక్ నెరవేర్తునని మాటయిచ్చి వస్తువులఁ గొనిపోయి వంటలఁ జేయించి భక్తులందర సంతృప్తిపరచి విశ్రాంతి గైకొనుమనెను.

ఆవల కబీరు భార్య భర్తతో వర్తకుని కొసఁగిన మాటను జెల్లింప ననుజ్ఞ యిమ్మనెను. అందుకు కబీరు ''సరి పొమ్ము. ఆ రామఁడే నీకు దిక్కు'' అనెను. ఆమె భర్త యనుజ్ఞ పొంది వర్తకునికడకు వెళ్ళెను. అతఁ డామెను చూచినదే గడగడ వడంకుచుఁ బాదములపై వ్రాలి క్షమింప ప్రార్థించెను.

కాశీనగరమునం దొక బ్రాహ్మణునకు ఒక కుమారుడుండెను. అతఁడు కబీరు శిష్యుఁడై కడకు భక్తిలో కబీరునే

మించఁగలిగెను. కబీరు అతనికి పద్మనాభుఁడను పేరొసంగి యుండెను. ఒకనాఁడు పద్మనాభుఁడు గంగానదికి స్నానమున కేగి యుండెను. అతఁడు స్నానము ముగించునప్పటికి కొందరు దీర్ఘకుష్ఠురోగియగు వర్తకుని గంగలో వదలుటకుఁ దీసికొని వచ్చిరి. పద్మనాభుఁడు వారిని జూచి ''ఎందుల కీని గంగలో వదలుచున్నారు. వలదు. వలదు.'' అని నివారింపబోగా వారు స్వామీ! ఈ కుష్ఠురోగమునలన బాధపడలేక ఇతఁడే గంగలో వదలమని తొందరపెట్టుటచే మేమీ కార్యమునకుఁ బూనితిమనిరి. అపుడు పద్మనాభుఁడు ముమ్మారు తారకమంత్రము నుచ్చరించి నవర్తకునిఁ దనకరమున స్పృశించెను. ఆతక్షణమే వర్తకుని కుష్ఠురోగము మాయమై పోయెను. అతని దేహము బంగారు ఛాయతోఁ బ్రకాశింపఁదొడఁగెను. ఆసంగతి విన్న కబీరు ''పద్మనాభ! ఆవర్తకుని కుష్ఠురోగమును నివారించుటకు మూఁడు సార్లు తారకమంత్రము నుచ్చరింపవలెనా?'' అని ప్రశ్నింప పద్మనాభుఁడు గురువర్యా! ఆవర్తకుఁడు మిమ్మా శ్రయించి జ్ఞానోపదేశమును బొందని పాపమును బోగొట్టుట కొకసారియు, కుష్ఠురోగమును బోగొట్టుట కొకసారియు, అతని భార్యా పుత్రాదులకు మోక్షప్రాప్తిఁ గలిగించుట కొకసారియు, తారకమంత్రము నుచ్చరించితిని నెను. అందుకు కబీరాతని భక్తికిమెచ్చి ప్రశంసించెను.

ఆవల ఒకనాఁడు ఉన్నటులుండి పదివేల భాగవతులు కాశీకివచ్చి సదావర్తి యిచ్చువారులేక చింతించుచుండిరి. అపుడు దుర్మార్గులు కబీరుదాసు సదావర్తి యిచ్చునని వారి కాతని యిల్లు చూపిరి. అందరి భాగవత లొకసారి వచ్చి నందులకు అపరిమితముగ సంతోషించుచు, వారలకు సదా

వర్తి యిచ్చుటకు యేమియు లేనందున ధనవంతుడగు వర్తకు నాశ్రయించి పదివేల భక్తులకు సదావర్తి యిచ్చుటకు సహాయపడగోరెను. అందు కా దుర్మార్గుడు కబీరును చూచి అతని భార్యను తనయింటికిఁ బంపినచో పదివేలకు కాదు యిరువదివేల భక్తులకు సదావర్తి యిత్తునని నెను. అత డందులకు సమ్మతించి పదివేల భాగవతులకు కావలసిన సదావర్తి నిచ్చి పంపెను. ఆవల భార్యను పిలిచి ఆ రాత్రి వర్తకుని యింటికి వెళ్ళి సంతోషపరచి రాఁగోరెను. ఆమె భర్త ఆజ్ఞను మీరరాదని వర్తకుని యింటికేగెను. ఆమె అతనికడ కేగులోపల శ్రీరామమూర్తి కొత్త్వాలు వేషమున వర్తకుని జూచి కబీరు భార్య మహాపతివ్రత ఆమెపై చేయివేసిన నీవు బూడిదయగుదువని హెచ్చరించిపోయి యుండెను. ఆ వర్తకుడు కబీరు భార్యను చూడఁగనే యామెకు నమస్కరించి క్షమాపణ గోరెను. ఆ వర్తకుఁడు తర్వాత కబీరునకు శిష్యుఁడై జ్ఞానోపదేశమును పొంది విరాగియై పోయెను. ఈ విధముగా కబీరు అనేకులకు జ్ఞానోపదేశ మొసగి భార్యా పుత్రులతో శ్రీరాముని లో యైక్యమైపోయెను.

26. భక్తతులసీదాసు

భగవంతుఁడు సామాన్య కుటుంబములలోను, కడు దారిద్ర్యయుతులందును, ఒక్కొకపరి మహారాజవంశములలోను తన యంశమున లోకము నుద్ధరింప భక్తులను జన్మింప జేయుచుండును.

పూర్వము ఉత్తరహిందూదేశమున బందామండలమునకు జేరిన రాజపురమను గ్రామమునం దొక బ్రాహ్మణ కుటుంబముండెను. ఆ యింటి యజమాని ఆత్మారాముఁడు. అతఁడు హుల్సీబాయి అను నామెను వివాహమాడియుండెను ఆదంపతులకు సంతానము లేక విచారపడుచు సదా సంతాన ప్రాప్తికై శ్రీరామచంద్రుని ధ్యానించుచుండిరి. అంత ఆత్మారాముని కృప గలుగుటచేఁ గాబోలు ఆత్మారాముని భార్య గర్భవతియై పదవమాసమున మగశిశువును బ్రసవించెను.

ఆ శిశువు అందరివలె జన్మించినదే యేడ్చుటకు బదులు "రామరామ" యని రాముని స్మరించినంమున తలిదండ్రులాతనికి 'రామబోలా' అని నామకరణ మొనరించిరి. పుట్టిన దినమే యీ బాలుఁడు నాలుగైదేండ్ల బాలునివలెఁ గనఁబడుటయే కాక పుట్టినపుడే ముప్పదిరెండు దంతములఁ గలిగి యుండెను. అందువలన లోకవిరుద్ధముగ జన్మించిన యీ బాలునిఁ చూచిపోవ జనులు గుంపులు గుంపులుగవచ్చి పోవుచుండిరి. అట్టి వింతలక్షణములతో జన్మించిన వానివలన కుటుంబమున కేవిపత్తు రానున్నదో యని తండ్రి చింతింపఁ

దొడఁగెను. కొందరు పెద్దలు అవలక్షణములతో జన్మించిన బాలుఁడు బ్రదుకుట కష్టమనియు, బ్రదికిన గుటుంబమునకే హాని తప్పదనియుఁ జెప్పిరి.

ఆ పెద్దల వాక్కుల ప్రభావమో యన్నట్లు నాలవదిన మున హుల్సీబాయికి తీవ్రజ్వరము వచ్చెను. ఆమె బ్రదుకదని తీర్మానించుకొని తన యనంతరము కుమారు నాదరించువా రుండరేయని దాసి ''మునియాను'' పిలిచి తన యాభరణ ముల నిచ్చి కుమారుని హరిపురమునకుఁ దీసికొనివెళ్ళి కన్న పుత్రునివలెఁ బెంచి కాపాడుమనెను. ఆమె సమ్మతించి బాలుని హరిపూరులో నుండిన దన యత్తయగు 'చునియా' కొనఁగి జాగ్రత్తగఁ బెంచవలెనని చెప్పెను. ఆవల హుల్సీబాయి పుత్రుని చింతపోయినందునసంతసించిమరునాఁడు మరణించెను.

హరిపురమున చునియా రామబోలాను అయిదు సంవ త్సరముల యయిదుమాసములు మాత్రము పెంచి సర్పము కఱచినందున మరణించెను. అపుడు రామబోలా దిక్కులేని బాలుఁడాయెను. తినుటకు తిండి కట్టుటకు గుడ్డ, త్రాగనీరు, నిలుచుటకు నీడలేక బజారులలోఁ దిరుగాడుచుండెను. ఆ సంగతి తండ్రి ఆత్మారాముసకుఁ దెలిపిరి కాని అతఁడు తల్లినే కాక పెంచినవారిని తనపొట్ట నిడుకొన్నవానిని తెచ్చిన తన గతి యేమగునో యని భయపడి ఆ ప్రక్క తిరిగి చూడ కుండెను.

రామబోలాను దిక్కులేని బాలుఁడని యాదరింప కున్నను కొందరు అతినీచునిగ చూచి గేలిచేయసాగిరి. ఆఁకలికైన నోర్వఁగలిగెను కాని యాబాలుఁడు అవమానము సకు సహింపలేక ఆ గ్రామమును వదలి యితరగ్రామములలో

దిరుగుచుండి 'నరహరిదాసు' అను భక్తుఁడు చూచి తన యాశ్రమమునఁ జేర్చి సాకుచుండెను. పరమేశ్వరుఁడు నర హరిదాసుకు కలలో సాక్షాత్కరించి రామబోలుని పెంచి రామనామ మర్మము నెరింగింపుమని యానతిచ్చెను.

నరహరిదాసు రామబోలాను అయోధ్యకుఁ బిలుచు కొనిపోయి ఉపనయన మొనరించి విద్యాబోధ గావించుచుం డెను. అచ్చటినుండి గురుశిష్యు లిద్దరును సరయూనది గట్టున నుండు సుకూరుక్షేటా అను క్షేత్రమును జేరిరి. అచ్చట అయిదు సంవత్సరములు గడిపిరి. ఆ కాలమున గురుశిష్యుల మనస్సు లేకమయ్యెను. రామబోలా హృదయము భక్తబీజ మును నాటుటకుఁ దగిన భూమియని గురువు గ్రహించెను. అపుడే ఆ బాలునకు జ్ఞానోపదేశ మొనరించెను. రామబోలుని ధారణశక్తిని దెలిసికొని 'సేససనాతనుఁడు' అను మరియొక సాధుపుంగవుఁడు వచ్చి నరహరిదాసుతో రామబోలాను తనవెంటఁ బంపినచో బండితు నొనరించెదనని చెప్పెను. అందు కతఁడు శిష్యుఁడు విద్యావంతుఁడగుటయే మేలని రామబోలాను అతనివెంటఁ బంపెను.

సేససనాతనుఁడు రామబోలాను పదునై దేండ్లు తనకడ నిడుకొని వేదవేదాంగ పురాణేతిహాసములను నేర్పి మహా పండితు నొనరించెను. అప్పటికి రామబోలా యిరువది యెనిమి దేండ్లు నిండినవాఁడయ్యెను. అపు డాతఁడు తన జన్మస్థాన మగు రాజపురమున కేగవలెనని తలఁచి గురువు సెలవుపొంది పుట్టిన గ్రామమును చేరెను. జన్మస్థలమను అభిమానముతో పోయెను కాని యట తలిదండ్రులతోపాటు తమ గృహము కూడ శిథిలమైయుండెను. అతని బంధువులు సహితము మర

ణించి యుండిరి. అతని పరిస్థితులఁగని గ్రామప్రజ లొక కుటీరమును నిర్మించి యిచ్చిరి. అం దతఁడు సదా రాముని కథలను జదువుచుఁ గాలము పుచ్చుచుండెను.

రాజపురమునకు యమునానది దగ్గర. ఆ నదికి ఆవలి గట్టున తర్వాత అను గ్రామమం దొక బ్రాహ్మణుడు నివసించు చుండెను. అతనికి 'రత్నావళి' అను పుత్రిక యుండెను. ఆమె యుక్తవయస్సు వచ్చినదై యుండుటచే తండ్రి ఆమెను రామబోలా కిచ్చి పెండ్లి యొనరించెను. రత్నావళీ రామ బోలా లిద్దరును అన్యోన్యప్రేమగలవారై సుఖముగ సంసా రము చేయుచుండిరి. ఆదంపతుల కొక పుత్రుఁడు జన్మిం చెను కాని వాఁడు చిన్నతనమందె మరణించెను. అంత నొకనాడు భర్త యింట లేనపుడు ఆమె తమ్ముఁడు వచ్చి యుండెను. ఆమె తమ్మునివెంట తల్లిగారియింటి కేగెను. రామబోలా యింటికి వచ్చి భార్య పుట్టినింటి కేగెనని విని యామె వియోగమును సహింపలేక తానుగూడ సత్వరముగ ప్రయాణమై అత్తగారియిల్లు చేరెను. అపుడు రత్నావళి "ప్రియా! అంతలోపలనె రావలెనా, నేను త్వరలో రానెంచి యుంటిని. కాంతావ్యామోహము మిమ్మెంత చేసెను. ఈ వ్యామోహము శ్రీరామ పదకమలములపై నెలకొల్పిన జన్మము తరింపదా" అనెను.

రత్నావళి నోట ఆవాక్యములు వెడలినతోడనే రామ బోలా హృదయమున మార్పు కలిగెను. అతడు యింట నడు గిడకనే గిరుక్కున తిరిగిపోవుచుండెను. అపుడు రత్నావళియు ఆమె తల్లియుఁ బరుగిడి రామబోలాను యింటికి రమ్మని ప్రార్థించిరి. అతఁడు పలుకకుండ ప్రయాణము సాగించు

చుండెను. అంత వారు రామబోలా కనఁబడువఱకుఁ జూచి నిరాశతో యింటికివచ్చిరి. భర్తృవియోగమును భరింపలేక రత్నావళి క్రుంగి కృశించి రెండేండ్లలో పరమపదించెను. అచ్చటినుండి రామబోలా దినమొక యూరువంతున నడిచి పోవుచు కొన్నిదినములకుఁ ప్రయాగను చేరెను.

రామబోలా ప్రయాగనుచేరి సన్న్యాసాశ్రమదీక్షను స్వీకరించెను. అప్పటినుండి రామబోలా నామమును త్యజించి 'తులసీదాసు' అను నామము నిశ్చయించెను అచ్చటినుండి అయోధ్యకుంజని అచ్చట నాలుగు సప్తాహములు మాత్రమే గడిపి తదుపరి కాలినడకనే పదునైదుదినములకు పూరీజగన్నాథమును జేరి ఆనల రామేశ్వరము, ద్వారక మొదలగు క్షేత్రములన్నిటిని దర్శించి హిమవంతమున బదరీనారాయణమును దర్శించి, మానససరోవరము చిత్రకూటములఁ బీఁదుగా మామగారియంటిని వదలిన దాదిగా పదునాలుగేండ్ల పదినెలలు పదునైదవదినమునకు కాశీక్షేత్రమును జేరెను.

వారణాసిలో తులసీదాసు నాలుగుస్థలములలో తన జీవితమును గడిపెను. అతఁడు అసీఘాటులోను, ప్రహ్లాదఘాటులోను దేవాలయముల నిర్మించెను. ఆస్థలములలో తులసీదాసు నిత్యము రామాయణమునే పారాయణమును జేయుచుండెను. అతఁడు తన యాశ్రమ సమీపమందుండు ఒక వృక్షమూలమున అనుదినము మూత్రవిసర్జనమొనరించుచుండెను. ఒకనాడతఁడుమూత్రమునకుబమలు సిళ్ళనుపోయుటకుపోగా పండ్రెండువత్సరములు మూత్రమునలను బెరిగిపెద్దదైన చెట్లనుండి ఒకబ్రహ్మరాక్షసు ప్రత్యక్షమై "రాము

భక్త శిరోమణీ! నేనెన్ని సంవత్సరముల నుండియో యిటబడి యుంటిని. ఈనదీజలమునుగానితదితరజలమునుగాని త్రాకుటకు నాకధికారము లేక మలమలమాడిపోవుచుండ, నీవు పండ్రెండు సంవత్సరములు మూత్రముచేఁబెంచి పెద్దచేసితివి. నాతాప మార్పి పుణ్యము కట్టుకొంటివి. నీపై నాకు ప్రేమ జనించినది. నీకు కావలసిన వరమును ప్రసాదింపఁగలను. కోరుకొను'' మనెను.

అపుడు తులసీదాసు అకటా! నేను రామసాక్షాత్కారమును గోరుచుండ ఈబ్రహ్మరాక్షసి సాక్షాత్కరింపనేల. నారామభక్తిలో లోపముండెను కాబోలు. నాకీ బ్రహ్మరక్కసితో గావలసిన దేమియున్నది. అయిన కానిమ్మని బ్రహ్మరాక్షసినిచూచి ''నీకు నావలన మహోపకారముకలిగి నందులకు చాల సంతసించుచున్నాను. నాకీ ప్రాపంచిక విషయములం దాసక్తి బొత్తిగ లేదు. అట్టివాఁడనగు నేను కోరదగినదియు, నీవు యీయఁగలదియు నేమిండును. నాకు కావలసిన దానిని నీవు ప్రసాదింపగలవను నాశ నాకులేకున్నది. నేను సదా కోరునది శ్రీరామసాక్షాత్కారము. ఆ భాగ్యమునకై తపించుచుంటిని. నాయందు కరుణ కలదేని నాకా భాగ్యమును ప్రసాదింపు''మని యడిగెను.

అందులకా బ్రహ్మరాక్షసి తనకా శక్తియున్న యీ విధమున బడియుండఁగలనా? అంతటి శక్తిలేదు. కాని రామసాక్షాత్కారమునకు మార్గమును మాత్రము చూపఁగలను. నీవు ప్రతిదినము రామాయణమును పరించునపుడు భక్తులెందఱోవచ్చి యుందురుకదా, ఆభక్తులలో నొకరు మాత్రము అందఱుకంటె ముందువచ్చి అందఱయిన తర్వాత

పోవుచుండును. అతఁడు చూచుటకుఁ గుష్ఠురోగివలెఁ గాన్పించును. జీర్ణవస్త్రముల ధరించియుండును, అతఁడు రామభక్తుడగు అంజనేయుఁడు, ఆతని నాశ్రయించినచో శ్రీరామునిఁ జూపఁగలడని చెప్పెను.

ఆమహానుభావుఁడు తులసీదాసు రామాయణమును ముందిడుకొని కూర్చుండి చూచుచుండ కుష్ఠురోగివచ్చి కూర్చుండెను. ఆవల ఒకరొకరే అనేకులువచ్చిరి. రామాయణ కాలక్షేపమును ప్రారంభించి కొంతసేపటికి ముగించెను. అందఱును వెళ్ళుచుండిరి కడపటకుష్ఠురోగి లేచుచుండ తులసీదాసాతని పాదములపైఁ బ్రాలి రామునిజూపకున్న విడువనని ప్రార్థించెను. అపు డాంజనేయుఁడు కరుణించి రాముఁడు చిత్రకూటమున నున్నాఁడు, అచటికి పొమ్ము అని చెప్పఁగా తులసీదాసు సంతోషమున వెంటనే చిత్రకూటమునకు బయలుదేరెను.

అతఁడు చిత్రకూటమున రామాయణమును పారాయణము చేయుచుండఁగా ఒకనాడుయిద్దరుసోదరులు అంబులను చేతఁబట్టి ఒకజింకను తరుముచుఁబోయిరి. వారుపోయిన తర్వాత వారు రామలక్ష్మణులేయని గ్రహించి తులసీదాసు పరితపించెను. అంత మఱియొకనాఁడుతులసీదాసు భక్తులకుఁ బంచిపెట్టుటకు చందనము నూరుచుండెను. అపుడొక యువకుఁడువచ్చి ''బాబా! కొంచెము చందనమిమ్ము''ని యడిగెను. తులసీదాసు తలవంచుకొనియే అతనిముఖమువంకఁ జూడకనే చందనమునిచ్చి పంపెను. ఆవల ఆ యువకుఁడే రాముఁడని తెలిసికొని మాటాడకపోతినే యని విచారపడెను. ఆవల మూఁడనసారి ఒక రామచిలుక రూపమునవచ్చి రాముఁడు తులశీదాసు యిచ్చిన చందనమును రాముఁడు తిలకము దిద్దు

కొనెనని పాడుచుండ తులసీదాసు పైకిచూచెను. రాముఁడచట కనఁబడలేదు అయ్యో రాముఁడు దర్శనమీయక పోయెనేయని దుఃఖించుచు పరవశుడై పడియుండెను అపుడు హనుమఁతొఁడువచ్చి మూర్ఛను తొలగించి పోయెను.

ఒకసారి మహాభక్తుఁడగు సూరిదాసు తులసీదాసు కడకువచ్చెను. అతఁడు రచించిన 'సూరసాగర్' అనుగ్రంథమునుండి కొన్నిపద్యముల వినిపించెను. తులసీదాసువినిశాల ఆనందించెను. ఆవల నాభదాసుతులసీదాసును జూడవలెనని వచ్చెను కాని దర్శనము కలుగకపోయెను. ఆవల అతఁడు సంతర్పణచేయుచుండగా తులసీదాసేవెళ్ళి క్షీరములుగ్రోలుచుండ నాభదాసుచూచి అతని వినయసంపదనుగని నుతించెను. ఆవల తులసీదాసుకు మీరాబాయితో పరిచయమాయెను. ఆమె మహాభక్తురాలు. ఆమె తులసీదాసును గురువుగ భావించుచుండెను.

తులసీదాసు రామాయణమును రచింపఁగోరిసంస్కృతమున శ్లోకములు వ్రాయుచుండెను. అపుడొకనాఁడు పరమేశ్వరుఁడు స్వప్నమున దర్శనమిచ్చి "తులసీదాసా! నీవు రామచరితమును సంస్కృతమున వ్రాయకుము. అయోధ్యకేగి వాడుకభాషలో రచింపుము. ఆగ్రంథము వేదమువలె ప్రసిద్ధికెక్కునని చెప్పెను. అపుడు తులసీదాసు అయోధ్యకేగి శ్రీరామనవమిదినమున "రామచరితమానసము"అనుగ్రంథమును ప్రారంభించెను. ఆగ్రంథరచనను ముగించుటకు రెండుసంవత్సరములు రెండుమాసములు యిరువదియారుదినములు పట్టెనందురు. ఆగ్రంథమును పూర్తిచేసి కాశీకేగి విశ్వేశ్వరుని సన్నిధిలో పరించి గ్రంథము నచటనె వదలి

పోయెను. ఆమఱునాఁడు తులసీదాసువచ్చి చూడఁగా పుస్తకముపై ''సత్యం శివం సుందరం'' అని వ్రాయబడి క్రింద విశ్వనాథుని సంతకము కనంబడెను.

అప్పటినుండి తులసీదాసు రామాయణమున కెక్కుడు ప్రచారము కలుగఁజొచ్చెను. అదిచూచి కొందఱుపండితులు ఆపుస్తకము నెట్టులైన హరించి నాశనము చేయఁదలఁచిరి. ఒకనాఁడు ఆగ్రంథమును తులసీదాసునకుఁ దెలియకుండతీసి కొని రమ్మని యిద్దరి దొంగలను తులసీదాసు ఆశ్రమమునకు బంపిరి. ఆదొంగలు రాత్రివచ్చి చూచిరి. అతని యాశ్రమ ద్వారమునం దిరువురు మహాబలవంతులు విల్లును బాణము లను ధరించియుండఁజూచి భయపడిపోయిరి. ఉదయమున వారువచ్చి తులసీదాసు పాదములపైఁబడి రాత్రిజరిగినసంగతి వివరించిక్షమింప ప్రార్థించిరి అందుకు తులసీదాసు ''నాయనా మీరు ధన్యులు రామలక్ష్మణులనుదర్శింపఁగలిగితిరి. రాముని ధ్యానించుచుండు''డని పంపెను.

ఆరీతి తులసీదాసుకీర్తి సర్వత్రవ్యాపించెను. ఒకనాడు కాశీలో ఒకవర్తకుఁడు మరణించెను. అతనిభార్య సహగమ నము చేయఁదలఁచి ఒకసారి తులశీదాసును దర్శించి వత్తు ననిపోయి అతనికి నమస్కరించెను. ఆమెనుచూచి తులసీ దాసు ''దీర్ఘసుమంగళివగుదువుగాక'' అని దీవించెను. అందుకామె తనభర్త మరణించియున్నాఁడనగా అతఁడు వెంటనేయాశవముకడకేగి మంత్రజలమునుచల్లగా వర్తకుడు లేచి కూర్చుండెను. ఆసంగతిని కాశీపట్టణవాసులు ఆశ్చర్యపడిరి.

ఆ సంగతివిని ఢిల్లీనుండి జహంగీరు పాదుషా తులసీదాసును ఆహ్వానించెను. తులసీదాసు రాజను దర్శింపగా పాదుషాచూచి ''మహానుభావా! నీమహత్త్వను దెలుపుటకొక విచిత్రమును చూపు''మనెను. అందుకు తులసీదాసు తాను ఇంద్రజాలవిద్య నెఱుంగనినియు, శ్రీరాముని దప్ప తదితరి మేమియుదా నెఱుంగనినియు బదులుచెప్పెను. అపుడు జహంగీరు రాజాజ్ఞను గిక్కరించెనని ఆతనిని చెఱలోఁబెట్టించెను. అపుడు హనుమంతుఁడు వానరసైన్యముతో వచ్చి యల్లరిచేసెను. ఆయల్లరికిభయపడి పాదుషా తులసీదాసుకడకేగి ఆతోఁదరను మాన్పుమనెను. అపుడు తులసీదాసును సంకల్పించినంతనే వానరు లదృశ్యులైపోయిరి.

ఆరీతి తులసీదాసు వానరసేనను మాయమగునట్లు చేయుటఁగని పాదుషా అతని పాదములపైఁబడి క్షమాపణ గోరి యతనిని సేవించెను ఆరీతి అనేక మహిమలఁ జూపుచు, అనేకులకు రామతారకము నుపదేశించి మోక్షమార్గమును చూపుచు, పతితలోకము నుద్ధరించుచు తులసీదాసు అవసానకాలము సమీపించుటచే శ్రీరామునిలో నైక్యమైపోయెను. తులసీదాసు నూటయిరువదియేడు సంవత్సరములు శ్రీరామసేవాతాత్పరుఁడయి కాశీక్షేత్రమున దేహమునువదలెను. అతఁడు శ్రావణ బహుళ తృతీయ శనివారమున పరమపదించుటచే అచ్చటి జనులు నేటికిని యాదినమును పవిత్రదినముగా భావించుచుందురు.

27. భక్త పోతన

రాయలసీమలో కడపమండలమున ఒంటిమిట్టయను ఒక గ్రామముకలదు. దానినిఁ గొందరు ఏకశిలానగరమనియుఁ బిలుతురు. అయినను యీ గ్రామమునకు ఒంటిమిట్టయను నామమే స్థిరమై నేటికిని వాడుకలో నున్నది

ఆ గ్రామమున బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్ర జనంబులు శ్రీరామభక్తులై యందుండు శ్రీకోదండరామస్వామిని సేవించుచుండిరి. ఏకశిలానగరమున బ్రాహ్మణ అగ్రహారమునందలి బ్రాహ్మణులలో బమ్మెర యను గృహనామముతో నొప్పుచుండు నియోగి బ్రాహ్మణ కుటుంబమువారుండిరి. బమ్మెరవారు పూర్వము రాజులకడ మంత్రులై యుండిరి. అందువలన యీవంశమువారికి అమాత్యబిరుదు వాడుకలో నుండెను బమ్మెర వంశీకులు పేరుబోయిన రామభక్తులని పిలువబడుచుండిరి.

అట్టి బమ్మెర వంశమున లక్కమాంబా కేశనయను దంపతులుండిరి. ఈ దంపతులు పదునైదవ శతాబ్దికిఁ జేరిన వారు. ఈ దంపతులకు పోతన యను రామభక్తుడు జన్మించెను. పూర్వము రాజుల యాస్థానమున యమాత్య పదవులలోనుండి గొప్ప కీర్తి గౌరవముల సంపాదించినదే కాక భాగ్యవంతులనిపించుకొన్న బమ్మెరవంశము కేశనకాలము నాటికి దుర్భర దారిద్ర్య కుటుంబముగ వెలయుచుండెడిది.

కేశన తన పుత్రుఁడు పోతనకు తానే ప్రారంభవిద్యను నేర్పుచుండెను. పోతన యుదయమున తండ్రియొద్ద కొంతసేపు

విద్య నభ్యసించి యావల పశువులను దోలుకొని గ్రామము నకు చుట్టుప్రక్కలనుండు గుట్టలకేగి మేపుచు మరల సాయం కాలమునకు యిల్లు జేరుచుండెను. పోతన సుమారు పదు నైదు వర్షముల వయసు వచ్చునప్పటికి పశువులను మేపు టయే గాక సేద్యపు బనులఁగూడ నేర్వఁగలిగెను.

ఒకనాఁడు పోతన పశువుల మేపుచుండఁగా చిదానం దుఁడు అను యోగిపుంగవుఁడు దర్శనమాయెను. ఆ యోగి పుంగవునిఁ జూచి పోతన నమస్కరించి నిలుచుండెను. అపుడు చిదానందుఁడు పోతన మహాభక్తుఁడు కాఁగలఁడని తెలిసి కొని "నాయనా! అదిగో ఆ రామతీర్థమున స్నానమొనరించి రమ్ము" అనెను. పోతన వెంటనే రామతీర్థమునఁ గ్రుంకి పరి శుద్ధుఁడై యోగికడకువచ్చి కరముల జోడించి నిలుచుండెను. అపుడు చిదానందు డాతనికి 'రామతారకము' నుపదేశించి నాయనా! నివు మహాకవివి కాఁగలవు పొమ్మని వెళ్ళెను.

ఆ యోగిపుంగవుఁడు సెలవిచ్చినట్లు మరుదినమునుండి కవిగా మారిపోయెను. ఆప్పటినుండి గ్రంథరచనను సాగించు చుండెను. కేసన పోతనకు వివాహ మొనరించి కవిత్వముతో పాటు కృషినిఁగూడ సాగించుచుండఁ గోరెను. పోతన తండ్రి యాజ్ఞ ననుసరించి ఒకచేత గంటమును మరియొకచేత కాఁడినిబట్టి కవిత్వమును కృషిని సాగించుచు స్వతంత్ర జీవ నము చేయుచుండెను. ఆవల గొంతకాలమున కతనికి మల్లన యను పుత్రుఁడును, ఒక పుత్రికయు జన్మించిరి. మల్లనయు తండ్రినిఁ బోలి కవిత్వమునే గాక కృషినిగూడ బాగుగ నేర్చి తండ్రికిఁ దగిన పుత్రుఁ డనిపించుకొనెను.

ఒకానొక చంద్రగ్రహణ పుణ్యకాలమున పోతన ఓరుగల్లు (ఒంటిమిట్ట) సమీపమునఁ బ్రవహించు దక్షిణ గంగయని పిలువఁబడు పినాకినీ నదికి స్నానమునకేగి స్నానానంతరము చిదానందు డుపదేశించిన రామతారకమును నిష్ఠతో జపింపసాగెను. పోతన తారకమంత్రమును జపించుచు తన్ను తాను మరచియుండ శ్రీకోదండరామమూర్తి సాక్షాత్కరించి "నాయనా! వ్యాసభాగవతమును ఆంధ్రమున రచించి నా కంకిత మొనరింపుము నీవు తరించుటకిదియే మార్గమూ" అని యదృశ్యుఁడయ్యెను.

అప్పటినుండి పోతన వ్యాసభాగవతము నాంధ్రీకరింపసాగెను. ప్రతిదినము రామతీర్థమున స్నానముచేసి శ్రీరామచంద్రమూర్తిని పూజించి భాగవత రచనను సాగించి యావల పుత్రునితోఁగూడ పొలములోని కార్యములఁ జూచుకొనుచుండెను.

పోతన శ్రీరామచంద్రమూర్తి యాజ్ఞ ననుసరించి ఆంధ్రభాగవతమును రచించుచున్నాడను వార్త కర్ణాటరాజ్యమును పాలించు రాజుకుఁ దెలిసెను. అత్తఁ డాగ్రంథమునకుఁ గృతిభర్తకాఁగోరి తన సంకల్పమును పోతన కెరిఁగించెను. అందుకు పోతన తన భాగవతమును శ్రీకోదండరామమూర్తికి తప్ప నరుల కంకిత మీయఁబడదని చెప్పిపంపెను.

ఆ పలుకుల విన్న కర్ణాటక ప్రభువు కోపముతో ఆ మహాగ్రంథమునకు తానెటులైన కృతిభర్తయై తీరవలెనని, పోతనను భయపెట్టి భాగవతమును తన కంకిత మొనరించునట్లుఁ జేసెదనని కొంత సైన్యమును దీసికొని ఒంటిమిట్టకేగి

పోతన గృహమును ముట్టడింపగోరెను. రాజాజ్ఞ ననుసరించి సైనికులు పోతన మందిరమును ముట్టడించిరి.

ఆ సమయమున పోతనామాత్యుఁడు భాగవతము నందలి తృతీయ స్కంధమును రచించుచుండెను. కర్ణాటరాజ సైన్యము యింటిని ముట్టడించు వేళకు వరాహావతార ఘట్ట మును ప్రాయుచుండ శ్రీరాముఁడు వరాహావతార రూప మున వచ్చి యింటివాకిటఁ గాచియుండి రాజసైనికులను లోపలఁ ప్రవేశింపకుండ యడ్డుదగిలెను. ఆ సైనికులు దానిని సాధారణ పందిగా భావించి ఖడ్గములతో నెదిరించిరి. అపు డావరాహము తీవ్రకోపముతో సైనికులపైఁబడి దంతము లతోఁ జీల్పఁదొడఁగెను. ఆ పందినిఁ బరిమార్పజాలక సైని కులు రాజుకడకుఁ బరుగెత్తి యాసంగతి విన్నవించిరి.

అపుడు రాజు తానే స్వయముగ పోతన యింటికి సేనతో విచ్చేసెను. వరాహము తలవాకిట కడ్డముగ నిలిచి యుండెను. అపుడు రాజు కరవాలము ప్రిప్పుచు పందిని సమీపించెను. ఆవరాహ మావంతయు భీతిల్లక రాజుపై తురికి దంతములతో రాజపుంగవుని గాయపరిచెను. ఆ గాయముల నుండి రక్తము ప్రవహించుచుండ రాజు భయపడి ఆ వరా హము సాధారణపు పందికాదనియు, శ్రీరామమూర్తి తన భక్తుని రక్షించుటకై యాయూపమున వచ్చియుండునని చచ్చి పడియుండిన తన సైనికులజూచి చింతించుచుండ పోతన తన రచనను ముగించి బయటికి వచ్చెను. పోతనను జూచి వరా హము మాయమైపోయెను. కర్ణాటరాజు పోతన పాదములపై బడి తన తప్పును క్షమింపుమనియు, ప్రాణములఁ గోల్పోయిన తన సైనికుల బ్రతికింపుమనియుఁ బ్రార్థించెను. అందుకు

పోతన ''రాజా! నీవే శ్రీరామచంద్రుని మనసార ప్రార్థింపు'' మనెను. అపుడు రాజు శ్రీరామచంద్రమూర్తిని ధ్యానింప మరణించిన భటులు లేచిరి. రాజు తిరిగి తన రాజ్యమును జేరుకొనెను. ఔరా! పోతన భక్తిప్రభావమును వర్ణింప నెవరితరము. తన భక్తిచే భగవంతుని తన యింటి కావలి వాని నొనరించుకొనెను గదా.

ఆరీతి భాగవత రచనను సాగించుచు అష్టమస్కంధము నకు వచ్చెను. గజేంద్రమోక్ష భాగమును రచించుచు 'అల వైకుంఠపురంబులో' అను పద్యమును వ్రాయుచుఁ దనుపరి నేమియుఁ దోఁచనందున రచనను నిలిపి పుస్తకమును తన కొఁతుకు చేతికిచ్చి మరల వత్తునని పోయెను. అంతఁ గొంత సేపటికి శ్రీరామమూర్తి పోతన యాకృతితో వచ్చి పుస్తక మును గొని ''నామూలసౌధంబు దాపల'' అని వ్రాసి యా బిడ్డకు పుస్తకము నొసఁగి మరల వత్తునని పోయెను. అంత లోపల మరల వత్తునని పోయిన భక్తపోతనవచ్చి కూఁతును బిలచి ''అమ్మా! పుస్తకము నిటుదెమ్ము, వ్రాయవలసిన పదము స్ఫురించిన''దనెను. అందుకు ఆ బాలిక నాయనా! ఒక నిమిషము ముందు నాతో పుస్తకమును యిప్పించుకొని వ్రాసి యిచ్చితివే మరల అడుగుచున్నా వనెను. పోతన యేది చూతమని గ్రంథమును గైకొని తీసిచూడఁగా తనకు స్ఫురించిన పదము నెవరో వ్రాసియుండుటఁ జూచెను. అపుడు పోతన 'అమ్మా! ఇది రాముని పని. నీవు శ్రీరాముని జూడ గలిగితివి. నీజన్మము తరించెను లెమ్ము' అని తల నిమురుచు ముద్దిడుకొనెను. ఈ విధముగా ఒంటిమిట్ట కోదండరాముఁడు సదా తన భక్తుఁడగు పోతనను కనిపెట్టుకొనియుండెను.

పోతన భావమఱది శ్రీనాథుఁడు. అతఁడు సరస్వతీ యనుగ్రహమునకుఁ బాత్రుఁడై కవిసార్వభౌము డనిపించు కొని మహాగ్రంథముల రచించి భూపాలున కంకిత మొసంగి వారి మన్ననలకుఁ బాత్రుఁడై అనేక అగ్రహారములను, బిరుదులను, విశేష ధనమును సంపాదింపఁ గలిగెను. అతఁడు రాజుల సేవించుచు ఘూఁగుటయ్యలతో నూగుచుఁ బ్రొద్దు పుచ్చుచుండెను. బయటికి వెళ్ళినచోఁ బల్లకిలో దప్ప నడి చెడివాఁడు కాఁడు.

అతఁడు తన భావయగు పోతన శ్రీరామచంద్రుని ప్రేమకుఁ బాత్రుఁడును, మహాకవియు, సద్గ్రంథకర్తయయ్యు దారిద్ర్యము ననుభవించుచు కృషివలన కష్టజీవనము జేయు చున్నాఁడని వినెను. పోతన గ్రంథములను యేకర్ణాట నృపా లునకైన యంకిత మిచ్చునట్లు ప్రోత్సహించి, ధనవంతు నొన రింపవలెనని తలఁచి తన చెల్లెలిని జూచు నెపమున తన పరి వారముతోఁ బల్లకిలోఁ గూర్చుండి వచ్చుచుండెను.

ఆ సమయమునకుఁ పోతన మడిలోఁ దనకుమారుఁడు మల్లన మడకతో దున్నుచుండఁ గాంచుచుండెను. పల్లకిలోఁ గూర్చుండి వచ్చెడి శ్రీనాథుఁడు తన శక్తిని తన భావకుఁ జూపుటకై తన పల్లకిని మోయు బోయవారిలో ముందుండు వారిని పల్లకి కొమ్మను వదలి ప్రక్కకు తోలఁగుమనెను. బోయలు పల్లకిని వదలి ప్రక్కకుబోయినను పల్లకి మాత్రము యెప్పటివలె నడచుచుండెను. ఆచిత్రమును పోతన కొడుకు మల్లన చూచి తండ్రికిఁ జూపించెను. అపుడు పోతన మల్ల నతో నీవు మడకకుఁ గట్టిన యెద్దులలో నొకదానిని విప్పి చూడుమనెను. మల్లన మడక ఒంటియెద్దుతో మడక సాగుట

జూచెను. ఆవల శ్రీనాథుఁడు రెండవప్రక్క బోయలగూడ వదలుమని పల్లకి సాగిపోవునట్లు చేయగలిగెను. అదిచూచి పోతన మడకకు గట్టిన యెద్దును వదలుమన మల్లన యట్లొనరించెను. అపుడు యెద్దులు లేకనే మడక సాగిపోవుచుండెను అంతలో శ్రీనాథుడు సమీపమునకువచ్చి బావా! నేమమావేళయైనది యింటికి పోదము రమ్మన యందఱును పోతన గృహమున కేగిరి.

పోతన భార్య రాకరాక వచ్చినతనయన్నను బాగుగ సత్కరింవఁ గోరెను అన్న చెల్లిలి కీయఁదలచి తెచ్చిన యాభరణములను, పట్టుచీరలను యామె కొసఁగెను. అపుడామె తన భర్తను లోపలికిఁబిలిచి రహస్యముగ ''అన్న గారు రాకరాక వచ్చిరి. ఆతనిని అతని పరివారమునుసత్కరించుట స్వల్పవిషయము కాదు. ఇంట బియ్యపు గింజలేదు'' అనెను. అందుకు పోతన భార్యను భయపడకుమని హెచ్చరించి. శ్రీనాథుని కడకేగి బావా! నీపరివారముతో నదికేగి స్నానముచేసిరమ్ము, వంటసిద్ధమగుచున్నదనెను. శ్రీనాథుడు లోపల నవ్వుకొనుచు పరివారముతో స్నానమున కేగెను.

అంతట పోతన పెరటిలోనుండు చెట్టుక్రింద గూర్చుండి సరస్వతిని ప్రార్థించెను. ఆమె ప్రత్యక్షమై భయపడవలదనియు, ఇంటిలో నొక తెరనుగట్టింపుము. ఆవలి కార్యముల నేఁజూచుకొందునని చెప్పి యదృశ్యమాయెను. పోతన యింటిలో దెరను సవరించి శ్రీనాథుని కొరకు గనిపెట్టుకొని యుండెను. అంతలో శ్రీనాథుఁడు సపరివారముగ స్నానమాచరించి వచ్చెను. పోతన వారిని పంక్తులఁదీర్చి కూర్చుండుమనివిస్తళ్ళ వేయుచుండ, మల్లన మంచినీళ్ళ నిడుచుండెను.

పోతన భార్య పలువిధములగు భక్ష్యములతోఁగూడ శాల్యా న్నమును వడ్డింప సందఱును తృప్తిగ భుజించి లేచిరి. అపుడు శ్రీనాథుఁడు ఆవంట నరులుచేసినది కాదనియు, అది దైవ కల్పితము గాక వేఱుకాదనియుఁ దెలిసికొని పోతన భక్తికి యబ్బురపడెను.

భోజనానంతరము శ్రీనాథుఁడు పోతనకవిత్వమును తప్పు పట్టదలచి బావా! నీవుభాగవతమున ''శిరికిం జెప్పుడు'' అనుపద్యమును వ్రాసితివికదా! భగవంతుఁడు గజేంద్రుని రక్షించుటకు యేయాయుధమును పరివారముగొనిపోక వెళ్ళె నని వ్రాసితివికదా! యేదియులేక యెట్లు రక్షించునను కొంటివి యనెను. పోతన యీరీతి వ్రాయించినవాఁడు రామ చంద్రుఁడని యూరకుండెను

ఆవల గొంతసేపటికి శ్రీనాథుడు పరివారముతో సరసములాడుచుండు సమయమును గనిపెట్టి అతనికుమారుని గదిలోదాఁచి నూతిలో దబాలున నొకరాతిని బడవైచి పరుగిడుచువచ్చి ''బావా! నీకుమారుఁడు ప్రమాదమున నూతిలోబడె''ననెను. ఆమాట విని వినకముందె శ్రీనాథుడు ''అయ్యో! కుమారా! బావిలోఁబడితివా?'' యవి నూతికడ కేగి వాపోవుచుండెను. అపుడు పోతనవెళ్ళి ''బావా! కొడుకు నూతిలోఁబడి మునిగియుండ వానిని దీయుటకు వ్రాడు, నిచ్చెన, దిగుటకు మనుష్యులను బిలుచుకొనిరాక పరుగిడి వేడుకఁజూడ వచ్చితివా? రమ్ము నీపుత్రునియందు నీకుండెడి యాతురత నిన్నెట్లు యేపరికరముల దీసికొని పోకుండఁజేసెనో అట్టి యాతురతయే గజేంద్రుని రక్షింపఁబోవు భగవంతుని యేపరికరముల తీసికొని పోకుండ జేసినద''ని చెప్పగా శ్రీనా

ధుఁడు ''బావా! ఱమింపుము. నీకవిత్వమును దప్పు పట్టుటకు బ్రయత్నించినందులకు నాకు మంచిపారమును నేర్పితివి'' అనెను.

ఆవల రాత్రిభోజనానంతరము శ్రీనాథుఁడు పోతనను గూర్చుండఁబెట్టుకొని బావా! నీకు తెలియని దీప్రపంచమున లేదు. కవిత్వమునను గ్రంథరచన సాగించుటలోను నీకునీవే సాటి. వ్రాసిన గ్రంథములలో దేనినైన యొక భూపాలున కంకిత మొసంగిన నీవుకోరినంత ధనమిత్తును. ఈతీరున తగిన యిల్లు, తగినభోజనములేక భార్యాబిడ్డలతోఁ గష్టపడనేల? నీవిపుడు వ్రాయు భాగవతమును యేనరపాలునకైనఁ గృతి యిచ్చినచో లక్షలకొలఁది ధనమును నీయింటఁ గుమ్మరింతురు. నీవు సమ్మతించినచోఁ దగినయేర్పాటఁ గావింతునని ప్రోత్సహించెను. అందుకు పోతన తాను రచించినగ్రంథములకుఁ దాను అధికారికాదనియు, అవియన్నియు భగవంతునివేయనియు, తన గ్రంథములను రాజులకమ్మి వచ్చినధనముతో పాయిసాన్నముల భుజించుటకంటె, వానిని భగవంతునకు సమర్పించి అతఁడొసఁగిన మాకులలుములఁ దినిజీవించుట మేలని పలికెను. ఇఁకఁ బ్రమోజనములేదని శ్రీనాథుఁడు తన పరివారముతో వేకువన బయలుదేరి వెడలెను.

ఆరీతి త్రికరణశుద్ధిగా సర్వకాల సర్వావస్థలయందు శ్రీరామచంద్రమూర్తిని ధ్యానించుచు కడకు శ్రీరామచంద్రుని పాదపద్మములఁ జేరఁగలిగినభక్తపోతన చారిత్రమును చదివి మనముగూడ భక్తిమార్గము ననుసరించుట మంచిది.

---

28. తరికుండ వేంకమాంబ



సర్వసంపదల కునికిపట్టగు ఆంధ్రదేశమున సకలజనులు సంతోషముగ కాలమును బుచ్చుచుండిరి. కాని కాలవశమున జనులలో దైవభక్తి తగ్గుచుండెను. అపుడు భగవంతుఁడాజనులకు నీతినేర్పుటకోయన యాంధ్రదేశమున గొప్పకఅవును బ్రవేశపెట్టెను.

ఆంధ్రదేశమునందు రాయదుర్గము అను గ్రామము కలదు. ఆయూరి జనులందఱు కడు బీదలై యుండిరి. దానికిఁ దోడు యున్నటులుండి కాటకము సంభవించెను. వర్షము రానందున భూములుపండు నాసయు లేకపోయెను. అందువలనఁ గూలి నాలి జేసి జీవించువారికి నైతులుపనులుఁజూపింప లేకపోయిరి. పశువులకు గడ్డి లభింపకపోయెను.

అందువలన గ్రామవాసులందఱును యేకమై మంచి గ్రామమునకు వలసబోఁ దీర్మానించుకొనిరి. ఒక శుభదినమును నిర్ణయించుకొని అన్నిజాతులవారును తమతమ వస్తువాహన పశుగణములతోఁ బ్రయాణమై కాలినడకతో దినమొక గ్రామమును దాఁటిపోవుచుండిరి. ఆలాగుప్రయాణము సాగించుచుండ యెండవేఁడిమికిఁ దాళలేక అందఱును అలసియొక బాడుపడిన గ్రామమునఁ బ్రయాణము నాపినవారైరి ఆగ్రామము పాడుపడినను యందనేక వృక్షము లుండుటచే వారందుఁ గొన్నిదినములుండ నిశ్చయించుకొనిరి. అచ్చటనే వారు చిన్నచిన్న గుడిసెల నిర్మించుకొనిమెల్లఁగఁగాలమును బుచ్చుచుండిరి.

ఆ వలసవచ్చిన కుటుంబములో ఒక బ్రాహ్మణకుటుంబముండెను. వారు నందవరీకనియోగి బ్రాహ్మణ తెగకుఁ జేరినవారు. వారు ఋగ్వేదులును వసిష్ఠగోత్ర సంజాతులును నై యుండిరి. ఆ బ్రాహ్మణ దంపతుల వలసవచ్చిన వారంద ఱును గౌరవించెడివారు.

ఆ గ్రామమున శ్రీలక్ష్మినరసింహస్వామి యాలయ ముండెను. ఆ గ్రామము పాడువడియుండుటచే నావిగ్రహ మును బూజించువారు లేకుండిరి. నివాసము లేర్పరచుకొన్న వారిలో ఆబ్రాహ్మణ యిల్లాలు మాత్రమా గుడికేగి ప్రతి దినము దేవుని దర్శించి యాఘోరమగు కఱవుబాధనుండి తమ్ము గాపాడుమని ప్రార్థించి వచ్చుచుండెను.

ఆరీతి యామె స్వామిని సేవించుచు ప్రతిదినము వేకు వనలేచి మజ్జిగచిలుకుచు శ్రీలక్ష్మినరసింహస్వామి పాటలఁ బాడుచుఁ జిలుకుచుండెను. ఆమె యొకనాఁడు కుండలో పెరుగుపోసి తరికంబము యెడుటనిడి కవ్వమును, సంధించి స్వామిని స్తోత్రముజేయుచు పాటలఁబాడుచుఁ జిలుకుచుండ కుండలో నేదియో కవ్వమునకుఁ దగులుకొని గలగలమను శబ్దము వినఁబడెను. అందేమియో పడినదని యామె కరము నిడిచూచెను. అందేమియు లేకుండెను. ఆమె మఱలఁ జిలుకుటకుఁ బ్రారంభింపఁగనె మఱలఁ బాయి మజ్జిగకవ్వమునకుఁ దగులుకొను చప్పుడు వినవచ్చెను. అపు డామె యాశ్చర్య ముతోఁజూచెనుగాని యేమియుఁ జేతికిఁజిక్కలేదు. ఆమె మూఁడవసారి చిలుకుటకుఁ బ్రారంభింపఁగనె మఱల గలగల మను చప్పుడు వినంబడెను.

ఆమె వెంటనే భర్తకడకేగి మజ్జిగ చిలుకుచుండ కుండలో గలగల శబ్దము వచ్చుచుండుటయు జేతినిబెట్టి వెతకిన యేదియు చిక్కులేదనియుఁ జెప్పెను. అపు డాబ్రాహ్మణుఁడు లేచివచ్చి కుండలోఁ గరమునిడగనే యొకశిల చేతికిఁ జిక్కెను. అదేమియో చూతమని పరీక్షింపఁగ శ్రీనరసింహస్వామి విగ్రహమైయుండెను. ఆవిగ్రహమును కరముసందిడుకొని తనవెంట వలసవచ్చిన వారి కావింతను దెలిపి యిది భగవంతుని లీలతప్ప వేరుకాదని చెప్పి యందఱునుఁ జేరి స్వామిని భజింపసాగిరి.

అపుడు భగవంతుఁడు యశీరవాక్కులలో నిట్లు పలికెను. ''ఓభక్తులారా! మీభక్తికి మెచ్చితిని. మీకష్టములఁ బాపుటకై యీతరికుండలో నుద్భవించితివి. ఇంతకుముందీ గ్రామము ప్రత్తిమిట్టయని బిలువఁబడుచుండెను. ఇప్పటినుండియు దీనిని ''తరికుండ'' గ్రామమని పిలుచుచు నన్ను సేవించుఁడు. ఇఁక ద్వారలో మీకష్టములు వైదొలఁగును'' అని పలికెను. ఆపలుకులవిని యాబ్రాహ్మణుఁడు ఆచిన్నవిగ్రహమును తన పూజామందిరమునయుండు మందహాసమునందిడుకొని తమ గృహాదైవముగ భావించి పూజించుచుండెను. అతని యనంతరము అతని సంతతివా రావిగ్రహమును భక్తితో సేవించుచుండిరి. ఆ తరికుండ గ్రామము యిపుడు రాయలసీమలో చిత్తూరుమండలమున యున్నది.

తరికుండ గ్రామము చిత్తూరు జిల్లాలో వాయల్‌పాడు తాలూకాలో నున్నది. గ్రామమున బూర్వపు బ్రాహ్మణసంతతికిఁ జేరిన కృష్ణయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహమును తన పూర్వులవలెనే నియమము తప్పకఁబూజించు

చుండెను. అతఁ గొచ్చాళ్ళ కాకృష్ణయ్య కొక కూఁతురు జన్మించెను. లేక లేక పుట్టిన బిడ్డకు వెంకమ్మయని పేరుపెట్టి యతిగారాబముగ సాకుచుండిరి.

వెంకమ్మ చాల యందముగ నుండెను. ఆమె చిన్న తనమునుండియు రూపమునకుఁ దగిన గుణవంతురాలని యని పించుకొనెను. కృష్ణయ్య వెంకమ్మకు అయిదవయేట తానే యక్షరాభ్యాస మొనరించి చదువు నేర్పుచుండెను. వేంక మాంబ భక్తిశ్రద్ధలతోఁ దండ్రి నేర్పెడి చదువును నేర్చి యెనిమిదేండ్లు వచ్చునప్పటికి చక్కఁగఁ జదువను వ్రాయను నేర్చెను. ఆమె బాల్యమునుండియే దైవభక్తిపరురాలై సద్గ్రంథములఁ జదువుచుఁ కాలము గడుపుచుండెను.

కృష్ణయ్య వెంకమ్మకు యెనిమిదవయేడు వచ్చిన తర్వాత తన శాఖలోని యువకులలో శ్రీయును కులమును రూపము ప్రాయము శుభలక్షణములలోఁగూడిన వరునివెదకి తెచ్చి వెంకమాంబ నొసఁగి వివాహ మొనరించెను. కాని కాలవశమున యా యువకుఁడు సంవత్సరము నిండి నిండక పూర్వమే పరలోకమున కేగెను. వెంకమాంబ తలిదండ్రులు యీవిపత్తునుగూర్చి దుఃఖించుచుండిరి. అపుడు వేంకమాంబ తలిదండ్రులఁ జూచి మీరేల దుఃఖించెదరు. భూమిపై జన్మించిన ప్రతివారును మరణింపక తప్పదు. ఇపుడు గాకున్న మరి కొంతకాలమునకైన మనముకూడ మరణింపవలసినదే కదా! ఇది భగవంతుని సంకల్పము. అతఁ డెందుల కిట్లొనరించెనో తెలియదు. మీరు దుఃఖింపకుఁడు, నేను బాలవైధవ్యము నెదుర్కొని భగవంతుని సేవించుచు నాకాలమును గడిపెదను. మన వంశమునకు గీర్తినే కాని యపకీర్తిని దేఁజాలను.

శ్రీహరియే నాకు దిక్కు- అతఁడు నన్నుఁ గరుణించువఱకు వదలనని యూరడించెను.

ఔరా! మన వేంకమాంబకుఁ జిన్నవయసునసే యెట్టి దైవభక్తి కుదిరినదో చూడుఁడని కొంద రామె గుణములఁ గీర్తించుచుండఁ గొందఱు ఇది కవటనాటకమని లేనిపోని నిందలఁ గట్టుచుండిరి. ఎవరేమనుకొన్నను వేంకమాంబ భయపడక రూపావతారము సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కడ వేదాంతరహస్యముల గ్రహించి యావల తిరికొండలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాలయమునకనుండు ఆంజనేయుని గుడిలో సద్గ్రంథములఁ బఠించుచు, దేవుని ధ్యానించుచు యోగాభ్యాస మొనరింపఁ దొడఁగెను. కొందఱు దుర్మార్గు లామె యోగాభ్యాసమును గురించి గేలి యొనరించుచు అప నిందలపా లొనరించుట మానకుండిరి.

ఆవలఁ గొన్నాళ్ళకు భగవదనుగ్రహమువలన వెంక మ్మకు కవిత్వమలవడెను. ఆమెయొకానొక దినమునయాంజ నేయుని విగ్రహము వెనుక గూర్చుండి యోగనిష్టలో దన్ను దాను మఱచియుండెను. ఆసంగతి నెరుంగని యాంజనేయుని యర్చించు పూజారివచ్చి గర్భగుడిని శుభ్రపరుపనెంచి నలు మూలల బరికించుచు విగ్రహము వెనుకఁజూచెను. అందొక యువతి కూర్చుండియుండుటఁ జూచి భయపడి వెనుకంజవైచి బాగుగ గమనించి చూచి యామె కృష్ణయ్యగారి పుత్రి వెంక మ్మయని గుర్తించెను. తన్ను తాను మరచి యోగనిష్టలో నున్న వేంకమాంబ యర్చకుడు వచ్చియుండుటయె యెఱుంగ కుండెను.

అపు డర్చకుడు వెంకమ్మనుజూచి ''ఓసీ! నీదుర్మార్గపు బనులకు అంతము లేదా! నీ కీయాలయము తప్ప వేరుచోటు లభింపలేదా, పాపీ! ఈ యాలయము నపవిత్రము గావించితివి ఇందుండి వెడలిపోయెదవా లేదా యని గద్దించి పలికెను. యోగనిష్టలో నుండిన వెంకమ్మ కాతని పలుకులు వినబడ కుండెను. ఆమె పలుకకుండెనని యా పూజారి కోపముతో నామె వెండ్రుకలను బట్టి బయటికి లాగికొనిపోయి క్రిందఁ బడునట్లు త్రోసెను, ఆమె క్రిందఁబడి లేచి కన్నులఁ దెరచి పూజారిని యేకైకదృష్టితోఁ జూచెను.

వేంకమాంబగారి చూడ్కుల ప్రభావమెట్టిదో కాని యా పూజారి వెంటనే గడగడవడంకుచు. చేతులు జోడించి ''తల్లీ! మీసంగతి గుర్తింపలేక యపరాధ మొనరించితిని. ఎవరో దుర్మార్గుల పలుకుల విని మీశీలమును శంకించి అన రాని మాటలంటిని. ఈ పాపికరములచే మిమ్ము బయటికిలాగి క్రిందఁ బడునట్లుఁ ద్రోసితిని. నన్నుక్షమింపుఁడు''అని నమ స్కరించెను. అందుకు వేంకమాంబ ''నాయనా! ఇది నీతప్పు కాదు. నిర్జనప్రదేశములకేగి యోగాభ్యాస మొనరింపక యిచ్చటఁ జేరినది నాతప్పు''అని వెళ్ళెను.

అపు డాపూజారి యాంజనేయు నర్చించి, తాను వెంకమ్మగారి కొనరించిన యపరాధమునకు క్షమింపఁగోరి గ్రామములోని కరిగి జనులకు జరిగిన సంగతిని విన్నవించి వేంకమాంబగారి దైవశక్తినివేనోళ్ళఁ గొనియాడెను. అపు డందఱును వేంకమాంబగారిని దర్శించి తమ తప్పుల క్షమింప గోరం జనిరి కాని యామె కనంబడలేదు.

ఆరీతి యర్చకునివలన తన యోగనిష్ఠకు విఘ్నము కలువగా యామె తరికుండ గ్రామమునం దుండరాదనితీర్మా నించుకొనెను, తన తపము నిర్విఘ్నముగ సాగించుటకుదగిన ప్రదేశ మేదియని యోజించెను. కలియుగవైకుంఠ మనదగిన శ్రీ వేంకటాచలమును జేరి యందొక ఆశ్రమము నేర్పాటు గావించుకొని వేంకటాచలపతిని గూర్చి తపం బాచరించి ముక్తి గాంచఁదలచెను.

ఆమె విరాగియై తలిదండ్రులను సహితము మఱచి తరికుండనుండి బయలుదేరి కాలినడక ప్రయాణము సాగించి కొన్నిదినములలో దిరుమల జేరెను. అందామె తగిన యాశ్రమము నేర్పాటు గావింపఁదలచి శేషాచలమున ద్రిమ్మరికడకు ''తంబురుకోన'' యను స్థలము బాగున్నదని యందొక పర్ణశాలను నిర్మించుకొని తపమాచరింపసాగెను.

ఆమె తపస్సు చేయుచు, తపమును చాలించినపుడు తన కలవడిన కవితాశక్తి వృథగావింపనేలనని గ్రంథరచనయు సాగించుచుండెను. తరికుండ వేంకమాంబ యెన్ని గ్రంథములరచించెనో యేర్రికిని తెలియదు. ఇపు డామె రచించిన గ్రంథములలో వేంకటాచల మహాత్మ్యము, ముక్తికాంతా విలాసము అను పద్యకావ్యములును, రాజయోగసారము, భాగవతము అను ద్విపదకావ్యమును యెక్కువ ప్రచారములో నున్నవి. ఆమె యా గ్రంథముల నరాంకిత మొనరించక శ్రీ వేంటటాచలపతికి సమర్పించి తుంబురుకోన యందే పరమపదించి భగవంతునిఁ జేరుకొనెను.

———

29. భక్తవేమన



ఆంధ్రదేశమును ఆంధ్రరాజులే పరిపాలించుచుండిరి. ఆంధ్రరాజులలో ఒకడపట ప్రతాపరుద్రుడు పేరు ప్రఖ్యాతుల గాంచినవాడు. అతనిని మహమ్మదీయులు జయించిరి. ఆవల అతడు పాలించెడి రాజ్యము అనేక భాగములుగఁ జేసికొని చిన్నచిన్న రాజు లేలఁదొడంగిరి.

ఆ చిన్నరాజులలో రెడ్డిరాజులుకూడ నుండిరి. అందు దొంతి అళియవేమారెడ్డి మూలపురుషుడు అతని వంశీకుడగు పుల్లయవేమారెడ్డి యను నతడు గుంటూరుజిల్లాలోని కొండవీడు భాగమును తనవశము గావించుకొని కొండవీటి దుర్గముపై కోటను నిర్మించుకొని రెడ్డిరాజ్యమును స్థాపించెను.

పుల్లయవేమారెడ్డి యనంతరము అతని సోదరులు ప్రబలిరి. అందు అనువేమారెడ్డి పేరుగాంచిన రెడ్డిరాజై పాలించెను. ఆవల నాసంతతివారిలో చినరెడ్డిరాజై పాలించెను. ఆవల నాసంతతివారిలో అళియవేమారెడ్డి, కొమారగిరిరెడ్డి వెంకారెడ్డి రాచవేమారెడ్డి మున్నగువారు పాలించుచుండిరి.

ఆవలఁ గొండవీటిరెడ్డిరాజులలో అతుంగకేశవుని సంతతివాడగు తుంగకేశవుడు మనవేమనకు తండ్రి. తుంగకేశవుఁడు లచ్చమాంబయను నామెను వివాహమాడియుండెను. ఆ దంపతులకు కోమటివేమారెడ్డి, వేమారెడ్డియను యిరువురు పుత్రులు జన్మించిరి. కోమటివేమారెడ్డి జ్యేష్ఠ

పుత్రుఁడై నందున రాజ్యమును పాలించుచుండెను. కోమటి వేమారెడ్డి నరసమ్మయను నామెను పరిణయమాడియుండెను. అతని తలిదండ్రులు చిన్నతనమున మరణించినందున తాను రాజై తమ్ముఁడగు వేమారెడ్డిని కడుగారాబముగఁ బెంచుచుండెను.

వేమారెడ్డి నందనామ సంవత్సరమున కార్తీక శుద్ధ పున్నమనాఁడు జన్మించెను. అతని తలిదండ్రులు చిన్నతనమునె మరణించుటచే అన్న కోమటి వేమారెడ్డియే రక్షకుఁడయ్యెను. వేమారెడ్డిని అన్నకంటె వదినెయగు నరసమ్మయె శ్రద్ధతోఁబెంచుచు తల్లి లేని కొరతను దీర్చెను. వేమారెడ్డియు అన్నగారియెడ వినయవిధేయతలతో మెలఁగుచుండెను. అతనికి అన్నగారికంటె వదినెయందు భక్తి యెక్కువై ఆమెను తల్లివలె భావించి ఆమె మాటను జవదాటక మెలంగుచుండెను.

అన్నయు వదినెయు అతిగారాబముతోఁ బెంచుచుండ వేమారెడ్డికి యైదవయేడున చ్చెను. అతనిని బడికిఁబంపినచో అలసిపోవునటియు, కొంత పెద్దవాఁడై నపిదప జదివించవచ్చు ననియు బడికిఁ బంపకుండిరి. అందువలన వేమారెడ్డి అల్లరి పిల్లవాండ్రతోఁజేరి సోమరియై తనకాలమంతయు ఆటపాటలలోఁ గడుపుచుండెను. రాజకార్యములలోఁ నిమగ్నుఁడైన యన్న తమ్మునిపై శ్రద్ధవహింపకుండెను. అందువలన యదుపు ఆజ్ఞ లేని బాలుఁడెట్లుతీరునో యట్లుతీరెను. ఇఁక నరసమ్మ పరమదయాళువగు స్త్రీయైయుండెను. అదియుఁగాక మఱఁదిని దయతోఁ బెంచుచు అతనినిఁ బల్లెత్తుమాటయైన యనకుండెను.

అల్లరిబాలురతో దిరుగు వేమారెడ్డి వేళకు అన్నము నకు వచ్చుటయుమానెను. తనకు బుద్ధిపుట్టినపుడు వచ్చి యాతురతో రెండుమెతుకులదిని మరల బోవుచుండెను. రాత్రి చాల ప్రొద్దుపోయినగాని వచ్చుట లేదు. ఆలస్యముగ వచ్చి అన్నకుం దెలియకుండ పదినెకడకుం బోవును. ఆమె మరదికొరకుం గనిపెట్టుకొనియుండి అతడు వచ్చినతోడనే యన్నమును బెట్టెడిది. ఈ విషయము వేమారెడ్డియన్నకుం దెలియదు. అతడు తమ్ముడు బుద్ధిశాలియనియే భావించి యుండెను. అతనిభార్య నరసమ్మకు మాత్రము మరది చెడు దారినబడి చెడిపోవుటం దెలియును. ఆమాట భర్తకు దెలి పినచో మరదిని దండించుననియు, మరదిని దండింపజేయ రాదనియు నరసమ్మ పలుకకుండెను. తోడిబాలురు వేమా రెడ్డిని "వేమన్న వేమన్న" యని పిలుచుటచేం గడకతనికి ఆపేరె స్థిరముగ నిలిచిపోయెను.

అంత వేమన్నకు వయసుముదిరెను. అతడు దుష్ట యువకులతోం దిరుగ మొదలుపెట్టెను. అతడెటులోం జదు వను వ్రాయను మాత్రము నేర్చుకొనెను. అతడు చెడుగ్రంథ ములజదివి చెడుచు, అనీతి చర్యలకు సహితము గడంగెను. అతని మిత్రులు భోగము వీధులలోం దిరుగుచుండ వేమన వారి ననుసరించుచు ఒకానొక వేశ్యచే నాకర్షింపబడెను. వేశ్యమాత మెల్లగ రాచబిడ్డయగు వేమనను బిలిచి శృంగార కథలజెప్పుచు తనకూతురి వలలోదగిలించెను. ఇంక జెప్ప వలసినదేమున్నది. వేమన వేశ్యాలోలుడై ప్రపంచమును మరచెను. అతనికి మిత్రులతోం బనిలేకపోయెను. వేళకు

భోజనమునకు మాత్రము వెళ్ళి అన్నకుఁ దెలియకుండ భుజించి మరల సానికొంపఁ జేరుచుండెను.

అతఁడు సానివలలోఁ దగులుకొని యుండుట వదినె గ్రహించెను. వేమన్నను రహస్యముగఁబిలిచి ''నాయనా! నీవు రాజవంశమున జన్మించితివి. నీయన్న రాజు. ప్రజలను చక్కఁగ పాలించుచుఁ బ్రజలచే గౌరవింపఁబడుచున్నాఁడు. నీవుకూడ రాజమర్యాదల ననుసరింపక మనవంశమునకును, రాజగు నీయన్నకును, నాకును తలవంపులఁగూర్చు పనులఁ జేయుచున్నావు. ఇది నీకుతగదు. మీ అన్నగారితో చెప్పి చక్కని కన్యకను తెచ్చి వివాహము గావించునట్లుఁ జేయుదును, నీవు వేశ్యావాడ కేగవలదు.'' అని బోధించెను.

వేశ్యకు దాసుఁడైన వేమన్నకు వదినెగారి నీతివాక్యములు రుచింపలేదు. ఆమెయందలి భక్తిచే బదులుచెప్పఁజాలక మెల్లఁగ జారుకొని దాసియింటికేగెను. ఆవారాంగన యొకనాఁడు వేమన్నను తన చాతుర్యమహిమచే మెప్పించి తానేమి చెప్పినను తప్పకచేయునట్లు బాసచేయించుకొనెను. ఒకనాఁడు వదినె ధరించు ఆభరణములనన్నిటిని గొనివచ్చి కన్నలంకరింపఁగోరెను. వేమన్న తన ప్రియురాలికి బదులు చెప్పఁజాలక మంచిది తెచ్చెదనని పోయెను.

అతఁడు కన్నపుత్రునివలెఁ బోధించెడి వదినెగారి గాత్రును దొంగలింపఁదలఁచెను. ఆపని చేసిన యీమె యేమనునోయని భయపడెను. ఆమె నడిగిన యిచ్చునో యీయదో ఆభరణములఁ గొనిపోకున్న వేశ్య తనయింటికి రానీయదుని యొకదిలోఁ బరుండి చింతించుచుండెను. వేమన వడ్డింపఁగా యన్నమును భుజించుటకు రానందున వదినెయె పిలుచు

టకు వచ్చెను. అతఁడు దిగులుపడి పరుండియుండుటకుఁగార
ణము తెలిసికొని తనసొత్తులను యిత్తును రమ్మనిపిలిచెను.
అపుడు వేమన లేచివచ్చి భోజనముచేయుచుండ నరసమ్మ
గారు తన వంశమువారు తరతరములుగ ధరించు నాగహార
మును తప్ప తక్కిన సొమ్ములన్నిఁటినిదీసి మూటఁగట్టి
యుంచెను. అంతట వేమన్న భుజించివచ్చి ఆభరణముల
మూటనుగొని వదినెకు నమస్కరించి వేశ్యయింటికి వెళ్ళెను.

ఆ సొమ్ములను ధరించిన వేశ్యకుఁ దృప్తిలేక వేమనతో
నాతని వదిన ప్రతిశుక్రవారము పూజించి ధరించు నాగహార
మును గొనిరమ్మనెను. అతఁడు కాదనఁజాలక మరల వదిన
గారి కడకేగి వేశ్యాంగనకొరిన యాభరణమడిగెను. అపు
డామె నాయనా! ఇది మన పూర్వులది. నేను దీనిని పూజిం
చుచు వారమున కొకదినము మాత్రము ధరింతును. అట్టి
పవిత్రమగు భూషణమును ఆదుర్జాతి కీయఁదలఁచితివి. సరీ
నీయిష్టమును కాదనజాలను. మీ అన్నగారి కీసంగతి తెలియ
రాదు, జాగ్రతయని యిచ్చివేసెను. ఆనాగహారమును గొని
పోయి వేశ్యకంఠమునవేసెను. ఆ వేశ్య అంతటితోఁ దృప్తిఁ
గాంచలేదు. ఇటనుండిన యాభరణములనెగాక ధనమును
గూడ వేమన్న ద్వారా తనయింటిని జేర్పించుచుండెను.
ఇంటిలో చిల్లిగవ్వలేకుండజేసినను ఆ వేశ్యమాత్రము వేమ
న్నను సొత్తులకై బాధించుచునే యుండెను. ఆమె నెట్లు
తృప్తిపరుపవలెనా యని యోజించెను.

అపుడు వేమన్న వేశ్యాదాసుఁడయి చెడిపోయెనని
తెలిసికొనెను. అతనిని సన్మార్గమునకుఁ ద్రిప్పదలచి వివాహ
మొనరించి భార్యతో వేరుకాపురముండఁగోరెను. అతఁడు

వేరుకాపుర మొనరించుచు ఒకప్రక్క తన సంసారమును మరియొకప్రక్క వేశ్యకుటుంబమును భరింపవలసివచ్చెను. అన్నయిచ్చెడి ధనము రెండు కుటుంబములఁ బోషించుటకుఁ జాలకుండెను అదియుఁగాక వేశ్య కెంతధన మొసంగినను సంతృప్తిఁ జెందకుండెను. అందులకు వేమన బంగారమును జేయు మర్మమును దెలిసికొన్న సర్వమును జయింప వచ్చు నని తలఁచెను.

సాధారణముగ కంసాలులకు బంగారుయోగము తెలి యునని కొందరు చెప్పిరి. ఆ యూరఁ బేరుపోయిన కంసాలి యొకఁడుండెను. అతనిని అభిరాముఁడని పిలుచుచుండిరి. అభి రాముఁడు సర్వదా స్వర్ణమును జేయు యోగమును గనిపెట్ట సకల ప్రయత్నములు చేయుచుండెను. అపుడు వేమన అభి రామునితోఁ జేరి స్నేహమును సంపాదించి బంగారు చేయు టకు మొదలుపెట్టెను. ఎన్ని యోవిధములఁ బ్రయత్నించి చూచిరి కాని ప్రయోజనము లేకుండెను. అయినను వారిరు వురు ఆ ప్రయత్నమును మానలేదు.

అన్నయింటనుండి నాగహారముపోయి వేశ్యయిల్లుచేరి నప్పటినుండియు ఆయింట దరిద్రదేవత తాండవింపసాగెను. అన్న సామంతరాజుకు తానుకట్టవలసిన కప్పమును చెల్లింపఁ జాలకపోయెను. అతఁడు రాజదండనకు వెఱచి తమకాస్థితి వచ్చుటకుఁ గారణమేమైయుండునని యోజించి నరసమ్మను చూచి నాగహారమేమైనదని యడిగెను. ఆమె భయపడి వేమన దానిని వేశ్యకీయవలెనని తీసికొనిపోయెననియు, అది వేశ్యయింట నున్నదనియు చెప్పెను. అందుకు రాజు దానిని గోలుపోవుటయే గారణమనియనెను. అపుడు నరసమ్మ భర్త

యాజ్ఞను వేమన్న కెరింగించెను. వేమన్న తెచ్చెదనని వదినెగారితో చెప్పిపోయెను.

వదినెగారితో నాగహారమును మరలఁ దెచ్చెదనని పోయిన వేమన చక్కఁగ వేశ్యయింటికి పోయెను. అతనిని తనప్రాణముపలెఁ జూచుకొను వేశ్య తప్పక తాను కోరిన తోడనె నాగహారము నొసంగునని నమ్మెను. అచటికేగి నాగహారమును తెచ్చినసంగతి అన్నగారికి తెలిసినది. అతఁడు కన్నపుత్రునివలె ననున్నఁబెంచెడి మావదినగారిపై కోపపడి దా'ని దెప్పింపుమని శాసించెనట. ఆమెమాటఁ గాపాడనిచో విషత్తురాకమానదు. ఆ హారమును దెమ్మని యడిగెను. అందుకావేశ్య అది నాదగ్గఁలేదు. మాయమ్మ చేతికిచ్చియుంటిని, ఆమె నడుగుమని తప్పించుకొనెను.

అపుడు వేమన్న వేశ్యమాత దరికేగి తానొసఁగిన నాగహారమును యిమ్మనెను. ఆమె మిక్కిలి దుర్మార్గురాలు. విటుల ధనమాన ప్రాణములదీయుఁ మహాశక్తి దానికడ నున్నది. ఆమె వేమన్నను మోసముచేయఁ దలఁచెను. ''ప్రభూ! ఈలోపలఁ దాము మాకు ధనమిచ్చుటయే మాని తిరి. ఇంతకుముందు యిచ్చినధనము దినవెచ్చము క్రింద వ్యయపరచితిమి. అప్పటికిని మీరు నిర్ధనులై గర్వకూడ యీయనందున ఆభరణములను విక్రయించి తినుచుంటిమి మీరిచ్చిన యాభరణములలోఁ గలిగి 'దానినికూడ విక్ర యించితిమి. ఆవర్తకుఁడు దానిని మాయెదుటనె కరిగించెనని యసత్యములఁ బలికెను.

ఆవేశ్యమాత చెప్పినది సర్వాబద్ధమని వేమన గ్రహించెను. ''ఓసి పాపిముండా! అబద్దములకు అంత్యము

లేదా. నేను మీ మాయలకులోనై మారాజకుటుంబమును నాశన మొనరించితిని. కపటమోహమును వెల్లడించి నాసర్వమును మీయింటఁ గుప్పించి కడకు ఒకహారమును మరల నిమ్మన్న యిన్నిబొంకు మాటలాడెదవా? చీ! మీ ముఖము చూడరా''దని వదినెగారికడకు వెళ్ళెను.

నరసమ్మ మఱఁదినిగని ''వేమన్నా! నాగహారము నిచ్చిరా'' అని యడిగెను. అంతకతఁడు తల్లి! క్షమింపుము. కండ్లకావరమున నేను మీ నీతివాక్యముల వినకపోతిని. వేశ్యాలోలుఁడనై మన రాజవంశమును పాడుచేసితిని, మీధనము మానము ప్రాణమునుగూడ తీసినపాపిని నన్ను క్షమింపుము''అని పాదములపైబడి కన్నీరు గురిపించెను.

అపుడు నరసమ్మ మఱఁదినిజూచి నాయనా! దుఃఖింపకుము. అయినదానికి వగచి లాభములేదు, ఆవేశ్య నాగహారమును నీకీయదని నేనెఱుంగుదును. ఆవేశ్యతోడనే నీకు నీతిపారము నేర్పింపఁదలచి పంపితిని. నేననుకొన్నట్లె జరిగినది ఇఁకనైనను వేశ్యానుర క్తినుండి విముఖుఁడవై సంసారివి కమ్ము. ఆ నాగహారముపెంట మనలక్ష్మియు వైగొలఁగిపోయెను. ఇపు డధైర్యపడరాదనుచుండ వేమన ''తల్లి! నీవు నాతల్లికిబదులు తల్లివైపెంచి పెద్దవానిఁజేసితివి. ఇపుడు నాకు హితబోధగావించి గురువువైతివి. కాంతాకనకములలో కాంతావ్యామోహమునుండినన్ను గట్టుఁజేర్చితివి. కానిమ్ము ఇఁక ధనమును సంపాదించి మనదారిద్ర్యమును పోగొట్టఁ బ్రయత్నింతు''ననిపోయెను.

అతఁడు మఱల అభిరామునికడ కేగెను. అతఁడు బంగారమును జేయుట మానలేదు. పంచలోహములతోను

రసములతోను లోహములఁ గరిగించి పోయుచుండెను. ఒక్కొక్కసారి యొక్కొక్కవిధపు బంగారు తయారగు చుండెను. పదహారువన్నెల బంగారము తయారుకాకుండెను. అతఁడాబంగారును జేయుటకై విశ్వప్రయత్న మొనరించెను.

అపుడు వేమన అభిరామా! బంగారమును జేయు పద్ధతి యోగులకేగాని సామాన్యజనులమగు మన కలవడదు మనము సన్యాసులను, బైరాగులను యోగులనాశ్రయించిన భాగుండునని చెప్పెను. అంతట అభిరామ వేమనలు కలిసి యోగుల నాశ్రయింపఁబోయిరి. ఏయోగియుఁ గనఁబడలేదు.

కొండవీటికి సమీపమం దొక కొండకలదు. అందు కొన్ని గుహలుండెను. ఆగుహలలో నేమిచేసినను యెవరికిఁ దెలియదు అపుడుఅభిరాముడు వేమనతోమనమీగుహలలో నొకదానియందు స్వర్ణయోగమునకుఁ బ్రయత్నింతమనెను. బంగారుపిచ్చి తలకెక్కిన వేమన్న మంచిదని సమ్మతించెను.

ఒకనాఁడు వేమన వదినెగారిని దర్శింపఁబోయిన సమయమున అభిరాముని కొనయోగి దర్శనమాయెను. అతఁడా యోగికి నమస్కరించి తనవాంఛను దెలిపెను. అందు కాతఁడు ఒక ముహూర్తమును నిర్ణయించి ఆదినము నీకా యోగమును జూపెదనని చెప్పి వెడలెను.

అంతఁ గొంతసేపటికి వేమనవచ్చి అభిరాముని గలిసి కొనెను. అభిరాముఁడు యోగి తనకుఁ జెప్పినమాటలను వేమన్నకెఱిఁగించెను. వేమన్న సంతసించెను. అభిరాముఁడు మాత్రము కొలిమిలో మూసలనిడి రసలోహములలోమూలికలఁజేర్చి కరిగించుట మానలేదు. ఇన్నిదినములు అభి

రాముఁడు దానినిఁజూచి వేమన్నా! మనము ధన్యులము. ఇది చొక్కపు బంగారమే, ఇఁక భయములేదనెను.

అందుకు వేమన్న సరి వెంటనే మఱికొన్ని కడ్డీల కఱిగిపోయుమనెను. అభిరాముఁడు మంచిదని కరిగి పోసెను. కాని యవి మంచిబంగారు కాకపోయెను. అందులకుఁ గారణము అభిరామ వేమన్నలకుఁ దెలియలేదు. అంతట అభిరామునకుఁ జెప్పిన యోగిపలుకులు వేమన్నకు జ్ఞప్తివచ్చెను ఆదినమున వేమన అభిరామునిఁజూచి తనయన్న నిన్ను జూఁడగోరెను గాన త్వరితముగఁబోయి రమ్మనెను. అభిరాముఁడు మంచిదని వెడలెను.

వేమన్న యొంటరిగఁగూర్చుండియుండ యోగివచ్చెను. అభిరాముఁ డెక్కడయని ప్రశ్నించెను. అతఁడు పనిమీఁద రాజును జూడనేగె ననియు, అతఁడు తనకార్యమును నాపై నిడిపోయెననియుఁ జెప్పెను. అటులనా! కానిమ్మని, వేమనకు సుముహూర్తము దాటకముందె తత్త్వోపదేశమొనరించెను. అందుకు వేమన అభిరాముఁడు కోరినది స్వర్ణయోగమని యనెను. అందులకు యోగి స్వర్ణయోగమెందులకు, అది సీకరస్పర్శమువలన కలుగుటలేదా యని పోయెను.

అంతలో అభిరాముఁడు పగుగిడువచ్చి యోగిపుంగవుఁడు వచ్చెనా యని యడిగెను. అతఁడు వచ్చెను. నాకు తత్త్వోపదేశమూత్ర ముపదేశించెను. నేను అభిరాముఁడు కోరినది స్వర్ణయోగమని యంటిని. అందు కతఁడు అదిసీకర స్పర్శవలన గలుగుచుండ నన్నడుగనేల యనిపోయెను. అనుచుండ అభిరాముఁడు "అన్నా! అదిసత్యము ఈసంగతి తెలియక ఇన్నిదినములు కష్టపడితిమి. అనాఁడు నేనొక కడ్డీని

పోయఁగా నీవు తాకితివి. అది బంగారుకడ్డియై యుండెను. అవల కరిగిపోసినవి తగ్గుబంగారు కడ్డిలు. అవి నీవు తాకనం దునఁ గాఁబోలు యట్లుండెను. ఇపుడు చూతమువని వింటనే యభిరాముఁడు కొలిమి రగులొక్కలిపి మూసలలో లోహా ములఁ గరిగించి కడ్డిలఁబోయుచు, వేమన్నను తాకు చుండ మనెను. వేమన్న తాకఁ కడ్డిలన్నియు మంచి బంగారు కడ్డి లగుచుండెను. ఇట్లు యెన్నియో కడ్డిలను కరిగిపోసిరి.

అట్లుపోసిన బంగారుకడ్డిలను అభిరాముఁడు వేమన్నను తీసికొనుమనెను. అప్పటికే యోగి తత్త్వోపదేశ ప్రభావము వెలుగఁజొచ్చెను. అతఁడు నాకీబంగారముతోఁ బని లేదనెను అభిరాముఁడు అవి నీవికాని నావికావు. నాకు వలదనెను. ఔరా! ఆ యోగి తత్త్వోపదేశమా యిరువుర కొకసారే "కాంతా కనకంబుల" మీఁద విరక్తిఁ గలిగించెను.

అప్పటికే వేమనకు మంచి కవిత్వధార యలవడి యుండెను. అతఁడు వేలకొలఁది నీతులను పద్యరూపమున అభిరామునకు బోధింపసాగెను. అతఁడు ద్వైతాద్వైతముల నాదరించువాఁడు. వేమన పరమభక్తుఁడయి దేవునికృపకుఁ బాత్రుఁడాయెను. అతఁడు మహాకవి, జ్ఞాని, యోగియనిపించు కొని ఆంధ్రమాతగర్వంబున జన్మించి ఆంధ్రలోకముచేఁ గీర్తింపఁబడుచున్నాఁడు. వేమన కడపట రాయల సీమలో అనంతపురమండలమున కదిరిగ్రామమున పరమపదించెను.

30. భక్త శంకరాచార్యుడు



శ్రీ మహావిష్ణువు దుష్టశిక్షణ శిష్టపరిపాలనమొనరింప బెక్కు అవతారంబులఁ దాల్చుచుండినటుల, మహేశ్వరుడును పాపములు ప్రబలినపుడు తాను వేరురూపముతో భూమియందు అవతరించుచుండును. భరతవర్షమున బౌద్ధ, జైన మొదలగు దుర్మతములు ప్రబలి హిందూమతసనాతన ధర్మము లడుగంటుకాలము ప్రాప్తమయ్యెను. అపుడు పరమ శివుఁడు హిందూధర్మ సంరక్షణార్థము అవతరించి అద్వైత మతమును స్థాపింపవలసిన యవసరము ప్రాప్తించెను.

అట్టి సమయమున సర్వవ్యాపియై సదా సంచరించు నారదమహర్షి భూలోకమునకువిచ్చేసెను. అప్పటికే భూలోక జనసముదాయమున అద్వైతజ్ఞానము నశించియుండెను. అంతయే కాక ద్వైత విశిష్టాద్వైత మతప్రచారము మిక్కుటముగ సాగుచుండెను. ఈ విపరీతంబులగాంచి నారదమునీంద్రుఁడు ధర్మనాశనమగునని భావించి సత్యలోకమున కేగి బ్రహ్మతోఁ గలియుగమున ధర్మములు నశించుచున్నవి. దీని కేదైన మార్గమును కనిపెట్టి ధర్మమును స్థాపింప బూనుమని కోరెను. అందుకు విధాత ఆపని తనచేత నగునది కాదనియు, కైలాసమువ కరిగి మహేశ్వరునితో యోజింతము రమ్మని, నారదుం దోడ్కొ-ని శంకరునికడ కేగి కలియుగ వృత్తాంతంబుల విన్నవించిరి. అందుకు పార్వతీపతి నవ్వుచు ''చతురాననా! నారదా! మీరు చింతింపవలదు. కలియుగమున మత

ధర్మములు నశించుచుండుట నే నెరుంగుదును. అందులకే నేను మతధర్మసంరక్షణార్థము శ్వరలో భూలోకమునం దవత రింపఁదలఁచితిని. మీరు భయపడవలదు పొండని పంపెను.

పూర్వము కేరళదేశమున వృషభేశ్వర నివాసంబన బరగిన వృషాచల సమీపమున పూర్ణానది కలదు. ఆ నది సమీపమున 'కాలటి' అను పేరఁబరగు బ్రాహ్మణ అగ్ర హారము కలదు. ఆయగ్రహారమున శివగురుఁడు అను భూసు రుఁడు నివసించుచుండెను. అతఁడు ఆర్యాంబయను నామెను వివాహమాడి సద్వర్తనుఁడై కాపురము చేయుచుండెను. ఆర్యాంబ శివగురునకుఁ దగిన భార్య యనిపించుకొనెను.

ఆ దంపతులు పరమేశ్వరుని సదా పూజించుచు, అతిథి అభ్యాగతుల సత్కరించుచుండిరి. శివగురువు మహా పండితుఁడై యుండినందున యనేక బ్రాహ్మణ విద్యార్థులు ఆతని కడకువచ్చి చదువుచుండిరి. ఆర్యాంబ శివగురులు తమకు సంతానము లేనందున ఆ బాలురను తమ బిడ్డలవలె బ్రేమించుచుండిరి. ఆర్యాంబకు మాత్రము పుత్రులు లేరను చింత బాధించుచునే యుండెను. అపు డా దంపతులు భక్తితో నియమానుసారము శంకరునిగూర్చి సంతాన మునకై తప మొనరించిరి.

ఒకనాఁటి రాత్రి ఆదంపతులు నిదురించుచుండ శంక రుఁడు భూసురరూపంబునఁ బ్రత్యక్షమై "ఓ పుణ్యదంపతు లారా! మీభక్తికి మెచ్చితిని. మీకోరిక ననుసరించి సంతాన ప్రాప్తియగునట్లు వరము ప్రాసాదింపవచ్చితిని. మీకు దుర్మార్గప్రవర్తనులై మీవంశమున కేయపతి ర్తిని సంపాదింప గల పలుపురు కుమారులు కావలయునా లేక అల్పాయుష్కుం

డును, సకల సద్గుణనిధియు, సకలశాస్త్ర పారంగతుఁడును, వంశోద్ధారకుండునునగు పుత్రుఁ డొక్కఁడు చాలునా? ఈ వరములలో నేదేని యొకదానిని మాత్రము కోరుకొనుఁడు'' అని పలికెను అపుడు ఆర్యాంబ శివగురులు కరముల ముకుళించి ''పరమేశ్వరా! వంశమునకుఁ గళంకము తెచ్చుకుమారులు దీర్ఘాయుష్కులైనను ప్రయోజనము లేదు. కనుక అల్పాయుష్కుడైనను మావంశము నుద్ధరింపగలకుమారునొక్కని ప్రసాదించినఁ జాలు'' అనిరి. అందుకు శంకరుఁడు సంతోషించి సరి మీకు ''సకలవిద్యా ప్రపూర్ణుఁడగు కుమారుఁడు జన్మించును గాక'' అని యాశీర్వదించి యదృశ్యుండయ్యెను ఆ దంపతుల కిరువురకు మెలకువ వచ్చెను. అపుడు శివగురుఁడు తనకు స్వప్నమున శంకరుఁడు దర్శన మొసఁగెనని భార్యతో జెప్పెను. ఆర్యాంబ తనకుఁగూడ కలలోఁ గనఁబడి సంతాన ప్రాప్తియగునట్లు దీవించెనని చెప్పెను. ఇద్దరికి ఒకసారియె ఒక విధముగ స్వప్నము కలిగినందులకు ఆశ్చర్యపడుచుండ సూర్యోదయమాయెను.

అంత దంపతులు పూర్ణానదికేగి స్నానమాచరించి బ్రాహ్మణ సంతర్పణము గావింపదలఁచి యగ్రహారమునందలి బ్రాహ్మణు లందరను దమయింటి కాహ్వానించిరి. వంట సిద్ధమయ్యెను. అపదార్థముల ముందు శంకరునకు నివేదన మొనరించిరి. బ్రాహ్మణ భోజనానంతరము ఆ దంపతులు నివేదన గావించిన పదార్థముల భుజింపఁ గూర్చుండిరి. అపుడు ఒక దివ్యజ్యోతి ఆపదార్థములలోఁ ప్రవేశించునట్లు వారికి గోచరించెను. ఇరువురును శంకరు ప్రసాదమును సంతోషమున భుజించిరి. అంతి గొన్నాళ్ళకు ఆర్యాంబ గర్భమునుదాల్చెను.

ఆరీతి గర్భంబును ధరించిన ఆర్యాంబకు నవమాసం బులు నిండెను. అంత కలియుగాబ్దంబులు 3889 పిదప విభవ సంవత్సర వైశాఖమాస శుక్లపంచమి మధ్యాహ్నంబున ఆర్ద్రానక్షత్రమున ఆర్యాంబ ముగశిశువును ప్రసవించెను. ఆ శిశువు శంకర వరప్రభావంబున జన్మించుటచే ఆ శంకరుఁడే తమయింట అవతరించెనని భావించి యా శిశువునకు శంకరుఁడనియే నామకరణ మొనరించిరి. శంకరుఁడు దినదిన ప్రవర్ధమానుఁడై శుక్లపక్షచంద్రునివలె వృద్ధిఁబొందుచుండెను.

శంకర వరప్రభావంబున జన్మించిన శంకరుఁడు నాల్గవ త్సరము నిండినండక పూర్వమే చక్కఁగ మాటలాడుటయె కాక అక్షరముల గుర్తించి చెప్పఁగలిగెను. రెండవసంవత్స రము నిండులోపలఁ జక్కఁగఁ జదువుటకును వ్రాయుటకును శక్తిగలవాఁడయ్యెను. అంత మూఁడవయేట శంకరునకుఁ జూలంబు గావించి ఒక గురుకులవిద్యార్థిగ జేర్చిరి. ఆగురువు శంకరునకు కావ్య, నాటక, చంద అలంకారములాదిగాగల సకలవిద్యల నేర్పఁగలిగెను. శంకరుఁడు గురువు ఒకసారి చెప్పిన విషయమును, రెండవసారి చెప్పనలసిన యవసరము లేకుండ నేర్చుకొనుటచే ఉపాధ్యాయుఁడు శంకరుఁడు యేకసంధాగ్రహి యని గ్రహించెను. ఆవిధముగా శంకరుఁడు అయిదవ సంవత్స రము నిండులోపల సకలవిద్యల నేర్చినందున తలిదండ్రు లాతనికి ఉపనయనంబుఁ గావించి వేదాధ్యయనమును ప్రారంభించిరి. శంకరుఁడు సాంగంబులగు వేదములను, న్యాయశాస్త్ర మీమాంస, సకలోపనిషత్తులఁ బూర్తిగ నభ్యసించుటయేగాక నశేషశాస్త్ర పరిశోధన గావించి సకల కలాప్రపూర్ణుఁడను కీర్తిని గడించెను.

అంత శివగురుండు తనకుమారరత్నంబునకు గల్యాణ మొనరింపఁ గుతూహలముగలవాఁడై సర్వప్రయత్నములఁ జేయుచుండెను ఆ సంగతి శంకరు డెరింగి ''ఓరా! నా తండ్రి పరమేశ్వరుని వరప్రభావంబును మఱచి నాకు వివాహము చేయఁదలఁచెను. నేను అల్పాయుష్కుఁడనై జన్మించిన సంగతిని మరచియున్నాఁడు. ఆతని కోర్కె నెరవేరదని తెలిసికొనలేదు. కానిమ్ము సూత''యని గురువునొద్ద విద్యల నేర్చుచుండెను.

ఆకాలమున విద్యార్థులు తమ యాహారమును మధూకరవృత్తిచే సంపాదించి, అందొక భాగము గురుదేవున కర్పించి మిగిలిన దానిని తాము భుజించుచుండిరి. ఆ పద్ధతి ననుసరించి శంకరుఁడును మధూకరవృత్తిచేఁ దన యాహారమును సంపాదించి చనువుచుండెను. ఒకనాఁడు ఒక బ్రాహ్మణ గృహమున కేగి ''భవతీ భిక్షాందేహి'' యన ఆ యిల్లాలు వచ్చి ''నాయనా! నేఁడు ఈ యుసిరికాయ తప్ప వేరులే''దని దాని నొసఁగిపోయెను. శంకరుఁడు దానిని స్వీకరించి యానందముతో భుజించి ''ఈమె బీదరాలయ్యు ధర్మబుద్ధి కలది. ఈమె ధనవంతురాలై నయెంత ధర్మాత్మురాలుగ నుండునో'' యనుకొనెను. ఆ మరునాఁడు ఆమె యిల్లు బంగారు ఉసిరికాయలతో నిండ ఆమె ధనవంతురాలై నిరంతర దానధర్మము లాచరించుచుండెను. ఇది శంకరుని శాల్యలీలా ప్రభావము కదా.

ఆవల గురుకులాశ్రమమునుండి శంకరుఁడు తలిదండ్రుల కడకు వచ్చెను. ఒకనాఁడు శంకరుని తల్లి కుమారుని యింట నుండుమని తాను నదికి వెళ్ళెను. ఆమె నదిని సమీపించు

నప్పటికి ఎండవేడి యెక్కువై నందున యేటియొడ్డున పడి పోయెను. ఆమె యెంతసేపటికిని రానందునఆ మనుషులెదకుచు శంకరుడు నదినూర్గము ననుసరించి పోవుచుండనదియొడ్డున మూర్ఛిల్లిన తల్లి కనబడెను. అపుడు శంకరుడు నదీజలం బునుగొనివచ్చి తల్లిపై జల్లెను. ఆమె వెంటనే లేచికూర్చుం డెను. అప్పు డతడు తల్లినిగని ''అమ్మా! ఈనది మనయింటికి చాలదూరమున నుండుటచే నీవు కష్టపడుచుంటివి. రేపటి నుండి యీనది మన యింటిముందు ప్రవహించును. పోదము రమ్మ''ని పిలుచుకొని పోయెను. మఱునాడు తెల్లవాఱు నప్పటికి పూర్ణానది శంకరుని యింటిముందు ప్రవహించు చుండెను ఇది శంకరుని ప్రభావమని తెలిసెను.

ఒకనాడు శంకరుని తల్లి తలవాకిటిమూర్ఛుండికుమా రునితో ముచ్చటించుచుండగా కొందరు మునిపుంగవులు వచ్చి ''తల్లీ! నీవు ధన్యురాలవు. నీపవిత్ర గర్భమున శంక రుడు ఈ లోకుని రూపమున యవతరించెను పరమశివుడు మానవుని యవతారమునఁ జిరకాలము భూలోకమున యుండుటను వీలుపడదు. కనుక అవతార పురుషుడగు నీకుమా రుడు పదునాఱు సంవత్సరములే జీవింపఁబలచెను. కాని కొన్ని యవసరములఁబట్టి ముప్పదిరెండు వర్షములు జీవిం చును.'' అనుచుండ ఆపలుకుల విన్న ఆర్యాంబ దుఃఖిం చుచు మూర్ఛిల్లెను. ఆఋషులు అచ్చటనుండిపోయిరి. శంక రుడు తల్లిని సేదతీర్చి మూర్ఛనుండి లేపెను.

అంతలో శివగురుడు గృహమునకు నచ్చెను. ఆర్యాంబ భర్తను చూచి మునులువచ్చి శంకరునిగూర్చి చెప్పిన వృత్తాంతమును విన్నవించి, శంకరుడు అల్పాయుష్కుఁడని

విశదమైనది కనుక మనవంశ మింతటితో నిలిచిపోకుండశంక రునకు వివాహమొనరింప త్వరపడుడని చెప్పెను. అందు కతడు నేను శంకరుని వివాహమును గూర్చి నీకంటె ముందుగ శ్రద్ధవహించితిని ఎ త ప్రయత్నించినను తిగిన కన్యక తటస్థింపలేదనెను. శంకరుడు వారిమాటలకుఁదనలో నవ్వుకొనుచుండెను.

శంకరుడు తల్లిని చూచి "అమ్మా! నాకు వివాహము వలదు. ఆప్రయత్నము మానుఁడు మీ సంకల్పము నెఱ వేఱదు. నేను సన్న్యాస ఆశ్రమమును స్వీకరింపవలసిన సమ యము సమీపించుచున్న" దనెను. అందుకు శంకరుని తలి దండ్రులు చింతించుచుఁ దగిన జవాబు చెప్పకుండిరి. ఆవలఁ గొన్నిదినములకు శంకరుఁడు పూర్ణానదిలో స్నానముచేయు చుండ ఒక మొసలివచ్చి యతని కాలిని బట్టి లోపలికి లాగు చుండెను. అపుడు శంకరుఁడు తల్లిని పిలిచి మొసలిగారినుండి రక్షించుమనెను. ఆమెవలన కాలేదు. ప్రక్కనుండినవారినిఁ జూచి తన పుత్రుని కాపాడుడనిప్రార్థించెను. శంకరుని రక్షిం చుటకు ఒక్కరును సాహసింపరైరి అదిచూచి శంకరుఁడు తల్లీ! నన్ను కాపాడుటకు ఒక్కరును ముందుకు వచ్చుటలేదు నేను మరణింపవలసినదేవా! మరణమునుండి తప్పించుకొను మార్గము నాకొకటి తోచెడిని. నేను సన్న్యసించుటకు అంగీ కరించితివేని దీనినుండి తప్పించుకొనఁగలను, నేను జీవింపవలె నన్న నాకు ఆతుర సన్న్యాసాశ్రమ స్వీకారనకు అనుజ్ఞ నిమ్ము అని ప్రార్థించెను.

అపుడు ఆర్యాంబ శంకరుడు మరణించుటకంటె సన్యా సియై జీవించియుండుట మంచిదనియు, అతనినిఁజూచి సంత

సించుచు కాలమును గడుపవచ్చుననియుఁ దలఁచి శంకరుని సన్న్యాసాశ్రమ స్వీకారమునకు సమ్మతించెను. అపుడుఅందఱును ఆశ్చర్యపడునట్లుమకరముతనపట్టనువదలినదాయెను. మొసలిపట్టినచోట గాయమునుండి రక్తము ప్రవహించుచుండ శంకరుఁడు నదియొడ్డునకువచ్చి తల్లికి నమస్కరించెను అంతలో నీటియందుండిన మొసలి గంధర్వుని రూపమును దాల్చి వచ్చి స్వామీ! నేను పుష్పధుండను గంధర్వుఁడను పూర్వము బ్రహ్మ నన్ను మొసలియగునట్లు శపించెను. అందుకు నేను భయపడి శాపవిమోచన మార్గమును బోధింపుమని ప్రార్థింపగా, విధాత కొంత కనికరించి భూలోకమున అద్వైతమత స్థాపనార్థము శివుఁడవతరించుననియు, అపుడు ఆతని పాదస్పర్శవలన శాపవిమోచనమై నాస్వరూపము నాకు వచ్చునని సెలవిచ్చియుండెను. ఆదేరీతి యిపుడు మీ పాదముల స్పర్శవలన నానిజరూపమును బొందితిని. కనుక మీరే శంకరుఁడుగానవతరించిన పరమశివుఁడవు నాజన్మము సార్థకమయ్యెనని నమస్కరించి వెళ్ళెను.

అంతట ఆతురసన్యాసాశ్రమమును స్వీకరించిన శంకరుఁడు మఱల తల్లికి నమస్కరించి "అమ్మా! క్రమసన్న్యాసంబును స్వీకరింప నాకాజ్ఞయొసంగుము. సన్న్యాసియయ్యునీవు కోరినపుడు నీపాదములకడకు వచ్చుచుందునని" యు బలికెను అందుకు ఆర్యాంబ చేయునదిలేక సమ్మతింపఁగా శంకరుఁడు వెంటనె మానససన్యాసంబు గైకొనెను. అంతట శంకరుఁడు శుకదేవుని శిష్యుఁడగు గౌడపాదుని శిష్యుఁడై బదరికాశ్రమున యాశ్రమము నిర్మించుకొనియుండిన గోవిందమహాయోగిని దర్శించి ఆతనివలన సన్న్యాసదీక్ష గైకొనదలఁచి

వెడ నెను. గోవింద భగత్పాదాచార్యులు వచ్చెడి శంకరుని జూచి తనకుఁదగిన శిష్యుఁ డే తెంచుచున్నాఁడని మదిలో నుప్పొంగుచుండెను. శంకరుఁడువచ్చి గోవింద భగవత్పాదా చార్యులవారికి ముమ్మారుప్రదక్షిణం బొనరించి నమస్క-రించి శిష్యునిగాఁ గైకొని సన్న్యాసాశ్రమదీక్షనొసంగ ప్రార్థించెను అందుకు ఆచార్యులవారు సంతసించి శంకరుఁడు కోరిన దీక్ష నొసఁగివేదాంతరహస్యములన్నింటినిబోధించెను. ఒకనాఁడు గోవింద మహాయోగి సమాధిలోనుండఁగా నర్మదానది యుప్పొంగి అతని యోగనిష్టకు భంగము కలిగింపనుండఁగా శంకరుఁడుచూచి యాప్రవాహమును తన కమండములోనికి ఆకర్షించుకొని గురువు యోగనిష్టకు భంగము కలుగకుండఁ జేసెను. గురువు సమాధినుండి లేచినతోడనే శిష్యులు శంక రుని యద్భుతశక్తినిగూర్చి విన్నవించిరి.

శంకరుని మహిమను దెలికొన్న గోవింద భగవత్పా దాచార్యులు శంకరునిజూచి "నాయనా! నీవు అవతారపురు షుఁడవు. నావలనఁ దెలిసికొనవలసిన విషయము లేయిము లేవు. నీవు అద్వైతమతము నుద్ధరింప జన్మించితివి. నీవు వ్యాసభగవానుని బ్రహ్మసూత్రములకు భాష్యమును వ్రాయ సమర్థుఁడవు. ఆకార్యమును నెఱవేర్ప వారణాసీ నగరమున కేగుమని చెప్పెను. అందుకుశంకరుఁడు సమ్మతించెను. అపుడు గోవిందమహాయోగి తనకడనుండిన శ్రీచంద్రమౌళీశ్వరలింగ మును, రత్నగర్భుడగు గణపతిమూర్తిని శంకరునకొసఁగుచు వత్సా! వీనిని పూర్వము పార్వతీవల్లభుఁడు నారాయణున కొసంగెను. అవల నారాయణునివలనఁ బ్రహ్మయు వసిష్ఠుఁడును, శక్తియుఁ బరాశరుఁడును, వేదవ్యాసుఁడును

శుకుడును, గౌడపాదాచార్యుడునుఁబొందిరి. గౌడపాదాచార్యుడు నాకొసంగెను. ఇపుడు వీనిని నేను నీకొసఁగుచున్నాను. వీనిని భక్తితో పూజించుచు అద్వైతామృతమునుగ్రోలుచు సుఖింపు''మనెను.

అంతట శంకరుడు కాశీనగరమునకేగి మణికర్ణికాఘట్టమున యాత్రిమము నేర్పాటుగావించుకొనెను. అచ్చటికి నానాదేశములనుండి యనేకులువచ్చి శంకరుని శిష్యులైయుండిరి. అందు విష్ణుశర్మయను బ్రాహ్మణుఁడు శంకరునకు నమస్కరించి యద్వైతవిద్యను బ్రసాదింపగోరెను. తక్కుంగల శిష్యులందఱును అదేకోరికనుగోరఁగా, శంకరుఁడు విష్ణుశర్మశక్తిని యుతెరులకుఁ దెలుపుటకై విష్ణుశర్మను జూచి ''నాయనా! నీవు గంగాప్రవాహముపై నడచివచ్చినచో నీకొరకు నెఱవేఱు''మనెను. అపుడు విష్ణుశర్మ వెంటనే శంకరుని ధ్యానించుచు గంగోదకముమీఁద నడచివచ్చెను. తక్కుంగల శిష్యుల నారీతినడచి రమ్మనఁగా వారట్లుఁ జేయజాలకపోయిరి. అపుడు శంకరుఁడు విష్ణుశర్మకు అద్వైతవిద్యతోపాటు క్రమసన్యాసంబొసంగి సనందనుండను పేరిడెను. సనందనుఁడే యీవల పద్మపాదుడనియుఁ బిలువంబడెను. ఇతఁడు శంకరుని శిష్యులలో మొదటివాఁడు.

అంతట శంకరునితల్లి పుత్రునిజూడ సంకల్పించినట్లు గ్రహించి వెంటనె తల్లిని దర్శింపబోయెను అప్పటికి ఆర్యాంబమరణావస్థలోనుండెను. శంకరుఁడు తల్లి మరణించుననియే వచ్చెను. ఆమె పుత్రునిఁజూచి తనువుచాలించెను. అపుడు శంకరుఁడు తల్లికి పరలోకక్రియలముగించి కాశీక్షేత్రమునకేగెను. ఒకనాఁడు విశ్వనాథుడు శంకరుని బరీక్షింపఁదలచి

చండాలుని రూపమును గొని కాశీపురవీధిలోఁబోవు శంకరు నకు అడ్డముగ వచ్చుచుండెను. శంకరుఁ డాచండాలునియెదు రుగా రాకుండదని యాజ్ఞాపించెను. అపుడాచండాలుఁడు శంక రునకు మూఁడు మాటలలో వేదాంతమును బోధించి విశ్వ నాథునివలె దర్శన మొసంగి తిరోహితుఁడయ్యెను.

ఒకానొక దినంబున శంకరాచార్యులు శిష్యులతోఁ బ్రయాణము చేయుచుండెను. అతనికి దాహమెక్కడుకాగా నీరు లభించనందున సమీపమందలి కల్లుదుకాణమున కేగి కల్లుత్రాగి దప్పితీర్చుకొనెను. గురువే కల్లుత్రాగిన నేనెందు లకు త్రాగరాదని శిష్యులలోనొకడుకూడకల్లుత్రాగివచ్చెను శంకరు డాశిష్యునిఁజూచియుఁ జూడనట్లు నటించి, కొండ దూరమేగి అచ్చట కమ్మరిమూసలోఁ లోహము జలమువలె గరిగియుండుటఁ గనిపెట్టి శంకరుఁ డామూసను కరమున బట్టి కాగుచుండు యినుపద్రవమును నీళ్ళనలె త్రాగెను. అపుడు శిష్యులు కల్లుత్రాగిన శిష్యునిజూచి కరిగిన యినుప ద్రవమును నీవేల త్రాగలేదనఁగా వాఁడు తలవంచుకొని పలుకకుండెను. శంకరాచార్యులు తనలో నవ్వుచుండెను.

శంకరాచార్యులు అద్వైతమత సిద్ధాంతముల నిరూ పించి జను లామతమును అవలంభించునట్లుచేయఁదలచివిశ్వే శ్వరుని యాలయమున కేగియతనియెదుట నిలువఁబడి "పర మేశ్వరా! అద్వైత ద్వైతమతంబులలో నేది సత్యమో తెలు పుము. మీరేది సత్యమని నిరూపంతురో దానినేజనులు అవలంభింప సిద్ధముగనున్నా" రని ప్రార్థింప విశ్వనాథుఁడు ప్రత్యక్షమైఅద్వైతమత మేసత్యమైనది. ద్వైతమతము సత్య దూరమైనదని పలికెను. అపు డందఱును సంతసించి అద్వైత

మతమునే యవలంభించిరి. అంతట ఆచార్యులవారిని దర్శించుటకు కళానాథుఁడును భూసురుఁడేతెంచి పలువిధంబుల స్తుతించి యాచార్యులవారినిమెప్పించి సన్న్యాసదీక్షనొసంగుమని వేడుకొనఁగా మంచిదని సన్యాసము నొసంగి తోటకాచార్యుడని పేరిడెను.

ఒకానొక సమయమున వేదవ్యాసమహర్షి శంకరాచార్యులను పరీక్షింపఁదలచి వృద్ధబ్రాహ్మణ రూపమునమండికర్ణికా ఘట్టమునందలి శంకరుని యాశ్రమమునకు వచ్చెను. ఆచార్యు లాబ్రాహ్మణుని గౌరవించి సత్కరించెను. అంతట వృద్ధభూసుర రూపమునవచ్చిన వేదవ్యాసుఁడు శంకరాచార్యులతోఁ దర్కమునకు మొదలిడెను. అనేకదినములు వాదించిరి కాని యెవరును లొంగలేదు. అపుడు శంకరుఁడు తనతో వాదింప శక్తిగల యీముసలిబ్రాహ్మణుఁడెవఁడయియుండునని మోజించుచుండ శంకరుని ప్రథమశిష్యుఁడు సనందనుఁడు ''మహానుభావులారా! మీరిరువురును సామాన్యులుకారు ఒకరు శంకరుఁడు మఱియొకరు నారాయణుఁడు మీరు వాదమునకు గడంగ జయాపజయముల నిర్ణయింపఁగల వారెవ''రనెను. అపుడు వేదవ్యాసుఁడు తన నిజ రూపమునుజూపి శంకరుని యద్వితీయ ప్రజ్ఞను గొనియాడుచు ''అకట! ఇట్టి యద్భుత శక్తి పరుఁడు అల్పాయుష్కుఁడయియుండెను. ఇతడు తనువుచాలించిన ధర్మ్మప్రచారము సరిగాదు వారులేరని విధాతను స్మరించెను. అపుడు బ్రహ్మ ప్రత్యక్షముకాగా వేదవ్యాసుఁడు శంకరుని యాయువును వృద్ధిచేయవలెనని చెప్పెను. అపుడు బ్రహ్మ సంతసించి శంకరుని యాయుస్సును పొడిగించి తిరోహితుండయ్యెను.

అంతట వ్యాసభట్టారకుని యాజ్ఞననుసరించి శంకరుడు వేదబాహ్యములగు అధరమతలను రూపు లేకుండఁ జేసి అద్వైత మతస్థాపనము చేయుటకు మతదిగ్విజయ యాత్రకు బయలు వెడలెను. అపుడు కాశీరాజు, క్షత్రియులు దిగ్విజయయాత్రల నొనరించునట్లు శంకరులు మతదిగ్విజయ యాత్రకుఁ బోవుచు పరివారరహితముగ బోరాదని, తన పరివారముతోఁగూడ శంకరాచార్యులను మతదిగ్విజయ యాత్రను సాగించుచుండ బౌద్ధమత రహస్యములను మాయోపాయమున గ్రహించి, బౌద్ధులను జయించి ఆపాపపరిహారార్థము అగ్నిలోఁబడి మరణింపనుండెడి కుమారిలభట్టును గాపాడఁదలచిపోయెను. కుమారిలభట్టు తన్ను బ్రదికింపనలదని శంకరుని ప్రార్థించి యగ్ని యందుఁ జొచ్చి మరణించుచు ఆచార్యులను మండనమిశ్రునిఁ జూడమనెను.

అచ్చటినుండి శంకరాచార్యులు మండనమిశ్రుని కడకేగి వాదించి జయించెను అపుడు అతని భార్య భారతీదేవి నా భర్తను జయించినంతనే నీకు జయసిద్ధి కలుగదు. నన్ను గూడ జయింపనలెనని కోరెను. ఆమెతో వాదించుచుండ భారతి శంకరునకు రతిరహస్యము తెలియదని అసంబంధమగు ప్రశ్నలను వేయగా శంకరుఁడు ప్రత్యుత్తర మీయఁజాలక ఒకమాసము వ్యవధికోరి, దివ్యదృష్టితో అమరకమహారాజు మరణించెనని తెలిసికొని, అతని దేహములో ప్రవేశించి రాజును బ్రదికించి అతని రాణులవలన రతిరహస్యముల నెరింగి, భారతీదేవికడకువచ్చి వాదించి జయించెను. అపుడు మండనమిశ్రుఁడు సన్న్యసించెను. భారతి శాపగ్రస్తయై పుడమిపై అవతరించిన వాణియే గావున శంకరుని చూచి

"శంకరా! నీవు స్థాపించు మతపీఠములయందు సాక్షాత్కరించి నీ కోర్కెల నెరవేర్చుచుందు"నని వరమిచ్చి సత్యలోకమున కేగెను.

అచ్చటినుండి శంకరభగవత్పాదాచార్యులు భరత ఖండమునెల్లను బర్యటించి అన్యమతవాదులను జయించి, అనేక దివ్యస్థలములలో మతపీఠములను నెలకొల్పి అద్వైత మత సంస్థాపన మొనరించి దిగ్విజయయాత్రను చాలించి బదరికాశ్రమమున కేగి శ్రీమన్నారాయణమూర్తిని సేవించి, సజీవముగ కైలాసంబున కేగి పార్వతీపతి దేహమువ బ్రవేశించెను.

31. భక్త త్యాగయ్య

ఆంధ్రదేశమునఁ బూర్వము మురికినాఁటి బ్రాహ్మణ శాఖకుఁ జేరిన కుటుంబమున గిరిరాజను నతఁడుండెను. అతఁడు విద్వాంసుఁడును కవియునై యుండెను ఆంధ్రదేశమునఁ దన్నాదరించువారు లేనందునఁ గాబోలు రాజాశ్రయమును సంపాదింపఁగోరి దక్షిణదేశమునకు వలసపోయి తంజపుర మండలమున తిరువయ్యూరు గ్రామమునందు నివాసముఁ గుదిరించుకొని తంజావూరిని ప్రధానపట్టణ మొనరించుకొని రాజ్యమును పాలించెడి తెలుఁగురాజుల నాశ్రయించి ఆస్థాన కవియై యుండెను.

కాకర్ల గిరిరాజకవి సదాచార సంపన్నుఁడు. కొంత వరకు తపోధనుఁడను యశమునుగాంచి రాజగురువని సమ్మానింపఁ బడుచుండెను. అతనికి అయిదుగురు కుమారులు జన్మించియుండిరి. అందుఁ గడపటివాఁడు రామబ్రహ్మము. గిరిరాజవర్యుఁడు రామబ్రహ్మమునకు సీతమ్మయను కన్యకను తెచ్చి పెండ్లి యొనరించెను. రామబ్రహ్మము గూడ తన తండ్రివలెనె రామభక్తుఁ డనిపించుకొనెను. సీతారామ బ్రహ్మములకు ముగ్గురు పుత్రులుగలిగిరి. అందు జ్యేష్ఠకుమారుఁడు పంచనదేశ్వరుఁడని పిలువఁబడెను. ద్వితీయపుత్రుని రామనాథుఁడని పిలుచుచుండిరి. మూఁడవవానిని త్యాగయ్య యను పేరుతోఁ బిలుచుచుండిరి. అతఁడే కడపట భక్త త్యాగయ్య. త్యాగరాజు అని ప్రసిద్ధికెక్కెను.

రామబ్రహ్మముగారి పుత్రులలో మొదటి యిద్దరును తాత తండ్రినలె విద్వాంసులు గాకుండిరి. అందులకు వగచుచు రామబ్రహ్మము మూఁడవ మఁద్దుల పుత్రుఁడగు త్యాగయ్యనైన విద్వాంసునొనరింపఁబ్రయత్నమొనరింప బూనెను. రామబ్రహ్మముమూఁడనుమూఁగనియందెక్కుడు ప్రేమఁగలిగి యుండుటచే బాలశాలలఁబంపక ప్రారంభ విద్యను తానే యింటి బాగుగ నేర్పెను త్యాగయ్య తండ్రి చెప్పిన చదువును శ్రద్ధతో నేర్చుకొనుచు మంచిపండితుఁడు గాగలఁ డనిపించుకొనెను. అందుచేఁదండ్రి తానే సంస్కృత మును గూడ నేర్పుచు కావ్యనాటకాలంకారములఁ గూడ నేర్పించెను.

త్యాగయ్య కెనిమిదవ సంవత్సరము రాగానే యతని తండ్రిఉపనయనము ముగించితంజావూరికిదగ్గరనున్న పంచన దక్షేత్రమునందుండు సంస్కృతకళాశాలలో జదువుచెప్పింప దలఁచి కుమారుని యొంటరిగఁబంపుట కిష్టములేక తన కుటుం బముతోఁ గూడ నటఁజేరెను. త్యాగయ్య కళాశాలలోఁ జదివి యచిరకాలముననె మహాపండితుఁడాయెను. అతఁడు సాహిత్యముతోపాటు సంగీతమునుగూడ నేర్చు కొనవలెనని పాటుపడుచుండుట రామబ్రహ్మముగారు తెలిసికొని తగిన సంగీత పండితులు లేనందుకు మిక్కిలి విచారపడుచుండెను.

అపుడు తంజాపురమును పాలించు శరభోజీరావు సంగీతప్రియుఁడై తనయాస్థానమున సొంటివేంకటరమణయ్య యను సంగీతపండితుని నియమించెను. ఆపండితునితో రామ బ్రహ్మముగారు మైత్రి సంపాదించుకొని త్యాగయ్యను శిష్యునిగాఁ జేర్చుకొని సంగీతవిద్యను నెర్పవలెనని యడిగెను.

అందుకు వేంకటరమణయ్యగారు సమ్మతించి త్యాగయ్యకు సంగీతమును ప్రారంభించి నేర్పఁదొడంగెను. అదేమిచిత్రమో గురువు చెప్పిచెప్పకముందె త్యాగయ్య గురువు చెప్పినదానిని గ్రహించుచుఁ ద్వరలో గురువునకు సమానుఁ డనిపించుకొనెను. ఒక్కొక్కపుడు వేంకటరమణయ్యగారు త్యాగయ్య సంగీతమునఁ దన్ను మించగలడని చాటుచుండెను.

అంతలో త్యాగయ్యతల్లి మరణించెను. అంతకుముందె రామబ్రహ్మము మొదటి యిద్దరిపుత్రులకుఁ బెండ్లి జేసియుండెను. ఇఁక మూఁడవ కుమారుఁడగు త్యాగయ్యకు గూడ వివాహమొనరించి తనభారమును తగ్గించుకొనఁదలఁచెను. అత డనేక చోట్ల వెదకి కమలాంబయనుకన్యకను దెచ్చి త్యాగయ్యకు వివాహమొనరించెను. ఆదంపతులు సంతోషముగఁ గాలము గడుపుచుండిరి. కమలాంబ అన్ని విధములఁ ద్యాగయ్యకుఁ దగినభార్య యనిపించుకొని కాపురము సాగించుచుండెను. అంతఁ గొన్నాళ్ళకు రామబ్రహ్మము గూడ పరలోకమున కేగెను. త్యాగయ్య కమలాంబతో రామభక్తుడై కాలమును గడుపుచుండెను.

కమలాంబా త్యాగయ్యలు రామభక్తులై కొంతకాలము సుఖముగ కారమును బుచ్చుచుండ ఒకనాఁడు కమలాంబ యిష్టదేవతయగు తులసి స్వప్నమున దర్శనమిచ్చి, ''కమలాంబా! నీవు పరమభక్తురాలవు. నీభక్తికి మెచ్చితిని. నీవు త్వరలో మరణించి రాముసన్నిధినిఁ జేరఁగల'' వని చెప్పెను. అపుడాసంగతికమలాంబ భర్తకెతింగించి ''ప్రియా నాపుణ్యము ఫలించినది. రాముఁడు నన్ను బిలుచుచున్నాడు నేనాతనిపదముల భజింపఁబోదును. మీరు నాకై వగవవల''

దని చెప్పి, కొన్ని దినములలో మరణించెను. భార్య చెప్పినట్లు ధైర్యముతో నుండఁదలఁచెను కాని భార్యావియోగమాతని దుఃఖసాగరమున ముంచి తేల్చెను.

అంత నొక పండితుఁడు భార్యావియోగమునకు గురి యైన త్యాగయ్యకుఁ దన బిడ్డనిచ్చి అతని దుఃఖమును బాప నించెను. అందుకు త్యాగయ్య సమ్మతింపక పోయెను. అపుడు సోదరులువచ్చి త్యాగయ్యను బ్రతిమాలి వివాహమునకుఁ సమ్మతింపఁజేసిరి అందుకు త్యాగయ్య ''రామా! నీవు మఱల నన్ను సంసార సాగరమునఁ దపింపఁబూనితివా. కానిమ్ము. నీసంకల్పము నెఱవేరుకొను''మని పండితుని కూఁతురగు ధర్మాంబను పత్నిగా స్వీకరించెను. కమలాంబ లేనిలోపమును ధర్మాంబ తీర్పఁగలిగెను. ఆమె రామ భక్తురాలై సదా త్యాగయ్య రామయ్యల పదసేవ యొనరించుచుండెను.

ఒకనాఁడు త్యాగయ్య పూజామందిరమున రామ విగ్రహముయెదుటఁ గూర్చుండి రామునిఁ గీర్తించుచుఁ దన్మయావస్థలోనుండెను. అపుడు త్యాగయ్యను దర్శింపగోరి ఒక యోగిపుంగవుఁడు వచ్చెను. త్యాగయ్య రామునిలోలీనమై యాయోగివచ్చినదాని గమనింపలేదు. ఆయోగి త్యాగయ్య రామభక్తికి మెచ్చుకొనుచు నిలఁబడి యుండెను. అంతఁ గొంతతడవునకు త్యాగయ్య కనులఁదెఱచి, యోగినిఁగని యాతనిపాదములమీఁద వ్రాలి తుమింపఁగోరెను. అవల త్యాగయ్య యోగిపుంగవునితో భక్తితత్వమును గుఱించి చర్చించి, తనకు మోక్షమార్గమును జూపఁ బ్రార్థించెను. అందు కతఁడు ''నాయనా! నీవు రామభక్తుఁడవు. నీకుఁ

దెలియని దేమియు లేదు. ఏమో అడుగుచున్నావు. నీకోర్కె-దీర్చెదను'' అని రామతారకము ఉపదేశించి తొంబది యాఱుకోట్లవఱకు జపింపుమనెను. అందుకు త్యాగయ్య సమ్మతించి ఆయోగినర్యుని తన కథితీఁగమ్మని వేఁడుకొనెను. ఆయోగి మంచిది, ఇదిగో ఈతాళపత్రగ్రంథమును నీకడ నుంచుము. నేను కావేరిలో స్నానమొనరించి వచ్చునని వెడలెను.

అవలఁ త్యాగయ్య యోగి మనయతిథిగ నుండుటకు సమ్మతించి కావేరిఁ స్నానమొనరించి వచ్చునని వెళ్ళెనని ధర్మాంబతో ననియెను. అపుడామె తివిరిపడి మధురపదార్థ ములతోటి వంటముగించెను. ఎంతసేపు కనిపెట్టుకొనియుండి నను యోగి రాకుండెను. అతిథినచ్చనఱకు భుజింపరాదని భార్యాభర్తలు నిశ్చయించిరి. త్యాగయ్య రామధ్యానా తత్పరుఁడై మఱల యోగనిద్రఁ జెందెను. ధర్మాంబ రామ నామమును జపించుచుండెను. 'శ్రీరాముఁడు తన భక్తుఁడు భుజింపకుండుటఁజూచినిదురలోనాతొక్కి తక్కరించి ''నాయనా! నీవు ధన్యుఁడవు. నీకు మంత్రోపదేశ మొనరించినది నారదుఁడు, అతఁడొసంగిన గ్రంథము స్వర్ణమయము. ఆగ్రంథము వలన నీవు లోకము నుద్ధరింపఁగలవు అని చెప్పెను. అపుడు త్యాగయ్య నిదురనుండిలేచి స్వప్నవృత్తాంతమును ధర్మాంబకు దెలిపి యిరువురును తన్మయులై భుజించి రామసంకీర్తన జేయుచుండిరి.

అవల త్యాగయ్య నారదమునియుపదేశించిన రామతారకమంత్రమును తొంబదియాఱుకోట్ల సార్లు జపింప మొఱఁపెట్టెను. అతఁడు పట్టఁబట్టి భక్తితో జపించుచు

తొంబది యాఱుకోట్లు పూర్తియొనరింపఁగనే శ్రీరామచంద్రమూర్తి సాక్షాత్కరించెను. ఆ రామమూర్తిని గన్నులార జూచిన త్యాగయ్య ఆ మూర్తిని వర్ణించుచు సంగీత మొనరింపనాఁగెను. త్యాగయ్యకీర్తి సర్వదిశల వ్యాపించెను. తంజపురాధీశ్వరుఁడు శరభోజీ త్యాగయ్యను తనయాస్థానమందు సంగీత విద్వాంసుఁగా నియమించి అతఁడు కోరినధనము నొసంగఁ దలచెను. అప్పుడుత్తోడనకోర్కిని త్యాగయ్యకుఁ జెప్పిపంపెను. రాజసందేశమును విన్న త్యాగయ్య మిక్కిలి చింతించెను. ఒకటి రామునిసేవ రెండవది రాజసేవ. ఈ రెండుసేవలలో నేదియుత్తమమైనదని యోజింపనాఁగెను. కడకు రామసేవను మించెడి సేవలేదని నిశ్చయించెను. రామభక్తుఁడు రాజభక్తునకు కాఁజాలఁడని చెప్పిపంపెను.

ఆ వార్తలవిని ప్రభువు మిక్కిలి కుపితుఁడై త్యాగయ్య నెటులైనఁ దన యాస్థానమున జేరునట్లు ప్రోత్సహింప నతని సోదరులఁ గోరెను. అంతకు త్యాగయ్య సోదరులు రాజాను గ్రహమును బొందిన విశేషధనము లభించునని సోదరుని యొద్దకేగి యెన్నివిధములనో చెప్పిచూచిరి, అతఁడు వారి యాసలకు లొంగక రామభక్తుఁడు రామభక్తుఁడే కాని రాజ భక్తుఁడు కాఁడని పలికెను. అందుకు జ్యేష్ఠసోదరుఁడు మిక్కిలి కోపముఁగలవాఁడై సడిసేయి త్యాగయ్య పూజించు రామ విగ్రహమును యెవరికిఁ దెలియకుండఁ దీసికొనిపోయి కావేరి నది ప్రవాహమునఁ బడవేసెను.

త్యాగయ్య యుదయమున నిదుర లేచెను. కాలకృత్యములఁ దీర్చి స్నానాతుఁడై పూజామందిరమునకేగి చూడఁగా

రామచంద్రుని విగ్రహము మాయమై యుండెను. ఆగదిని పలుమారు శోధించెను. ఆవల గృహమును గాలించెను. ఎచ్చటను కనఁబడ లేదు. ధర్మాంబ చూచి నాథా! ఏమటుల వెదకుచున్నారు. ఏమి పోయినది. చెప్పుడు. నేనును వెదకి చూచెదను. అని యడుగగా, త్యాగయ్య ఏమున్నది, నా ప్రాణము పోయినది అని బదులు చెప్పగా నామె నిక్కము వచింపుడని ప్రార్థించెను. అందుకు త్యాగయ్య మన రాముడు మాయమైనాఁడు. ఇఁక గతియేమనెను. అపు డామె యదరి పడి భర్తతోఁ గలిసి యిల్లంతయు వెదకి వేసరి దిగులతోఁ గూర్చుండిరి.

అపుడు త్యాగయ్య అనేకవిధముల రాముని ప్రార్థించి చూచెను. ఏమియు లాభము లేకపోయెను. అతడు ''నా దేవుఁడు లేనియింట నేనుండఁజాలను. నారాముఁ డెందేగెనో వెదకి చూచెదను. ఎందు దాగెనో కనుఁగొని తీసికొనివత్తును అతఁడు కనఁబడి మఱల నావెంట రానిచోఁ ప్రాణత్యాగ మొనరింతును.'' అని ధర్మాంబను రామస్మరణ మానవల దనియు, త్వరలో రామచంద్రునిఁ గొడ్కొనివత్తు ననియుఁ జెప్పి యిలువదలి పోవుచుండ ఆతని సోదరులు చూచి తమ కేమియుఁ దెలియనట్లు నటించిరే కాని త్యాగయ్యకున్న తెరం గెఱింగించి నిలుపఁ ప్రయత్నింపక పోయిరి. త్యాగయ్య తీర్థయాత్రల కేగి రామునిఁ దేదలఁ చెను.

త్యాగయ్య మొదట శ్రీరంగమున కేగెను. అచట శ్రీరంగనాథుని సేవించి ప్రార్థించెను. శ్రీరాముని విగ్రహము లభింప లేదు. అచ్చటినుండి దివ్యక్షేత్రంబగు కంచికేగి వరద

రాజస్వామిని సేవించి భక్తితోఁ గీర్తించి రామవిగ్రహమును దెచ్చియిమ్మని వేడెను. వరదరాజు కనికరింపలేదు. అచ్చటి నుండి కలియుగవైకుంఠమనఁబడు తిరుపతికేగి యేడుకొండల నాలోహించి దేవుని మూలయమున కేగెను. వెంకటాచల పతిని దర్శింపఁగోరెను. అందలి యధికారులు డబ్బులేకున్న దర్శనము లభింపఁదనియు, స్వామి తెరచాటున నుండుటచే దర్శన మసాధ్యమనియుఁ జెప్పిరి. త్యాగయ్య అనేకవిధముల వారనిఁ బ్రార్థించిచూచెను. అధికారులగాను, అర్చకులకును కనికరముకలుగలేదు. అపుడు త్యాగయ్య 'ఓవేంకటేశ్వరా! నీభక్తులకు దర్శన మీయకపోయిన భక్తద్రోహకుఁడను కీర్తి నిలువఁగదా! దర్శన మిత్తువా లేదా' యని కీర్తింప మొదలిడెను. అప్పుడు వేంకటనాయకుఁడు తానే తెరను తొలగించి త్యాగయ్యకు దర్శనమిచ్చెను. అదిచూచి అధికారులును అర్చకులును సిగ్గుచేఁ దలవంచుకొని త్యాగయ్యను క్షమింపఁ గోరిరి. శేషాద్రి రమణుని మనసార సేవించి వచ్చుచుండఁగా అతని చిన్ననాఁటి స్నేహితుఁడు సుందరేశ్వరుఁడు చూచి తనయూరికి రమ్మని పిలుచుకొనిపోయెను.

సుందరేశ్వరుని యింట గొన్నిదినములుండి తన రామ విగ్రహమును వెదుక బోవలెనని ప్రయాణమాయెను. సుందరేశ్వరుఁడు తన మిత్రుని సత్కరించి, యొకపల్లకి నెక్కించి సాగనంపెను ఆపల్లకిలో గూర్చుండి యరణ్యమున ప్రయాణమొనరించుచుండెను, ఎవరో దనికు డేగుచున్నాడని చోరులు పల్లకిని వెంబడించి రాలతో దూరమునుండి విసరుచుండిరి. ఆ దొంగలు రువ్వురాళ్ళు మరల వారికే దగులుచుండెను. ఔరా! ఇదేమి చిత్రమని వారు చూడఁగా నెవరో యిద్దరు

విలుకాండ్రు త్యాగయ్య కూర్చుండిన పల్లకి ప్రక్క-న నిలిచి యుండిరి.

అపుడు దొంగలు పరుగిడివచ్చి పల్లకి యెదుట నిలిచి చేతులు జోడించి మహానుభావా! మా తప్పు క్షమింపుడు మేము మిమ్ములఁ దోచుకొనిపోనెంచిన చోరులము. మిమ్ముల రాళ్ళతోఁ గొట్టి బాధింపఁ జూచితిమి, ఆశీలలు మాకేతగిలి బాధింపఁజాల్చెను. ఎవరో యిద్దరు కోదండముల ధరించి పల్లకిప్రక్క-న వచ్చుట జూచితిమి ఇపుడు వారు కనబడుట లేదు. మాయందు దయయుంచి వారెవరో తెలుపుడని ప్రార్థించిరి. అందుకు త్యాగయ్య వారిరువురు రామలక్ష్మణులు కాఁబోలు. మీరు వారినిఁ జూచితిరి కాని ఆభాగ్యము నాకు లేకపోయెను, మీరు ధన్యులు మీజన్మము సార్థకమాయెనని వారికిరామతారకముపదేశించెను. వారు త్యాగయ్యశిష్యులై పల్లకి ననుసరించిరి. అందరును రాత్రి కొక గ్రామము జేరిరి.

ఆగ్రామమునందు త్యాగయ్య ఒక బ్రాహ్మణునియింట నిలిచెను. అర్ధరాత్రివేళ అందరును - గాఢనిద్రలో నుండునపుడు ఒక బ్రాహ్మణుఁడు దప్పిగొని భార్యతోకూడ వచ్చి యింటిలోని వారిని పిలిచిరి. ఆ పిలుపు లోపలివారికి వినబడ లేదు. అప్పు డాబ్రాహ్మణుఁడు పెరటిగోడ దుమికి లోపలకేగి యైన పిలుతమని గోడదూకెను. ఆ బ్రాహ్మణునికి చావు దాపురించెను గాఁబోలు గోడనానుకొనియున్న బావిలో పడి మరణించెను. అంతలోఁ దెల్లవారెను. ఆబ్రాహ్మణుని భార్య భర్త మరణించెనని యేడ్వసాగెను. అందరును గలిసి బావి నుండి శవమును దీసి నేలపైఁ బరుండబెట్టిరి.

ఆదృశ్యమును గని త్యాగయ్య క్షణికరించి వెంటనే తంబుఱ మీటుచు రామసంకీర్తనమును ప్రారంభించెను. అదేమి విచిత్రమో కాని శవము కడలి మెల్లగ లేచి కూర్చుండెను. అందరును ఆశ్చర్యముతో త్యాగయ్యను కొనియాడ సాగిరి. ఆరీతి త్యాగయ్య రామవిగ్రహము లభింపనందులకు జింతించుచు కావేరినదిని సమీపించెను. ఆ నదిలో స్నాన మొనరింతమని దిగి ప్రవాహమున గ్రుంకులిడుచుండ చేతి కేదియో తగిలెను. అదేమో చూతమని తీసికొని చూడగా అది త్యాగయ్య పూజించెడి రామవిగ్రహమై యుండెను. అపరిమితానందముతో త్యాగయ్య తన రాముడు తనకు లభించెనని గృహమునకేగి పూజామందిరమున నిలిపెను. ఎప్పటిలనే భార్యా భర్తలు రాముని సేవించుచుండిరి.

అంతే గొన్నాళ్ళకు ధర్మాంబ గర్భము ధరించి ఆడ శిశువును ప్రసవించెను త్యాగయ్య ఆ శిశువునకు సీతాదేవి యని నామకరణ మొనరించి ప్రేమతోడ పెంచుచుండెను. అప్పటికే త్యాగయ్య శిష్యులు ప్రబలి అతని మహిమను దేశ మున వ్యాపింపజేసిరి. త్యాగయ్య మహిమను విన్న తిరు వనంతపురమును పాలించు రాజు త్యాగయ్యను తన యాస్థాన మునకు బిలిపించుకొని యాతని సంకీర్తనల విని గుతూహ లుడై తన యాస్థాన సంగీత పండితునితో త్యాగయ్యను బిలుచుకొని రమ్మని పంపెను. అతడు త్యాగయ్య కడకు వచ్చి తనరాజు కోరిక్కను మన్నింపుమని ప్రార్థించెను. అందుకు త్యాగయ్య "రామాశ్రేయమును వీడి రాజాశ్రేయ మున కీ త్యాగయ్య రానని"నని చెప్పి పొమ్మనెను.

అపుడు రాముడు నిరంతరము తన్ను భజించు త్యాగ
య్యను సంసారబంధమునుండి తప్పింపదలచెను కాబోలు
యున్నటులుండి ధర్మాంబ పరమపదించెను. అందులకు
త్యాగయ్య విచారపడక రామభజన కిఁక యే యాటంకము
లేదని భావించెను.

అప్పటినుండి త్యాగయ్య నిరంతరము రామునిఁ గీర్తిం
చుచు కృతుల రచింప మొదలిడెను. ఆ భాగవతోత్తముఁ
డెన్ని కీర్తనల వ్రాసెనో కాని భక్తులకు సుమారు ఇరువది
నాలుగువేల కృతులు లభించినవి. ఒకనాఁడు నారదుఁడు
త్యాగయ్య స్వప్నమున దర్శనమిచ్చి నాయనా! నీ పుణ్యము
ఫలించినది. ఒక నెలలో నీకు మోక్షప్రాప్తియగునని సెల
విచ్చెను. ఆ స్వప్న వృత్తాంతమును శిష్యుల కెరిఁగించి
వారిని నిరంతరము రామసంకీర్తనలఁ గావింపఁగోరెను.

అంతలో శ్రీరామమూర్తియే స్వప్నమున దర్శన
మొసంగి తొమ్మిదిదినములలో నీవు నాతో నైక్యమొందగల
వని చెప్పి యదృశ్యుఁడయ్యెను. అపుడు త్యాగయ్య పుత్రియగు
సీతాదేవిని రమ్మని "అమ్మా! మన రామవిగ్రహము నేమా
రక పూజించి తరింపుము" అని చెప్పి తొమ్మిదవదినమున
రామాజ్ఞ ననుసరించి రామునిలో నైక్యమైపోయెను.

ఆంధ్రభక్తాగ్రేసరుఁడును, భారతగాయకశిఖామణియు
నగు త్యాగయ్య రామునిలోఁ కలిసి, త్యాగరాజకీర్తనలఁ
బాడి మనలను రామునిఁ జేరఁగోరెను. రామభక్తుఁడగు
త్యాగరాజు అగోచరుఁడై మనమధ్య తిరుగుచున్నాఁడు.

---

52. భక్త సమర్థ రామదాసు

కలియుగము పాపభూయిష్టమనియు, ఈ యుగమున పుణ్యపురుషులకుఁ దావు లేదనియుఁ గొలుస్తరనుచుందురు. భగవంతునకుఁ బక్షపాతబుద్ధి యుండదని గ్రహించినవారట్లుఁ దలపరు. భగవంతుఁడు కాలానుసారము యెపుడెచట యెవరిని సృష్టింపవలెనో అపుడచ్చట ఆయా వ్యక్తిని జన్మింపఁ జేయుచుండును.

భారతదేశము సనాతన హిందూధర్మములకు జన్మస్థానము. అట్టి భారతదేశము హిందూమతమును ద్వేషించు తురుష్క ప్రభువులచేఁబడెను. ఆ మత ద్వేషులు హిందూ సనాతనధర్మ నృష్టిమును సూకటివేరుతోఁగూడ బెరికి వేయుచు ఆ స్థానమున మహమ్మదీయ మతధర్మసృష్టిమును నాట దలపెట్టిన సమయమున భగవంతుఁడు,

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్
ధర్మసంస్థాప నార్థాయ సంభవామి యుగేయుగే"

అను వాక్యముల మరువక భారతదేశమున హిందూమత వినాశనముగాకుండ - మతము నుద్ధరింపఁగల వ్యక్తిని జన్మింపఁ జేయఁదలఁచెను. పదునేడవ శతాబ్దమునం దట్టి వ్యక్తి జన్మింపనలసిన యవసరమేఁ దెంచెను.

ఏ మహానది పుణ్యజలంబులఁ గ్రుంకులిడిన సమస్త పాపములు నశించునో అట్టి గంగానదియొడ్డున జంబూనగరమను గ్రామమువెలయును. ఆగ్రామమునందు బీదబ్రాహ్మణ

కుటుంబముండెను. ఆ బ్రాహ్మణదంపతులు బీదవారైనను తమవంటి బీదలనుగాంచి పరితాపమును వెల్లడించుచుఁ దగినట్లు సాయపడుచుండిరి. భోజనసమయమున కెవరైన యతిథి వచ్చినచో ముం దాతని సత్కరించి యీవల తాము భుజించెడివారు. వారింట భూతదయకు తోడు లైనభక్తియు నిండియుండెను. ఆభూసురుఁడు శ్రీరాము నుపాసించు పరమభాగవతోత్తముఁడయి విజ్ఞానసంపన్నుడయి యుండెను. ఆగ్రామపు జనులందరు వారియందు భక్తిగలవారై సత్కరించుచుండిరి.

ఆ బ్రాహ్మణునిభార్య అందమునకుఁ దగిన సుగుణవతియై భర్త కన్నుసన్నలమెలఁగుచు భర్తతోఁగలిసి రామచంద్రుని సేవించుచుండెను. ఆ దంపతులు ప్రతిసంవత్సరము చైత్ర శుద్ధ నవమి మొదలు పగిదినములు అత్యంత భక్తితో వారిశక్తి ననుసరించి రామోత్సవముల సేయుచు భక్తుల రావించి సత్కరించి సేవించుచుండిరి. వారికి సంతానము లేని కొరతతప్ప యితర కోరిక యే లేకుండెను.

ఎప్పటివలెనె వారొకసంవత్సరమున చైత్రమాసమందు రామోత్సవము మహోత్సవభక్తితో జరుపుచుండిరి. ఒకనాఁటిరాత్రి యుత్సవానంతరము నిద్రించుచుండ వారికి శ్రీరామభద్రుఁడు ప్రత్యక్షమై "మీభక్తికి మెచ్చితి. మీసేవ నా కానందమును గూర్చినది. నాభక్తాగ్రేసరుఁడగు ఆంజనేయుని మీకు తనయుఁడై జన్మించునట్లు చేయుదును" అని పలికి యదృశ్యుఁడాయెను. ఆ పదిదినములు రామోత్సవముల జరిపి భక్తుల నాదరించి పంపిరి.

అంతఁ గొన్నాళ్ళకు బ్రాహ్మణునిభార్య గర్భమున్ ధరించెను. ఆవల నవమాసములు దాటిన తర్వాత ఒక శుభ

ముహూర్తమునం దొక మగశిశుపుజన్మించెను. ఆశిశువునకు ఆంజనేయునిపేర ''రామదాసు'' అనినామకరణ మొనరించిరి బిడ్డలులేరని పరితపించువారికి పుత్రుడు జన్మించుటచే దలితండ్రులకంటె యెక్కువగ గ్రామవాసులందఱును ఆనందించిరి. బాలుడు అల్లారుముద్దుగా పెరుగుచు పంచవర్ష ప్రాయుడయ్యెను.

అయిదవయేట మంచిపండితునిచేఅక్షరాభ్యాస మొనరించి అతనికడినె వదలిరి. ఆంజనేయుని యంశమునజన్మించిన యీబాలుడు గురువుచెప్పి చెప్పకముందె చెప్పెడిసంగతుల గ్రహింపజాలియుండెను. అతడు సుమారునాలుగై దేండ్లు దాటకపూర్వమె సకలవిద్యలలోఁ బాండిత్యమును సంపాదించెను. అతడు రామభక్తుడై సదారామచరణ సేవాదురంధరుడైయుండెను అతడు తోడిబాలురఁజేర్చి ''బాలభక్త సంఘము''ను స్థాపించెను. అందఱునుగలిసి రామసంకీర్తన మొనరించుచు జనులలో రామభక్తిని నెలకొల్పుచుండిరి. రామదాసు రామభక్తినిగని అమ్మలక్కలుఅతనినితమయింటికిఁ బిలుచుకొనిపోయి మంచి తినుబండములనిచ్చి పంపుచుండిరి.

అంత రామదాసునకు పెండ్లియీడు వచ్చెను. తలిదండ్రులు పెండ్లిచేయవలెనని మంచి సంబంధమునకై వెతకి వెదకి చక్కని కన్యకను జూచిరి. అంత వివాహ ముహూర్తమును సహితము నిర్ణయించిరి. ముహూర్తదినమున పెండ్లికూఁతురు నలంకరించి తెచ్చి పెండ్లిపీటలమీఁదఁ గూర్చుండనియమించి, మంగళస్నానమొనరించి వచ్చి పీఁటమీఁద గూర్చుండరమ్మని రామదాసును బిలచిరి. సర్వకాల సర్వా

వస్థలయందు రామధ్యానపరాయణుఁడై యుండిన రామదాసు పెండ్లిమాట విన్నంతనే యదిరిసడెను. ఎవరికిపెండ్లి. పెండ్లి ప్రయత్నము జేయుటకుముందు నన్నడిగితిరా. నాకోరికపై కేదా మీ రాప్రయత్న మొనరింపవలెను. ఇది అన్యాయము అనుచితము. నే నితరులతో సంబంధములేకుండ నాయిష్టము వచ్చిన యేమూలనోపడి రామధ్యాన మొనరించుకొనుచుండ నన్ను సంసారకూపమున బడద్రోసి రామధ్యానమున కంత రాయము గలిగించుట ధర్మముకాదు. సాగరము నీదవచ్చును గాన సంసారసాగరము నీదుటకు బ్రహ్మాకైనను తరము కాదు. సంసారసాగరమునం దాశయే జలము మన్మథుఁడే గాలి. కామమే తరంగములు. భార్య సుడిగుండము. సంతానమే మొసళ్ళు అట్టి అగాధమును అనంతమును నైయున్న సంసారసాగరమున బడద్రోసి నటకమునకు బంపుటసరియా నాకో పెండ్లివలదు, ఈప్రపంచ సుఖములే నాకక్కఱ లేదు. అని యొకనిముసమునం దచ్చటినుండి పాఱిపోయెను.

అపుడు పెండ్లికివచ్చిన బంధుమిత్రులు రామదాసును పట్టి తెచ్చి పెండ్లి ముగింపఁగోరి వెదకిరి. అతఁడెవరికినికనఁ బడకుండ ఎచ్చటికోవెళ్ళెను. అపుడు పెండ్లి పెద్దలు రామదాసు ఆంజనేయుని యంశమున జన్మించెను. ఆంజనేయుఁడు అస్ఖలిత బ్రహ్మచారి. రాముని అంతరంగభక్తుఁడు, అందువలన రామదాసుకూడ అస్ఖలిత బ్రహ్మచారియై రామభక్తుఁడగుటలో వింతయేమున్నది. అతని మనస్సును త్రిప్పుటకు మనకు వీలుపడదు, అని తలిదండ్రులఁజూచి "మీరు పుణ్యాత్ములు. ఇట్టికుమారుఁడు జన్మించుటచే మీజన్మము పరమ

పావనమైనది. అతనిగురించి బెంగగొనక మీరును రామ భజన మొనరించుట మంచి''దని యూరడించిరి.

ఆవిధముగా కల్యాణమండపమునుండి తప్పించుకొని పోయిన రామదాసు సమీపగ్రామములందుండిన చో తన బంధుమిత్రు లేతెంచి మరలఁ బెండ్లిఁ జేయఁ గొనిపోదురని యరణ్యములలో దాఁగెను. అతఁడొకపొదిరింటఁ గూర్చుండి పవిత్రహృదయముతోఁ గరముల ముకులించి నిమీలిత నేత్రుఁడై ''రమావల్లభా! దానవాంతకా! భక్తపాలకా నీమహిమ యనంతము. నీవు కరుణాసముద్రుఁడవు. ఎందరి భక్తులకో సాక్షాత్కరించి మోక్షమును ప్రసాదించితివి. ఈదీనుని ప్రార్థన నీకు వినఁబడలేదా? శ్రీపతీ! జానకీరమణా! నామొరాలింపుము. నీదయారసమును నాపై జిల్కరింపుము రామచంద్రా! నాకీశరీరము నొసంగితివి. దానిని మరలనీలోఁ గలుపుకొనుము. నేఁగోరునదంతయే. నా యీ శిరమును నీ పదపద్మములకడనిడి నమస్కరింపనిమ్ము. ఈ నాకన్నులతో నీదివ్యమంగళ విగ్రహమును జూడనిమ్ము. నా చెవులతో నీనామసంకీర్తనను వననిమ్ము. ఈనోట నీ నామము నుచ్చరింప జేయుము. ఈ హస్తములతో నిన్ను బూజింపనిమ్ము. పాదములతో నీసన్నిధికి నడపింపుము. నాకేమియు వలదు. నే నీపాపిలోకమున నుండఁజాలను. నన్ను త్వరలో నీసన్నిధికిఁ జేర్చుకొనుము అని ప్రార్థించుచు ధ్యానసమాధిలో బడి యుండెను.

అపుడు అంజనకుమారుఁడు ప్రసన్నుఁడై యెదుట నిలిచెను. అపుడు రామదాసు వాయునందనునకుఁ గరముల జోడించి, భక్తశిఖామణీ! ఈదీనుని బరీక్షింపవచ్చితివా?

నాభక్తిని సంశయించుచుంటివా? నేను నీ ప్రేమకుఁ బాత్రుఁడనుకానా? అటులైన యిటకేలవచ్చితివి. నా రామధ్యాన మునకేల అడ్డపడవచ్చితివి, పొమ్ము, నేను రాముని సేవించుట మానను, అతఁడే నాకు దిక్కు– నాతల్లియు దండ్రియు గురువు దైవము ప్రాణము సర్వము శ్రీరామచంద్రుఁడే శ్రీకోదండ రాముని విగ్రహమును జూడఁగోరుచున్నాను. ఆతని పాద ములమీఁద వ్రాలి కన్నీటినిగార్చి ఆత్మానందమొనరింపు మని వేఁగోరుచున్నాను, నీవు నిజముగ శ్రీరాముని యంత రంగ భక్తుఁడవేని శ్రీరాముని నాకు జూపింపుము తక్షణము వెళ్ళి రామచంద్రుని దోడ్కొ–నిరమ్మని ప్రార్థించెను.

అందుకు ఆంజనేయుఁడు సంతసించి "రామదాసూ! భీతిల్లకుము, నీహృదయము నిర్మలమైనది. నీదీక్ష ప్రశంసింప దగినది. నీకోర్కి– మునిజనసమ్మతమైనది, నాయనా! నీవు సామాన్యుడవుకావు, నే నెన్నిదినములు నన్నుమించిన రామ భక్తుఁడు లేడనియనుకొంటిని, ఇపుడు నీవు నన్ను మించితివి. నేను నీకు రామచంద్రుని జూపవలెనా? శ్రీ సీతారాముఁడు భక్తపోషకుఁడుకదా. అతఁడు సదా తనభక్తులను కనిపెట్టి వారివెంట తిరుగుచుండును. శ్రీరామునకు నే నెట్టివాఁడనో నీవును అట్టివాఁడవే. అతఁడు త్వరలో నీకు సాక్షాత్కరింప కుండ నుండఁజాలఁడు అని మాయమైపోయెను.

అపుడు రామదాసుకు ధైర్యమువచ్చెను. అతనికి శ్రీరామానుగ్రహమువలన కవితాధార యలవడెను. అప్పటి నుండి శ్రీరామచంద్రునిఁ గీర్తించుచు రెండువందల శ్లోక ములు రచించెను. అతడు పరిసరగ్రామములకేగి భిక్షాన్న మును గ్రహించి యొకపూటమాత్రమే భుజించుచు, మఱల

అడవికేగి పాదలమాటునఁజేరి సదారామధ్యాన శ్లోకములను చదువుచు కాలము గడుపుచుండెను. అపుడు మరల హనుమంతుఁడు సాక్షాత్కరించి "రామదాసూ! నీవు రామచంద్రమూర్తిని దర్శింపఁగోరుచున్నావు. అటులైన నీవు ఆషాఢమాసమున శుక్లపక్షద్వాదశినాఁడు పండరిపురమును జేరుము. అనాఁడు పండరిలో మహోత్సవము జరుగును. అపుడు కోదండరామమూర్తి నీకు ప్రత్యక్షమయి నీ మనోవాంఛను దీర్పఁగలఁడు," అని చెప్పి అంతర్ధానమయ్యెను.

ఆపలుకుల విన్నంతనె రామదాసు సంతోషముతో గంతులన్నైచుచు పండరిపురమును జేరుకొనెను. అప్పటికె నానాదేశములనుండి సాధువులు, భక్తులు వచ్చిచేరియుండిరి. అపుడు రామదాసు చంద్రభాగానదియందు స్నానమాచరించి ఆలయమహాద్వారము కడకేగి ఆంజనేయుని ముందు దర్శించెను. ఆవల లోపలికేగి చూచెను. ఇటుకరాతిపై వెలిసెడి పాండురంగఁడొకనులఁబడెను. రామదాసునోరుచప్పరించెను. అతనికిఁ దృప్తికలుకలేదు. అతఁడు శ్రీరామచంద్రా! నీవు పండరిపురమునం దుంటివనియు, నాకు తెప్పక దర్శనమిచ్చుటయేకాక నామనోవాంఛలఁ దీర్తువనియు నియంతరంగ భక్తుఁడు మారుతిచెలవిచ్చెను. కొండంతఆశతోఁ బయలుదేరి వచ్చితిని. నాయాశ నిరాశయగునట్లున్నది. నీవెందో దాఁగియుంటివి, సీతమ్మగాని లక్ష్మణ భరతశత్రుఘ్నులు కాని కనఁబడరు. మారుతియన్న యెచ్చటనో వెలుపలనున్నాడు. రామచంద్రా! ఎందరిభక్తులనో రక్షించిన నీవు నన్ను బ్రోచుట భారమనితోఁచెనా. నన్నుఁ బరీక్షించుచుంటివా, పరీక్షకు అంతులేదా, నేను నిపరీక్షను నిలువగలనా, నలదు

వలదు. నీపరీక్ష చాలింపుము. నాకు ధనధాన్యము లక్ష్యము లేదు. వాహనములఁగోరుట లేదు. అధికారవాంఛ లేనేలేదు. నీసంపూర్ణ దర్శనము నొసగినజాలును అని ప్రార్థించు నంతలో కోదండపాణియగు శ్రీరామచంద్రుఁడుసీతాలక్ష్మణ భరతశత్రుఘ్ను సమేతుఁడై పరివారముతో రామదాసుకు దర్శనమిచ్చెను.

శ్రీరాముని దర్శించి రామదాసు రామచంద్రా! నాపై నేటికి అనుగ్రహము కలిగెనా. చాలును చాలును, ఇఁక నాకేమియువలఁగు. నామనోవాంఛ యీడేరినది అని నుతించుచుండ రామచంద్రుఁడు "కుమారా! నీభక్తికి మెచ్చితిని. నేను నామరూపముల లేనివాఁడనగుదును కాని నాభక్తులు యేరూపమునఁ జూడఁదలఁతురో వారికా రూపమున దర్శనమిచ్చుచుందును. ఇచ్చట భక్తులకు ఇటుక రాతిపైనున్నట్లుఁ గనబడుచుండ నీవు రామునిరూపమునఁ జూడఁగోరితివి. అందువలన కోదండరాముని వలె వచ్చితిని. ఇపుడు నీవు నన్నేరూపమున జూచుచున్నావో అదేరూపమును నీదృష్టియందుంచుకొని ధ్యానించుచుండుము. నీకు శుభమగుగాక" అని తలనిమిరి పాండురంగనిరూపమును ధరించెను.

ఈ సంఘటనలఁ గాంచిన రామదాసుకు మీరలేని సంతోషముప్పొగెను. అపుడు పండరినాథుని ప్రేమల రామభజన మొనరించుచు నృత్యముచేయుచుఁ దన్మయుఁడై పోయెను. అచ్చట జరిగెడియుత్సవము ముగియువఱకు భక్తుల సేవించుచు కాలముగడిపి అనంతరము ద్వారకుఁ డనుండు

మారుతి సెలవుగైకొని చంద్రభాగలో జలకమాడి తన యరణ్యవాసమునకు ప్రయాణమాయెను.

రామదాసుమార్గమున జేనూరె అను పట్టణముసమీపమున బోవుచుండెను. అపుడొక మహారాజు రామదాసు యెదుట నిలఁబడెను. అపుడు రామదాసు మహారాజు రూపమునవచ్చిన మహేశ్వరునిగనుంగొని సాష్టాంగ దండప్రమాణము గావించి ''పార్వతీరమణా! నాయదృష్టదేవత ప్రభావము నేమని గొనియాడగలను. అయాచితముగ దర్శన భాగ్యము లభింపఁజేసిన మిమ్ము గొనియాడ ఆదిశేషునికైన యలవికాదన నేనెంతటివాఁడను.

పరమేశ్వరా! నీకు నానురూపములు లేనందురేకాని అన్నిరూపులకు నీవే ఆధారమని తెలిసికొనలేకున్నారు. సత్యలోకమున బ్రహ్మవు, వైకుంఠమున చక్రధరుఁడవు, కైలాసమున పార్వతీపతివి, పండరిపురమున పాండురంగఁడవై అంతలో కోదండపాణివై దర్శనమిచ్చి, ఇచ్చట మహారాజు రూపమున నిలఁబడిన నిన్ను దెలిసికొనజాలనా. నన్ను పరీక్షింపవలసి, అని నుతించెను. అపుడు మహారాజురూపమున నుండినశివుఁడు, నందివాహనుఁడయి తన యాలయము నకరమ్మని రామదాసును పిలుచుకొని పోయెను.

ఆలయమును జేరిన రామదాసు మరల పరమేశ్వరుని ప్రార్థింపఁదొడంగెను. అపుడుశివుడు ''రామదాసూ! చాలును నీభక్తికి ఆనందించితిని. దుష్టరాక్షస సంహారమునకే యవతరించిన శ్రీరామభక్తుడవు నీవు, ఇపుడు సనాతన హిందూధర్మము నశించుకాలమువచ్చినందున హిందూధర్మ సంస్థాప

నార్థము నాయంశమునం దొక మహారాష్ట్రవీరుని జన్మింప జేసితిని. అతఁడు దినదినాభివృద్ధి జెందుచు మతోద్ధరణను మనస్సునం దిడుకొని దుష్టసంహార మొనరించుచు హిందూ రాజ్యమును స్థాపింపనున్నాఁడు. అతనికి నీవుతోడై, నీశిష్యుని గావించుకొని ధర్మమును స్థాపింపుము. నీకు శుభమగుగాక'' అని యాశీర్వదించెను.

పరమేశ్వరుని ఆశీస్సులఁబడసిన రామదాసు మరల యరణ్యమునకుమఱలెను. ఆమహారాష్ట్రవీరుఁ డెవడు, ఎచ్చట జన్మించెను. అతఁ డెపుడువచ్చును. అతనిఁ గనుగొనుటెట్లు అని తర్కించుచు మహారాష్ట్రదేశమువంక బయనించుచు ఆయరణ్యసీమల ఆశ్రమము నేర్పఱచుకొని యుండెను.

ఆసమయమున భవానీ శివులయనుగ్రహమున జన్మించిన శివాజీ ప్రబలుఁడయి హిందూరాజ్యమును స్థాపింపఁ బ్రయత్నించుచుండెను. రామదాసు మహారాష్ట్ర వీరుని ఆకర్షించుటకును తనయాశ్రమమునకు రప్పించుకొనుటకును దారిలేక అరణ్యమందలి వృక్షముల పత్రములమీఁదను, వృక్షమూలములందును, పాషాణములమీఁదను, దేశభక్తిని రామభక్తిని, మతభక్తిని రేకెత్తించు వ్యాకములు వ్రాసియుంచెను. తనయనుచరులతో అరణ్యములందు గ్రుమ్మరు శివాజీకి రామదాసువ్రాసినవాక్యములుకనుపించెను. ఆవాక్యములఁ జదివి ''ఔరా! ఇది దుర్గమారణ్యము. ఇందు దేశ, మత, రామభక్తిని గల్పించువాక్యముల వ్రాయు పుణ్యాత్ము

డుండినటులున్నది. ఆపత్రములపై వ్రాసినధర్మసందేశముల క్రింద ''రామదాసు'' అని వ్రాసినాఁడు. ఇందు రామదాసు అను మహాపురుషుఁ డుండితీరును. అతనిని వెదకిచూచెద'' నని పరివారముతో వెదుకుచుండెను.

శివాజీ అరీతి గొన్నిదినంబులు వెదకి ఒకనాఁడు ఒక వృక్షచ్ఛాయనఁ గూర్చుండి తనయొడిలోఁ బరుండిన మృగ శాబకమునకు గతికిపోచలఁ దినిపించు మహాపురుషుని దర్శించి ప్రణమిల్లెను. అపుడు రామదాసు శివాజీలు ఒండొ రులఁ దెలిసికొనిరి. రామదాసు శివునానతిని శివరాజు కెటిం గించెను. అపుడు శివాజీ రామదాసు శిష్యుఁడయి, తనసంక ల్పము లన్నిఁటిని విజయవంత మొనర్ప సమర్థుఁడగు గురు వర్యుని ''సమర్థరామదాసు'' అని కొలుచుచుండెను. రామ దాసు శివాజీకి అన్నివిధములఁ దోడ్పడుచు దేశమున రామ భక్తిని నిండించి శ్రీరాముని జేరుకొనెను.

33. భక్త రామదాసు

పూర్వజన్మ దుష్కృత సుకృతఫలముల భూమిపై జన్మించినవారు అనుభవింపక తప్పదని పండితు లనుచుందురు. కొందఱు తా మొనరించిన పాపపుణ్యముల ఈజన్మమున నెఱను భవించుచుందురు. మరికొందఱు మరణించి భువిపై జన్మించి పూర్వజన్మ పాపపుణ్యఫలంబు ననుభవించుటయు కలదు.

పూర్వము వారణాశికావల మహాప్రసిద్ధి నొందిన మహేశ్వరాలయముండెను. ఆ పరమశివుని విధివిధానమును తప్పక ఒకసంవత్సరము రుద్రాభిషేక మొనరించు వారికి మహేంద్రపదవి లభించునని యనుకొనుచుండ ఒక బ్రాహ్మణుడు వినెను. అతఁడు తానొక సంవత్సరముపాటు శివపూజా విధానమును తప్ప రుద్రాభిషేక మొనరించి మహేంద్రపదవిని పొందగోరెను. అతఁడు నియమము తప్పక సంవత్సరమంతయు శివాభిషేక మొనరించెను గాని శివుఁడు ప్రత్యక్షమై మహేంద్రపదవి నొసంగకుండెను. ఇఁక మరునాటికి సంవత్సరమునిండ నుండెను. ఆబ్రాహ్మణు నకు విసుగుపుట్టెను. కడపటిదినమున రుద్రుడై మండిపడుచు మహేశ్వరా! నేను సంవత్సరము విధివిధానమును తప్పక నీకభిషేక మొనరించియు నాకోరిక నెఱవేఱకపోయెను. నేను అవివేకుఁడనై నిన్ను సేవించితిని. నీకు తగినశాస్తి యొనరింతు నని అభిషేక మొనరింప గొనివచ్చిన నిండుకడవను ఆలింగముపైఁ బగులునట్లు కొట్టెను.

అపుడు శివుఁడు సాక్షాత్కరించి ఓ పిచ్చిబ్రాహ్మణుఁడా! ఇంతలో తొందరపడి కృతకృత్యుఁడవు కాఁజాలక పోతివి. నీవు నిశ్చలమనస్కుఁడవుకాక కడపట భక్తిని గోలుపోయి ధూరుఁడవై నాపై నిందుకడవను బగులఁగొట్టితివి. నీకు మహేంద్రపదవి నీయఁజాలను. ఎట్టులైనను సంవత్సరము నన్నభిషేకించిన ఫలము వృథాపోదు. నిన్ను మహారాజుగా పుట్టించెదను. ఆయినను క్షత్రియకులమున బుట్టవు కాని మ్లేచ్ఛకులమున జన్మింతువు. అదియుఁగాక నీవు మ్లేచ్ఛుడవయ్యు ధర్మాత్ముఁడవగుదువు. ఈ పుణ్యఫలము వలన నీకు శ్రీరామునిదర్శనము లభించును. అందువలన సద్గతియు లభించునని యదృశ్యుండయ్యె.

ఆ విధముగనె పూర్వము మరియొక బ్రాహ్మణుఁడు రామభక్తుడై యుండెను. అతఁడు రామచిలుకను కొని దానికొక అందమైన పంజరమును జేయించి దానియందిడి ప్రేమతోఁ బెంచుచుండెను. ఆ చిలుకకు మంచి పండ్లను, గింజలను ఆహార మొసఁగుచుండెను. ఆకీరము నాడించుచు తాను రామభక్తుడగుటచే దానికి రామకీర్తనలను నేర్పి ఆనందించుచు దానిప్వేచ్ఛ నరికట్టెను. అందు కాకీరము "ఈబ్రాహ్మణుఁడు నన్ను అతిగారాబముగఁ బెంచి ప్రేమించి లాలించి కోరినయాహార మొసఁగుచున్నాఁడు. అయిననేమి? నా స్వేచ్ఛావిహారము నాపి ఈ కారాగృహమున బంధించి యున్నాఁడు. ఇతని నెవరేని చెరసాలలో బంధించిన సమ్మతించునా? నాకు రామనామస్మరణ నేర్పినందున నా జన్మ సార్థకరమగును, ఇతఁడు నన్ను బందిఖానలో బంధించిన పాపఫల మనుభవింపఁడా" అని యనుకొనెను.

విశాలాంధ్రదేశమును పూర్వముకుతుబ్ షాహీవంశపు మ్లేచ్ఛరాజులు పాలించుచుండిరి. ఆ రాజులకు గోలకొండ రాజధానిగా నుండెను. ఈ రాజ్యమునకు మొదటినవాబుకు లీకుతుబ్ షాహోయై యుండెను. ఈతనిపెదప జంషీద్ కుతుబ్ షాహ ఇబ్రహీం కుతుబ్ షాహ. మహమ్మద్ కులీకుతుబ్ షాహో యనువారు పాలించిరి. ఆవల మహమ్మద్ కులీకుతుబ్ షాహో సంతతివారు లేనందున ఆతని మేనల్లుడు అబూహసన్ కుతుబ్ షాహో పాలకుడాయెను. అతడు ప్రజలను కన్నబిడ్డలవలె పాలించుచు ధర్మప్రభువను కీర్తి నాపాదించుకొనెను. అతడు మతద్వేషికాక హిందూమతమును, హిందూదేవతలను ద్వేషింపకుండెను. అతడు బ్రాహ్మ ద్వేషి కాక బ్రాహ్మణులను పోషించుచుండెను.

అబూహసన్ కుతుబ్ షాహో హిందువులను ప్రేమించుటచే వారతని 'తాన్ షాహో' అనగా మంచిరాజు అని పిలుచుటచే కడకాతనికి తానిషాయనుపేరు సార్థకమాయెను. అతడు బ్రాహ్మణులగు మాదన్న అక్కన్నగార్లకు వరుసగ ప్రధానామాత్యపదవి, ప్రధాన సేనాధ్యక్షపదవిని యొసంగెను. ఈ అన్నదమ్ములు వేరై యుండినను ప్రజలుమాత్రము వారిని అక్కన్న మాదన్నగారని ఒకేపేరు నుపయోగించి పిలుచుచుండిరి.

అక్కన్నమాదన్నగార్లు ఉన్నత పదవుల నిర్వహించుచు రాజ్యమును మంచి స్థితియందుంచి రాజప్రేమకు పాత్రులై యుండిరి. ఆ సోదరులకు కామమ్మయను చెల్లెలుండెను. ఆమెను నేలకొండపల్లెలో లింగన్నయను బ్రాహ్మణ యువకునకిచ్చి పెండ్లిచేసియుండిరి. కామమ్మ లింగన్న

యన్యోన్యప్రేమతో సుఖముగ జీవించుచుండిరి. ఆదంపతులకు సకలసంపదలు కలవనుటయేకాని సంతానసంపద లేకుండెను. అందులకు లింగన్న సంతానప్రాప్తికై శ్రీహరిని నిరంతర ధ్యాన మొనరించుచుండెను. ఆవలఁ గొన్నాళ్ళకు హరిసేవా ఫలము రిక్తపోదనునట్లు కామమ్మ గర్భవతియయ్యెను. ఆమె నవమాసములుదాటి పదవమాసమునందొక శుభలగ్నమున కుమారునిఁగ నెను. ఆ శిశువునకు గోపన్నయని పేరుపెట్టిరి.

గోపన్న చక్కనిబాలుఁడై దినదినాభివృద్ధి జెందుచు మూఁడుసంవత్సరముల యీడుగల వాఁడాయెను. అతఁడు సంవత్సరము నిండినిండక పూర్వమె "హరి, రామ," అని పలుకుటఁగని లింగన్న తనపుత్రుఁడు హరిభక్తుఁడగునని సంతసించుచుండెను. అయిదవసంవత్సరము పడినతోడనె అక్షరాభ్యాస మొనరించి, యొకపండితునికడ వదలిరి. పండితుఁడా బాలువకు ఓం అనిశబ్దముతో ప్రారంభించి చదువు నేర్పుచుండెను. గోపన్న త్వరలోఁ జదువుటకును వ్రాయుటకును నేర్చెను.

అతఁడు చదివిన మొదటిపు స్తకము బాలరామాయణము. ఆ బాలరామాయణపఠనమే అతనిని రామభక్తునిగ రూపొందించెను. అతఁడు రామభక్తుఁడై మరల జననిజనకులఁ జేరుకొనెను. పండితుఁడై వచ్చిన గోపన్ననుజూచి తల్లిదండ్రులు సంతసించిరి. అతనికి వివాహము జేయవలెనని తలచిరికాని కాలవశమున వారాకోరిక్కను దీర్చుకొనకముందె గతించిరి.

అపుడు సంసారభారము గోపన్నమీఁదబడెను. అతని సద్బుద్ధినిగని యిరుగుపొరుగువారే మంచి కన్యకను చూచి

వివాహ మొనరించిరి. అతనిభార్యను కమలాంబయని పిలుచు చుండిరి. అంత గొన్నాళ్ళకు కమలాంబగర్భమున పుత్రుఁడు జన్మించెను. ఆ బాలునకు గోపన్న తన యిష్టదైవము పేర రఘురాముఁడు అనుపేరు పెట్టెను.

రఘురాముఁడు అల్లారుముద్దుగ బెరుగుచు బాల ప్రాయమునుండియె బాలభక్తుఁడనిపించుకొనెను. గోపన్న రామసంకీర్తన మొనరించుచుండ రఘురాముఁడు నాట్య మొనరించుచుండువాఁడు. ఒకనాఁడు గోపన్నయింటిలో భార్యా కుమారునితో శ్రీరాముని ప్రభావమును వినిపించు చుండఒక రామభక్తుఁడు తంబురమీటుచు చిఱుతలశబ్దముతో రామభజన జేయుచు యింటిముంగిట నిలిచెను. ఆభక్తుఁడెవరో చూచి లోపలికిఁదోడ్కొచ్చి సత్కరించి పంపుదమని వెలుపలి కేగెను. ఆభక్తుఁడు గోపన్నను జూచినదే దగ్గరకు రమ్మని సైగచేసెను. అపుడు గోపన్న దగ్గరకేగి నమస్కరించెను. అపుడాభక్తుడు ''నాయనా! నీవు మహాయోగపురుషుఁడవు. నా మాట రిత్తపోదు. శ్రీరాముని యనుగ్రహమునకుఁ బాత్రుఁడవైతివి. ఏలనో శ్రీరాముఁడు నిరంతరము నిన్నుఁ గనిపెట్టి తిరుగుచున్నాఁడు. ఇఁకనీకు గావలసిన దేమియు లేదు నీవు మహా పుణ్యపురుషుఁడవు.''

నాయనా! జన్మములలో మానవజన్మ ముత్తమమైనది. భూమిపై జనించిన మానిసి పుట్టుచుగిట్టుచు మరిమరి జన్మింపక తప్పదు. అయిన జన్మించినందులకు పునర్జన్మరహితమగు బ్రహ్మసాయుజ్యమును సంపాదించుట ముఖ్యము. అందుకు ముఖ్యము ఈశ్వరసాయుజ్యము. మానవుఁడు ఈశ్వరసాయుజ్యమును సాధింపనిచో యమయాతనల అనుభవింపక తప్పదు.

అయవస్థ రాకముందె మేల్కొనుము. ఈజగత్తు మాయా లోకము. దీనిని నమ్మరాదు. ఈమాయాజగమున జిక్కి మాయామోహమునకు దాసులైనవారికి మోక్షములేదు. ఈసంసారము అసారము. కనుక నీవు రామధ్యానాతత్పరుడవై నే నుపదేశించు తారకమంత్రమును జపింపుమని మంత్రోపదేశ మొనరించిచనెను.

ఆనల గోపన్న తారకమంత్రమును జపించుచు రామనామకోటిని వ్రాయ మొదలిడెను. తనకుండినయాస్తి యింతయని గుర్తెరుంగక బీదల కన్నదాన మొనరించుచుండెను. నిరంతరము బ్రాహ్మణసంతర్పణలఁ జేయుటచే ఆస్తి సన్నగిల్లెను. అతనికి కుటుంబపోషణయే కష్టమనితోచెను. ఒంటి పూటతిని కాలముగడుపవలసినదినములుప్రారంభమాయెను ఒక్కొకదినముప స్తుపడవలసివచ్చెడిది. అట్టిదినములు వచ్చినను గోపన్నకు ధనమును సంపాదింపనలెనను కోరిక పుట్టలేదు. అన్నిటికిని రామానామామృతమే చాలునని రామధ్యానా నిమగ్నుడైయుండెను.

ఒకసారి రామకోటి వ్రాసిముగించి బ్రాహ్మణ సమారాధన జేయఁదలపెట్టెను, అనేక కష్టములఁబడి నస్తువుల సేకరించెను. సంతర్పణ జరుగునని విని బ్రాహ్మణు లనేకులు విచ్చేసిరి. వంటవారువంటనుముగించిరి భూసురులు స్నానము చేసి వచ్చి బంతులుదీతి కూర్చుండిరి. ఆకులను వేయువారు ఆకులను వేయుచుండ కమలాంబ లోపల పనుల గమనించుచుండెను. వడ్డించుట పూర్తియాయెను. బ్రాహ్మణులు భుజింప మొదలుపెట్టిరి. అంతలో రఘురాముఁడు ప్రమాదమున కాలెడి గంజిగుంటలోపడి మరణించెను. దానిని కమ

లాంబ కనిపెట్టి వెంటనే బాలుని గట్టునకులాగెను. వాని రఘురాముఁడు మరణించియుండెను. అసంగతి యితరులకు దెలిసినచో గలవరము జనించి భ ర్త బ్రాహ్మణ సంతర్పణ కార్యముల గమనించడేమో యని భయపడి పలుకకుండెను. ఆవల బ్రాహ్మణ భోజనము ముగిసెను. వారికి తాంబూల దక్షిణ లొసఁగుచుండ పుత్రుని మరణవార్త వినంబడెను. బ్రాహ్మణులు భీతిమనస్కులై దుఃఖింపసాగిరి. గోపన్న వారిని దుఃఖింపవలదని రాముని కీర్తించుచు పాటలఁబాడుచుండ చచ్చిపడిన రఘురాముఁడు నిదుర లేచినవానివలె లేచి పాడుచు తండ్రికడకు బరుగిడివచ్చెను.

గోపన్న ప్రతిసంవత్సరము శ్రీరామజన్మ మహోత్సవములను జగన్మోహనముగ చేయుట సామాన్యమైయుండెను. అపుడు ధనమంతయుఁ గోల్పోయి బికారియయ్యెను. అతఁడు రామజన్మదినము జరుపక తప్పదని యెంచెను. అతఁడు గోలకొండకేగి మేనమామలగు అక్కన్న మాదన్నగారిని రామజన్మోత్సవమునకుఁగావలసిన ధనము నడుగదలఁచెను. గోలకొండకువెళ్ళి మేనమామల దర్శించెను. వారు రాక రాక వచ్చిన గోపన్నను ఆదరించిరి, గోపన్నా! నీవు భయపడవలదు, నీతలిదండ్రులు మరణించినను మేముంటిమికదా. నీకేకొఱఁతయు రానీయము అని భోజనము చేయునప్పటికి రాజసన్నిధి కేగవలసినవేళ దాఁటెను. అయినను గోపన్నను విశ్రాంతిఁ గొనుమని అక్కన్న మాదన్నగార్లు రాజసన్నిధికేగిరి. అంతకముందె తానీషా రాజు కొలువునకువచ్చి వారికొఱకుఁ గనిపెట్టుకొనియుండి వారు వచ్చినతోడనే యిటులనెను.

అయ్యా! ఈ దినము మీ యింటికి గోపన్న యను నతడు వచ్చెనుకదా, అతనిని జూడవలెనని నాయాత్మ తొందరపడుచున్నది. అతనిని రప్పింపఁగలరా యనెను. అందుకు అక్కన్న గోపన్న తన మేనల్లుఁడేకాని వేరు కాదనియు, ఇపుడే పిలిపించెదనని సేవకుల రప్పించి బోయలచేఁ బాలకిని మోయించుకొని గోపన్నను బిలుచుకొని రమ్మనెను. సేవకులుపోయి గోపన్న రాజాజ్ఞ విన్నవించి రాఁగోరిరి. అపుడు గోపన్న పల్లకిలోఁ గూర్చుండి రాజదర్శనమున కేగెను. తానిషా గోపన్ననుచూచి గౌరవించి ఆసనమునఁ గూర్చుండ నియమించి "గోపన్నగారూ! నాకేలనో మిమ్ముఁ జూడఁగనె అపరిమితానందము కలుగుచున్నది. సర్వేశ్వరుఁడు మీకు ఉద్యోగము నొసఁగి సత్కరింపుమని ప్రభోధించుచున్నాఁడు. మిమ్ము భద్రాచలము తాలూకాకు తహసీలుదారుగా నియమించితిని. వెంటనె భద్రాచలమున కేగి అధికారమును స్వీకరింపుఁడని పూర్వపు తహశీలుదారుకు ఆ సంగతి చెప్పిపంపెను.

గోపన్న తహసీలుదారై ప్రజలను పిడింపక దయతోఁ జూచుచుండుటచే ప్రజలాతనిపై భక్తిగలిగియుండిరి. గోపన్న పూర్వపు తహసీలుదారు వాకీపెట్టిన పన్నులఁ బూర్తిగ వసూలుచేసి రాజుకుపంపెను. అందులకు రాజు ఆశ్చర్యపడి అతనిశక్తిని మెచ్చుకొనుచుండెను. ఆరీతి గోపన్న రామభజనలఁ జేయించుచు ప్రజలప్రేమకుఁ బాత్రుఁడై ప్రతిసంవత్సరము దమ్మిడికూడ వదలక పన్ను పూర్తిగ వసూలుచేసి పంపుచుండెను. ఆ రామభక్తుడగు తహసీలుదారును ప్రజలు

గోపన్నయని పిలుచుటమాని ''రామదాసు'' అని పిలుచు చుండుటచే రామదాసు అనుపేరే స్థిరపడెను.

ఒకనాఁడు తహసీలుదారు రామదాసు భద్రాచల మును జూడఁబోయెను. అచ్చట రామవిగ్రహము గుడిలేక ఎండకు యెండుచు వానకు దడియుచుఁ బడియుండుట చూచెను. రామదాసుకుఁ గన్నీరు కాలువలై వెడలెను. ''నారామునకు ఆలయము లేదా?'' అని వెడలెను. అతఁడు వెంటనె తాలూకాలోని ధనివంతులును, బీదవారును అను భేదము లేక అందరి రైతులను రాఁగోరెను. రామదాసు ఆజ్ఞను శిరమునఁదాల్చి గుంపులు గుంపులుగ విచ్చేసిరి. రామదాసు యేమి సెలవిచ్చునో దానిని నెఱవేర్ప సిద్ధపడి యుండిరి.

అపుడు రామదాసు వారలఁజూచి ''రామభక్తులారా! నేనును మీవలెనె మానవుఁడనే సుమా! ప్రపంచమున అన్ని జన్మములకంటె మానవజన్మము శ్రేష్ఠమైనది. మానవునకు మంచియేది చెడ్డయేదియని గ్రహింపఁగల శక్తిని దేవుడు ప్రసాదించినాఁడు. ఈ శక్తి యితర ప్రాణులకు లేదు. భగవం తుఁడొసఁగిన యీ శక్తిని మనము సద్వినియోగము చేయ వలెనేకాని దుర్వినియోగ మొనర్పరాదు. మనము జనులను చచ్చుచుఁ బుట్టుచుండుటఁ జూచుచున్నాముకదా. చచ్చి మరల జన్మింపకుండ స్వర్గమున భగవంతుని పాదములకడ బడియుంటమేలు. అట్టి జన్మరాహిత్యమును సంపాదించు టయే లెస్స, అందుకు ధనమును వెచ్చింపఁబని లేదు. నిష్కా మబుద్ధితో శ్రీహరిని సేవించిన మనల నతఁడు ప్రేమించి

తన సన్నిధిని జేర్చుకొనును. కనుక మనము శ్రీరాముని భక్తితో సేవించుట లెస్స.

అన్నలారా! భద్రాచలముమీఁద శ్రీరాముఁడున్నాడుకదా. అతనిని సేవించిన మనకు సద్గతులఁ గలిగింపగలఁడు. మోక్ష ప్రదాతయగు శ్రీరామచంద్రుడు కొండపై ఎండకు యెండి వానకుఁ దడియుచుండ మీ రింతకాలము చూచుచు మిన్నకుండుట మంచిదా, అతనికొక ఆలయమును గట్టింప కుంటిరేల? మనమందరము రామభక్తులమే. మనలో ధనము గలవారు ధనమునిచ్చియు, ధనము లేనివారు శక్తికొలఁది పనిచేసియు మనరామునికి ఆలయమును కట్టింతము. మీ అభిప్రాయమేమి యనెను.

రామదాసు కోర్కెను అందరును బలపరచిరి. అంత పండితుల నాలోచించి శుభముహూర్తమును నిర్ణయించి భద్రాచలమున రామాలయ నిర్మాణమునకుఁ బునాదుల వేయించిరి. ఆముహూర్త ప్రభావ మేమోకాని ధనవంతులు ధనమును గుప్పించిరి. ధనహీనులు శ్రీరాముని కూలివాండ్రై పనిజేయ మొదలిడిరి. అత్యంతసుందరముగ భద్రాచల రామమూర్తికి ఆలయము సిద్ధమయ్యెను. ఆలయము సిద్ధమగునప్పటికి రామదాసు సంపదతోకూడ జనులసంపదయు క్షీణించెను ఇంకను ప్రతిష్ట కలాపములును, వస్తువాహనములఁ జేయించుటయు పూర్తికాకుండెను. గోపురములు, చుట్టుమండపములు, భక్తులకు సత్రములు కట్టింపవలసియుండెను. రామదాసు నిర్ధనుఁడై దిగులుపడి యోజించుచు నిదురించెను.

రామదాసు నిద్రించుచుండ స్వప్నమున శ్రీరాముఁడు దర్శన మొసఁగి రామదాసూ! భయపడకుము. నా యాలయ

కట్టడములఁ బూర్తి గావించుటకు ధనము లేకున్న బొక్కసమునఁగల రాజద్రవ్యమును వినియోగింపుము భయపడవలదని యదృశ్యమై పోయెను. అపుడు రామదాసు మరునాఁటినుండి మరల పనులఁ బ్రారంభించి సర్కారు ధనమును ఆరులక్షలు వినియోగించి శ్రీరామచంద్రునకు గోపురములు, ప్రాకారములు, మండపములు, సత్రములు, వస్తువులు, వాహనములు సమస్త ఆభరణములు, బంగరు దుకూలములను సిద్ధము చేయించి ఆనందించెను.

అంతలో వసూలుచేసి పంపవలసిన సర్కారు పన్నును రామదాసు సకాలమునఁ బంపఁజాలకపోయెను. అందుకుఁ గారణము తెలియక అక్కన్న మాదన్నలు విచారపడుచుండిరి. తానీషారాజు భద్రాచలమునుండి ఆరులక్షల సర్కారుపన్ను రాకుండుటకు గతంబేమని ప్రధానామాత్యుని ప్రశ్నించెను. సేవకులను బంపి తెలిసికొమ్మనియు ఆజ్ఞాపించెను.

ప్రధానామాత్యుఁడు భటులను బంపెను. ఆ భటులు సర్వమును విచారించుకొనివచ్చిరి. రామదాసు ఆరులక్షల రాజద్రవ్యమును వెచ్చించి భద్రాచల రామాలయమును నిర్మించెనని చెప్పిరి. ఆ మాటల విన్నంతనె తానీషారాజు మండిపడి రామదాసును బంధించి కారాగృహమునఁ బడవేయునట్లు వృత్తరువు పాలించెను. రాజభటులు బయలుదేరి భద్రాచలమునకేగి రామదాసును బంధించి రాజుకడ జేర్చిరి. తానీషా రామదాసుగని ఆరులక్షల రాజద్రవ్యమును హరియించితివి. దీవు దొంగవు, నిన్ను కారాగారమున బంధింతునని నెను. అందుకు రామదాసు రాజా! నీ యారులక్షల పైక

మును నేను అపహరించలేదు. అందువలన నేను చోరుఁడను కాను. ఆఱులక్షల రాజద్రవ్యమును శ్రీరామచంద్రునకు సమర్పించితిని, ఆధనమునునేను కర్చుపెట్టి నీకు అప్పుపడితిని అంతయే కదా. నీయప్పును తీర్తును ఏల భయపడెదవని నిర్భయముగ పలికెను. అందుకు రాజు ఓరా! నన్ను ధిక్కరింతువా? ఆఱులక్షల నాధనమును పండ్రెండు దినములలోఁ దెచ్చి యియ్యవలెను అంతనఱుకు నేను నిన్ను నమ్మి వదలను అని హర్కారులఁ జూచి కారాగారమునకుగొనిపొమ్మనెను.

రాజభటులు రామదాసును గొనిపోయి బందిఖానాలో నుంచిరి. రామదాసు రామా రామా యని రామునిఁ దలఁచుచుఁ బడియుండెను. రామదాసు కారాగృహమున వంట జేసికొని తినుచుండెను. అతఁడొకనాఁడు అన్నము వండిపెట్టి రాముని ధ్యానించి రామునకు నివేదింప మూతను దెఱచెను అన్నము అమృతతుల్యమగు పాయసముగ మాఱియుండెను. ఆ పరమాన్నమును రామునకు నివేదించి తాను భక్షించి రాముఁడు తనపాలిట నున్నాడని ధైర్యమువహించి రాముని భజించుచుండెను.

రామదాసు కారాగృహమునకు భయపడలేదనియు, సదా పాటలఁపాడుచు ఆనందమయుఁడయి యున్నాఁడనియు భటులేగి రాజునకుఁ దెలిపిరి. అపుడు రాజు రామదాసును కొరడాలతోఁ గొట్టుఁడనియు, వీఁపున యినుపగుండ్లనిడి పురవీధులఁ ద్రిప్పుడనియు పెలవిచ్చెను. రాజాజ్ఞ ననుసరించి యెన్ని బాధలఁ బెట్టినను రామదాసు వానినెల్ల భరియించి నవ్వుచు రాముని భజించుచుండెను. రామదాసు రామభక్తిని గాంచి కొందఱు భటులు రామభక్తులుగ మారిపోయిరి.

కొందఱు రామదాసు భయపడుట లేదనియు, ధనము దమ్మిడి కూడ వచ్చునట్లు లేదనియుఁ జెప్పిరి.

అపుడు తానీషా రామదాసును చంపివేయునట్లు ఉత్తరువు చేసెను. హంతకులు ఖడ్గములఁబట్టి కంఠమును ద్రెంపఁ జూచిరి కాని కత్తులు మొద్దువారి తెగకపోయెను. అపుడు రాజు చేయునది లేక కైదులో వేసి పాములు తేళ్ళు మున్నగు పానిచే గటిపింపుమనెను. రామదాసును ఆవిధముగ బాధించుచున్నను రామునకుఁ గనికరము రాకుండుటఁ జూచి సీతాదేవి నాథా! నీవు యిట్టి నిర్దయుఁడవని నేనెఱుంగకుంటిని, నీభక్తుఁడు బంధిఖానాలో పరితపించుచుండ నీకు వినఁబడ లేదా? నీవు భక్తరక్షకుఁడవా లేక భక్షకుఁడవా? పొండు. అతఁడు విషము ద్రావి మరణింప సిద్ధపడెను. ఆలస్యముచేయవలదని ప్రార్థించెను.

అపుడు రామలక్ష్మణులు భటుల వేషమున అంతఃపురమునందు తానీషాకు దర్శనమిచ్చి రామదాసు బాకీపడిన ఆఱులక్షల ధనమును చెల్లించి ధనము చెల్లించినందుకు గుర్తుగా రాజముద్రను వేయించుకొని పోవుచు రామలక్ష్మణ రూపముల ధరించి మాయమైరి. అపుడు తానీషా రామలక్ష్మణులే వచ్చి ధనమును చెల్లించిరి. ఔరా! రామదాసు హరిభక్తి అపారము. ఆతనిని శిక్షించి పాపాత్ముఁడనైతినని బయలు వెడలెను.

అచ్చటినుండి రామలక్ష్మణులు చెఱపాలకేగి గిన్నెలో విషమునిడి ప్రాణుటకు సిద్ధపడి రాముని ధ్యానించుచుండ రామలక్ష్మణులు జైలులోని కేగి విషపాత్రములోని విషమును

మాయముచేసి తానీషా ముద్రగల రసీదును రామదాసు ప్రక్కన బడవేసి మాయమైపోయిరి.

అంతలో రాజు ప్రధానామాత్యునితోసపరివారముగ వచ్చి రామదాసు చెఱవిడిపించి క్షమాపణ గోరెను. అది యుగాక భద్రాచలమునాలూకానురామదాసుకు జాగీరుగా సమర్పించెను రామదాసు రాజా! నీవు అదృష్టవంతుడవు. నీకు రామలక్ష్మణుల దర్శనము లభించెను. నా కాపుణ్యము లభింపకపోయె ననుచుండ మొదటగోపన్నకు తారకమంత్రో పదేశ మొనరించిన కబీరువచ్చి "రామదాసూ! చింతింప కుము. రాజద్రవ్యమును చెల్లించి పోవు రామలక్ష్మణులను నేను జూచివచ్చితిని ఈతానీషా పుణ్యాత్ముడు. ఇతడు పూర్వజన్మమున బ్రాహ్మణుడు. ఒకసంవత్సరము రుద్రాభి షేకము నియమముతో జేసి శివసాక్షాత్కారము లభింప నుండ యోపిక లేక శివునిపై నిందుకడవను వైచినందున పర మేశ్వరు డాతనినిమహారాజువై మ్లేచ్ఛకులమునబుట్టుమనియు అపుడు రాముడు సాక్షాత్కరించుననియు శపించుటచే తానీషాయూపమున జన్మించెను. ఇక నీవు పూర్వము రామ భక్తుడవగ భూసురుడవు. రామచిలుకను ప్రేమతోబెంచు నెపమున పంజరమున బంధించుటచే దాని ఫలముగ నీవును చెర ననుభవించితివి. నీకు రాముడు సాక్షాత్కరించుటయే కాక మోక్షమును ప్రసాదించునని పోయెను.

అవల రామదాసు భద్రాచలమున కేగి రామునిసేవిం చుచుఁ గొన్నాళ్ళకు రామచరణములఁ జేరగలిగెను.

---

34. భక్త రామ రాజు



భగవంతుఁడు తన భక్తుల నసేక జాతులవారిలో జన్మింపఁ జేయుచుండును. ఒక్కొక్కపుడు శాంతిమూర్తులగు భూసురులలోను, మతియొకపుడు-వీరాగ్రేసరులును, కర్కశ హృదయులై బలహీనులగు యితరరాజులను జయించి వారి రాజ్యముల నపహరింపఁగోరియుద్ధములఁ గల్పించి నేలకొలది ప్రాణములఁ దీయు రాజవంశములందు గూడ పుట్టించు చుండుచు.

పూర్వము ఆంధ్రదేశమును తుంగభద్రానది గట్టున నిర్మింపఁబడిన విద్యానగరమును రాజధానిగాయేర్పరచుకొని విజయనగర రాజులు పాలించుచుండిరి. ఆ ప్రదేశ మిపుడు రాయలసీమయందున్నది. విజయనగర రాజులలో శ్రీకృష్ణ రాయలు ప్రసిద్ధ పురుషుఁడు.

ఆకాలమున ఆర్వీటిలోచంద్రవంశపురాజులురాజ్యము చేయుచుండిరి. ఆ రాజులను నరపతి వంశజులనుచుండిరి. నర పతులలో బిజ్జలుఁడు మూలపురుషుఁడు. ఈ వంశీకులు విజయ నగర పాలకులవద్ద ముఖ్య సేనాధిపతులై యుండిరి. ఈ సంత తిలో శ్రీరంగరాజను నతఁ డుండెను. అతని భార్యను తిమ్మాంబ యనుచుండిరి. తిమ్మాంబా శ్రీరంగరాజులకు అయిదుగురు పుత్రులు జన్మించిరి. వారిని కోనరాజు, తిమ్మ రాజు, రామరాజు, తిరుమలరాజు, వేంకట్రాది యనిపిలుచు చుండిరి. ఇందు మూఁడవవాఁడగు రామరాజు "భక్తరామ రాజు" అనంబడెను.

ఈ రామరాజు శ్రీకృష్ణరాయలు మామ. రామరాజు మహోద్దైర్యశాలియు, పరాక్రమవంతుఁడునునై తన మామగారికి అనేక యుద్ధములలో విజయమును జేకూర్చి యుండెను. కృష్ణరాయల యనంతరము అతని తమ్ముఁడు అచ్యుతరాయలును సదాశివరాయలును రాజ్యమునకువచ్చిరి సదాశివరాయలు శిశుకిష్టమైరంమున రామరాజు రాజ్యమును పాలింపఁగొడఁగెను. రామరాజు కేవలము రాజ్యతంత్రజ్ఞుఁడే కాక మంచి భక్తుఁడయి యుండెను రామరాజు దుర్గాదేవిని పూజించుచు అమె యనుగ్రహమును సంపాదించి యుండెను.

రామరాజు తన యధికారము బాగుగ సాగునప్పుడు తన యిష్టదేవతయగు దుర్గాదేవికి నిజయనగరమునఁ దొక దివ్యమగు ఆలయమును గట్టించి దివ్యమగు దేవీ విగ్రహమును ప్రతిష్టించెను. ఆ దేవీ విగ్రహమునకు నవరత్నముల జెక్కిన యాభరణములు, బంగరు పట్టుచీరలతోనలంకరించి భక్తితోఁ బూజించుచుండెను.

ఒకనాఁడు పండరిక్షేత్రమునుండి యొక బ్రాహ్మణుఁడే తెంచి రామరాజు దర్శించి రాజనీత్యా నొక యాగము నొనరింప సంకల్పించితిని. అందు వలయు ధనము లేక నిన్నాశ్రయించినవాఁ నాకోరెఁ దీర్పఁగలవనివచ్చితిని అనఁగా రామభూపాలుఁడు మంచిది, యాగమునకు వలయు ధనము నొసఁగెదననెను. అ తటఁ గొలువుజాలించి సాయం కాలమున యథారీతి దుర్గాలయమున కేగుచుండి పండరి బ్రాహ్మణునుయాతని వెంబడి దుర్గాలయమునకువెడలెను.

అచ్చట జరుగు దుర్గా దేవి పూజలను, దేని యలంకారములను, అందమగు నాలయమును మహావైభవముతో

వరుపు ఉత్సరములను గాంచి భూసురుఁడు భ్రమించి ఆనంద పరవశుఁడయ్యెను. అంతలో రామరాజు దేవిని మహానిశ్చల భ క్తితో సేవించి బ్రాహ్మణునిఁ దిలకించి ''భూసురేం ద్రా! జగజ్జననినిఁ దిలకించితిరా! ఈమె నాకన్నతల్లి. అన్ని బాధల నుండి నన్ను కాపాడుచున్నది. ఈమెను మించెడివారులేరు. చూడుము నాతల్లి యెట్టి వైభవముల ననుభవించుచున్నదో మీ పండరినాథుఁ డిట్టి వైభవముల ననుభవింపఁగలఁడా? అతని కిట్టిమందిరము, ఆభరణములు, మహోశ క్తియున్నదా'' యని ప్రశ్నించెను.

అందుకుఁ బొండురంగని నిరంతరము సేవించెడి భ క్తుడగు బ్రాహ్మణునకుఁ జింతయుఁ గోపము జనించినను వానిని గనబఱుపక ''రాజా! నీవు మా పండరిపురముగాని, పండరినాథునిఁగాని దర్శించినట్లు లేదు. అచ్చట మా పండరినాథుడనుభవించు వైభవముల యెదుట మీ దుర్గాదేవి వైభవము లేపాటివి. మా దేవుని మహిమ యెదుట మీ దేవి నిలువఁగలదా. ఈమె మా పుండరీకాక్షుని యాలయమును శుభ పఱచుచుండ నేఁగాంచితిని. అట్టిమామెను నీవిట్లు భంగపడుట జూచి నాకు నవ్వువచ్చుచున్న''దని ప్రగల్భముల బలికెను.

అందు రామరాజు కోపముగలవాఁడై ''బ్రాహ్మణుడా మా దేవిని యంతి చులకనఁజేసి మాటాడితివి. ఇదే నేను నీ వెంట వచ్చెదను. ఈవైభవములచ్చట లేనిచో నిన్ను గ్రూరముగఁ దండింతును'' అనెను. అందు కావిప్రుఁడు తనలో భయపడుచు మఱల ధైర్యము వహించి ''ప్రభూ! మంచిది నావెంట రండు. ఆవైభవములఁ చూపుటకును తప్పిన మీ తొసఁగు శిక్షకును సంసిద్ధుఁడ''నని పలికెను.

ఆమరు నిమిషమే రామరాజు బ్రాహ్మణుని వెంటఁ బ్రయాణమైపోయెను. ఆ బ్రాహ్మణుఁడు తన దేవుని రామరాజు తిరస్కారభావముతో మాటాడినందున సహింపలేక పండరిపురమున జగుగని వైభవముల గోరంతలఁ గొండంతఁ జేసి చెప్పెను. ఆ వైభవములఁ జూపసివో రాజు దండనకు గురిగాక తప్పదు. పండరినాథా! నీభక్తుని మాటలఁ బొల్లొనర్పకుము. ఈ రాజదండననుండి నన్నుఁ గాపాడక తప్పదు. ఆపదోద్ధారకుఁడవగు నిన్నింతకంటెఁ బ్రార్థింపఁజాలను. పాలముంచినను నీటముంచినను నీదే భారము అని ప్రార్థించుచు రాజు నెంటఁ బండరిపురమును జేరెను.

బ్రాహ్మణుఁడు పండరిపురమును జేరునప్పటికి బొండురంగఁడు తన భక్తుని పలుకులు అసత్యములు గాకుండ అతఁడు రామరాజు యెసుటఁ బొగడిన దానికంటె వేయిరెట్లు వైభవములఁ గల్పించియుండెను. రామరాజు ఆలయమును సమీపించినప్పటికి విజయనగరమునఁ దాను నిర్మించిన యాలయమున వెలసిన దుర్గాదేవి పండరినాథుని మందిరమునఁ బనికత్తెయై యుండెను. ఆమెను గని రామరాజు బిక్కమొగముతోఁ దన యిష్టదేవతకుఁ బ్రణమిల్లెను. అపుడు దుర్గాదేవి "నాయనా! పుణ్యావశేషమున నీవిచ్చటికి రాఁగలిగితివి. నీవైవ భక్తికి మెచ్చి పాండురంగఁడు నిన్నిటకుఁ బిలిపించుకొనెనే గాని వేరుకాదు. ఈ దేవుని మహిమను వర్ణింపఁగలవారు త్రిభువనంబుల వెదకిననుఁ గానఁబడరు. నీవు లోపలికిఁజని భగవంతుని సేవించి తరింపుము. ఇతఁడు భక్తవత్సలుఁడు" పొమ్మనెను.

రామరాజు యాలయములోనికిఁ జని పాండురంగని

దర్శించెను. బ్రాహ్మణుడు వర్ణించినదానికంటె యెన్నో రెట్లు వైభవముతో వెలుంగుచుండెను. అపుడు రాజు భక్తితో కరముల జోడించి భక్తవత్సలా! నన్ను క్షమింపుము. నీ మహిమ లెరుంగక మూఢమానసుడయి నిన్నుఁ దృణీకరించి మాటాడితిని. నా పుణ్యఫలంబున నీ దర్శన భాగ్యము లభించెను. ఈ దీనుఁడు నిన్ను వదలిపోఁజాలఁడు. నాకు రాజాధికారముగాని, వైభవములుగాని యక్కఱ లేదు. నాపాపములు మోకార్చి నీపదపంకములఁ బూజించుచుఁ బడియుండనిమ్ము చాలును. నిన్ను వదలి నేఁబోఁజాలను అని కన్నీరుగార్చుచు దేవుని పాదములనిఁదవాలెను.

అపుడు పండరినాథుఁడు ప్రసన్నుఁడయి నాయనా నీ విచ్చట నన్ను సేవించుచు బడియున్న హిందూరాజ్యము చెడి హింమా ధర్మము నశించును. హింమాధర్మ సంరక్షణార్థము నీవు రాజ్యమును పాలింపఁ బొమ్ము. నీ భక్తికి మెచ్చితిని. నేను నీవెంట విజయనగరమునకు వత్తును. ఈరాత్రియే ననుఁ నీవెంటఁ గొనిపొమ్ము, ఎపుడు నీవు చెడుకార్యమును జేసిన యా నిమిషమే మరల వచ్చి పండరిపురమును జేరుకొందునని పెను. అందుకు రామరాజు నమ్మతించి రాత్రికి రాత్రి ప్రయాణము సాగించి పాండురంగని విజయనగరము జేర్చెను.

ఆ మరునాఁడు తెల్లవారగనే అర్చకుడు వచ్చి గర్భాలయపుఁ దలుపులఁ దెరచెను. ఔరా! ఏమాశ్చర్యము. పండరినాయకుఁడటఁగనఁబడఁడాయెను. అతఁడు భయముచే గడగడ వడంకుచు బయటికివచ్చి యితర భక్తులతోడను, అధికారులతోడను భగవంతుఁడు మాయమై యెటకో పోయినాఁడని చెప్పెను. అందరును బరుగిడివచ్చి చూచిరి. అర్చ

కుఁడు చెప్పినది నిజమే యని తేలెను. ఔరా! నిన్నటిరాత్రి గుడితెలుపులను బంధించు నపుడుండిన పాండురంగఁడు తెల్ల వారు నప్పటికి మాయమగుటకు గతంబేమి? బహుశా యిది రామరాజు పనియైయుండును. అతఁడు మన దేవుని విజయ నగరమునకుఁ బిలుచుకొనిపోయి యుండుట నిజమనిరి.

ఆ వార్త విన్నతోడనే పండరిపుర జనులు గోడు గోమున యేడ్చుచు "ఓ పండరివల్లభా! ఇంతకాలము మమ్ము రక్షించుచు నున్నటులుండి విజయనగరమును జేరుట న్యాయమా. ఇఁక మమ్ము కాపాడువారెవరు. నీవులేని పండరి పురము కాటితో సమానమేకదా. పండరీకునకు నీవు చెప్పిన మాట తప్పుటసరియా. మేము చంద్రభాగలోఁబడి మరణింప వలసినదేనా" యని విలపించుచుండ, భానుదాసుఁడు అను భక్తుఁడు వచ్చి సోదరులారా! భయపడవలదు. మన దేవుఁడు మరల పండరినిఁ జేరునట్లు జేసికొనవలెనేగాని యూరకే విల పించిన యేమిలాభము. మనపాలకునిఁ గొనిపోవుటకు రామ రాజున కేమి యధికారమున్నది. నేను విజయనగరమునకేగి మరల భగవంతునిఁ బిలుచుకొని వచ్చెదను, స్వామి రాకున్నచో వినయముగ ప్రార్థించెదను, అప్పటికి రాకున్న భగ వంతుని పాదములయెదుట నాతలఁ బగులఁగొట్టుకొని ప్రాణ ముల నదలెదనని ప్రయాణమై పోయెను.

భానుదాసు విజయనగరమునకేగి మెల్లగ రామరాజు పండరినాథుని జేరిన మందిరమునఁ బ్రవేశించి దాఁగి యుండెను. అర్చకులు రాత్రి స్వామిని బహువిధముల సేవించి తలుపులబంధించి గృహమునకేగిరి. భానుదాసు గర్భగుడిలో జిక్కెను. అతఁడు రాత్రియంతయు పాండురంగని పాదములపై

బడి కన్నీరుగార్చుచు భగవంతుని మరలఁ బండరికి వచ్చు వరకు వదలననియు, రాకున్న శిరమును బగులఁగొట్టుకొని మరణింతుననియుఁ బలికెను. అందుకు పాండురంగఁడు ''నాయనా! నేను భక్తుడగు రామరాజు కోర్కిని ద్రోసి పుచ్చఁజాలక విజయనగరమునకు వచ్చితిని. అంతలో నీ వింతటి సాహసమునకుఁ బూనఁనేల ఇపుడు నీవు మరల నన్నుఁ బండరికి రమ్మనుచుంటివి. సరి నీ కోర్కెను నెరవేర్పకున్న నేను భక్తపోషకుఁడను కానేరను. నీవు భయపడవలదని రామరాజు ప్రీతితోఁ దనకంఠమున నలంకరించిన యమూల్య వ్రజహారమునుదీసి భానుదాసు మెడలోవేసి నీవు పొమ్ము. నీ కోర్కె తప్పక నెరవేర్తు''ననగా భానుదాసు సమ్మతించి తలుపులఁ దెరచుకొని యెవరికంటబడకుండ విజయనగర మున కాను దిగిన చోటుఁ జేరెను.

ఆ మరునాఁడు అర్చకుఁడు తెల్ల వారగనె విజయనగర మున పండరినాథుని కంఠమున రామభూపాలుడు చేయించి వైచిన వ్రజాలహారము కనఁబడనందున భయపడి తన్ను మానించి దండింతురేమోయని రాజగృహమున కేగియున్న తెరంగెరించెను. అపుడు రామరాజు మిక్కిలి కోపముతో నిందరు రక్షకభటులు కాచియుండ జోరు లెట్లు దొంగలింపఁ గలరు. ఇది మిక్కిలిచిత్రముగనున్నది. ఎటులైనను యాహార మును దొంగిలించినవానినిఁ గనిపెట్టితీరవలెను అని రక్షక భటాధికారినిఁ బిలిపించి దేవునిమెడలోని యమూల్య హార మును హరించినవానినిఁ గనిపెట్టుమని కట్టడిఁజేసెను.

అంతట రక్షకభటాధికారి తన భటవర్గమును నానా దిశలకుఁ బంపి చోరునిఁ బట్టితెండని యాజ్ఞాపించెను. అందు

కొందరు తుంగభద్రలో నెవరో స్నానము జేయుచుండుటయు యతనిమెడలో నేదియో తళతళ మెరయుచుండుటయుఁ జూచిరి. అతనిమెడలో మెరయునది పండరినాథుని హారమై యుండునేమోయని పరుగిడిచూచిరి. అది దేవుని హారమై యుండుటఁగని యాతనిఁబట్టి రాజుకడకు గొనిపోయిరి. రామరాజు మెడలో హారమునుదాల్చిన యతఁడెవఁడో, అతని కది యెటుల లభించెనో వివరములఁ దెలిసికొనకయే భగవంతుని హారమును దొంగిలించిన వాఁడెట్టివాఁడైనను సరియే జంపుడని యుత్తరువు చేసెను.

అంతట భటులు లతని వధ్యస్థలమునకుఁ గొనిపోయి కత్తులతో నరుకుటకుఁ బ్రయత్నింప అతఁడు "అయ్యో! నేను నిరపరాధిని. న్యాయాన్యాయముల విచారింపక మీ రాజు మరణదండన విధించెను. ఈ శిక్షకు నేను భీతిల్లలేదు. నేను మిమ్ముఁ బ్రార్థించుస దేమన నన్ను జంపుటకుముందు ఒకసారి పాండురంగని దర్శించుటకు అవకాశమును కలిగింపుఁడనెను. అందుకువారు సమ్మతించిరి. అపుడతఁడు పండరినాథునియెదుట ముకుళితహస్తుఁడై "భక్తపాలకా! ఎందుల కిట్టికార్యమునకుఁ గడంగితివి. ఈ భక్తుఁడు నిన్ను పండరిపురమునకుఁ గొనిపోఁదలఁచి వచ్చి వేడుకొన తప్పకవత్తునని నిన్నరాత్రి చెప్పి నీ మెడలోనిహారమును నా మెడలో వేసిపంపితివి. అంతలో నాసంగతి రాజుగారికిఁజెప్పి దొంగయనిపించి మరణదండన విధింపఁజేసితివి. ఇంతకంటె యేమిచేయఁగలవు. నీవు భక్తపాలకుఁడవుకావు, భక్తభక్షకుఁడవు. ఇంతటితో నేమాయెను. నిన్నుఁ గొనిపోవుటకు వచ్చిన నన్ను జంపించినంతనె యేమాయె, పండరిపురమునుండి నిన్నుఁ దీసికొనిపోవుటకు

ఒకరితర్వాత యొకరు రానున్నారు. ఎందరఁ జంపింపగలవో చూతము'' అనుచుండ భటు లాతనికిఁ బిచ్చిపట్టినదని మరల వధ్యస్థలమునకుఁ గొనిచనిరి.

అతఁడా వధ్యస్థలమున నిలిచి ''పాండురంగా! ఇఁక క్షణములో నా కింకరము వేరుకానున్నది. కానిమ్ము. నీవు నా కింకరమునవై చిన యీ కింకరమాలయే నా కింకరము నుత్తరించుచుండెను. ఇదిగో నీకు నా కింకరమును సమర్పించుచున్నాను. భటులారా! కానిండు'' అని కరమును పంచెను భటులు కత్తులనెత్తఁగ నా కత్తులు పుష్పమాలలై పోయెను. ఆ భటు లాశ్చర్య మానసులై ఆ విషయమును రామ భూపాలునకుఁ దెలిపిరి.

రామరాజప్పుడు ''ఓరీ! నేను మరణదండన విధించిన యీతఁడు పరమ భాగవతోత్తముఁడుగా నున్నాఁడు. మంచిచెడ్డల విచారింపకఁ గొందరపడి పాపకార్యము నాపాదించితిని'' అని పరుగిడుచువచ్చి ఆ భక్తుని పాదములమీఁద వ్రాలి ''మహానుభావా! మీరెవరో నే నెరుంగను. మీ కింకరమున పాండురంగనికి నేను వేసిన హారముండుటచే భటులు మీరే దానిని దొంగిలించిరని భావించి నాకిముకుఁ దెచ్చిరి. నేను మీరుపరమభాగవతోత్తములనిభావింపక పరుగాదండన విధించితిని. ఇపు డాపాండురంగఁడే ఆహారమును మీభక్తికిమెచ్చి మీమెడలో వైచినట్లు తెలిసినది, నేను మీకేకాక పండరినాథునికిఁగూడ యపకారి యొనరించితిని. ఆతని ప్రియభక్తుని దండింపఁబూనితిని. నే నెట్లు నా దేవుని సన్నిధికిఁ బోఁగలను. అతఁడు నన్ను క్షమించునా? నన్ను క్షమింపఁడు నారక్షకనికిఁడకుఁ బోఁగలధైర్యము నాకులేదు. నా దేహము

కనిపించుచున్నది. నేనిలువఁజాలను. నన్ను మీరే నాదేవుని కడకుఁ బిలుచుకొనిపోయి ప్రభువు నన్ను శిక్షింపకుండ జేయుఁడు'' అని యాతని పాదములపైఁబడి లేయకపోయెను.

అప్పుడు పాండురంగఁడు ప్రత్యక్షమై ''రాజా! నీవు భక్తుఁడగు భానుదాసును. శిక్షింపబూనితివి. భానుదాసుఁడు నన్ను జయించెను. నీవు అకృత్యము నొనరించినచో నేను మరల పండరిపురమును జేరఁబోదునని చెప్పలేదా ఇప్పుడు నీవు నాభక్తునికే అపకారముచేసితివి. ఇంతడు నన్ను గొనిపోవుటకే వచ్చియున్నాఁడు. నేను భానుదాసువెంట బండరికేగెదను. భానుదాసా! నేను సూక్ష్మరూపమును ధరించి నీపూజాపేటికలోఁ జేరినిఁ ఇఁక బ్రయాణమును సాగింపుమనెను.

రామరాజు అట్లా! నే నెంతయవివేకిని, అగనాకు నాదేవునిఁ బోఁగొట్టుకొంటిని. ఏమివగచి యేమి ప్రయోజనమని చింతింపసాగెను. భానుదాసు ప్రయాణమై పోవుచు పూజాపేటికను బక నదిగట్టునఁబెట్టి స్నానమొనరించి దేవుని బూజింపఁదలఁచెను అతఁడు వచ్చి చూడఁగా దేవుఁడుసూక్ష్మరూపమునవలి తన నిజరూపమునుదాల్చి భానుదాసూ! నీవు పండరిపురమునకేగి భక్తులను బిలుచుకొనివచ్చి నన్ను రథమునఁ గూర్చుండఁబెట్టుకొని పొమ్మనెను.

భానుదాసు సత్వరముగ పండరిపురమునకు వెళ్ళి భక్తులకావార్త వినిపించి వారలతో రథముతోఁగూడ తాను నదిగట్టునకు వచ్చెను. అప్పుడు భక్తులందఱును దేవుని రథముపైఁ నిడుకొని సంకీర్తనజేయుచుఁ బండరికేగి మఱల యాలయమున బ్రతిష్టించిరి. చూచితిరా! భక్తుల ప్రభావము.

35. భక్త రామతీర్థుడు

ప్రపంచమందలి భూఖండములన్నిటిలో భరతఖండము మహాపవిత్రమైనది. అందువలననే పూర్వపు యుగములలో నవతరించినటులె కలియుగమునఁగూడ భారతదేశమున శ్రీహరి తనయంశమున యనేక భక్తశిఖామణులనుసృష్టించి దుర్నీతిపరులను సనార్గమునకుఁ ద్రిప్పించుచుండెను. అట్టి మహాభక్తులు మనదేశమునం దన్ని భాగములలో జన్మించుచుండిరి. ఆపరమభాగవతులే అవతరింపకున్న మనదేశము కలుషమతులతో నిండియుండెడి దనుటకు సందేహములేదు.

ఉత్తరహిందూదేశమున గుజరాన్వాలా యనంబడు మండలముకలదు. ఆమండలమున ముర్లీవాలాయని పిలువఁబడు సుప్రసిద్ధగ్రామముకలదు. ఆగ్రామమునయనేక బ్రాహ్మణులు నివసించుచుండిరి. ఆబ్రాహ్మణవంశములలో గోస్వామి వంశము మిక్కిలి ప్రసిద్ధికెక్కియుండెను. పూర్వమునుండియు ఆవంశమున హరిభక్తులు జన్మించుచుండిరి. మహాభక్తుఁడనఁ బరగిన తులసీదాసుకూడ గోస్వామివంశమునకుఁ జేరినవాఁడే అట్టి గోస్వామి వంశమున హీరానందుఁడని పిలువఁబడు భూసురుఁడుండెను. ఆవిప్రుఁడు సదాచార సంపన్నుఁడును, భూతదయా ప్రశాంతాపములగలవాఁడును నైయుండుటయే కాక బీదవారలఁ గన్న దయతో జూచెడివాఁడు. అట్టి సద్గుణములుగల హీరానందుఁడు మిక్కిలి దారిద్ర్యబాధలకు గురియై యుండెను.

హీరానందుని పూర్వులు మహోదైవభక్తులై యుండి నందున వారిని కొందఱు శిష్యులాశ్రయించియుండిరి. ఆ శిష్యులు గోస్వామ వంశజులను గురువులుగా భావించి భక్తితోఁ గొలుచుచుండిరి. ఆ యాచారము ననుసరించి హీరానందుడును కొందఱికి గురువై యుండెను, అతని శిష్యులు పంజాబు దేశమందనేకస్థలములలో నివసించుచుండిరి. హీరానందుఁడు సంవత్సరమున కొకసారి సంచారము వెడలుచుండెను. ఆతని శిష్యులు గురుభక్తిఁగలవారై గురుదక్షిణ సమర్పించి సన్మానించి పంపుచుండిరి. ఆరీతి తన శిష్యులొసఁగు ధనమును నేకరించుకొనివచ్చి అనవసర వ్యయ మొనర్పక జాగ్రత్తగ సంవత్సరము పొడుగునను తన కుటుంబ పోషణమును లోటుఱాటులేక జరుపుకొనుచుండెను.

ఆవిధముగ జీవయాత్ర సాగించు హీరానందునకు బాలకాలము సంతానము కలుగలేదు. సంతానప్రాప్తికై భగవంతుని యనేకవిధములఁ బ్రార్థించుచుండ అతనిభార్య గర్భవతియై పుత్రునిఁ బ్రసవించెను, ఆశిశువునకు గురుదాస గోస్వామి యనుపేరిడిరి. ఆవలఁ గొంతకాలమునకు మఱియొక కుమారుఁడు జన్మించెను. అతనికి రామతీర్థుఁడు అనుపేరిడిరి. ఆబాలుని కొందఱు తీర్థరాముఁడనియు, తీర్థరామ గోస్వామి యనియు, రామతీర్థస్వామియనియుఁ బిలుచుట వాడుకయై యుండెను. రామతీర్థుని జన్మనక్షత్ర ప్రభావమెట్టిదో కాని పుట్టి పురుడు ముగియకముందె తల్లిని పరలోకమునకుఁ బంపెను. తల్లిని గోల్పోయిన రామతీర్థునకు మేనత్త తల్లియై తల్లిలేని కొఱతను దీర్పఁగలిగెను.

రామతీర్థుని మేనత్త తన యల్లునకుఆవుపాల నభ్యాస మొనరించెను. గోస్వామి వంశమునయుద్భవించిన రామతీర్థు నకు గోక్షీరము లె అమృతమై దినదినాభివృద్ధిఁ గావించుచుం డెను. ఆవుపాలనే గ్రోలి జీవించు ఆ బాలుఁడు సంపూర్ణ ఆరో గ్యము కలవాఁడై యుండెను. రామతీర్థుఁడు చిన్నతనమునఁ నె కొన్ని సేర్ల పాలను త్రాగుచుండెను. రామతీర్థుఁడు పంచవర్ష ప్రాయుఁడై నంతి నె హీరానందుఁడు రామతీర్థునకు అక్షరా భ్యాస మొనరించి పాఠశాలకుఁ బంపెను. రామతీర్థుఁడు తప్పక బడికేగుచు గురుపు నేర్పుపాఠములను శ్రద్ధతోవిని తోడి విద్యార్థులకంటెముందుగ నేర్చుకొనుచుండెను. అతడు పాఠశాల చదువునేర్చుటయే కాక రామాయణ భారతభాగ వత పురాణకాలక్షేపములకు వెళ్ళి శ్రద్ధతో వినుచుండెను. రామాయణ భారత భాగవతములలో మహాపురుషుల కథలనువిని సంతసించుచుండును. భగవద్గీతారహస్యములను శ్రద్ధతోవిని గ్రహించుచుండెను. హీరానందుఁడు సంచారము నకు వెళ్ళిన సమయమున అన్నయగు గురుదాస గోస్వామి తమ్ముని కేలాటిలోపము లేకుండ చూచుకొనుచుండెను.

రామతీర్థుఁడు ప్రారంభవిద్యను నేర్చునపుడే కుశాగ్ర బుద్ధియను పేరువహించెను. అతనికిబాలక్రీడల యందాశ క్తి తక్కువ, ఒకనిముషమైన వృథాపోనీక చదువులచే ఏతరగ తిలో కాని పరీక్షతప్పినది లేదు. అన్ని తరగతులందును ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుఁడగుచుండెను. ఉపాధ్యాయులును రామతీర్థుని శ్రద్ధతో గమనించుచుడిరి.

ప్రారంభవిద్య ముగియగ నె రామతీర్థుని హీరానందుఁడు ఉన్నతపాఠశాలలోఁ జేర్చెను. తండ్రి దారిద్ర్యము ననుభ

వించుచు పాఠశాల జీతముకూడ కట్టలేని స్థితిలో నుండెను. రామతీర్థుని విద్యాభ్యాసమునకు అన్నియుఆటంకములే రాత్రి పూట చదువుకొనుటకు దీపమునకు వలయు తైలమే కరవై యుండెను. ఒక్కొక్కదినమున అన్నమిడుటలుండ అర్ధకడుపు సకు గంజియు లభింపకయుండెను. రామతీర్థుడు అన్నమునైన వదలుచుండెను గాని బడికి వెళ్ళుట వదలలేదు. ఇన్ని అంతరాయములు కలుగుచు డిగ్రీ పరీక్షా ఫలితములందుండ రామతీర్థుడే ప్రథమ శ్రేణిలో నుత్తీర్ణుడగుటచూచి అధికారులతనికి విద్యార్థివేతనము నొసంగుచుండిరి. ఈవిధముగా రామతీర్థుడు డిస్మతి పాఠశాల చదువును ముంగించెను.

ఆవల హీరానందుడు రామతీర్థుని కళాశాలకుబంపుటకు శక్తిలేదని యూరకుండెను. అతని బంధుమిత్రులు హీరానందునికడకువచ్చి రామతీర్థుని విద్యకు స్వస్థిచెప్పవలదనియు, రామతీర్థుని విద్యాసక్తిని, బుద్ధికుశలతను మెచ్చి కళాశాలాధికారులు విద్యార్థివేతనమియ్యదలచియున్నారు నీవేమియు గష్టపడనక్కరలేదు. అతనిని తప్పక కళాశాలలోఁ జేర్చుమనిరి. అందుకతడు సమ్మతించెను. రామతీర్థుడు కళాశాలకేగి చదువుట మొదలుపెట్టెను. ఒకపూటమాత్రము భుజించి, రాత్రిపూట దీపములేనందున చదువుటమాని, పగటిపూట మాత్రమే చదువుచు రామతీర్థుడు కళాశాల విద్యార్థులందఱికంటె యెక్కువగుణములఁ దెచ్చుకొనుచుండెను. ఒక్కొకపుడు దారినడచిపోవుచు పుస్తకమును చదువుచుండెను. ఒకనాఁడు రామతీర్థుడు సూర్యమునఁ జదువుచు బోవుచుండ అతనిమిత్రుఁడుచూచి "ఒయీ! ఇది కళా

శాలకాదు. మార్గమునుమా'' అని యనెను. అందుకు రామతీర్థుఁడు ''అన్నా! నాకు గృహము, పాఠశాల, కళాశాల యనునవిలేవు. ఈవిశ్వమే నాకు కళాశాలగఁ గాన్పించుచుండెను'' అని ప్రత్యుత్తరమిచ్చెను. ఆరీతి జీర్ణాంబరములలో, ఒకపూట అన్నమునితిని, దీపములేనికతన రాత్రిపూట చదువుమాని కళాశాలలో ఉపన్యాసములు చెప్పిన వానిని వినియే ప్రథమస్థానమును వహించుచుండెను.

రామతీర్థుఁడు కళాశాలలో గణితశాస్త్రమును అభిమానముగఁ గైకొని బి. ఎ. పరీక్షలోను, ఎం. ఎ, పరీక్షలోను పంజాబురాష్ట్ర విద్యార్థులందఱిలో ప్రథముడుగ నుత్తీర్ణుఁడయ్యెను. రామతీర్థుఁడు యిరువది సంవత్సరములు పూర్తికాకముందె ఎం. ఎ. పరీక్ష ముగించి లోకమును మెప్పింపఁగలిగెను. అపుడాతనిని ఉపకారవేతన మొసఁగి అత్యున్నత విద్యల నార్జించుటకు ఇంగ్లాండుదేశమునకుఁ బంపవలెనని పంజాబు ప్రభుత్వము తలంచెను కాని యేలనో మఱల దాని నొక మహమ్మదీయ విద్యార్థికొసఁగిరి. ఆవిషయమై రామతీర్థుఁడంత పట్టుదలవహించినవాఁడు కాడు.

రామతీర్థుఁడు లాహోరు, ఫార్మన్, క్రైస్తవకళాశాలలోఁజదివెను. అతనిపాండిత్యమునకును, బోధనాపద్ధతులకును మెచ్చి అధికారులు రామతీర్థునకు ప్రథాన గణితశాస్త్ర ఉపన్యాసకోద్యోగము నొసంగిరి. అతఁడు కళాశాల విద్యార్థులకు చక్కఁగ బోధించుటచె విద్యార్థు లతనిని గౌరవించి ప్రేమించుచుండిరి. రామతీర్థుఁడు మాతృభాషయగు పంజాబీలో అసమాన పాండిత్యమును సంపాదించియుండెను ఆవల స్వయముగ సంస్కృతము, హిందీ, ఉరుదు, పరిషియన్

అంగ్ల భాషలోఁగూడ పండితుఁడనుపేరువహించెను. అతఁడు సదా ఆర్యభాషలలోని తత్త్వగ్రంథములఁ బరిశోధించి, అందలి సారమును గ్రహించి విశాలహృదయుఁడయ్యెను.

హీరానందుఁడు రామతీర్థునకు కలాశాల విద్యాప్రారంభింపకముందె వివాహమొనరించియుండెను. అతఁడు చదువును పూర్తిచేసి కలాశాలలో ఉపన్యాసకుని పనిని సంపాదించునప్పటికి అతనిభార్య కాపురమునకువచ్చెను రామతీర్థుని యదృష్టదేవతయో యన అతనిభార్య మిక్కిలి అనుకూలవతియై కాపురమును సాగించుచుండెను. రామతీర్థుఁడే నిరాడంబరజీవియన్న అతనిభార్య నిరాడంబరత్వమున భర్తను మించెను. అతఁడెంతనిష్కాముఁడో, ఆమెయు నంత నిష్కాములు. వేయేల ఆమె అన్నివిధముల రామతీర్థునకుఁదగిన యర్ధాంగి యనిపించుకొనెను. అట్టి అనుకూలవతిని భార్యగా గూర్చినందులకు రామతీర్థుఁడు భగవంతుని సదాకొనియాడుచుండెను.

ఆరీతి గుణవతియగు భార్యతోగృహస్థాశ్రమధర్మములను నిర్వర్తించుచు, అతిథిసత్కారమునేపరమావధిగ నెంచి భగవంతుని ధ్యానించుచుఁ గాలమును గడుపుచుండెను. అతఁడు సదా ఆత్మవిచారమున నిమగ్నుఁడై తన యర్ధాంగికి ఆత్మానాత్మ వివేకమును శ్రద్ధతో బోధింపసాగెను ఆమెయు ప్రాపంచిక విషయములపై రోతజనించుటచే ఏకాంతమందిరమునఁ గూర్చుండి ఆత్మసాక్షాత్కారమునకు తపమొనరించుచుండెను. అంత రామతీర్థుఁడుభార్య సమ్మతిపై హిమాలయమునకేగి ఒక ఆశ్రమమును గుదుర్చుకొనిభగవంతునిగూర్చి తపమొనరించుచుండెను. రామతీర్థుని యదృష్టమేమో కాని

స్వల్పకాలమునసే ఫలమనోరథుఁడయి తిరిగి గృహమునకు వచ్చెను. అవలఁ గొంతకాలము గృహస్థాశ్రమ ధర్మముల నిర్వర్తించుచు భార్యకువై రాగ్యోపదేశమునుగావించి, ఆమె సమ్మతిబొంది సన్న్యసాశ్రమమును స్వీకరించి, హిమాలయ మున కేగి "రామతీర్థస్వామి" అనుపేర తపమాచరింపఁ దలచెను.

రామతీర్థుడు సన్న్యసమును బొందుటకు ముందె సంతానమునుగాంచి యుండెను. సన్న్యసమును స్వీకరింపఁ గనే సతీసుతులను, ఆత్మబంధుమిత్రులను వదలి హిమాల యమునకు బ్రమాణమై వెడలెను. అతఁడు హిమాచలమును సమీపించుచుండ ఒక ఎలుగుబంట్లసమూహమువచ్చియతని వడ్డగించెను. అతఁడు వానికి భయపడక తనదారిని సాగించు చుండ నవి శిరముల వంచుకొనిపోయెను. రామతీర్థుఁడు పర్వ తము నారోహించుచుండ కొంద రడవిజాతివారు చూచి "స్వామీ! పర్వతాగ్రమునం దొక గుహకలదు. అది సకల భూతములకు నిలయము మీరుదానిలోఁజొరవల"దని హెచ్చ రించిరి. అందుల కతఁడుభయపడక ఆగుహనే తన యాశ్రమ మొనరించుకొనెను. అతనికొక భూతముకూడ కనఁబడలేదు అందనేక వృశ్చికములును సర్పములును తిరుగుచుండెను అవి రామతీర్థుని స్పృశించుటలేదు.

ఒకనాఁడు రామతీర్థస్వామి ఆ గుహనుండి క్రిందిగిదిగి వచ్చుచుండెను. కొంతదూరము దిగివచ్చునప్పటికి కొందఱు యోగులు కనంబడిరి. అపుడు రామతీర్థుఁడు వారికి నమస్క రించి కూర్చుండి మాటాడుచుండెను. అచ్చటికి ఉన్నటులుండి తన స్వగ్రామమగు మురళీవాలానుండి తనకుఁ దెలిసినవాఁ

డొకడువచ్చి ''స్వామీ! నీకుమారుడు మరణించెను నీభార్య చాలదుఃఖించుచున్న'' దనెను. అందు కతడు ''అయిన నాకేమి'' అని యనుచు తనదారినిసాగించెను. అచ్చటినుండి గంగో త్తరికేగికొంతకాలముండి, ఆవల యమునో త్తరికిజనెను కాని అచ్చట నిలుచుటకు బుద్ధిపుట్టక మఱల గంగో త్తరికే వెళ్ళి అచ్చట కొంతకాలముండి, సుమేరుపర్వతమును జేరి ఆవల వసిష్టాశ్రమమును చేరుకొనెను.

అంతట రామతీర్థస్వామికి ప్రపంచయాత్ర నొనరించి భారత సనాతనధర్మ ప్రచారమొనరింపవలెనను కోరిక జనించెను. అతడు వెంటనె వసిష్టాశ్రమమునువీడికొడియాకొండ ద్వారా డేరాడూనుకువచ్చెను. అచ్చటినుండిలక్నోమీదుగా కలకత్తా నౌకాశ్రయమున ఓడనెక్కి జపానుదేశమును చేరెను. అచ్చట గొన్నిదినములు మతప్రచార మొనరించి జపానుదేశీయులచే గౌరవసత్కారములఁబొంది, అమెరికా దేశమునకేగెను. అమెరికాదేశీయులకుఆర్యధర్మములగూర్చి అనేక ఉపన్యాసములొసంగెను. ఆర్యమత రహస్యములను, ఆత్మానాత్మ వివేకమును, జీవాత్మా పరమాత్మ అనసేమో వివరించి వారిని మెప్పించెను. భారతీయతత్త్వ విచారమును విని అమెరికావారు ఆశ్చర్యపడిరి.

రామతీర్థస్వామి అమెరికాలో ఒకస్త్రీకి అతిథిగానుండెను. ఆదేశపురాజు స్వామిని దర్శింపగోరి ఆమెయింటికి వచ్చెను. అపుడు రామతీర్థస్వామి రాజుకు దర్శనమొసఁగి ఒక గ్రంథమును బహుమతియొసఁగెను. ఆవల స్వామి అమెరికాదేశపు పెద్దపెద్ద పట్టణములకేగి ఆర్యమత ధర్మముల బోధించెను. ఆదేశమున అనేక వేదాంత సమాజముల నెల

కొల్పెను. ఆమెరికా వారనేకులు స్వామికి శిష్యులైరి. స్వామి అమెరికాలో ఆర్యమత ప్రచార మొనరించుచుండ సెంటు లూయినగరమున ప్రపంచ సర్వమతమహాసభ జరుపుచుండిరి. ఆసభకు ఆసభాకార్యకర్తలు రామతీర్థస్వామిని ప్రథమదిన మున అగ్రాసనాధిపతిగా నుండగోరిరి అందుకు స్వామి అంగీకరించి అధ్యక్షోపన్యాసమును గావించి సభికులమెప్పించెను ఆవల ప్రతిదినము ఆర్యమత గొప్పతనమును వెల్లడించు ఉపన్యాసముల నొసంగుచు సభను జయప్రదముగ ముగించెను.

అచ్చటినుండి స్వామి జిబ్రాల్టరుకువెళ్ళి, ఆవల ఈజిప్టుదేశమునకేగెను. అచ్చటి మహమ్మదీయులకు పరిషియాలో ఆర్యమతధర్మములనుబోధించి వారిచే మహమ్మదు యొక్క అపరావతారుడని కొనియాడబడెను. అచ్చటి మసీదులకేగి ఆర్యధర్మములబోధించిము క్తిమార్గమును దెలిపెను అచ్చటినుండి మరలభారతదేశమునకువచ్చి, అన్నిరాష్ట్రములలోఁ బర్యటనమొనరించి అనేక ఉపన్యాసము లిచ్చెను. ఆవల రామతీర్థునకు దేహము చాలించవలెనను కోరిక జనించెను. అతఁడు వెంటనే గంగోత్తరి మున్నగు పుణ్యస్థలముల కేగి కాశీలో గంగాస్నానమనుపేర గంగలోదిగి పరమాత్మలోఁగలిసెను.

---

36. భక్తి గౌరాంగుఁడు

అసంఖ్యాకములగు అవతారముల ధరించి దుష్టశిక్షణ శిష్టపాలనకార్యముల నిర్వహించు శ్రీహరి తనయంశమున అవతారపురుషుని కలియుగ పతితలోకము నుద్ధరించుటకై జన్మింపఁజేయ సంకల్పించెను.

వంగదేశమున నవద్వీపమనుస్థలము కలదు. అందు జగన్నాథమిశ్రుఁడు అను పేరుగల బ్రాహ్మణుఁడుండెను. అతనిభార్యను శచీదేవియని పిలుచుచుండిరి. శచీదేవి దుర దృష్టమేనో కాని ఆమెగర్భమున ఎనిమిదిమంది స్త్రీ శిశు వులు జన్మించియు అందరును మరణించిరి. అందుకు భార్యా భర్తలు కడుంగడు దుఃఖించుచు "హరీ! మేమేపాప మొన రించితిమి. ఇందర సంతానమొసఁగి కడకొకరినైన నిలుపక అందర నీలోఁ జేర్చుకొంటివి. సుపుత్రునొకని నొసంగరాదా" యని ప్రార్థించిరి.

ఆవలఁ గొన్నాళ్ళలో శచీదేవి మరల గర్భమును ధరించి కుమారుని ప్రసవించెను. ఆ శిశువునకు విశ్వరూపుఁడని నామకరణ మొనరించిరి. ఆబాలుడు దినదినప్రవర్థమానుడై అయిదుసంవత్సరముల బాలుఁడయ్యెను. అతనికి అక్ష రాభ్యాస మొనరించి యాచార్యునికడ వదలిరి. విశ్వ రూపుఁడు మహాబుద్ధి కుశలతగలవాఁడయి యాచార్యుఁడు చెప్పుదానిని చక్కఁగ నేర్చుకొనుచు పదునాలేండ్లకే వేదవేదాంగములనేర్చి మహాపండితుఁ డనిపించుకొనుటయే

కాక తత్వజ్ఞానియై కడకు వైరాగ్యము ప్రబలినవాఁడయి సన్న్యాసాశ్రమ దీక్షగైకొని దేశాటన మొనరించుచు పండరిక్షేత్రమున సిద్ధిపొందెను.

ఆవల మరికొన్ని యేండ్లకు శచీదేవి గర్భవతియై నవ మాసములు మోసి పదవమాసమున మగశిశువును ప్రసవించెను. ఆమె యాశిశువును వేపచెట్టుక్రింద గనినంగున నిమి యని ముద్దుపేరు పెట్టుకొనెను. జగన్నాథుఁడు కుమారుని విశ్వంబరుఁడని పిలుచుచుండెను. నిమిజన్మించుచుండ సూతికాగృహమంతయు మహాతేజస్సుతో వెలిగెను. ఆ బాలుఁడు పదునారువన్నెల బంగారమువలె మెరయుచుండెను. త్రిజగన్మోహనాకారుఁడగు నిమి ముఖము సదా చిరునవ్వులఁ గురిసించుచు ప్రకాశించుచుండెను. అతఁ డేడ్చినది లేదు. ఎపుడయిన ఒకనిమిస మేడ్చినచో కృష్ణా! యని యన్నంతనే యేడ్పునుమాని నగుచుండెను.

శచీ జగన్నాథులకు జన్మించిన పది సంతానములలో నిమి దివ్యమంగళ విగ్రహుఁడై యుండుటచే నతని కడు గారాభముగా పెంచుచుండిరి. అతఁడు శుక్లపక్షచంద్రుని వలెఁ బెరుగుచు ఉపనయన మొనరించుటకుఁ దగినవయస్సు వచ్చినవాఁడయ్యెను. అపుడు జగన్నాథుఁడు ఉపనీతు నొనరింప సుముహూర్తమును నిర్ణయించెను. ఆ దినము తండ్రి తొడమీఁద నిడుకొని గాయత్రి నుపదేశించుచుండ నిమి కెవ్వుమని కేకవేసి మూర్ఛిల్లెను. ఆ మందిరమంతయు తళుక్కున మెరసి యథారీతి నుండెను. ఆమెరుపు పోయిన తోడనే నిమి మూర్ఛనుండి లేచెను. అప్పటినుండి నిమికి గారాంగుఁడు అనుపేరిడి ఆ పేరుననే బిలువసాగిరి.

ఉపనయనము ముగియగనె జగన్నాథుడు గవురంగుని గంగాదాసు అను గురువుకడ విద్యనేర్పింపఁగోరి యతనికడ వదలెను. గంగాదాసు గవురాంగుని ప్రేమతోఁజూచుచు పదునెనిమిదేండ్లవాఁడగునప్పటికి సకలవిద్యలలోఁ బండితు నొనరించెను. గురువు గవురాంగుని తర్క-వ్యాకరణ శాస్త్రములలో బ్రపూర్ణునొనరించి శ్రీకృష్ణావతారాంశ మతనిలో జేరినట్లు గ్రహించి ఆతనికి శ్రీకృష్ణచైతన్యుఁడు అను పేరు పెట్టెను. జగన్నాథుఁడు గవురాంగుని గంగాదాసు శిష్యునొనరించి మరణించినందున శచీదేవియే గవురాంగునకుఁ దల్లియు తండ్రియునై గారాబముతోఁ బెంచుచుండెను.

గవురాంగుఁడు విద్యనేర్చుట చాలించి తానే యొక పాఠశాలను స్థాపించి విద్యాబోధకుఁడయ్యెను. అతఁడు విద్యను కడుచాతుర్యముతో నేర్పుచుండుటచే ననేకు లతని బడికివచ్చి చదువుచుండిరి. అనేకులు పండితులై నానాదేశ ములకువెళ్ళి గవురాంగునికి కీర్తి తెచ్చిరి. అపుడు తల్లి లక్ష్మీ దేవియను కన్యకను తెచ్చి గవురాంగునకు వివాహ మొన రించెను. కాని లక్ష్మీ చాలదినములు జీవింపక పరమపదిం చెను. అపుడు శచీదేవి తనపుత్రుఁడు విదురుఁడై యుండుట సహింపలేక మరలఁ బలుచోట్ల వెతకి విష్ణుప్రియయను కన్యను తెచ్చి రెండవపెండ్లి చేసెను. విష్ణుప్రియ గవురాంగుని కను సన్నలలో మెలంగుచు నన్నివిధముల గవురాంగునకుఁ దగిన భార్యయని యందరచేఁ గీర్తింపఁబడెను. గవురాంగుఁడు తన భార్యను ప్రేమించి సంసారము సాగించుచుండెను. అతడు స్థాపించిన విద్యాలయమునుమాత్రము జరుపుచుండుటచే

అతనిశక్తినివిని దూరస్థలములనుండి వచ్చి యతనికడ జేరి విద్యల నార్జించుటయేగాక గవురాంగుని శిష్యులగుచుండిరి.

ఒకసారి గవురాంగుడు తనశిష్యులతో గయాక్షేత్ర మునకేగి తండ్రికి పిండప్రదాన మొనరించుచు స్మృతితప్పిపడి పోయెను. అపు డొక సన్న్యాసివచ్చి సేదదీర్చగా ''కృష్ణా! కృష్ణా'' యని కన్నుల దెరచుచుండ సన్న్యాసి శ్రీకృష్ణావ తారుడై మిగోహితుడయ్యెను. అంతట గవురాంగుడు మరల శిష్యులతోడ యిల్లువచ్చిచేరెను. ఆశిష్యులు గయలోజరిగిన వింతచర్యను అందరకుం దెలిపియుండిరి. ఒకనాడు గవురాం గుడు రాత్రి తనశయనగృహమున బోరగిల పరుండి దుఃఖించుచుండగా గదియంతయు దివ్యతేజస్సుతోం బ్రకా శించుచుండగా విష్ణుప్రియ లోనికిఁజని యాచిత్రమును జూచి భర్త తన్మయుఁడై యుండుటఁదెలిసి అత్తగారికిచెప్పెను. ఆసంగతి యిరుగుపొరుగువారు చూచి ''అమ్మా! నీపుత్రుడు సాధారణ మానవుఁడుకాడు, శ్రీకృష్ణుఁడే నీయింట యీ రూపమున జన్మించెను. నీవుధన్యురాలవని'' పలికి వెళ్ళిరి.

గవురాంగు డప్పటినుండి విద్యాలయమును చాలించి శ్రీకృష్ణలీలామృతమును పతితలోకమునకు జాటఁదొడంగెను. గవురాంగుడు తూర్పుబంగాళమున నుండగా తపనమిశ్రుడను వృద్ధపండితుఁడువచ్చి ఆతనిపాదములపైబ్రాలి ''మహాత్మా! నేను శ్రీకృష్ణుని దర్శింపఁగోరి తపించుచుండగా యశరీరవాణి నన్ను గవురాంగుని నాశ్రయించిన నీకోర్కె సఫలమగునని చెప్పెను. నన్ను తరింపఁజేయు''మని ప్రార్థించెను. అపుడు గవురాంగుఁడతనికేవో రహస్యములఁ దెలిపి తాను కాశీ

క్షేత్రమునకు రానుండెననియు, అంతవర కచ్చటనుండి పొమ్మనియు జెప్పిపంపెను.

గవురాంగుడు నవద్వీపమందుండ కేశవపండితుడు తన్ను గెలిచెడి పండితునకు ధనరాశినర్పించి పాదాక్రాంతుడ నగుదును, గెలువలేనివారు నా పాదాక్రాంతులు కావలెనని చాటుచు దిగ్విజయయాత్ర సాగించుచు నవద్వీపమందలి పండితుల జయింపదలచివచ్చెను. అతని నెవ్వరును నవద్వీప మున గవురవింపకుండిరి. ఒకనాడు గవురాంగుడు గంగానది యిసుకలోఁగూర్చుండి శిష్యులకేదో బోధించుచుండ అతనిని జయింపఁదలఁచి కేశవపండితుఁడు వెళ్ళెను. గవురాంగు డాతని సగవురవముగ తనప్రక్కనఁ గూర్చుండుమనెను. అపుడు కేశవపండితుఁడు తనపాండిత్యమును జాటుటకు అప్పటి ప్రకృతిని వర్ణించుచు రెండువందల శ్లోకములను ఆశువుగ రచించెను. అందుకు గవురాంగుడు ఆ శ్లోకముల లోని దోసములఁ గొన్నిటిని జూపుచు సవరించుకొమ్మనెను. కేశవపండితుఁడు తిప్పలను సవరించుకొనజాలక అతని పాదములపైఁబడి "మహానుభావా నన్ను గెలిచెడివారు లేరని గర్వించి వచ్చితిని ఇపుడు మీరు గెలిచితిరి. నా ధన మంతయు మీఁదే" ననెను. అందుకు గవురాంగుడు అతని ధనమును అతనికే బీదలకు పంచిపెట్టుపొమ్మనఁగా కేశవ పండితుఁడు మంచిదని వెళ్ళెను.

పూర్వము గవురాంగునియన్న విశ్వరూపుడు పండరి పురమున సిద్ధిపొందుటకు వెళ్ళునపుడు అతనివెంట నిత్యా నందుఁడను పదునాలుగేండ్ల బాలుఁడు వెళ్ళియుండెను. విశ్వ రూపుడు సిద్ధిపొందగా నిత్యానందుఁడు తగినగురువులేక

శ్రీకృష్ణుని దర్శింపగోరి సదా కృష్ణనామ సంకీర్తనలో మునిగి తేలుచుండెను. అతనికి గయలో గవురాంగునికి సేదదీర్చిన సన్న్యాసి కనబడి అతనికి నవద్వీపమున కేగినచో శ్రీకృష్ణుని దర్శనమగునని చెప్పగా నిత్యానందుడు అచ్చటికేగెను.

నవద్వీపమున గవురాంగుడు తనశిష్యులతో త్వరలో మనయూరి కొక మహాత్ముడు వచ్చునని చెను. ఆవల మరి యొకనాడు తనశిష్యులతో మహాత్ముడు వచ్చియున్నాడు మీరేగి పిలుచుకొనిరండనగా వారు వెలికివచ్చి అమహాత్ముడెవరో మాకుఁ గనబడలేదని వచ్చి చెప్పిరి. అపుడు గవురాంగుడు శిష్యులను వెంటరండని త్వరత్వరగ వెళ్ళి ఒక బ్రాహ్మణుని యింటి వసారాలో గూర్చుండియుండిన నిత్యానందుని "ఇచ్చటనుండనేల రండు" అని చేయిబట్టుకొని నంతనే నిత్యానందుండు పరవశుడై పడిపోయెను. శిష్యులావింతనుగని నివ్వెరపడి చూచుచుండ గవురాంగు డాతనికి సపరిచర్యలొనరించి లేచినతోడనే తనయింటికిఁ బిలుచుకొని పోయి "అమ్మా! నీ పెద్దకుమారుడు వచ్చెను." అని రూపఁగా తల్లి విశ్వరూపునివలె నుండిన నిత్యానందుని తనకుమారుఁడే వచ్చెనని యానందించెను.

అప్పటినుండి విశ్వరూపునివలెనుండి నిత్యానందుఁడు గవురాంగుఁడు ఒకరినొకరెడబాయకుండుటచే లోకులు బలరామకృష్ణులే యీరీతి నవద్వీపమున వెలసియుండిరని చెప్పుకొనుచుండిరి. అందుకు శచి విష్ణుప్రియలు తమలో ఆనందించుచుండిరి. అపుడు వాసుదేవుఁడనువైద్యుఁడు చైతన్యుని కృష్ణావతారమని భావించి అతనిశిష్యుఁడాయెను. అంతలో నిత్యానంద గవురాంగ వాసుదేవులతో గదాధరుఁడను

భక్తుడుచేరి ప్రతిదినము హరిభజన సాగించుచుండ జనులు వచ్చిచూచి ఆనందించి పోవుచుండిరి. కొందఱు దుర్మార్గులు హరిభజన యొనరించువారిని నవాబు దండించునని భయపెట్టిరి కాని వినలేదు.

ఒకనాఁడు వాసుదేవుఁడు ప్రాతఃకాలమున శ్రీకృష్ణునారాధింపఁ గూర్చుండఁబోగా చైతన్యుఁడు వచ్చి పిలిచెను. పూజకు అంతరాయము కలిగెనే యని యనుకొనుచు వెళ్ళి తలుపు తీయఁగా గవురాంగుఁడే వచ్చి పీటపైఁ గూర్చుండి "వాసూ! గంగాజలముచేనన్నభిషేకింపు" మనఁగా అతఁడు గంగోదకముచే అభిషేక మొనరించి షోడశోపచార పూజ యొనరించుచుండ గవురాంగుని దేహమునుండి వెలుగుతోఁ గూడిన వేణుగానము వినబడెను. అపుడతఁడచ్చట నుండిన మాటలురాని బిడ్డ తనపై చేయినిడఁగా ఆమె వెంటనే "హరేరామ హరేరామ, రామ రామ హరే హరే, హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే" అని పాడుచు నృత్యము చేయుచుండ అందఱును గవురాంగుఁడే కృష్ణుఁడని భావించి పూజించిరి.

ఒక మహమ్మదీయ యువకుఁడు గవురాంగు శిష్యుఁడే హరిదాసు అను పేరు మార్చుకొనితనతోకూడ మఱికొందఱి మహమ్మదీయులను హరిభక్తుల నొనరించెను. ఆవల మురారి యను రాముభక్తుఁడుండగా గవురాంగుఁడాతని రమ్మని శ్రీరామునివలె దర్శనమిచ్చి మరల చైతన్యరూపుఁడై కనఁబడెను. ఒకసారి గవురాంగుఁడు నిత్యానంద హరిదాసులతో గ్రామ జనులందఱికి నేడు శ్రీకృష్ణనామస్మరణఁ జేయవలెనని చెప్పిరమ్మనగా వారేగి చెప్పిరి కాని కొందఱు వినక

పోయిరి. అపుడు కొత్వాలు అధికారము వహించిన మాధవ మిశ్రుని కడకేగి అందఱేని కృష్ణనామస్మరణ జేయుమనఁ గొందఱు వినలేదనియు, వారిని భయపెట్టి కృష్ణనామస్మరణ చేయింపవలెననియుఁ జెప్పిరి. అందు కతఁడు కోపబడి వారినే కొట్టింపఁబెను.

అపుడు చైతన్యుడు శిష్యులందఱేని జేర్చుకొనిమాధవ మిశ్రుని తోఁటలో భజన ప్రారంభించెను. అపుడు మాధవ మిశ్రుఁడు కోపముతోవచ్చి నిత్యానందుని గుర్తించి కట్టెతో దలపై కొట్టెను. అతని తల పగిలి రక్తము ప్రవహించెను. అపుడు గవురాంగుఁ డాతనిఁజూచి ప్రతిదినముహరిని భజించు నిత్యానందుని కొట్టితివి, నివుప్రతిదినముఅనేక పాపకార్యము ములఁ జేయుచుంటివి. నీకేశిక్ష నియమింపవలెనో చెప్పమని చక్రమును ధ్యానింప నిత్యానందుఁడు గ్రహించి ''స్వామీ! పాపుల శిక్షింపక ప్రేమతో వారిని నీభక్తులనొనరించుకొందు నని చక్రమును ధ్యానించుట తగునా. ఇతని దండించుటకు చక్రమేల పంపింపు''డనిప్రార్థించెను. అంతలో గవురాంగుని దేహమునుండి యొక తేజస్సు వెడలగా మాధవమిశ్రుఁడు భీతిల్లి చైతన్యపాదములమీఁద వ్రాలి తుమాపణగోరెను. అందుకు గవురాంగుడు 'మంచిది వెళ్ళి శ్రీ కృష్ణునిస్మరించు' మనఁగా చిత్తమని వెళ్ళెను.

ఆ లీలను శ్రీకృష్ణ చైతన్యుడు అనుదినము భజనలతో గ్రామమంతము ప్రచార మొనరించుచుండ కొందఱు సహింపక ఆపట్టణము నేలు కాజీతోగవురాంగుడుహరిభజనయను పేరుతో అల్లరి సాగించుచున్నాఁడని చెప్పిరి. అందుకు కాజీ గ్రామమున భజనలుకాని, యితర అల్లరులుకాని జరిపిన

వారిని దండింతురని చాటించునట్లు ఆజ్ఞాపించెను. ఆ దండో రాను విని గవురాంగుడు మంచిదనినాలుగుభజన జట్టులను తయారుచేసి మొదటి జట్టుకు తానె నాయకుడై సంకీర్తన సాగించుచు కాజీ భవనమునకే బయలుదేరెను. అతడు కాజీయింటిని సమీపింపగా కాజీ భయపడి సేనాధిపతికి సైన్యముతోడ బోయి వారిని బారద్రోలుడనెను. సేనాధిపతి సైనికులం బిలువగా వారునిరాకరించిరి. అంతలో గవురాం గుని భజన జట్టులు కాజీభవనమునుచేరి భజనసాగించుచునే యుండెను. అపుడు గవురాంగుడు కాజీనిరమ్మనియు, భయ పడవలదనియుం జెప్పిపంపెను. అపుడు అంతఃపురమునదాగిన కాజీవచ్చి యెదుట నిలబడగా గవురాంగుడు ''మామా! అల్లుడు రాగా ఆదరింపక స్త్రీలలో దాగుటమంచిదా నా యపరాధమేమో చెప్పు'' మనగా కాజి ఎదరో చెప్పిన మాటలవిని దండోరా వేయించితిని కాని శ్రీహరి భజనను ద్వేషించికాదు. ఇక శ్రీహరి భజనకు అంతరాయము కలి గింపను, క్షమింపుమని యాతన శిష్యవర్గమున జేరి శ్రీకృష్ణుని స్మరించుచు అవసానదశలో సమాధియయ్యెను.

ఒకనాడు గవురాంగుడు వాసుదేవుని యింట భజన చేయుచుండగా అనేకులు వచ్చియుండిరి. అదినము వాసు దేవుని కుమారుడు మరణించినను భజనకువిఘ్నము కలుగు నని వాసుదేవుడు దుఃఖమునాపుకొని భజనలో నిమగ్నుడై యుండెను. ఆ సంగతి చైతన్యుడు గ్రహించి వాసుదేవా! నీకుమారుడు భజనలో బాల్గొనరాలేదేమని యడిగెను అపుడు అతడు ఉన్నసంగతి బయలుపరచెను. అపుడు చైత న్యుడు బాలుని శవమును తెప్పించి మాటాడించెను. ఆ

బాలుఁడు ''స్వామీ! మీ యెదుట నేను స్వర్గమున కేగుచుం టిని. నన్ను వెనుకకు లాగవలదు'' అని ప్రార్థించెను. తమ కుమారుఁడు మోక్షసాధకుఁడై నందులకు సంతసించి వానిని వెనుకకు లాగవద్దనిరి. వెంటనే ఆ బాలుఁడు స్మృతితప్పి మర ణించి ఉత్తమలోకమున కేగెను. ఆ వింతనుగన్న జనసము దాయము గవురాంగుఁడు శ్రీ కృష్ణభగవానుఁడు తప్ప వేరు కాదని సదా అతని భజనలలో పాల్గొనుచు సేవించుచు ఆనం దమయులై యుండిరి.

అంతట గవురాంగుఁడు సన్యసింపఁగోరి బ్రహ్మ చర్య గార్హస్థ్య, ధర్మముల నిర్వర్తించి యుండుటచే భార్య, తల్లి సమ్మతిఁగొని ''ఈశ్వరపురి'' యను సన్న్యాసి కడకేగి సన్న్యాసాశ్రమమును స్వీకరించి 'శ్రీకృష్ణ చైతన్య స్వామి' యని పిలువబడెను. అతఁడచ్చటినుండ జగన్నాథమున కేగెను. అతఁడు జగన్నాథుని యాలయగోపురాగ్రమున శ్రీకృష్ణునిచూచి రాధేశా! యని సంతోషముతో శిష్యులతో గూడ నృత్యము చేయుచు తన్మయుడై పడిపోయెను. అసంగతి విన్న వాసుదేవ పండిత సార్వభౌముఁడని కీర్తిగాంచిన పండి తుఁడు వచ్చి గవురాంగుని తనయింటికిఁ గొని పోదదీర్ఘయుప చరించెను. ఆపండితుడు తనకంటె పండితుడు లేడని గర్వించి గవురాంగునిచూచి ''భాష్యశాంతిచేసితిరా?'' అని ప్రశ్నింప పండితుఁడు ''సూత్రభాష్యశాంతి చేయనిచో సన్న్యాస దీక్షకు అర్హుఁడవు కాదు. నేను నేర్పెదను. చదివెదవా?'' యనఁగా గవురాంగుఁడు మంచిదని చదువుచుండెను. పది దినములై నతర్వాత పండిత సార్వభౌముఁడు ''నేను చెప్పినది అర్థమగుచున్నదా. సందేహములున్న అడుగు'' మనెను.

అందుకు చైతన్యుడు కొన్ని సందేహములను సూచింపగా పండితుడు సమాధానము చెప్పలేక గ్రుడ్లుమిట్లకరించుచుండ దానిని గని పండితుడు 'ఓడిపోయె'నని గ్రహించిరి. ఆదినము సాయంకాలమున గవురాంగుడు వాసుదేవ పండిత సార్వభౌమునకు ''రామ, కృష్ణ, గవురాంగావతారము'' లతో దర్శన మీయగా అతడు చైతన్యుడుశ్రీకృష్ణావతారమని నమ్మి భజించెను.

గవురాంగుని మహిమ యేమోకానిజగన్నాథ పరిసర అరణ్యమందలి జంతువులుకూడ అతని సంకీర్తనలకు వచ్చి చూచిపోవుచుండెను. ప్రతాపరుద్రమహారాజు స్వామిశిష్యుడాయెను. అచ్చటినుండి గవురాంగుడు దక్షిణదేశమునకు బయలుదేరి తంజాపుర సమీపపు అరణ్యములలో ప్రయాణయ సాగించుచు ఆయరణ్యమునందలి గజదొంగను పరమభాగవతునొనరించెను. ఆవలవిజయనగరమునుసమీపింపగా రామరాజు తెలిసికొని స్వామిని గవురవించి సత్కరించెను. అచ్చట గవురాంగుడు రామరాజుకు రాధాకృష్ణుడే దర్శనమియ్యగా రామరాజు స్వామిశిష్యుడాయెను. అచ్చటినుండి గుజరాతీదేశమున కేగుచుండ తంజాపురమునుండి స్వామి వెంటవచ్చిన గజదొంగ కృష్ణుని స్మరించుచు తన్మయుడై గవురాంగుని దేహమునుండి వెలువడిన తేజస్సులో లీనమై పోయెను. అతని దేహము నచ్చటి గుజరాతీలుసమాధిచేసిరి

ఆవల గవురాంగుడు కాశీకేగుసమయము వచ్చినదని యచటికేగెను. అతడు వచ్చుననివిని యంతకుముందు కాశీక్షేత్రమున తనరాకకుఁ గనిపెట్టుకొని యుండుమనిన యా దేశానుసారము కాచుకొనియుండినతపనమిశ్రుడువచ్చిచైత

న్యుని పిలుచుకొనిపోయెను. కాశీక్షేత్రమున జగన్నాథము నందలి వాసుదేవ పండిత సార్వభౌముని గురువగు ప్రకాశానందుఁడుండెను. గవురాంగుఁడు జగన్నాథమున తనశిష్యుని ఓడించినందున తానిచ్చట అతనినిగెలువ నెంచెను. ఆసమయమునకుఁ దగినట్లు కాశీయందలి ధనవంతుఁడు పండితులందఱికొక పరీక్షపెట్టెను. ఆపరీక్షాధికారిగా ప్రకాశానందుని నియమింపఁగా ఆతఁడు ఉన్నతాసనము నధిష్టించెను. అతఁడు చైతన్యస్వామి రాలేదాయని యడుగఁగఒకిమూలనఁ గూర్చుండిన స్వామి వచ్చియుంటిననెను.

అపుడు ప్రకాశానందస్వామిచైతన్యునిజూచి''స్వామీమీరు వేదమును, తర్క-వ్యాకరణ శాస్త్రములను, బ్రహ్మసూత్ర భాష్యశాంతి చేసితిరా'' అని యడుగ చైతన్యుఁడులేదనెను. మీరు సన్న్యాసులకు నిషేధింపబడిన నృత్యగీతాదులలోఁ బాల్గొనుట నిజమేనాయన ఔనన్నె. అందుకు ప్రకాశానందుఁడు చైతన్యుఁడు భ్రష్టులలోఁ జేరుననిచెప్పి జయమునుపొందితి ననెను. అపుడు గవురాంగుఁడు అయ్యా! వేదశాస్త్రపరమము సూత్రభాష్యశాంతి పరబ్రహ్మమును తెలుపునేకాని కృష్ణనామ సంకీర్తనము, హరిభజనము, నృత్యగీతాదులతోఁ సలిపినపుడు బ్రహ్మానందముకలిగించును. అందును కోరునది బ్రహ్మానందమేకదా. ఇది నాగురునాజ్ఞ. నేను దానిని ధిక్కరింపఁజాలనని ప్రత్యుత్తరమీయగాప్రకాశనందుఁడు బదులు చెప్పకుండెను. ప్రకాశానందుఁడే అపజయమొందెనని తీర్మానించితిరి. ఆవల గవురాంగుఁడు కాశీకాలభైరవాలయముకడ శ్రీహరి భజన యొనరించుచుండెను అచ్చటికి ప్రకాశనందుఁడేగి చూచుచుండగా గవురాంగుని

దేహమునుండి దివ్య తేజస్సు వెలువడగా నతడు దుర్గాభం తుడై చైతన్యుడు కృష్ణావతారమేనని పాదములపై ప్రాణి శరణుజొచ్చి శిష్యుడై పోయెను.

ఆరీత కాశిలో కొన్ని దినములుండి శ్రీకృష్ణనామమును వ్యాపకమొనరించి కలియుగమున హరిభజనమే ముక్తి దాయకమనియు, అంతకంటె సులభమార్గము లేదనియు మోక్షమును హరిసంకీర్తనలన సాధింపవచ్చుననియు ప్రచారమొనరించి జన్మస్థానమునకుఁ బ్రయాణమాయెను.

గవురాంగుడు నవద్వీపమునకేగి తల్లిని భార్యను బంధువులను, శిష్యులమచూచి కొన్ని దినములుండి జగన్నాథమునకు బయలుదేరిపోయెను. జగన్నాథమున కొందరు "స్వామీ! నిజమైన భక్తుని గనుగొనుటెట్లు" అని ప్రశ్నించిరి. అందుకు గవురాంగస్వామి "హరిభక్తులలో తరగతుల వారులేరు. హృదయ పూర్వకముగా కాని, వేడుకార్థముగా కాని, ఇతరులను మెప్పించుటకుగాని, అందరు తనను భక్తుఁడనుకొనవలెనని కాని హరినామమును స్మరించినవాఁడు భక్తుడే యనబడును, హరిభక్తుల పరీక్షింపఁబూనకుఁడు" అని చెప్పి సమాధాన పరచెను.

ఒకనాఁడు గవురాంగస్వామికి శ్రీకృష్ణుఁడు కనఁబడెను. అతడు కృష్ణుని కౌగలించుకొనబోగా అతడు సముద్రమువంక బరుగిడెను. గవురాంగుఁడతనివెంట బరుగిడగా కృష్ణుఁడు సముద్రమునదూకెను, గవురాంగుఁడును కృష్ణుని వెంటనే సముద్రమున తన అవతారమును చాలించెను.

---

37. భక్తమాణిక్యప్రభువు

పూర్వము గోలకొండ రాజ్యమున కల్యాణీనగరము నందొక బ్రాహ్మణుడు గుండెను. అతడు ధనసంపన్నుడైన చక్కని భార్యను గలిగియుండెను. ఆ భార్యయు పతివ్రతా హరిభక్తి గలిగియుండెను. ఏలోపమును లేని యీదంపతులకు సంతానములేని కొరత బాధించుచుండెను. ఆదంపతులు పరమేశ్వరుని చాలాకాలము నిష్ఠగా భక్తితో ప్రార్థించిరి. మనోహరుడను అతని భార్య ఒకరూపవతియు తమ పుత్రునకు "దాదా" అని పేరిడిరి.

దాదాను అతిగారాబముగ పెంచుచుండిరి కాని కడకతడు మూగవాడంగ తేలెను. అయినను తల్లిదండ్రులు మాటలు వచ్చునని యే భావించియుండిరి. మూగవాడు కాని మరేమైనగాని బ్రాహ్మణ బాలునకు ఉపనయనము చేయక తప్పకుండెను. మనోహరుడు పురోహితుని రోజించి శుభ ముహూర్తమును నిర్ణయించి ఉపనయనమును నాగించుచుండిరి. దాదాను మనోహరుడు తొడమీదగూర్చుండబెట్టుకొని గాయత్రి మంత్రోపదేశము గావించినతోడనే యందరాశ్చర్యపడులాగున మాటాడగలిగెను. అతడు పురోహితుడు చెప్పెడి మంత్రములను సర్వమునసరించియే పలికెను.

అంతట దాదాను విద్యానంతు నొనరించుటకు సదానందస్వామికడ జేర్చిరి. సదానందుడు మనోహరునితో దాదా విషయము యెల్లలు లేకుండ సేను జూచుకొందును.

నీవు భార్యతోఁగూడి శ్రీదత్తాత్రేయ చరిత్రమును పదునారు సంవత్సరములు పారాయణము చేయుము. మీకు శుభమగునని నేను. అంగుక వారిటులనె యొనరించి పదునాఱేండ్లు ముగియగనె బ్రాహ్మణ సమారాధనము చేసిరి. ఆ రాత్రి బమాదేవి మగోహనులకు దత్తాత్రేయుఁడు స్వప్నమున గన బడి వరమును గోరుకొనెను. అపు డా దంపతులు "ప్రభూ! మాకు సంతానము లేనికొరతను దీర్చవలె. కాని నీవు సర్వజ్ఞాశిమతో మాకు పుత్రుని ప్రసాదించి వ్యాపవలెను వరము నపేక్షించుచున్నాము. వరమిం నీనుగ్రహింపవలె" నని ప్రార్థింప మించిడని యదృశ్యుఁడాయెను.

అనలఁ గొన్నిదినములలో బమాదేవి గర్భవతి యయ్యెను. దత్తాత్రేయుని వరమునుగూర్చి అందరుఁ జెవిసి బమాదేవి గర్భమున దత్తాత్రేయుఁడు అవతరించునని కని పెట్టకొనియుండిరి. ఒకనాటి శుభముహూర్తమున బమాదేవి కుమారునిఁ బ్రసవించెను. ఆశిశువునకు "ప్రభువు" అని పేరిడిరి. ఆబాలుని జూచుటకు కల్యాణినవాయు సపరివారసమేత ముగవచ్చి చదర్శించి రత్నాభరణముల బహూకరించి పోయెను తక్కిన స్త్రీ పురుషులుకూడ బంగరు వెండినగలచే బాలు నలంకరించి పోవుచుండిరి. ఆ బాలునిపై నడా లక్ష రూపా యల వెలగల రత్నాభరణము లుండెడివి. ఆ బాలుఁడు నగలతో నాడుకొనఁబోయినచోఁ బ్రమాదము గలుగకుండ రాజు తన సిపాయీలఁ గావలియుంచి యుండెను.

ప్రభువున కేడవసంవత్సరము వచ్చినదే యుపనీతు నొనరించి గాయత్రి మంత్రోపదేశ మొనర్చిరి కాని తక్కిం గల మంత్రము లన్నిటిని యెనరును చెప్పకయె ప్రభువు

చెప్పుటఁ జూచి ప్రభువు శ్రీ దత్తాత్రేయులవారి లీలామానుషావతారమేనని తీర్మానించి మహాపండితులును, వృద్ధులును గూడ సాష్టాంగ ప్రమస్కారము లాచరించుచుండిరి. ప్రభువు ఎనిమిదేండ్లు పడినప్పటినుండి ఏకాంతవాసమునం దిష్టము గలవాఁడై తిరుగుచుండెను. అతఁడున్నట్లుండి రెండు మూఁడు దినములు అరణ్యములలోఁ దిరిగి తనవారి యెన రికిఁ దెలియకుండ యింటికి వచ్చుచుండెను ప్రజలు ఆ బాలుని మాణిక్యప్రభువనియుఁ బిలువసాగిరి.

కల్యాణికి నలువదిమైళ్ళలోనుండు కాగడవిలో అంబిల కుంటము అను పేరుగల తటాకము వెలసియుండెను. దాని సమీపమునం దొక మహాముని సమాధియుండెను. అందుండిన మంటాళ్ళగ్రామ కరణము ప్రతిదినము ఆ సరోవరమున స్నాన మొనరించి సమాధికి ప్రదక్షిణ నమస్కారము లొనరించి పూజించి పోవుట నిత్యకృత్యమై యుండెను. అతఁడొకనాడు యథారీతి చెరువులో స్నాన మొనరింపఁబోగా తనకంటె ముందే పదిసంవత్సరములు దాటని బాలుఁడు స్నానమాడి వచ్చుచుండెను. ఆకులకర్ణి పలుకరించినను పలుకక బాలుఁడు సమాధికి ప్రదక్షిణ నమస్కారములఁ జేసి పూవుల సమర్పించి పోవుచుండగా నా బాలుఁ డెవఁడో తెలిసికొనవలెనని వెంబ డించెను. కొంతదూరము వెంబడించునప్పటికి ఆ బాలుని స్థానమున భయంకరమగు పెద్దపులి కనబడెను. ఆ కరణము భయపడి ముందుకు అడుగిడ వెరచి బహుశా ఆ బాలుఁడు మాణిక్యప్రభువేమై యుండునని తీర్మానించి చెరువులో స్నానమాడి సమాధి చుట్టు తిరిగి పువ్వుల సమర్పించి గ్రామ మును జేరెను.

ఒకనాఁడు మాణిక్యప్రభువు అశ్వము నారోహించి మంటాళ్ళగ్రామమున కేగి కరణముగారి యింటికరిగి 'అయ్యా! ఆకలి యగుచున్నది, అన్నము పెట్టుమని యడిగెను. అందుకు కులకర్ణి మంచిది కూర్చుండుఁడు నా భార్య ప్రసవవేదన పడుచున్నది కొందరు ప్రమాదస్థితికి వచ్చునట్లున్న దను చున్నారనెను. అపుడు ప్రభువు భయపడకుఁడు నలుగురు బ్రాహ్మణులకు పాదములకడిగి భోజనము పెట్టిన సుఖప్రసవ మగునని నెను. ఆకరణము అటులొనర్పఁగనె సుఖప్రసవ మాయెను. అందు కందరును ఆశ్చర్యపడిరి. కరణముగా రొక లడ్డును తెచ్చి ప్రభువున కియ్యఁగా దానిని సగముతిని తక్కిన దానిని తనకే యిచ్చి మాయమై పోయెను.

మరియొక దినము ప్రభువు కనఁబడకుండపోయెను రాజు సిపాలయుల బంపి వెతకించినను కనబడలేదు. అపుడు తలిదండ్రులు అంబిలకుండ సరోవరము కేగి దత్తాత్రేయ జప మాచరించుచుండఁ గొంతదూరమున బెబ్బులితో నాడుకొను బాలుఁడు కనబడెను. మరికొంత సేపులో పులియు బాలుఁ డును మాయమై దత్తాత్రేయుఁడే కనబడెను. అపుడు వార చ్చటికేగి నమస్కరించఁగా దత్తాత్రేయుఁడు ''మీరు ప్రభువు కనఁబడలేదని దుఃఖింపవలదు. నేను ముగ్గురు పుత్రుల నిచ్చి తిని కదా, పెద్దవాఁడు దాదా రాజయోగియై వంశము నుద్ధ రించును. రెండవవాఁడు ప్రభువు. అతఁడు సర్వమును విడిచి ప్రపంచము నుద్ధరింపఁగలఁడు. ఇఁక మూఁడవవాఁడు తాతా మీకడనుండి మీకు సేవచేయుచుండును. మీరు నా స్మరణ మరువకుఁడు'' అని మాయమయ్యెను.

ప్రభువు ఒకసంవత్సరము గుహలో తపస్సుచేసి ఆవల యిటికివచ్చి చిమ్నామరి కొందరి శిష్యులతో పండరిపురము నకు బోవుచుండెను. వారు అడవిలో పోవునపుడు ప్రభువు 'ఆకలి యగుచున్నది. అన్నమును తెమ్ము' అని చిమ్నాను అడిగెను. అందుకతడు మహారణ్యమునం దెక్కడ అన్నము లభించునన్నగా ప్రభువు కొండమీదికేగి ఎలుగెత్తి యెవరి నైన యడుగుము. అన్నము పెట్టుదురనెను. చిమ్నా వెంటనే కొండనెక్కి గట్టిగ ''మాణిక్యప్రభువు ఆకలిగొని యున్నాడు. భిక్ష పెట్టుడు'' అని యరువగా అరణ్యము మునిపల్లెగా మారి మునికన్యలు అన్నమును తెచ్చియిచ్చి పోవుచుండగా మునిపల్లె మాయమై యరణ్యముగ మారెను. చిమ్నా అన్న ముతో ప్రభువుకడకు వెళ్ళగా అందరును గుంపుచిది అచ్చటి నుండి మరల పండరి దారిపట్టిరి. వారు చంద్రభాగానదిని సమీపించునప్పటికి చీకటిపడెను. నది నిండుగ ప్రవహించు చుండెను. పడవలు కాని నదిని దాటించువారు కాని లేకుండిరి. అపుడు ప్రభువు చిన్న పడవనెక్కి శిష్యులను రమ్మనగా పడివ యెటులవచ్చెనా యని అబ్బురపడుచు పడవ నెక్కగా పడవ నిమిషములో ఆవలిగట్టు చేరెను. ప్రభువు శిష్యులతో పడవ దిగుచుండ పాండురంగడు రుక్కుతో వచ్చి వారినిం బిలుచుకొని పోయెను.

మరునాడు ప్రభువు పండరినాథుని ఆవల తుకారాము జ్ఞానదేవుడు, నామదేవుడు మొదలగు భక్తుల సేవించి శిష్యులతో మయూరక్షేత్రమునకు మోరయేశ్వరుని దర్శింప బోవుచుండ దారిలో బాలసన్న్యాసి వచ్చెను. ప్రభువు సన్యాసితో మాటాడుచు మెల్లగ నడుచుచుండగా శిష్యులు ముందు

పోవుచుండిరి. శిష్యులు మోరయేశ్వరుని దేవాలయగోపురము కనంబడగనె ప్రభువుతోఁ జెప్పుదమని తిరిగి చూచిరి. అచ్చట ప్రభువుకాని బాలసన్యాసి కాని కనఁబడనందున యోజించుచు ఆలయమునకుఁబోయిరి. అచ్చట ప్రభువు సన్యాసితో జేరి స్వామిని పూజించుచుండ చూచి ఆశ్చర్యపడిరి.

అచ్చటినుండి మరల ప్రయాణము చేయుచుండ దారిలో ఒక సన్న్యాసి వచ్చెను. ప్రభువు తన జోలెను యోగదండమును శిష్యులకిచ్చి మరల వచ్చెదనని సన్న్యాసితో మాటాడఁబోయెను. అంతలో ప్రక్కగ్రామమునకుఁ బోయి వత్తమని యోగదండమును జోలెను క్రిందఁబెట్టి ప్రభువు చూచుచుండఁగనె వెళ్ళి త్వరగా వచ్చి చూడఁగా జోలె కాని, యోగదండము కాని, ప్రభువు కాని కాన్పింపకపోయిరి. దత్తాత్రేయుఁడే సన్న్యాసివలె వచ్చి తన యాశ్రమమునకుఁ బిలిచికొని వెళ్ళి తలిదండ్రులగు అనసూయా అత్రిమహర్షికి జూపెను. ప్రభువు అచ్చట అష్టాంగయోగమునభ్యసించి కల్యాణిపురమున కేగెను.

ప్రభువు బాల క్రీగామారణ్యములలో చిన్నా, నారాయణ దీక్షితుఁడు, బాలాచార్యుఁడు, బ్రహ్మచారి యను వారితో తపమొనరించుచుండ వారినిచూచుటకు నవాబు, గురురావు అను తన యధికారితో వెళ్ళెను. ఆసమయమున నే బీదబ్రాహ్మణ దంపతులు ప్రభువును దర్శింపఁ బోవుచుండ దారిలో మశూచి రోగముచేవారి యేకైక పుత్రుఁడు మరణించెను. నవాబు ప్రభువును దర్శించి బ్రాహ్మణదంపతులకు గలిగిన విపత్తును గుణించి చెప్పఁగాప్రభువువెళ్ళి మరణించిన

బాలుని తాకెను, ఆ బాలుఁడు వెంటనే లేచి కూర్చుండెను. ఆ బ్రాహ్మణ దంపతులు సంతోషపడిరి.

ఒకసారి శిష్యులు గ్రామమునదిగి భిక్షయెత్తి ఒకరికి సరిపోవునంతయన్నము దొరికినదని వచ్చిరి. అపుడు ప్రభువు తన్ను చూడవచ్చిన నాలుగు వందలమందికి ఆజొలెలోని యన్నముతో పంచభక్ష పరమాన్నములఁ గావించి వడ్డించి భుజించినతర్వాత తలొకరూపాయియు, మరణించినబాలుని తలిదండ్రులకు వేయిరూపాయలను దక్షిణగా నొసగినఁ దెను.

ఆవలఁ గొన్నాళ్ళకుప్రభువు తన్ను జూడవచ్చినవారిని సత్కరించిచుండుడని తల్లికి తమ్ముడగు తాతాకుచెప్ప బేదరగ్రామమునకు శిష్యులతోవెళ్ళి ధర్మశాలలో దిగెను. కల్యాణిపురము నందలి వైశ్యునిబిడ్డ అవివాహిత యగు వేంకమ్మవచ్చి ప్రభువు నాశ్రయించెను, ఆయూర దొంగల భయము మెక్కువగనుండెను. ఒకనాఁడు దొంగలగుంపు ధర్మశాలకువచ్చి ప్రభువు శిష్యులను బాధించఁగా ప్రభువు లేకపోయనేయని వారు ప్రభువును స్మరించిరి. అంతలో నొక దీర్ఘకాయుఁడు దీర్ఘదండముతోసత్రమునుజేరి దొంగలను బాఱఁద్రోలెను, ఆవల మరునాడు ప్రభువువచ్చెను. అతఁడు తాను సిద్ధపురుషునిఁ జూడఁబోవుచు అందరును కల్యాణికి వెళ్ళఁగోరెను. అందఱును వెళ్ళిరికాని వేంకమ్మ చిమ్నా మాత్రము పోమని ప్రార్థించిరి. అపుడు ప్రభువు వారిదీక్షకు మెచ్చి వేంకమ్మకు అష్టాంగయోగసిద్ధిని, చిమ్నాకు ఆత్మ విద్యను బోధించినను వెంకమ్మ ప్రభువువదలి పోఁజాల ననఁగా ఆమెను ఏడుమాసములు సమాధిలో నుండుమనియు

తాను త్వగలో వత్తునని యిముఁ జెప్పిఁపోయెను. ఆవల ఒక తురుష్కనితోఁగూడ ప్రభువునచ్చి వేంకమ్మను సమాధినుండి లేపి దర్శనమిచ్చెను అంత ముగ్గురు బయలుదేరి పోవుచుండ మసీదులోమండి మతియొక యవనసిద్ధుఁడు వచ్చెను. అతని తేజస్సునుగని ముగ్గురును నమస్కరించిరి. అపు డాయవన సిద్ధుఁడు ఆముగ్గురులలో యవనసిద్ధుఁడు వేంకమ్మను చూచి "మాణిక్యప్రభువు నాసంపూర్ణాంశము, నేను దత్తాత్రేయుఁడను. మీకు శుభమగును" అని మాయమాయెను.

ఆవల ప్రభువు ఒకసంవత్సరము యోగసమాధిలో నుండఁ దీర్మానించుకొనెను. తల్లిని, తాతాను అతిథుల సత్కరించుచుండమనియు, చిమ్నాను సమాధి ద్వారపాలకుఁడుగాను, వేంకమ్మను ద్వారముకడ సమార్జన కార్యము సాగింపుమనియుఁ జెప్పి సమాధిలోఁ గూర్చుండెను. చిన్నా సమాధిని బంధించి ద్వారపాలకుఁడుగనుండ వేంకమ్మ అచ్చట పనిక త్తెగా నుండెను.

అంతసంవత్సరము పూర్తియైనంతనె ప్రభువు సమాధి నుండి వచ్చునని లక్షలకొలఁది జనులువచ్చి ద్వారమున గనిపెట్టుకొని యుండిరి. శుభముహూర్తమున బయాదేవి, తాతా మంగళవాద్యములతో వచ్చి సమాధిద్వారమును తెరువఁగా ప్రభువు బాలభానునివలె బయటికివచ్చెను. అపుడు అప్పాసాహెబు, రాజారావు అను వారు పదునైదువేలును, తాతా భక్తులు సమర్పించిన లక్షరూపాయలను వెచ్చించి జనులందఱికి భోజనసత్కారము లొనరించి పంపిరి.

ఒకనాఁడు ప్రభువుబాలునిరూపమునతోడిబాలురతో గోలీలుఆడుచు ఆటలో ఓడిపోయి వారికి యెనిమిది గోలీలు

అప్పుపడెను. బాలురతని ఆగోపీల నీయకున్న పోసేయమని నిర్భందించిరి అపుడు సంతానము నకేకొంచి ప్రభువును దర్శింపదోపు రాజమ్మ కృష్ణాజిఅనుదంపతులు బాలురగని యీబాలుని లోందగపెట్టవలదని పల్కిరి అపుడు బాకీపడిన బాలుడు రాజమ్మనుచూచి ''అమ్మా! నేను వీరికి యెనిమిది గోలీలు బాకిపడితిని ఆగోలీలను నీవు వారికిచ్చిన నో నీకు యెనిమిదిగురు ఎ ర్రు ఫుట్టుదు''రనగా ఆమె యెనిమిది గోలీలనిచ్చి బాలుని పంపి చెను. ఆమె ప్రభువుగృహమును జేరునప్పటికి ఆ బాలుడే మాణిక్య ప్రభువు రూపమున సి హాసనమునైనాసీనుడై పూజలగొనుచుండి రాజమ్మను చూచి ''నీకు యెనిమిదిగురు పుత్రులుపుట్టుగురని చెప్పితిని కదా. ఇంకేమికావలెను'' అనగా నాకేమియు వలదని పూజించి భర్తతోకూడ గృహమునకేగెను. ఆమెకుఎనిమిది మంది కుమారులు ఒకరివెనుకనొకరు కొన్ని సంవత్సరములలో జన్మించిరి.

మాణిక్య ప్రభువు ఆపదోద్ధారకుడను కీర్తివ్యాపించుటచే పలుచోట్లనుండి అనేకులుపచ్చి కోరెల్లిడెచ్చి కొని పోవుచుండిరి. ప్రభువు ఒక ధనవంతుడుకుమారుడజన్మించునట్లు ఆశీర్వదించెను. ఒక బ్రాహ్మణునకు మహాలక్ష్మిరూపమున దర్శనమిచ్చెను. ఒకడు తీవ్రమగు కడుపునొప్పితో బాధపడుచుండ నివారించెను. ఒకకుష్టరోగిచే లక్ష బ్రాహ్మణులకు సమారాధనచేయించి ఆరోగమును పొగొట్టెను. విరలరావు అనునతడు విషప్రయోగమువలన మరణింపనుండగా బైరాగిరూపమున దర్శనమిచ్చి మూలికను ప్రయోగించి బ్రదికించెను. ఒకప్పుడు బాలుడు బావిలోపడి ప్రభువును

స్మరింపగా బాలునికాపాడెను. ఒకసారి ప్రభువు యజ్ఞము చేయించుచుండగా ఒకబాలుడు మరణించెను. అపుడందఱును యజ్ఞము చెడిపోయెనని చింతించుచుండ ప్రభువువచ్చి బాలుడు మరణింపలేదని తాకినతోడనే బాలుడు లేచి కూర్చుండెను.

హైదరాబాదునవాబు నైజామాలిఖాన్ నిజాములుక్-తసప్రధానినిబంపి ప్రభువు తనయంతఃపురమునకు వచ్చినచో సంవత్సరమునకు ఏడులేలరూపాయల ఆదాయమునిచ్చి జాగీరిత్తునని చెప్పితినని పిలుచుకరాఁగోరెను. మంత్రి ప్రభువును దర్శించి నవాబు కోరికను నివేదించెను. అందుకు ప్రభువు ''నాకు జాగీరులతో పనిలేదు. మీప్రభువు నాదర్శనమును కోరిన యిచ్చటికివచ్చి దర్శింపవచ్చును. ఇపుడు ఈశ్వరుఁడొసఁగినరాజ్యము చాలనిచో నేనిక్కడ మరియొకరాజ్యము సీయగలనని'' చెప్పమనెను.

ఒకసారి పండితుఁడొకఁడుప్రభుఁవునిద్యావిహీనుఁడని గేలిచేయుచుండెను. అదివిని ప్రభువు మంగలియింపమునఁ బోయి బ్రాహ్మణుఁడు తెచ్చిన చల్లనీళ్ళను జరరాగ్నితో వేడిచేయఁగోరెను. ఆపండితుఁడు చేయఁలేకపోగా మంగలియీకార్యమును చేయలేక మాప్రభువును నిందింపఁతగునా నీవుచేయలేనిచో నేనుచేసెదను, చూడుమని జరరాగ్నితో పండితుఁడు తెచ్చిననీటిని వేడిచేసెను. అపుడు బ్రాహ్మణుడు మంగలిద్వారా ప్రభువును దర్శించి క్షమాపణ కోరెను.

శృంగేరిజగద్గురువు సంచారము బయలుదేరి హైదరాబాదు రాజ్యమునకునచ్చి కల్యాణిపురమునకేగి ప్రభువును

దర్శింపఁగోరెను. ఆసంగతివిని ప్రభువు జగద్గురువంతటివాఁడు తనకడకు రానలెనా? అది కూడదని తానే సపరివారముగ మెదుకేగి జగద్గురువును సకలమర్యాదలతో బిలుచుకొని వచ్చి చాలదినములు సత్కరించిపంపెను.

అనేకులు ముసల్మానులు ప్రభువునకు శిష్యులై రనియు విగ్రహారాధనచేయుచున్నారనియు, అనేకమహమ్మదీయులు శిష్యులగుటకు సిద్ధముగనున్నారనియు బేదరునవాబువిని, తాను ప్రభువును అతని శిష్యులనుగూడ ముసల్మానుల జేయ దలచి ప్రభువుకడకు వచ్చి తానుచేయువిందునకు శిష్యవర్గ ముతో రమ్మనికోరెను. ప్రభువు వేంకమ్మ. చిమ్నా. తాతా బాబాలతో విందునకేగెను. మహమ్మదీయులు సీసాలతో సారాయమును, పళ్ళెములలో ఆవుమేకల మాంసముతో వండినపదార్థములను పైనగుడ్డనుకప్ప తెచ్చిపెట్టిరి అపుడు ప్రభువు 'బిస్మిల్లా' అని పళ్ళెరములమీఁద గుడ్డలనుతొలగిం చెను. అప్పటికి సీసాలోనిసారాయము పాలుగను. మాంసా హారములన్నియు నానావిధపుష్పములుగ మారియుండుటగని బేదరునవాబు ప్రభువుపాదలపైబడి క్షమింపఁగోరెను.

ప్రభువు అంతరంగ భక్తురాలు వేంకమ్మ ప్రభువుచే రెండువరములఁ బొందియుండెను. ఒకటి ప్రభువుకంటె ముందు తాను సమాధియగునట్లును, రెండవది ప్రభువే స్వహస్తములతో తనను సమాధిచేయవలెననియుఁ గోరి యుండెను. ఆమె మార్గశీర్ష శుద్ధవిదియనాఁడు ప్రభువుపాద ములపై తలనిడి మరణించెను. ప్రభువు స్వయముగ వేకం మ్మను సమాధిచేసెను.

ఈవిధముగా ప్రభువు ఈశ్వరలీలలను ప్రదర్శించి మార్గశీర్ష శుద్ధచవితియనాఁడు శ్రీదత్తాత్రేయ జయంత్యుత్సవములు ప్రారంభముకాగా ప్రభువు "ఏకాదశితో నాకును మీకును భౌతికసంబంధము తీరిపోవును. నానిమిత్తముచింతింపక దత్తగురువును సేవించుచుండు"డని చెప్పెను. ఏకాదశినాటికి సాపాచార్యుఁడు నారాయణదీక్షితుఁడు మరియిద్దరు అంతరంగశిష్యులతో గలిపి సమాధిని సిద్ధపరచిరి. ఏకాదశినాఁడు ప్రభువు పుష్పమాలాలంకృతుఁడయి సమాధిలోదిగి కూర్చుండెను. అతనిప్రక్కన గురుచరిత్రనిడిరి. మాణిక్యప్రభువు లందఱకు తీర్థమునిచ్చి పుష్పమాలనుతీసి అప్పాసాహేబు కంఠమునవేసెను. అంతె సమాధిద్వారముల బంధించిరి.

38. భక్త రామకృష్ణుడు



భగవంతుడు యేయుగమున యెప్పుడు ధర్మము నశింప జేసి యధర్మస్థాపన కెప్పుడు పూనుకొనో అట్టి దుర్మార్గుల శిక్షించి సన్మార్గుల పాలించుటకు తానేదో యొక యవతారమును దాల్చినట్లనని చెలవిచ్చియున్నాడు. ఆరీతిగ నెపుడవతారములో మత్స్య కూర్మ వరాహ నారసింహ వామన రామ రామ బలరామ మానవతారములు దుష్టశిక్షణకును శిష్టపాలనకునై యుండెను. బుద్ధావతారమున దుష్టశిక్షణమొనరించి దుష్టశిష్టులనుగూడ యహింసావిధానమున రక్షించెను.

ఇంకకలియుగమునకు జెప్పనవసరములేదు. అన్నియుగములకంటె నీయుగమున పాపులును దుర్మార్గులును మిక్కుటముగనుండిరి. గతయుగములలో నేదో యొకరిద్దరు రాక్షసులు జన్మించి సన్మార్గులనాధించుటయు, ఆదుష్టులను శిక్షింపగోరి భగవంతుడే యవతారమో దాల్చినచ్చి వారినడంచుటయు జరిగెడిది. ఈకలియుగమున యేమూలన యేసన్మార్గుడుండెనో కాని తక్కిన వారందఱును దానవులతోబోల్పవలసిన వారనవచ్చును.

అసంఖ్యాకులగు నీకలియుగ దానవులను శిక్షించుటకు యెన్నియో యవతారములు దాల్చినగాని పాపములకు బోకార్పు వీలుపడదని సర్వేశ్వరుడు సంకల్పించుకొనెను. అపుడాతడు కేవలము దుష్టశిక్షణార్థము కొన్ని యవతార

ములను, శిష్టపరిపాలనార్థమే నొన్ని యవతారములను వేరు వేరుగ దాల్చెను. శ్రీమన్నారాయణుడు ప్రార్థనము దాల్చిన రామావతార కృష్ణావతారముల సమ్మేళనమొనరించియొక దేహముతో అవతరింపగోరెను. అందు కాలము రంగదేశమున జరిగెను.

పంథొమ్మిదవ శతాబ్దము ప్రారంభములనుండి వచ్చిన మతాంతరములు భారతదేశమున్ పై పరిమాణమున కొనిరి. వారు దేశము ఎల్లెడలను భారత సనాతన హిందూమతమును విమర్శించి వారి సిద్ధాంత ములు ప్రచారమొనరించి హిందూదేశమును క్రైస్తవదేశముగ మార్పించిరి. అనులను వారుపడిన, యిబ్బందులు పడుచున్న, యిక పడనున్న యవస్థలను తొక్కి నడలవికాదు. ఆంగ్లప్రభుత్వమే కాక తెదితర ధనాఢ్యులను, మఱికొన్ని విదేశసంఘములును అనేకకోట్లధనమును ప్రయోగించెరి. అధ్వన మును హిందూదేశమునఁగుమ్మరించిరి. అనేక క్రైస్తవమఠ ములు నిర్మించిరి. మతప్రచారకులఁబంపిరి. భారతీయులు అధఃపతితజాతివారనియు, క్రియాశూన్యులనియు, వారి సనాతన ధర్మతత్వములు వట్టిబూటకమనియుఁ బ్రచారము మొదలు పెట్టిరి.

అదియుఁగాక భారతీయులకుఁ క్రైస్తవజ్ఞానస్నానము నితో జ్ఞానస్నానమును జేయించి క్రైస్తవులుగ నొనరించి ఏసుప్రభుకడకుఁ బోగలమార్గమును జూపుచుమని క్రైస్త వమతాచార్యులుఁక్రిందఁ బనిజేయు మనబోధకులను ఘాదిరీ దొరలతో బోధింపనాగిరి. భారత శాలశాలకులను విద్యా వంతులఁ జేయుదుమను నెపమునఁ బాఠశాలలను, గళాశాల

లను నెలకొల్పి వారికిఁ దరగతులలో క్రైస్తవమతమును బోధింపఁగలిగిరి. రోగులకు చికిత్స యొనరింతుమని అసుపత్రులఁ గట్టించి రోగులకడకు మతప్రచారకులఁ బంపి క్రైస్తవమతసిద్ధాంతముల నవలభించునటులఁ జేసిరి. వేయేల శ్రీ స్త్రీ సిపారసులద్వారా జ్ఞానసూన్యులకు ప్రాప్తి స్మమొసఁగి క్రైస్తవమతమునఁ గలుపుకొనుచుండిరి.

ఉద్యోగములపై భ్రాంతిగలవారును, పదవీవ్యామోహమునకు గురియైనవారును, కామాతురులును, కూటికిపరితపించువారు క్రైస్తవమతమును స్వీకరించుటచే భారతదేశమంగు మగార్కు-యజ్ఞయ్యగార్లను జాన్ రామశాస్త్రీలును, జోసఫ్‌రంగారెడ్లును, మెరీసుందరమ్మగార్లను రోజ్ శాంతమ్మగార్లను బయలుదేరిరి. భారత సనాతనులలోఁ గలవరము జనించెను. అకటా! భారతజాతియే అంతరించుననియు భయపడి సర్వేశ్వరా! హింమామతోద్ధారకుని సృష్టింపుని ప్రార్థింపఁబూనిరి.

అపుడు ''ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే'' అను దైవవాక్కు అసత్యముగాకుండ 1836 వ సంవత్సరము ఫిబ్రవరి 18 వ దినమున వంగదేశమందు హిందూమతోద్ధారకుఁడు అవతరించెను. అతఁడు జన్మించిన గ్రామమును 'కామార్పుకూరు' అని పిలుతురు. ఆగ్రామమున ఖుదీరాముచటర్జీయను వైదిక బ్రాహ్మణుఁడుండెను. అతడుకడు బీదయై చంద్రాదేవియను భార్యతోఁ గాపురము చేయుచుండెను. ఆదంపతుల కిరువురు పుత్రులుండిరి. జ్యేష్ఠ కుమారుని రామకుమారచటర్జీయని పిలుచుచుండిరి.

ఆవల మన్మథ సంవత్సరమున ఫాల్గున శుద్ధ విదియ బుధవారము పూర్వాభాద్ర నక్షత్రయుక్త కుంభలగ్నమందు ఉదయము 6 గం. 15 నిమిషముల సమయమున ద్వితీయ పుత్రుడు జన్మించెను. ఆ శిశువునకు తలిదండ్రులు శ్రీహరి నామమును సూచించు ''గదాధరుడు'' అను పేరుపెట్టిరి.

గదాధరుడు చక్కని రూపముతో జన్మించెను. ఆతని కన్నులు తేజోవంతములై మెరయుచుండెను. అతని ముఖము సదా చిరునగవులఁ గురిపించుచుండెను. అతఁడందరి శిశువులవలె నేడ్చుటలేదు. ఎపుడైన యేడ్చినచో తల్లి హరినామము నుచ్చరించుచుఁ బాటపాడినచో నవ్వుచు కాలుసేతులు విదలించుచుండెను. అతఁడు బాలారిష్టములకు గురికాక శుక్లపక్ష చంద్రునివలె దినదినాభివృద్ధిఁ జెందుచు మూఁడేండ్లు వాఁడాయెను.

ఆ బాలుఁడు మూఁడేండ్లు నిండినిండక పూర్వమె ప్రహ్లాదునివలె శ్రీహరినామము నుచ్చరింపఁదొడఁగెను. అతఁడూయలలోఁ బరుండఁబెట్టిన యూరక నవ్వుచుండును. ఇంటిలో భగవన్నామ సంకీర్తనకాని, భాగవత పరనముగాని జరిగినచో వెంటనేలేచి కరతాళములఁ గొట్టుట నభినయించుచు ఎగురుచుఁ గూర్చుండి లేచెడివాఁడు. అయిదు సంవత్సరముల వాఁడగునప్పటికి శ్రీరాముని కథలను, శ్రీకృష్ణలీలల విని యానందమయుఁడై గంతులువైచుచుండ పెద్దలు ''ఈబాలునిలో రామకృష్ణులు మూర్తీభవించి'' రని చెప్పుకొనుటచే అప్పటినుండి అందరును రామకృష్ణుఁడని పిలువసాగిరి. ఆవల ఆ బాలునకు గదాధరుఁడను పేరుపోయి ''రామకృష్ణుడు'' అను నామము స్థిరపడెను.

రామకృష్ణుఁడు అయిదేండ్లప్రాయమువాఁడు కాక ముందె భక్తిమార్గములోఁబడుటచే తలిదండ్రు లాతని ఆమార్గమునుండి తప్పింపఁదలఁచి అక్షరాభ్యాసమొనరించి పాఠశాలలోఁ జేర్చిరి. అతని కావిద్యలు రుచింపలేదు. ఆవు కుక్కగుర్రము మొదలగు వానిపాఠములఁ జదువుటకు గదాధరుఁ డిష్టపడకుండెను, అందువలన బడికేగుటమాని యెవరికిఁ దెలియకుండ ఊరిబయట తోఁటలలోఁ దిరుగాడుచుఁ ఒంటరిగఁ గూర్చుండి దీర్ఘాలోచనఁ జేయుచుండును. అతఁడు దేవాలయములలోను, సత్రములలోను దిగిన బైరాగులు, సన్యాసులను జూచి వారికడ గూర్చుండి వైరాగ్య విషయముల వినుచుండెను. అతని కెనిమిదేండ్లు నిండినను తల్లి బాసలోని యక్షరములె పూర్తిగ రాకుండెను.

ఎనిమిదవయేట గదాధరునకు ఉపనయనముముగించిరి. అంతఁ గొన్నిదినముల కాతనితండ్రి ఖుదీరామచటర్జీ మరణించెను, అప్పటివరకు వారికుటుంబమును ఒక జమీందారు పోషించుచుండెను. అప్పటినుండి జమీందారు కేలనో యీకుటుంబముపై ద్వేష ముదయించి సహాయముచేయుటమానెను. అపుడు రామకుమారుఁడే కుటుంబమును బోషింప వలసివచ్చెను. కామార్పుకూరు చిన్నగ్రామమగుటచే గుటుంబపోషణమునకుఁ దగిన యాదాయము రాకుండెను. అపుడు రామకుమారుఁడు బ్రదుకు దెరువునకై కలకత్తా నగరమునకుఁ గుటుంబముతో వెళ్ళెను.

రామకుమారుఁడు కలకత్తాలో మొదట కులవృత్తియగు వైదికవృత్తి నవలంబించెను. ఆ వృత్తివలనఁ దగిన యాదాయము రాకుండెను. అంతలో రాణి రాసమయియను

జమీందారిణి సంస్కృత పాఠశాలలో ఉద్యోగము సంపాదించుకొనెను. అప్పటినుండి కలకత్తాలో నిర్భయముగ జీవితమును గడుపుచుండెను. తమ్ముఁడు గదాధరుఁడు విద్యావిహీనుఁడై చెఁటయేకాక తనకు సహాయపడక సదా శ్రీరామ సంకీర్తనలలో నిమగ్నుఁడై యుండెను. అతనికి దైవభక్తి ముదిరి కడకు యోగుల ననుకరింప జను లాతనిని బాలయోగియని పిలుచుచుండిరి.

చంద్రాదేవి గదాధరుఁడు విరాగియై పోవునని భయపడెను. పిచ్చివానివలెఁ దిరుగుచుండుటఁజూచి ''పెండ్లిచేసిన గాని పిచ్చికుదురదు'' అని రామకుమారునితోఁజెప్పి గదాధరునకు వివాహప్రయత్న మొనరింపుమనెను. రామకుమారుఁడు తల్లి యానతిని తమ్మున కెరిగించెను. అందుకు గదాధరుఁడు ''అన్నా! విద్యావిహీనునకుఁ బెండ్లియా. నాకేలనో స్త్రీలందరును తల్లి చంద్రాదేవివలెఁ గనబడుదురు. ఇంకఁ బురుషులందరు నాకు తండ్రులైరి. నన్ను సంసారకూపమునఁ బడద్రోసి సత్యాన్వేషణ మొనరింపకుండ అడ్డపడవలదు. కాంతాకనకములు నన్నాకర్షింపజాలవు. ఆ రెండు నాకస్పృశ్యములే యగు''నని చెప్పెను. అందుకు రామకుమారుఁడు గదాధరా! మాతృదేవత కోర్కిని నిరాకరించిన యామె చాల బాధపడును తల్లిమాటను జవదాటుట నీ కిష్టమైనచో ఆమెకడకేగి నీ యిష్టమును వెలిబుచ్చుమనెను. అతఁడు తల్లి యాజ్ఞ మీఱఁదలపక వివాహమాడ సమ్మతించెను. అంత శారదాదేవియను కన్యకను దెచ్చి గదాధరునకుఁ బరిణయ మొనరించిరి.

అయిదేండ్లబాలిక శారద జగన్మోహినియై శుక్లపక్ష చంద్రబింబమువలె దినదినాభివృద్ధిఁజెంది పున్నమచంద్రుని వలె నిండు యౌవనవతియై వెలసెను. అపుడు గదాధరునకు శాంతిముహూర్తమును నిర్ణయించిరి. గదాధరుఁడు దిగులు పడెను. ఒకనాఁడు శారద యేకాంతస్థలము నందుండ గదాధరుఁడామె పాదములపైఁ బ్రాలెను. ''సతీత్యాగ్వేషణమునకై సన్యాసమును స్వీకరింప ననుజ్ఞ'' నిమ్మనెను. శారద భర్త యొక్క మనోనిశ్చలత్వమును గ్రహించెను. ఆతని కోరికకు సమ్మతించెను. ఆమెయు గదాధరునితోఁగూడ సన్యాసిని యయ్యెను. పరమేశ్వరుని సంకల్పము నెరవేర్చుకొనెను.

అప్పటినుండి గదాధరునకు రామకృష్ణుఁడను నామము వాడుకకువచ్చెను. ఆతని భక్తికిమెచ్చి జమీందారిణియగు రాణి రాసమయ తనచే నిర్మింపఁబడిన దక్షిణేశ్వరపు కాళికాలయమునఁ బూజారిగనుండఁ బ్రార్థించెను. అందులకు రామకృష్ణుఁడు మిక్కిలి సంతసించెను. దక్షిణేశ్వరమునకేగి కాళికాలయమును జేరెను. అప్పటినుండి రామకృష్ణుఁడు మానవలోకమును మరచినవాఁడాయెను.

ఆలయములోని కాళిమాతావిగ్రహము శిలానిర్మితము. ఆవిగ్రహ ప్రతిష్టలోని ప్రభావమేమోకాని ఆమెయందు సర్వ కళలునిండి ప్రాణములతోనొప్పిన జగజ్జననివలె వెలుగుచుండెను. ఆమె రామకృష్ణునకు శిలావిగ్రహముగఁ గన్పించుట లేదు. సజీవములతోనొప్పు తల్లియైయుండెను. ఆమె నతఁడు తల్లీ! యని సంబోధించును అమ్మా! నేను అన్నముపెట్టెదను తినదాయనును. తల్లీ నేను నీబిడ్డనని కంఠమును కౌగిలించుకొనును. పాదములపైఁబడి ఆమె పాదములఁ గన్నీటఁగడు

గును. అతనికి మంత్రములురావు. విద్యాహీనుడై మంత్ర ములు నెర్వలేదు. అతనికి మంత్రోములతో బనిలేకుండెను. నిశ్చలమనస్సుతో రాత్రులందు ఆమె పాదములపై బడి ధ్యానించువాడు, ఆవిధమగ రామకృష్ణుడునిద్రాహారముల వదలి కాళీమాతను సేవించి ఆమె యనుగ్రహమునకుఁ బాత్రుఁడై ధన్యుఁడాయెను. ఆమె సాక్షాత్కరించి ఈశ్వర సాక్షాత్కారమును లభింపజేసెను. అతని వాంఛఫలించెను. ఇఁక బ్రపంచమునం దతఁడు కోరదగిన దేదియు లేదయ్యెను.

ఆవల రామకృష్ణునికడకు 'బైరవీ బ్రాహ్మణి' అను యోగిని యేతెంచెను. రామకృష్ణుఁడు భగవదావతార మూర్తియని గ్రహించెను. అతఁడు అవతార మూర్తి యని పండితులకుఁజాటి నిరూపించెను. ఆయోగిని రామ కృష్ణునకు సమస్తతాంత్రికరహస్యములబోధించెను. ఆవల 'తోతాపురి' అను యతిపుంగవుఁడు దర్శనమొసఁగి దివ్యోపదేశ మొసగెను ఆప్రభావమునలన రామకృష్ణుఁడు సమస్త వేదాంతసారమగు నిర్వికల్ప సమాధిని సాధించెను.

యోగీశ్వరులలో రెండువిధముల వారున్నారు. అం దొక తెగవారిని స్వార్థపరులందురు. వారు కేవలము తమ ముక్తికై తపించి తరింపగోరుదురు. ఇతరులతో వారికి సంబం ధముండదు. ఇఁక రెండవ తెగవారన స్వార్థమునుగోరి తను ముక్తికై సాధనగావించుచు మోక్షార్హతను సాధించి, ఆవల అజ్ఞానాంధకారమునఁబడి పరితపించు మానవకోటికి దామార్జించిన మోక్షసాధన మార్గమును బోధించి వారినిఁ గూడ తరింపఁజేయుదురు. శ్రీరామకృష్ణుఁడు రెండవ తెగకుఁ

జేరిన మహాయోగియై సర్వమానవకోటిని తరింపఁ జేయఁ బూనెను.

దివ్యజ్ఞాన ప్రపూర్ణుఁడగు రామకృష్ణుఁడు సనాతన హిందూమతసారముల గ్రహింగుటయే కాక ప్రపంచ మత ధర్మముల మర్మము లెఱింగియుండెను. భక్తి జ్ఞాన కర్మ యోగములనెఱింగి, ద్వైత అద్వైతవిశిష్టాద్వైత మతమర్మ ముల నవలోకన మొనరించుకొనెను. అపుడతఁడుసర్వమత సంస్కార మొనరించి అందఱకు జ్ఞాన భిక్ష పెట్టఁదలచెను.

అప్పట్టున కలకత్తా నగరమందలి సిమ్లాపేటలో నివ సించు బువనేశ్వరీ విశ్వనాథులకు పరమేశ్వర వరప్రసాదమున జన్మించి విశేశ్వరుఁడై, నరేంద్రుఁ డనిపించుకొనినట్టి వివేకా నందుఁడు దక్షిణేశ్వరమున సర్వమతములవారికి ధర్మముల బోధించు రామకృష్ణుని దర్శింపవచ్చెను. అట్లువచ్చిన వివేకా నందునిఁజూచి ఆనందమున హృదయ ముప్పొంగ 'నాయనా! రమ్ము. హరినామ సంకీర్తన మొనరింపు'మనెను. వివేకా నందుఁడు గంధర్వగానమును మించు మాధురముతోగొన్ని కీర్తనలబాడి రామకృష్ణుని తన్మయు నొనరించెను. ఆవల అతని కరమునుబట్టి యేకాంత ప్రదేశమునఁ గొని చని యాదరించి మధురాహారమునొసంగి దీవించి మరల త్వరలో రావలెనని చెప్పివంపెను.

అపుడపుడు వివేకానందుడు శ్రీరామకృష్ణుని దర్శించు చుకడకు ఆతని ప్రధాన శిష్యుఁడాయెను. శ్రీరామకృష్ణు డను దినము వివేకానందునకు జ్ఞానోపదేశ మొనరించుచు తాను పరమేశ్వరుని సన్నిధికేగుసమయము సమీపించుచున్నదని గ్రహించి ఒకనాఁడతనికిదన యిష్టమంత్రమగు రామతారక

మంత్రము నుపదేశించి ''నరేంద్రా! నీవింకను నాయవతార మును సంశయించుచుంటివి. ఎవ్వడు రాముఁడో, ఎవ్వఁడు కృష్ణుఁడో, ఆయిరువురి సమ్మేళనమే యీరామకృష్ణుడు. నాయనా! నరేంద్రా! నేఁడు నాసర్వస్వము నీకు ధారవోసి నే నాధ్యాత్మిక సంపదను గోలుపోయి పకీరునైతిని. ఈబాల యోగులందఱు నీకప్పగించుచుంటిని. వీరిని పారమార్థ సాధ నలమాని గృహములకు మఱలఁకుండఁజూడుము. ఇఁక రామ కృష్ణుని సామ్రాజ్యమునకు నీవే యువరాజువు. సప్తవ్యసన ములకు గురియైన పశ్చిమఖండముల జయించి భారతసనాతన ధర్మసూత్రములనందు వ్యాపింప జేయుము'' అనిబోధించెను.

ఆవల రామకృష్ణునకు నిర్యాణసమయము సమీపించెనో యన కంఠమునందొక విపరీతమగు పుండు లేచెను. మహానిపుణులగు వైద్యులు చికిత్స యొనరించి విఫలులైరి. గురుదేవుఁడు మనకు లేడనిరి. శ్రీరామకృష్ణ పరమహంస వివేకానందుని జేరఁబిలిచి యంతోపదేశ మొసంగి కాళీ మాత నామమును ముమ్మారు స్మరించి 1886 వ సంపత్సరము ఆగష్టు 19 వ తేదిశ్రావణకృష్ణపాడ్యమీ ఆదివారమురాత్రి సుమారు ఒంటిగంట సమయమునయవతారము జాలించెను.

39. భక్తివివేకానందుఁడు

భారతదేశము కాళీఘట్టము మహానగరమని ప్రసిద్ధికెక్కియున్నది. ఇపుడు దానిని కలకత్తాయను పేరునబిలుచుచున్నారు. ఆనగరమునందు సిమ్లాయను పేఁటకలదు. అందు దత్తవంశమువారు నివసించుచుండిరి. ఈవంశీకులు కాయస్థక్షత్రియ తెగకు జేరినవారు. ఆవంశీకులలో రామమోహనదత్తు అనునతఁడు సుప్రసిద్ధన్యాయవాది. అతనికి దుర్గాచరణదత్తు అని పిలువఁబడి కుమారుఁడుండెను. దుర్గాచరణుఁడు సంస్కృతమున మంచిపాండిత్యమును సంపాదించి యౌవనమునఁ సన్యాసియైపోయెను. అతనికి విశ్వనాథదత్తు అను కుమారుఁడుండెను.

విశ్వనాథునితండ్రి సన్న్యాసాశ్రమమునుండ అతని తల్లియే యతనికి రక్షకురాలయ్యెను. విశ్వనాథుడు విద్యావంతుఁడయి తాతనుబోలి న్యాయవాదియై విశేషధనమును సంపాదించెను. అతఁడు సద్గుణసంపన్నుఁడును నిరాశ్రితదాతయునై విలసిల్లెడివాఁడు. అతని గృహము ''నిత్యకళ్యాణము పచ్చతోరణములతో'' వెలసిల్లు చుండెను. అతడు భువనేశ్వరియను నామెను వివాహమాడియుండెను. భువనేశ్వరీ విశ్వనాథులకుఁ సంతానప్రాప్తి లేనికొఱతతప్పయేలో

టును లేకుండెను. భువనేశ్వరి ప్రొద్దెక్కినిద్దేవుఁడును, చేయని తీర్థ యాత్రలును లేవు. అయినను పాప మామెకు సంతానము కలుగ లేదు.

భువనేశ్వరికి కాశీవిశ్వనాథునియందు భక్తి యెక్కువ. ఆమె సదా విశ్వనాథుని సుపుత్రప్రాప్తికై ప్రార్థించెడిది. ఒకసారి భువనేశ్వరి కాశీలోనుండిన తనబంధువులలో నొక వనితకుఁ దనపేర కాశీనాథునకు అర్చనగావించి నైవేద్యములు నర్పింపుమని యుత్తరమువ్రాసెను. ఆమెయు భువనేశ్వరి కోరిక్కి ననుసరించి కాశీపతిని భక్తితోఁ బూజించి నైవేద్యము నొసంగెను. ఆదినముర్రాత్రి కలకత్తాలోనుండిన భువనేశ్వరికి స్వప్నమున బాలకరూపమునఁ బరమేశ్వరుఁడు ప్రత్యక్షమాయెను. ఆమె మేల్కొనెను. ఆవలఁ గొన్నాళ్ళకు భువనేశ్వరి గర్భముదాల్చెను. భువనేశ్వరీ విశ్వనాథులఁ ఆనందమునకు మేర లేకుండెను. సుపుత్రునొసగ పరమేశ్వరుని ధ్యానించుచుండిరి.

భువనేశ్వరి పవిత్రగర్భము దినదినాభివృద్ధిఁ జెంది నవమాసములు పూర్తిగనిండెను. పదనమాసమున అనఁగా 1863-వ సంవత్సరము జనవరి పండ్రెండవతేది మకర సంక్రాంతి పుణ్యదినము భువనేశ్వరి మగశిశువును గనెను. ఆశిశువునకు భువనేశ్వరికోరిక్కి ననుసరించి విశ్వనాథుఁడు "విరేశ్వరుఁడు" అని నామకరణ మహోత్సవము నొనరించెను.

వీరేశ్వరుని జాతకము*



దుందుభినామసంవత్సర పుష్యబహుళ సప్తమీ సోమవారమున ఉదయము హస్తానక్షత్రయుక్త ధనుర్లగ్నమున సుమారు 6-34 గంటలకు జన్మించెను.

వీరేశ్వరుఁడు లోకోత్తపురుషుఁ డగునని జాతకము సూచించును, సత్యాసత్యములు మున్ముందు తెలియగలము.

---

* ఈ జాతక చక్రము మద్రాసు శ్రీ రామకృష్ణ మఠమువారు ప్రకటించిన వివేకానంద జీవిత చరిత్రమునుండి గ్రహింపబడినది.

అందఱును తల్లివలె వీరేశ్వరుని ''బలే'' యను ముద్దుపేరునఁ బిలుచుచుండిరి. ఆవల నరేంద్రుఁడని లోకముపిలుచుచుండిరి ఆవల వివేకానందుఁడు అనుపేరు సార్థకమై నిలిచెను.

వీరేశ్వరుఁడు శిశువై సదా యేడ్చుచుండును, అతని నోదార్చుట కష్టమనిపించెను. అపుడు తల్లిస్నానము చేయించుచు శివనామసంకీర్తనఁజేయును. అపు డాశిశువు యేడుపు చాలించి నవ్వుచుండును. ఆవల అల్లరిబాలుఁ డనిపించుకొనెను. అపుడు ''నీవు అల్లరిచేసిన శిఁవుడు కైలాసమునకు రానీయఁ''డని తల్లి బెదరించును. అపు డాతఁడు ''నేను అల్లరిని చాలించిన నే''మగుదు ననును అందుకు తల్లి ''అపుడు నిన్నుకైలాసమునకు రానిచ్చును'' అని యన విశ్వేశ్వరుఁడు అల్లరిపనుల మానెడివాఁడు. అతఁడు చిన్నతనమునుండియుఁ దనకుఁదెలియని విషయములనుగూర్చి పెద్దవారిని పలువిధములఁ బ్రశ్నించుచుండును. అందుకుఁ దగినజవాబు చెప్పువఱకు వారిని విడువకుండెను. అతఁడు రామాయణ భారత కాలక్షేపములను శ్రద్ధతోఁ బోవుచుండెను.

ప్రారంభవిద్యను విశ్వేశ్వరుఁ డింటనె నేర్చుకొనెను. ఆవల తండ్రి మెట్రోపాలిటన్ ఇన్స్టిట్యూషన్ అనుబడిలో జేర్చెను. అతఁ డాబడిలోని తోడిబాలురకు నాయకుఁడై విద్యార్థి సంఘము నేర్పాటుఁగావించెను. ఇప్పటి నుండియే విశ్వేశ్వరుని లీలలు ప్రారంభమయ్యెను. అతఁడు బాల్యము నుండియే జాతిభేదములఁ బాటింపఁడాయెను. హిందూధర్మ పరాయణులగు తలిదండ్రు లాతని జాతిభ్రష్టుఁడవు కావలదని హెచ్చరించిరి. అందుకాతఁడు సశ్వేర్వుని దృష్టికి మానవు

లందఱు సమానులుకదా. ఒకమతమువాఁడు వేరొకమతస్థుని ప్రేమింపవలెనేకాని ద్వేషించుట పాపహేతువని యనెడి వాఁడు.

నరేంద్రుఁడు ఒకనాఁడు తోడిబాలురతో బజారుకుఁ బోయి శివునివిగ్రహమును గొనితెచ్చెను. ఆవిగ్రహమును అతఁడు భక్తితోఁ బూజించెడివాఁడు. అతని మిత్రులును అటనితోఁజేరి శివమూర్తిని ధ్యానించుచుండిరి. ఒకనాఁడు బాలకబృందము నరేంద్రునితోఁగూడ శివధ్యానమునందు నిమగ్నులై యుండిరి. నరేంద్రుండు తన్మయుఁడై యుండెను అతనిపై యొకత్రాచు ప్రాకియుండెను, నరేంద్రుని కేమియు దెలియదు. అంతలో బాలురుచూచి భయపడి భువనేశ్వరీ విశ్వనాథులకు నరేంద్రుని పాముకఱచెనని చెప్పిరి. తలి దండ్రులు భయముతోఁ బరుగిడివచ్చి చూచిరి. ఆసర్పము అడుచుండి వారు చూచుచుండ మాయమైపోయెను. అతని యేకాగ్రతగని యందఱును విస్మయముజెందిరి.

నరేంద్రుఁడు బాల్యమునుండియే పరోపకార సహాయ ణుఁడు. అతఁడొకనాఁడు శివరథోత్సవమును జూడఁ స్నేహితు లతోఁగూడ నెళ్ళెను. ఆ జనసమ్మర్దమునఁ దనస్నేహితులలో నొకడొకబండిక్రిందఁబడెను. అయ్యో! ఆబాలుడు మరణించె నని యరచిరి. ఒక్కరును ఆబాలుని దప్పింపఁదలఁపక జూచుచుండిరి. అది నరేంద్రుఁడుచూచి గుంపులోదూరి బండి చక్రము బాలునిపై దొర్లుటకుముందె బాలు నీవలకుఁ గొని వచ్చెను. నరేంద్రునిధైర్యసాహసములకుజనులు మెచ్చికొని యాడఁదొడఁగిరి. అపుడు నరేంద్రుఁడు "శివుఁడే నామిత్రుని రక్షించెను. నేను కాద"ని మిత్రులతో నింటికేగెను.

స్వేచ్ఛానురక్తుఁడగు నరేంద్రునకు పాఠశాల బంధి ఖానాగానుండెను. అతఁడు పదిగంటలనుండి సాయంకాలము అయిదుగంటలవఱకు బడిలోఁగూర్చుండలేక ఒక్కొక్కసారి బయటికి బరుగిడుచుండెను. అందఱివలె నరేంద్రుడు సర్వదా పాఠములఁ జదువుటలేదు. ఒకసారి చదివినచోఁ జదివిన దానిని మరువకుండెను, ఆతని జ్ఞాపశక్తికి ఉపాధ్యాయుఁడే ఆశ్చర్యపడుచుండెను. బాలురు కఱ్ఱలేర్పఱచుకొని తగవు లాడుచుండఁ జూచెనేని నరేంద్రుఁడు వారిపై దూఁకి సమాధాన పఱుపఁజూచును. అతనిమాట నాదరింపకున్న నందఱఁ జావమోది దారికిఁ దెచ్చుచుండును అతఁడు దుర్మార్గులకు పులియై, సన్మార్గులకు ప్రాణమిత్రుఁడై యుండెను.

నరేంద్రుఁడు దేహపరిశ్రమను శ్రద్ధతోఁ జేయుచుండ డెను. అతఁడు కట్టసాము, గరడీ, మల్లయుద్ధము, ముష్టి యుద్ధములలోఁ గట్టివాఁడనిపించుకొనెను. అతఁడు పోటీ పందెములలో జయించి బహుమానములఁ బడయు చుండెను. అతఁడు భీమునివంటి బలశాలి యనిపించుకొనెను. అతఁడు వంటలనేర్పిరి యనిపించుకొనుటకు మిత్రులజేర్చి ధనమును ప్రోగుచేసి వనభోజనములకుఁ బోవుచు, తానే సకలపదార్థములవండి వడ్డించి కడపట, దానుతినుచుండెను. అన్నిపదార్థములను మిక్కిలి రుచిగా జేయనేర్చెను.

అతఁడు పరమతద్వేషులను సహించెడివాఁడు కాఁడు. ఒకనాఁడు కళాశాలనుండి మిత్రులతోఁగూడి యింటికేగుచుండెను. ఒకచోట క్రైస్తవమతప్రచారకుఁడుహిందూవుల విగ్రహారాధనను నిరసించుచు ''నేను హిందూదేవతావిగ్రహమును భూవులతోఁగాక కట్టతోఁపూజించినయేమిచేయు''

నని ప్రశ్నించుట నరేంద్రుఁడువినెను. ఎవ్వరును సరియైన ప్రత్యుత్తరము నీయజాలకుండిరి. అపుడు నరేంద్రుఁడు ముందుకువచ్చి ''నేను నీదేవుని తిట్టెదను. ఏమిచేయుమో చెప్పు'' మనెను. అందుకాక్రైస్తవుఁడు మండిపడుచు ''నిన్ను పాప కూపమునఁ బడద్రోయు'' ననెను. అందుకు నరేంద్రుఁడు ''మా విగ్రహముకూడ నిన్ను నరకాగ్ని జ్వాలల దహించు'' నని నోరుమూయించి, పరమత ద్వేషము నింతటినుండిమాను మనిపోమెను.

నరేంద్రుఁడు కళాశాల విద్యార్థు లందఱిలో మేధావి యనియు, మహావక్తయనియు సురేంద్రనాథ బేదర్జీ వలన శ్లాఘింపఁబడెను. అతఁడు శ్రమపడి బరీక్షలకుఁ జదివెడివాడు కాఁడు అదియుఁగాక పుస్తకమునందలి ప్రతిపుటనుచదువుట లేదు. పుటలో మొదటి పంక్తివి చివరపంక్తిని జదివి పుట లోని భావమును దెలుపుచుండెను. కళాశాలా ప్రధానోపన్యాసకుఁడు 'హేస్టి' తాను ప్రపంచమునంతయుఁ దిరిగి చూచితిని గాని నరేంద్రునివంటి వ్యక్తిని జూడలేదనియు మున్ముం దీతఁడు ప్రపంచ దృష్టి నాకర్షింపఁగలవాఁ డగునని యనుచుండెను. ఆ హేస్టియే నరేంద్రుని బిలిచి'' నాయనా నీవు దక్షిణేశ్వరమున కేగి శ్రీ రామకృష్ణునిఁ గలిసికొను'' మని చెప్పెను.

నరేంద్రుఁడు కళాశాల విద్యతోపాటు సంగీత విద్యను గూడ నేర్వఁగలిగెను. అతఁడు తన గదిలో గానమొనరించు చుండ పరిసరములలో నుండువారు విని గంధర్వులు పాడు చుండిరా యని భ్రమించుచుండిరి. ఆ గానమాధుర్యమును గ్రోలుచుండిన ప్రక్కయింటిలోని బాలవితంతువు నరేంద్రుని

కడకువచ్చి తన మోహమును ప్రదర్శింప నరేంద్రుఁడు "తల్లి నీకు నమస్కరించెదను. దయయుంచి పొమ్ము" అని నమస్కరించి ఆనాఁడే ఆగదిని వదలిపోయెను.

నరేంద్రుని విద్యాపాటనములగనియెొకరు నరేంద్రుడు ఇంగ్లాండునకేగి ఐ. సి. యస్ పరీక్షకుఁజదువుటకు గావలసిన ధనమును కట్నముగా నిత్తుము మాఁబిడ్డను పరిణయమాడు నట్లు జేయుమని విశ్వనాథునిప్రార్థించిరి. అతఁడు నరేంద్రుని వివాహమాడుమని యెంత చెప్పినను లాభము లేకపోయెను. నరేంద్రుడు సదా భగవంతునిదర్శించు మార్గము నన్వేషించు చుండెను. ఒకనాఁడు నరేంద్రుఁడు మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు గృహమున కేగెను. అపుడు మహర్షి ధ్యాననిమగ్నుఁడై యుండి కన్నులఁ దెఱచి చూచెను. అపుడు నరేంద్రుఁడు "తాము భగవంతుని జూచితిరా" యనెను. అందు కాతఁడు బదులు చెప్పకుండుటఁజూచి నిరాశతో వెళ్ళెను.

అప్పటినుండి నరేంద్రునకు దేవునిఁ జూడవలెనన్న పిచ్చిపుట్టెను. "దేవుఁడెచ్చట నున్నాఁడు, అతనిఁ జూచు టెట్లు, దేవునిఁ జూపఁగలవారున్నారా, అట్టివారెవరు" అని యోజించు చుండెను. ఆసమయమున దక్షిణేశ్వరమునుండి శ్రీరామకృష్ణ పరమహంస భక్తుఁడగుసురేంద్రనాథమిత్ర్ గృహమునకు వచ్చియుండెననియు, అచ్చట సంకీర్తనజరుగు ననియు నరేంద్రునకుఁ జెప్పిరి. అపు డతనికి హేస్టీగారి పలుకులు జ్ఞప్తికివచ్చెను. తానుగూడ సంకీర్తనలోఁ బాల్గొని శ్రీరామకృష్ణుని మెప్పించి ఆతనితోఁ బరిచయము గలిగించు కొనవలెనెంచెను. అతఁడు సంకీర్తనమున బాల్గొని పాడుచుండ నచ్చటి వారందరును తన్మయులైరి శ్రీరామకృష్ణుఁడు

నరేంద్రుని జేరబిలిచి, తలనిమురుచు ''నాయనా! ఒక సారి దక్షిణేశ్వరమునకు రమ్ము''అని కోరెను.

నరేంద్రుడు దక్షిణేశ్వరమునకేగి రామకృష్ణుని దర్శించెను. అపుడు రామకృష్ణుడు లోపలికిఁ బిలుచుకొని పోయి ''నారాయణా! నరరూపధారీ! ఇన్నిదినము లేల రాకుంటవి. ప్రపంచమునుద్ధరింపవలసినవాఁడవునీవేసుమా!'' యనెను. ఆమాటలవిని నరేంద్రుఁడు విస్మయముజెంది ''విశ్వనాథుని పుత్రుఁడను. కాలేజి విద్యార్థిని. ననున్నుచూచి నరనారాయణుఁ డనుచున్నాఁడు. ఇతఁడు పిచ్చివాఁడు'' అని తనలో ననుకొని యింటికిఁ బోఁదలచి లేచెను. అపుడు రామకృష్ణుఁడు నరేంద్రునితోమరలవత్తుననియనిపించుకొని పొమ్మనెను.

ఒకనాఁడు నరేంద్రుఁడు రామకృష్ణ పరమహంసను ''దేవుని చూచితిరా? చూపింపఁగలరా''యని యడుగఁదలఁచెను. అతఁడు వెంటనే దక్షిణేశ్వరమునకుఁ బరుగిడి నమస్కరించి ''మీరు ఈశ్వరునిఁ జూచితిరా? యన పరమహంస నవ్వుచు ''నరేంద్రా! నేను నిన్ను చూచుచున్నట్లె దేవుని చూచితిని. నీకును చూపఁగలను'' అనెను. ఆ పలుకుల విని నరేంద్రుఁ డింకభయములేదని ధైర్యమువహించెను. అంతట రామకృష్ణుఁడు ''సర్వేశ్వరుని జూడఁగోరువారు ఆర్యులు, అన్యులు అనార్యులు, దానిని సాధింపఁగలవారు బ్రాహ్మణులు, అన్యులు శూద్రులు. ఆతనిఁ దన నుపయోగించు భాషయే సంస్కృతము, అన్యము మ్లేచ్ఛము. ఆతని గురించి చెప్పునది చదువు, అన్యము చదువుకాదు'' అని అనేక సూక్ష్మవిషయముల బోధించెను.

నరేంద్రుఁడు రామకృష్ణుని పలువిధములఁ బరీక్షించుచుండెను. పరీక్షించుకొలఁది అతనిపై భక్తి యెక్కువగుచుండెను. నరేంద్రుఁడు సదా రామకృష్ణునితోఁ గలిసియుండ విశ్వనాథుఁడు తానార్జించెడి ధనమునంతయు దాన ధర్మములకు వినియోగించుచు మరణించునప్పటికిఁ జల్లిగవ్వ లేకుండ జేసెను. దాయాదులు కోర్టులో దావావేసి గృహమును తమ వశమొనర్చుకొనఁదలచిరి. సంసారభారము నరేంద్రునిపైఁ బడెను. అతని మిత్రులు ఉద్యోగమును సంపాదించుకొని సంసారమును కాపాడుమనిరి. ఉద్యోగమునకుఁ బ్రయత్నించి లాభము లేకపోయెను. అపుడు రామకృష్ణుఁడు నరేంద్రునికి సంసారభారము లేకుండ జేయుటయేకాక జగజ్జననిచే భక్తి వివేకము, వైరాగ్యముల ననుగ్రహింపఁ జేసెను.

ఒకప్రక్క నరేంద్రుఁడు బి. ఎల్. చదువుచు శ్రీరామకృష్ణుని గురూపదేశమును బొంది పరమహంస శిష్యులలోనెల్ల ప్రధానస్థానమున కర్తృఁడనిపించుకొనెను. అప్పటికిని నరేంద్రునకు రామకృష్ణు డెవరాయని సందేహపడుచుండెను అప్పటికి రామకృష్ణుఁడు వ్రణబాధకుగురియైయుండెను అది తీవ్రరూపమును జెందెను. వైద్యులలో గొప్పవాఁడగు మహేంద్రలాల్ సర్కారు సహితము దానిని మాన్పలేకపోయెను. అపుడు రామకృష్ణుఁడు నరేంద్రుని జేరఁబిలిచి "నాయనా! ఈతఁడెవరాఁ యని సంశయించుచుంటివి కదా. త్రేతాయుగమునందలి రాముఁడును, ద్వాపరము నందలి కృష్ణుఁడును, కలియుగమున ఈ రామకృష్ణుని దేహమున జేరిరి. సంశయింపకు" మనెను. అంతయెకాక "నరేంద్రా! నాజీవాత్మ పరమాత్మను జేరఁబోవు కాలము సమీపించెను,

నే ర్పాటించిన యాధ్యాత్మికశ క్తినంతయు నీకు ధారవోసితిని. ఈ రామకృష్ణ మఠాధికారిపై బాలశిష్యుల మంచి చెడ్డ లారయు భారయు నీది. అని 1886 వ సంవత్సరము ఆగస్టు 16-వ తేది భానువారమున దేహమును చాలించెను.

ఆవల నరేంద్రుఁడు కొంతకాలము మఠాధిపత్యమును వహించి బాలశిష్యులకుఁ గొంత యనుభవమును గూర్చి దేశ యాత్రఁ జేయుచు గురుదేవుని మతప్రచారము చేయ సంక ల్పించి యొకదినమున యెవరికిఁ దెలియకుండ కాశీ కేగెను. అచ్చటనుండి ప్రయాగ, హరిద్వారమును దర్శించి తన్నెవరు గుర్తింపకుండ మారురూపమును గైకొనెను. అచ్చటినుండి బృందావనమున కేగి శ్రీకృష్ణునిగొన్నిదినములుధ్యానించి రాధిక సాక్షాత్కారమును బొంది ఆమె యొసఁగిన తినుబండ ములను, కౌపీనమును స్వీకరించి బయలుదేరెను.

అచ్చటినుండి హత్రాస్ జంక్షను స్టేషను మాష్టరగు శరత్ చంద్రగుప్తుసన్యాసదీక్షనొసఁగిశిష్యునిగనొనరించు కొని, శిష్యుని వెంటనిడుకొని దేశయాత్ర మొదలిడెను. అచ్చటినుండి ఇద్దరును హృషీకేశమును జేరునప్పటికి వారి యారోగ్యము చెడెను. తన శిష్యునితో మరల హత్రాస్ చేరి శిష్యుఁడగు సదానందుని యారోగ్యము కుదురువఱ కచ్చట నిలుపుమని తాను రామకృష్ణనిమఠమును జేరెను. అచ్చట శిష్యులు స్వామి రాకకు సంతసించి యాతని యుపదేశముల వినుచుండిరి. ఆవల హత్రాస్ నుండి సదానందుఁడును నరేం ద్రుని కడకు వచ్చెను.

అచ్చటనుండి మరల నరేంద్రుడు తీర్థయాత్రలకు బయలుదేరెను. హృషీకేశము నరేంద్రు నాకర్షించి

యుండెను. అచ్చటి కేగిన తర్వాత నరేంద్రుఁడు పవహారీ బాబా మహాత్మ్యమును విని యతనివలన గొన్నియుపదేశ ములఁ బొందనెంచి ప్రయాణము కాగారామకృష్ణనిదర్శన మాయెను. అపు డతఁడు శ్రీ రామకృష్ణుఁడొకఁడే తనగురు నని ప్రయాణము నాపెను. హృషీకేశమున యారోగ్యము చెడెను. కడకు నరేంద్రుఁడు మరణించునని తీర్మానించిరి. అపు డొక సన్యాసివచ్చి మూలిక నొకదాని నొసఁగి సేవింపు మని యంతర్ధానము నందెను. ఆ మూలికను సేవించి నరేం ద్రుఁడు తేఱుకొని గురూజీయే సన్యాసియైవచ్చి మూలికా ప్రభావమున బ్రదికించెనని యెంచెను.

అచ్చటనుండినరేంద్రుఁడుహిమాలయమునుండి కన్యా కుమారివరకు ఒంటరిగ యాత్రల నాగింపఁ దీర్మానించుకొని ఆల్వారు రాజ్యమును జేరెను. అచ్చట విగ్రహారాధననునిర సించు రాజునకు విగ్రహారాధన సరియైనదని నిరూపించి ఆ రాజ్యమును వదలెను. ఆవల క్షేత్రీసింహానాధీశుని శిష్యునిగా నొనరించుకొని అతని సుపుత్రప్రాప్తి యగున ట్లాశీర్వదించి అచ్చటినుండి బొంబాయి బెల్గాము మీఁదుగా మైసూరు రాజ్యమును జేరెను.

శ్రీరామకృష్ణుడు తన శరీరమునుచాలించినతర్వాత నరేంద్రుని అందఱును స్వామీజీ యని పిలుచుచుండిరి. స్వామీజీ మైసూరు జేరఁగనే మైసూరు మహారాజు స్వామిని దర్శించి సేవించి శిష్యుఁడై పోయెను. అచ్చటినుండి కొచ్చిన్ రాజ్యమున కేగి అచ్చటినుండి కన్యాకుమారిని దర్శించి రామేశ్వరమును జేరి సముద్రస్నాన మొనరించి రామని

సేవించెను. అచ్చట అన్నమో రామచంద్రా యని పరితపించు బీదలస్థితిని జూచి జాలితో దుఃఖాశ్రువుల వదలి ''ఇపుడు దేశము కోరునది ధర్మముకాదు. అన్నవస్త్రములు గోరుచున్నది తత్త్వోపదేశము కాదు. కాని మానవులనరు జ్జీవితు నొనరించుట. ఈ సన్యాసి యీ కార్యములఁ జేయఁ జాలడు కదా! నాగురుదేవునియనుగ్రహమున్న చోనేనొక్కఁడనె యీకార్యమును సాధింతు''నని గురుదేవునిస్మరించెను.

అచ్చటినుండి స్వామిజీ చెన్నపట్టణమువకు వచ్చెను అచ్చట స్వామి తన యుపన్యాసములవలన పట్టణవాసుల ప్రేమకు బాత్రుఁడగుటయె కాక నాస్తికుఁడగు సింగారవేలు మొదలిని శిష్యునిగా నొనరించుకొనెను. అపుడు కళాశాల విద్యార్థి యొకఁడు వితండవాద మొనరింప స్వామి ''నీవు నాతోఁకు స్తీపట్టి జయించినచో నీకు తగిన సమాధానమిత్తు'' ననఁగా ''అబ్బో! ఈ పైల్వాను స్వామితో వాదము తగ'' దని జారుకొనెను.

అంతలో పశ్చిమదేశమున జరుగు షికాగో ప్రపంచ మత మహాసభనుగూర్చి ప్రతికలలో ప్రకటన వెలువడెను. మదరాసు ప్రజలు స్వామిని ఆసభకు వెళ్ళగోరియెదు వందల రూపాయల సమర్పించిరి. అందుకు స్వామిజీ తల్లి యాజ్ఞ కాలేదని యాధనమును బీదలకు దానముచేసెను. మదరాసు నుండి స్వామి హైదరాబాదు కేగెను. ఆ నవాబు స్వామిని సత్కరించివి దేశయాత్రకు వలయు ధనమునొసంగుదుననియు

భారత వేదాంత ప్రచారమును విదేశములలో సాగింపుఁ డనియుఁ ప్రార్థించెను. అతఁడు తన నిశ్చయమును దెలుపక మరల చెన్నపట్టణమునకు తిరిగి వచ్చెను.

అంతలో సుపుత్రప్రాప్తి యగునట్లు దీవించిన క్షేత్రీ మహారాజుకు పుత్రుఁడు జన్మించుటచే నామకరణ మహోత్సవమునకు స్వామినిఁ బిలుచుకొని రమ్మని మహారాజు దివానును మదరాసుకుఁ బంపెను. అతఁడు స్వామీజీని పిలుచుకొనిపోయెను.

క్షేత్రీమహారాజు స్వామిని పశ్చిమ ఖండమునకుఁ దగిన సౌకర్యముఁ జేయించి ప్రయాణము సాగింపఁగోరెను. 1893 వ సంవత్సరము మే 31 వ తేదీని బొంబాయి రేవులో పెనిన్సులరు అను ఓడనెక్కి స్వామి షికాగో అఖిల ప్రపంచ మత మహాసభలో సనాతనధర్మ ప్రాతినిధ్యము వహింపఁ బోయెను. స్వామి చీనా జపాను దేశములద్వారా అమెరికా చేరి షికాగో నగరమునుజేరెను. సెప్టంబరునెలలో ఆ సభ జరుగుననియు, నిర్దిష్ట సంస్థలచేఁ బంపఁబడిన సబ్యులకేగాని ప్రాతినిత్య మొసంగరనియు, అందులకు కాలము దాటిన దనియు జెప్పిరి.

అపుడు స్వామి షికాగోనగరమున యెక్కువ వ్యయ మగునని బోస్టను నగరమునకేగెను. అచట కొన్ని దినము లుండునప్పటికి స్వామికడనుండిన ధనము వ్యయమై పోయినం దున ఆఁకలి బాధ తీర్చుకొనుటకు భిక్షాటనమొనరింపఁ

దొడంగెను. ఒకనాఁడు యెక్కడను తినుటకేమియు లభింప నందున భగవంతుని ధ్యానించుచు దారిలో నడువ శక్తి లేక గూలఁబడియెను. అంతలో జార్జిహేల్ సతియను ధనవంతురాలు చూచి స్వామిని దనయింటికిఁ దీసికొనివెళ్ళి సత్కరించుచుండెను.

పదునెనిమిది వందల తొంబది మూఁడవసంవత్సరమున షికాగోలో సమావేశమైన అఖిల ప్రపంచ సర్వమత మహాసభలో కాషాయాంబరముల ధరించిన స్వామీజీ లేచి ''అమెరికా సోదర సోదరీమణులారా!'' అని సంభోదించి ఉపన్యాసమును ప్రారంభించి సర్వమతతత్వములఁ జర్చించి కడకు భారత సనాతనధర్మము ధర్మములకెల్లతల్లివంటిదని నిరూపించి అన్ని మతములవారిని మెప్పించి వారిచే గౌరవింపబడెను.

ఆరీతి వివేకానందస్వామి ప్రపంచమత దిగ్విజయయాత్రముగించి, తదితర విదేశములలో హిందూమత ప్రచారమొనరించి అమెరికాలోవలెనే యూదేశములలో రామకృష్ణమరముల నెలకొల్పి తన శిష్యుల కప్పగించి మరల భారతదేశమునకుఁ దిరిగివచ్చి మఠమును జేరెను. ఆవల వివేకానందస్వామి మరమునందలి తన శిష్యులను ప్రేమతోఁ జూచుచు తానిక చాలకాలము జీవింపననియు నలువదవ సంవత్సరమునుగూడ జూడ జాలననియు, శిష్యులతోఁ ననెను.

ఆవల వారము దినములలో పరమపదించు ననఁగా పంచాంగమును దెప్పించి యందొక తిథిని గుర్తించి యిచ్చెను

అది జూచి శిష్యులు భయభ్రాంతులైరి. ఆవల మూడుదినములకు ముందే స్వామి ప్రేమానందుని బిలిచి గంగాతీరమునందొక స్థలమును నిర్మయించి అది తన శరీరమును దహన మొనరింపవలసిన చోటని చెప్పెను. అంతట ఒక శుక్రవారము స్వామి కాళీమాతను పూజించి గంగానది కభిముఖుఁడయి భగవంతుని ధ్యానించుచు తన ముప్పదితొమ్మిదవయేట, అయిదు మాసములు దాటి ఆరవ నెలలో నిరువదినాలవ దిన మున శరీరమును వదలి సర్వేశ్వరునిలో లీనమైపోయెను. సనాతనధర్మ సందేశమును దేశదేశాంతరములలో మారు మ్రోగించిన వివేకానందుఁడు భారతదేశీయ సోదరులనే గాక సమస్త ప్రపంచమును విచారసాగరమున ముంచి పరమగురుచరణ సన్నిధిలో గూర్చుండి యున్నాఁడు.

40. భక్తురాలు నివేదిత

సర్వేశ్వరునకుఁ దనచే సృష్టింపఁబడిన జీవకోటి సంతయు నొకవిధముగ జూచుట పరిపాటియని సర్వులెరుంగ వలసి యున్నది. ఆతని దృష్టిలో జాతిమతభేదములు లేవు. మానవుల నెట్లాదరించునో యట్లే జీవజంతువులఁ బ్రేమించును. దేవునికి స్త్రీపురుషులలో నెక్కువ తక్కువలు లేవు.

భగవంతుఁడు పాపముల నశింపఁజేయుటకు అనేక అవతారము లెత్తుచుండునని మనకుఁ దెలియును. అతఁడు భేదరహితుఁడు కాఁబట్టి ఒక్కొకపుడు పురుషులలోను, కొన్నివేళల స్త్రీలయందును, మరికొన్ని సమయములఁదు జంతువులలోను తనయంశమును ప్రవేశపెట్టుచు వారి ద్వారా సద్గతులఁ గలిగించుచుండును.

దేవునికి జాతిమతభేదము లెట్లుండవో ఆవిధముగనె స్థలభేదములుగూడనుండవు. ఒకపుడు భారతదేశమున యవతరించువాఁడు మరియొకసారి ఖండాంతరములలోఁగూడ అవతరించుచుండును. ఖండాంతరములలోఁగూడ స్త్రీపురుషభేదము జూపుటలేదు. ఒక్కొకపుడు స్త్రీపురుషులలో తనయంశమును ప్రవేశపెట్టి కొందరివ్యక్తులఁ బుట్టించుచుండును.

పంతొమ్మిదవశతాబ్దమున ఐరోపాఖండమున బ్రిటిషు దీవులలో నొకటగు ఐర్లండుద్వీపమునందలి క్రైస్తవకుటుంబమునం దొకవ్యక్తి జన్మించెను. అతనిని యస్. ఆర్. నోబుల్ అనుపేరఁ బిలచుచుండిరి. అతఁడు జన్మస్థలమున

విద్యల నభ్యసించి క్రైస్తవమత ప్రచారకుఁడుగా బని యొనరించుచుండెను. ఆవల మతాచార్యుఁడాతనిని మాంచెష్టరు పట్టణమునకుఁ బంపెను. నోబుల్ దొర మాంచెష్టరులోఁ దన యుద్యోగమును నిర్వహించుచుండెను.

అతనికి 1867-వ సంవత్సరము అక్టోబరు మాసము నందు స్త్రీ శిశువు జన్మించెను. ఆ శిశువును మార్గరెట్ నోబుల్ అని పిలుపఁదొడంగిరి. ఆ బిడ్డ ముఖమున శాంతము కళకళలాడుచుండెను. తలిదండ్రు లామెను అల్లారుముద్దుగా బెంచుచుండిరి. ఆ నోబుల్ బాల దినదినాభివృద్ధిఁ జెందుచుండెను.

పువ్వుపుట్టగనె పరిమళము తెలియునట్లు మార్గరెట్ నోబుల్ బాల మూఁడేండ్లు నిండగనె దేవునికథల వినుట యందాస క్తి గలిగియుండెను. ఆమెకు నయస్సుయెక్కువగు కొలఁది దేశీయమత ప్రచారకులు వినిపించు భగవంతుని కథలను వినుటలోను, సత్యధర్మమార్గములగూర్చి చెప్పెడి యుపన్యాసములను శ్రద్ధతో ఆలకించుటలోను శ్రద్ధ యెక్కువగుచుండెను, ఆమెకు పరోపకారచింత - చిన్నతనమునఁ నె యలవడినందులకు తలిదండ్రులే కాక పరిసరముల నివసించువారును ఆశ్చర్యపడుచుండిరి.

తండ్రికి మార్గరెట్‌నోబులన్న యమితప్రేమ. అతఁడు విచారసాగరమునఁబడి యేమియుఁదోచక పరితపించు సమయమున మార్గరెట్‌నోబుల్ కనఁబడినచో అతని విచారమంతరించి ఆనందమయుఁడగువాఁడు. ఆమెకు తండ్రియన్న అపరిమితభక్తి ప్రేమయెక్కువ. ఆమె తలిదండ్రుల యాజ్ఞానువర్తియై సకలసద్గుణోపేత యనిపించుకొనెను.

ఆమె ముఖారవిందమున వెలయు తేజస్సునుగాంచి తండ్రి భార్యతో ''మనసోబుల్ ప్రతిభావంతురాలు అగు'' ననుచుండెను. ఇక తల్లి యానందమెట్లుండునో చెప్పనక్కర లేదు. రెవరెండ్ సోబుల్ తన యనుంగుబిడ్డకు తానే విద్య నేర్పుచుండెను. ఆమె తండ్రి చెప్పకముందె యన్నింటిని గ్రహింపఁజాలి యుండెను.

రెవరెండ్ సోబుల్ ముసలివాఁడై నందున యాగో గ్యము చెఁడెను. అతఁడు మరణసమయమున భార్యను బిలిచి ''మనమార్గరెట్ మున్ముందు చాల కీర్తివంతురాలగును. మహత్కార్యములఁ జేయఁగలదు. ఆమె యేమొనరించినను నీవు అడ్డగింపవలదు. అంతయే కాదు. నీవు యెక్కువగ ప్రోత్సహించుచుండుము'' అని హెచ్చరించెను.

మార్గరెట్ మంచివిద్యాబుద్ధులఁగలిగి సకలజనులచే గౌరవింపఁబడుచుండెను. ఆమెకు యుక్తవయస్సు వచ్చినను వివాహమాడకుండెను. ఆమె తనజీవితమును ప్రజాసేవలో గడుప నిశ్చయించుకొనెను. ఆమె కొన్నిదినములకు లండను నివాసమేర్పరచుకొనెను. అపుడచట కొందరు పండితులు సమావేశమై స్త్రీవిద్యాప్రచారమున నూతనపద్ధతులఁ గని పెట్టిరి. ఆసమావేశమునకు మార్గరెట్ సోబుల్ వెళ్ళి వారి పద్ధతులు మంచివని గ్రహించి ఆపద్ధతుల ననుసరించి తానొక పాఠశాలను స్థాపించి తానే యుపాధ్యాయినియు, అధ్యక్షు రాలునునై స్త్రీసంఘమున విద్యాప్రచార మొనరించి అపార మగు ఖ్యాతిని సంపాదించెను.

ఆమెకు రానురాను సత్యాన్వేషణ మార్గమునం దాసక్తి ముదురుచుండెను. భక్తిమార్గమును దెలిసికొన

నెందఱినో సేవించెను. ఆమెకుఁ దరుణోపాయమునుగలిగింప గల ధన్యుఁడు ఆదేశమున లభింపనట్లు తోఁచెను. ఆమెపలు విధములఁ జింతించుచుండ భారతదేశము భారత సనాతన ధర్మసంస్థాపనార్థ మవతరించిన శ్రీరామకృష్ణపరమహంస ప్రధానశిష్యుఁడు వివేకానందస్వామి షికాగో అఖిలప్రపంచ మతమహాసభలో, సనాతన ధర్మప్రాతినిధ్యము వహింపఁ బోవుచు ఇంగ్లాండుకువచ్చి కొన్ని యుపన్యాసము లొసంగు నను వదంతులు చెలరేగెను. వివేకానందస్వామి 1895-వ సంవత్సరమున ఇంగ్లాండులో భారతసనాతన ధర్మోపన్యాస ములఁ గావించుచుండ మార్గరెట్ నోబుల్ కన్య అతని యుప న్యాసములు మార్గరెట్ మానసికతత్వము నాకర్షించెను. ఆమె యింకను వివేకానందుని దివ్యవాణిని వినఁదలచెను కాని స్వామి అమెరికాదేశమునకు వెడలెను.

ఆవల వివేకానందుఁడు అమెరికాలోప్రపంచమతము లన్నిఁటిలో భారతసనాతన హిందూమత సిద్ధాంతములే సర్వోత్కృష్టము లైనవని చాటి విజయముగాంచి మరల 1896-వ సంవత్సరమున ఇంగ్లాండునకు విచ్చేసెను. అపుడు మార్గరెట్ నోబుల్ ఆయన దర్శనార్థము వెళ్ళెను. ఆమెను జూచిన దే వివేకానందుఁడు ఆమెయందు దాగియుండినమహా శక్తిని గనుఁగొనెను. అతఁ డామెనుచూచి "అమ్మా! మా దేశమునకువచ్చి మామహిలా సంఘాభ్యుదయమునకు సేవయొనరింపు" మనెను. గతసంవత్సరము విన్నవివేకానం దుని యుపన్యాసములే ఆమెలో గొప్పమార్పును గలిగింప, ఆమె యనేకవిధముల స్వామి సందేశములఁగూర్చి తనలోఁ జర్చించుచు ఒక నిర్ణయమునకు రాఁజాలకుండెను. వినేకా

నందుఁడు భారతదేశమునకు రమ్మని యాహ్వానించినంత నె మార్గరెట్ తనయంగీకారమును సూచించెను అసూచనయే మార్గరెట్ భావిజీవితమున గొప్పమార్పునుగలిగించి ఉన్నత మార్గమునకుఁ గొనిపోయెను.

ఆమె 1898 వ సంవత్సరమున భారత దేశమునకు వచ్చెను. తమదేశమున క్రైస్తవమత ప్రచారకుల బోధల విన్న యామె వివేకానందుని హిందూ సనాతన ధర్మసూత్ర ములను సందేహించుచునే యుండెను. ఆమె గాడాంధకార మునబడి దిక్కు-తోచక బాధపడ్డచుండెను. ఒకనాఁడు మార్గ రేట్ తన స్నేహితురాలి యింటికేగి స్వామినిగూర్చి తన కుండిన సందేహముల దెలిపితర్కించుచుండెను అపుడచ్చటికి వివేకానందుఁడు విచ్చేసెను. అతని ముఖదర్శనము కాగానే యామె మోకరించి నమస్కరించెను. ఆమె శిరముపై గర మిడి స్వామి ఆశీర్వదించెను. స్వామి కరస్పర్శ ఆమెను అంధ కారమునుండి వెలుగులోనికిఁ దెచ్చెను, ఆమె సందేహము లన్నియు పటాపంచలై నూతన దశప్రారంభించెను. అపు డామె భారతనారీమణియయ్యెను. ఆమె తన పూర్వజీవిత మునే కాక నామమునుగూడ మరచెను. తన్ను తాను భారత ధర్మమునకు నివేదించుకొనుటచే తనపేరు "నివేదిత" యన బరగునని చెప్పి త్రికరణశుద్ధిగా స్వామిశిష్యురాలై యుండెను అప్పటినుండి యామెను "సోదరి నివేదిత" యని పిలువ మొదలిడిరి.

అప్పటినుండి నివేదిత మానవసేవయే మాధవసేవ యని తన జీవితమును మానవసేవ కర్పించెను. ఆమె చెప్పు టకు ముందు చేయుటకు మొదలుపెట్టెను. ఆమె జాతిమత

భేదములమాని అందఱికి సేవయొనరించుచుండెను. ఆమె తాను హిందూమతధర్మ సూత్రమునకు బద్ధురాలై వాఁడిని పాటించుచుండుటచే తాను హిందూ సంఘమునందొక స్థానమును సంపాదింపఁగోరెను. అప్పటి శ్రీలు కులమర్యాదలను దాటలేకుండిరి. అందువలన వారు నివేదితను తమయిండ్లలోనికి రానీయకుండిరి. ఆమె కష్టపడి సనాతనుల వీధిలో యింటిని గుదరించుకొనఁగలిగెను. ఆవలఁ దనయింట వంటకార్యముల నిర్వహించుటకు వంటవాండ్రు రాకపోయిరి. ఎవరైన వచ్చినను స్థిరముగ నిలువకుండిరి. వంటవారు లేనందున యామె కొన్నివేళల ఫలాహారముచేసి కాలమును గడుపుచుండెను.

ఆవలఁ గొన్నిదినములలో నివేదిత హిందూ స్త్రీల ప్రేమకుఁ బాత్రురాలాయెను. ఆమె తన ధర్మశీలమువల్లను నిర్మల జీవితమువల్లను, పరోపకార బుద్ధితోడను కలకత్తా హిందూ మహిళాసంఘమును తన వశ మొనరించుకొనెను. ఆమె కొలదిదినములలో స్త్రీలకు గురువై మతప్రచారమొనరించుచు వారిలో నెక్కుడు మార్పుగలిగించెను.

ఆమె బాలికా పాఠశాల నొకదానిని స్థాపించి లండనులో తాను గమనించిన నూతన విధానము ననుసరించి విద్యాప్రచారము మొదలిడెను. ఆపద్ధతి బాగుండుటచే చుట్టుప్రక్క వీధులలోనుండు స్త్రీలుకూడ వచ్చిచదువు నేర్చుకొనఁగలిగిరి. ఆ యువతులందఱు ఆమెకు శిష్యురాండ్రుగ మారిపోయిరి. అపుడామె మహిళాసంఘము నొకదానిని స్థాపించి స్త్రీలను సభ్యురాండ్రుగ జేర్పించెను. ఆ సంఘమున ప్రతిదినము మతసాంఘిక రాజకీయ విషయములఁ దెలిసికొను

నట్లొనరించి నూతన వికాసములను గలిగించెను. ఆమె బల వితంతువుల దురవస్థలఁ జూడఁజాలక, వారిని విద్యావంతులుగఁ జేసి విద్యాప్రచార మొనరింపగోరెను.

ఈ పనులన్నింటిని నిర్వహించుటకు ఆమెకడ ధనము లేకుండెను, ఇతరులను అడుగుటకు ఆమె ఘనుకొనలేదు. ఆమె పేరుమోగిన పత్రికలకువ్యాసములవ్రాసి సంపాదించిన డబ్బుతోడను, గ్రంథములను రచించి గడించిన ధనమువల్లను తాను స్థాపించిన సంఘముల నిర్వహింపఁగలిగెను. నివేదిత కీర్తి విదేశములలో వ్యాపించెను. భారతదేశమును జూడ వచ్చిన పశ్చిమ ఖండములవారు నివేదితను దర్శించి పోవు చుండిరి.

ఆమె కలకత్తాకువచ్చిన కొద్దిదినములకే ఆనగరమున మహామారి వ్యాపించెను ఆప్లేగు రోగమునకు భయపడి జనులు నగరమునువదలి పోవుచుండిరి. అనేకులు ఆవ్యాధికి గురియై ప్రాణములఁ బాయుచుండిరి. అపుడు నివేదిత ధైర్యమును గోలుపోక, తన శిష్యులకు ధైర్యము గలిగించి ప్లేగు సోకినవారికి చికిత్స చేయఁదొడఁగెను. ఎందఱో ప్రాణములనో కాపాడి పుణ్యము సంపాదించెను.

మహామారి శాంతమును వహించునంతలో వంగదేశమును శ్యామదేవత పీడింప మొదలుపెట్టెను. అపుడు నివేదిత అష్టకష్టములకు లోనై అన్నమో అన్నమోయని తపించు చరిద్రనారాయణుల కెన్నివిధములనో సేవయొనరించి ప్రాణముల రక్షించెను. ఇట్టి మానవసేవ యొనరించుటకుఁ గావలసిన ధనమునంతయు ఆమె స్వయముగ గడించినదే. ఆమె పత్రికలకు అమూల్యవ్యాసముల వ్రాసి ధనమును సంపాదిం

చినట్లు మంచిగ్రంథముల వ్రాసియు ధనమునుగూర్చెనుఆమె వ్రాసిన గ్రంథములలో కాశీమాత, హిందూ పురాణకథలు, భారత జీవితచరిత్ర అనునవి ముఖ్యగ్రంథములు. ఆగ్రంథములు ప్రజల ఆదరణను బొందుటచే విశేషముగ ధనము రాగలిగెను. ఆధనమంతయు నివేదిత విశ్వమానవ సేవకే వినియోగించెను.

నివేదిత మానవసేవలో నిమగ్నయైస్వామిసేవమఱచినదికాదు. ఆమె ప్రతిదినము మరమున కేగి స్వామీజీ వలన సందేశముల వినుచుండెడిది. ఆమె స్వామీజీ కోరికపైయతని ననుసరించి అనేక యాత్రలఁజేసెను. పుణ్యతీర్థములలోఁ గ్రుంకులిడెను. అనేక దేవాలయముల దర్శించి దేవతలనారాధించెను. వివేకానందునివలన జ్ఞానోపదేశమును పొంది 1911 వ సంవత్సరమున డార్జిలింగు నగరమున పరమపదించెను.

ఆంగ్ల దేశమునజన్మించి, క్రైస్తవమతసిద్ధాంతములకు గురియై, కడకు భారతయోగిపుంగవునికిశిష్యురాలై, హిందూ మతమును స్వీకరించి శ్రీహరి పాదపద్మముల స్మరించుచు తనువును చాలించిన నివేదిత చిరస్మరణీయురాలుకదా.

శ్రీ మహాభక్తవిజయము

సంపూర్ణము

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు-1—1967

వేమన పద్యనిధి

3002 పద్యములు

సంతు నీతి, ఆచారము, ధర్మము, వేదాంతము, మెలకువ లోకరీతులు గురించి వేమనగారిచే రచియింపబడిన ఈ గ్రంథం కాగా సేకరించి పబ్లిక్ లైబ్రరీ, త్యాగరాయస్వాముల వారి సుతుడైన మునిస్వామినారసింహా యోగిగారిచే అకారాదిగా సమకూర్చబడినది వేలకొలది తాళపత్ర ప్రతులలోని దళసరి కాగితములయందు ముద్రింపబడినది ప్రతి పేజీని పద్యములు చదువులకు విడివిడిగా నాలుగు పాదములుగా ముద్రించియున్నాము. క్యాలికో బైండు లెటర్ టోన్ పటముతో పటమైన జాకెట్ కవరుతో 482 పేజీలుగల పెద్దగ్రంథము 5-00

పూర్తిగా వేమన కవీంద్రుని చరిత్ర బైండు 3-00 వేమన సీసపద్య రత్నావళి బంగారు బైండు త్రివర్ణ జాకెట్ కవరుతో 3-00

అందమైన కార్డుబోర్డు పుటలతోకూడిన జాకెట్‌తో

పాకెట్ ఎడిషన్స్ 1-00 వేమన కరిగిన చాటువులు అపటోన్ పటముతో 1-50

సి. పి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1803 మద్రాసు-1

జీవబ్రహ్మ జ్ఞాన రహస్య సారామృతము

ఇది యొక వేదాంత గ్రంథంబుల శ్రేణి, రచయిత శ్రీ కారక బ్రహ్మానుభవి పూడిపెద్ది సాంబశివరావు వారి స్వయానుభవము. వేదాంత గ్రంథంబులలో పలురకములు ప్రఖ్యాతివడసినది. వివిధ శాఖలలో అనేకములున్నవి వానిలో నిదియొకటి. సాంబశివరావు గారు పుట్టుకతోనే బ్రహ్మచారి. వీరు అనేక తీర్థయాత్రలుజేసి అచ్చు ఉచ్చటి పెద్దలను మహా పెద్దలను సేవించి అనేక అద్వైత వేదాంత గ్రంథంబులను స్వానుభవముతో రచించిరి. అనుభవ గ్రంథంబులు అగుదు. అట్టి వీరి అనుభవ గ్రంథంబులలో క్రింద కనిన 32 గ్రంథం లను చేర్చి "జీవబ్రహ్మజ్ఞాన రహస్య సారామృతము" అను నామం ున ఒక మహాగ్రంథం. తయారించితిమి. అనుభవజ్ఞులకును సామాన్య జ్ఞాతకులకును ఇదియొక వరప్రసాదము. నే నెవరు? నీ వెవరు? జీవుం డెవడు? ఇట్టి అనేక రహస్యములను ఈ గ్రంథరాజంబువలన తెలియ గలను. 1 అద్వైతామృతబోధిని 2 అజ్ఞానధ్వంసిని, 3 అచలవిద్య 4 శ్రీవిదేహకైవల్యానందబోధిని, 5 అద్వైతానుసంధానకును బ్రాహ్మణ్యం ుసంధానకును సంవాదము 6 ప్రకృతిపురుషసంయోగ రహస్య బోధిని, 7 మహాతురీయబోధిని, 8 మృత్యుంజయబోధిని 9 ఆశాపాశచ్ఛేదిని 10 సోమతారకవిద్య 11 విగ్రహారాధవిమీమాంస 12 శ్రుతిమూలా ర్థానుభవబోధిని 13 భ్రమభంజని 14 గగనవిద్య బ్రహ్మజ్ఞాన గానామృతం 15 మనోల్లాసిని 16 మతత్రయ హితహితబోధిని 17 ధరణీ ద్ధారిణి 18 స్వనాశనబోధిని, 19 మిక్కిలి ప్రియమైన వస్తువేదో దానిని గూర్చి లెక్చరు 20 సహజానందస్థానుభవబోధిని, 21

కె. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1 1

స్వధర్మమర్మబోధిని 22 వీడేవాడు అను వేదాంతగ్రంథము, 23 పాపవి మోచని 24 మనో వ్యాధికిమందు 25 సామెతల బ్రహ్మజ్ఞాన రహస్యార్థబోధిని 26 సర్వమత రాహిత్యబోధిని 27 దొంగ వేదాంత భంగబోధిని 28 వేదాంత ప్రశ్నోత్తర ముక్తావళి అను గురుశిష్యసంవాదము 29 అబద్ధమాడుట గురించియుపన్యాసము, 30 నేనను వాడెక్కడ నుండి పుట్టినాడు? అను దానిని గురించి యుపన్యాసము 31 పూడి పెద్దిసాంబ శివరావుగారి స్వానుభవనీయ యుపదేశ వాక్యములు 32 శ్రీవేమనజ్ఞాన పంచపద్యరత్నములు. ఇందులోయిమిడియున్నది. నాణ్యమైన కాళీలో బైండు. అందమైన జాకెట్టుతో 988 పుటలు గలవి. వెల 15-00

శతకంఠ రామాయణము - వచనకావ్యము

ఈకావ్య మందఱికిని సులభముగా దెలియునట్లు మూలగ్రంథమును మఱి యితర పురాణగ్రంథముల ననుసరించి తేట తెనుగు మాటలతో వ్రాయబడినది. ఇందు శ్రీరామచంద్రుడు దశకంఠ రావణుని సంహారము చేసిన యనంతరము అయోధ్యకువచ్చి పట్టాభిషిక్తుడై రాజ్యపాలనము చేయుచున్నప్పుడు శతకంఠ రావణుని మరణవార్తవిని జానిజ్ఞాశీయగు శతకంఠరావణుడను వాడు శ్రీరామచంద్రునియందు జాలకోపము గొన్నవాడై రాముని సంహరింప దలంపుగొనుటయు, బ్రాహ్మణులను సాధువులను గోవులను మహర్షులను బాధింప దొడంగినగాని శ్రీరాముడు యుద్ధమునకు రాడని సహచరులవలన విని రారల బాధించుచుండుటయు మిక్కిలి యసూయతను ఘోరమును గలిగించును. అందు వసిష్టాదిమహర్షులవలన నాశతకంఠుని దుండగము లను శ్రీరామచంద్రుండు విని వారికభయప్రదాన మొసంగుట గతా రాగల మొలుకుచుండును. రామాయణ విభీషణ సుగ్రీవాదులవలన క్షేమ్యము నాయత్తపఱచికొని యుద్ధమునకు వెడలి యాంజనేయుని రాయబారము బంపుటయు, ఆదిపరాశక్తియగు జానకీ శతకంఠ రావణుని సంహార మొనర్చుటయు మున్నగు ఘట్టములు అత్యంత హృద్యముగా వేయేల? ప్రతి వ్రాయసులు కొనదగిన పుస్తకముగా దయచేసియున్నారు. వెల 5-00

భక్తజనులారా! ఎన్నియో జన్మములయందు చేసిన పుణ్య పరిపాకమును పొందుటవలననే మనకు మానవజన్మం లభించినది అయినను మనము శ్రీరామగురు పరబ్రహ్మమునందు చిత్తమును లగ్నముచేసి తద్ధ్యానము చేయవలయు రహస్యము నెఱుంగకుండా ప్రకృతి వశులమయి జనన మరణ రూపమయిన సంసారమును పొందుచున్నాము. కాబట్టి యీ యనుభవము నెఱింగి సాధనచేయుటకు బాగుగా ప్రజ్వలించు నగ్ని కణికలను భస్మముచేయునట్లే జ్ఞానాగ్నియగ్ని, అనగా-సంచిత-ప్రారబ్ధాగామైన సమస్త కర్మలనెడి కణికలను సంపూర్ణముగా భస్మము చేసి, అంత్యమున జన్మరాహిత్యమనెడి పరమపదమును పొందగలము. శ్రీరామగురు పరబ్రహ్మ మూర్తిమహిమ-విన్న వారికంటె-కన్న వాడధికుండు-కన్న వానికంటె కలియువాడధికుండు-అని వేమనయోగి చెప్పియున్నారు. యోగము నగా శ్రీహరియందు చిత్తమును లగ్నము చేయుటయే యని యెఱుంగనగును. [కంటితో చూచుటకుగాని ఘనస్సుతో భావించుటకుగాని ఇందు ఇటువంటి [O] పూర్ణమును మనయెదుట ఆధారముచేసికొని] దానిమూలమున నిర్గుణుడగు పరబ్రహ్మమునందు మనస్సును నిలుపవలెనని బ్రహ్మసూత్రమునందు చెప్పుచున్నవి. గనుక అనేక ఉపనిషత్తులు, పురాణములు మొదలగు 52 వేదాంత గ్రంథములయందుండు సారాంశములను దృష్టాంతపూర్వకముగా బొందుపరచియుండు [గురుగీతాసారం ఆంధ్ర తాత్పర్య విశేషార్థ సహితము] నందు 284 పేజీ మొదలు 293 పేజీవరకుయుండు రాజయోగసామ్రాజ్యమును శాంతముతో చదివి పైన ముద్రించియుండు పటమువలన యార్యదర్పణమును విషయములను చక్కగా గ్రహించి పరబ్రహ్మమునందు చిత్తమును, నమశ్శివాయ నారాయణాయ వాసుదేవాయ, అను ధ్యానములలో నేధ్యానము చేత నైనను మనస్సును లగ్నము చేయుదుమేని అంత్యమున జన్మరాహిత్యమైన పరమపదమును పొందగలము నా మొత్తము బైండు లండుమయిన దాకెట్‌తో 888 పేజీలగల గ్రంథము,

అత్యద్భుతమాయాజాల ఘర్మ శాస్త్రము 9-00

కర్మమంత్ర విద్యాప్రవీణ శ్రీకృష్ణ (సుమారు40 చిత్రములతో కూడిన)

ఇది అత్యద్భుత గ్రంథరాజము. ఇట్టిది యిదివరకు వెలువడలేదు. ఘర్మ శాస్త్రము, పాశ్చాత్యదేశములలో ఎక్కువ ప్రచారముగల మెస్మరిజమునకుసంబంధించిన అనేక ఉద్గ్రంథముల ఆధారంతో ఇది వ్రాయబడినది. ఈ పుస్తకములోని విషయములు సంభ్రమాశ్చర్యములను గొలిపించును దీని సహాయముతో ఐంద్రజాలికులు తమ విద్యను అభివృద్ధిచేసుకొనవచ్చును. ఇతరులు ఈ శాస్త్రము నభ్యసించి ప్రదర్శనలిచ్చి చిత్రమిత్రులను సంతోషపరచవచ్చును. లేక ఈ విద్యను వృత్తిగ చేసికొని ధనార్జన చేయవచ్చును. విషయములు కొన్ని —వీనుగతలను అంతరిక్షమున నిలుపుట పాములు తేళ్లు మున్నగు విషజంతువులను అప్పటికప్పు డసృష్టించుట గచ్చకాయల యుద్ధము వశ్యవిధానము, కుక్కలు సింహము చేయుట, బీడు నేలలో నందనోద్యానవనమును సృష్టించుట ఏరు నిండిన తటాకమును రెండుచేయుట నిప్పులేకనే అన్నము వండుట సింహ శార్దూలములను ఎప్పటికప్పుడు సృష్టించుట, గనుకట్టు విద్యలు ఇటువంటి మహాద్భుత జాలములు విదేశములలో ప్రచారములో గల ఎన్నియో మంత్రజాలములు గలవు.

గారడి వినోద రహస్యము ధర 3-00

ప్రపంచమునందు అందరును గోరునది ఆనందము. సమస్తము కూడిన-చోట అందరును ఆనందమయులై యుండరు. అట్టిచో అంతరిని ఆనందింపజేయుటకు ఒకరికి సాధ్యముకాదు. ఒకవేళ అందరిని ఆనందింపజేయవలెనన్న ఒకేమార్గముకలదు. అదేమనగా మాచే ప్రకటింపబడిన గారడి వినోద రహస్యముల దెలిసి కొని యుండినచో అంతరిని ఆనందింపజేసి బారి ప్రేమకు పాత్రులు కావచ్చును. ఇందు ఆశ్చర్య ఇంద్రమహేంద్రజాలములజూపబడినవి. మీ రీజాలవిద్యను మీ మిత్రులకెరుగుట ప్రదర్శించినచో సిపాస్! అని మెచ్చి గౌరవింపగలరు.

ని. వి. కృష్ణా బుక్ డిపో, విజయవాడ పబ్లికేషన్ నం. 1000 మద్రాసు-1.

నవ సప్తకంఠ రామాయణం-వచనకావ్యం

(అనఁగా వేయిశిరములుగల రావణుని చరిత్ర)

ఈకావ్య మందరికిని సులభముగాఁ దెలియునట్లు మూలగ్రంథమును మఱి యితరపురాణ గ్రంథముల ననుసరించి తెలుఁగు మాటలలోఁ బ్రాయబడినది. ఇందు శ్రీరామచంద్రుఁ డశ్వమేధయాగ మొనర్చుటయు, సహస్రకంఠ రావణుఁడు మాయోపాయమున నా యజ్ఞాశ్వమును గొనిపోయి దనపట్టణమున దాచియుంచుటయు, దాని నెఱిఁగి శ్రీరాముఁడు వానిమీఁద యుద్ధమునకై సైన్యము నాయత్తపఱచుకొని బయలుదేఱి పోయి యాంజనేయుని రాయబారము పంపుటయు, నాతఁడు శుకరూపముదాల్చి పోయి యాసహస్రకంఠుని సింహాసనమ్మునై వ్రాలి యాతనితోఁ సంభాషించుచుఁ దనకోఁతి రూపమును జూపి తోకఁబెంచి వీరముగా సమర్చుకొని సామదానోపాయంబులు నాతనికి బుద్ధిచెప్పుటయు, నదివిని రావణుఁడు కోపగించుకొనుటయుఁ, తర్వాత నాంజనేయుఁడు సహస్రకంఠుని శృంగభంగమొనర్చి రాముని యొద్దకు వచ్చుటయు మున్నగు ఘట్టములందు ఆంజనేయుఁడు చేయు సాధనము లెంతయు వర్ణనాతీతములు. చదివినఁగాని తృప్తిపుట్టదు, రావణుఁడు సేయు నూతనోపాయం అత్యద్భుతములు, వానిఁ శ్రీరామచంద్రుఁడు సంహరించి యాగం కెట్లు వేర్చుట యెంతయు గొనియాడఁదగినవి. ఇరుపార్శ్వములయందును యుద్ధవీరుల సామర్థ్యము వేనోళ్ళఁ బొగడఁదగినవి. వేయేల? ప్రతి స్త్రీ పురుషులు బాలురును తప్పక చదివి తీరవలయును, భక్తిరసప్రధానమగుచరిత్రం **5-00**

వేమనపద్యములు టీకాతాత్పర్య సహితము

ఈ గ్రంథము ప్రతి పద్యమునకు టీకాతాత్పర్యము సహితముతో శ్రీ మదఖండ పరిపూర్ణ జ్ఞానవైరాగ్యశాలి న ఆత్మకామానంద పరమహంసస్వాముల వారిచేత దృష్టాంతశ్లోకములతో రచింపబడినది. నాణ్యమైన బైండు, ఆఫ్‌సెట్ పటముతో ముద్రింపఁబడిన జాకెట్ కవరుతో కూడినది.

వెల 5-00

వస్తుగుణపాఠం (గుణపాఠం) ధర 8-00

ఈ గ్రంథము చాల ప్రాచీనమయినది. దీనిని శ్రీరంగపట్నం గురాతిజయకృష్ణదాసుగారు రచించిరి. ఇది చాలా ప్రచారమును పొందినది. ఈ గ్రంథములో మన దేశములో ప్రతి గృహములోను ప్రతిదిన మువాడుకొనుచున్నట్టి వస్తువులను యే యే విధముగ వాడవలెనో, అటుల వాడినదానివలన కలుగు గుణము లేవేవియో చక్క వివరముగ విశదము చేయబడినది. ఇదియేగాక మూలికలను గూర్చియు, మనుషులు ధరించునట్టి ఆభరణములనుగూర్చియు, ఆయాభరణధారణమునవలన కలుగునట్టిగుణములనుగూర్చియు ఫలరస, తైలముల గూర్చియుచక్క తెలుగులో విశదము చేయబడినది. నిత్యము భోజనపదార్థములలో నట్టి సమస్తసుగుణములను గూర్చియు, చాలు పెరుగు నేయి మున్నగు వాటిని గూర్చియు గుణదోషములు తెలుపబడినది. మూలికల గుణములను తెలుపునట్టి సందర్భమున ఆకులగుణము, కాండగుణము, పూగుణము, ఫలగుణము, సమూలగుణము యిటుల విభాగించి ప్రతిమటుకును వివరించియున్నారు. అటులే వస్తుపుల గుణము, యే యేవస్తువులలో యే వస్తువులతో చేర్చిన నెట్టిగుణము యేర్పడునో ఆవిధరములుకూడ వివరింపబడినవి. దాదాపు వెయ్యి మూలికలు, వేయి వస్తువుల గుణములు ప్రత్యేకప్రత్యేకముగ వివరింపబడినవి. ప్రతియింటనుండవలసిన గ్రంథము. అందులను వైద్యులకత్యంతోపకారమయినదిచక్క బైండుతో తళతళ మెరయు కాగితముతో చూడనందముగ నుండును. 608 పేజీలు గలవి.

రాజయోగానందము వెల 2-00

ఈ గ్రంథము పరబ్రహ్మమును దెలియగలబారియొక్క అభ్యాసము కొరకై అనేక రహస్య విషయముల నంతయు క్రోడీకరించి కేటుకూటులతో వ్రాయబడియున్నది.

భక్తలీలామృతము—(అరువదిమువ్వురునాయనాతులచరిత్రము) 2-00

బ్రహ్మవిద్యా విలాసము—ఆంధ్ర శాత్పర్య సహితము ఇది బ్రహ్మవిద్యాభ్యాసులకు మిక్కిలి వుపయోగము. ధర 2-00

సంపూర్ణ రామాయణం - వచనం 4-00

ఈ గ్రంథమును మేము పండితుల కొరకుగాక సామరజనులనుల క్ష్యముననందిరుకొని వారికి సులభముగ అర్థమగునటుల మిక్కిలి సులభశైలిలో వ్రాయించితిమి. కనుక సామాన్య విద్యను నేర్చిన ప్రతి ఆంధ్రుడును ఈ గ్రంథమునుచదివి అందలి సారమును గ్రహింపగలరు. ప్రతి ఆంధ్రుడును చదువనలసిన గ్రంథముగనుక మా ప్రతికిని వెంట నేవ్రాయుడు.

వేదాంత రహస్య దర్పణం అను ధర 3-00

జ్ఞానసుందరి : వేకసుందరికిం జెప్పిన నూతన విచిత్ర పతివ్రతల కథలు

మిత్రులారా! ఇంచువలన తమకు తెలియఁజేయున దేమనగా ఇది బహుళ అశ్లీలము పతివ్రతల కథలను అమ్మివేసి యున్నారు. ఇదినూతన మైన గ్రంథమునుగుటవలన ముందుగా నూతనమైన పతివ్రతల కథలు అతివిచిత్రము వ్రాయఁబడియున్నవి. మఱియు ఇందుగో లక్కఁడకఁడ ముందర్భాన్ని ప్రేమముగా స్త్రీలకు పాతివ్రత్యలక్షణమును బోధించునట్టి పద్యములు, శ్లోకములు తాత్పర్యములతోడ భారత భాగవత రామాయణ మనుచరిత్రాది కావ్యములందుండి యేర్పరించిచేర్చఁబడియున్నది కావ్యమైనప్పటికి. అద్దమైన ఆఫ్‌సెట్ పటముతో ముద్రించినజాకెట్ కవరుతో కూడిన క్రొత్తప్రతి.

వేమన జ్ఞానమార్గ 3002 పద్యములు 6-00

ఇందు నీతి, ఆచారము ధర్మము, వేదాంతము, మొదలగు శలువిషయములగురించి వేమనగారిచే రచియింపఁబడిన ఈ గ్రంథము యోగిరాజయోగి పమ్మి. త్యాగరాయస్వాములవారి గురువులైన ముత్యాల సూరిసింహయోగిగారిచే అకారాదిగాసమకూర్పబడినది. మేలైనగ్లేజు కాగితములయందు ముద్రింపబడినది. ప్రతివేమన పద్యము చదువులకు విడివిడిగా నాలుగు పాదములుగా ముద్రించి యున్నాము. క్లాత్ బైండు, ఆఫ్‌సెట్ పటముతో ముద్రించినజాకెట్ కవరుతో 481 పేజీలుగల పెద్దగ్రంథము.

హఠయోగప్రదీపిక వెల 9-00

ఇందు హఠయోగం చేయుటవలన ప్రయోజకమును, అష్టాంగములగు యమనియమ, ఆసన ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధిలక్షణములును. ఆహారాది నియమములును, ఆసన ప్రయోజనమును, ఆసనభేదములును ప్రాణాయామాభ్యాస లక్షణమును ప్రాణాయామ భేదములును, ప్రాణాయామ సౌకర్యార్థం, ధౌతికర్మ వస్తికర్మ, నేతికర్మ, త్రాటకర్మ, నౌలి, కపాల భాతి షట్కర్మల లక్షణములును, వాని గుణములును, కుంభక భేదములును. కుండలీప్రయోజనమును, కుండలీప్రబోధ ప్రయోజనమును, దశవిధ ముద్రాస్వరూపమును, బంధత్రయ ప్రయోజనమును, రాజయోగ మహిమయు, ప్రాణ లయక్రమమును, శాంభవీ ముద్రా ప్రభావమును, ప్రత్యాహార భేదములు, ధారణాభేదములు, ధ్యానభేదములు బ్రహ్మజ్ఞానలక్షణము మొదలగు యోగి అనుసరింపవలసిన సమస్త విషయములను సులభశైలలో వ్రాయబడి 128 ఆసనపటములను కలిగి మిక్కిలి ఆకర్షణీయమైయున్నది. యోగాభ్యాసము చేయువారికి ఈగ్రంథము కల్పవృక్షమువంటిదని చెప్పుట అతిశయోక్తికాదు, గ్లేజు కాగితములో 400 పేజీలు గలిగి క్యాలికో బైండు చేయబడినది.

వేమనపద్య కఠిన పదార్థమంజరి 2-00

నేదునూరి గంగాధరంగారిచే

(రహస్యార్థములు-విజ్ఞానాంశములు రచియింపబడెను) ఈమంజరిలో వేమనార్యుని పద్యములందలి పరమార్థ వివరణము విజ్ఞానభ రహస్యార్థములు, నేదునూరి గంగాధరంగారిచే వివరింపబడెను. మహాకవిగను, మహాయోగిగను వేమనచే రచియించిన పదములలో భావ్యములు, రహస్యములు పెక్కుపోకడలు కలవు. ఐహికాముష్మిక సంబంధములను మేళవించు భాషించిన వేమన సుభాషితములు, భాధికమానమును, భావోద్రేకములై మెప్పారుచున్నవి. పఠించి పరమానంద మొందగలరని కోరుచున్నాను.

మహామంత్రరహస్యము మర్మశాస్త్రము 6-00

ఇందు జెప్పబడియుండు నధిష్టాన దేవతలు —విఘ్నేశ్వరుడు ప్రణవస్వరూప విఘ్నేశ్వరుడు, ఆధారగణపతి, హనుమంతుండు శ్వేతాశ్వ గోపాల, శ్రీవిష్ణుముఖ సుబ్రహ్మణ్య, విద్వేషణ ఉచ్చాటన స్థంభన ప్రత్యంగిరసరస్వతి, నారసింహస్వామి, భూతము, పశుపతి బ్రహ్మరాక్షస జడభరతమునిని, ఇంద్రదుపాసనా కూర్మ జగన్మోహినీ,కరాళభద్రకాళీ కార్తవీర్యార్జునుడు కుబేర తీక్ష్ణదంష్ట్రికరాళభైరవి మలయాళభగవతీ నవగ్రహములు వటవృక్షయక్షిణి కర్ణయక్షిణి వకుళాదేవి, త్రిపురాసుందరీ, కేరళ రాజరాజేశ్వరి నార్సత్తిముక్కోణము మున్నగు దేవతలయొక్క యంత్ర మంత్రములును అంగన్యాస కరన్యాసము ధ్యానము కవచము దర్పణము, హోమం మూలమంత్రము సంకల్పం, గాయత్రీ క్రమము మున్నగునవి ప్రతి యంత్రమునకు విపరీతంగా జెప్పబడియున్నది, 1-2 భాగములుచేరి ఒక్కటిగా నాణ్యమైన బైండు అందమైన ఆఫ్‌సెట్ పటములతో ముద్రించిన జాకెట్ కవరుతో కూడిన గ్రంథప్రతి.

శరీరమర్మశాస్త్రము ధర 5-00

ఒక అమూల్యమైన మానవశారీరమర్మగ్రంథరాజము అనేక చిత్రపటములతో గలవి. ఇందు స్త్రీ పురుష లక్షణములు, వారి అవయవములు పొందికయున్న, వాటి అమూల్యమైన ఉపయోగములు మున్న సాంసారిక సుఖము, కుటుంబ రహస్యం సరససల్లాపములు ఆరోగ్యశాస్త్రము గర్భరక్షణ శిశురక్షణములు మొదలగునన్నియు, స్త్రీపురుష శరీరమున గల్గు రోగములును వాటిని నిర్మూలను చికిత్సలన్ను, మర్మస్థానములు మర్మముగా పూర్వకాలమున బ్రాయించిన సద్గ్రంథములు వివాహితలుకున్న, వివాహం ముందుగానుండు బాలికలకు అవశ్యకమైనవి. వీటిని విరివిగా చదివి తెలుసుకోగలరు.

శుకబ్రహ్మాకైవల్యము అను ధర 3-00

శ్రీ శుకమహాఋషి చరిత్రం

శుకులు తన తండ్రివద్ద సమస్తము నెఱింగి జనకచక్రవర్తివలన సందేహముగ అనేంబొందిన అనంతరము శుకులకును రంభకును సంవాద రూపసారసార దృష్టాంత శ్లోకములతో వ్రాయబడియున్నది. తుదిని శేనిషంతముగరమునబడి మునుగుచు దరిగానక తల్లడిల్లుచున్న పామవ రులు సైతెలి ఈగ్రంథమునొక్క-సారిపరించినయెడల వారుబ్రహ్మ మిట్టిదని నసికొని సంసారసాగరమును దరింపగలరనుట నిశ్చయము. కాగ్యమిదైండు అందమైన ఆఫ్‌టోన్ పటముతో ముద్రించిన స్థి రాకార్డు కవరుతోగూడిన ప్రతొక్కప్రతి.

సకల దేవతలు వశీకరణ యగు

సర్వకార్యసిద్ధి మంత్ర రహస్యములు ధర 4-00

ఇది మాంత్రికులకేగాక ప్రతివారికిని ముఖ్య అవసరమైన గ్రంథము. ఇందు ప్రతి మంత్రమునకును యంత్రమును తయారుచేయు విధానమును, ఆ మంత్రమును వుపయోగించువిధానమును వివరముగ తెలుపబడెను. గణపతి మంత్రము, సుబ్రమణ్య మంత్రము. మహా అష్మీ మంత్రము బాలత్రిపురసుందరి యంత్రము, ఆంజనేయము నార సింహము యక్షిణీ కర్ణపిసాచి దేవదత్త వశీకరణము, ధనవశీకరణము, రాజవశీకరణము భార్యభర్తల వశీకరణము, ప్లేలుమంత్రము దిష్టి తయారుచేయు మంత్రము దృష్టిదోషనివారణ మంత్రము బాలగ్రహదోష మంత్రం పిసాచ బంధనము మారణయంత్ర శకలజన వశీకరణ మంత్ర యంత్రములు మొదలగు పెక్కు మంత్ర యంత్రములును ఆచరణా విధానములును ప్రతివారికి సులభ ముగ బోధపడునట్లు వ్రాయబడెను. సర్వబాధలు, కష్టములు తొలగించుకొనుటకు యీ మంత్రములు మిక్కిలి ఉపయోగమైనది. మిక్కిలి రహస్యములైన మంత్రములు, సాధించుటకు సులభములైనవి.

సచ్చిదానంద బోధామృతము అను

(రాజహంస పరమహంస సంవాదము) ఇందు సమస్త వేదాంత విషయములను వేదాంతార్థ ప్రతిపాదకములగు అనేకదృష్టాంత శ్లోక ములు నుదహరించుచు సచ్చిదానంద పరబ్రహ్మ మిట్టిదని తేటగా తెలియునట్లు గురుశిష్య సంవాదరూపముగ వ్రాయబడియున్న వేదాంత గ్రంథం వెల 4-00

జ్ఞాన సింధువు వెల 6-00

తెలుగు వచన వేదాంత గ్రంథం. చిదానందావధూత స్వా ములవారు ఒక శ్వాసమునకు ఒక పద్యంచొప్పున మూడువేలా ఆయ్నూ శ్వాసములకు 3600 పద్యములుగల గ్రంథమును ఒక దినమునందే కన్న ట్టుభావంలో రచియించి యుండగా ఇట్టి మహా స్పష్టమైన వేదాంత గ్రం థము ఆంధ్రులకెన్నడునుపయోగపడుగానందులు సామాన్య భాషాజ్ఞానం గల వారికి సైతము "బ్రహ్మజ్ఞానము" అత్యంత తేటతెల్లముగా తెలి యులాగున ముద్దులొలుకు మాటలతో సులభశైలిని తెలుగు వచన కావ్యముగ వ్రాయబడినది.

ఉపనిషత్సార రత్నావళి

శ్రీరామచంద్రమూర్తి హనుమంతునకు ఉపదేశించిన వేదాంత గ్రంథం వేదాంతము సంతయు మొదటనుండి కడవరకు తెలిసికొన వలసిన సమస్త విషయములను సంగ్రహముగా సామాన్య భాషాజ్ఞా నం గలవారికిగూడ బోధపడునట్లు విశదీకరింపబడియున్నది. ఈ గ్రంథ ము సర్వఉపనిషత్తులలోని సారమనియే దృఢముగా చెప్పవచ్చును 2-00

శృంగార గ్రంథములు

ఆధునిక కామశాస్త్రం	2-15	ముద్దుల మర్మం	1-00
పడకటింటి ముచ్చట్లు	1-00	వశీకర తంత్రం	1-00
పడకటింటి రహస్యం	1-00	దాంపత్య రహస్యం	1-00
సతి పురుష రహస్యం	1-00	మన్మథ సామ్రాజ్యం	1-00

శ్రీరంగనాథ రామాయణము
ద్విపదకావ్యము ధర 8-0

సానందోపాఖ్యానము-వచనకావ్యం వెల 6-0

ఆర్యులారా! ఈ గ్రంథము సానంద మహాముని యమలోకం చూడబోయియచటిపాపులనుభవించుచున్న నరక బాధలుచూచిన పరిజాలకవారలకు పంచాక్షరీ మహామంత్రమును వినిపించి దాని మహిమచే నందఋషిను మోక్షము నొందునట్లుచేసిన విషయమగుట (అగ్నియందుగాల్చుబడిన యినుప ముద్దయందు నీటిబిందువు లయించిన లాగున) నిశ్శ్వాలమున మనకుం గలుగుకష్టములును పాపములను బాలగించుట కిచరిత్రమును పరించుటయందఱికినిమిగుల నావశ్యకము

జ్యోతిష ఫలప్రకాశిక ధర 2-5

పట్టణాల్లోను, గ్రామాల్లోను గలవారు ప్రతి చిన్న విషయాని జ్యోతిష్కుని వద్దకో లేక పురోహితుని వద్దకో వెళ్ళవలసి వస్తున్నది. యీ పుస్తకము దగ్గరుండిన స్వయముగనే ముహూర్తములుదుర్ముహూర్తము, వార, నక్షత్ర తిథి ఫలములు రాశి రాశ్యధిపతులు అవిం అనేక జ్యోతిషసంబంధమయినసకలవిషయములు తెలిసికొనవచ్చు. చదువదగిన ప్రతివారికి బోధపడునట్లు సులభముగ వ్రాయబడి.

సంగీత స్వర చింతామణి

ఈ మందు పాడునట్టి శక్తిని అధికపఱచును. కోకిలమువ స్వరము నిచ్చునట్టి పరమయౌషధంబు గొంతులో వ్రణంగఱగఱ్ఱ నిని మాన్పించును. సంగీత విద్వాంసులకు ప్రసంగం జేయువార యివి ముఖ్యమైనటువంటిది. 2-సీసాలు 3-

రోమసంహారిపొడరు

దేహమునందు యేభాగమందైననుండు వెంట్రుకలనుబోగొట్ట టకు ఈ పొడరు నుపయోగించుచు వచ్చిన యేయొక్క అపాయం కరకుల్పముగా వెంట్రుకలువీడిపోవును. రోమసంహారిపొడరు 4 సీ 3-00

పుత్రసంతాన గుళికా నూనె

విష స్త్రీలయొక్క గర్భమున పురుగులు జీరి ఇంద్రియమును నాళ
మ ఉటచేతను గర్భగోళంనందు రండపోయి రక్తగడ్డయున్నను,
శ్లేష్మము పైత్యము చేరినను స్త్రీలకు గర్భం నిలువదు. అట్టివాతు
నూనెను ఉదయం సాయంకాలముల యందు 1-టి లేక 3 దమ్మి
తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో గర్భగోళముననుం
ఈ ఆరు విధములగు రోగములను నివర్తించి ఆమరునెలలోనే గర్భం
అగుచును. కొందరికి 2-3 నెలలవరకు నిలిచి పిమ్మట పోవుటగలదు.
ట్టి వారికికూడా యీ ఔషధం పరమశ్రేష్ఠమైనది. ఆర్యబృంద
సోదరులారా ఈ పుత్రసంతాన నూనెను కొని ఒక పర్యాయం
మీ యింటిలో స్త్రీలకు యిచ్చి చూడుడు. ఈ పుత్రసంతాన పరమ
శ్రేష్ఠమైనది. స్త్రీలపాలిటి వరప్రసాది, పుత్రులు లేనివారికి పుత్రసం
తానము కలుగజేసి ఆనందింపజేయు మహత్తైన నూనె ఇది యొక
మారు యుపయోగించి యనదగును. సీసా 1-కి 3-00 3 కి 8-00

తెల్ల వెంట్రుకలను నలుపుజేయు ద్రావకము

(5-నిమిషములలో నలుపుజేయు తైలము)

మా యొక్క తైలం వెరసిన వెంట్రుకలకు పూసిన నలుపు
వెంట్రుకలవలెనే చేయును. మిగులకాంతియు నిచ్చును. దీనిని చరివింప
నట్టి ముఖ లక్షణమున్నవళికరణమును కలుగును. దీనిని ఉపయో
గించు విధము మందుతో కూడ పంపబడును. సీసా 2-కి 4-00

తేలు కాటుకు మందు

ఇది నూతనముగా కనిపెట్టబడిన అద్భుత పరమౌషధం. దీనిని
వాడిన 5-నిమిషములలో ఘోర క్రూర బాధను చల్లార్చి చల్లి
ము కలిగించును. తేలుకుట్టిన తరువాత ఆర్భాటించుచు వచ్చినవా
రందు వేసిన వెనుక ఆనందముతో నవ్వుచు వెళ్లును. సీసా 4-కి 8-00

అమృతసంజీవి గుళికలు

ఈ గుళికలు పలువిధము లైన జీవాధార సత్తువకలుగు ఔషధాలను పుష్పములతో ను తయారు చేయబడినది. స్త్రీ పురుషులు ఎవరైనను వాడవచ్చును. అప్పుడప్పుడు రాత్రులందు కలిగే స్వప్నస్కలితము సోమరితనం బలహీనత రుచి లేకుండుట అజీర్ణ నిద్ర లేకుండుట నాడీనరములు బలహీనమగుట ఆకలి లేకుండుట ముఖంపై ముట్టిముట్టికి పట్టుకొనుటను పోగొట్టి దేహమునకున్న నరములకు ఎముకలకు బలమునిచ్చి తేజస్సు జ్ఞాపకశక్తి ఆరోగ్యము బుద్ధి రక్తమును శుద్ధిపరచి నరములకు ఎముకలకు రక్తం ప్రసరింపబడుటకు బలమునిచ్చును. స్త్రీ పురుషులు లిరువర్గు సేవించిన పుత్రసంతానం కలుగుటకు తోడయుదురు. 100 గుళికలు సీసా 1-కి రూ. 10-

రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం

ఇది నరములకు, ఎముకలకు బలమునిచ్చు అమూల్యమైన సంజీవికల్పం

మిత్రులారా ప్రసిద్ధిచెందిన సంజీవిమూలికలు, మొదలగు విలువగల సత్తువ పదార్థములను చేర్చి మిక్కిలి రుచికరముగా తయారించబడిన గొప్ప ఔషధము స్త్రీపురుషులిరువురును వుపయోగించవచ్చును. పథ్యం లేదు.

రక్తశుద్ధి అమృతసంజీవి కల్పం లేహ్యమును సేవించిన చో బలహీనత ధాతునష్టము, నీరుతో కలసిపోవుచుండు వీర్యము, స్వప్నస్కలితము, మూత్రము మొదలగుయీ వ్యాధులనునివారించును. బలము లేనివారు కూడ ఈయౌషధమును పుచ్చుకొనిన బలమును కలిగించి దేహానికి పుష్టిని కలుగచేయును జీర్ణశక్తి లేనివారికి యీ యౌషధ మిచ్చుకొన్న ఆకలిని కలిగించి త్వరలో జీర్ణంకలిగించి రక్తమును శుద్ధిచేసి నిద్రలేనివారికి నిద్ర కలుగ జేయును. రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం సీసా పుటవిందు నరములు బలహీనమై కాళ్ళు చేతులు లాగుట పిత్తము అధికమగుట నోటిలో నీరు ఊరుట పాలసిరా పిత్తపుటొణుకు తొలగించి దేహారోగ్యము కలుగజేయును. బుడ్డి 1 కి వెల రూ-00 బుడ్డి 2-కి వెల 12-

గుల్మకుఠారం

పారమైన కడుపునొప్పి పులితేపులు గొంతులో పొడుచుట వాంతులు మలబద్ధకము ప్రేగులు అరుపు భోజనం చేయగానే కడుపులో కడుపులో గడ్డ సంగరించినట్లు వుండుట రొమ్మువరకు ప్రాకుట తెలిపిన వ్యాధితో బాధపడువారికి యిది పరమౌషధం.

బుడ్డి 1-కి 4-0

రక్తశుద్ధి అయఃకాంత ద్రావకం

అధిక వుష్ణమువలన రాలిన వెంట్రుకలను మఱల పెరుగనిచ్చును. చండ్లు చేతులు కాళ్ళు మంటలను పోనాడును ముఖమునకు తేజస్సు కలుగచేయును. దేహమునందలి వుష్ణమును పోగొట్టి చేతులు కాళ్ళ నడుములలో కలుగు అశక్తతనొప్పులను పోగొట్టి బలంబు నిచ్చును. త్యపువాయువులను ఒక మండలములో యెన్నటికి రానివ్వక బలిమియునుజీర్ణశక్తియునుగలిగించునుగోళ్ళలోనుకన్నులలోను నెత్తురు లేనివారు యీ ద్రావకము ఒకమండలం 40దినములుసేవించినయెడ దేహమంత క్రొత్తరక్తమును వ్యాపింపచేయును. పాండు గుండెనొప్పి తీరును. 1-మండల 40 దినములకు 3-0

వాతరోగనివారణి

తీరువ్యాధులు — ముడుగువాతం, చలనవాతం, పక్షవాతం, మూలాచేయివాయువు, మేహవాతం, మోకాలువాపు, తిమురువాయువు, నాతకవాయువు, కళ్లువాపు, తొడనొప్పి, ద్రేహము స్థూలమగుట ఆహనవాయువులు బైటపరచుట, కడుపుబ్బుట, మలమూత్రములు తరిచేసి ఆరోగ్యమునిచ్చును. బుడ్డి1-కి వెల 4-

నేత్రాంజనము

ఈ తైలము ప్రతిదినం ఉదయం కన్నులకు సుఖమోగింపుమొదల కన్ను నొప్పి పోట్లు మూతలుకుట నీరు వుట్టుట మబ్బు నుండుట పిసికట్టుట కండ్లెరుపుగుట యెర్రగా నుండుట కన్ను నుంటి మొదలైన వ్యాధులను హరించును. సీసా 1 వెల 3

శ్వాసాంతక చింతామణి

వ్యాధులకన్నిటికినిమూలకారణమైన కఫమునుచీల్చిజీర్ణించి పూ
గా హరింపజేయుటకు యేర్పడిన ఈ ఔషధం రొమ్ములో కఫము చే
పోయి శ్వాసనాళమునుగా పిల్చలేక గొంతుక స్తంభించి పోయి చేతులు
కాళ్లు ఆడలేక నేత్రములు తెలిపోయి అవస్థపడుసమయములలో వెంటనే
శ్వాసాంతక చింతామణి ఔషధమును రోగికి సేవింపచేసిన ఎడల
ఫమును త్రెంచి శ్వాస అశ్వాస నిశ్వాసములు తేలికగాను క్రమమై
గాను యేర్పడినేత్రములలోనికి జీవంవచ్చి కాళ్లుచేతులలోని నరములు
గువు వీర్పడి చక్కగా తిరుగును తదనంతర క్రమముగా ఈ ఔషధ
మును నిదానముగా సేవించిన రొమ్ములో కఫమునే చేరనీయక కుక్షి
అచి కఫక్రిములను చంపి రక్తనాళములను వృద్ధిచేయును. కొన్ని
నములు సేవించిన యెడల జీవితపర్యంతమును వారికి ఆ కఫమునకు
ంబంధించిన వ్యాధులే కనబడదు. బుడ్డి1-కి రూ. 4-00

మోహిని సువాసన నూనె

(ఇందులోటి ఏ విధముల బహుమతి సామానులు చేర్చి పంపబడును.)

ఈ నూనెను వెంట్రుకలకుచరుముకొనిన నేడు పూసినపువ్వుల వాస
కు సరిగా యుండును. తలలోనుండు కురుపులు వెంట్రుకలు పగులుట
మొదలగువాటిని పోగొట్టి దేహమునకు ప్రకాశమున్ను సువాసన
మున్ను కలుగచేయును ముఖమునకు తేజస్సు నిచ్చును. సౌఖ్యమునిచ్చును. బహుమతి సామానులు-1 సెంటుబుడ్డి 1 అందమైన మణి
పసు 1 దంతపు దువ్వెన 1 కలరుసాందు 1 చిన్న అద్దం ఈ 5 సామా
లు ఇనాముగా పంపబడును. డబ్బీ 1-కి 3-00

కాలు ఆణి మందు

కాలులో యేర్పడు ఆణులకు ఈ దివ్యమైన ఔషధమునుప్రతిరోజు
నచరుముకొని పచ్చినచో ఆణియొక్క మొలకను బయిటికి తీసివై
స్థిరపరచును. మరలయెప్పటికిని కాలిలో ఆణి రానేరదు. బాగుగ మా
లుప్రకారం పాదములుఆన్చినడుచుటకు వీలుపడును. బుడ్డి2-84-00

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు—1